కీర్తనలు

స్త్రీల రామాయణపు పాటలు

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org

సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటీ కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

దేశి సారస్వతము ౧

స్త్రీల రామాయణపు పాటలు

"కృష్ణశ్రీ"

సంపాదితము

ఆంధ్ర సారస్వత పరిషత్తు
హైదరాబాదు

౧౦ రూ.

విషయసూచిక

సంక్షేప రామాయణము	...	౧
శాంత గోవిందనామములు	...	౧౯
కౌసల్య వేవిళ్లు	...	౫౨
లాలిపాట	...	౫౩
శ్రీరామ జననము	...	౫౫
రాములవారి తొట్టె	...	౫౯
శ్రీరామ దండములు	...	౬౧
సీతాకళ్యాణము	...	౬౮
రాఘవ కళ్యాణము	...	౭౦
శ్రీరాములవారి అలక	...	౭౮
సీత అప్పగింతలు	...	౮౧
సీత అప్పగింతల పాట	...	౮౫
సీతను అత్తవారింటికి పంపుట	...	౮౯
సీత సమర్త	...	౯౨
సీత వసంతము	...	౯౯
సీతమ్మవారి అలక	...	౧౦౨
సీత గడియ	...	౧౦౫
సీతాదేవి వామన గుంటలు	...	౧౦౭
సీతదాగుడుమూతలు	...	౧౦౯
వూదరగుప్పీలు	...	౧౧౦
ఋషుల ఆశ్రమము	...	౧౧౨
కోవెల రాయబారము	..	
సీతాదేవి ఆనవాళ్లు	..	
సీత సొలి	..	
సీత ముద్రికలు	..	
లంకాయాగము	...	
సీత అగ్నిప్రవేశము	..	
సేతు మాహాత్మ్యము	..	
గుహాభరతుల అగ్నిప్రవేశము	...	
శ్రీరామ పట్టాభిషేకము	...	
సీత సురటి	...	
లక్ష్మణదేవర నవ్వు	...	
ఊర్మిళాదేవి నిద్ర	...	
సీతసుభగోష్ఠి.	...	
శ్రీరామ మానసపూజ	...	
సీతాదేవి వేవిళ్లు	...	
సీతమ్మ వేవిళ్లు	...	
సీత మేలుకొలుపు	...	
కుశలవ కుచ్చళ్ల కథ	...	
కుశలవుల తొట్టె	...	
కుశలవుల యుద్ధము	...	
లంకా సారథి	..	

విజ్ఞప్తి

ఆంధ్ర సంస్కృతి ప్రచారము పరమలక్ష్యముగా ఆంధ్రసారస్వత పరిషత్తు రూపొందించుకొన్న కార్యప్రణాళికలో ఉత్తమగ్రంథ ప్రచురణముగూడ ముఖ్యమైనది. ఇంతవరకు పరిషత్తు బాలసారస్వతము ప్రజాసారస్వతము పండితసారస్వతములను ప్రకటించినది. దేశిసారస్వతమునుగూడ సాధ్యమైనంతవరకు సేకరించి కొన్ని సంపుటములుగా ప్రకటించుటకు నిశ్చయించినది. తత్ఫలితముగా ఈ "స్త్రీల రామాయణపు పాటలు" అను ప్రథమసంపుటము వెలువడినది. ఇట్లే త్వరలో "పల్లెపదాలు" "వీరగాథలు" అనుసంపుటాలనుగూడ ప్రకటించెదమని తెలుపుటకు సంతోషించుచున్నాము.

మా ఉద్యమమును ప్రోత్సహించి, విశేష శ్రమకోర్చి ఈ సంపుటమును సిద్ధముచేసి విలువగలపీఠికను వ్రాసియిచ్చిన శ్రీ కృష్ణశ్రీ గారికిని తమ గ్రంథాలయములోని "లంకాసారథి" అను పాటను ప్రకటించుటకు దయతో అనుమతించిన మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారాధిపతులకును మా కృతజ్ఞతలను తెలుపుకొనుచున్నాము.

ఇట్లు,
పులిజాల హనుమంతరావు.
ప్రధాన కార్యదర్శి
ఆంధ్రసారస్వత పరిషత్తు

హైదరాబాదు
12-3-55

ఉపోద్ఘాతము

ఆంధ్రోక్తిమయప్రపంచము రామరాజభూషణుడు చూచి వర్ణించిన దానికంటె సువిశాలము. దానిలో స్త్రీలపాటలే ఒక ప్రత్యేక ప్రపంచము. ఈపాటల పుట్టుక శూరుల, నదుల, ఏరుల, జన్మములవలెనే పరిశోధనకు ఎఱుగరానిది. నన్నయపూర్వపు శాసనములలో గోచరించే తరువోజది గృహిణుల పనిపాటలలో నర్తించే రోకటిపాటకు చాళుక్యపండితులు తీర్చినరూపమని ఊహించవచ్చును. నన్నెచోడుని కాలానికి ఊయలపాటలూ, లంకమాలికలూ మాత్రమేకాని సుదీర్ఘములైన కథాగేయములున్నట్టు సాక్ష్యము లేకపోయినా, పాల్కురికి సోమనాథుని కాలానికి (క్రీ. శ. 1300 ప్రాంతము) ఊరూపపాటలుగా కట్టి పాడెడు 'సిరియాళు చరిత' ఉండినది. ఆతడు రచించిన బసవపురాణమూ, పండితారాధ్యుల చరిత్రాలతో, రాగతాళముల సాహచర్యముతో అంతవరకూ పాటగా వర్ధిల్లిన తరువోజ, నాలుగు కిటతకిట ఆవృత్తాల పాదాలతో నడకనేర్చి శైవగాథలను వినిపించనేర్చినది. క్రీడాభిరామ కర్త చెప్పిన 'వీరానీకముంబాడు ద్విపదప్రబంధములు' ఒకవైపున్నూ, ద్విపదవలె గణనీయమముకాక నాలుగు కిటతకిట ఆవృత్తాల కాలపరిమితి గలిగిన పాదాలతో ఈ రోకటిపాటల వరుస కథలు మరియొకవైపున్నూ పధ్నాలుగో శతాబ్దములోనే వెలసియుండినవి.

అనుశ్రుత రామాయణగాథలను వర్ణించిన రంగనాథ రామాయణమును ఆనాటి నుంచి స్త్రీలు వర్ణించి దానిని తమపాటగా చేసేసుకున్నారు. స్త్రీలకూ ద్విజేతరవర్ణముల వారికీ ప్రత్యేకము పూజచేసుకునే అధికారము కల్పించిన వీరశైవములో, (నన్నయ నాటికేవుండిన) నోములకథలు స్త్రీలపాటలైనవి. వీటిననుసరించి రామాయణ, భారత భాగవతాది కథలుకూడ స్త్రీలపాటలుగా అవతరించియుండును. (లేకుండిన అన్నమయ్యభార్య తిమ్మక్క తన రచనను సాగించుటకని సుభద్రా కల్యాణమువరకూ పోనేల?) అట్లయ్యును, వస్తురూపమున మనకునేటి కుపలభ్యమైన మొదటిస్త్రీల పాట తిమ్మక్క సుభద్రాకల్యాణమే. (క్రీ. శ. 1470 ప్రాంతము) స్త్రీలు వర్ణించుకుని నేటికీ పాడుకుంటున్న యక్షగానములుకూడ సుమారీకాలానికే విరివిగా ప్రచారము లోనికి వచ్చినవి. కనుక స్త్రీల సారస్వతము 15వ శతాబ్దమందు ఉద్ధృతముగా బయలుదేరిన దనవచ్చును.

ఈపాటల కాలమును నిర్ణయించుటకు అభ్యంతర సాక్ష్యమంతగా కనపడదు. త్యాగరాజు ప్రతాపవరాళి కీర్తనలో "సీతారమణితో ఓమనగుంటలాడి గెలుచుట

చేత నొకరికొకరు... నిజమగు ప్రేమతో పిల్చుకొన్న ముచ్చట వాతాత్మజ భరతులు విన్నటుల 'వినవా సగొని యున్నానురా' అన్నాడు. ఇది సీతాదేవి వామన గుంటలాట ప్రశంసయే. అయితే తంజావూరి సరస్వతీ మహలులోగాని దక్షిణా త్యాంధ్రుల వ్యవహారములోగాని కథలపాటలు లేకపోవుటవల్ల ఈ 'వామనగుంటల పాట' తెలుగులు దక్షిణాదికి తరలిపోయిన పదహారవ శతాబ్దాంతము నాటికే రచింపబడి వారితో దక్షిణాదికి వెళ్లినదేమో ననిపిస్తున్నది. ఇదే నిజమైతే రామాయణపాటలు కొన్ని పదహారవ శతాబ్దమునాటివి కావచ్చును.

ఈపాటల రచయితలెవరో తెలియరావడములేదు. మొదటగాని, చివరగాని మకుటమున్ననేగదా రచయితల పేరుపెంపులు తెలియుట? మకుటములు ఎట్లో జారిపోయిన వనడముకంటె అసలులోనే లోపించినవనుట యుక్తముగా కనబడు తున్నది. రచయితల పేరులున్న మూడునాలుగు పాటలైనా కాపీరైటు చట్టపు నీడలోలేవు. మరి రచయితలపేరులు కావలెనని ప్రచురణకర్తలు వదలివేయుటకు కారణమేమై యుండగలదు? రచించినవారు స్త్రీలై తమ పేరుపెంపులను ప్రకటించు కొనుట ఆభిజాత్యమునకు భంగకరమని మానినారనుట ఊహామాత్రమే కాదేమో. అన్నమయ్యగారి భార్య తిమ్మక్క తనపేరు చెప్పుకున్నదంటే ఆమహామహుని నీడలోనిదాననని వినయగర్వమునే ప్రకటించుకొన్న దనవలెను. ఈ పాటలలోని అయిదక్షరాల ఆవృత్తాలూ, భావము పూర్తి చేయుటకని అడపాదడపా ప్రవేశించిన పైకాలముగతులూ, గతిని నిలుపుటకు స్వేచ్ఛగా చొరబడిన దీర్ఘాక్షరాలూ, మాటల సాగదీతలూ; రసానుకూలతనే తప్ప వ్యాకరణానుకూలతను లెక్కపెట్టని వ్యావహారిక ప్రయోగాలూ; పాటలోనంతటా వెన్నెలవలె గోచరించే గృహసీమా, స్త్రీల వస్త్రాద్యలంకారములూ, ఆటలూ, సరససంభాషణలూ, సంవాదాలూ; వీటిని స్త్రీలు పాడుకుంటే సర్వశుభాలూ చేకూరునని చెప్పే ఫలశ్రుతులూ; విశేషించి ఔచిత్యాన్నికూడా దాటుకుపోయే స్త్రీ పక్షపాతము గమనించినప్పుడు ఇవి చాలా మట్టుకు స్త్రీలే రచించినారేమో అనిపిస్తుంది. ఈ పాటలకథలు జనశ్రుతినే తప్ప పుస్తకప్రసిద్ధిని లెక్కపెట్టవు; గుండెకుగల అభిమానాన్నేగాని మనస్సులోపుట్టే ఊహల్ని పైకి ఎక్కనివ్వవు; సీతమ్మ పాతివ్రత్యాన్నేగాని శ్రీరాముని ధీరోదాత్త తను కీర్తించవు; ఇక వీటిని స్త్రీలే రచించి యుందురనుటకు అనుమానమెందుకు? లంకాయాగమూ లంకాసారధీ అన్నవి స్త్రీలుమాత్రమేకాక నేడు జానపదులుకూడా పాడుకొని ఆనందిస్తున్నారు. ఈ రెండూ పురుషుడే రచించి యుండునను కుంటున్నాను. కుశలవకుచ్చలకథ, కుశలవుల యుద్ధమూ దీర్ఘములే అయినా చిన్న చిన్న పాదాలవే. వీటిలోని జానకీ పక్షపాతమునుబట్టి ఇవి స్త్రీలే రచించినారని ఊహి స్తున్నాను. మిగిలినవాటిని రచించినవారు పురుషులు కారేమో ననటానికి అనుమానములేదు, స్త్రీలుకారని చెప్పలేము... సేతుమాహాత్మ్యమూ, గుహాఘాతుల

అగ్నిప్రవేశమూ, శ్రీరామ పట్టాభిషేకమూ, సీతసురటీ, లక్ష్మణదేవర నవ్వూ; అన్నవి ముందుపాటలోని వాక్యాన్నిపట్టి, వెనకటిది ప్రారంభించినట్టివి. ఒకే చేతిమీద నడచినవేనా కావచ్చును. వీటిలో రెండవవాటిలో మొదటి రెండింటికీ ఫలశ్రుతిలేదు. లక్ష్మణదేవర నవ్వుకి కలదు. ఒకదండలోనివే కనకనేనేమో ఈ చేరిక వీటి భాషకుకూడా పోలికకలదు.

ఈ సంపుటములోనివి రామాయణపు పాటలు. ఇవి వాల్మీకమును కాక అనుశ్రుత రామాయణాన్నే అనుసరిస్తున్నవి. వీటిలో సీతమ్మపేరు సీతాంగన. ఆమె బాల్యప్రాయమునాడె ఆటలలో శివవిల్లును అటూఇటూ జరుపుతుంది. (సీ.క.) శ్రీరాముడా విల్లునుచూచి 'చివుకువిల్లా దీనినీ ఏమానిపొగడెదరూ' అని అతిశయపుమాటలు పలికి 'చూచిరాలక్ష్మణా సుదతి జానకిదేవిని' అంటాడు. (రా.క.) వివాహానంతరము సీతారాములు పదకొండేళ్లు అయోధ్యలో గడుపుతారు (కు.కు.) సీతారాములు పర్ణశాలలో పాచికలాడుచుండగా మాయలేడి కనబడుతుంది. (సీ.మ) రావణుడు సీతను ఆమెకూర్చున్న గడ్డతో పెల్లగించి రథముమీద పెట్టుకుని తీసుకపోతాడు (సం.రా) రామాదులు ఎక్కివచ్చిన పుష్పకము వెనువెంట బ్రహ్మహత్య రూపముపట్టి బయలుదేరుతుంది. (సే.మ) చెప్పిననాటికి సరిగా శ్రీరాముడు తిరిగిరాలేదని గుహుడూ భరతుడూ అగ్నిప్రవేశానికి సిద్ధమైతే హనుమంతుడు రామాదుల క్షేమముచెప్పి వారిని రక్షిస్తాడు. కొలువులో నిద్రాదేవి తన్నావేశింపగా లక్ష్మన్న కిలకిల నవ్వుతాడు. లక్ష్మణుడు తన్నునిద్రలేపగా ఊర్మిళ పరపురుషుడనుకుని నిందిస్తుంది. ఈవిచిత్రాలన్నీ – ఆనోటీనుంచి ఈనోటికి వచ్చే కథలలోనివి – స్త్రీలపాటలలోనేగాని భాస్కర రామాయణాదులలో కనపడవు. స్త్రీలపాటలలోని ప్రత్యేకత సీతమ్మ చంచలచైతన్యము. ఈపాటలలోని సీత వర్షామేఘముమీద విద్యుల్లత, శరదాకాశపు శుభ్రచంద్రిక, కైలాసశృంగోద్భవ స్వచ్ఛహిమానీనదము. ఆమె నైసర్గిక శోభముందు పండితుల సీత సువర్ణవికారమగు సీతా ప్రతిమమాత్రమే.

భాషాసముద్రులైన పండితుల రచనలతో నిరక్షరులైన, కవయిత్రుల రచనలను పోల్చుట కొందరి కక్కజము కలిగింపవచ్చును. పండితుల సాహిత్యములో అంతర్వాహినియగు రసధుని స్త్రీలపాటలలో పూర్ణసరస్సరస్వతిగా తూగుచున్నచో ఇక నట్టివారేమగుదురో కాని ఏమిచేయగలము? నిజమారీతిగనే ఉన్నది. దశరథ మహారాజు శాంతాదేవిని యేమేమికావలెనో కోరుమంటే 'నలుగురు తమ్ములకు సరిపోలునట్టుగా పసిడిబొమ్మలు నాలుగుచేయించి యిమ్మన్నదట... సీతమ్మ రామునిపైన అలిగి ముసుగుతన్ని పడుకుంటే చిలుక 'రఘురాము వంట్లోను లఘువు తప్పింది' అని ఆమె చెవిదగ్గర ఊదినదట, వెంటనే సీతమ్మలేచి తొందరగా

శ్రీరాముని పడకటింటికి వెళ్లి ఆయన ముసుగుతీసి చూచినప్పుడు పక్కుమని నవ్వినాడట ప్రభువు...భోజనానంతరము తాంబూలాలు వేసుకుంటూ శాంతమ్మ 'చేడె వినవే జానకీచెలియ ఊర్మిళబుద్ధులన్ని, పైడిపానుపుల సోలియుండె నొక పదునాలు గేండ్లు పడతి, కుందనపు ప్రతిమకళలు యెందుండి దాగున్నవో' అన్నది. సరే, బాగున్నది. అందరు నవ్వినారు. ఆడుపడుచు మఱదలి నంతటితో విడిచిపెట్టునా? 'దృష్టితగులాకుండునూ నీలాలనివ్వాళ్ళు లివ్వరమ్మ' అన్నది. మాటకారి సీతమ్మ జవాబుచెప్పింది. 'ఇంద్రాది చంద్రిలాను మించేటిచంద్రులూ మీతమ్ములూ, దృష్టితగులకుండ వారికే నివ్వాళ్ళు లిమ్మన్నది. శాంతమ్మ మళ్ళీ విసిరింది. 'అక్కచెల్లెండ్రు మీరు మిక్కిలి సౌందర్యశాలురమ్మ, మాతమ్ముల సలుగురినీ వలపించు జాణలకు దృష్టితగులూ'అని ఇంకెవరికేనా దీనితో ఆటకట్టి పోతుంది. సీతమ్మ ఆట ఎవరుకట్టగలరూ? వినండివరహాల మొట్టికాయ! 'మాయన్న ఋష్య శృంగుని వనములోనుండి బాయకున్నా, యేమియెరుగని తపసినీ ఓవదిన కేళించి విడచినావూ' అన్నది సీతమ్మ. నాచనసోముని ఊర్వసీ నరకాసురుల సంభాషణ దీనిముందేమి కాగలదు? సీతమ్మ "తలఅంటు ఆడకే ఆడినట్లుండు, దిద్దకేతిలకమ్ము దిద్దినట్లుండు"నట. నేరశేటి యసల్దెచ్చి నీరజాప్తు సానబట్టిన రాపాడిచల్లి మెదిపి పదనుసుధనిడి చేసినా ఈఅందము వస్తుందా?... రాముడు అన్ననాటికి రాలేదని భరతుడు అగ్నిప్రవేశము చెయ్యబోతుంటే కౌసల్య "అర్కకులు కన్నీరు అంచేత దుడిచే, అగ్రజునిజూపేను అగ్నిజొరకయ్యో, మీఅన్నతోకూడ మావదిననేడూ, నాఅన్నచూపేను మరిఅగ్నిజొరకూ, నీవెళ్లెరిగితని తన్నడిగితయినా, కన్నాను అదరేను స్తన్యమున పాలుచేపేను" అన్నది. శ్రీరాఘవేశ్వరుల నయనజలమూలు కైకాత్మజునిమేను కలయంగతడిపెనట. 'అల్లంతట వశిష్టురాగానుజూచి, తమ్ముడు తానును సాష్టాంగమెరిగి తమతండ్రి యేడ'ని అడిగినాడట కరుణాకరులు. అడుగడుక్కీ రసధ్వనిచిప్పిలే అమృతఫలము గుహభరతుల అగ్నిప్రవేశము. స్త్రీల రామాయణపాటలు ద్రాక్షగుత్తి. సరసమేవాటి జీవమూ, బలహీనతకూడాను.

రసకవిత్వములో బలహీనతా! అవును. రసావేశముకొలకు ఔచిత్యాన్ని పాటించకపోతే కవిత్వానికి బలహీనతే దాపురిస్తుంది. స్త్రీలపాటల రచయితలు భావావేశము కోసమూ రసావేశము కొసమూ ఔచిత్యాన్ని త్యాగము చేస్తారు. తన్ను నిద్రలేపిన లక్ష్మణునితో ఊర్మిల అంటుంది, 'ఒకడాలికోరిగాదా ఇంద్రునికి ఒడలెల్ల హీనమాయె'అని బాగున్నది, తరువాత వినండి: 'పరసతిని కోరిగాదా రావణుడు మూలముతో హతమాయెను' ఇది నిద్రపోతున్న ఊర్మిళకెట్లుతెలిసినది? కుశలవులు శ్రీరామునితో అశ్వమేధ హయముకోసము యుద్ధానికి సిద్ధమైఉంటారు. "క్షత్రియవంశమున బుట్టగలేదా । అన్నవస్త్రాదులు చాలవనీకు । అర్కవంశము గాదానీది । అభిమానంబులు లేవానీకు । తమ్మునిచే జంపించడమేమి । సతినినేశము

చాలచేసితే । పతితాచంపగ వలెనేగాని । మరుదులుజంపుట ధర్మంగలదా । మానాభి మానం లేవానీకు" । రచయితకు బాలుర శౌర్యముమీద అభిమానము ఎక్కువై పోయింది. వారిచే ఈమాట అనిపించవచ్చునూ, ఇది అనిపించకూడదూ అన్న ఆలోచనలోపించి, తానేబాలుర శరీరాలలో ప్రవేశించినట్లు కనబడుతోంది. ఇలాగే భరతుడు అగ్నిప్రవేశము చెయ్యనెంచినప్పుడు కౌసల్య తమ పుత్రోత్సవము సంగతి వివరిస్తూ 'పాపజాతికైక పదరుచనారెట్టె' (పాయసం) అంటుంది. అతనిముందే ! పెండ్లి గోవిందనామాలలో శ్రీరాముని పెండ్లికి సుషేణుడు వస్తాడు. సుగ్రీవుడు లాజికట్నము పుచ్చుకుంటాడు. పెండ్లి ఊరేగింపులో లంకాపురులు కాలుస్తారు.

స్త్రీలపాటల రచయితలకు కాలభేదమన్నది లేదు. పద్మములో లభించిన సీతమ్మనుగురించి మండోదరి "ఆదివిష్ణునిసతి । అవుతానమె త్తింది । రామనతిపుట్టింది ।" అంటుంది. ఎప్పుడో మండోదరి ఎరుగవలసినసంగతి ఇప్పుడే పలికేస్తుంది. ఉద్యాల తొట్టెలోని రామచంద్రుణ్ణిచూచి అంగనామణులు "సత్యస్వరూపుడమ్మా । ఈవిష్ణు అచ్యుతానందుడమ్మా" అంటారు ! సీతమ్మతో చెలికత్తెలు 'శ్రీవిష్ణుదేవులూ అవతారమై జన్మించినారు భువిని, ఆదిలక్ష్మిబోలేటి (!) సీతసీవరాంగి వేడుదమ్మా' అంటారు. రాములవారికి జోలపాడుతూ, 'బాలుడై వెలసెను బాలకృష్ణమ్మ' అంటారు ముత్తైదులు. !

కాలభేదము మాత్రమేకాదు, ఈ రచయితలకు వ్యక్తుల తారతమ్యభేదమూ లేదు. శ్రీరాముడూ సీతాఎప్పుడూ ఏదోపందెమువేసి ఆడతారు. శ్రీరాముడే ఎప్పుడూ ఓడిపోతాడు. లేదా వామనగుంటల పాటలోలాగ గెలుపువచ్చి రావడముతో ఆటఎత్తిపెట్టి వెళ్ళిపోతాడు. ఇంకొకమారు గరడిసాధనముచేసి అలసొచ్చి చెమ్మటలు తుడవమంటాడు. సీతమ్మ (ఏకారణమువల్లనైతేనేమి) తనమాటలను పాటించలేదని ఎట్టనికనుల కోపముపెచ్చి చేతి పువ్వులబంతితో కొడతాడు. ఆమెకు కోపంవచ్చి ఒంటిస్తంభము మీది మేడలో తలుపులు బిడాయించుకొని పడుక్కుంటుంది. ఆమెపెంచిన చిలుక సముదాయించబోతే 'తలబగలకొట్టెను తన్ని చంపేను' అనిబెదిరిస్తుంది సీతమ్మ. చిలుక రాముడి దగ్గరకి వెళ్లి అయ్యనగారూ మొగమెత్తకపోతే, 'భూదేవి యల్లుడవు బుద్ధియిదియగునా ?' అని అడుగుతుంది ! శ్రీరాముడూ, సీతమ్మ, దశరథుడూ, శాంత, శత్రుఘ్నుడూ, శ్రుతకీర్తి అందరూ మీవంటి, నావంటి, వ్యక్తులే ఈ రచయితల దృష్టిలో. జపమండపములో జగదేక రాముడు జపముచేస్తాడు...సీతమ్మ అందరు కోడండ్రవలెనే "ఇట్టి రాళ్లలోను యీ శిలలలోను । యిట్లునడవగలెంచె మీయమ్మకైక । తానునడచిన దెలియుగాని కష్టములు । పిల్లలతల్లికి ప్రేమయిట్లుంట । నేలోకమునలేదు యీలోకమందె" । అని శ్లాఘిస్తుంది. మీయింటా, మాయింటా, అందరియింటా జరిగే సుందరఘటనలే

శ్రీరాముడికీ సీతకీ జరుగుతాయి. తెలుగునాటి గృహసీమలలోనే సీతారాములు లీలావిహారము చేస్తారు. ఇది లాఘవరచన కాదా అంటే, పండితకవులు పౌరాణిక వ్యక్తులను అలంకార స్వప్నసీమలలోనికి విసిరి సాధించినది ఏమంతగౌరవ రచనా ? అన్న ప్రశ్న పుట్టుతుంది.

స్త్రీలపాటలన్నీ 'సద్యఃపర నిర్వృతయే, శివేతరక్షతయే' అన్న రెండాదర్శ ములతో రచించబడ్డాయి. ఏకథాకూడా అవసరమైన కంటె పొడవుగా సాగదు. వర్ణనలు చేస్తూ పెంచుకుపోవడము వీటిలో సాధారణముగా కనపడదు. కథచెప్పడము వల్లనే వినేవారి అపేక్షని పట్టివుంచుతారుగాని, ఈరచయితలు తమనేర్పుచూపుతూ మనదృష్టినిలుపుటకు యత్నించరు. పండితులరచనలో కథాసౌందర్యము అవసరమే లేదు ! ఇక ఫలశ్రుతిఅన్నది యెట్లుండగలదు ? కవిగారు పెద్దనగారివలెనే కాదంబరి నుంచో కాటుకొట్టిన భావాల్ని వేషమువేసి ప్రదర్శిస్తూంటే చూచినందుకూ శ్రీనాథునివలె గంధదంతావళ గ్రైవేయఘంటికా ఠంకారసన్నిభంగా సీసపద్యాలు రచిస్తూంటే తాళమువేసినందుకూ, రామరాజ భూషణుడిలాగు అడుగడుక్కీ రెండర్థాల చమత్కారము వెలగబెట్టుతూంటే అచ్చెరువుపొందినందుకూ ఫలశ్రుతి ఉండగలదా ? గోవిందారాములుపాడి 'యిక్ష్వాకునికథలు స్మరియించి' నందుకూ; లాలిపాటలలో కల్యాణాలలో, అలకపాటలలో, అప్పగింతలలో సమస్తపాటలలో, వసంతాలలో, అలకలలో, ఆటలలో, సీతారాముల వినోదాలను పరిశీలించు కున్నందుకూ; రామాయణ కథలను విన్నందుకూ ఫలితము సామాన్యమే యెట్లుకాగ లదు ? సేతుమాహాత్మ్యకర్త చెప్పినట్లు 'పాపంబులూ బోను, పదవియునుగలుగు'ను, పాడినవారికి బ్రహ్మలోకమూ విన్నవారికి విష్ణులోకమూ రాఘవుడేయిచ్చును... ఈపాటలన్నిటినీ ఆయా ఉత్సవాలసమయాలలో పాడుకోవడముకూడాకద్దు. పెండ్లి పాటలన్నీ సీతారాముల, శివపార్వతుల, పెండ్లిలోని వినోదకలాపాల్నే వర్ణిస్తాయి. మనకండ్లయెదుట జరిగిన పెండ్లి ఆ పుణ్యదంపతుల పెండ్లివలె లోకానందకరముగా ఉండవలెనన్న అశీస్సునకు గానరూపములే ఆపాటలు, వాటికంటెపెద్దవైన ఈపాటలను కూడా గృహకలాపాలలో పాడుకోవడము ఉన్నది. ఏవినోదోత్సవానికేనా చివ్వర వినబడే పాటలు సామాన్యముగా ఇవేఅవుతాయి. కనుక అలాటి ప్రయోజనానికి కూడా ఈపాటలుద్దేశించబడి యుండవచ్చునని అనుమానముతట్టినా, ఈపాటలచివ్వర కనబడే ఫలశ్రుతి కాదుకాదంటుంది. ఫలశ్రుతినిబట్టి ఈపాటలు స్త్రీలు విరామ సమయాల్లో పుణ్యమూ పురుషార్థమూ కలిసివచ్చునని పాడుకునేవేఅని తెలుస్తుంది. ఇతరత్రాకూడా వీటిని ఉపయోగించుకుంటే అదే అసలు ఉద్దేశమెందుకౌతుంది ?

ఈపాటలభాష వ్యావహారికభాష. దేశిసారస్వతములో తరుచు వినబడే కన్నడ (కరాటకంఅన్న మాటకి తెలుగు), అన్నెకారి, పణతి, చదురు, ఉప్పరిగె,

వల్లభులు, తబుకు, అసురుసురు, శలగవంటి పదాలు ఈపాటలలోకూడా కనబడతాయి. (ఆనవెట్టియనుటకు) ఆనెట్టి, చెప్పంపి, తలుపేసి, పైనము అన్న దాట్లూ; వెంటియ కాగులు, చిన్నియ పోన్నియ, వెండయ్య చారలా భమిడయ్యలేడి, ఎక్కయ్య చేడెయ్య వంటి సాగదీతలూ; రాము, వశిష్ఠు, శత్రుఘ్నువంటి లోకకోతలూ; దండ నమస్కారాలు, లోకవాలము సింహాసనగద్దెవంటి ఆమ్రేడితాలూ; శునకతోక, రత్న మేడలు, కనకపీటలు వంటి వైరిసమాసాలూ ఈపాటలభాషకి వింతపూత పూస్తాయి... వీటిఛందస్సు మాత్రాఛ్ఛందస్సు, గణఛందస్సు కాదు. స్థూలంగాచూస్తే ద్విపదల్లాగ కనపడతాయిగాని అసలు నాలుగు తకిటతక ఆవృతాలపాదాలవి ఈపాట లెన్నో. స్త్రీలపాటలు తకిట, తకిట, అని మూడక్షరాల ఆవృతాలలో త్రిశ్రగతి లోనూ, కిటతక అని నాలుగేసి అక్షరాల ఆవృతాలతో చతుస్రశగతిలోనూ, కిటతకిట అని అయిదక్షరాల ఆవృతాలతో ఖండగతిలోనూ, తకిటతకిట అని ఆరక్ష రాల ఆవృతాలతో రూపకతాళములోనూ, తకిటకిటతక అని ఏడక్షరాల ఆవృ తాలతో మిశ్రగతిలోనూ, కిటతకకిటతక అని ఎనిమిది అక్షరాల ఆవృతాలతో ఆది తాళములోనూ నడుస్తాయి. ఆవృతాలనిండా అక్షరాలు నిండిపోతే పాటకు ఊపిరి సలపదని, చివరి ఆవృతాలలో అక్షరాలు తగ్గడమూ, ఒక్కొక్కప్పుడు పూర్తిగా లోపించిపోవడమూకూడా జరుగుతుంది. నాలుగు కిటతకిట ఆవృతాలపాదాలతో నడిచేపాటలు ఈ సంపుటములోహెచ్చు. వీటిలో, నాలుగో ఆవృతములో సాహిత్యాక్షరాలు మూడేవుంటాయి- కనక ద్విపదపాదాలులాగ కనబడతాయి. "పండ్లు ఫలహారములు పళ్లెరమునుంచీ" అంటే ద్విపద ఎలాగౌతుంది ?

ఈపాటలలోని రామాయణగాథలు వాల్మీకానికి భిన్నములు. ప్రజల నోళ్లలో మెదిలే విచిత్రగాథలన్నిటికీ ఈపాటలేమూలమో, లేక ఆగాథలే వీటికి మూలమో చెప్పడము కష్టము. ఓఢ్రములో విచిత్ర రామాయణమని ఒకగ్రంథమున్న దట; అదితెలుగులోనికి మూడురూపాలతో వచ్చినది. ఈరామాయణగాథలన్నీ ఆరకపు వివిధ రామాయణాలనుంచి వచ్చియుండవచ్చును. రంగనాథరామాయణ ములో కొన్నిచిత్రగాథలున్నవి. ఆకాలానికి ఓఢ్రమునుంచిగాని, ఇంకేభాషలోనుంచి గాని తెలుగుసేతలున్నట్లు కానరాదు. కనుకఆగాథలు తెలుగునాట పుట్టినవేకావాలి. రంగనాథరామాయణమే ఈగాథలను జనశ్రుతినుంచి గాని నేటి యీపాటలవలె దీర్ఘ ములు కాకపోయినా చిన్నవిగా యుండిన 'సకలపురాతన చారుగీతముల' నుండిగాని, గ్రహించి యుండవచ్చును. ఈపాటలలో నివి మట్టుకు అంతప్రాచీనములని చెప్పడా నికి సాక్ష్యముచాలదు. వీటిలో చెప్పబడిన ధాన్యాలరకాలూ, నగలభేదాలూ. ఆటల పేరులూ మనకు తెలిసినవేగాని అతిప్రాచీనములు లేవనుకుంటాను. శ్రీరామపట్టాభి షేకములోని 'నిండగంగాజలము నిలిపి యాగూనఅమర్చిన కుందనపు భమిడి కుండ

కముతోనుంచి అమర్చిన ఘటియారము' తెలుగునాట జైనుని భారతమునాటికి ఉపయోగములో ఉంది. ఇంతకంటె ప్రాచీనమైన వస్తుప్రశంస ఈపాటలలో దొరకలేదు.

ఈపాటలు నేటికాలములో గంజాముా విశాఖపట్టణమూ, గోదావరీ మండలాలలో ఎక్కువ వినబడుతున్నవి. అయినప్పటికీ సుభద్రాకల్యాణము తిరుపతినుంచీ సీతాదేవి వామనగుంటలా-బహుశా త్యాగరాజపూర్వులు నివసించిన-కంభముసీమనుంచీ వచ్చియుండుటను బట్టిన్నీ, దక్షయజ్ఞమువంటి పాటలలోని పదాలుఎన్నో రాయలసీమ మాండలికాలు కావడమునుంచీ, పశ్చిమాంధ్రదేశములో ముద్దుటుంగరమూ, సీతమ్మచెర అన్నపాటలు——ఈకోనలోనివి—వినబడుతూండడమున్నూబట్టీ, స్త్రీలసారస్వతము తెలుగునాట అంతటా వ్యాపించియుండినదే అని చెప్పవలెను. దత్తాత్రేయచరిత్ర తెలంగాణాలో మెదకుమండలములో దొరికినది. పాలమందిరి ఛత్రపురములో, సతీరంగమ్మచరిత్ర కోయంబుత్తూరు మండలములో, అంబరీషుని చరిత్ర నెల్లూరులో, ప్రహ్లాద పొదిలెలో, వినబడుతున్నవి. కనుక ఈ సారస్వతము తెలుగునాట నంతటా వ్యాపించియుండినదే అనవలెను. ఈ పాటలన్నిటినీ కూడగట్టుకొని సారస్వతమని పేరుపెట్టేయవచ్చునా అని కొందరికి సందేహము కలుగవచ్చును. అక్షరగతమైన గ్రంథములే సారస్వతమన్న అపోహ రామరాజభూషణునివంటి మధ్యయుగపండితునికి కలుగవచ్చునుగాని, నాటి చీకటికోణములపైన పరిశోధన వెలుగులు ప్రసరించే నేటిచైతన్యపురోజులలో విద్యార్థులకుకూడ కలుగనవకాశములేదు. కంచుకాగడావేసి వెతికి చూస్తే ఒక్కగానొక్క సీసపద్యపు పాదములో కవిత్వము దొరికే శైవకవి శ్రీరంగ మాహాత్మ్యము సారస్వతమేనా? మాదయగారి మల్లన, కందుకూరి రుద్రయల హేయిమాయిగారడీకథలు, విభక్తులు బిగించి రచించిన పద్యాలకట్టలు (ఉదాహరణ) సారస్వతమేనా? ప్రతిభావ రసపరిపుష్టములు స్త్రీలపాటలేనా సారస్వతముకావు? గణాచార్యుల పద్యాలకుప్పలు. సారస్వతము, లయాభిమానుల అందపుటడుగులు సారస్వతముకావు! కుత్సాస్యసూయికుపరీక్షకై ర్నమణ్యాస్సురక్షతః పాతితాః. స్త్రీలపాటలలో కథాసౌందర్యమూ, కథనసౌందర్యమూ వైవిధ్యమూ కలవు. 'పండితులు' గమనించకుండేమూనె, ఈపాటల రచయితలు తమకుపూర్వము రచించబడ్డపాటలను పరిశీలించుకుంటూ తమరచనలు సాగించి ఈ శాఖను సరస్వతిని చేసినారు. వీటిలోవీటికి పూర్వరచయితల కల్పనల కనుకరణములూ, సుందరసన్నివేశాల దిగుమతులూ, భావసామ్యత, కనపడుతూ వీటిప్రత్యేకసత్తను నిరూపిస్తున్నవి. రాఘవకల్యాణమూ, సీతవసంతమూ, సీతఅలకా, ఋషులఆశ్రమమూ, సీతాదేవి ఆనవాళ్లూ, లంకాయాగమూ, సీతఅగ్నిప్రవేశమూ, గుహభరతుల అగ్నిప్రవేశమూ, శ్రీరామ పట్టాభిషేకమూ, ఊర్మిళాదేవి నిద్రా చక్కని కావ్యములు. చంపూరచనలలో కథనమువల్ల మనలనాకర్షించేవి ఆశ్వాసాల పొడవును దాటినవి ఏకవచ

నాన్నీ ద్వివచనాన్నీ అతిక్రమించి బహువచనములో పడ్డాయనగలమా? మరి ఈపాటలను సారస్వతమనడానికాటంకమేమిటి ?

స్త్రీల పాటలను సంపుటీకరించి తొలుదొల్త 1899లో ప్రచురించినవారు నందిరాజు చలపతిరావుగారు. తరువాత 1905 ప్రాంతంలో మంగు రంగనాథరావుగారు విడివిడిగా 'నూరుహిందూస్త్రీలపాటల'ను అచ్చువేయించి ప్రచురించినారు. వీరిద్దరూ కేవలము కథలపాటలనే వేయలేదు. మొదటివారు మంగళహారతులవంటి పాటలనూ రెండోవారు 'తులాభారం' వంటి యక్షగానాలనూకూడా వేసినారు. వీరిద్దరూకూడా రామాయణానికీ, భారతానికీ, భాగవతానికీ, శైవాగమాలకీ, వేదాంతానికీ చెందిన పాటలను అన్నిటినీ ఒకచోటచేర్చి ప్రచురించలేదు. పరిషత్తువారు ఈ సంపుటములో 42 రామాయణపుపాటలనుచేర్చి ప్రచురించినారు. వీటిలో శ్రీరామ జననము, వ్రూదరగుప్పిలు, కోవెలరాయబారము, సీతచెఱ, సీతముద్రికలువంటివెన్నో ఇదివరకు అచ్చుకానేలేదు. ఎరిగినంతవరకూ రామాయణపు పాటలన్నిటినీ ఇందులో చేర్చినట్లున్నది. శాంతగోవిందనామములు శాంతాకల్యాణగాథనే చెప్పినవి కనుక చప్పనైన శాంతాకల్యాణము వదలివేసినారు. రాయలసీమలో సీతమ్మచెఱ, ముద్దుటుంగరము అని వేరేపాటలున్నవట. అవి వీరికి లభించలేదు. అవీ, ఇంకా వీరికి ఈనాటికందనివి తక్కిన రామాయణపుపాటలూ ఎవరేనా పంపితే రెండోకూర్పులో చేర్చి ప్రచురించడము బృహత్తరాంధ్రసారస్వతాభిమానులము అందరమూ కోరదగినది.

'కృష్ణశ్రీ'

సంక్షేపరామాయణము

కడునొప్పుకైలాసపర్వతంమీద । పరమశివులను తాను పార్వతమ్మడిగె ।
చందనగంధియుచేతులుమోడ్చి । శ్రీగౌరిదేవమ్మ చేసెవిన్నపము ।
యేడుకాండాలెల్లవిప్పిచెప్పకను । ఆరగించాననిఆదేవిబల్కె ।
ఆదేవిపల్కులకుమహాదేవుడపుడు । శ్రీరామకథలెల్ల చెప్పంగదొడగె ।
అయోధ్యపట్నమునసూర్యవంశజుడు । దశరథుండనురాజుయేలుతూనుండె ।
కౌసల్య సూమిత్ర కైకఅనగాను । ముగ్గురుభార్యలు కలరు భూపతికి ।
సతులముగ్గురితోను దశరథేశ్వరులు । అతిరాచపై భోగ మనుభవించుతును ।
పట్నంపుదేవియగు కౌసల్యతోడ । యేడునిడువుంభమిడి మేడల్లలోను ।
నవరత్ననిర్మిత పట్టెమంచమున । కామభోగమ్ముస కాంతకిట్లనియె ।
పుత్రులులేనివారికి పుట్టగతిలేదు । మనరాజ్య సంపదకు దగుసుతులులేక ।
అడవిగాచినవెన్నె లయ్యేమనకలిమి । పుత్రులులేనియీ తనువేలమనకు ।
పుత్రకామేష్టిపుడు చేయుదామనియు । పుడమిపతిజేసెనా పుత్రకామేష్టి ।
యాగంబునకు మెచ్చి అగ్నిహోత్రుండు । బంగారుకలశతో పాయసందెచ్చి ।
పణతులకివ్వుమని పార్థివునకిచ్చె । కలశముభూపతి చేతబుచ్చుకుని ।
ముగ్గురిభార్యలకు ముదముతోనిచ్చె । ఆపాయసాన్నంబు భక్తితోగుడువ ।
అంతటగర్భమ్ము లాయెవారలకు । శంఖుచక్రములు భుజమందుదాల్చి ।
హోమగుండమునుంచివెడలివిష్ణుండు । ముగ్గురిపణతులకు నల్గురూసుతుల ।
భూపతీయిత్తునని ముకుందుడుబల్కె । దశరథునికి సంతోషమెంతనిజెపుదు ।
నరనాధునికిసుతులు నల్గురూపుట్టి । సృష్టిలోరాక్షసుల చలపట్టిచీరె ।
నూటనాటనుబెంచె యారాజసుతుల । దశరథుడానంద మగ్నుడై యుండ ।
కౌశికుడుజన్నంబు కడువేడ్కజేయ । అసురులచెవిఘ్నంబు లగుటసూజేసి ।
దశరథేశ్వరులను దర్శించిమౌని । తగినసన్మానంబు బొందిగూర్చుండి ।
మారీచసుబాహులను మాయరాక్షసులూ । యజ్ఞవిఘాతంబుజేయుచున్నారు ।
యుర్విలోనిసుతులున్నతాబలులు । వారలను బంపియూ దనుజులను జంపి ।
యాగంబుగావుమీ కోసలేంద్రుండ । అనవిని తాహడలి రాజశేఖరుడు ।
వాకచెంప గొట్టినా పాలుగారేటి । వాకచెంప గొట్టినా నీళ్లుగారేటి ।

మాటలునేరని మారామచంద్రు । యెట్లు అడవికిబంపి నేనిలచియుందు ।
బాణమెరుగడు విల్లు సంధించలేడు । అసురగమాయలు యెట్లు గనుగొనాగలడు ।
ఆనిశాచరులనునాశిశువుయిప్పూడు । సంహరించెడుమాట సందియంబనిన ।
అతియుగ్రముతొ రాజరుషియిట్టులనియె । మీసుతుల బలములూ మీరెరుగరయ్య ।
శ్రీవిష్ణు హంశగల వాసుదేవుండు । నాలుగుమూర్తులయి నాధజన్మించె ।
వారల దర్పంబు శౌర్యోన్నతియును । ముందుజాతువుగాని రాజశేఖరుడ ।
సందియమికమాని రామలక్ష్మణుల । సరగునబంపుమీ దనుజులనుజంప ।
ఆమాటలూవిని ఆశ్చర్యమూతొ । రుషివెంటబంపెనూ యిద్దరీసుతుల ।
తల్లినగరికివచ్చి వందనంజేసి । బాణతూణీరములు చేతధరియించి ।
వెడలిరిమునివెంట యారాజసుతులూ । రాతినాతినిజేసి రమణిరక్షించి ।
మారీచసుబాహుల్రదుంచి యాగంబుగాచి । రుషిచేతబహుమాన దీవెనలుబొందీ ।
పురములు వనములు భూరిదుర్గములు । కౌశికుతోగూడి విహరించుచుండ ।
జనకచక్రవర్తి భూమిదున్నగనూ । ధరణిలోవుద్భవిలె త్రయిలోక్యమాత ।
నాతికి పరిణయ కాలంబురాగ । యెవ్వరు శివవిల్లు యెక్కువెట్టుదురో ।
వారికి మత్పుత్రి నర్పింతుననిన । యెల్లరాజులలోకి మేటియగురాము ।
త్రిపురములు సాధించిన తేజమగువిల్లు । అపుడు తనపరాక్రమం అమరులుపొగడ ।
శీఘ్రాన ఖండించి శీతచేపట్టి । అంతటజనకసుత కల్యాణమాడె ।
సీతనుచేకొని శీఘ్రానవారు । అయోధ్యకూబోవు మార్గంబులోను ।
పరశురాముండంత పోరునకురాగ । రణభూమియందునా రామునోడించి ।
అయోధ్యపట్నమున దివ్యహర్మ్యమూన । గృహప్రవేశంబు వేడుకతోజేసి ।
ఆనందశుభలీలలమరియుండగనూ । మంత్రిసామంతాది హితపురోహితుల ।
సభతీర్చికొలువున కూర్చుండిరాజు । యెల్లుండినవమికి యెనుముదులురెండు ।
పదియారుయేళ్ల ప్రాయంబువచ్చె । మనరామచంద్రులకు రాజ్యమంతాను ।
పట్టాభిషేకంబు చేయంగవలెను । వార్థక్యమొచ్చింది నేనేలలేను ।
యిలరాజ్య భారమ్ము యివ్వంగ దలచి । నీకు పట్నంబుగట్టి ముచ్చటలుదీర ।
చూచెదనాతండ్రి కరువు దీరంగ । రఘుకులపతిరామ రాజ్యంబుయేలు ।
యేలరనాతండ్రి అఖిలరాజ్యంబు । భూపతి రాముడు సీతతోగూడి ।
వుపవాసముండుట యుచితంబుఅనిరి । శిరసునమాణిక్యం చెలువముమెరయ ।
సిరిమౌళితావచ్చి అత్తలకుమ్రొక్కె । కౌసల్యకాంతలా కాళ్ళకుమ్రొక్కి ।
కైక నగరికివచ్చె కాకుత్థ్సతిలకు । దంతంబు బెట్టియు తానేగెకాంత ।

మందర అనియేటి వకమాయదాసి । కయికకు ప్రియురాలు పెద్దబాసీన ।
వచ్చి యిట్లనిజెప్పె కయికమ్మతోను । చూచితివ కౌసల్య దేవిభాగ్యములు ।
నీసుతుని గయికొనక నీవెరుగకుండ । కాకుత్థ్సునకు పట్నంబు కట్టుచున్నారు ।
పెద్దభార్యాకొడుకు జ్యేష్ఠపుత్రుండు । అగ్రజన్మితుడగు అనుజురాఘవులు ।
ధారుణీశ్వరుని తనయులాలోను । చక్రవర్తిత్వంబు చేయనున్నాడు ।
రాముక్రిందాబంటు అగును నీసుతుడు । భరతునకు పట్నంబు కట్టుమనికోరు ।
దాసిమాటలువినియు తరలాయతాక్షి । మతిమాలిన మాటలే మందరానీవి ,
రాజ్యానికధికారి జ్యేష్ఠపుత్రుండు । శాస్త్రపద్ధతిగాను రాజ్యంబు అంత ।
దశరథసుతునకు కట్టంగవచ్చు । అనుజునినన్నునూ అతదెపోషించు ।
అరువకపొమ్మని అతివతాబల్కె । మదిలోనదిగులొంది భయముపొందకను ।
కాలుకదపాకుండ కడుధైర్యముతో । మరలయిట్లనిబల్కె మత్స్యాయతాక్షి ।
కౌసల్యగద్దెక్కె నీవెక్కరాదు । కొద్దివారిలోన గూడియుందువు ।
నీసవతికుంచాన కొలిచియివ్వంగ । కుడువంగపాటయ్యె విధినీకువ్రాసె ।
సుతుడు సేవకవృత్తి జీవించుచుండు । నాడుదశరథరాజు రెండువరమూలు ।
యిచ్చియుండెనుఅడుగు మిదియెసమయంబు । మత్స్యాక్షిఅడుగుమని మగువతాబల్కె ।
తలయూచి తలపోసి యాతరుణియంత । హారములుపతకములు బన్నస్వరమూలు ।
నవరత్నసొమ్ములు కానుకలుయిచ్చి । మదినిసంతసమంది యాపద్మగంధి ।
రామునియిచటికి రమ్మనిచెప్పు । అనగవిని మంధరా అతిశీఘ్రముననను ।
యినవంశ్యతోదెల్పె యిందీవరాక్షి । కయికనగరికివచ్చె జానకీపతి ।
తల్లికి సాగిలా బడిదండముంచి । నిలుచున్న సుతుజూచి యానీరజాక్షి ।
తనయ నాపల్కులు తథ్యముగవినుమి । తండ్రిసత్యమునీవు జరుపవలెనుమ్మి ।
వరములు రెండిచ్చె వసుధేశుడపుడు । భరతునకుపట్నంబు కట్టనొకవరము ।
మిమ్ము నడవికిబంప నొకవరముయిచ్చె । పద్నాలుగూయేళ్ల ఆప్రతినజరిపి ।
రాజ్యంబుయేలుమీ రాజకుమార । ఆమాటలూవిని రామచంద్రుండు ।
కన్నులనూనీరు గిర్రుననుదిరుగ । ముఖముకళదప్పియు కళవలాపడుచు ।
కమలనాభుండపుడు తండ్రిసభకేగి । కన్నీరెబెట్టినా కాకుత్థ్సుజూచి ।
తండ్రిజేరగదీసి నాతనయనీవు । దుఃఖింపపనియేమి నాముద్దుపుత్ర ।
యేమి భయమూగల్గె యోనీరజాక్ష । తల్లులుతమ్ములు తగినబంధువులు ।
యెవ్వరుయేమనిరొ యిప్పుడేదెల్పు । తప్పకఖండింతు ధారుణీశ్వరుడ ।
ఆమాటలూవినిసుమంత్రుడనుమంత్రి । కయికగోరినవరము రాజుకెరిగించె ।

ఆమాటయాలించి హడలిదశరథుడు । యెడలేనిశోకాబ్ధి మునిగిదుఃఖించి ।
కైకయున్నట్టియా నగరికేతెంచి । కాంతనుజూచియూ కాంతుడూబల్కె ।
రామునడవికిబంప నోరెత్తువచ్చె । అగ్రపుత్రుండుండగా అతివపట్నంబు ।
నీసుతుకుకట్టుటా నీతియేజెప్పుమా । రాజభార్యవుగదా రవ్వలేమిటికి ।
స్త్రీబుద్ధిప్రళయాంతక మనుమాటయిపుడె । నిజమయ్యెనో భామ నిలువెల్లవిషము ।
నీకునిర్మించెనే యాకమలభవుడు । యేనుగుల నడుగుమీ గుర్రాలనడుగు ।
రాజ్యంబులడుగుమీ రత్నాలనడుగు । యింతినీవడిగినవి యాకుంటినయిన ।
రామచంద్రునిఆన లక్ష్మణునిఆన । నీసవతికౌసల్య సుమిత్రఆన ।
విభునిపల్కులువిని వెలదితాలేచి । భగ భగమండేటి యగ్నిచందమున ।
కన్ను లెర్రగజేసి కాంతునితోబల్కె । అలనాడువరములా ఆరణ్యమందు ।
యిచ్చితివిగా రెండు యిందీవరేశ । ఆడితప్పగదగునె అధికులకుయెందు ।
పలికిబొంకుదురయ్య పార్థివోత్తములు । మారుబల్కకనీవు మహారాజయిపుడు ।
రామునడవికిబంపు పద్దాలుగేండ్లు । భరతునకుపట్నంబు కట్టిపార్థివుడా ।
లేకున్నసుతుజంపి నేజత్తుననెను । నాసుతుకురాజ్యంబు యియ్యకుంటేను ।
పరపురుషభాగ్యంబు నేజూడలేను । కడుశోకమగ్నుడయి కోసలేశ్వరుడు ।
నాకొడుకునడవులకు పంపగోరితివా । జగతిలోనీకీర్తి జనులెల్ల జెప్ప ।
యేలయీ అపఖ్యాతి పొందెదవుకొమ్మా । అనుచువిలపించుచు మూర్ఛతో నున్న ।
పట్నంపుదేవికె పణతులూదెల్ప । కయికనగరికివచ్చె కౌసల్యయంత ।
పతిజూచిశోకించి పతిముఖముదుడిచి । అతివదుఃఖముతోడ పతికిట్లులనియె ।
అలనాడువరములూ యేలయిచ్చితివి । పూర్వజన్మమందు జేసి నాకృతము ।
కుడువకతీరునా యెట్టివారలకు । అనుచుతనయునిదీసి తాగారవించి ।
యెవ్వరికన్నులలో మండెనోమంట । యెవ్వరి నేత్రాల చిచ్చుబెట్టిరిమొ ।
యెడబాపుజేసెనే పాపదైవంబు । మాకేలబుడితివిర ఓరామచంద్రా ।
కయికకుపుడితేను రాజ్యమేలుదువు । అనగపయనంబాయె జనకులల్లాడు ।
అన్న పోకడచూచి లక్ష్మణుడుగదిలె । నాతండ్రినీవుండు మయోధ్యలోను ।
నీకన్నముందుగా మేముబోయెదము । యేలోకమునననయిన భూకాంతలెల్ల ।
పతివిడచినుతువెంట వత్తురాతల్లి । తల్లినివోదార్చి శ్రీరాఘవులు ।
పరగునయేతెంచె జానకికడకు । తనపతికంబజూచి జానకీదేవి ।
భానుడూ ఉదయించి పదిగడియలాయె । పట్నంబుమీకింక కట్టరదియేమి ।
అయోధ్యపట్నంబు భరతునిదాయె । ఆరణ్యవాసంబు మనకయ్యెసీత ।

చేడెలుచరియించ వత్తురోరారా । జానకినీవుమా తల్లికడనుండు ।
పతిపల్కులూవిని సతియడలుచూను । ఆ హాహాశ్రీరామ అయోధ్యవాస ।
జనకుడు యేమని చేసెపరిణయము । అగ్నిహోత్రముతోడ సూత్రంబుగట్టి ।
అంగనరొావిడువనని శపథంబుజేసి । బెల్లమూజీలకర్ర శిరసునునుంచి ।
చేసినబాసలూ అడవిగలిసినవా । మానుజారినతీగె మ్రానుతోగాని ।
మానుబోయినవెనుక మరిబ్రతుకగలదా । తీగెనుబుట్టింది గురివెంపగత్తి ।
తీగెబోయినవెనుక మరిబ్రతుకగలద । దీపంబుతోగృహము దీపిల్లుగాని ।
లేకున్న ఆగృహము చీకటయిపోవు । మాకుమీతోనుండ లోకంబుగాని ।
లోకేశయికనొంసు లోకంబుగలదా । అనుచుదుఃఖించేటి సతిముఖముచూచి ।
జాలిబొందియుతనా రమణినిబిలచి । రమ్మిముమ్మాటికి యోహంసగమన ।
నమ్మవలెనాయనుజు సౌమిత్రితోడు । నాముద్దుతమ్ముడా ప్రియలక్ష్మణూడ ।
అడవులతిరిగియు అలసటజెంద । కష్టపడనేమిటికి అయోధ్యనుండి ।
భరతునికి మంత్రిగా పాలనలుచేయి । అనగను లక్ష్మణుడు అన్నతోబల్కె ।
మిమువిడచి యుండుట నీతిగాదయ్య । పట్నంబుయేలినా పరవాసమున్న ।
పట్టినపాదంబు పట్టువిడువాను । అనుచుపాదమునున్న అనుజునీదీసి ।
పోదామురమ్మని పొందికతొజెప్పి । అంతిపురికీబోయి అమ్మతోజెప్పి ।
శలవునుబొందియు మమ్మచేరూమి । అత్యంత భక్తితో శ్రీ లక్ష్మణుండు ।
సరగునయేతెంచి తల్లికిని మ్రొక్క । బాలప్రాయపువాడ చిన్నిలక్ష్మణుడ ।
పన్నెండుయేళ్లది యాజనకసూత । పలుకంగనేరదు పనులునేర్వాదు ।
రాముజూతామంటె బలురాజసుండు । యెండవానలుతాను యెరుగడెన్నడునూ ।
అడవులలోనెట్లు చరియించనేర్చు । అడవులకేగుమని యెట్లుదీవింతు ।
యెన్నడుచూలాయె యెన్నడూగంటి । యెన్నడు పెంచితిర నిన్నురఘురామ ।
యెన్నడుపెండ్లాయె భూమేలుటెపుడు । యెన్నాళ్ల అడవిలో యుందువుర తండ్రి ।
మాకళ్లలోయిపుడు చిరియిసుకజల్లి । మమువిడిచిఅడవులకు పోయెదవపుత్రా ।
యీమిద్దెమేడలు దివ్యభవనములు । సింహాసనంబులూ మణిగోపురములు ।
అయోధ్యరాజ్యంబు గజతురగమూలు । జోగులజంగాల కధికారమగునా ।
యీయేడులోకములు యినవంశతిలుకా । యెవ్వరిరాజ్యమని యేలుదికనేను ।
నాతండ్రిఅడవులకు పోయెదవబిడ్డ । నీవువచ్చినదాక నేనిల్వసుమ్మి ।
తండ్రిని వోదార్చి శ్రీరాఘవుండు । జనకజనుచేబూని లక్ష్మణునితోడ ।
తననగరు యెడబాసి కలువరముబొంది । నాలుగుదిక్కులూ కలియంగజూచి ।

సుమంతుని ముఖంచూచి సూర్యనందనుడు । అరణ్యమునకేగ మార్గంబుయెట్లు ।
విల్లునుఅంబులూ ధరణిపయినుంచి । హస్తములుముణుచుకుని మ్రొక్కెలక్ష్మణుడు ।
సృష్టంతనీవునుమీ శ్రీభూమిదేవి । అచ్యుతునిఅడుగులకు వొత్తకుడి రాళ్లు ।
అనుచు ధరణికిమ్రొక్కె అందరుసుతరలి । రఘుపతిముందరను సౌమిత్రివెనుక ।
అవనిసుతయూనడచె నారణ్యములకూ । పొడుపుచుక్కావలెను పొందుగానీవు ।
అడవులలోతిరుగ అమిరితివి సీత । మీనాక్షి నీపుణ్య మెట్టిదోగాని ।
మాభాగ్యములు అరణ్యములు పాలాయె । యింతకంటెసుఖము లేదుపొమ్మనుచు ।
సంతోషచిత్తుడయి కదిలిరాఘవులు । యింతితో కూర్చుండె యిరువిందక్రింద ।
యిరువింద నీవింత చల్లనయియుండి । కౌసల్యకంటెనూ ప్రేమజూపితివి ।
కయికయిచ్చిన నార చీరెలేదేసి । కట్టుపుట్టంబులు చెట్టుపయినుంచి ।
శీఘ్రింబుగా నార చీరెలేగట్టి । చిత్రకూటానికి చెయ్యెత్తిమ్రొక్కె ।
భూషణంబులుదీసి భూమిపాలకులు । తామరపూసలు తులసిపూసలును ।
గుచ్చినపేరులు హారముగదాల్చి । కస్తూరికుంకుమయు తగదుడిచివేసి ।
ముత్యంపునామమే ముఖమునకుదీర్చి । జడలువేసెదనయ్య సౌమిత్రిరమ్మా ।
అనగచిరునవ్వుతో లక్ష్మణుండేగ । జడలల్లసాగిరీ సర్వేశ్వరూలు ।
కురులుకురుచయ్యెను చేతికినిరావు । జడలుచేతకావు సౌమిత్రినాకు ।
అనుచతమ్ముని శిరసు తొడలపైనుంచి । సౌమిత్రికిజడలల్లెజనకునల్లుడు ।
రాఘవునికల్లెను అనుజులక్ష్మణుడు । శీతమ్మకువేసె ఆచక్రధరుడూ ।
తల్లిజేసిన విధము తలపోసుకొనుచు । తపవేషమొకనాడు దాల్చియుండిరి ।
యెండ వానలచేత హారంబు లేక । కటకటలాడుచు కన్నీరునించి ।
వున్నట్టిఅన్నను జూచియనుజుండు । వ్యాఘ్రచర్మందెచ్చి వసుధనుబరువ ।
అర్ణ్యమందునా రుషితీరునున్న । రాసుతుడుగూర్చుండె రమణితోగూడ ।
పతినిజూచిసతీ తహతహాపొంది । హడలంగదొడగెను భూసుతాయంత ।
హడలెడుపతిజూచి ఆదివిష్ణుండు । అబలజానకినీకు మనసందుయేల ।
భయపడుకారణం సుదితిరోచెప్పు । సుదతిజానకినీవు సుమంతుగూడి ।
పోయెదవె మాకొమ్మ బంగారుబొమ్మా । వత్తువామావెంట వనవాసములకు ।
అవనిపతివిడిచినే నరుగపొమ్మనెను । విల్లునుఅంబులు ధరణిపయినుంచి ।
మంత్రిపుత్రుండయిన సుమంత్రుడపుడు । హస్తములుముడుచుకుని శెలవులిమ్మనగ ।
రావణాసురవయిరి పినతల్లితోను । అడవులకు మేము యరిగితిమాని ।
మాతల్లి కౌసల్యతోజెప్పుమనెను । కైకసుమిత్రలగు తల్లులకుజెప్పు ।

మాయక్క శాంతకూ చెప్పుమీపోయి । అయోధ్యపట్నాన కాపురంబున్న ।
వృద్ధులకు పెద్దలకు శీఘ్రానజెప్పు । ముందరిత్రోసను కూడిలక్ష్మణుడు ।
సంఘటిలిరాజిలు గంగనిధిగనిరీ । క్రొత్తగావస్సేంది శ్రీకరపుగంగా ।
వడిగొనిదిరిగేటి జలనిధినిజూచి । వడికొంటిదించుమని వాలిరకుగులకూ ।
గుహునిభక్తికిమెచ్చి వడికొంతదించె । గుహుని సావామీద అథర్మసుతులు ।
జనకజతోగూడి యెక్కికూర్చుండి । యెక్కించిరిదిప్రియా యిదిపట్టవాడ ।
గంగమధ్యామందు నడిభాగమందు । సుడిగొనితిరుగంగ సుదతితాజంకె ।
పద్మాక్షిభీతిల్లి పణతిజడసినను । శ్రీరామచంద్రులూ తొడనుజేర్చుకొని
కేలుబిగించితే శీతఘుడియూను । కదలకుండగవాడ పదిలముగనడుపు ।
లక్షణంగంవారి రాజుతమ్మునప్పు । లక్ష్మణాయానావ పదిలముగనడుపు ।
వాడదిగి మూడడుగులోకమేరసడచి । రఘునాథఅరణ్య మెంతదూరమ్మ ।
నడుపలేకనుకాళ్ళ పొక్కులునుబొక్కె । పూచగాచేతులను రక్తాలువిగెను ।
చంద్రబింబముబోలు ముఖమెల్లవాడె । సతిముఖముకై జూచి పతియంతనవ్వి ।
రామఅడవులలోకి రాకుండుమంటె । బుద్ధిలేకను నీవు వెంటవచ్చితివి ।
నడుపుమీకుభమగును నలినాక్షియనగ । అడుగులుతడబడి ఆకోమలాంగి ।
తొడగాళ్ళువేసెనూ పతిజూడగాను । కఠినంపురాళ్ళలో మేదినీతనయ ।
యెట్లునడువగలేదు యెత్తుకుందాము । నడచుచునున్నట్టి నరనాధుతోడ ।
పరమపతివ్రతా తనపతికి యిట్లనెను । సతినిపతులుమోసి వ్రతమునడుపుదుర ।
రఘునాధయిదిజూడ లక్షణంగాదు । శ్రీకరంబుగమీ శ్రీహస్తములు ।
మాకిచ్చిరక్షించు లోకేశతనయ । పరమాత్మమీకరం పట్టినడిచితె ।
అయోధ్యపట్నాన వున్నట్టిమాకు । వెలపలిహస్తాన వెలదిచేపట్టి ।
లోపలిహస్తాన ధనసుచేపట్టి । చేరెదము యీతోవ వెళ్ళెదముగిరికి ।
మహరుషుల ఆశ్రమాలటు గానవచ్చె । కిన్నరకింపురుష యక్షగంధర్వులూ ।
రెప్పవేయకరాము వొప్పుజూతూరు । తాపసికన్నెలే రూపుగలస్త్రీలు ।
నిన్నుజూస్తున్నారు నీరజనేత్రి । మమ్మజూచియుతరుల మాటునకుజనిరి ।
వారలువున్నట్టి వనములకుజనుమా । పతియాజ్ఞబుచ్చుకొని పద్మాయతాక్షి ।
హంసగమనావెళ్ళె అతివలాకడకు । చుట్టుదిరుగానిల్చి సుదతులందరును ।
యెట్టిలావణ్యామొ యెట్టిరూపంబొ । యిట్టిస్త్రీలూగలర సృష్టిలోపలను ।
అతివకట్టికళలు బ్రహ్మదేవుండు । చతుర్భుజములనిండ చేసెగాబోలు ।
మేలుకన్నులవాడు మేఘశ్యాముండు । చేతనంబులవాడు చంచలానేత్రి ।

యిరువురుయేమగుదు రువిదరోదెల్పు । శ్యామలదేహుండు నాదుపతిసుమ్మి ।
విల్లుచేబూనిన వాడునామరిది । జనకుడుస్తండ్రి దశరధుడు మామ ।
వింటిమీపూర్వంబు కంటిమీనేడు । కంటిమిమాతళ్ళ కరువెల్లదీర ।
ఓశమ్మనీవిప్పు డడవులలోకి । వొంటరిగవస్తివే యిందీవరాక్షి ।
యిర్రులుదుప్పులూ యెలుగులూపులులు । గండుమృగంబులూ కారెనూబోతులు ।
కూర్రజంతువులన్ని తిరుగాడుచుండు । భయములేకనుతిరుగ మనసొప్పుటెట్లో ।
అనుచుముదితలుతమలో ఆనందపడుచు । ఖర్జూరఫలములు కదళిఫలములును ।
అంజూరఫలములూ అవిద్రాక్షపళ్ళు । కొమ్మలనిమ్మపళ్ళు కోమలికియిచ్చె ।
గంగరేగుబండ్లు కమలాక్షికిచ్చె । తనకిచ్చినాపళ్ళు ధారుణీతనయ ।
జనకసుతతాదెచ్చి విభునికందిచ్చె । ఆదేవతాస్త్రీలు యరిగిరడవులకు ।
రఘుపతినవ్వుచూ దేవితోబల్కె । పద్మాక్షియీవనములో ఫలములన్ని ।
ఆరంగిచానీకు తృప్తగూనటవే । జనకుని తనయనై జానకిగ పెరిగి ।
అయోధ్యరామునకు పట్నంపుసతినై । పట్టాభిషేకంబు చేయదలచీతె ।
కైకకుమీతండ్రి యిచ్చునావరము । ఆకులలమూదిని అడవిబ్రతుకంగ ।
పిన్నత్తకైకచే చేకూడెగదా । ఫలములకుకొదువేమి పరమాత్మమనకూ ।
చక్కనికొలనందు సాన్నంబులాడి । మంత్రజపనిష్ట నీమములుగావించి ।
అచ్చోటిబ్రాహ్మణులు యాబ్రహ్మరుషులు । ఆశీర్వాదంచేసి అక్షింతలివ్వ ।
శిరసునధరియించె దశరధాసుతుడు । తండ్రిపోయినవార్త త్రయిలోక్యపతికి ।
రుషులవల్లనువినియు అవుతారమూర్తి । హడలియేడువదొడగె ఆరాటమొందె ।
శ్రీరాముజూచియు శీతదుఃఖించె । సౌమిత్రిఅంతటా అన్ననోదార్చి ।
సరయుపూనదిలోన స్నానంబుజేసి । తిలదర్భఅక్షతలు తీవ్రముగదెచ్చి ।
పిత్రుకార్యంజేసిరి క్రమముతోడుతను । పదిదినములూగడిపె భానుకులుడంత ।
జనకసుతతామరా కొలనుకేతెంచి । చల్లగాపసుపాడి కొమ్మలన్నిలిపి ।
పద్దాలుగుయేండ్లు అడివిపాలించి । మరలిఅయోధ్యకు మేముచేరితిమా ।
ముత్యాలతోపూజిస్తు రత్నాలపూజ । మాణిక్యాలతోపూజ మగువనేజేస్తు ।
పట్టుచీరలుయిస్తు పద్మాయతాక్షి । చిలుకపల్కులతోటి శీతపల్కగను ।
చిరునవ్వునవ్వుచూ శ్రీరాఘవుండు । కొమ్మకుమ్రొక్కితివ కొలనుమ్రొక్కితివ ।
కొలనులోనున్నయా హంసతతికిమ్రొక్కితివ । కొమ్మకునేమ్రొక్క కొలనుకీమ్రొక్క ।
కొలనులోనున్నయా హంసతతికినేమ్రొక్క । శ్రీవిష్ణులక్ష్మికీ బ్రహ్మభారతికి ।
గౌరిశంకరులకు దండంబుబెడితి । మ్రొక్కితిముగ్గురికి హస్తములుమోడ్చి ।

గంగకు మ్రొక్కితే గతులిచ్చుగాని । రాజ్యంబులిచ్చునా యోహంసగమనా ।
విష్ణుండనేనవుదు నీవులక్ష్మివి । శంకరుడనేనవుదు నీవుపార్వతివి ।
బ్రహ్మయునేనగుదు భారతివినీవు । గంగగావక్కతిని గావింతుననెనూ ।
అత్తకుసవతొచ్చి అడవులకుబంపె । జలమ్మ్రేసపతయితె తలమునిపోను ।
యెండవానలుబడక దిట్టమయిపుండు । సకలతరుపులుగలా పూదోటలోను ।
శాలగట్టూమని అవనిపతిబల్క । తాళవృక్షంబులూ హింతాలతరులు ।
దూలవాసములుగా తానునిర్మించి । మోదుగనారతో పెందెలునుగట్టి ।
అడవిలోఆకులు కప్పుగాబరిచి । యిమ్మయినశాలయూ లక్ష్మణుడువేసె ।
శాలలోపలజేరి శ్రీరాఘవుండు । దేవితోపవళించె తృణసెజ్జపయిని ।
రాక్షసకులమంత రాముచే తణగ । వేడ్కతోమారీచుడు కనకమృగమాయె ।
వెండివి చారలూ పైడికొమ్ములు । పర్ణశాలవాకిటా ఆడేడియాడె ।
పసిడిమృగమునుజూచి పణతిజానాకి । పరమాత్మయామృగం పట్టితెమ్మనెను ।
తమ్ముడుసౌమిత్రి యన్నతోబల్కె । అన్న మాయలలేడి తగదునుమ్మనెను ।
అనేకదేశములు నదిపర్వతములు । ఘోరఅరణ్యములు నడచివచ్చితిమి ।
బంగారుమృగమును కంటిమేమనమూ । ముక్కునుచెవులునూ మునుకోతబడ్డ ।
రక్కసిమాయలవి రఘునాధచూడూ । ఆశదిబుట్టితే పీటికీచేటూ ।
సతినేలదెచ్చితివి దండకాటవికి । అడిగినవస్తువులు యివకుంటిమయినా ।
అయోధ్యఅడవిగా ఆవనితజూచు । కోరినవస్తువులు తరుణికివకుంటె ।
ధవళాక్షితనవార్ని తలుచుతూనుండు । మనసయినయట్టివి మగువకివకుంటె ।
కాంతలోలోపల గోజిల్లుచుండు । విల్లునుఅంబులూ చేపట్టిరాము ।
తమ్ముణ్ని సతివద్ద కాపలాయుంచి । పణతిరోయిదిమనకు గంథంబుఅనుచు ।
సతిముఖముకై జూచి పతియేగసాగె । పుడకలుగొరుకుచు పూరిమేయుచును ।
గంతులువేయుచు చెంగలించుచును । చెట్టుపుట్టలు చెలగిదాటుచును ।
అందందినిలచుచు అట్టెయెరుగుచును । కనబడికనబడక కాననాసీమ ।
తిరుగుచునున్నట్టి జంతువుపైని । దశరథసుతుడేసె అగ్నిబాణంబు ।
హాసీతలక్ష్మణా యినవంశతనయా । కావుమినన్ననుచు కనకమృగమవలి ।
దనుజరూపుతోను ధరణిపైద్రెళ్ళె । అంతరిక్షమందు ఆయార్తరవమూ ।
అవనిజ వినితన మరిదికిట్లనియె । లక్ష్మణవినవయ్య మీఅన్నమాట ।
అనుజునిచేతను ధరణీశులకు । యేమియుత్పాతంబు సంఘటిల్లెనో ।
అవశకునమ్ములు అటుగానవచ్చె । వేగంబుగాబోయి మీయన్నజూడు ।

నా

అచ్చటరామునీ గనువాపలేరు । హడలుచుండెడివనిత కనుజూడూబల్కె ।
సప్తసముద్రాలు యేకమయినాను । పద్నాల్గుభువనములు భస్మమయినాను ।
యేడుసాగరములు యింకిపోయినను । జగన్నిశ్వరులకెపుడు భయములేదమ్మ ।
ఆమాటలువిని అతివకోపించి । కన్నుయెర్రనజేస్ని కాంతమాషించి ।
సవితితల్లీసుతులు శత్రువులుగార । అనుజూభరతూవంటి తమ్ముడవుగావ ।
వకడురాజ్యంబేలు వకడాలిగోరు । వకరిసతినీగోర వంశముండూనా ।
ఆమాటలూవినగ ఆలక్ష్మణునకు । కషువులోచెయిబెట్టి కలిపినట్లుండె ।
కర్ణాసటూలాలు గుచ్చినట్లుండె । అగ్నిమంటలుబుట్టె తాపంబుగగ్గె ।
అనరానిమాటలు ఆడితివినన్ను । వినరానిపల్కూయీ వివరించితీవి ।
పణతిరోసీపాల కర్మమెట్లుంవో । యేడుగిరుయీగీసిలఆనెట్టిచెప్పి ।
పుట్టలలోవున్న భుజగేంద్రులారా । పురుషోత్తమునిభార్య మీభూమినుండె ।
కొండలలోవున్న వోమృగములారా । గోవిందునీభార్య మీగిరీనుండె ।
ఆకాశవాణియా ఓభూమిదేవి । దశరథునికోడలు మీభూమినుండె ।
మునులార రుషులార భూజంబులార । జనకునికూతురూ మీభూమినుండె ।
అన్నిఆసలుబెట్టి లక్ష్మణుండేగ । మాయవేషముతోను రావణుడువచ్చి ।
పున్నానపొంగిన సముద్రునీవలెను । యేరూపముతోను వెళ్లదునోయనుచు ।
యెట్టిరూపంబుతో యింతిదేగలనో । నానిజరూపంబుతో వెళ్లితినయినా ।
నిలువునాప్రాణాలు విడుచునాదేవి । బాలప్రాయంబుతో వెళ్లితినయినా ।
సిగ్గుపడిఆచేడె పల్కదేమోను । వృద్ధబ్రాహ్మణవేష మేతానువేసి ।
విభూదిరుద్రాక్ష లమరంగబెట్టి । దర్భాసనంబును చేతధూరియును ।
చేబూనివణుకుచూ చెలియదగ్గిరకు । వంటనుప్రాణాలు లేనట్టివలెను ।
ఆడుగడుగుకూ ఆదినారాయణనుచూ । కపటంపుసన్యాసి కడువేగవచ్చె ।
వచ్చుసన్యాసికీ యెదురుచనుదెంచి । అర్ఘ్యపాద్యంబిచ్చి దండంబుబెట్టి ।
కలిగినఫలములూ రుషికిచ్చెకాంత । ఫలములారాగించి సురద్వేషిఅంత ।
యెంతఫలమేనీకు యిందీవరాక్షి । పులులువెలుగులుగలవు పొలతియీయడవి ।
వొంటరిగనుంటివీ పతియెందుబోయె । యెందుబోయెనేపతి సుందరీమణిరో ।
అనగరాక్షసితోడ ఆయంబుజాక్షి । వినవయ్యవకమాయ కనకంపులేడి ।
వచ్చిమాపర్ణశాల వాకిటానాడె । పసిడిమృగమునుజూచి దుర్బుద్ధిదోచి ।
పరమాత్మనామృగం తెచ్చిమ్మనంటి । పతినిదలపోయుచూ అతివదుఃఖింప ।
కన్నులనీరపుడు కాల్వలయిపార । యేలవగచేవుసీత నీధవునికన్న ।

యిందీవరాక్షిరో ఆత్ముడనుగాన । రాజ్యసంపదలకు చెడినరాముని ।
కందమూలముదిని కాలంబుగడిపే । దుషితీరున్నట్టి యారామచంద్రు ।
చేపట్టిచేడెరో సుఖియింతువటవె । రావెలంకకుశ్రీవు యోరాజహంస ।
నవరత్నసొమ్ములు నాతిజేయిస్తు । మిద్దెలున్నేడలూ దివ్యభవనములు ।
యేనుగులుగుర్రాలు మేలందలములు । బాళ్ళసలుదాసీలు బహుపరిజనులు ।
యేలంగపట్నంపు దేవినీజేతు । లంకపట్నముయేలు ఓవంతిగమనా ।
మండోదరిమొదలుగా అందరీసతులు । హెచ్చుగాజూతురే యిందీవరాక్షి ।
అనిపల్కిపదితలలు రాక్షసుడుజూపె । పదితలలుజూపగా పడిమూర్ఛబొందె ।
మూకమామిడివిరిగి పడ్డచందమున । గోపచుట్టాపయిని రోకలీపోటు ।
చెవులోపోటుకుతోడు సన్నాయిజోడు । జంపుచుకోపుచుూసె వణకుచునున్నట్టి ।
భూమిపైనున్నట్టి భూపుత్రిజూచి । గడ్డపెళ్లాగించి రథముపైబెట్టి ।
పగదీరె ననితలచి గగనమునకెగిరి । యేగుచుంతగమూర్ఛ దెలిసిజానాకి ।
శ్రీరామసతినయ్య సీతనాపేరు । అమరంగదశరథుని తనుగుకోడల్ని ।
కూర్మితోజనకునీ ముద్దుకూతురినీ । లక్ష్మణునివదినెనూ లక్ష్మిదేవంద్రు ।
ఆతఆరవములతోటి వెడలెనా రథము । వైనతేయునిభ్రాతజటాయువంత ।
ఆతఆరవమూవిని రణముకూదగిలి । ఓరిరావణనీవు రామునీసతిని ।
దొంగతనమూగాను యేలదెస్తీవి । డించిపోతేనిన్ను రక్షింతుగాని ।
అనుచుపంతముబట్టి పక్షములచేత । రథముగొడుగులుతన్నె రెక్కలులుతన్నె ।
శిరములుభుజములు నెత్తురులుగార । కలవరమునూబొంది సురద్వేషిజంకి ।
రెండురెక్కలనడుమ ఆయువనియెరిగి । చంద్రాసియుధముతో పక్షినేయగనూ ।
వేరుతోవృక్షంబు కూలినారీతి । ప్రాణావశిష్టుడయి పుడమిపైబడియె ।
యేగెనురాక్షసుడు అంతరిక్షమున । రుష్యమూకాద్రియు సుదతితాగాంచి ।
వొడలిసొమ్ములుదీసి వస్త్రమునగట్టి । సుగ్రీవువనములో సుందరీవయిచె ।
దశముఖుడాలంక శీఘ్రానజొచ్చి । అంధకారదవిలో అశోకనీడ ।
అసురాంగనలమధ్య ఆసీతనుంచె । సీతముఖమప్పుడే చిన్నబోయుండె ।
జానకిముఖమపుడె జయముచెడియుండె । యిందీవరాక్షిని జూచిరాక్షసుడు ।
నారచీరలుగట్ట నాతినీకేల । పట్టుచీరలుయిత్తు పద్మాయతాక్షి ।
పుడమిపైశయనించ నేలభూపుత్రి । హంసతూలికలుండె నటులేచిరమ్మి ।
మన్మథరాజ్యంబు మనముయేలుదము । యెదురనిలచీనట్టి దశకంఠుజూచి ।
నీతోటిబల్కరా నీచాధమూడ । అమరంగవకతృణం అతివచేపట్టి ।

యీపూరిపుడకతో పల్కెదాననుచూ । గజముకు సింహముకు యెంతఅంతరువో ।
అంతహెచ్చూతగ్గు రామునకునీకు । గోష్పదకుకుక్క కుయెంతఅంతరువో ।
అంతహెచ్చూతగ్గు రామునకునీకు । హస్తిక్షిమశకముకు నెంతయంతరువో ।
అంతహెచ్చూతగ్గు రామునకునీకు । నక్కకుపుల్లికినీ యెంతఅంతరువో ।
అంతహెచ్చూతగ్గు రామునకునీకు । రాక్షసుడాధిపు రఘురామునాటా ।
యెలుకవలెమాణిక్య మెత్తుకునివచ్చి । యిరవుదప్పబింకముతొ దిరిగేవు ।
పేదబ్రాహ్మణుంటు బహుసేతిశాలి । నీతండ్రిపౌలస్త్యు డఖిలవేదాంతి ।
వుద్యానవనములో యుల్లిచందమున । పరువుచెడపనునిన్ను పుట్టించెబ్రహ్మ ।
నీలంకయేలుకుని యెదిగిబర్తికుహిమి । అనుచుకఠినపుమాట లవనిజాబల్కె ।
కొలాగ్నిపమ్రిడయి బర్హ్మపుత్రుండు । యింద్రాదులిచ్చినా చంద్రాయుధమ్ము ।
చంద్రవదననుగొట్ట చెయ్యెత్తిజూపె । మండోదరిమొదలగు మగువలందరునూ ।
పణతులజంపుట బహుదోషమాని । వద్దువద్దనుచునూ పారదోలిరి ।
ఆయుష్షుమూడుటను లంకజెడుటకునూ । ధరణిపతియుసురంత దనుజానకుదగుల ।
పుత్రమిత్రులతోటి బుగ్గియగుటకునూ । ఘాపుత్రిపెస్త్రీవా బుద్ధిహీనుండ ।
మనుజులతోపోరు మనకేలచెవుమీ । సతిపల్కులూవినిదనుజేశ్వరుండు ।
లజ్జించితానేగె చదురుస్థలమునకూ । రక్కసుకువెళ్ళగా త్రిజటాలేచి ।
బహుమంచికలగంటి మదవతిరొవినుమీ । రాముడేనుగనెక్కి రాగకలగంటి ।
నీమరదిభరతుడూ ఘామేలగంటి । నీలసుషేణుడు జాంబవంతూడు ।
అంజనుడుసుగ్రీవు డాయంగదుండూ । లక్ష్మణసహితముగ కపిసేనగూడి ।
సేతువుగట్టియు లంకంతగాల్చి । రావణువధియించి రాజ్యమంతయును ।
తమ్మునికిదాగట్టి నిన్నుచేకొనియు । వేడుకతోఅయ్యోధ్య కేగకలగంటి ।
కనకమృగమునువేసి మళ్ళెరాముండు । కాంచెనుతమ్మునీ కాకుస్థకులుడూ ।
పతిలేనిసతివిడిచి నీవురాదగునా । వనములోయాఅబల యెంతహడలూనో ।
తలిరుబోణులగతీ దలచవయితీవి । అనగ వినిలక్ష్మణుడు అన్నతోబల్కె ।
అనరానిమాటలు అవనిజాబల్కె । పడరానిమాటలు భామతాబల్కె ।
అచ్చటవనదేవతలసాక్షిబెట్టి । నిలువలేకనువస్తి యోనీరజాక్ష ।
తమ్ముణ్నిఅనలేక భరియింపలేక । తనకుతానేసంబలించుకునిరాజు ।
తమ్ముడుత్రైలోక్య పతితోడగూడి । పర్ణశాలాచేరె పద్మలోచనుడు ।
పర్ణశాలాలోన సీతలేదాయె । జలములులేనట్టి ఆబావివలెను ।
సస్యంబులేనట్టి క్షేత్రంబువలెను । ఫలములులేనట్టి వృక్షంబువలెను ।

దేవుడులేనట్టి ఆలయమువలెను । భూపతిలేనట్టి రాజ్యంబువలెను ।
నాథుండులేనట్టి నాతిచందమున । చంద్రుండులేనట్టి యానిశిరీతి ।
సూర్యుండులేనట్టి యాదివముభంగి । పాఠ్యమిస్తజదివినా వేదంబువలెను ।
దివ్వెలేనట్టియా గృహముచందమునా । సీతలేనిశాల చిన్నబోయుండె ।
నేగదేబిల్చితిని రాగదేసీత । యొందులదాగితివా యేలబోయితివా ।
బంగారుచెంబుతో వుదకంబుదెచ్చి । పాదములుకడుగుటకు పణతిరావేమె ।
చలువమడతలుదెచ్చి తల్పాన్పునొత్తి । వీవనవిసరుచూ యింతిరావేమె ।
నేగదేబిల్చితిని రాగదేసీత । యొందులదాగితివా యేలబోయితివా ।
లక్ష్మన్ననాడిన మాటలకునీవు । లజ్జించిదాగితివ యోహంసగమనా ।
సౌమిత్రినాడినా మాటలకునేను । హోరిత్తెమన్నిస్తి పోయిందువదనా ।
నేగదేపిల్చితిని రాగదేసీత । యొందులదాగితివా యెటులదోయితివా ।
యింతినీవడిగినా బంగారుమృగము । తెచ్చితినిదానికీ చెచ్చెరనుజూడు ।
పుడమిపైనున్నట్టి రథముదారాలు । భూమిజనుచేకొన్న పుడమిగోతులునూ ।
చూచిశ్రీరాఘవులు కడుమూర్ఛబోయె । అన్నశోకముజూచి హడలెసౌమిత్రి ।
ధైర్యంబుదెచ్చుకని అన్నకిట్లనియె । పతులకొరకుసతులు హడలుచుదుగాని ।
యేలోకమందయిన పతులుహడలుదుర । దేవలోకమునకు యేగినాగాని ।
దేవేంద్రువధియించి యాసీతదెత్తు । పాతాళలోకమున కేగినాగాని ।
నాగేంద్రువధియించి యాసీతదెత్తు । వనములనుదాగినను బిలములనున్న ।
ఛేదించినేదెత్తు సుందరీమణిని । చుప్పనాతినియేల చూచెజానాకి ।
తరుణిముక్కుచెవులు కోయమనకేల । మారీచుడేమిటికి మాయలేడయ్యే ।
వల్లవాభరియేల కోరెనామృగము । పట్టితెచ్చుటకేల పుట్టెదుర్బుద్ధి ।
చెలియన్ననేమిటికి జేష్టలూబల్కె । మాతవరమడుగుటకు జనకుడిచ్చుటకు ।
సీతనుదెచ్చియూ వనముజొచ్చుటకు । మాయరాక్షసుతోను మగువయేగుటకు ।
కాకుస్థవంశమున కర్మవశములకూ । కైకయేమీజేసె కారుణ్యానాధా ।
వనమందుపొదలందు గుహలయందూన । వనజాక్షివెదకుచూ వాలిమర్దనుడు ।
భానుకులతేజుండు పణతివెదకుచును । పక్షులవృక్షాలమునుల నడుగుచును ।
లంకమార్గముబట్టి పోవుచుండగను । వైనతేయునిభ్రాత యాపక్షిరాజు ।
అరామరామనుచు ధరణిపడియున్న । ఖగకులపతిజూచి కాకుస్థుడడిగె ।
యెవ్వడవురవోరి విహగపుంగవుడ । పక్షంబులూగూలి వక్కలైయుండ ।
కారణంబేమిటీ ఖగపతీదెల్పు । ఆదివిష్ణునిజూచి ఆపక్షిరాజు ।

అవనిజనురావణుడు గొంపోవువార్త । తానుయుద్ధముచేసి సుడిగొన్నవార్త ।
రావణునిపురికేగు మార్గంపువార్త । వార్తలన్నియుదెల్పి వదలెప్రాణములు ।
పక్షిరాజూపుణ్య మెట్టిదోగాని । కన్నపుత్రుఖివలెను కమలనాభుండు ।
ఉత్తరక్రియజేసి గౌతమిలోగల్పి । శబరియిచ్చినపండ్లు తానారగించి ।
శబరికిమోక్షంబు శీఘ్రినయిచ్చి । రుష్యమూకముజేరి రామలక్ష్మణులు ।
వృక్షంబుక్రిందనే గూర్చుండగాను । సూర్యసూనుండగు సుగ్రీవుడుజూచి ।
బంపెనుహనుమంతుని రాముసన్నిధికి । వచ్చెనువానరుడు వసుధేశనడిగె ।
తెలిపెనులక్ష్మణుడు అంజనీసుతుకు । వాలినితాజంప వసుధయునుగట్టి ।
కపిసేనతోరాజు లంకకునేగ । ప్రతినలుజరిపియూ సంధిదగచేసి ।
వాలనగ యెవ్వరూ వాడికీనీకు । యేలపగబుట్టెనో యెరిగింపుమనగా ।
ఆయింద్రనందనుడు నాకుభ్రాతయగు। యెడలేనిబలముతో యేకచక్రిముగ ।
పృధివినిగలయట్టి శూరులందరిని । రణమునగూల్చెను కపిశేఖరుండు ।
చూచినంతటచేరు యెదుటిబలమంత । బలియుండుదుందుభి యసురాక్షసుండు ।
యుద్ధముజేయూచూ వాలిచేమడిసె । దుందుభిశవమున్నూ కాలితోదన్న ।
గిర్రునపైకెగిరి గిరిమీదబడిన । చూచెనురుషివరుడు యాదనుజశవము ।
యెవ్వడుయీగిరి యెక్కినానుగాని । మారుమాటాడక మడియునట్లుగను ।
శపధంబుజేసెను ఆయతివరుండు । నాపత్నిచేకొనీ నన్నుగొట్టంగ ।
మంత్రులుమేముంటీ మీగిరీయందు । అనిదెల్పిభూదేవి తొడుగులూయిచ్చె ।
కౌసల్యపట్టికీ కానుకలుయిచ్చె । కానుతలుచేకొనీ కళ్ళనద్దుకుని ।
శ్రీదేవినగలెల్ల రూపించిచూచి । దిగ్గునధరణిపయి వ్రాలెరాఘవులు ।
ప్రాణవల్లభసొమ్ము పతితానుజూచి । ప్రాంణబులూసోలి పరవశుండాయె ।
ఆహాహశ్రీరామ అయోధ్యవాస । పరాక్రమంగలరామ బలరామచంద్ర ।
యింతికొరకయి నీవుచింతింపదగునా । మంత్రులందరితోను కపిరాజుగూడి ।
శీతలంబగునట్టి యుదకములుదెచ్చి । శీతగంధముతోడ శీతపుష్పమునా ।
శైత్యోపచారంబు అయోధ్యపతికి । శాయంగకన్నెత్తి అనుజుతోననియె ।
వరకంకణంబులు సూడిగంబూలు ః ముక్కుముంగెరయును కణ్ఠాటిములమణులు ।
పాదములుఅందెలూ బన్నస్వరమూలు । అవనిజదాల్చినవి యవియగునొకాదొ ।
కట్టుబట్టలపెంగు కాంతదీకాదొ । అనియడుగధరణిపతి కనుజుడిట్లనియె ।
కోమలిసొమ్ములూ కొన్నియెరుగుదునూ । అందెలుయూచెలివి సందేహమేల ।
వనజాక్షిబాహులా కంకణాలగునూ । నీలాలకమ్మలు నెలతవీసుమ్మీ ।

పద్మదళనేత్రివే పసిడిగాజూలు । నగలుయేమనివై చె నిచటసుగ్రీవ ।
అంతరిక్షమందె బోవుచూనుండి । దేవరా వకకన్య యివివై చిపోజె ।
దేవతలుశ్రీరామదేవునీసతివి । వత్తుపవారలూ జూచియిమ్మనగ ।
పుచ్చుకుదాచితిని పుడమీశవినుమీ । మెచ్చెసుగ్రీవునకు యిచ్చెఅభయమ్ము ।
సప్తతాళముచాటున వాలినీవేసె । సూర్యసుతునికిగట్టె కిష్కింధపట్నంబు ।
వాలిమరణమువిని వనితతావచ్చి । నిష్ఠురోక్తులుబల్కె శ్రీరామచంద్రు ।
సుగ్రీవునికిమంత్రిగా అంగదునిజేసె । తారనుమోదార్చి తమ్మునిబిలిచి ।
చేతిముద్రికయిచ్చె శ్రీలక్ష్మణునకు । సేనలలోవున్న హనుమంతుబిలిచి ।
హనుమన్నచేతికే యిచ్చిముద్రికను । వనచరుడవినవయ్య వానకాలమ్ము ।
దరిజేరవచ్చెను వనితనూవెదుక । సాగరంబూదాటి రాలేముయిపుడూ ।
సాగరంబూదాటి లంకమార్గంబు । తెలుసుకొనిఆకాశ వీధినీబోయి ।
శ్రీరాములాసతికె శ్రీపుణ్యపతికి । అన్నముద్రికనీవు ఆనవాలిచ్చి ।
ఆపతివ్రతసీత నడిగితి ననుమి । అసురులకు లయకాల మొచ్చెనాయనుమి ।
మదిలోనరాఘవుని మరువకామనుమి । హారామహారామ యనుచుయేప్రొద్దు ।
పలువరించుచునుండు మాపణతిసుమ్మీ । రమణివెదుకంగజల రాసియూదాటి ।
లంకపట్నముజొచ్చి కపికులోత్తముడు । మేడలూమహళ్లు దివ్యభవనములూ ।
అక్కడిక్కడఅనక యెల్లస్థలములనూ । వెదకికానగలేక వనమునకునేగి ।
అశోకమూక్రింద నున్నవణతినిజూచి । వృక్షంబుపయినెక్కె శ్రీరామమాత ।
రామునమాతనుజూచి మాట్లాడవెరచి । రావణుమాయనీ రమణితాజంకి ।
మాయకపివచ్చెనని మాట్లాడవెరచె । భామినినీపతికి నేబంటుసమ్మా ।
నామాటనిక్కమ్ము నమ్ముసీతమ్మ । అయోధ్యరాములది యానవాలిచ్చె ।
అటుపయినిలక్ష్మణుని దండంబుజెప్పి । ముద్రినిముద్రికా చేతికందిచ్చె ।
దుఃఖజలధినిమునిగి యాజనకకన్య । పలునొవ్వమరదినీ బల్కెనమాట ।
యెడలేని దోషాలు వెంటనే దగిలె । అబలయగుసౌమిత్రి నాడినామాట ।
అరమరలేకనూ యనుభవిస్తిని । శిరోమాణిక్యంబు కపికిచ్చియతివ ।
శ్రీఘనరాజుని రమ్మనీజెప్పు । అశోకముక్రింద వున్నదనిజెప్పు ।
రావణునిజంపి రమణిగొంపొమ్ము । జీవంబులేకుండ ఘటమున్నదనుమి ।
అంతటనెలవొంది మర్కటారాజు । వుద్యానవనమెల్ల తాద్రుంచివయిచి ।
అసురపుత్రుండగు నక్షయునిజంపి । లంకగోపురమెక్కి రణగోలజేసి ।
కూర్చుండ యిదినీకు నీతికాదనుచు । కనకస్తంభమునకు కట్టుత్రాళ్లతెచ్చి ।

కట్టిరిరాక్షసులు హనుమంతునపుడు । తననుకట్టినకట్లు తాద్రెంచివైచి ।
యెగిరివెళ్ళెనులంక పట్నంబులోకి । రావణుకొలువునకు రయమునజనెను ।
యెవ్వడవురా కోతి నీకింతక్రొవ్వు । యేమిటికొచ్చితివి నాదుపట్నముకు ।
యిట్లనెనురావణుతో సృష్టిచదూత । కిష్కింధపాలించు సుగ్రీవరాజు ।
సూర్యవంశజునితో సంధిదగజేసి । వాలినితాజంపి పణతిగన్గొనను ।
ననుబంపెలంకకు యాకపీరాజు । వనచరునిబంటును హనుమంతుడంద్రు ।
శ్రీరాముడెవ్వరో యెరిగింపుమనగా । శూర్పణఖకుతా ముక్కుచెవులునుగోసె ।
ఖరదూషణాదులను క్షణమునసుద్రుంచె । మారీచునరగడియ మర్దనముజేసె ।
అట్టిరామునిబంటు అతిపరాక్రముడ । సీతనుదెచ్చుటా నీతిగాదూర ।
దొరవనిపించుకుని దొంగతనమేల । రాజువనిపించుకుని యీరవ్వయేల ।
భూలోకమాతనూ యిచ్చిశరణొందు । యీకున్న సతిసుతుల తోడజచ్చెదవు ।
కపిపల్కుమాటలకు దనుజపతియంత । అతికాయమహాకాయ యాఖడ్గరోమ ।
వృచ్ఛికరోమసర్పరోమ యాదనుజభటుల । చెచ్చెరబిలిచియూ వనచరేశ్వరుని ।
వాలమ్ముముట్టించి అగ్నిదగిలించి । వనచరేశ్వరునిపుడు వడిగ జంపండి ।
లంకేశుదూతలూ బొంకముతోబోయి । నారచీరెలుమంచి పట్టుచీరాలు ।
హంసావళీపట్టు తెల్లచీరలును । జానకీపుట్టంబు వకటి దిగవిడిచి ।
పట్నానగలవన్ని వస్త్రాలుదెచ్చి । తిలతైలమొకనూరుకోట్ల భాండములు ।
వస్త్రంబులన్నియును నూనెలోముంచి । కోటిదనుజులుకట్టె కోతివాలముకు ।
అగ్నిహోత్రముదెచ్చి అసురులంటించ । పెరిగెనుహనుమన్న యొకకొండపొడుగు
పాపకునిబొగడుచూ కేళించుచూను । వాయుదేవుండపుడు చల్లంగవిసర ।
మేడలుమిద్దెలూ దివ్యసౌధములూ । ఆలయములంగళ్ళు అన్నిఅంటించె ।
గజాశ్వశాలలూ రథశాలలూను । కొలువుకూటంబులు రచ్చసావళ్ళు ।
అంటించిపట్నంబు గగ్గోలుపుచ్చె । కుడువకపెట్టకా కూర్చినాసొమ్ము ।
భూమికర్పితమనీ పల్కెటివారు । ఆవులనువేదముగ విప్పేటివారు ।
బాలురువృద్ధులూ పరుగెత్తువారు । లయకాలమొచ్చింది యీదనుజకులము ।
యేలసీతనుదెచ్చి యీలంకనుంచె । దనుజేశునకుయేల పుట్టెదుర్బుద్ధి ।
అనిసతిపతులునూ హడలిదుఃఖించె । రామచంద్రులనంత దలచివాయుజుడు ।
వాలంబువేడికిని దానోర్వలేక । సాగరంబునముంచె యాకపీతోక ।
కిన్నరకింపురుష యక్షదేవతలు । చూచుచుండగజొచ్చె సుగ్రీవువనము ।
చూరబుచ్చెను వనము యాహనుమన్న । ఆరగించెనుమంచి ఫలరసంబూలు ।

దూతలు యెరిగించెదశరధేశునకు । సంతోషమునవచ్చె స్వామిరాఘవులు ।
వాయుసుతుడంతట వందనముజేసి । వనితమాణిక్యంబు మనుజపతికిచ్చె ।
నక్షయకుమారాధి యసురులజంపి । లంకాపురమునంత భస్మంబుజేసి ।
పట్నముకుపడమరా అశోకవనీడ । చిన్నబోయినట్టి సీతనుగంటి ।
దనుజకాంతలమధ్య ధరణిజనుగంటి । సూర్యసుతుడునుఅంత యింద్రుమనమడునూ ।
నీలుండునలుడునూ గంధమాధనుడు । జాంబవంతుండూను సుషేణుడూను ।
వారధిగట్టిరీ సేనలునడువ । లక్షగుర్రంబులూ లక్షయేనుగులు ।
అక్షయమయినట్టి కోతిమూకలతో । రామలక్ష్మణులపుడు రయముతోనేగి ।
రావణాధీశుల దగ్ధంబుజేసి । చెరలనున్నట్టియా సురలవిడిపించె ।
జానకినిదెమ్మనెను సర్వేశ్వరుండు । ఆసీతదెమ్మనెను మరదిలక్ష్మన్న ।
అంతటరాముడు తమ్మునిబిలిచీ । అగ్నిగుండము జొరమనిపల్కె ।
ఘోరవనములకు హనుమంతుడేగి । మద్దులుమారేడు చింతప్రాకులు ।
గుగ్గిలపుతరువులు గురివిందచెట్లు । గంధపుతరువులు మర్రిమాకులు ।
తెచ్చివాయుసుతు డగ్గినిజేసె । భగభగమండగ యాభూపుత్రి ।
గంగస్నానం బొప్పుగజేసి । రామునిపతిగా మనసునదలచీ ।
గుండముజొచ్చెను జానకిదేవి । పాలసాగరమున సతియున్నట్లు ।
చల్లనగలిగెను సరసిజాక్షికీ । స్వర్గముమునుంచి దశరధుడొచ్చీ ।
అవనిజయేదని అడిగెనురాము । పోయినధనము వెదుకగనేలా ।
కాలినసీతా మనకుదొరుకునా । అనిచింతించి తండ్రితోబల్కె ।
అగ్ని హోత్రుండందిచ్చెజానకిని । పణతినితోడపయి నుంచెవిష్ణుడునూ ।
వైదేహినిదెమ్మనె మరదిలక్ష్మన్నా । సాగరముదాటి సరగునవచ్చీ ।
అందరుగూడీ రధము యెక్కిరీ । యిదిసుమీజటాయువుమడిసినాచోటు ।
కుటిలకుంతలియేగ గుతెలరుగనయితి । నీవుబోయినత్రోవలోపక్షిరాజు ।
వృత్తాంతమంతయును వివరముగ దెల్పి । ప్రాణంబులూ విడిచెనాపక్షిరాజు ।
పుత్త్రరక్రియ జేసిగౌతమిని కల్పి । పర్ణశాలాచోటుపణతినీవుజోడు ।
పాచికలువేసిమనమాడినాచోటు । నాతినీవుబోయినాయాపదీనెలబు ।
పదియుగములాయెనే పద్మాయతాక్షి । యేడుగడియాలాయెకారడవిదిరుగ ।
అనుజుతమ్ముడయిన శ్రీలక్ష్మన్న । తమ్ముడుగాడుసుమి తండ్రిగాదలచు ।
వచ్చెరాఘవులనువనచరులచేత । అచ్చుగాయీవార్తభరతుకంపారె ।
వెళ్లెనుహనుమన్న నందిగ్రామముకు । వచ్చెను మీయన్న వానరులతోడ ।

అయోధ్యపట్నముకుమిమ్ము దెమ్మనెను । పాదుకలుచేబూని భరతుడంతటను ।
యేగెను శీఘ్రమున అన్నసన్నిధికి । రామలక్ష్మణులంత అయోధ్యకేగి ।
భటులను వానరులవాకిటానుంచి । అంతిపురికేగియాతల్లులనుజూచి ।
తండ్రి మరణమువిని తల్లడించుచును । చిన్నదుఃఖముతోబోయి చింతతోనున్న ।
తనయులచేరదీసిరాదరవించి । పాలనునేతసూనేత్రములుదుడిచి ।
జనకజచెరయుంటరావణునియింట । దనుజుమదిణంచుట తరలాక్షిదెల్ప ।
వినియుదగశోకెంచి వనితనోదార్చి । అందరుచేరియూ క్షేమాననుండ ।
పట్నంబురాముపుకు కట్టంగదలచి । రంభపూర్వశి మేనకలు నాట్యమాడ ।
కిన్నెరకింపురుషయక్షులూబాడ । భేరీమృదంగములు భోరుకొల్పగను ।
వశిష్ఠజాబాలిఅదితిమునులాది । వచ్చియాశీర్వాదములు హెచ్చుగాశాయ ।
విజయభూపాలుడు సింహాసనంబెక్కి । ముగ్గురితమ్ములతో ముదమొప్పగాను ।
కో స ల దే శం బు తా నే లు చుం డె ॥

శాంత గోవింద నామములు

పాలసముద్రంమీద గోవిందరామ । భద్రాద్రిశయనూ గోవిందా । శేషపానుపుమీద గోవింద రామ । లక్ష్మితోపవళించె గోవిందా । ఆదిలక్ష్మీదేవి గోవిందరామ । శిరసు చక్కగబెట్టె గోవిందా । హస్తములు బట్టెను గోవిందరామ । పాదములు బట్టెను గోవిందా । రావణుని చెఱలన్ని గోవిందరామ । చెఱకొచ్చివున్నపని గోవిందా । అష్టదిక్పాలకులు గోవిందరామ। ఆదిదేవతలెల్ల గోవిందా। విష్ణువుతో చెప్పిరి గోవిందరామ । చెరలనుభవించియు గోవిందా । వారి, చెరలు విడిపింతురని గోవిందరామ । మేటి పట్టపుచేడె గోవిందా । నీకు యీబుద్ధితోచెనా గోవిందరామ । మనభక్తులూవారు గోవిందా । మరిక్లేశపడుతారు గోవిందరామ । మననామ మేగాని గోవిందా । మారునామ మెత్తరు గోవిందరామ । గర్భనరకంమీకు గోవిందా । యేదైవంవ్రాసెనో గోవిందరామ । భూమిమీదపుడుదురు గోవిందా । భూమిమీద పెరు గుదురు గోవిందరామ । జనకునింటాబుట్టి గోవిందా । జాతకంవ్రాయింతు గోవిందరామ । మరిపన్నెండేండ్లకు గోవిందా । మిమ్ములగలయుదు గోవిందరామ । హరిచేతసెలవంది గోవిందా । ఆదిలక్ష్మిదేవి గోవిందరామ । అంతఃపురమువెడలి గోవిందా । తామర కొలనులో గోవిందరామ । తానుమజ్జనమాడి గోవిందా । కన్నతల్లియైన గోవిందరామ । కమలములోప్రవేశించె గోవిందా । చూడరెండూకండ్లు గోవిందరామ । సుదతులకుచాలవు గోవిందా । అంతటరావణుడు గోవిందరామ । నవకోటిలింగములు గోవిందా । కొమరొప్ప పూజించిగోవిందరామ । అప్పుడు రావణుడు గోవిందా । సేవకులబిలిపించి గోవిందరామ । పుష్పములు తెమ్మనెను గోవిందా । రాక్షసులుయేగిరి గోవిందరామ । కొలనులోపల జొచ్చి గోవిందా । పువ్వులగోసిరీ గోవిందరామ । యెక్కడీనరులయ్యా గోవిందా । నాసరసు ముట్టారు గోవిందరామ । మీలంకలోజొచ్చి గోవిందా । మిమ్ముసాధింతును గోవిందరామ । రక్కసులు భీతులయి గోవిందా । రావణునితోచెప్ప గోవిందరామ । రావణుండు వినియు గోవిందా । నౌకర్లనదిలించె గోవిందరామ । పసిడిసెజ్జాబట్టి గోవిందా । సరసుకు తావచ్చె గోవిందరామ । సుమములుకోసె గోవిందా । యెక్కడీ నరుడవుర గోవిందరామ । నాసరసు ముట్టితివి గోవిందా । నిన్నునీబలగముతో గోవిందరామ । తెగటార్తునవిపల్కె గోవిందా । రావణుడుభీతిల్లి గోవిందరామ । భూమివంకజూచె గోవిందా । ఆకాశముచూచె గోవింద రామ । యిదియేమి యక్షిణో గోవిందా । నాకుప్రత్యక్షమయి గోవిందరామ । నాతోను బలికెంది గోవిందా । బరువాయె చేతులకు గోవిందరామ । బాహువులు లేవవూ గోవిందా ।

శోధించిచూడుమని గోవిందరామ । సతికినందిచ్చెను గోవిందా । శోధించి చూచితె గోవిందరామ । ఒకబాల కనుపించె గోవిందా । కనిపెంచనిబాల గోవిందరామ । కన్నులకు అగుపడెను గోవిందా । చేడెను పెంచిరి గోవిందరామ । జాతకంవ్రాయించె గోవిందా । మండోదరుపొంగి గోవిందరామ । రావణునితోజెప్పి గోవిందా । దశకంధరుడువచ్చి గోవిందరామ । కన్యకనుజూచెను గోవిందా । ఆబాలనూనాకు గోవిందరామ । రెండవ భార్యగా గోవిందా । పెండ్లిచేయుమనెను గోవిందరామ । మండోదరిదేవి గోవిందా । అదరిపడితానుండె గోవిందా । సురరాజసభకేగి గోవిందరామ । విప్రులను బిలిపింప గోవిందా । వచ్చిరివిప్రులు గోవిందరామ । తివాసులుబరచిరి గోవిందా । బ్రాహ్మణులు కూర్చుండ్రి గోవిందరామ । పంచాంగములుచూచిరి గోవిందా । లగ్నములుగట్టిరీ గోవింద రామ । వ్రేళ్లముడిచీవారు గోవిందా । ఒకప్రశ్నచూచిరి గోవిందరామ । అష్టమిశనివారం గోవిందా । అయిదుఘడియలు ప్రొద్దెక్కి గోవిందరామ । చిత్తనక్షత్రమున గోవిందా । సీతపుట్టినదినము గోవిందరామ । విచ్చిత్తుఅయిపోను గోవిందా । చిన్నమెత్తునిలువదు గోవిందరామ । రాక్షసారాజొచ్చి గోవిందా । కనకరాసులుపంచె గోవిందరామ । తరుణి నేనిపుడు గోవిందా । కల్యాణమందుదును గోవిందరామ । అతివయిచ్చటనుంటె గోవిందా । మీలంకపాడగును గోవిందరామ । అతివనుముట్టిన గోవిందా । ఆఘడియశిరసుపగులు గోవిందరామ । జనకునియింటను గోవిందా । చెలియపెరుగావలెను గోవిందరామ । అతివ పుట్టినవెనుక గోవిందా । మరిముగ్గురుపుడుదురు గోవిందరామ । ఆదివిష్ణునిసతి గోవిందా । అవుతారమెత్తింది గోవిందరామ । అపుడుమండోదరి గోవిందా । విభీషణునిబిలిచి గోవింద రామ । మరదితోజెప్పెను గోవిందా । ఆదివిష్ణునిసతీ గోవిందరామ । అవుతారమెత్తింది గోవిందా । లంకవూడుపగును గోవిందరామ । రామసతి పుట్టింది గోవిందా । మనలంక పోగొట్ట గోవిందరామ । మహాలక్ష్మిపుట్టింది గోవిందా । మందసంతెప్పించి గోవిందరామ । పట్టుచీరలుదెచ్చి గోవిందా । పక్కనుబరచిరీ గోవిందరామ । పండ్లుపంచదార గోవిందా । పసిబాలకిచ్చిరీ గోవిందరామ । ధూపములుదీపములు గోవిందా । నయివేద్యములుయిచ్చె గోవిందరామ । తల్లికిసమర్పించి గోవిందా । బాలనుయెత్తుకొని గోవిందరామ । పవళించ బెట్టిరీ గోవిందా । మండోదరిదేవి గోవిందరామ । చేతులెత్తిమ్రొక్కి గోవిందా । వెళ్ళిరావ ఋడుసుమీ గోవిందరామ । సుతునివలెజూడుమనె గోవిందా । చల్లగారక్షించు గోవింద రామ । లంకరక్షించుమీ గోవిందా । అంతటావిప్రులు గోవిందరామ । వికవికను నవ్వెరి గోవిందా । లంకరక్షించు గోవిందరామ । పన్నెండుయేండ్లకును గోవిందా । మగుడివచ్చును లక్ష్మి గోవిందరామ । తాళములువేసిరి గోవిందా । సముద్రముమిడిచిరీ గోవిందరామ । సముద్రుడు మూడేండ్లు గోవిందా । చక్కంగపెంచెను గోవిందరామ । తనకుబరువైనట్లు

గోవిందా । పాలసముద్రునికిచ్చె గోవిందరామ । మూడునెలలూఅతను గోవిందా । భామినిపెంచెను గోవిందరామ । పాలసముద్రుండంత గోవిందా । ఆదిశేషునికిచ్చె గోవిందరామ । ఆదిశేషుడునంత గోవిందా । అందముగ పెంచెను గోవిందరామ । తనకు బరువైనట్లు గోవిందా । భూమిదేవికినిచ్చె గోవిందరామ । భూదేవి పన్నెండేళ్లు గోవిందా । యిసుకతిన్నెను వుంచె గోవిందరామ । గురుపుత్రుడనునొకడు గోవిందా । గుణములు గలవాడు గోవిందరామ । తల్లితండ్రినిదాను గోవిందా । కావిళ్ళనుంచుకొని గోవిందరామ । వనములన్ద్రిప్పుచు గోవిందా । ఫలములుబెట్టుచు గోవిందరామ । అరణ్యమధ్యకుచేరి గోవిందా । అంతటావృద్ధులకు గోవిందరామ । దాహంబులాయె గోవిందా । అనపకాయ బుఱ్ఱలో గోవిందరామ । వుదకంబుముంచగా గోవిందా । బుడబుడమనగాను గోవిందరామ । యేమిటోజంతువని గోవిందా । దశరథుడు బాణందేసె గోవిందరామ । యెవ్వదోనరుడిపుడు గోవిందా । ప్రాణములుతీసెను గోవిందరామ । నాతల్లిదండ్రులకు గోవిందా । నేనొక్కతనయుడని గోవిందరామ । కండ్లయిన లేనట్టి గోవిందా । కబోదులూవారు గోవిందరామ । తండ్రిదాహముగొని గోవిందా । తీర్పగా లేనైతి గోవిందరామ । మాతల్లి దాహము గోవిందా । మీరుతీర్చండయ్యా గోవిందరామ । శాపంబులిత్తురు గోవిందా । అనుభవించూమని గోవిందరామ । సుమంతుండు శోకించె గోవిందా । మహారాజుశోకించె గోవిందరామ । యింతపాపపువేట గోవిందా । యెన్నడూ నే నెరుగ గోవిందరామ । బాణంబుతీయుమన గోవిందా । దశరథుడు తీసినను గోవిందరామ । సుమంతుడుత్తెళ్లె గోవిందా । బుఱ్ఱతోటినీళ్ళు గోవిందరామ । రాజుచేతాబెట్టి గోవిందా । మాట్లాడకుండాను గోవిందరామ । దాహములుయిచ్చాడు గోవిందా । చేతనూతడివిరి గోవిందరామ । పుత్రుడూకాడనిరి గోవిందా । హారములు పతకములు గోవిందరామ । అధికముగనున్నవి గోవిందా । నీవెవ్వరోజెప్పు గోవిందరామ । సుతుడుయేమాయెనన గోవిందా । వేటమృగమువేస్తి గోవిందరామ । సుతుడీల్గెననిచెప్పె గోవిందా । నీవెవ్వరని యడిగె గోవిందరామ । దశరథరాజనెను గోవిందా । ముదుసలులు శోకింప గోవిందరామ । యినకులుడువేడెను గోవిందా । రాజ్యమంతాయిత్తు గోవిందరామ । రమణులనిస్తును గోవిందా । మిమ్ములయిద్దరిని గోవిందరామ । కావిళ్లనుంచుకొని గోవిందా । వనములు త్రిప్పుచు గోవిందరామ । ఫలములుకోసిస్తు గోవిందా । అయోధ్యపట్నానికి గోవిందరామ । వెంటబెట్టుకపోదు గోవిందా । యెందరు అయినాను గోవిందరామ । మాకుసుతులగుదురా గోవిందా । ఆదినారాయణుడు గోవిందరామ । నీగర్భమునబుట్ట గోవిందా । హాపుత్రి పుత్రాయని గోవిందరామ । ప్రాణంబువిడుతువని గోవిందా । భూసురులు శాపంబిచ్చిగోవిందరామ । ప్రాణాదులువదిలిరి గోవిందా । దశరథుడంతట గోవిందరామ । నమస్కారములుజేసి గోవిందా । అయోధ్యకూవెళ్లె గోవిందరామ । ఢంకానాబోతులు గోవిందా ।

భేరీమృదంగములు గోవిందరామ । రథగజతురగములు గోవిందా । యక్షగంధర్వులూ గోవిందరామ । యెదురుగారాగాను గోవిందా । అవతలికిబంపించి గోవిందరామ । చిన్నబుచ్చుకరా గోవిందా । అంతిపురికేతెంచి గోవిందరామ । దేవికౌసల్యతో గోవిందా । కడువేగ మేజెప్పె గోవిందరామ । మాకువెల్తులులేవు గోవిందా । బాలుడులేనివెల్తి గోవిందరామ । చంకబాలనుచూచి గోవిందా । చిన్నబోయెనురాజు గోవిందరామ । చిన్నబోయిరాజు గోవిందా । చాపపైపవళించె గోవిందరామ । కౌసల్యమహాదేవి గోవిందా । పతికిపాదములొత్తె గోవిందరామ । సుమిత్రమహాదేవి గోవిందా । సురటీలువేసెను గోవిందరామ । అంతట మహారాజు గోవిందా । కౌసల్యతోబల్కె గోవిందరామ । యెన్నిరాజ్యములయిన గోవిందా । యేలితినేనయిన గోవిందరామ । యెన్నిదేశములయిన గోవిందా । చూచితిని నేనయిన గోవిందరామ । పుత్రులూలేనట్టి గోవిందా । పుట్టుదరిద్రునయితి గోవిందరామ । పుత్రులుద్భవించ గోవిందా । పుట్టగతిచూపించు గోవిందరామ । అప్పుడుకౌసల్య గోవిందా । మహారాజుకిట్లనె గోవిందరామ । పుత్తరపుభూమిని గోవిందా । ఋషివర్యుడున్నాడు గోవిందరామ । అచటకీచనుదెస్తె గోవిందా । పుత్రులుకల్గుదురు గోవిందరామ । పుణ్యులము అవుతాము గోవిందా । అంతట మహారాజు గోవిందరామ । పుత్తరభూమికేగె గోవిందా । ఋషివరున్ని చూచి గోవిందరామ । ప్రదక్షిణనమస్కారంజేసె గోవిందా । రాజునుఋషిచూచిగోవిందరామ । యెన్నడూరానివారు గోవిందా । రానుకారణమేమిగోవిందరామ । మాకోర్కెలీడేరె గోవిందా । మాతపసుపండెను గోవిందరామ । అంతటమహారాజు గోవిందా । ఋషితోనుబల్కెను గోవిందరామ । యెన్నిరాజ్యములయిన గోవిందా । యేలితినినేనయిన గోవిందరామ । యెన్నిదేశములయిన గోవిందా । చూచితినేనయిన గోవిందరామ । పుత్రులులేనట్టి గోవిందా । పుట్టుదరిద్రుడైతి గోవిందరామ । పుత్రులుకలుగుటకు గోవిందా । పుట్టగతిచూడమనె గోవిందరామ । దక్షిణభాగమందు గోవిందా । రాజఋషివున్నాడు గోవిందరామ । అచ్చటికి యేగితే గోవిందా । పుత్రులుగలుసుదురు గోవిందరామ । పుణ్యాత్ములవుతారు గోవిందా । అరుపైఅరువదివేల గోవిందరామ । సంవత్సరములకచ్చటా గోవిందా । లేకలేకావార్కి గోవిందరామ । ఒకకన్య జన్మించు గోవిందా । ఆబాలనూ పెంచితె గోవిందరామ । మీకు సుతులూకలుగు గోవిందా । యిత్తురో యివ్వరో గోవిందరామ । సంశయముగాబల్కె గోవిందా । మీవంటివారికి గోవిందరామ । తప్పకాయిత్తురనె గోవిందా । ఆడవారితోను గోవిందరామ । అతి వేగమెళ్ళండి గోవిందా । అంతటదశరథుడు గోవిందరామ అయోధ్యచేరెనుగోవిందా । కౌసల్యసుమిత్ర గోవిందరామ । పతికియెదురుగవచ్చి గోవిందా । పాదంబులుకడిగి గోవిందరామ । సింహాసనంవేసి గోవిందా । క్షేమవార్తలుఅడుగ గోవిందరామ । సతులారమీకిపుడు గోవిందా । సమ్మతమాయెనా గోవిందరామ ।

మాకుసమ్మతమనిరి గోవిందా । అంతటమహరాజు గోవిందరామ । కైకనగరుకుజేరి గోవిందా । కైకతోతాజెప్పె గోవిందరామ । అతివరోవింటివా గోవిందా । యీదినమందునా గోవిందరామ । వసిష్ఠవాల్మీకులు గోవిందా । గౌతమ జమదగ్ని గోవిందరామ । అత్రికశ్యాపులు గోవిందా । మహాఋషులుచెప్పారు గోవిందరామ । దక్షిణాదిశయందు గోవిందా । రాజఋషివున్నాడు గోవిందరామ । అచ్చటికి చనుదెస్తై గోవిందా । మనకుపుత్రులు కలుగుదురు గోవిందరామ । పుణ్యులముఅవుదుమనె గోవిందా । పతిమాటవినికైక గోవిందరామ । అదరిపడితాసుండె గోవిందా । అక్కకౌసల్యనగ గోవిందరామ । అతిపరాక్రమశాలి గోవిందా । కోరికొడుకులగంపె గోవిందరామ । గొడ్రాలనయివుందు గోవిందా । అదలించి రాజును గోవిందరామ । అవతలికి తాబంపె గోవిందా । చిన్నబుచ్చుకరాజు గోవిందరామ । నగరిలోకేతెంచి గోవిందా । రాజుతోకౌసల్య గోవిందరామ । ఆరళ్ళుబెట్టకుడి గోవిందా । అతివను మీరిపుడు గోవిందరామ । బుజ్జగించిచేరి గోవిందా । ముద్దుగాఅడగండి గోవిందరామ । వసిష్ఠగౌతముని గోవిందా । కైకనగరుకువచ్చె గోవిందరామ । అడిగినఘనమిత్తు గోవిందా । అతివరోనీకిపుడు గోవిందరామ । కోరినాధనమిత్తు గోవిందా । కోమలి నీకిపుడు గోవిందరామ । ఒక్కరికయినాను గోవిందా । పుత్రులుపుడితేను గోవిందరామ । రాజ్యమునకధిపతులు గోవిందా । రాజులు అవుతారు గోవిందరామ । నన్ను ముట్టగరాకు గోవిందా । నాథుడా నీవిపుడు గోవిందరామ । నన్ను అంటగరాకు గోవిందా । ప్రాణనాథాయనె గోవిందరామ । వసిష్ఠగౌతములు గోవిందా । వెకవెకనవ్విరి గోవిందరామ । చిన్నబుచ్చగ రాజు గోవిందా । తననగరుకేతెంచె గోవిందరామ । నాకువశమూకాదు గోవిందా । నల్లరాయిఅది గోవిందరామ । పాషాణమనిపల్కె గోవిందా । రాజుచేసిన పుణ్యం గోవిందరామ । వ్రాతఫలమిట్టుండె గోవిందా । మగువచేసిన పుణ్యం గోవిందరామ । మఱియు మంచిదిఅనెను గోవిందా । అప్పుడు కౌసల్య గోవిందరామ । కైకనగరుకువచ్చె గోవిందా । చెల్లెలారమ్మనె గోవిందరామ । ముద్దుగుమ్మారావె గోవిందా । మూడవభార్యరమ్మనె గోవిందరామ । అక్కమాటలువిని గోవిందా । కైకతామండిపడి గోవిందరామ । అక్కరో కౌసల్య గోవిందా । అతిపరాక్రమశాలి గోవిందరామ । కోరికొడుకులగంటె గోవిందా । గొడ్రాలనయివుందు గోవిందరామ । పట్టమునీవేలు గోవిందా । బానిసనుఅయివుందు గోవిందరామ । ఆదరించికౌసల్య గోవిందా । అవుతలికి పంపించె గోవిందరామ । రాజు చేసిన పుణ్యం గోవిందా । వ్రాతఫలమిట్లుండె గోవిందరామ । తన నగరు కేతెంచె గోవిందా । పతితోడతాజెప్పి గోవిందరామ । మాట మాటలు గలది గోవిందా । సుమిత్రను బంపుమనె గోవిందరామ । అప్పుడు సుమిత్రి గోవిందా । కైకదగ్గరకొచ్చి గోవిందరామ । రమణీనిరమ్మని గోవిందా । రహస్యముగజెప్పె గోవిందరామ । సుమిత్ర

చెప్పగా గోవిందా । సుదతిసమ్మతించె గోవిందరామ । మంథరతోకూడ గోవిందా । తరలి వత్తుననెను గోవిందరామ । రాజుమావాడమ్మ గోవిందా । లక్ష్మిదేవిసుమ్మి గోవిందరామ । రాజుతోకూడాను గోవిందా । రథము షీఘ్రెక్కండి గోవిందరామ । కాలినడతను మేము గోవిందా । కదలివస్తామమ్మ గోవిందరామ । కాంతలారమీరు గోవిందా । కాలినడతనువస్తె గోవిందరామ । గడియలోవత్తునని గోవిందా । కైకప్రయాణమాయె గోవిందరామ । సుదతివొప్పెనని గోవిందా । సుమిత్రజెప్పెను గోవిందరామ । కౌసల్యతోజెప్పె గోవిందా । కైకమహాదేవికి గోవిందరామ । యేమిబుద్ధిపుట్టునని గోవిందా । అప్పుడు కౌసల్య గోవిందరామ । పనివార్లబిల్పించి గోవిందా । రథముతెప్పించుమనె గోవిందరామ । ముత్యాల చేపలు గోవిందా । పగడాలకుచ్చులు గోవిందరామ । నీలాలతోరణం గోవిందా । వజ్రములు దాపించె గోవిందరామ । రథమునుతెచ్చిరి గోవిందా । కౌసల్య కెరిగించె గోవిందరామ । కైకనుబిలిపించె గోవిందా । రాజునప్పగించె గోవిందరామ । అప్పుడు కౌసల్య గోవిందా । పనివార్ల బిలిపించి గోవిందరామ । చాటించుమనిజెప్పె గోవిందా । పట్టపాలకుండ గోవిందరామ । పదికోట్ల రమ్మనిరి గోవిందా । ముట్టజాలకుండ గోవిందరామ । మూడుకోట్ల రమ్మనిరి గోవిందా । తలకడిగిరమ్మనిరి గోవిందరామ । పసుపునూనెలుపోసి గోవిందా । ముట్టజాలకుండ గోవిందరామ । మూడువేలొచ్చిరి గోవిందా । పట్టజాలకుండ గోవిందరామ । పదివేలు వచ్చిరి గోవిందా । పట్టపేనుగుదెచ్చి గోవిందరామ । హౌదానువేసిరి గోవిందా । ఛమిడికవచంపరచె గోవిందరామ । గుఱ్ఱములు తెప్పించిరి గోవిందా । ఛమిడిపల్లంవేసె గోవిందరామ । రాజును కైకమ్మ గోవిందా । దంపతులు రథమెక్కె గోవిందరామ । జయభేరివేసిరి గోవిందా । జగమెల్ల మ్రోగెను గోవిందరామ । ధనరాసులుతెచ్చి గోవిందా । కౌసల్యతాబట్టె గోవిందరామ । పసుపు కుంకుమపళ్ళు గోవిందా । సుమిత్రతాబట్టె గోవిందరామ । అనసూయరుంధతి గోవిందా । అహల్యఛాయయును గోవిందరామ । ముత్తయిదువులు వచ్చె గోవిందా । రామచిలుకలురెండు గోవిందరామ । ప్రేమతోయెదురయ్యె గోవిందా । వేశ్యస్త్రీలువచ్చె గోవిందరామ । సురభాండములువచ్చె గోవిందా । గరుత్మంతుడువచ్చె గోవిందరామ । శకునంబు తీర్చెను గోవిందా । మంచివి శకునాలు గోవిందరామ । మళ్లవద్దు పైనం గోవిందా । అందలములూయెక్కి గోవిందరామ । అంచంచ నిజలీల గోవిందా । పన్నెండు గడియలకు గోవిందరామ । పట్నంబు బయలుదేరె గోవిందా । అప్పుడుకౌసల్య గోవిందరామ । సుమిత్రతోబల్కె గోవిందా । రాజపత్నులంకాము గోవిందరామ । కైకదాసీలమనె గోవిందా । అప్పుడు సుమిత్రి గోవిందరామ । అక్కకు యిట్లనెను గోవిందా । మంథరాతోకూడ గోవిందరామ । ముగ్గురుదానిసలు గోవిందా । అప్పుడుకైకమ్మ గోవిందరామ । రాజుతో బల్కెను గోవిందా । సవతులయిద్దరు గోవింద

రామ । అందలము లెక్కిరి గోవిందా । జోడుపల్లాకీలు గోవిందరామ । [illegible]లుతీయించె గోవిందా । అప్పుడు దశరథుడు గోవిందరామ । భార్యతో [illegible] గోవిందా । యింత రావణుతోను గోవిందరామ । యింతులు నడచితే గోవిందా । సీత సమ్మతమైన గోవిందరామ । సమ్మతిగానుంటె గోవిందా । అయోధ్యయేలించు గోవిందరామ । అప్పుడు మహరాజు గోవిందా । సతితోడ బల్కెను గోవిందరామ । వసిష్ఠవాల్మీకి గోవిందా । గౌతమా కశ్యపులు గోవిందరామ । యెవ్వరుచెప్పరు గోవిందా । రథములుమళ్లించిరి గోవిందరామ । తేరుచక్రంవిరిగె గోవిందా । అంతటమహరాజు గోవిందరామ । కౌసల్యను జేకిమరి గోవిందా । మనకుహోరులాయె గోవిందరామ । మళ్లినవిపయినాయి గోవిందా । కైకపోరుచేత గోవిందరామ । కార్యమ్ముకాదనిరి గోవిందా । యింతిపోటూతోను గోవింద రామ । యింతినీతేలేము గోవిందా । అయోధ్యకుమనము గోవిందరామ । తిరిగి వెళ్శితేను గోవిందా । అష్టదరిద్రంవచ్చు గోవిందరామ । అప్పుడు సుమిత్ర గోవిందా । పెనిమిటితో యిట్లనె గోవిందరామ । చెల్లెలుకైకమ్మ గోవిందా । అతిపరాక్రమశాలి గోవిందరామ । మంథరవినకుండ గోవిందా । మనవిచేసి అడగండి గోవిందరామ । అప్పుడు మహరాజు గోవిందా । కైకదగ్గరకేగి గోవిందరామ । మంథరేదనిరాజు గోవిందా । ముద్దియను అడిగెను గోవిందరామ । కోరినాధనమయిన గోవిందా । కోమలియిత్తునని గోవిందరామ । పతిమాట వినిసతి గోవిందా । భమిడికలముదెచ్చె గోవిందరామ । బంగారు పట్టామీద గోవిందా । శ్రీకారముపెట్టి గోవిందరామ । రాము వనవాసము గోవిందా । భరతుపట్టంకట్ట గోవిందరామ । పదునాలు గేండ్లనివ్రాసె గోవిందా । కాగితంబుచ్చుకొని గోవిందరామ । ఆకైకమహాదేవి గోవిందా । చిటికెనవ్రేలితో గోవిందరామ । తేరుయెత్తినదయ్య గోవిందా । రథముతానడిపించిన గోవిందరామ । శాంతపట్నంచేరి గోవిందా । పదురయ్య కూర్చుండె గోవిందరామ । మునులుఋషులువచ్చిరి గోవిందా । భూపతులువచ్చిరి గోవిందరామ । రాజు వందనంజేసె గోవిందా । దశావతారులు గోవిందరామ । మీగర్భమునబుట్టు గోవిందా । రాజ్యమున కధిపతులు గోవిందరామ । రాజులయిపుట్టెదరు గోవిందా । నాదదీపనలంది గోవిందరామ । శాంతపట్నంవారు గోవిందా । రాజురాణువజూచి గోవిందరామ । శాంతను యెత్తుకొని గోవిందా । కోకిలాదేవొచ్చె గోవిందరామ । యేరాజ్యమేభూమి గోవిందా । యేమివంశముమీది గోవిందరామ । అర్కవంశంబనె గోవిందా । అయోధ్యరాజనె గోవింద రామ । ముగ్గురుభార్యలతో గోవిందా । రాజ్యముయేలితి గోవిందరామ । నాకుసంతతిలేక గోవిందా । శాంతకొరకువస్తిమి గోవిందరామ । శాంతమ్మనిస్తేను గోవిందా । కొడుకులు పుట్టుదురు గోవిందరామ । మేముపుణ్యులమవుతాము గోవిందా [illegible] రామ । గుండెగుబులుమని గోవిందా । మూర్ఛతోమునిగేను గోవిందరామ [illegible]

దెలిసి గోవిందా । నన్ను కన్నా తల్లి గోవిందరామ । నిన్నెట్లుయిత్తురు గోవిందా । నిన్ను యిచ్చినేను గోవిందరామ । నిమిషమోర్వగలేను గోవిందా । అదురుచు బెదురుచు గోవింద రామ । తడబడబడుచు గోవిందా । తన నగరుకేతెంచె గోవిందరామ । అప్పుడు మహాముని గోవిందా । తన జపముచాలించె గోవిందరామ । కోకిలాదేవెళ్ళి గోవిందా । ఋషితోనుజెప్పెను గోవిందరామ । అర్కవంశంబని గోవిందా । అయ్యోధ్యరాజని గోవిందరామ । ముగ్గురు సతులతో గోవిందా । పుత్రులులేకను గోవిందరామ । శాంతను యిస్తేను గోవిందా । సంతతి కలుగునట గోవిందరామ । సతి మాటవిని ఋషి గోవిందా । అహంకారులై యుండి గోవింద రామ । ఆడవాళ్ళుమీరు గోవిందా । వాదిగివుండగవలెను గోవిందరామ । ఆశ్రిమంబూలోను గోవిందా । దాగివుండూమనె గోవిందరామ । అవతలకుపోనేల గోవిందా । ఆరుట్లు పడనేల గోవిందరామ । శాంతనూదాచండి గోవిందా । దృష్టితీయించండి గోవిందరామ । గవునెనలు వేయండి గోవిందా । గమిడితియ్యవద్దు గోవిందరామ । ముగ్గురిభార్యలతో గోవిందా । మునియాశ్రమంజేరు గోవిందరామ , మండు వేసవిలోను గోవిందా । యెండబడి వస్త్రిమి గోవిందరామ । ప్రాణంబుబోయెను గోవిందా । తరువాణిదాహంబు గోవిందరామ । త్వరలోను యియ్యండి గోవిందా । తలుపులుతీసిఋషి గోవిందరామ । కమండలంలోది గోవిందా । గంగబట్టుకవచ్చి గోవిందరామ । దాహంబు యిచ్చెను గోవిందా । పిమ్మట దశరథుడు గోవిందరామ । ఋషిపాదములబడె గోవిందా । యెంతపదవిఅయిన గోవింద రామ । దైవంబు యిచ్చాడు గోవిందా । సంతతిలేదిపుడు గోవిందరామ । పుత్రసంతతి యిచ్చి గోవిందా । వంశంబునిల్పుమి గోవిందరామ । మీశాంతనిస్తేను గోవిందా । మాకు పుత్రులుగల్గు గోవిందరామ । గుండెగుబులుమని గోవిందా । రాజుతో ఋషిపల్కె గోవింద రామ । అరువదివేలేండ్లకు గోవిందా । ఒకబాల జన్మించె గోవిందరామ । ఆబాలనిచ్చియు గోవిందా । యెట్టుతాళగలను గోవిందరామ । ఆడవారిమనసు గోవిందా । అలవిగాదని పల్కె గోవిందరామ । కౌసల్య సుమిత్ర గోవిందా । ఋషిపాదాలపైబడిరి గోవిందరామ । మమ్ముగన్నతల్లి గోవిందా । మామనవి వినవమ్మ గోవిందరామ । మములక్ష్మివెళ్ళండి గోవిందా । కదలనివ్వరువారు గోవిందరామ । కోకిలాదేవిని గోవిందా । రాజుభార్యలువెదకె గోవిందరామ । రాజురావణువ అంత గోవిందా । పదపదమనుచును గోవిందరామ । కైక దోడుకవచ్చి గోవిందా । ఆశ్రిమమున వుంచె గోవిందరామ । చెట్లచాటునవున్న గోవిందా । తల్లిబిడ్డలజూచి గోవిందరామ । తరుణులిద్దరుమ్రొక్కి గోవిందా । శాంతను యిమ్మని గోవిందరామ । ఋషికాంత నడిగిరి గోవిందా । అరవైవేలేండ్లకు గోవిందరామ । మాకు ఒకబాల పుట్టింది గోవిందా । ఆబాలనుయిచ్చి గోవిందరామ । యెట్లుమేముందుము గోవిందా । కనిగొడ్రాల మవుదుమా గోవిందరామ । కాంతనూమీకిచ్చి గోవిందా । అప్పుడు

సుమిత్ర గోవిందరామ । కోకిలాదేవితో గోవిందా । నలుగురమువోతల్లి గోవిందరామ ।
పక్కగర్భమున పుడితిమి గోవిందా । మీవద్దవుంచేమి గోవిందరామ । మావద్దవుంచేమి
గోవిందా । నలుగురంకూడుకొని గోవిందరామ । అయోధ్యనుండుమూ గోవిందా । అంత
టాఋషిపత్ని గోవిందరామ । పతివద్దరకువచ్చి గోవిందా । ఆడవారితోను గోవిందరామ ।
అందరూవచ్చారు గోవిందా । అతివను యివ్వకుంటె గోవిందరామ । ఘాటుసులువొప్పరనె
గోవిందా । ఆమాటలువినెముని గోవిందరామ । అతిరోషముతోబల్కె గోవిందా । అతివ
నిత్తునని గోవిందరామ । అందరితోజెప్పితివా గోవిందా । పతిమాటలువినిసతి గోవిందరామ ।
మరలిఆశ్రమంజేరె గోవిందా । కౌసల్యనుజూచి గోవిందరామ । మగవారి యిష్టమనె
గోవిందా । యిద్దరు మఱివెళ్ళి గోవిందరామ । ఋషిపాదములపడిరి గోవిందా । మౌనికి
దయవచ్చి గోవిందరామ । శాంతసుతాదిలిచి గోవిందా । రాజుచేతిలోవుంచి గోవిందరామ ।
చెయ్యప్పగించె గోవిందా । తల్లిసేవూవెళ్లి గోవిందరామ । తమ్ములానెత్తుకొని గోవిందా ।
అయోధ్యపట్నములో గోవిందరామ । ఆడుపడుచువుగమ్మ గోవిందా । రాజుభార్యల బిలిచి
గోవిందరామ । చెయ్యప్పగించెను గోవిందా । కాయకూరలతోను గోవిందరామ । పిండి
వంటలతోను గోవిందా । పాయసాన్నమును గోవిందరామ । పణతులువడ్డించిరి గోవిందా ।
రాజుపరివారములు గోవిందరామ । మహాపురుషులు గోవిందా । అంతాను ఆరగించిలేచి
గోవిందరామ । హస్తములుకడిగిరి గోవిందా । కర్పూరవిడంజేసిరి గోవిందరామ । కోకిలా
మహాముని గోవిందా । వగవసాగిరివారు గోవిందరామ । పరివారముసంత గోవిందా ।
శాంతవప్పగించె గోవిందరామ । శాంతరేఖలుజూడ గోవిందా । వసిష్ఠుడువచ్చె గోవింద
రామ । అమ్మరమ్మనిపిలువ గోవిందా । ఆతివనవ్వెనవ్వు గోవిందరామ । చంద్రకిరణం
ధాయమె గోవిందా । అతివనూ బిలిపించి గోవిందరామ । వసిష్ఠకుజూపించె గోవిందా ।
శంఖచక్రముగలదు గోవిందరామ । కౌసల్యకూతురికి గోవిందా । వెలదివెన్నాలోను
గోవిందరామ । వెనుకచక్రముగలదు గోవిందా । కంఠసిరియుగలదు గోవిందరామ ।
కౌసల్యతనయకు గోవిందా । అతివవచ్చినవెనుక గోవిందరామ । మరినలుగురు పుడుతారు
గోవిందా । అసురసంధ్యావేళ గోవిందరామ । శుక్రవారముప్రొద్దు గోవిందా । అతివపుట్టిన
దినం గోవిందరామ । అత్తవారింటికెని గోవిందా । అరగడియవుండవనె గోవిందరామ ।
అయిదవవత్సరముకంటె గోవిందా । అతివమీనగరినుండదనె గోవిందరామ । అయిదవ
వత్సరంవచ్చి గోవిందా । తొమ్మిదిరోజులాయె గోవిందరామ । బాలకుమేమివుడు గోవిందా ।
తొడవులుంచాలేదు గోవిందరామ । పన్నెండులక్షలవి గోవిందా । తొడుగులుచేయించాము
గోవిందా । బాలతొడుగులులిచ్చె గోవిందరామ । పచ్చలపతకమిచ్చె గోవిందా । శాంత
కళ్యాణముకు గోవిందరామ । యింద్రనీలపుమణిని గోవిందా । చంద్రశాలువయిచ్చె

గోవిందరామ । కెంపులఅక్షంతలను గోవిందా । ఛమిడిపేళ్లాగంప గోవిందరామ । బంగార భాషికం గోవిందా । నవరత్నపళ్లెంబు గోవిందరామ । మధుపర్కముబుయిచ్చె గోవిందా । మంగళసూత్రము గోవిందరామ । యేడువారపుసొమ్ము గోవిందా । వుత్తరజంద్యంబు గోవిందరామ । అల్లునికి అరణాలు గోవిందా । ఆరులక్షలుయిచ్చె గోవిందరామ । పట్టపు యేనుగుసు గోవిందా । మీరుమాబాలకు యివ్వమనె గోవిందరామ । యంతసొమ్మిస్తిని గోవిందా । యింతినిమీకిస్తి గోవిందరామ । కన్యదానంబాయె గోవిందా । మాకుప్రాప్తంబు లేదాయె గోవిందరామ । మాగోత్రనామముతో గోవిందా । కన్యదానంబుచేయుడి గోవింద రామ । అప్పుడుకౌసల్య గోవిందా । దశరథుతోపల్కెను గోవిందరామ । యింతసొమ్మిచ్చారు గోవిందా । యింతినీయిచ్చారు గోవిందరామ । దానికిమనమేమి గోవిందా । యివ్వవలెనని పల్కె గోవిందరామ । అప్పుడుమహారాజు గోవిందా । కౌసల్యకిట్లనెను గోవిందరామ । కోకిలాదేవాక్క గోవిందా । కాలిమెట్టెలవిలువ గోవిందరామ । మనరాజ్యమున్నదా గోవిందా । పళ్ళెంబుధనంత్రవ్వి గోవిందరామ । పట్టుచీరలువుంచి గోవిందా । కౌసల్యచేనందు గోవిందరామ । దేవికివ్వగరాగ గోవిందా । నరమాంసమమ్మము గోవిందరామ । నాతిరో నీకిపుడు గోవిందా । కోరిభిక్షంబెట్టు గోవిందరామ । కొంగుపట్టెనుశాంత గోవిందా । పుత్రభిక్షంబెట్టుమని గోవిందరామ । పుత్రికనుఅడిగితిరి గోవిందా । పుత్రికను యిస్తిమి గోవిందరామ । పచ్చిబాలింతవు గోవిందా । వడిబియ్యముకడుదు గోవిందరామ । మహా మునినగరిలో గోవిందా । కనకపీటలువేసి గోవిందరామ । పట్నపుదేవులను గోవిందా , యిద్దరినిపిలిపించి గోవిందరామ । పట్టుకట్టు కట్టించి గోవిందా । శాంతనుబిలిపించి గోవింద రామ । కౌసల్యకప్పగించి గోవిందా । వడిబియ్యమువెరచి గోవిందరామ । వచ్చిబాలింతలు గోవిందా । పచ్చనక్షింతలు గోవిందరామ । పందిళ్లచల్లండి గోవిందా । నవ్వుచు కౌసల్య గోవిందరామ । పందిళ్ల చల్లింది గోవిందా । అప్పుడుదశరథుడు గోవిందరామ । కౌసల్యతో బల్కె గోవిందా । యింతచక్కనిచేడె గోవిందరామ । యీజగములోలేదనెను గోవిందా । యెవ్వరికియిత్తునని గోవిందరామ । ఆలోచించెనురాజు గోవిందా । శుభముహూర్తమువారు గోవిందరామ । ఋషియుచూడంగానె గోవిందా । పట్టపేనుగుదెచ్చి గోవిందరామ । హౌదానువేయించి గోవిందా । ఛమిడిపంచపరచి గోవిందరామ । శాంతతోడుకవచ్చి గోవిందా । అంబారిలోవుంచె గోవిందరామ । జయభేరివేసిరి గోవిందా । జగమెల్లమ్రోగెను గోవిందరామ । కోకిలాదేవపుడు గోవిందా । గూతురికిదిగులొందె గోవిందరామ । ఆట ప్రాయమునాడు గోవిందా । ఆటచూడగలేదు గోవిందరామ । పాటప్రాయమునాడుగోవిందా । పాడచూడగలేదు గోవిందరామ । వేకుజామునలేచి గోవిందా । తద్దిపుండాలేదు గోవింద. రామ । విత్తజములేకుండ గోవిందా । వకరికివిత్తనంబెడితిని గోవిందరామ । మొక్కలేకుండా.

గోవిందా । మొక్కవకరికి యిస్తి గోవిందరామ । వీధిలోవిస్తిరి గోవిందా । ప్రాప్తమాయె నుమాకు గోవిందరామ, అప్పుడుమహాముని గోవిందా । తనసతినివోహార్చి గోవిందరామ । పందిళ్ళలో వున్న గోవిందా । కైకమ్మజూపె గోవిందరామ । అద్భుతంబులబుషి గోవిందా । అకైకనుజూచి గోవిందరామ । అమ్మయిమ్ములమరచి గోవిందా । అందరూ యేగిరా గోవిందరామ । కౌమ్మరమ్మనిపిలిచి గోవిందా । శాంతమ్మను చేతికిస్తు గోవిందరామ । క్రుంగి యుప్పొంగేవు గోవిందా । పడబొబ్బలు పెడుతు గోవిందరామ, రాజువానంపెను గోవిందా । కైకయిచ్చటనుండె గోవిందరామ । మరచి వెళ్ళావద్దె గోవిందా । పరజనముసూ అంపి గోవిందరామ । సుమిత్రనుబంపె గోవిందా । కౌసల్యనూబంపె గోవిందరామ । యిద్దరూవెళ్ళపుడు గోవిందా । కైకదోడుకవచ్చె గోవిందరామ । రాజుకప్పాగించె గోవిందా । దంపతులు యిద్దరు గోవిందరామ । మగుడి రథముమెక్కి గోవిందా । సవతులు యిద్దరు గోవిందరామ । అందలమునెక్కిరి గోవిందా । పన్నెండుగడియలకు గోవిందరామ । పట్నంబువెడలిరీ గోవిందా । అమగతును మదీలీల గోవిందరామ । మేజువాణీలతో గోవిందా ।

శాంతను తీసుకొని దశరథుడు పురి వెడలుట.

విశేషదూరంబు గోవిందరామ । దాటివచ్చిరివారు గోవిందా । అయోధ్యపట్నముసకు గోవిందరామ । అందరువచ్చిరి గోవిందా । జగమెల్లమ్రోయగా గోవిందరామ । జయభేరి వేయించె గోవిందా । లక్ష్మివచ్చెనాని గోవిందరామ । లక్షభేరిమ్రోగె గోవిందా । కైక రాజుకూడి గోవిందరామ । రథములుడిగ్గిరి గోవిందా । కైకనగరికిజేరె గోవిందరామ, సవతులుయిద్దరు గోవిందా । అందలంబులుదిగిరి గోవిందరామ । దేవిడిముందట గోవిందా, యేనుగనుఆపిరి గోవిందరామ । ముత్యాలహారతులు గోవిందా । ముగుదలుయిచ్చిరి గోవింద రామ । వజ్రాలహారతులు గోవిందా । వారాంగనలుయిచ్చిరి గోవిందరామ । శాంతను యెత్తుకొని గోవిందా । మహరాజుతావచ్చె గోవిందరామ । ఆయోధ్యఅందరికి గోవిందా । గడపచీరెలుయిచ్చె గోవిందరామ । దశదానములుజేసె గోవిందా । మహారాజునగరిలో గోవిందరామ । కనకపీటలుపరచె గోవిందా । యిద్దరుభార్యలు గోవిందరామ । శాంతను తీసుకవచ్చి గోవిందా । మహరాజుకిచ్చిరీ గోవిందరామ । బంగారువళ్ళెములు గోవిందా । పాలొప్పబోసిరీ గోవిందరామ । ఆదిలక్ష్మిశాంతని గోవిందా । నామకరణంవ్రాసె గోవింద రామ । అరుంధతి అనసూయ గోవిందా । హారతియిచ్చిరీ గోవిందరామ. । పట్టుచీరలును గోవిందా । పదినూరులూయుంచి గోవిందరామ । చీరలుపట్టుకొని గోవిందా । వనితలిళ్ళకు యేగి గోవిందరామ । దినదినంబులునుశాంత గోవిందా । దీప్తిపెరుగుచునుండె

గోవిందరామ । కన్యపెరుగావారికి గోవిందా । కంటకంబయికోచె గోవిందరామ । యెవ్వ రికి యిత్తునని గోవిందా । మహారాజుతో బల్కె గోవిందరామ । యింద్రుడికి యిత్తునా గోవిందా । అప్పుడు కౌసల్య గోవిందరామ । పెనిమిటికి యుబ్లనెను గోవిందా । ఋషి తోను చెప్పమనె గోవిందరామ । దశరథ మహారాజు గోవిందా । మౌనితోజెప్పెను గోవిందరామ । గొప్పవారికియిస్తె గోవిందా । కొడుకులు పుడుతారు గోవిందరామ । మీకు పుణ్యలు అవుతారు గోవిందా । వటవృక్షముక్రింద గోవిందరామ । తపసులో వున్నాడు గోవిందా । దుప్పివలెనుంటాడు గోవిందరామ । నొష్టనోకొమ్మొండు గోవిందా । అతని బిలుచుకవచ్చి గోవిందరామ । శాంతనూయివ్వండి గోవిందా । కన్యకు భయమగును గోవిందరామ । శాంతనివ్వానని గోవిందా । అప్పుడూకౌసల్య గోవిందరామ । మహారాజు తోబల్కె గోవిందా । విభుడనీవు వినుమని గోవిందరామ । ఋషియు చెప్పినట్లు గోవిందా । మహామునికి యివ్వండి గోవిందరామ । సతిమాట వినిపతి గోవిందా । అప్సరసలబిలిపించె గోవిందరామ । అప్సరసాస్త్రీలు గోవిందా । అయిదుగురువచ్చిరీ గోవిందరామ । అడిగిన ధనమిత్తు గోవిందా । విదియ శుక్రవారం గోవిందరామ । ఆరుగడియలప్రొద్దుకు గోవిందా । నాటిరోజుకు మీరు గోవిందరామ । అల్లున్ని తేవలెను గోవిందా । వటవృక్షమూక్రింద గోవిందరామ । పొదరిళ్ళవున్నాడు గోవిందా । దుప్పివలె వుంటాడు గోవిందరామ । నొష్టన కొమ్మొండు గోవిందా । మంచిగంథపుచెక్క గోవిందరామ । మహరాజుతానిచ్చె గోవిందా । పసపు కుంకుమపండ్లు గోవిందరామ । దశరథుడుతానిచ్చె గోవిందా । అప్సరస్త్రీలేగి గోవింద రామ । వనమంతవెదకిరీ గోవిందా । ఆడుచుపాడుచు గోవిందరామ । అరణ్యమంతావెదకె గోవిందా । కొలనుదగ్గరజేరి గోవిందరామ । కోమలులు ఆడిరీ గోవిందా । ఆనందడీవిని గోవిందరామ । కన్నులు దెరచియు గోవిందా । కన్యలనుజూచి గోవిందరామ । రెండు కొమ్మలు వుండె గోవిందా । వీరెట్టి తపసులో గోవిందరామ । ఏపూజచేసిరో గోవిందా । ఆశ్చర్యముబొందె గోవిందరామ । రాజుఅల్లునిజూచి గోవిందా । రమణులు నవ్విరీ గోవిందరామ । మందపశువువలెను గోవిందా । మాట్లాడనేరడు గోవిందరామ । పారుటా కులుదెచ్చి గోవిందా । గట్టుమనియిచ్చిరీ గోవిందరామ । తియ్యనిభక్ష్యములు గోవిందా । తినిపించిరీవారు గోవిందరామ । రాజుయిచ్చిన నగలు గోవిందా । రాజఋషికిచ్చిరీ గోవిందరామ , కందమూలములపుడు గోవిందా । ఋషిఆరగించెను గోవిందరామ । మల్లెపూవుల పాన్పు గోవిందా । మగువలుపరచిరీ గోవిందరామ । మంచిగంధముతీసి గోవిందా । ఋషిచేతులకు పూసి గోవిందరామ । అత్తరు పన్నీరు గోవిందా । మేనున అలదిరి గోవిందరామ । సంసారమర్మములు గోవిందా । సఖియలు జెప్పిరీ గోవిందరామ । రెండుకొమ్మలు మీకు గోవిందా । యేరాజుయిప్పించె గోవిందరామ । ఈశ్వరుడుయిచ్చెనా

గోవిందా । బ్రహ్మయినయిచ్చాడ గోవిందరామ । గొప్పఋషులిముఅనే గోవిందా । దండకారణ్య మనె గోవిందరామ । పదునాలుఅఘువారు గోవిందా । పారిపోవుచునుండ గోవిందరామ । ఋషియు వెంటాతగిలి గోవిందా । కూడవత్తునానెను గోవిందరామ । అయోధ్య వెళ్లతాము గోవిందా । సీపురాష్ట్రనిరీ గోవిందరామ । నొంటిగావనములో గోవిందా । వకగడియనిలువమనె గోవిందరామ । అప్సరసలావెంట గోవిందా । మహఋషి కదలెను గోవిందరామ । ముగ్గరుకన్యలు గోవిందా । మునితోనువుండిరీ గోవిందరామ । ఇద్దరుకన్యలు గోవిందా । రాజుదగ్గరకేగి గోవిందరామ । అతికష్టపడ్డాము గోవిందా । అల్లున్నితెచ్చాము గోవిందరామ । అప్పుడు దశరథుడు గోవిందా । అతి సంబ్రిమునపొంగి గోవిందరామ । చక్కనిఋషిదని గోవిందా । ఆచెలులుజెప్పిరి గోవిందరామ । చక్కని వాడని గోవిందా । చెలులు సంతోషించి గోవిందరామ । అతివశాంతమ్మకు గోవిందా । తగ్గవరుడేకాడ గోవిందరామ । కౌసల్యసుమిత్ర గోవిందా । కన్నీరుబెట్టిరీ గోవిందరామ । కూతురుచేసినపుణ్యం గోవిందా । వ్రాతఫలమిట్లుండె గోవిందరామ । అల్లుడుచేసినపుణ్యం గోవిందా । మఱియుమంచిదిఅనెను గోవిందరామ । దశరథుడువెళ్ళి గోవిందా । ఋష్యశృంగునిజూచి గోవిందరామ । సముద్రమువలెపొంగి గోవిందా । ఇంతచక్కని వరుడు గోవిందరామ । ఈభూమిలోలేడు గోవిందా । వందనముచేసిరి గోవిందరామ । దీవెనలు తాయిచ్చె గోవిందా । వివాహకాలంబు గోవిందరామ । మీకుకావలెనయ్య గోవిందరామ । రాజకన్యయితేను గోవిందా । రమణిసీవద్దను గోవిందరామ । నాతనయ శాంతను గోవిందా । నీకు యిచ్చెదననెను గోవిందరామ । పుత్రకామేష్టిసేయ గోవిందా । పుత్రులు పుడుదురనె గోవిందరామ । రాజు అల్లుడుమీరు గోవిందా । రాచకట్టుకట్టండి గోవిందరామ । బంగారు వస్తులు గోవిందా । నిలువుటంగీలు గోవిందరామ । రాజఋషికిచ్చిరి గోవిందా । ముస్తాబు చేసిరి గోవిందరామ । నిలువు సొమ్ములువుంచి గోవిందా । అలంకరించిరి గోవిందరామ । దశరథునికి చూపించె గోవిందా । సానకపుకావిక్కు గోవిందరామ । పదివేలు తెచ్చిరి గోవిందా । ఋషియు రాజువచ్చె గోవిందరామ । సతులు యిద్దరువచ్చె గోవిందా । జయభేరి వేయించె గోవిందరామ । గంధంబు బూసిరి గోవిందా । గంధవడి జల్లిరి గోవిందరామ । కట్నాలు యిప్పించె గోవిందా । రాజు అల్లునితోను గోవిందరామ । బంధువర్గం బెవరు గోవిందా । తల్లెవరుతండ్రెవరు గోవిందరామ । వూరేది పేరేది గోవిందా । వివరించుమని వల్కె గోవిందరామ । తల్లితండ్రిని యెరుగ గోవిందా । వూరెరుగ పేరెరుగ గోవిందరామ । అంతట దశరథుడు గోవిందా । వశిష్టుని బిలిచి గోవిందరామ । యెవరి సుతులని యడుగ గోవిందా । మాండవ్య మహామునికి గోవిందరామ । సుతులువీరని బల్కె గోవిందా । వారికిమనమిపుడు గోవిందరామ । లేఖలు వ్రాయవలె గోవిందా ।

బ్రాహ్మలని వ్రాతుమా గోవిందరామ । రాజులని వ్రాతుమా గోవిందా । రాజులని వ్రాసితే గోవిందరామ । మనవిడిదికీ వస్తారా గోవిందా । రారోయనిసంశయం గోవిందరామ । మహా మునితో గూడి గోవిందా । మంచివేళలుజూచి గోవిందరామ । లేఖలువ్రాసిరి గోవిందా । శ్రీవేదమూర్తులు గోవిందరామ । యజన యాజనపరులు గోవిందా । షట్కర్మనిరతులు గోవిందరామ । మాండవ్యమహాముని గోవిందా । బావగారికిఅనుచు గోవిందరామ । అయోధ్యయేలేటి గోవిందా । దశరథమహారాజు గోవిందరామ । అనేకదండములు గోవిందా । మీతనయుడైనట్టి గోవిందరామ । ఋష్యశృంగునికి గోవిందా । తనయశాంత నుయిచ్చి గోవిందరామ । విదియ శుక్రవారం గోవిందా । ఆరుఘడియలప్రొద్దెక్కి గోవింద రామ । అశ్వినినక్షత్రమున గోవిందా । మిథునలగ్నామందు గోవిందరామ । పరిణయం చేతునని గోవిందా । నాటిరోజుకు మీరు గోవిందరామ । సపరివారముతోను గోవిందా । తల్లిరమ్మనుచును గోవిందరామ । పచ్చని అక్షింతలు గోవిందా । మాపందిళ్ళ తేవద్దు గోవిందరామ । మాడయెత్తు సొమ్ము గోవిందా । మగువకు తేవద్దు గోవిందరామ । అనుచు లేఖలువ్రాసి గోవిందా । లేఖలు మడిచియు గోవిందరామ । మహామునులంతటా గోవిందా । ఋషిపల్లెకువెళ్ళి గోవిందరామ । లేఖలుపంపివ్వగా గోవిందా । విప్పిచూచుక చదివి గోవిందరామ । మహామునులతోజెప్పె గోవిందా । తనయుడు ఋష్యశృంగునికి గోవిందరామ । రాజుకూతురు నిత్తుననిగోవిందా । విదియ శుక్రవారం గోవిందరామ । ఆరుఘడియలప్రొద్దు గోవిందా । పరిణయం చేతుమని గోవిందరామ । నాటిరోజుకు మనల గోవిందా । అందరిని రమ్మనె గోవిందరామ । రాచపిల్లయితేను గోవిందా । రమణి అక్కర లేదు గోవిందరామ । వద్దని మనమిపుడు గోవిందా । అప్పుడురుషిపయుడు గోవిందరామ । మహామునితో జెప్పెను గోవిందా । రాజర్షి కుమార్తె గోవిందరామ । మహారాజు మీకు యిచ్చిరి గోవిందా । మునితో జెప్పెను గోవిందరామ । పుత్రకామేష్టి వ్రేలిస్తే గోవిందా । పుత్రులు పుడుతారు గోవిందరామ । వారు పుణ్యులు అగుదురు గోవిందా । అప్పుడు మహా ముని గోవిందరామ । మహాదేవితో జెప్పె గోవిందా । మనతనయుడు గోవిందరామ । ఋష్యశృంగునికి గోవిందా । మహారాజు కూతురు గోవిందరామ । విదియ శుక్రవారం గోవిందా । ఆరుగడియలప్రొద్దెక్కి గోవిందరామ । పరిణయం చేతురట గోవిందా । నాటి రోజుకు మనల గోవిందరామ । అందరిని రమ్మనిరి గోవిందా । యేనాటి ఋష్యశృంగుడు గోవిందరామ । యేనాటితనయుడు గోవిందా । అయిదు నెలలబాలుడు గోవిందరామ । అడవి తపసుకువెళ్ళి గోవిందా । నాటివానిని మీరు గోవిందరామ । నేటికి తెచ్చితిర గోవిందా । అప్పుడు మహాముని గోవిందరామ । మహాదేవి కిట్లనెను గోవిందా । అంత వారిబిడ్డకు గోవిందరామ । మనమేమి పెడతాము గోవిందా । మొన్నప్రొద్దుటివేళ గోవింద

రామ । మూసివాయనంలోని గోవిందా । మెట్టెలుసూత్రంబు గోవిందరామ । దగ్గరను వున్నవి గోవిందా । నాతికి వెయుతాను గోవిందరామ । గుండుముత్యాల నత్తు గోవిందా । కూతురువద్ద నుండె గోవిందరామ । అదిపట్టుకువచ్చి గోవిందా । శాంతకు యిస్తాను గోవిందరామ । నాచెవులమద్దికాయలు గోవిందా । కోడలికి యిస్తాను గోవిందరామ । మొన్నప్రొద్దటివేళ గోవిందా । మూసి వాయనంలోన గోవిందరామ । మేలికమ్మెయుచీర గోవిందా । ఆచీర యిస్తానండి గోవిందరామ । అప్పుడుమహాముని గోవిందా । తనయునికిట్ల నెను గోవిందరామ । అంత వారిబిడ్డకు గోవిందా । యింతచేలిక సొమ్ము గోవిందరామ । రాజఋషి అనగాను గోవిందా । లక్షలకు అధికారి గోవిందరామ । దశరథుని నగరందు గోవిందా । దశావతారులు గోవిందరామ । ఋషిపల్లెవారు గోవిందా । పెండ్లికి వెమువరు గోవిందరామ । నల్లపూసల జేర్లు గోవిందా । నెలతలుగుచ్చిరి గోవిందరామ । పసుపు కుంకుమపండ్లు గోవిందా । పణతులు పట్టిరి గోవిందరామ । పండుటాకులుమడుపు గోవిందా । కాంతలు బట్టిరి గోవిందరామ । వేదఘోషంబతోను గోవిందా । విప్రులు తరలిరి గోవిందరామ । పెండ్లివారు వచ్చిరని గోవిందా । రాజుతోజెప్పిరి గోవిందరామ । సరిరాజులువారు గోవిందా । మర్యాదలుజేయ గోవిందరామ । నేనువెళ్ళగరాదు గోవిందా । రాజఋషినేగునని గోవిందరామ । దశరథుడుజెప్పె గోవిందా । అప్పుడు మహాముని గోవిందరామ । అతిక్రోధమునబల్కె గోవిందా । నాగురునకుజెస్తె గోవిందరామ । నేనువెళ్లదునయ్య గోవిందా । పానకపు కావళ్లు గోవిందరామ । పదివేలుపట్టుకొని గోవిందా । కౌసల్య సుమిత్ర గోవిందరామ । రాజఋషియువచ్చె గోవిందా । జయభేరివేసిరి గోవిందరామ । జగమెల్లమ్రోయగా గోవిందా । కంచుభేరివేసె గోవిందరామ । కదలికజేసిరి గోవిందా । మహరాజుమహాముని గోవిందరామ । వియ్యంకుడునుజేరె గోవిందా । మహామునికి వందనంజేసి గోవిందరామ । అప్పుడు రాజఋషి గోవిందా । వియ్యంకునితోబల్కె గోవిందరామ । ధారపాత్రపట్టుకొని గోవింద । మాకుపాత్రుడూ దొరికెను గోవిందరామ । అన్నిటికంటె అధికంబు గోవిందా । శాంతనూ యిచ్చితిరి గోవిందరామ । గంధంబు బూసిరి గోవిందా । గంధపడిజల్లిరి గోవిందరామ । కట్నంబులిచ్చిరి గోవిందా । వియ్యాలవారికి గోవిందరామ । విడిదిల్లు చూపించె గోవిందా । తనయునికౌగలించి గోవిందరామ । రమణివగువసాగె గోవిందా । కుప్పలుగ కన్నీరు గోవిందరామ । తెప్పలుగపారెను గోవిందా । మహామునులు ఋషులు గోవిందరామ । రమణినోదార్చిరి గోవిందా । అబ్బురికంజేసె గోవిందరామ । అల్లుని తోడుకొచ్చి గోవిందా । కౌసల్య అల్లుడు గోవిందరామ । కాశిపైనామనె గోవిందా । దేవిడి దిగకుండ గోవిందరామ । మహారాజు నిలుచుండె గోవిందా । కాశికివెళ్లొద్దు గోవిందరామ । మాకన్య నిస్తాము గోవిందా । అప్పుడు రాజఋషి గోవిందరామ । మహారాజుతోజెప్పె

గోవిందా । తగువు ధర్మముకాదు గోవింరామ । గడ్డంబు పట్టుకొని గోవిందా. । బెల్లపుగడ్డపెట్టి గోవిందరామ । బ్రతిమాలసాగెను గోవిందా । కాశివెళ్లావద్దు గోవిందరామ । మాకన్యనుయిస్తాము గోవిందా । కౌసల్య అల్లుడు గోవిందరామ । విడిదియిండ్లకువెళ్లె గోవిందా । జామురాత్రీవేళ గోవిందరామ । రాజుసంకల్పించె గోవిందా । కౌసల్యసుమిత్ర గోవిందరామ । జలకమాడవచ్చిరి గోవిందా । శాంతకల్యాణముకు గోవిందరామ । యింద్రనీలపుఛాయ గోవిందా । చంద్రకాంతపుశాల గోవిందరామ । కెంపులా అక్షతలు గోవిందా । తట్టలోవుంచెను గోవిందరామ । భమిడిపేళ్ళగంప గోవిందా । పందిటను వుంచెను గోవిందరామ । నవరత్న పళ్లెంబు గోవిందా । కాళ్లుకడుగనుబెట్టె గోవింద రామ । బంగారుబాషికం గోవిందా । నూటవక్కాతులం గోవిందరామ । నానుతోసూత్రంబు గోవిందా । వుత్తరజంధ్యంబు గోవిందరామ । వుంగరంబుంచిరి గోవిందా । అల్లునికిఅరణంబు గోవిందరామ । ఆరులక్షలుయిచ్చె గోవింవా । పదివేల మొహిరీల గోవిందరామ । మధు పర్కమూనిచ్చె గోవిందా । వసిష్ఠుడూవచ్చి గోవిందరామ । పెండ్లరుగువేసిరి గోవిందా । చిరుగుపెట్టించిరి గోవిందరామ । కుమ్మరి కన్యకా గోవిందా. । భమిడి మూకుడుదెచ్చి గోవిందరామ । కుదురుచక్కగజేసి గోవిందా । కులదేవతనువుంచె గోవిందరామ । వసిష్ఠునితోవచ్చి గోవిందా । సూత్రధారణచేసె గోవిందరామ । కంచెలుపతకములు గోవిందా । కామధేనువుయిచ్చె గోవిందరామ । ఆదిఋషులువచ్చి గోవిందా । శాంతనుపెండ్లి గోవింద రామ । కూతురునిజేసిరి గోవిందా । పసుపుకుంకుమయు గోవిందరామ । కాటుకలుదిద్దిరీ గోవిందా । అంతట మహారాజు గోవిందరామ । కౌసల్యతోబల్కె గోవిందా । కన్యకుదృష్టి తగులు గోవిందరామ । పెద్దబొట్టుంచండి గోవిందా । పెద్దబొట్టు పెట్టిరి గోవిందరామ । చెక్కిట చుక్కవుంచె గోవిందా । కాటుకలు వుంచిరి గోవిందరామ । గంపలో నుంచిరి గోవిందా । అప్పుడు రాజరుషి గోవిందరామ । అంతంత జరిపించె గోవిందా । మహారాజు రాణువ గోవిందరామ । పన్నెండు లక్షలు గోవిందా । రాజఋషి సైన్యంబు గోవిందరామ । యిరువదిలక్షలు గోవిందా । పట్నపేనుగుదెచ్చి గోవిందరామ । అంబారివేయించె గోవిందా । ఋష్యశృంగుని దెచ్చి గోవిందరామ । గజముపై నెక్కించె గోవిందా । అంగనలు వచ్చియు గోవిందరామ । హారతులు యిచ్చిరి గోవిందా । మహారాజునగరిలో గోవిందరామ । కనకపీటలువేసె గోవిందా । వధూవరులను గోవిందరామ । ఆసీనులనుజేసె గోవిందా । దీవించి కౌసల్య గోవిందరామ । దంపతులశిరసంటె గోవిందా అడవికియేగినా గోవిందరామ । అయోధ్యలోవున్న గోవిందా । ఋషిపల్లెలోవున్న గోవింద రామ । శాంతభారముమీది గోవిందా । అంతటఅల్లుడు గోవిందరామ । అత్తగారితోబల్కె గోవిందా । ఆడవారితోను గోవిందరామ । మాటాడ నేనెరుగ గోవిందా । అప్పుడు కౌసల్య

గోవిందరామ । దశరథునితోజెప్పె గోవిందా । సఖియతో స్నానముకు గోవిందరామ । సమ్మతించడు అతడు గోవిందా । అంతటా మహారాజు గోవిందరామ । రాజఋషితోజెప్పె గోవిందా । అంతటరాజఋషి గోవిందరామ । ఐయ్యంకునితొజెప్పె గోవిందా । ఋష్యశృంగునితండ్రి గోవిందరామ । గొడ్డుపీగినాడు గోవిందా । వారిసమ్మతివినుమి గోవిందరామ । మాతండ్రియనిపల్కె గోవిందా । బంగరు పీటపై గోవిందరామ । రాజఋషినివుంచె గోవిందా । దీవించికౌసల్య గోవిందరామ । దంపతులశిరసంపె గోవిందా । జలకమాడించిరి గోవిందరామ । చలవతల్లొత్తిరి గోవిందా । పీతాంబరంయిచ్చి గోవిందరామ । నల్లపట్టుచీర గోవిందా । శాంతకుకట్టించె గోవిందరామ । పన్నెండువేలది గోవిందా । భామతొడుగులువుంచె గోవిందరామ । వెలితిలేకుండంగ గోవిందా । వెలదికిఅలంకరించిరి గోవిందరామ । చంకబెట్టుకు తల్లి గోవిందా । కన్నీరు నించెను గోవిందరామ । కన్నతల్లిని జూచ గోవిందా । ప్రాప్తంబులేదామె గోవిందరామ । చంకబెట్టుకు రాజు గోవిందా । కన్యమహాముని కిచ్చె గోవిందరామ । కన్యచంకను వుంచి గోవిందా । ఋషిరాజుతో బల్కె గోవిందరామ । మాగోత్రనామముతొ గోవిందా । కన్యధారచెయ్యండి గోవిందరామ । గౌరి తపస్సుకువారు గోవిందా । శాంతనుదోడుకవచ్చి గోవిందరామ । కన్నతల్లినీవు గోవిందా । గంపలోకూర్చొనుము గోవిందారామ । కొబ్బరి బెల్లంబు గోవిందా । కొమ్మచేతులొవుంచె గోవిందరామ । నొష్టకొమ్ముమ్మావాడు గోవిందా । నీకువరుడాయెనని గోవిందరామ । కన్యప్రదానమిది గోవిందా । కంకణంకట్టిరి గోవిందరామ । మాసుతనువారికిచ్చి గోవిందా । భూమిపంచిపెడుదు గోవిందరామ । పలువైతెపట్టలేదు గోవిందా । నాబాలఅయినాను గోవిందరామ । పళ్లెముల కనకముతొ గోవిందా । పణతినిధారపోసె గోవిందరామ । గోదానంజేసె గోవిందా । భూదానంజేసె గోవిందరామ । సువర్ణదానంబు గోవిందా । సాలగ్రామదానంబు గోవిందరామ । మహారాజుచేసెను గోవిందా । పీటలపై కూర్చొని గోవిందరామ । శాంతనుదోడుకవచ్చి గోవిందా । శాలువడ్డంవేసిరి గోవిందరామ । రాజుతొడలపైని గోవిందా । శాంతనువుంచిరీ గోవిందరామ । శిరోమాణిక్యంబు గోవిందా । కౌసల్యకూతురుకిచ్చె గోవిందరామ । శాంతశిరసునవారు గోవిందా । కాడినీరుపోసిరి గోవిందరామ । జీలకఱ్ఱ బెల్లంబు గోవిందా । మునిచేతికి యిచ్చె గోవిందరామ । కన్యశిరసున బెట్టించె గోవిందా । కన్యచేతావారు గోవిందరామ । జీలకఱ్ఱ బెల్లంబు గోవింద । మునిశిరసుపైనుంచిరి గోవిందరామ । భరద్వాజులవారు గోవిందా । కన్యదానంజెప్పె గోవిందరామ । అప్పుడురాజఋషి గోవిందా । అల్లునితోజెప్పె గోవిందరామ । శిరోమాణిక్యంబు గోవిందా । సీతబొమ్మని బల్కె గోవిందరామ । శిరోమాణిక్యంబు గోవిందా । కోడలికియిస్తుంది గోవిందరామ । మెడనున్న హారములు

గోవిందా । శాంతకుయిస్తుంది గోవిందరామ । కట్టినపుట్టంబు గోవిందా । ఆడపడుచు కు
యిమ్మ గోవిందరామ । పదివేల సొమ్ముతో గోవిందా । పట్టినిధారవోసె గోవిందరామ ।
నవరత్నముతోచేసిన గోవిందా । పళ్లెంబుయిచ్చిరి గోవిందరామ । మధుపర్కములుయిచ్చె
గోవిందా । నవ్వుచుమహాముని గోవిందరామ । అల్లునికికట్టించి గోవిందా । వుంగరము
జంధ్యంబు గోవిందరామ । మహరాజుయిచ్చిరి గోవిందా । అల్లునికిఅరణంబు గోవింద
రామ । ఆరులక్షలుయిచ్చె గోవిందా । అప్పుడుమహాముని గోవిందరామ । రాజరుషికిట్లనెను
గోవిందా । మహామునివినండి గోవిందరామ । మనతంతునడపండి గోవిందా । వారితంతే
మిటో గోవిందరామ । వరుసనినడపండయ్య గోవిందా । మామిడాకుతెచ్చి గోవిందరామ ।
మగువమెడసుకట్టిరి గోవిందా । శుభసూత్రములు గోవిందరామ । రుషీశ్వరుండుకట్టించె
గోవిందా । పళ్లెముతోతలంబ్రాలు గోవిందరామ । రుషిచేతబట్టించి గోవిందా । మూడుదోసిళ్ళ
యిన గోవిందరామ । ముగుదశిరసునవుంచె గోవిందా । కన్యచేతావారు గోవిందరామ ।
కాంతునిశిరసుననుంచిరి గోవిందా । సతివంకరుషిజూచి గోవిందరామ । యింతచక్కని చేడె
గోవిందా । యీజగములో లేదు గోవిందరామ । అడవికి వెళ్ళినా గోవిందా । అయోధ్యలో
వున్న గోవిందరామ । రుషిపల్లెలోవున్న గోవిందా । కోమలినివదలననె గోవిందరామ ।
లాజబోయుటకు గోవిందా । రాజునుబిల్చిరి గోవిందరామ । అంతటమహరాజు గోవిందా ।
లాజలూతాబోసె గోవిందరామ । కట్నంబుకోరెను గోవిందా । అప్పుడు రుష్యశృంగుడు
గోవిందరామ । మామతోను బల్కె గోవిందా । సుతులు పుట్టినవెనుక గోవిందరామ । లాజ
కట్నములిత్తు గోవిందా । కట్నములుదెప్పించి గోవిందరామ । రాజరుషికిప్పించె గోవిందా ।
సప్తపాదంబొక్క గోవిందరామ । దంపతులిచ్చిరి గోవిందా । సన్నికల్లమర్చి గోవింద
రామ । పాదములుత్రొక్కించె గోవిందా । అప్పుడు రుష్యశృంగుడు గోవిందరామ । రాజ
రుషికిట్లనెను గోవిందా । ఆడదానిపాదంబెట్ట గోవిందరామ । యేశాస్త్రములోనుండె
గోవిందా । యేరుషులుజెప్పిరి గోవిందరామ । అప్పుడు రాజరుషి గోవిందా । అల్లునికిట్ల
నెను గోవిందరామ । మీరుతప్పిస్తేను గోవిందా । మరివకరుపపుతార గోవిందరామ ।
శాంతపాదంబుమీద గోవిందా । పోకచెక్కవుంచి గోవిందరామ । సప్తపాదంతొక్క
గోవిందా । అరుంధతిని చూపించె గోవిందరామ । పొత్తునాగూర్చుండి గోవిందా । అరగిం
చిరివారు గోవిందరామ । పరగెరెండవనాడు గోవిందా । పసుపులునలిచిరి గోవిందరామ ।
రమణులందరు గలసి గోవిందా । రాచక్రీడసల్పిరి గోవిందరామ । మూడవదినమున
గోవిందా । పాకెన్నజేసిరి గోవిందరామ । యెచ్చటనున్నవారిని గోవిందా । యెన్నికతో
బిల్పించె గోవిందరామ । రుషిపల్లెవారి గోవిందా । రాజరుషిపిల్పించె గోవిందరామ ।
శాస్త్రజ్ఞు లొచ్చిరి గోవిందా । పాకెన్నపళ్లెములు గోవిందరామ । పండితులుచదివిరి

గోవిందా । పన్నెండువరహాలు గోవిందరామ । సంభావనలుయిచ్చె గోవిందా । అరుంధతి అనసూయ గోవిందరామ । హారతులు దెచ్చిరి గోవిందా । ఐదునూర్లవరహాలు గోవింద రామ । పట్టుచీరలుయిచ్చే గోవిందా । అప్సరసస్త్రీలు గోవిందరామ । ఐదుగురువచ్చిరి గోవిందా । అతికష్టపడ్డాము గోవిందరామ । బహుమానమిమ్మనెను గోవిందా । నిలువు మెత్తునధనము గోవిందరామ । దశరథుడుజోయించె గోవిందా । సఖియలారాధనము గోవిందరామ । చాలునామీకనెను గోవిందా । చాలుననుచువారు గోవిందరామ । ధనము గొనిపోయిరి గోవిందా । అంతటసుమిత్ర గోవిందరామ । కౌసల్యకిట్లనెను గోవిందా । శాంతకారతియివ్వ గోవిందరామ । నాకుమనసుఆయె గోవిందా । అక్కానాచెల్లెలని గోవింద రామ । నీకుమనసూపుట్టె గోవిందా । అప్పుడురాజరుషి గోవిందరామ । సుమిత్రకిట్లనెను గోవిందా । బుద్ధికిపెద్దవు గోవిందరామ । మాటలకు మరవలవు గోవిందా । హారతినీవే దెమ్మ గోవిందరామ । అంతటాసూమిత్ర గోవిందా । హారతితానిచ్చె గోవిందరామ । అప్పుడు రాజరుషి గోవిందరామ । అపరిమితధనమిచ్చె గోవిందా । మునులురుషులూ అంత గోవిందరామ । రాజుభార్యలుకలసి గోవిందా । ఆరగించిరివారు గోవిందరామ । హస్తములుకడిగియు గోవిందా । కర్పూరవీడెములు గోవిందరామ । దశరథుడు యిప్పించె గోవిందా । అప్పుడు రాజరుషి గోవిందరామ । కౌసల్యకిట్లనెను గోవిందా । వియ్యపురాలు ఆచారం గోవిందరామ । పీసమెత్తు జరుగలేదు గోవిందా । లక్షవరహాలది గోవిందరామ । పరుపువేయగవలెను గోవిందా । నాలుగువేలూ కలవి గోవిందరామ । చీర లివ్వగవలెను గోవిందా । వెండిబొట్టుపెట్టె గోవిందరామ । వెలదులకుయివ్వాలె గోవిందా । దువ్వెనబరిణెలు గోవిందరామ । కాటుకాయయుగూర్చి గోవిందా । కాంతకునుయివ్వాలె గోవిందరామ । యేడువారపుసొమ్ము గోవిందా । యింతికినివుంచాలె గోవిందరామ । వారాడబడుచులకు గోవిందా । వరుసనడుపగవలెను గోవిందరామ । కౌసల్య సుమిత్ర గోవిందా । రాజునుమహాఋషి గోవిందరామ । అందరునువచ్చిరి గోవిందా । జయభేరి వేసిరి గోవిందరామ । తలుపులువేయించి గోవిందా । కౌసల్యసుమిత్ర గోవిందరామ । వియ్యపురాల్నిచ్చిరి గోవిందా । అప్పుడు మహాముని గోవిందరామ । తలుపులువేయించె గోవిందా । పరుగునాఆపేడె గోవిందరామ । పాన్పుపై బవళించె గోవిందా । కౌసల్య సుమిత్ర గోవిందరామ । పాన్పుపైకూర్చొని గోవిందా । పణతికిపాదము లొత్తిరి గోవింద రామ । సరిరాజులంగాము గోవిందా । పాదసేవలుజేయ గోవిందరామ । మీయంతవారం గాము గోవిందా । మిగులతొడుగులువేయ గోవిందరామ । కల్యాణంనాడయిన గోవిందా । కాంతచూపిస్తిరా గోవిందరామ । నిన్నమొన్నమేము గోవిందా । నగరుకురాలేదు గోవింద రామ । పాకెన్ననాడొచ్చి గోవిందా । పందెళ్ళనుంటిమి గోవిందరామ । నిండుజల్తారుచీర

గోవిందా । కోడలికియిస్తేను గోవిందరామ । మాపెట్టెనిండునా గోవిందా । యేడువారపు
సొమ్ము గోవిందరామ । వెలదికియిస్తేను గోవిందా । మావళ్ళునిండునా గోవిందరామ ।
గొడ్లుయాగిమేను గోవిందా । కూతుర్ని తేలేదు గోవిందరామ । పుత్రభిక్షంగోరి గోవిందా ।
నాసుతుడు రుష్యశృంగునికి గోవిందరామ । బ్రహ్మచర్యంవదలించిరి గోవిందా । కౌసల్య
సుమిత్ర గోవిందరామ । కడుచిన్నబోయిరి గోవిందా । కన్నవారంగాము గోవిందరామ ।
కార్యములుయెరుగము గోవిందా । కానుకలుసర్దండి గోవిందరామ । కొద్దిగుమ్మడికాయ
గోవిందా । మీచేతిలోపెట్టితిమి గోవిందరామ । లోపాలోపములున్న గోవిందా । సర్దుకో
వలెనమ్మ గోవిందరామ । ఆడపడుచులుమీరు గోవిందా । అణకేలజేస్తిరి గోవిందరామ ।
అప్పుడుసుమిత్ర గోవిందా । మహాదేవికిట్లనెను గోవిందరామ । అల్లుడుపుట్టినమొదలు
గోవిందా । పలుకరాచేయలేదు గోవిందరామ । పలుకరచేయించి గోవిందా । కౌసల్యసుమిత్ర
గోవిందరామ । మహాదేవి బిల్పించి గోవిందా । తలదువ్వికొప్పు గోవిందరామ ।
బెట్టె లక్షవరహాలది గోవిందా । లక్ష్మికి పరుపువేసే గోవిందరామ । నాలుగుచీరలు
గోవిందా । వారికియిచ్చిరి గోవిందరామ । యేడువారపుసొమ్ములు గోవిందా । వెలదిక
లంకరించె గోవిందరామ । వెండిబొట్టుపెట్టె గోవిందా । బంగారుబరిణెలు గోవిందరామ ।
వెలదికియిచ్చిరి గోవిందా । వారాడపడుచులకు గోవిందరామ । లాంఛనములుయిచ్చిరి
గోవిందా । రుష్యశృంగునిబిల్చి గోవిందరామ । దేవిసరసనువుంచి గోవిందా । మద్దికాయ
లుదెచ్చి గోవిందరామ । మహారుషిసతికిబెట్టి గోవిందా । అప్పుడుసుమిత్ర గోవిందరామ ।
అద్దంబుచూపించి గోవిందా । మద్దికాయలవదినె గోవిందరామ । బహుముద్దుగావున్నది
గోవిందా । అప్పుడుమహాదేవి గోవిందరామ । సుమిత్రతోబల్కె గోవిందా । కానేబోసి
కట్ట గోవిందరామ । కడవేసిఆడము గోవిందా । చెంపకొప్పులుబెట్ట గోవిందరామ ।
భోగంవారముకాము గోవిందా । పండ్లకప్పులువేయ గోవిందరామ । తురకసానులుగాము
గోవిందా । మీరన్నాభోగముది గోవిందరామ । కోకిలాదేవనెను గోంవిదా । మితభాషి
భోగముది గోవిందరామ । కౌసల్యదేవి గోవిందా । రచ్చలోకైకమ్మ గోవిందరామ ।
రాక్షసీభోగముది గోవిందా । సూటిపోటిమాట గోవిందరామ । సుమిత్రభోగంది గోవిందా ।
అప్పుడుమహారాజు గోవిందరామ । మహాదేవికిట్లనెను గోవిందా । అక్కసీమరదళ్ల గోవింద
రామ । నేనువినియేటట్లు గోవిందా । చాలగా అనుమనెను గోవిందరామ । చాలుదురు
కన్యలు గోవిందా । వారురాచస్త్రీలు గోవిందరామ । మేళాలలోకల్ల గోవిందా । గడిమేళం
బిది గోవిందరామ । అల్లుంఢుఅలిగెను గోవిందా । అలకపాన్పువేసె గోవిందరామ ।
రాజునుబిలిచిరి గోవిందా । అడిగినధనమిత్తు గోవిందరామ । అల్లుడారమ్మనె గోవిందా ।
కోరినధనమిచ్చె గోవిందరామ । పట్టపేనుగుదెచ్చి గోవిందా । హౌదానువేయించి గోవింద

రామ । దంపతులనిద్దరిని గోవిందా । అందారినెక్కించి గోవిందరామ ; రాజనగరూనందు గోవిందా । అందరుచేరిరి గోవిందరామ । కనకపీటలువేసి గోవిందా । కౌసల్యసుమిత్ర గోవిందరామ । పీటలాకూర్చొనిరి గోవిందా । ఋష్యశృంగుడు శాంత గోవిందరామ । పైడి పేళ్ళగంప గోవిందా । పందిళ్లదించిరి గోవిందరామ । పదిపుట్ల ధాన్యంబు గోవిందా । గంపలనువుంచిరి గోవిందరామ । అరుంధతిఅనసూయ గోవిందా । ఖమిడిరోకలిదెచ్చి గోవిందరామ । నెలమూడుఖమలు గోవిందా । యెప్పుడుజరుగవలె గోవిందరామ । వసంతముదెచ్చి గోవిందా । శాంతపై పులవారు గోవిందరామ । కన్యపైబోసిరి గోవిందా । ఋంతవేడుకలెపుడు గోవిందరామ । ఋంతిమాడగలేదు గోవిందా । సురలెల్లపొగడగ గోవిందరామ । జలకమాడించిరి గోవిందా । చలువలొత్తిరి గోవిందరామ । రాజుసూ పుషలంత గోవిందా । ఆరగించిరిఅంత గోవిందరామ । ఆరగించిలేచి గోవిందా । హస్త ములుకడిగిరి గోవిందరామ । కర్పూరవీడెములు గోవిందా । రాజుతాయిప్పించె గోవింద రామ , నాగవల్లిప్రోలీలు గోవిందా । మహామునివేయించె గోవిందరామ । రాజనగరిలోన గోవిందా । కనకపీటలువేసె గోవిందరామ । శాంతనుఋషినిపిలిచి గోవిందా । పీటలపైసం డిరి గోవిందరామ । లక్కగుండూదెచ్చి గోవిందా । రమణిమెడలోనగట్టిరి గోవిందరామ । నాగబలిచేసిరి గోవిందా । మేలికమ్మిచీర గోవిందరామ । మగువకుకట్టించె గోవిందా । మూడుతరమూలచీర గోవిందరామ । అచ్చినొచ్చినచీర గోవిందా । అప్పుడపుడుకట్టండి గోవిందరామ । ఆచీరవిప్పండి గోవిందా । సవ్వుతూసుమిత్ర గోవిందరామ । ఆచీరవిప్పెను గోవిందా । చీనిచీనాంబ్రము గోవిందరామ । కాంతకూకట్టించె గోవిందా । మిథునవడియపు పాన్పు గోవిందరామ । మహారాజువేయించె గోవిందా । దంపతులనిద్దర గోవిందరామ । పాన్పుపైనివుంచి గోవిందా । సతిపతులపిలిపించి గోవిందరామ । ఫలప్రదానమిప్పించె గోవిందా । బొమ్మనప్పాచెప్పి గోవిందరామ । వసంతములుబోసి గోవిందా । వసంతము లాడిరీ గోవిందరామ , కట్నములుతెప్పించి గోవిందా । కాంతలకుయిచ్చిరీ గోవిందరామ । బంగారుపళ్లెములో గోవిందా । పాలునెయ్యిపోసిరి గోవిందరామ । శాంతచెయ్యాదెచ్చి గోవిందా । పాలలోపలిముంచి గోవిందరామ । పతిచేతులోవుంచి గోవిందా । చెయ్యప్ప గించిరి గోవిందరామ । అడవికియేగినా గోవిందా । అయోధ్యలోవున్న గోవిందరామ । ఋషిపల్లెలోవున్న గోవిందా । కాంతభారముమీది గోవిందరామ । శాంతచెయ్యాదెచ్చి గోవిందా । పాలలోనాముంచి గోవిందరామ । అత్తగారికివారు గోవిందా । శాంతనప్పా జెప్పె గోవిందరామ । బంగారుపళ్లెములో గోవిందా । నవరసాన్నములుంచి గోవిందరామ । అతివకుబెట్టిరి గోవిందా । ఆరగించిలేచి గోవిందరామ । హస్తములుతాకడిగి గోవిందా । కర్పూరవిడెములు గోవిందరామ । సుమిత్రయిచ్చె గోవిందా । వడిచీరగట్టిరి గోవిందరామ ।

వడిబియ్యముంచిరి గోవిందా । కందవడిబెట్టిరి గోవిందరామ । బొమ్మవడిబెట్టిరి గోవిందా । తెల్లనివడిబ్రాలు గోవిందరామ । శాంతవడినింపిరి గోవిందా । వెండిగిన్నెయుదెచ్చి గోవిందరామ । వెలదివడినుంచిరి గోవిందా । కౌసల్యసుమిత్ర గోవిందరామ । కన్నీరు బెట్టిరి గోవిందా । చేదెనిచ్చిమేము గోవిందరామ । చేరినిలుచుంటిమి గోవిందా । అక్కచెల్లెలులేరు గోవిందరామ । అన్నదమ్ములులేరు గోవిందా । కొట్టుతాళంబిదుగో గోవిందరామ । కొత్వాలునంపెదము గోవిందా । ఐదువేలబానిసలు గోవిందరామ । అరణంబులుయిస్తు గోవిందా । అప్పుడుమహాదేవి గోవిందరామ । కౌసల్యకిట్లనెను గోవిందా । వెలదులారమీయింట గోవిందరామ । పసిడిబొమ్మలులేవ గోవిందా । దంతపుబొమ్మలు నేను గోవిందరామ । చాలగాచూస్తిని గోవిందా । మాటవినిసుమిత్ర గోవిందరామ । మణులబొమ్మలుయిచ్చె గోవిందా । అప్పుడుమహారాజు గోవిందరామ । మాండవ్యుతో బల్కె గోవిందా । మాసెలవులులేక గోవిందరామ । మాయింతినీమీరు గోవిందా । మెచ్చటికిపంపొద్దు గోవిందరామ । మీసెలవులూలేక గోవిందా । యింతినీపంపేము గోవిందరామ । అత్తమూసివాయనం గోవిందా । కోడలందగవలెను గోవిందరామ । అప్పుడు రాజరుషి గోవిందా । మహారాజుతోబల్కె గోవిందరామ । అతివనూయిస్తిమి గోవిందా । అల్లునియిష్టమనె గోవిందరామ । రాజరుషియాముని గోవిందా । మంచిరోజుజూచి గోవిందరామ । పట్టపేనుగుదెచ్చి గోవిందా । అంబారివేయించె గోవిందరామ । దంపతుల నుంచిరి గోవిందా । జయభేరివేసిరీ గోవిందరామ । అప్సరసలాడగా గోవిందా । అడుగడుగుమజిలీల గోవిందరామ । పన్నెండుగడియలకు గోవిందా । పట్నంబైలుదేరిరి గోవిందరామ । రుషిపల్లెలోపలా గోవిందా । అందరుచేరిరి గోవిందరామ । లక్ష్మివచ్చి నదనుచు గోవిందా । లక్షభేరివేసె గోవిందరామ । జమ్మిచెట్టుక్రింద గోవిందా । శాంత సారెలువుంచె గోవిందరామ । పూర్ణకలశముబదించె గోవిందా । గృహప్రవేశంబాయె గోవిందరామ । వడికట్టువిప్పిరి గోవిందా । సంతోషముననుండె గోవిందరామ । రుషిదశరథుతోబల్కె గోవిందా । యజ్ఞంబుచేయుటకు గోవిందరామ । వ్యవధిలేదుగనుక గోవిందా । రుష్యశృంగునిదెచ్చి గోవిందరామ । కామేష్టిజేయించు గోవిందా । రాజుమహారుషికలిసి గోవిందరామ । మంచివేళలుచూచి గోవిందా । లేఖవ్రాసిరివారు గోవిందరామ । రుషిపల్లె లోపలా గోవిందా । మాండవ్యమహాముని గోవిందరామ । బావగారికనుచు గోవిందా । యాగంబుచేయించ గోవిందరామ । అల్లునంపూడని గోవిందా । వక్కలేఖనువ్రాసి గోవిందరామ । వసిష్ఠుచేతికిచ్చె గోవిందా । వసిష్ఠుడుదెచ్చి గోవిందరామ । మాండవ్యుని క్కిచ్చెను గోవిందా । సుతునిచేరగబిలిచి గోవిందరామ । అయోధ్యకేగుమనె గోవిందా । ప్రయాణమయిరుషియు గోవిందరామ ।

గోవిందరామ । దశరథుడుయేగెను గోవిందా । తగినమర్యాదలతో గోవిందరామ । అల్లుని
తెచ్చిరి గోవిందా । బంధుబలగంబంత గోవిందర్రామ । యేలరాలేదనెను గోవిందా । క్రతువు
నాటికివారు గోవిందరామ । క్రమముగాచేరుదురు గోవిందా । యజ్ఞంబుచేయించ
గోవిందరామ । యేమేమిగావలెనో గోవింద్దా । ఆనతియ్యండనగ గోవిందరామ । వుత్తరపు
దిక్కునా గోవిందా । నొకశాలవేయండి గోవిందరామ । యూపస్తంభముదెచ్చి గోవిందా ।
మెప్పుతోపాతండి గోవిందరామ । పచ్చపూరీమాకు గోవిందా । పదికోట్లుకావలెను
గోవిందరామ । కత్తులూకటార్లు గోవిందా । కావలసివున్నవి గోవిందరామ । నల్లపశువులు
మాకు గోవిందా । నాణ్యముగకావలెను గోవిందరామ । ప్రోడవంటవండుటకు గోవిందా ।
థమిడిపాత్రిలుతెండి గోవిందరామ । మంత్రములతోపెండి గోవిందా । దంపించగావలెను
గోవిందరామ । మంత్రమంత్రమునకు గోవిందా । మాడవస్తుందయ్యా గోవిందరామ ।
నిలుచుండికూర్చుండి గోవిందా । పఠండిమంత్రము గోవిందరామ । మేముచెప్పగవలెను
గోవిందా । పట్లుపుట్టంబియ్యి గోవిందరామ । బ్రాహ్మణయాగ్నులుయించితే గోవిందా । పన్నెండు
వరహాలు గోవిందరామ । సోమిదేవమ్మలకు గోవిందా । మొహరీలుయివ్వవలె
గోవిందరామ । అమృతస్నానంజేస్తె గోవిందా । ఆవిమాకువస్త్రవి గోవిందరామ ।
రాజునూరుషికలిసి గోవిందా । మంచివేళలుజూచె గోవిందరామ । వుత్తరదిశశాల గోవిందా ।
వొప్పుగాకట్టించె గోవిందరామ । పట్టపేనుగుదెచ్చి గోవిందా । అంబారివేయించె గోవింద
రామ । కౌసల్యసుమిత్ర గోవిందా । యేనుగునుయెక్కిరి గోవిందరామ । దశరథమహా
రాజు గోవిందా । అగ్నిహోత్రంబట్టి గోవిందరామ । అల్లునితోవెళ్ళి గోవిందా । హార
ములు దెంచుకుని గోవిందరామ । హారునా యేడుస్తు గోవిందా । కైకమ్మతావచ్చె
గోవిందరామ । అల్లు డత్తనుజూచి గోవిందా । రాజరుషి కిట్లనెను గోవిందరామ । కళ్యాణ
రోజులలో గోవిందా । కాంతచూడగలేదు గోవిందరామ । యీయింతియెవరన గోవిందా ।
రాజుమూడవభార్య గోవిందరామ । కైకఅనిచెప్పిరి గోవిందా । మహారాజు కైకమ్మ
గోవిందరామ । మగుడిరథ మెక్కిరి గోవిందా । మంచివేళలుజూచి గోవిందరామ ।
శాలప్రవేశించె గోవిందా । అగ్నిహోత్రములుంచె గోవిందరామ । దర్భతీసుకవచ్చి
గోవిందా । మంత్రాలతోనపుడు గోవిందరామ । రాజునడుముకుకట్టె గోవిందా । సతులు
నడుముకుకట్ట గోవిందరామ । అప్పుడుకైకమ్మ గోవిందా । అదిరిపడకుండగా గోవిందరామ ।
అదలించివారు గోవిందా । దర్భనడుముగట్టె గోవిందరామ । సోమిదేవమ్మనుచు గోవిందా ।
చప్పట్లుజరచిరి గోవిందరామ । ఆవేళయజ్ఞంబు గోవిందా । రుష్యశృంగుడుచేయించె
గోవిందరామ । ప్రాణయోగంబట్టి గోవిందా । మామమేమెడతాము గోవిందరామ ।
మంత్రాలతోధనం గోవిందా । యెంచిపుచ్చుకొండి గోవిందరామ । రుష్యశృంగుడువచ్చి

గోవిందా । ప్రాణయోగముబట్టె గోవిందరామ । అప్పుడుమహారాజు గోవిందా । అల్లున్ని
జూచెను గోవిందరామ । తడిమిచూచెనుగ్గాని గోవిందా । కట్టివలెవున్నాడు గోవిందరామ ।
అప్పుడుమహాముని గోవిందా । మహారాజుతోపల్కె గోవిందరామ । వొంటిప్రాణములేక
గోవిందా । యింద్రలోకంజేగె గోవిందరామ । చంద్రమండలమేగె గోవిందా । సూర్య
మండలమేగె గోవిందరామ । నక్షత్రమండలమేగె గోవిందా । పుత్రులుగల్గుటకు
గోవిందరామ । పుట్టగతిచూపించు గోవిందా । పచ్చపూరీమీద గోవిందరామ । పావకుడు
పవళించె గోవిందా । ఆనందమునుపొంది గోవిందరామ । రుష్యశృంగుడువచ్చె గోవిందా ।
పందిళ్లలోపల గోవిందరామ । పట్టినీవుంచిరీ గోవిందా । ఆవేశయజ్ఞంబు గోవిందరామ ।
రుష్యశృంగుడుచేయించె గోవిందా । యూపస్తంభంతెచ్చి గోవిందరామ । మెప్పుతోపాతిరి
గోవిందా । వెదురుస్తంభంపాతి గోవిందరామ । పశువుల్లురాసిరి గోవిందా । నల్లపశువులు
దాన్ని గోవిందరామ । కట్టిబంధించిరి గోవిందా । మంత్రములతోపిండి గోవిందరామ ।
మునులచేదంపించె గోవిందా । కూర్చుండిపారుండి గోవిందరామ । మంత్రిములుజెప్పెను
గోవిందా । వాటిపొరలుదీసి గోవిందరామ । హోమంబువ్రేల్చిరి గోవిందా । యేనుగు
ధారగనెయ్యి గోవిందరామ । హోమమునపోసిరి గోవిందా । ప్రోదశం వండుకొని
గోవిందరామ । పాత్రతాబట్టుకు గోవిందా । రుషిప్రాణయోగంబట్టె గోవిందరామ ।
దశరథుకీమీరు గోవిందా । జన్మింతురాలేద గోవిందరామ । దశావతారులుమీరు గోవిందా ।
జన్మింతురాలేద గోవిందరామ । ప్రత్యక్షమైఅపుడు గోవిందా । పావకుడుతాబల్కె
గోవిందరామ । దశరథరాజింట గోవిందా । నలుగురు జన్మింతురు గోవిందరామ । రుష్య
శృంగుడుమల్లి గోవిందా । దశరథుని జేసిరీ గోవిందరామ । మంత్రాలతోరుషి గోవిందా ।
పాయసాన్నంబుబట్టి గోవిందరామ । మామదశరథునికివ్వ గోవిందా । కౌసల్యకిచ్చెను
గోవిందరామ । కౌసల్యతానంది గోవిందా । కైకకుయిప్పించె గోవిందరామ । తనభాగమున
కొంత గోవిందా । సుమిత్రకిప్పించె గోవిందరామ । కండ్లకద్దుకచెలులు గోవిందా ।
గడియలోఆరగించె గోవిందరామ । అప్పుడు సుమిత్ర గోవిందా । కైకదగ్గరకొచ్చె
గోవిందరామ । సవతిపాలిక్కడికి గోవిందా । తప్పకావస్తివా గోవిందరామ । అదరిపడి
మండుతూ గోవిందా । పాయసంబెట్టంగ గోవిందరామ । మగువఆరాగించె గోవిందా ।
అప్పుడురుష్యశృంగుడు గోవిందరామ । మహారాజుతోజెప్పి గోవిందా । సోమగుండంత్రొక్కు
టకు గోవిందరామ । ఆలస్యమునులేదు గోవిందా । మాయాడబడుచులకు గోవిందరామ ।
తోడుకరమ్మనెను గోవిందా । అప్పుడు మహారాజు గోవిందరామ । రుషితోనుజెప్పెను
గోవిందా । సోమగుండంద్రొక్క గోవిందరామ । శాంతదోడుకరాండి గోవిందా । తిరుగు
సారెయిచ్చి గోవిందరామ । దంతిగమనను దెచ్చి గోవిందా । రుషిపల్లెకూబంప

రామ । శాంతకుశాలెవుంచె గోవిందా । కౌశికుని బంపించె గోవిందరామ । కౌశికుండేగెను గోవిందా । రుష్యశృంగకూయేగి గోవిందరామ । శాంతనుజూచియు గోవిందా । పెద్దాద బడుచువను గోవిందరామ । సోమగుండంబ్రొక్క గోవిందా । మీతండ్రిరమ్మనెను గోవింద రామ । అందరినిరమ్మనిరి గోవిందా । ఆడుబిడ్డలతోను గోవిందరామ । అందరువచ్చిరి గోవిందా । పట్టపేనుగుదెచ్చె గోవిందరామ । అంబారివేయించె గోవిందా । శాంతను యెక్కించిరి గోవిందరామ । అందలముబయెక్కె గోవిందా । జయభేరివేసిరి గోవింద రామ । అందరుతల్లికి గోవిందా । అయోధ్యకుచేరు గోవిందరామ । దేవురెదురుగవెళ్లి గోవిందా । దేవిని దెచ్చిరి గోవిందరామ । కాళ్లుకడిగి వారికి గోవిందా । ఆసనమువేసె గోవిందరామ । ముత్యాలహారతులు గోవిందా । ముగుదకుంయిచ్చిరీ గోవిందరామ । శాంతనుమెచ్చుకొని గోవిందా । రాజుతొడమనువుంచె గోవిందరామ । కల్యాణమూకన్న గోవిందా । కమనీయంపుగానుంచె గోవిందరామ । నవరసాన్నములుంచ గోవిందా । ఆరగిం చిరివారు గోవిందరామ । పతకములుహారములు గోవిందా । పణతికివుంచిరి గోవిందరామ । వాలతొడుగులువారు గోవిందా । శాంతకుతొడిగిరి గోవిందరామ । సోమగుండంబ్రొక్క గోవిందా । శాంతతోనేగిరి గోవిందరామ । అరుంధతిఅనసూయ గోవిందా । అహల్య సురభిదేవి గోవిందరామ । బంగారురోలేసి గోవిందా । భమిడిరోకలిదెచ్చి గోవిందరామ । భామచేతికియిచ్చె గోవిందా । సువ్విసువ్వనిదంచ గోవిందరామ । సుందతిరూపుజూచి గోవిందా । మంత్రంజదువలేక గోవిందరామ । రుష్యశృంగుడునవ్వె గోవిందా । మంత్రం బజదివెను గోవిందరామ । గుండంబ్రొక్కిరి గోవిందా । ఆడుపడుచులకు గోవింద రామ । దానంబువస్తుంది గోవిందా । కౌసల్యచేతులవి గోవిందరామ । కంకణము లివ్వండి గోవిందా । కౌసల్యచేతుల గోవిందరామ । కంకణములిచ్చిరీ గోవిందా, సోమతీగ్రెతెంపి గోవిందరామ । ఆవసరుదెచ్చిరీ గోవిందా । హోమంబ్రవేల్చిరీ గోవిందరామ । అంతటతెల్లవార గోవిందా । శాంతనుతాబిలిచి గోవిందరామ । నాతల్లి శాంతమ్మ గోవిందా । నీకోరికలుదెల్పుమన గోవిందరామ । నవ్వుచూఆశాంత గోవిందా । తండ్రితోతాబల్కె గోవిందరామ । తమ్ములుబుట్టినవెనుక గోవిందా । సగమురాజ్యము యిమ్మ గోవిందరామ । ఇంతఆశలుయేల గోవిందా । దశరథులునవ్విరి గోవిందరామ । అన్నదానంబులు గోవిందా । అపరితముగజేసె గోవిందరామ । ఆశాలలంటించి గోవిందా । అందరువెళ్లిరీ గోవిందరామ । అల్లునికికట్నాలు గోవిందా । అత్తలుయిచ్చిరి గోవిందరామ । అన్ని అందుకబుషి గోవిందా । అయోధ్యకువచ్చె గోవిందరామ । అంతఃపురములోన గోవిందా । భార్యలతోచేరెను గోవిందరామ । ముగ్గురుసతులతో గోవిందా । మహారాజు భోగించె గోవిందరామ । అతివలకుఅంతట గోవిందా । గర్భంబులాయెను గోవిందరామ ।

రాజునుమహారుషులు గోవిందా । పరివారమంతాను గోవిందరామ । నవరసాన్నములాను గోవింవా । ఆరగించిరివారు గోవిందరామ । కర్పూరవిడెంజేసె గోవిందా । మహారుషులందరికి గోవిందరామ । సంభావనలుయిచ్చె గోవిందా । ఋషికిమహారాజు గోవిందరామ । గొప్పకట్నములిచ్చె గోవిందా । యెవరిండ్లకూవారు గోవిందరామ । యేగిరీఅప్పుడు గోవిందా । కాంతలకుగర్భంబు గోవిందరామ । క్రిమముగాపెరిగెను గోవిందా । యెనలేని మాటలు గోవిందరామ । నెలతలుకోరిరీ గోవిందా । పచ్చకప్పపప్పులు గోవిందరామ । పణతులుకోరిరీ గోవిందా । పండ్లుఫలహారములు గోవిందరామ । పణతులుకోరిరీ గోవిందా । శుభదినంబులయందు గోవిందరామ । చైత్రశుద్ధనవమి గోవిందా । నాడుసుదతులు గోవిందరామ । నల్గురుపుత్రులగనిరి గోవిందా । పురుడుపుణ్యముగడిపె గోవిందరామ । పదునొకండవనాడు గోవిందా । భారసాలకువారు గోవిందరామ । మహారుషులబిలిపించె గోవిందా । రుషిపల్లెలోవారిని గోవిందరామ । రాజరుషిపిలిపించె గోవిందా । రుషులంత వచ్చిరీ గోవిందరామ । కనకపీటలువేసె గోవిందా । ముగ్గురుభార్యలు గోవిందరామ । ముదముతోకూర్చొనిరి గోవిందా । సుతులనల్వురదెచ్చి గోవిందరామ । సతులతొడపైనుంచె గోవిందా । శాంతనుతాదెచ్చి గోవిందరామ । రాజువద్దనుంచె గోవిందా । బంగారుపళ్లెముతో గోవిందరామ । పాలొప్పుగాబోసి గోవిందా । రామలక్ష్మణులనుచు గోవిందరామ । నామకరణంవ్రాసె గోవిందా । భరతశత్రుఘ్నులని గోవిందరామ । పేరొప్పుగాబెట్టె గోవిందా । అరుంధతిఅనసూయ గోవిందరామ । హారతులయివ్వంగ గోవిందా । అతివలకుబహుమానం గోవిందరామ । మహారాజుయిచ్చెను గోవిందా । రుషులురాజునుగూడి గోవిందరామ । ఆరగించిలేచి గోవిందా । వీడెములుతాజేసి గోవిందరామ । చక్కనిసుతులకు గోవిందా । చేలోత్సవంజరిపి గోవిందరామ । పప్పుబెల్లంబులు గోవిందా । పంచిపెట్టిరివారు గోవిందరామ । సకుటుంబముగమీరు గోవిందా । రుషిపల్లెరమ్మని గోవిందరామ । మాండవ్యమహాముని గోవిందా । దశరథునివిల్వగా గోవిందరామ । రాజురుషితోబల్కె గోవిందా । సతిసుతులనందర గోవిందరామ । బంధుబలమునంత గోవిందా । అయోధ్యప్రజలను గోవిందరామ । అందరినిబంపెదను గోవిందా । నేనుశాంతాదేవి గోవిందరామ । మాసగరమునుండేము గోవిందా । రాజుమాటలకపుడు గోవిందరామ । ఋషియుతాచింతించ గోవిందా । దశరథుడంతట గోవిందరామ । తరుణులనుతాబిలిచి గోవిందా । యేడువారపుసొమ్ము గోవిందరామ । యెలమినాగకునుబెట్టి గోవిందా । అతివనిప్పుడుమీరు గోవిందరామ । అలంకారముజేసి గోవిందా । వేగదెమ్మనగాను గోవిందరామ । యువతులంతటనేగి గోవిందా । శాంతనుతాపిలిచి గోవిందరామ । హారములుపతకములు గోవిందా । నవరత్నసొమ్ములు గోవిందరామ । నాతికప్పుడువుంచె

గోవిందా । పట్నపేనుగుదెచ్చి గోవిందరామ । అంబారివేయించి గోవిందా । అంచయా నను దెచ్చి గోవిందరామ । అంబారిమెక్కించి గోవిందా । నలుగురుసుతులను గోవిందరామ , నాతిచెంగటనుంచి గోవిందా । జయభేరివేయించె గోవిందరామ । పన్నెండుగడియలకు గోవిందా । బైలుదేరినారు గోవిందరామ । ఆడుగడుగునుమడిరీల గోవిందా । ఆటుమేగు చుండిరీ గోవిందరామ । అప్పుడుకైకమ్మ గోవిందా । మంథరకేట్లనెను గోవిందరామ । యెవరెవరువెళ్ళారు గోవిందా । మెంచిచూడుమనగ గోవిందరామ । మంథరాతాజూచి గోవిందా । కొందరూవెళ్ళారు గోవిందరామ । చెప్పలేనిసొమ్ము గోవిందా । శాంతకును యిచ్చిరి గోవిందరామ । ఆమాటవినికైక గోవిందా । అతివలోనూగూడి గోవిందరామ । పర్నియాణమైకవలె గోవిందా । రుషిపల్లెచేరంగ గోవిందరామ । మాండవ్యమహాముని గోవిందా । సతితోడపల్కెను గోవిందరామ । రాజువొస్తారు గోవిందా । పీటలూవేయించు గోవిందరామ । తమ్ములునలుగురు గోవిందా । చంకబెట్టుకచెలి గోవిందరామ । కాంత యింటికిరాగ గోవిందా । హారతులుయిచ్చిరి గోవిందరామ । శుభముహూర్తంబున గోవిందా । సంతోషముననుండె గోవిందరామ । కొంతకాలంబునకు గోవిందా । బాలుల నల్గురికి గోవిందరామ । అన్నప్రాశనచేయ గోవిందా । రాజరుషియూకలిసి గోవిందరామ , మంచివేళలుజూచి గోవిందా । రుషులనుబిలిపించె గోవిందరామ । రుష్యశృంగుతోగూడి రుషులెల్లవచ్చిరీ గోవిందా । కనకపీటలువేసె గోవిందరామ । బాలులనలుగురిని గోవిందా , జలకమాడించిరీ గోవిందరామ । చలువతళ్ళొత్తిరి గోవిందా । కస్తూరితిలకంబు గోవింద రామ । కన్నులకాటుక గోవిందా । రాసుతులకునుపుంచె గోవిందరామ । బాలతొడుగులు వారు గోవిందా । బాలులకువుంచిరీ గోవిందరామ । సుతులనల్గురిరాజు గోవిందా । సరస ముగవడినుంచి గోవిందరామ । బంగారుతబుకుతో గోవిందా । క్షీరాన్నమునుదెచ్చి గోవిందరామ , పసిడిగిన్నెతొవుంచె గోవిందా । ఆయుధంబులుపంక్తు గోవిందరామ , ఆభరణంబులు గోవిందా । ఛత్రచామరములు గోవిందరామ । చక్కయెదుటనువుంచ గోవిందా । పట్టాభిషేకపుంగ్రం గోవిందరామ । భరతుడుతీసెను గోవిందా । వజ్రాయు ధంబును గోవిందరామ । శత్రఘ్నుడుపట్టె గోవిందా । చామరంబొక్కటి గోవిందరామ । లక్ష్మణుడుతాదీసె గోవిందా । రత్నకవచంబొకటి గోవిందరామ । రామచంద్రుడుదీసె గోవిందా । రాజుసంతోషించి గోవిందరామ । తనవ్రేలిముద్రికతొ గోవిందా । అన్నప్రాశన జేసి గోవిందరామ । ఆరగించిరివారు గోవిందా । హారతులుయిచ్చిరీ గోవిందరామ । అందరునుకలిసి గోవిందా । ఆరగించీలేచె గోవిందరామ । కర్పూరవీడెములు గోవిందా , క్రమముగాచేసిరి గోవిందరామ । శాంతఆటలుచూడ గోవిందా । మహామునికిమనసాయె గోవిందరామ । శాంతికార్యంచేయ గోవిందా । రాజరుషియూతలచ గోవిందరామ ।

దశరథమహారాజు గోవిందా । తనయకుశుభమిపుడు గోవిందరామ । తరుణిచాలతగదు గోవిందా । అతివేమియెరుగదు గోవిందరామ । అబలయనితాబల్కె గోవిందా । మామమాటయువిని గోవిందరామ । ఋష్యశృంగుడుపల్కె గోవిందా । గొప్పవారిబిడ్డకు గోవిందరామ । గల్యాణముతగదు గోవిందా । జమ్మిచెట్లకుయిచ్చి గోవిందరామ । పరిణయంచేసితే గోవిందా । పణతిబాగుండును గోవిందరామ । మామమీరనిపల్కె గోవిందా । ఋష్యశృంగుడువెళ్ళె గోవిందరామ । కౌసల్యమహాదేవి గోవిందా । కాంతదగ్గిర చేరి గోవిందరామ । అల్లుడూకోపించి గోవిందా । అడవికియేగితే గోవిందరామ । వెదకి తేవగలేను గోవిందా । స్త్రీలమర్మంవల్ల గోవిందరామ । సిద్ధఋషితెచ్చితిమి గోవిందా । అల్లునికార్యంచేయ గోవిందరామ । అయోధ్యలోనుండు గోవిందా । రాజుఋషియుకలిసి గోవిందరామ । మంచివేళలుజూచి గోవిందా । మాండవ్యమహామునికి గోవిందరామ । మనుపకుకార్యమని గోవిందా । బంధుపరివారముతో గోవిందరామ । సతిసుతులతోవొచ్చెని గోవిందా । సరగుననురందని గోవిందరామ । శుభరేఖలువ్రాసి గోవిందా । భూసురులచేతి కియ్యి గోవిందరామ । ఋషిపల్లెవారేగి గోవిందా । మహాఋషికిచ్చిరి గోవిందరామ । మహాఋషిఅదిజూచి గోవిందా । మనువతోనూజెప్పి గోవిందరామ । అందరూపయనమై గోవిందా । అయోధ్యచేరిరీ గోవిందరామ । రాజుసతులూకలిసి గోవిందా । ఋషికియెదురుగ వచ్చి గోవిందరామ । వందనంబులుజేసి గోవిందా । నరపీఠములువేసి గోవిందరామ । కూతురికిఅల్లునికి గోవిందా । కౌసల్యతలలంటె గోవిందరామ । అడవికియేగినా గోవిందా । అయోధ్యలోవున్న గోవిందరామ । కాంతభారముమీది గోవిందా । తరతరంబులమీకు గోవిందరామ । దౌహిత్రులుకలుగవలె గోవిందా । జలకమాడించిరీ గోవిందరామ । చలువతళ్ళొత్తిరి గోవిందా । పీతాంబరముతెచ్చి గోవిందరామ । అల్లునికియిచ్చిరి గోవిందా । కరకంచులాచీర గోవిందరామ । కాంతకునుయిచ్చిరి గోవిందా । హారములుపతకములు గోవిందరామ । అల్లునికివేసిరి గోవిందా । బాలతొడుగులుఅన్ని గోవిందరామ । పణతికిని వుంచిరి గోవిందా । అగ్నిహోత్రమువేల్చె గోవిందరామ । మంత్రములుజదివిరి గోవిందా । దంపతులనువుంచి గోవిందరామ । హోమంబువేల్చిరీ గోవిందా । ఆశీర్వదించిరి గోవింద రామ । అరుంధతిఅనసూయ గోవిందా । హారతులుయిచ్చె గోవిందరామ । మాడలు సొమ్ములు గోవిందా । మహారాజువారికిచ్చె గోవిందరామ । తనసుతులచేతను గోవిందా । రాజుకట్నమిప్పించె గోవిందరామ । అప్పుడుకౌసల్య గోవిందా । వంటశాలలుజూచె గోవిందరామ । వియ్యాలవారొచ్చి గోవిందా । యింటదిగివున్నారు గోవిందరామ । యత్నంబులేదన గోవిందా । కోకిలాదేవొచ్చి గోవిందరామ । స్నానంబుతాజేసి గోవిందా । పట్టుచీరయుగట్టి గోవిందరామ । కమండలముతోను గోవిందా । గంగతాచేకొని గోవింద

రామ । రమణిప్రోక్షించంగ గోవిందా । పాకమంతాఅయె గోవిందరామ । పన్నెండుకూరలు గోవిందా । పంచభక్ష్యాన్నములు గోవిందరామ । శాకంబుఅయిపోయె గోవిందా । కనక పీటలువేసె గోవిందరామ । కాంతవొడ్డించిరీ గోవిందా । బంధుబలగములతో గోవిందరామ । కూతురుని అల్లునితోడ గోవిందా । సతిసుతులతోడను గోవిందరామ । రాజఋషియుకలిసి గోవిందా । ఆరగించీలేచి గోవిందరామ । హస్తములుతాకడిగి గోవిందా । వీడెములుతాజేసి గోవిందరామ । వియ్యాలవారికి గోవిందా । కట్నవర్గంబులు గోవిందరామ । భూకాంతుడు తాయిచ్చె గోవిందా । కోకిలాదేవికి గోవిందరామ । కౌసల్యసుమిత్ర గోవిందా । కట్నవర్గ ములిచ్చె గోవిందరామ । సాయంకాలమువేళ గోవిందా । సతిపతులారగించి గోవిందరామ । హస్తములుకడిగిరి గోవిందా । విడెములుచేసిరి గోవిందరామ । మహామునినగరులో గోవిందా । కనకపీటలువేసి గోవిందరామ । దంపతులనిద్దర గోవిందా । పీటలపైనుంచె గోవిందరామ । మధుపర్కములుతెచ్చి గోవిందా । అల్లునికియిచ్చిరీ గోవిందరామ । మాణి క్యాలచీర గోవిందా । మగువకుయిచ్చిరీ గోవిందరామ । ఋష్యశృంగునిచేత గోవిందా । ఫల ప్రదానమిప్పించె గోవిందరామ । ముప్పదిమూడువేల గోవిందా । కోట్లదేవతలు గోవింద రామ । మూడుకోట్లఋషులు గోవిందా । దీవించిరీవార్ని గోవిందరామ । పానుపునవుంచిరీ గోవిందా । ఋష్యశృంగుడు గోవిందరామ । రమణినితాబిలిచి గోవిందా । సరిరాజుసముగాము గోవిందరామ । సరసిజాక్షీబిల్వ గోవిందా । వుంగరంబెగరేయ గోవిందరామ । ఆమర్మము తెరుగము గోవిందా । ముద్దుగుమ్మావచ్చి గోవిందరామ । విడెముచుట్టిమ్మనగ గోవిందా । విడెముచుట్టియిచ్చి గోవిందరామ । అత్తరుపన్నీరు గోవిందా । పండ్లుఫలహారములు గోవిందరామ । సతిపతులుఆరగించి గోవిందా । సుఖనిద్రచేసిరి గోవిందరామ । మరికొంత సేపటికి గోవిందా । మహారుషియుతాలేచి గోవిందరామ । సతిని నిద్రాలేపి గోవిందా । నిజరూపుచూపింతు గోవిందరామ । నిర్భయంబుగచూడు గోవిందా । పుడమియాకాశమును గోవిందరామ । భూసురుడుపక్కపై గోవిందా । విశ్వంబువెరువంగ గోవిందరామ । విశ్వ రూపముచూప గోవిందా । గడగడవణకుచు గోవిందరామ । కాంతతానిలుచుండ గోవిందా । అతివరోజడిసితివని గోవిందరామ । అంగనుచేరబిలిచి గోవిందా । సుఖనిద్రనుజెంది గోవిందరామ । వేకువజామునలేచి గోవిందా । రుషియుతపముకువెళ్ళె గోవిందరామ । వతికిభయపడిశాంత గోవిందా । మరిలేవదాయెను గోవిందరామ । పదిగడియలాప్రొద్దు గోవిందా । పరగంగయెక్కెను గోవిందరామ । శాంతనుజూడంగ గోవిందా । తల్లులూ వచ్చిరీ గోవిందరామ । తండ్రులువచ్చిరీ గోవిందా । కోకిలాదేవొచ్చె గోవిందరామ । పిలిచినపలుకదు గోవిందా । కన్నెత్తిచూడదు గోవిందరామ । కాంతజడిసినదని గోవిందా । వసిష్ఠునిబిలిచి గోవిందరామ । విభూతిపెట్టుమని గోవిందా । విభుడువచ్చేగాని గోవింద

రామ । కార్యమొనగూడదని గోవిందా । తపసుచేసుకరుషి గోవిందరామ । తరుణిదగ్గర కొచ్చి గోవిందా । కమండలోదకంబు గోవిందరామ । కాంతముఖమునజల్లి గోవిందా । సంచిలోవిభూతి గోవిందరామ । సరసిజాక్షికిపుంచ గోవిందా । కలకలనవ్వుచు గోవింద రామ । కమలాక్షిలేవగ గోవిందా । కలికిచిలుకలకొల్కి గోవిందరామ । కండ్లపడలేదని గోవిందా । కౌసల్యసుమిత్ర గోవిందరామ । కాంతలంతావెడలె గోవిందా । తల్లులుయెత్తు కొని గోవిందరామ । తలలంటినీరుబోసి గోవిందా । ద్రిష్టియునుతాదీసి గోవిందరామ । అలంకారములుచేసి గోవిందా । వధూవరులకు గోవిందరామ । విందూలుతాచేసి గోవిందా । ఆరగించిలేచి గోవిందరామ । హస్తములుకడిగిరి గోవిందా । విడెములుచేసిరి గోవింద రామ । మూడునిద్రలువారు గోవిందా । ముదముతోచేసిరి గోవిందరామ । రాచకన్యాగనుక గోవిందా । రాచనడువడినొప్పె గోవిందరామ । వారియాచారంబు గోవిందా । విడనాడి యిప్పుడు గోవిందరామ । మననడవడినేర్పి గోవిందా । మగువనుపుంచవలె గోవిందరామ । అనుచుచెప్పిరాజు గోవిందా । దర్భాసనంబును గోవిందరామ । చిత్రాసనంబును గోవిందా । వజ్రకమండలం గోవిందరామ । మహామునికితాయిచ్చె గోవిందా । అల్లునికి దశరథుడు గోవిందరామ । జోడుశాలువలిచ్చె గోవిందా । అడవికి యేగినా గోవిందరామ । అయ్యోధ్య లోవున్న గోవిందా । రుషిపల్లెలోవున్న గోవిందరామ । శాంతభారంమీదని గోవిందా । చేతిలోచెయివేసి గోవిందరామ । రుషిచేతిలోబెట్టి గోవిందా । శాంతనూవిడనని గోవింద రామ । శపథంబురుషిచేసె గోవిందా । రాజుభార్యబిలిచి గోవిందరామ । పడినబియ్యంబుంచి గోవిందా । వడిగట్టుకట్టండి గోవిందరామ । అప్పుడుఅత్తవచ్చి గోవిందా । వడిచీరకట్టెను గోవిందరామ । సిరిగుల్కుచుక్కతెవు గోవిందా । మణులుపతకములిచ్చి గోవిందరామ । క్షీరాన్నముంచెను గోవిందా । అతివఆరగించె గోవిందరామ । కర్పూరవిడెమేసె గోవిందా । శాంతతోఆడేటి గోవిందరామ । చెలికాళ్ళువగచిరీ గోవిందా । రాజురుషియుకలిసి గోవింద రామ । మంచివేళలుజూచి గోవిందా । పట్టపేనుగుదెచ్చి గోవిందరామ । అంబారి వేయించి గోవిందా । రుషినిశాంతనుకూడ గోవిందరామ । అంబారియెక్కించి గోవిందా । జయభేరివేయించి గోవిందరామ । రుషిపల్లెలోవారు గోవిందా । అందరూచేరిరి గోవింద రామ । శాంతసారెలు గోవిందా । సరసముగపరచిరి గోవిందరామ । శాంతనుదిగవిడచి గోవిందా । రాజుసతులనుగూడి గోవిందరామ । బంధుపరివారముతొ గోవిందా । అయ్యోధ్య చేరిరి గోవిందరామ । మరికొంతకాలమును గోవిందా । మగువనుజూచుటకు గోవిందరామ । తల్లులకుమనసాయె గోవిందా । వసిష్ఠుడూయిచ్చి గోవిందరామ । వనితనుజూచుటకు గోవిందా । దశరథుడుతనసతుల గోవిందరామ । సుతులనుతోడిచ్చి గోవిందా । రుషిపల్లె లంపంగ గోవిందరామ । కౌసల్యసుమిత్ర గోవిందా । కాంతనుజూచిరి గోవిందరామ ।

భరద్వాజునియింట గోవిందా । విందారగించిరీ గోవిందరామ । మాండవ్యమహాముని గోవిందా । మగుడివిందుకుబిలువ గోవిందరామ । మనుమడుకలగనిదె గోవిందా । మీయింటభోజనము గోవిందరామ । మేముచెయ్యమనగ గోవిందా । రుషికికోపంవచ్చి గోవిందరామ । సుతసంపననివల్ల గోవిందా । మనుసునిలుపగలేక గోవిందరామ । మగువలుభోంచేసి గోవిందా । సుదతినిదోడ్కొని గోవిందరామ । అల్లునిదోడ్కొని గోవిందా । బరివారములతో గోవిందరామ । అయోధ్యకుచేరంగ గోవిందా । కోసలేంద్రుం డంత గోవిందరామ , కొలువులోకూర్చుండి గోవిందా । వియ్యాలవారికి గోవిందరామ । వినయములుతాచేసి గోవిందా । చదురుచేసిరాజు గోవిందరామ । చక్కగాకూర్చునె గోవిందా । కూతునెత్తుకకౌసల్య గోవిందరామ । నగరుకుచేరగా గోవిందా । కన్నెత్తి చూడదు గోవిందరామ । పిలిచినపలుకదు గోవిందా । భీష్మించుచున్నాదు గోవిందరామ । ఘనవంశరాజని గోవిందా । కూతునెత్తుకసతి గోవిందరామ । రాజుదగ్గరరాగా గోవిందా । తనయశాంతాదిగి గోవిందరామ । దండముబెట్టియు గోవిందా । మావల్లతప్పేమి గోవింద రామ । మహారాజుసెప్పుమన గోవిందా । మీతల్లికౌసల్య గోవిందరామ । మిగులగడుసుదిగనుక గోవిందా । మగనిమాటయుదాటి గోవిందరామ । మరిమగువనినడుచునని గోవిందా । అంతటా కౌసల్య గోవిందరామ । పతిపాదములబడగ గోవింద । కాంతకండ్లనుజూచి గోవిందరామ । కరుణించె ఆరాజు గోవిందా । శాంతనెత్తుకరాజు గోవిందరామ । నాతల్లిశాంతమ్మ గోవిందా , నగలుకావలెనమ్మ గోవిందరామ । ఏనుగులుగుఱ్ఱాలు గోవిందా । రథవాహనంబులు గోవిందరామ । మణులురత్నములయిన గోవిందా । మగువరోకావలెన గోవిందరామ । యేమేమికావలెనో గోవిందా । యెలనాగకోరుమన గోవిందరామ । నలుగురుబొమ్మలకు గోవిందా । సరిపోలునట్టుగా గోవిందరామ । పసిడిబొమ్మలునాల్గు గోవిందా । చేయించి యివ్వమన గోవిందరామ । విశ్వకర్మనుబిలచి గోవిందా । పసిడిపుత్తడియిచ్చి గోవింద రామ । బొమ్మలనుచేయించి గోవిందా । కొమ్మకునుయిచ్చిరి గోవిందరామ । బొమ్మలతో గుమ్మలు గోవిందా । ఆడుచుపాడుచునుండె గోవిందరామ । సంతోషచిత్తులయి గోవిందా , దశరథులు వుండగా గోవిందరామ । జనకమహారాజునకు గోవిందా । సంతానములేక గోవిందరామ । యజ్ఞంబు చేయుటకు గోవిందా । భూమిదున్నించగా గోవిందరామ । నాగేటిచాలున గోవిందా । మందసంతగలంగ గోవిందరామ । పరిచారకులువెళ్ళి గోవిందా । జనకునకుచెప్పంగ గోవిందరామ । సంతోషమునుపొంది గోవిందా । నిధియుదొరికెనని గోవిందరామ । సభకునుసెలవిచ్చి గోవిందా । పాదచారైతాను గోవిందరామ । పరుగుపరు గునవచ్చి గోవిందా । క్షేత్రంబుత్రవ్వించి గోవిందరామ । బంగారపుపెట్టె గోవిందా । రంగుగాదొరకంగ గోవిందరామ । వెలుపలకుతీయించి గోవిందా । ద్వారంబుతెరవంగ

గోవిందరామ । ధగాధగాలాడుచు గోవిందా । కలకలనవ్వుచు గోవిందరామ । కేకలను వేయుచు గోవిందా । సిరిగుల్కుచున్నట్టి గోవిందరామ । శ్రీలక్ష్మిదొరకంగ గోవిందా । బాలసూతాయెత్తి గోవిందరామ । మురిపెముతోముద్దాడి గోవిందా । నగరకుయేతెంచి గోవిందరామ । నాతులకుయివ్వంగ గోవిందా । సంతోషమునుపొంది గోవిందరామ । రమణిబాలింతయి గోవిందా । పురుడునూతాగడిపి గోవిందరామ । భారసాలయుచేసి గోవిందా । సీతయనునామంబు గోవిందరామ । స్థిరముగాచేయించి గోవిందా । దశదానములుతాను గోవిందరామ । ధరణీసురులకుచేసి గోవిందా । పరిచారకులబెట్టి గోవిందరామ । పణతినితాబెంచి గోవిందా । శివవిల్లువిరచితె గోవిందరామ । సీతనిత్తునని గోవిందా । స్వయంవరముచాటించ గోవిందరామ । కౌశికునిజన్నంబు గోవిందా । ఖరదూషణాదులు గోవిందరామ । క్రతువుదగ్ధముజేయ గోవిందా । అందుకోపగలేక గోవిందరామ । అయోధ్యమునివెళ్ళి గోవిందా । దశరథునిదీవించి గోవిందరామ । యిద్దరూరక్కసులు గోవిందా । అక్కడానాక్రితువు గోవిందరామ । పడటకలపివారు గోవిందా । పారిపోతున్నారు గోవిందరామ । పట్టుపడరెవ్వరికి గోవిందా । రామలక్ష్మణులు గోవిందరామ । రంగుగానాకిమ్ము గోవిందా । వారితోడుకపోయి గోవిందరామ । అసురులవధియించి గోవిందా । జన్నంబుచేసికొని గోవిందరామ । చిన్నలాతోడ్కొని గోవిందా । చయ్యననునేవత్తు గోవిందరామ । అంతటామహారాజు గోవిందా । ఆలోచనలుచేసి గోవిందరామ । శాపంబుయిచ్చునో గోవిందా । కొట్టునోతిట్టునో గోవిందరామ । కోపగించునో గోవిందా । తనలోనతాదలచి గోవిందరామ । రామలక్ష్మణులబిలిచి గోవిందా । రాజరుషివెంటనూ గోవిందరామ । వెళ్ళుమనిసెలవివ్వ గోవిందా । రుషితోడవారేగి గోవిందరామ । రాక్షసులబరిమార్చి గోవిందా । క్రతువునూనెరవేర్చి గోవిందరామ । మునియుసంతసమంది గోవిందా । బలాతిబలలను గోవిందరామ । రెండుబాణములిచ్చి గోవిందా । జనకుడున్నచోటు గోవిందరామ । యీచక్కినున్నది గోవిందా । చూచిపోదమని గోవిందరామ । మిథిలకుయేగంగ గోవిందా । జనకుడెదురుగవచ్చి గోవిందరామ । ఆతిథ్యములుయిచ్చి గోవిందా । అల్లునిపూజించ గోవిందరామ । అఖిలరాజులుజూడ గోవిందా । శివచాపమునువిఋవ గోవిందరామ । సీతనిత్తునని గోవిందా । స్వయంవరముచాటించ గోవిందరామ । దశరథునికప్పుడు గోవిందా । లేఖలువ్రాయంగ గోవిందరామ । బంధుపరివారముతో గోవిందా । కాలుబలంబుతో గోవిందరామ । కల్యాణముకురాగ గోవిందా । సీతయుమాండవి గోవిందరామ । వూర్మిళశ్రౌతకీర్తి గోవిందా । నల్గురుకన్యలను గోవిందరామ । ఆజనకమహారాజు గోవిందా । యినవంశజునియొక్కి గోవిందరామ । నలుగురుసుతులకు గోవిందా । నాతులనుతాయిచ్చి గోవిందరామ । పరిణయంచేసియు గోవిందా । పసుపుకుంకుమపండ్లు గోవిందరామ ।

పాలకీలేనుగులు గోవిందా । పానుపులు పతకములు గోవిందరామ । మణులుమగువలకిచ్చి గోవిందా । మగుడిపంపంగాను గోవిందరామ । కడుసంతసంబుతో గోవిందా । కదలివచ్చు చునుండ గోవిందరామ । పరశురాముడుపచ్చి గోవిందా । పరమాత్మునితోడ గోవిందరామ । ప్రబలవాదముచేసి గోవిందా । ప్రణతుడై యేగంగ గోవిందరామ । పట్నముకు వారుచేరి గోవిందా । పతులుసతులూకలసి గోవిందరామ । విభవముతోనూరేగిగోవిందా । అయోధ్య లోపల గోవిందరామ । అంతఃపురమందున గోవిందా । ఆనందముననుండె గోవిందరామ । యిక్ష్వాకునికథలు గోవిందా । యిలలోనస్మరియించి గోవిందరామ । యింపులనందరికి గోవిందా । యెడతెగనిసంపదలు గోవిందరామ । విష్ణుదేవుండిచ్చు గోవిందా । మఱిమఱి సంపదలు గోవిందరామ । మహాదేవుడిచ్చును గోవిందా ॥

కౌసల్య వేవిళ్లు

శ్రీరామచంద్రుడయా చెలగికౌసల్య । చారుగర్భమునందు చేరిపుండగను ।
(కిటతకిట, కిటతకిట, కిటతకిట, కిటతకిట)
రెండిమాసమాయె వెలదికి నపుడూ । వేడూకలై తోచె యింతులకు యిపుడూ ।
పొంమాగపొగిచిన పుల్లనిచల్లా । నిమ్మరసముతో నూరుమామిడల్లంబూ ।
పుల్లాటినిమ్మపండ్లు ఖర్జూరములునూ । పల్లవపాణులు కొల్లలుగాదెచ్చి ।
యిచ్చిరికౌసల్య కెచ్చుకతోడా । నిండుచంద్రునివోలు భాసిల్లుముఖమూ ।
దండిపాలిండ్లు నిండుగవిస్తరించె । నలుపాయె యింతికినీ పాలిండ్లమొనలూ ।
వీలువీలుననడుము విస్తరమాయె । నల్లచీమలబారు నాతినూగారు ।
మెల్లమెల్లగబొడ్డు మెరకాయనమ్మా । యీరీతినెలలన్ని నిండియుండగనూ ।
అలసిరాచకన్యా అటుపవ్వళించె । దినదినము గర్భిణి యటువృద్ధిబొందె ।
రతికాంతదప్పెను రాజీవాక్షికిని । చురుచురుకున నడుము చురుకాయనమ్మా ।
యెమిమంత్రసాన్ని పిలిపించారమ్మా । మంత్రసానంతాట సామంతముతోవచ్చి ।
కాంతానుజూచి చక్కగ వెన్నుజరచి । ఘడియాకే కౌసల్య ఘడయాకే మగువ ।
గడియాలోనెనీకు కొడుకూగల్గెనే । నిలువున్నా నగలన్నిసుదతికిదీసి ।
బలువైనా నగలన్ని పణతికిదీసి । బంగారుజల్తారు పగ్గపగ్గములువేసి ।
పొంగుచుదూలాము మూలానగట్టి । పణతినిపగ్గములు చేబట్టిరీ ।
అమ్మఅమ్మనేతాళ అమ్మఅమ్మనేతాళా । అమ్మాయినిముషాము ఆయెనూరేండ్లు ।
అష్టామీదినమునా ఆదివారమునా । కాకుస్థుడుదయించె భువిసంతసిల్లా ।
వెండికాగులతోను వేణ్ణీళ్ళుతోడి । ఘమిడికాగులతోను చన్నీళ్ళుతోడి ।
చన్నీళ్ళువేనీళ్ళ సమముగావొల్చి । మూడుదోసిళ్ళనీళ్ళు ముందుగబోసె ।
జలకమాడించెనే తల్లికౌసల్య । మెత్తనివస్త్రమున మేనుతళ్ళొత్తి ।
కళ్ళకాటుకబెట్టి తిలకంబుదిద్దీ । నవరత్నతొట్టిలో బాలునియుంచి ।
జోలపాడెను అపుడుతల్లి కౌసల్య । పొలతులెవ్వరయిన యీపాటబాడిన ।
రామచంద్రులవంటి పుత్రులుగల్గి । వర్ధిల్లుచుందురు ఎల్లకాలంబు ।

లాలిపాట

లాలి మాధవుడ లాలీ । గోవింద లాలి అచ్యుతుడలాలీ ।
లాలికేశవుడలాలీ । హరిహరీ బాల రఘురామ లాలి ॥
శ్రీవెలయు నయోధ్యలో । దశరథుడు చెలగివేడుక నుండెనూ ।
అవనిజనాథుడపుడూ । భువిలోన అవతారమై వెలసెనూ ॥ లాలి ॥
పుత్రకామేష్టిచేసి ఆరాజు । పుత్రులను గోరగానూ ।
పాత్రతోపరమాన్నమూ । దెచ్చియా పరమపురుషుని కిచ్చెను ॥ లాలి ॥
పరమాన్నమపుడుదెచ్చి । ఆరాజు పణతులకు నొసగగానే ।
స్వగర్భమున గర్భమనుచూ । ధరియించి సంతోషమును నొందిరీ ॥ లాలి ॥
ఆరునెలలాయెననుచూ । కౌసల్య కపుడు సీమంతమనగా ।
ఆరూఢిగాశాయగా । వశిష్టాదు లందరిని దీవించెనూ ॥ లాలి ॥
పదినెలలుమోచినపుడు । కౌసల్య ప్రసవకాలముగనుకనూ ।
సుజనముగ ముగ్గురికినీ । సుఖముగా సుతులునల్గురు గల్గిరీ ॥ లాలి ॥
ఆదివశిష్ఠాదిరుషులా । విలపించిరపుడె ప్రత్యక్షముగనూ ।
యెంచగలధనధాన్యము । దశరథుడు బ్రాహ్మణుల కిప్పించెనూ ॥ లాలి ॥
రామలక్ష్మణులనుచూ । ఆమీద నామకరణము వ్రాయగా ।
భరతశత్రుఘ్నులనుచూ । ఆమీద నామకరణముచేసిరీ ॥ లాలి ॥
రంగైనరత్నాలచే । చెక్కినా బంగారుపతకములనూ ।
రత్నాలు రావిరేకా । కౌసల్య రామునికి ధరియించెనూ ॥ లాలి ॥
అందమైనాతొట్టెలో । శ్రీరామ చంద్రుడుండెను సొగసునా ।
అంగనామణులుజూచి । మదిలోన ఆశ్చర్యమును బొందిరీ ॥ లాలి ॥
సత్యస్వరూపుడమ్మ । యీబిడ్డ అచ్యుతానందుడమ్మా ।
అన్నిటానుకుమారుడే । యీబిడ్డ ఆదినారాయణుండే ॥ లాలి ॥
వీరాధివీరుడమ్మా । యీబిడ్డ వేదాంతశూరుడమ్మా ।
భక్తవత్సలుడెయమ్మా । యీబిడ్డ బంగారు రూపుడమ్మా ॥ లాలి ॥
కరుణాకటాక్షుడమ్మా । యీబిడ్డ కరిరాజ వరదుడమ్మా ।
పురుషోత్తముండీతనీ । పాదములు పూజించిసేవింతుమా ॥ లాలి ॥

నీలమేఘశ్యాముడే । యీబిడ్డ నిత్యస్వరూపుడెయమ్మా ।
బాలుడై పుడమియుంచనే । కౌసల్య భాగ్యమెట్టిదో చూడరె ॥ లాలి ॥
వటపత్రశయనుడితడే । వోయమ్మ వైకుంఠ పురవాసుడే ।
కుటిలకుంతలముచూడరే । దశరథుడి కోర్కె దీరెనెగ్గనరే ॥ లాలి ॥
ప్రసిద్ధిగగర్భాకుండనూ । అందమౌ దీపాలువస్త్రములా ।
అష్టకన్నెలుపాడిరే । రామునకు హారతులు యిచ్చుచుండా ॥ లాలి ॥
పసుపుగంధముపుష్పాలు । మేలైన పన్నీరుగంధములనూ ।
పసిడితట్టలనుంచితే । సుమిత్ర పడతులకు దానిచ్చెనూ ॥ లాలి ॥
పచ్చిపసుపులవాయినాలూ । ఘనమైన పంఘుపెంతాయలప్పుడే ।
పసిడితట్టలనుంచియే । సుమిత్ర పడతులకు తానిచ్చెనూ ॥ లాలి ॥
నూపప్పులా శనగలూ । పిళ్లల్లా నానబోశీ తెచ్చిరి ।
వారిజాక్షులకునెల్లో । కయికమ్మ వాయనాలిప్పించెనూ ॥ లాలి ॥
అప్పుడే దోవలోను । శనగలూ వొప్పుగా నమిలిచూచి ।
ఉప్పులేదనుచు పకతే । మరియొకతెపక్కగా నున్నవేసూ ॥ లాలి ॥
ఊపుమనిసుదతులంతా । పాడుమని పరమ భాగవతులెల్లా ।
ఆడుచును రంభలాడా । బంగరుయ్యాలలూగుచు రంగశాయీ ॥ లాలి ॥

శ్రీ రామ జననము

లాలి మాధవుడ లాలి । గోవింద లాలి అచ్యుతుడ లాలి ।
లాలి కేశవుడ లాలి । హరి హరి రాములకు రామ లాలి ।
శ్రీనిలయము నయోధ్యలో । దశరథులు వెలగి వేడుకనుండగా ।
అవనిజనాథు డపుడు । మదిలోన ననతరింపుచునుండె ।
పుత్రకామేష్టిచేసి । దశరథుడు పుత్రులను గోరగాను ।
పాత్రతో పరమాన్నము । తెచ్చెనా పరమ పురుషుల కిచ్చెను ।
పరమాన్నమపుడు తెచ్చి । యారాజు పణతులకు నివ్వగాను ।
పరగనను ఆగర్భము । ఉదయించి సంతోషమును బొందిరి ।
ఆరు నెలలాయెననుచు । కౌసల్య కపుడు సీమంతమనగ ।
ఆరాధిసేయగాను । వసిష్ఠులందరు దీవించిరి ।
పది నెలలు మోసి తరుణి । కౌసల్య ప్రసవకాలంబనగను ।
సుదినమున ముగ్గురికిని । సుఖముగా సుతులు నల్గురుగల్గిరి ।
అప్పుడా రాజుతోను । ఆవార్త చెప్పినా వారలకును ।
మెప్పైన వస్త్రంబులు । బహుమాన మిప్పించి యుప్పొంగిరి ।
అంతట వశిష్టాది ఋషులు । రాజుతోనపుడు పుత్రోత్సవమన ।
వంతుగల ధనధాన్యము । బ్రాహ్మణుల కిప్పించెను ।
పది దినములాయెననుచు । కౌసల్య పడతులను బిలువనంపె ।
పసుపు నూనె సున్నితో । నరుంధతి పంచి పెట్టించె లేమా ।
బాలులకు నీళ్ళుబోసి । యావెనుక బాలింతలు జలకము ।
సాంబ్రాణి ధూపంబులు । తడియొత్తి చాలగాను వేసిరి ।
పులగంబు నేతితోను । బెల్లంబు పడతులు ఆరగించి ।
తాంబూలముల నందుకు । తరుణులు తరలిరి గృహములకును ।
పదు నొకండాయెననుచు । ఆరాజు పట్నమెల్లా సాటెను ।
పణిహారుల బిలచెను । తగినట్టి పనుల నానతి యిచ్చెను ।
తోరంబులు గట్టిరి । కర్పూర సున్నములు ధరియించిరి ।
ముత్యాల ముగ్గులిడిరి । రత్నాల రంగ వల్లులు వేసిరి ।

కౌసల్య సుమిత్రకు । కైకకు జలకంబులార్చిరంత ।
పట్టు చీరలు గట్టిరి । బాగైన పసిడి రెవికలు దొడిగిరి ।
కనుల కాటుక దీర్చిరి । కౌసల్య కస్తూరి చుక్కబొట్టు ।
శృంగారములు జేసుక । వచ్చిరి చిన్నబాలుల నెత్తుక ।
రత్నసింహాసనమున గూర్చుండి । రాజుసంతోషింపగా ।
ఆశీర్వాదము జేసిరి । విప్రులు అక్షింతలు యిచ్చిరి ।
నారదుడు వీణమీట । రంభలు నాట్యమాడుచు నుండగ ।
బంగారు మొలత్రాళ్ళను । మొలలకును శృంగారముగ గట్టిరి ।
స్వస్తి వాక్యములుజెప్పి । విప్రులు జదివిరి వేదంబులు ।
బంగారు తబుకులలో । రంగైన ఆణి ముత్యములుబోసి ।
వశిష్ట విశ్వామిత్రులు । గౌతమ వాల్మీకి భరద్వాజ ।
పచ్చల కలము దెచ్చి । వ్రాయించిరి పట్టుకొని రాజుచేత ।
రామలక్ష్మణులు యనుచు । ఆరాజు నామకరణము సేయగ ।
ఆమీద భరతుడనుచు । శతృఘ్నుడని నామములు వ్రాసిరి ।
స్వస్తివచనములు జెప్ప । విప్రులు జదివిరి వేదంబులు ।
కట్నములు చదివించిరి । రాజుకు కౌసల్యకు వేడ్కల ।
అందమైన సొమ్ములు । బాలులకు అందుకొని చదివించిరి ।
దీవించి ఋషులు బ్రహ్మ । బాలులు దీర్ఘాయుగా నేలుమీ ।
మంగళార్తిరవంబులు । గీతములు మగువలందరు బాడగ ।
అంగ నామణులు చూచి । పడినింప ఆణిముత్యముల సరులు ।
పగడంపు హారతులను । బాలులకు పడతులు యివ్వగాను ।
కట్నాలు చదివించిరి । దశరథునకు కాంతలకు మెప్పుగాను ।
చాల ప్రొద్దాయెననుచు । ఆరాజు సంతోషమున బల్కెను
వడ్డించుడన వేగము । వరుసగా విస్తళ్ళు వేయించిరి ।
భోజనపు శాలలోన । ఆణిముత్యాల పీటమీద ।
రాజశేఖరుడప్పుడు । దేవేంద్ర భోగముతొ గూర్చుండెను ।
బంగారు పళ్ళెరముతో । పంచపదార్థములు వడ్డించెను ।
ఆవునేయి అతిరసాలు । కౌసల్య బంతులకు వడ్డించెను ।
పొందుగా భోంచేయుడీ । శ్రీరామ చంద్రుల ప్రసాదము ।
షడ్రసాలారగించి । విప్రులు సంతోషమున బల్కిరి ।

విప్రులు అలసిరనుచు । వింజామరలు వేయదొడగెనపుడు ।
మజ్జిగ పెరుగు మీరు । మిగడల కాంక్ష దీరగ గ్రోలుడీ ।
కరములు కడుగు కొనుచు । కర్పూర విడెముల నందుకొనుడీ ।
పాదపూజలు చేసిరి । విప్రులకు పట్టు కట్నము లిచ్చిరి ।
విశ్వబ్రహ్మను బిలిచిరి । వినయముగ తొట్టెలు గావించిరి ।
ఆ రాజు అనతివ్వ । ఆ బ్రహ్మ సంతోషమున బల్కెను ।
రామచంద్రుని తొట్టెలు । జేయను రంజిల్లుచునుండెను ।
బంగారు కోళ్ళుతెచ్చి । యొకవైపు పలుకు చిలుకల వ్రాసెను ।
నారాయణుని తొట్టెకు । నొకవైపు నెమళ్ళ చెక్కించెను ।
గోవిందుని తొట్టెకు । కీలున కోవెలలు పలికెంచెను ।
రామచంద్రుల తొట్టెను । చెయ్యను రంజిల్లుచూనుండెను ।
పైడినీరుజోసెను । బాగైన పట్టు నవారు అల్లి ।
ఎంతధన్యుడనైతినో । యనుకొని సంతోషమున బల్కెను ।
అద్దాలతొట్టెజూచి । ఆరాజు ఆబ్రహ్మను మెచ్చెను ।
తబుకులతో ధనమిచ్చెను । తగునటుల కట్నములనిప్పించెను ।
రంగైన రత్నములను । తొట్టెలకు బంగారు గొలుసులను ।
పగడంపు స్తంభాలను । బాలులకుకట్టిరి యుయ్యాలకు ।
అద్దాల తొట్టెలోను । అరుంధతి అందుకొని యాబాలలా ।
పట్టుపొత్తిళ్ళ పరచి । కౌసల్య పవ్వళింపగ బెట్టెను ।
ముత్యాల చొకట్లను । మేలైన మృదువైన హారములను ।
రత్నాల రావిరేక । కౌసల్య రామునకు ధరియించెను ।
దృష్టితగలకుండగ । కౌసల్య నొష్టచుక్కనుబెట్టెను ।
అష్టకన్యకలువచ్చి । రాములకు హారతులుయివ్వగాను ।
పట్టీలు పరిమళములు । మేలైన పండుటెంకాయలును ।
పైడితబుకులనుంచుకొ । కౌసల్య వాయినా లిప్పించెను ।
అద్దాల తొట్టెలోను । శ్రీరామచంద్రుడుండెడి సొగసును ।
అంగనామణులుజూచి । మదిలోన ఆశ్చర్యమును బొందిరి ।
సత్యస్వరూపుడమ్మా । యీబిడ్డ అచ్యుతానందుడమ్మ ।
కుటిల కుంతలి చూడరే । దశరథుల కోర్కెలీడేరెనమ్మా ।
తెచ్చివేదంబులన్ని । యీరాజు యిచ్చినాడే బ్రహ్మకు ।

కూర్మమై మోసినాడే । యీబాల మందర పర్వతంబు ।
శ్రమపడి తెచ్చినాడె । యీబాల సురలకెల్లానమృతము ।
ముందు పరము బాయనే । యీబాల ముచ్చకై భూమిలోన ।
మర్ధించి కనకాక్షుని । యీబాల ధరణి కొమ్ముకు దెచ్చెను ।
కార్త వీర్యార్జునికై । యీబాల పరశురామావతారము ।
మందలోపల బుట్టెను । యీబాల మామ కంసుని జంపెను ।
బౌద్ధావతారంబున । యీబాల కార్యంబు సమకూర్చెను ।
తెక్కలేని ఓండెలి । సెనగలు తెప్పించి నానబోసి ।
వారి సాక్షిలను బిలిచి । కౌసల్య వాయినాలిప్పించెను ,
పొత్తిళ్ళలో నుంచిన । శ్రీరాము తమ్ములను దీవించిరీ ।
అప్పుడాత్రం బొప్పగా । సెనగలు ఒప్పుగా నమిలి చూచి ।
ఉప్పులేదని యొక్కతె । మరియొకతె చప్పగానున్నదనుచు ।
ఉబుసుబాపు కొనుచును । తమ తమ సుఖములు దెల్పుకొనుచు ।
తమయిళ్లకేగుచుండ్రీ । యీ లాలి పాడగా విన్నగానే ।
పాల సంద్రపు బాలుడూ । శుభములను తప్పక తానిచ్చునూ ।

రాములవారి తొట్టి

శ్రీరాములు సిరులుచేయంగజూచి । ప్రేమతోకౌసల్య పిలచిరాములను ।
భానువంశంబున ప్రభుడవై పుట్టి । సిరులేలజేసేవు చిన్నినాయన్న ॥ జోజో ॥
జోజో దశరథ రాజకుమారా । కౌసల్యవరపుత్ర కరుణాకటాక్ష ।
రఘుకులభూషణుడ రాజపూజితుడా । సీతాంగనాపతి శ్రీరామచంద్ర ॥ జోజో ॥
రత్నమ్మవలె అర్కవంశమునబుట్టి । జామాయె పోరేల చాలించవయ్యా ।
చంద్రబింబమునీకు దెచ్చియిచ్చేరు । పోరుమానవయ్య పుత్రరత్నమ్మ ॥ జోజో ॥
చందమామావరె సౌమిత్రివచ్చి । చంకదిగి ఆడరా యిక శంకలేక ।
ఇంతిచేతాక మేనెంతకందిందో । బంతులాడరముద్దు బాలలాకూడి ॥ జోజో ॥
చందమామనుజూపి దాయిదాయనుచు । అక్కడిక్కడజూపి ఆడించరమ్మ ।
ఎత్తుకున్న నిలువడేమిసేయుదునే । చంకబెట్టుకుంటె జారిపోయేను ।
పాలుగుడువడెయన్న పట్టెడే యిపుడు । ఉయ్యాలగట్టియిన యూచిపాడండి ॥ జోజో ॥
విశ్వబ్రహ్మను పిలిపించికౌసల్య । కుందనంబులతొట్టె ముందుగాచేయుమి ।
కలకల ఆపసిడి ప్రతిమలనువ్రాసి । హంసలను చిలుకలను అమరించెబ్రహ్మ ॥ జోజో ॥
బంగారుగొలుసులను పన్నినతొట్టె । బాలసూర్యులకెల్ల భ్రమగలుగు తొట్టె ।
శ్రీరాములకుగావించె శీఘ్రముగ తొట్టె ॥ జోజో ॥
బంగారుగిన్నెలో పాలునెయ్యిపోసి । సంపెంగతైలాన శిరసొప్పనంటి ।
మెత్తనికస్తూరి మెయినలుగుబెట్టి ॥ జోజో ॥
కలినీళ్లతో ముఖకమలమును కడిగి । చన్నీళ్లు వేన్నీళ్లు సమముగాజేసి ।
రెండుదోసిళ్లు తనుముందుగాబోసె । జలకమ్మలాడించె తల్లికౌసల్య ॥ జోజో ॥
మెత్తన్నివస్త్రాన మేనుతళ్కొత్తి । అత్తుకొని పాపడ్ని యెత్తుకొనివచ్చె ।
మెత్తన్ని యాపట్టు పొత్తిళ్ళపరచి । పాపడ్నిపదిలముగ పడుకుండబెట్టె ॥ జోజో ॥
విభూతి చుక్కబొట్టు అమరంగబెట్టి । కాటుకబెట్టిరే కమలలోచనునకు ।
కప్పురపు ధూపాన కాపొప్పవేసి । పీతాంబరముగప్పిరే ప్రేమతో వారికి ॥ జోజో ॥
ముత్యాలకుళ్ళాయి ముద్దుగాబెట్టి । రత్నాలరావిరేక రామునకుబెట్టె ।
పెద్దముత్తైదులను ప్రేమతోబిలచి । పాపడ్నిపదిలముగ చేతులకుయిచ్చి ।
అమరొంద చైత్రశుద్ధపునర్వసు నక్షత్రమున । దొడ్డలగ్నము అనుచుతొట్టెలో నుంచి

పాటల గంధులు పాటలు పాడ ॥ జోజో ॥
పేరంటాళ్ళను ప్రేమతో బిలచి । పసుపు కుంకుమ గంధ పరిమళాదులను ।
అత్తరు పన్నీరు అతివలకుయిచ్చి । వెనగల పంచెనే కుసుమసిరిగంధి ॥ జోజో ॥
ఇళ్ళకుబోదామ యింతిరోమనము । కట్నాలు కానుకలు చాలయిప్పించి ।
ఇంతులకు యిస్తురే సంతోషముగను । ఆశీర్వాదముచేసి అక్షింతలేసిరి ॥ జోజో ॥
ఇన్నాళ్ళవాళ్ళము యింతిరోపనము । యిటువంటి సుందరు నెన్నడెరుగాము ।
పిపుడో శూరుడో ధీరుడో యితడు । బాలుడై వెలసెను బాలకృష్ణమ్మ ॥ జోజో ॥
గుంపుతుమ్మెదలే కొడుకుముంగురులు । విల్లంబులే వెన్నునీ నొసలు ।
పీరుడికి విచిత్రమయిన కనుబొమలును । కనులుచారెడు కలిగెరాములకు ॥ జోజో ॥
ఆజానుబాహులే అతని హస్తములు । పాదాన పద్మసిరిరేఖలే గలవు ।
నాసికము జోకదేశానలేదు । పచ్చపగడముగదే బాలయుదరమ్మ ॥ జోజో ॥
పూర్వజన్మభవంపు పుణ్యమేకాని । వైకుంఠవాసులే వచ్చి జనించె ।
ఈతొట్టి యెవ్వరూ పాడినావిన్నా । కౌసల్యకు శ్రీరాములు కలిగినట్లే ।
పుత్ర హీనుల కెల్ల పుట్టుదురు సుతులు ॥ జోజో ॥

శ్రీరామదండములు

పాలసముద్రముమీద పవళించురామ । శేషునిపయినిద్ర సేవించురామ ।
వటపత్రశాయివై పవళించురామా । శ్రీలక్ష్మితోనుండు స్థిరముగారామా ॥ దండాము ॥
దండాముకోదండ పతివయినరామా । దండకారణ్యమున చరియించినరామ ।
దండిగానసురుల చెండినరామా । దయతోటిమమ్మేలు దశరథారామా ॥ దం ॥
సురలెల్లమొరలిడితె ఆలించినరామా । సురవైరిద్రుంచిన మురవైరిరామా ।
అభయమిచ్చినవారిని అంపినరామా । ఆనందశుభలీల నుండినారామా ॥ దం ॥
పుత్రకామేష్టియందు పుట్టినరామా । దశరథసుతుడవై జన్మించినరామా ।
వరహావతారము యెత్తితివిరామా । చారుగుణాభిరామా అయోధ్యరామా ॥ దం ॥
అసురులను వధియించియున్న శ్రీరామా । కళ్యాణకౌసల్య సుతుడవౌరామా ।
అన్నదమ్ములు నలుగురమరినరామా । ఆనందశుభలీల నమరినారామా ॥ దం ॥
తాటకీదర్పము నణచినరామా । కౌశికునియాగము గాచినరామా ।
మాయామృగమును జంపినరామా । వేడుకతోప్రఖ్యాతి వెలసినరామా ॥ దం ॥
జనకుడులేఖలు వ్రాయగారామా । దశరథుల కెరిగింపగారామా ।
కౌశికునితోయేగినరామా । లలినిబలాతుల వధియించినరామా ॥ దం ॥
నీపాదధూళిసోకి శ్రీరామా । అహల్యస్వర్గము కంపినరామా ।
రాతినాతిగ చేసినారామా । శబరీనిబ్రోచిన శౌర్యశ్రీరామా ॥ దం ॥
నేర్పుతో పురికప్పుడేగినరామా । బలిమితో హరివిల్లు విరిచినరామా ।
సీతజూచి వరియించినరామా । శ్రీ మీకమరింది సీతారామా ॥ దం ॥
ధనస్సువంచిన ధనుజాభీరామా । విలువిద్యచేకొన్న విజయశ్రీరామా ।
దేవదుందుభులు మ్రోయంగరామా । దేవతలందరు నపుడుమ్రొక్కుదురామా ॥ దం ॥
మగువమెడకు మంగళసూత్రంరామా । మాణిక్యాలతో కడిగితివిరామా ।
ముత్యాలతలంబ్రాలు పోసితివిరామా । భాష్యాముకట్టిన పతివిశ్రీరామా ॥ దం ॥
జనకసుతను పెండ్లాడినరామా । పరశురాముని భంగపరచినరామా ॥ దం ॥
సాకేతపురి కప్పుడేగినరామా । తల్లిదమ్ములతోడ సుఖముగారామా ।
తండ్రిపట్టంకట్ట దలచితేరామా । తల్లిఆడవులకంపె మిమ్ముశ్రీరామా ॥ దం ॥
తల్లినివూరడించి పంపినరామా । అతివతమ్ముడు నీవు అరిగితివిరామా ।

తపసివేషమ్ములు వేసితివిరామా । చిత్రకూటమునకు చేరితిరిరామా ॥ దం ॥
వనమునచరియించి వచ్చితిరిరామా । పర్ణశాలాగట్టి నిల్చితిరిరామా ।
చుప్పనాతికి ముక్కుచెక్కినరామా । ఖరదూషణుల ద్రుంచినరామా ॥ దం ॥
కనకంపుమాయ మృగమొచ్చెనురామా । పర్ణశాలాముందరాడెనురామా ।
సీతచూచి తెమ్మన్నదిరామా । విల్లునంబుతోటి వెడలితివిరామా ॥ దం ॥
వెనుకవెనుకకు మృగమునడచేనురామా । అడవిలోకప్పుడు వెళ్లెనురామా ।
హాసీతలక్ష్మణా అన్నాదిరామా । మీరనుచుమీదేవి భ్రమసెనురామా ॥ దం ॥
లక్ష్మణునిమీదగ్గరకు అంపెనురామా । రావణామాయలు వచ్చెనురామా ।
జానకినితోడుకొని పోయెనురామా । రావణునితో జటాయువుపోరెశ్రీరామా ॥ దం ॥
అంతటహనుమంతు నేలిసారామా । వేషధారులై వచ్చిరిరామా ।
చెట్టుచాటున మృగము వేసితివిరామా । వాసిగాసుగ్రీవు నేలిసారామా ॥ దం ॥
అవనీజాగుర్తు కపికి శ్రీరామా । ఆన వాలిచ్చి పంపినరామా ।
చెంగున వారధిదాటెనురామ । ముద్రిక సీతకు యిచ్చేనురామా ॥ దం ॥
వరుసతో వనమంత పెరకెనురామా । అక్షయ పుత్రుని జంపితివిరామా ।
లంకంత భస్మము చేసెనురామా । మీపాలిబంటునని వచ్చెనురామా ॥ దం ॥
సీతను జూచి వచ్చెనురామా । శిరోమాణిక్యము అందుకొనిరామా ।
మీరలీ వారదీ దాటి వచ్చెనురామ । ఆన వాలిచ్చి మ్రొక్కెనురామా ॥ దం ॥
జానకిక్షేమాన వున్నదిరామా । యిదిమంచి సమయము తర్లుమీరామా ।
వనచరులతోగూడి వేంచేయురామా । సైన్యముతోగూడి శ్రీరామా ॥ దం ॥
కులపర్వతాలన్ని తెచ్చితిరిరామా । సీలుందుసేతువును కట్టెనురామా ।
వుడతగట్టున యిసుక పోసిందిరామా । వారధిదాటి లంకజొచ్చినరామా ॥ దం ॥
లంకముట్టడివేసి నిలచిరిరామా । రావణ కుంభ కర్ణాదుల గూల్చినరామా ।
యింద్రజిత్తుని పడవేసినరామా । రావణాసురుతలలు ద్రుంచినరామా ॥ దం ॥
లంక విభీషణునికి కట్టినరామా । జానకి పంతము చెల్లించినరామా ।
సీతనుప్రామాణము చేయుమన్నారామా । సీతయగ్నియందు జొచ్చెనురామా ॥ దం ॥
సీతతో పుష్పక మెక్కినరామా । అయోధ్యపురికి వచ్చినరామా ।
తండ్రి మరణమువిని శోకిస్తివిరామా । కౌసల్య కౌగిటను జేర్చెనురామా ॥ దం ॥
సీతతో పట్టంబు కట్టుకొనిరామా । వేడుకతోపదహారు వేలేండ్లురామా ।
నల్గురి తమ్ములతోకూడి శ్రీరామా । ఏకముగా రాజ్యంబుయేలినరామా ॥ దం ॥
ఆటపాటల వారు ఆడంగరామా । అందరు కట్నాలు యివ్వంగరామా ।

నవరత్న రాసులతోనిండెనురామా । తేరెక్కి వీథులు తిరిగినరామా ॥ దం ॥
కరుణతో కౌసల్య వడ్డించేరామా । అన్నదమ్ముల పంక్తి కూర్చుండిరిరామా ।
ప్రీతితో భోజనము చేస్తిరిరామా । కర్పూరతాంబూలంవేసిరిరామా ॥ దం ॥
ఒప్పుగా మీసేవచేసితిరామా । యిప్పుడునేపుణ్యశాలినిరామా ।
యమునికినన్నప్పగించకురామా । యముడంటెభయమగునునాకు శ్రీరామా ॥ దం ॥
ఆదిమూలమని తలచితినిరామా । మన్నాదరించి దయజూడురామా ।
తలపనేరక మోసపోతినిరామా । తలచితినినామీద దయయుంచురామా ॥ దం ॥
సతులుపతులు మిమ్ము తలచుచుదురామా । చేపట్టి సుతులను పోషించురామా ।
యిక్ష్వాకుల వంశవర్ధనరామా । భద్రాచలమందు వెలసితివిరామా ॥ దండము ॥

సీతా కల్యాణము

శృంగారమైనట్టి సుదతీరత్నంబూ । చంద్రవంశంబూన జన్మించగానూ ।

(కిటతకకిట, కిటతకకిట)

ధారుణీసుతయైన తరుణీఆకాంత । కోరిజనకమునికి కూతురై పుట్టీ ।
మారునిగన్నట్టి మగువరూపంబూ । యేరియీభువిలోన యెందునలేరూ ।
పండువెన్నెలమించు ఆపణతిమోము । గండుమీనులబోలు కలికికన్నులదీ ।
తోరంపుబొమలదీ తోజయగంధీ । కీరపలుకుల బాల కువలయతాక్షి ।
తిలపుష్పముసుబోలు తీరునాసికమూ । తళుకుటద్దముమించు తరుణిచెక్కిళ్ళూ ।
పగడంపుబాయల పణతిపెదవులదీ । తగుముత్యములబోలు తరుణిదంతములూ ।
నునుపుశంఖముబోలు నళినాక్షిగళమూ । తొలకరితీగైనా తోజయగంధీ ।
అరటిబోదెలమించు అతివపెందొడలూ । కరిదంతములబోలు కలికిపిక్కలదీ ।
మదగజగమనంబు మహిమచెలగునదీ । కొదమతాబేల్వంటి కుదురుపాదములూ ।
బాలప్రాయమునాడు నాతిపాడుచునూ । వేలుపులెత్తగలేని విల్లుతానెత్తే ।
చూసీజనకరాజు చోద్యంబునొందీ । ఈసీతానెవ్వరికిత్తునని తలచీ ।
ఘనులుఎవ్వరు రానీ కరమునబట్టీ । పూనివంచితెయిత్తు పొలతివారికినీ ।
వసుధలోరాజులు వాంఛతోవచ్చి । పశుపతిచాపంబు పట్టలేరైరీ ।
రఘువంశతిలకుండు రామచంద్రుండూ । జగముపాలించేటి జానకీవిభుడూ ।
తొలుతయాగముగాచి తోయజగంధీ । శిలనుపావనజేసి శ్రీపాదములనూ ।
మునుకొని హరువిల్లు ముమ్మారువంచీ । గుణధ్వనులుజేసెను కోదండధరుడూ ।
సురులుదేవతలెల్ల సంతోషమందీ । ధరణిజసీతమ్మ తగుసీరామునికీ ।
జనకుడుతావచ్చి రామచంద్రులనూ । కనుగొనిపలికెను కరుణతోనపుడూ ।
దశరథతనయుడ తరణికులాధీశా । వసుదరాజులకెల్ల వాసిగన్నావూ ।

పరమేష్టిహరునికి సురరాజునకునూ । గురువసిష్టులను కోరిపిలిపించ ।
ఘనులు వారందరూ కరుణతోనపుడు । ఘనముగా లగ్నంబుగట్టిగాచూచీ ।
పూనీలగ్నముజూచి బ్రహ్మఘూసురులూ । మీనలగ్నంబున మంచిదియనిరీ ।
లగ్నపత్రిక జూచి లలితముగవారు । విఘ్నేశ్వరుని పూజవేడ్కతోజేసీ ।
కౌసల్య సుమిత్ర కైకావేడుకతో । వంశామందున పెద్దవనితలను బిలిచీ ।
పేరుపేరున బిలిచి ప్రియముతోనపుడూ । రారమ్మయీవేళరాము పెండ్లికినీ ।
పట్టంచుచీరెతో పణతిరావమ్మా । పట్టైలపిల్లెళ్ల మగువరావమ్మా ।
సేలంచుచీరెతో చెలియరావమ్మా । సేలంచు చీరకోనెలతిరావమ్మా ।
కరకంచుచీరెతో కలికిరావమ్మా । చెరుకాకు చీరెతో చెలియరావమ్మా ।
మల్లెపువ్వులచీరెతో మగువరావమ్మా । ఉల్లిపల్లచీరె యువిదరావమ్మా ।
గోరంచుచీరెతో కొమ్మరావమ్మా । వారిజాక్షీరావె వనితారావమ్మా ।
నీలవేణిరారావె నెలతారావమ్మా । బాలరోనువురావె పసుపుదంచేము ।
గరుడవాహనాలు గౌరికుంకాలూ । కురువజాజములు కృష్ణభోగాలూ ।
వంకసన్నాలు పెద్ద వడ్లాణములూ । కంకణములు లక్ష్మినారియ్యమణులూ ।
మాదేవికాటుకలు మల్లెచిన్నాలూ । దూదిభోగాలును దొంతి మల్లెలునూ ।
కొత్తవరి ధాన్యములు గొడబ ధాన్యాలు । ముత్యాసరి ధాన్యాలు ముక్కధాన్యములూ ।
బంగారు తీగెలు । ....కామ భోగాలూ ।
శాలి ధాన్యములు నారీయమణులూ । వివరించి దంచేరు వేడ్కలో నపుడూ ।
పవడంపురోకళ్ళు బంగారు కట్లూ । మిపుల చంద్రునిమించు మోములు మెరయ ।
మంచి ముత్యముచేర్ల మించుముగ్గాలూ । ఘసిల్లు రత్నాల బావిలీలారయా ।
గంధ కస్తురి పూత కరిగి చెమరింపా । సందిటి దండల జారు పయ్యెదలూ ।
కుడిఎడమ బాహువుల కూడి పట్టుచునూ । ఎడలేకదంచేరు వేడ్కలోనపుడూ ।
నాటరాగములతో ఆడిపాడుచునూ । పాటలు పాడేరు పణతులందరిలా ।
సువ్వీసువ్వన్నల్లార సువ్వన్నలారా । సువ్వని పాడేరు సీతారాములకూ ।
రవ్వలందియులు రాణింపుచుండా । మువ్వలుగజ్జెలు మ్రోయుచుండంగా ।
తరణికులమునబుట్టి తాటకినిగొట్టీ । దశరథరామయ్య ధరణిజసువ్వీ ।
సీతనుపెండ్లాడి శివవిల్లువిరచీ । రాతినాతిగజేసిన రామయ్యసువ్వీ ।
పంచకన్యలుగూడి పాటలుపాడా । దంచేరుకొట్నాలు తరుణులందరునూ ।
ఆస్త్రాద్రికరిగెను అర్కుడంతటనూ । ముస్తాబులయ్యేరు ముదితలందరునూ ।
పెళ్ళిపందిరిలోను పెద్దలందారూ । కళ్యాణశుభములూ గావించిరంతా ।

పూర్ణకలశముపిండి పూతతోనిలిపి । తోరణాలుకట్టిరీ దొడ్డపెద్దాలూ ।
కప్పురపుదకముతెచ్చి కాంతలందారూ । ఒప్పుగాతూర్పు వైపునుంచిరీ ।
సతులూసుతులాతోను సంతోషముననూ । రథముపై తరలెనూ రాజదశరథుడు ।
జయశంకనాదముకో శంఖుండుతరలె । హయములుమీరగహంస వాహనుడుతరలె ।
అపుడుముప్పదికోట్ల ఆదిదేవతలూ । బిరుదువీరకాళ్ళ భేరీలుతరలే ।
గజతురంగములూ ఆదిగాతరలే । విజయీభవయంచూను వీరభటులూనూ ।
అంగవంగకళింగాది దేశములా । రంగుగాఛప్పన్న రాజులూతరలే ।
కొదువలేకుండాను కోటిసంభ్రమునా । కదిలిరిమిధిలాపురి కడకువీరంతా ।
అర్లానేరెడినిమ్మ అరటిసీడలనూ । చల్లనినీడలను సభకూర్చిరంతా ।
కథలూపురాణాలు వింతమాటలనూ । మేలైనముచ్చటలు వీణపాటలునూ ।
సొగటాలుబారాలు చదరంగములనూ । శకటబలములతోను చెలగిఆడుచునూ ।
తల్లులూతండ్రికీ తనయూడుతాను । వెళ్ళిమొక్కినిలిచె ఎదుటరాముండు ।
పెళ్లాడివర్ధిల్లు పృధివిపాలించూ । చల్లగానెప్పటికి సంకల్పమనిరీ ।
చిరునవ్వునవ్వుచూ సిగ్గుమోములతో । భరతశత్రుఘ్నులా పరిభాషలందే ।
పరుపూజంబుకానా బాలీసులూనూ । పరచిరిసేవకులు బాగుగానపుడూ ।
కూర్చుండిరందరూ కుశలంబుగానూ । వాసిగాపెద్దల వందనమెరిగీ ।
రామచంద్రునికి రమణులందారూ । ప్రేమతోడుతపెనగి పసుపు పూనేరూ ।
అంగిపాగాచుట్టి ఆదరంబుగనూ । బంగారుసొమ్ములు బాగుగాదొడిగీ ।
పంచపాత్రలమంచి భమిడికాయలనూ । మంచివుదకముతెచ్చి మగువలుంచిరీ ।
ధూపదీపంబులూ దూర్వాక్షతలూ । ఏపుమీరగదెచ్చి వెలదులుంచిరీ ।
దంధాణాయనిభేరీ ఘణతానాదములూ । గంధసానవేళ గావించిరపుడూ ।
పలహారములుతెచ్చి పట్టభద్రునికీ । ఎలమితోజనకుడూ వేడ్కతోబంపే ।
కజ్జాపనసలు కమల కదళీఫలములనూ । ఖర్జూర కిసిమీసి కందమూలములూ ।
నారింజబాదము నారికేళములూ । సారముగలమంచి కమలాఫలములునూ ।
కజ్జాముమిఠాయి కండచెక్కెరలూ । సజ్జపెరుగూతెచ్చి సాకల్యముగనూ ।
చీనీపంచదార పానకంబులునూ । రాణించితెచ్చిరీ రామునికిచ్చిరీ ।
ఇష్టాభోగంబులూ యింపుతోడుతనూ । పుష్టిగాభుజింయించె భూపాలుడపుడు ।
మగిడిదశరధుడునూ మగువసీతకునూ । తగినఫలహారములు తానుపంపించే ।
పాలముంజెలు జున్నుపానకమ్ములునూ । బాలకన్యకుతెచ్చి పణతులిచ్చిరీ ।
శిశుబాలవృద్ధులూ స్త్రీలుపురుషులునూ । అశిధారావ్రతముగా ఆరగించిరీ ,

విందుయాభుజియించ యింపుతోమరసూ । సంధ్యగావచ్చెనూ చంద్రుడుదయించే ।
రంగుమీరంగా తురంగవాహనాలూ । శృంగారించేరపుడు చోద్యంబుగానూ ।
దివిటీలు లాయిలు దిశలువెలిగించె । రహిమించుమాతాలు రాజుముందటనూ ।
రామచంద్రునికి రాణింపుచుండా । ప్రేమతోకుత రత్నభూషణములనూ ।
నవమన్మథుని మించునసుమోమునందూ । తీర్చైనకస్తూరి తిలకమేదిద్దీ ।
పలకసరులును చెవినిబావిలీలుమెరయా । గిలకసరులూ చంద్రహారములూ ।
తేజాముగలపచ్చలెలమి ధరియించి । బాజుబందులు రెండు బాహువులతొడగీ ।
మచ్చుపైనహారములు మురిడీగొలుసులునూ । పదివేళ్ళకమిరేటి బటువులుదొడిగీ ।
పెళ్ళికొడుకునుపిలచి పణతులందారూ । కనులకాటుకదిద్ది కస్తూరిబొట్టు ।
దిడెముచేయుచు తల్లిఎదుటనిలచుండీ । పవిత్రాలుఅందించి వాహనమెక్కె ।
శ్రీరామచంద్రుండు శ్రితరక్షకుండూ । ప్రేమతోసీతనూ పెండ్లాడతలచే ।
భేరీమృదంగాలు పిక్కటిల్లగనూ । వారిజముఖుడు తావైభోగమందే ।
తమ్ముడూసౌమిత్రి తాంబూలమియ్యా । చామరంబులు భరత శత్రుఘ్నులేయా ।
జంఝుణాయనుచునూ ఝూంకరింపుచునూ । ఘుమ్ముఘుమ్మనుకొనుచు కొమ్ముతాళాలూ ।
హయములపైనెక్కి ఆడింపుచూనూ । జయగంటశబ్దాల ఝూంకరింపుచునూ ।
తద్ధిమ్మితకిట తద్ధిమ్మియనగ । మద్దిళ్ళతాళాలు ఘుమ్మునామ్రోయా ।
రంభపూర్వాసిమొదలు రమణులాడగనూ । తంబురాగీతములు డంబుగామీటా ।
శృతులుసన్నాయీలు సర్వరాగములూ । మితుమెరిగిపాడుచూ మేళగించేరూ ।
భుప్పాధమామీలు డములుబాకళ్ళలు । ఒప్పుగాబట్టేరు వంకకొమ్ములనూ ।
బాణసంచామంచి తారాజువ్వలనూ । పూసికతో లంకాపురులువెలుగంగా ।
రాజవీరణములు ఘోరుకొనంగా । పూరేగిజనకుల వీధిలోనిలచే ।
బారాబరూలుదీర్చి బంతూలుకూర్చి । వీరువారనుచాల వేడ్కతోనపుడూ ।
తొలుతద్వారము పూలతోరణముక్రింద । నెలతలందుకొని నివ్వాళిపాడా ।
జయమత్స్యావతార జయకూర్మావతార । జయవరహావతార జయనారసింహా ।
జయవామనవతార జయపరశురామా । జయరామబలరామ జయజగన్నాధా ।
జయకృష్ణమావంటి చెలులజగములో । దయజూచిరక్షించు దశావతారా ।
సత్యంబుగలపుణ్య సఖియలందారూ । జుత్తుకూడునుతెచ్చి జ్యోతులెలిగించీ ।
ముమ్మారుదిగదుడిచి ముదితలందారూ । ఇమ్ముతోరామయ్య యెదుటనిలచుండా
వచ్చివిశ్వామిత్రుడు స్వర్ణమాలికనూ । లక్ష్మివిభుడనుచూను రాముమెడవేసే ।
మునినడిచెముందట వెనకరామయ్య । జనకునియింట్లోకి జయముతోచనిరీ ।

పెళ్ళిమంటపంచుట్టు ప్రదక్షణంబు । మళ్ళితిరిగీవచ్చి మఠమువేయించే ।
వెనుకముందర వీరిపైపువారంతా । సనకసేనందనులు సరసగూహస్చంద్రీ ।
సీతాదేవికినగలు శిరముదాకాసూ । దాపైనతొడవులూ దశరఘుతుపంపే ।
బంగారుపళ్ళెమునా భరణాలుపెట్టి । వుంగారప్రదముకూ వెళ్ళిరంటాటా ।
కంఠాసరుకులు కుత్తికంటుపేరులుసూ । జంటాపూసలపేర్లు చండకడియములూ ।
పలకలకడియాలు పచ్చటుంగరమూ । గిలుకుటందియలూ కాళ్ళమురిడీలూ ।
శుభముపేళందమూ చూచిమ్రొక్కేరూ । అబలఅరుంధతి అద్దాలసుండీ ।
పడిలోనపువ్వులు వనితలందిచ్చే । తొడవులుకన్యకు తొడిగించిరపుడూ ।
తెల్లనేతినితెచ్చి తెరచాటునుంచీ । జల్లించిరపుడూ జానకిచేతా ।
రామచంద్రునిదరికి రమణినిదెచ్చీ । వామభాగంబున వనితనుంచీరీ ।
పసుపు పొత్తులుదెచ్చి బ్రహ్మముడివేసి । ముసుగుబెట్టిరపుడు ముత్తైదువులుసూ ।
సభలోనపెద్దలు సంతోషమునమూ । శుభరేఖలావేళ చూచిరందరూ ।
కనులచింతామణి కలిగియున్నాదీ । పండ్లాపరుసవేది బాగాయున్నాదీ ।
ధనరేఖాయువు రేఖధాన్యరేఖలుసూ । ఘనరేఖలున్నవి కాంతారత్నముకూ ।
ఈతీరురేఖలు యింతీకున్నావీ । సీతాగాదిది జగన్మాతాయిదియనిరీ ।
విధాతయీశ్వరుడు విఘ్నేశ్వరుండూ । వేదాలుపఠియించి ఎటుబగూర్చుంద్రీ ।
శంఖుచిహ్నముదెచ్చి చేతిలోనుంచీ । కంకణహస్తములు కలయకోడించీ ।
సంకల్పమునజెప్పి సమిధలుంచీరీ । ఓంకారశబ్దముతో హోమామెలిగించి ।
కొలిచివిశ్వామిత్రు కోదండునకుసూ । కలశాల్తోపేలాలు కరమునందిచ్చె ।
ఆవునెయ్యిదెచ్చి అగ్నికర్పించీ । పానకంబులనిచ్చి భక్తితోడుతసూ ।
కన్నాయణముదీర్చె ఘనుడుజనకుండూ । కన్యాదానంబిచ్చి కాళ్లాకడగంగా ।
పృధివిలోబల్కేటి పక్షులుబల్కె । ఉదయాద్రిపైనెక్కి వచ్చెభానుండూ ।
వేకువలగ్నంబు యోగ్యమనుచూసూ । సాకల్యముగపెళ్లి జంధ్యమేసీరీ ।
నూటొక్కచిహ్నంబు సూటిగానిలిపీ । నీపైనాపదియారు బంగారుపుస్తె ।
పుణ్యవనితలచేత పుస్తెముట్టించి । సన్నుతాంగికిగట్టె సదయరాముండు ।
మంగళాష్టకమూలు మహదేవులెల్లా । పొందుగాబాడిరి భూసురులంతా ।
జయమంగళము సదా శుభమంగళములు । జయమొందివర్ధిల్లు జానకితోను ।
అంచువనితలువచ్చి అతివేడుకతో । గవ్వాలాడింపుచూ కాంతలందరూ ।
ముత్తైదువలందరికి తాంబూలమిచ్చీ । ఇంతినీపిలచీరి ఇంటిలోపలికి ।
బువ్వాగుడిపించిరి బోధచేయుచును । నవ్వాచునుండిరి నమీక్షులంతా ।

నాలూగోదినమున నాగవల్లిగడచే । నాలాలాడుచు వాసంతములాడి ।
ఆరొౕక్కదినమున హస్తకంకణము । భూరికట్నములతో బ్రహ్మముళ్లవిప్పె ।
చిలుకానుపలికించి సీతారాములకూ । అనుపుడుపెట్టిరి అప్పగించిరీ ।
ప్రేమవేడుకమాది ప్రాణంచెమీదీ । మామాటమన్నించి మగువనేలుకో ।
దశరథతనయూడ దాసోహమనుచూ । విశదముగనయ్యోధ్య వేంచేయుమనిరీ ।
తరలెదశరథుడు తనయులతోను । పల్లవాధరులతొ బలములతోనూ ।
సగముదారిలోను సంగరముననూ । పగదీర్చిరామయ్య పగతునిగొట్టె ।
సుతునిపరాక్రమము జూచిదశరథుడూ । సంతోషముప్పొంగె రాముప్రజ్ఞకునూ ।
అయ్యోధ్యాపురిమున్నూటరవై వీధులనూ । చాటించిరప్పూడు వీధివీధులనూ ।
పచ్చతోరణములూ కట్టించివారూ । అష్టాదిక్కులకూనూ అరటీస్తంభములూ ।
అష్టాదివర్ణాల అతివలందాటూ । నిష్టతోబట్టిరి నివ్వాళులపుడూ ।
కస్తూరికళ్ళాపు కాంతలేసిరీ । ముత్యాలముగ్గులు ముదితాలేసిరీ ।
పృధివిలో అయ్యోధ్యపురమువర్ణింప । విధికివశముగాదు వర్ణింపరాదూ ।
మగువసీతారామూ మంచిముహూర్తానా । మోదముతోడుతను వేంచేసిరపుడూ ।
నగుమోముతోడుతను నగరికేతెంచా । శోభల్లుకొౕనసాగి జ్యోతివెలుగంగా ।
శోభనాలుబాడిరీ సుందరాంగనలు ।
గడపదగ్గిరనిలచి కాంతారత్నంబూ । కుడిపాదమువేసి గృహములోకెళ్లే ।
సురలుకురిపించిరీ సుందరముగాను । విరులవర్షంబులు వేడ్కతోగురియా ।
సీతాకౌగిలించి చెక్కిళ్లదీసీ । కాంతాలందరితోను కలసియుండేనూ ।
సురులుదేవతలెల్ల సెలవులందుకొనీ । పురములకువెళ్లిరి న్యాయముగానూ ।
తనివినొందెనుచాలా దశరథరాజూ । ధనధాన్యపదవూలు తనయూలతోనూ ।
కలియుగాంతమువరకు ఘనకీర్తిపొందీ । వర్ధిల్లుచుండిరీ అయోధ్యలోనూ ।
ఈసీతాకల్యాణ మిలనుఎవరైనా । వ్రాసినాచదివినా విన్నవారికినీ ।
సంతానములుకల్గు సంతోషముగను । సంతానవృద్ధులు చల్లనికడుపు ।
సత్యంబుగాగలుగు సకలభాగ్యములు । నిత్యకల్యాణంబు నిజముగాగల్గు ।
శ్రీరామచంద్రుండు సృష్టిలోపలను । మావంటిదీనులను మరచిపోషించు ।

రాఘవ కల్యాణము

హరునివిల్లూ విరువనూ ఆరామచంద్రులూ వచ్చినారూ....,

(తకిటతక, తకిటతక,)

సీత మహాదేవితో శ్రీరాము చెలువమ్ము చెలియలందరు జెప్పిరీ....
మన్మధుని కన్ననూ మరియు నాహరిహరాదుల కన్ననూ
అతడు చంద్రుని కన్ననూ అతి రూపమ్ముగలవాడటే
అతి రూపలావణ్యమూ శౌర్య పారక్రమేమందునూ
శ్రీవిష్ణుదేవులూ అవతారమైవచ్చి జన్మించినారు భువిని
ఆదిలక్ష్మి బోలెటీ సీత నీవర్ధాంగివౌదువమ్మా
వేడుకో నీ యిష్టదైవాల ప్రార్థించి అతడు నీవిభుడుగాను
ఆపలుకులూ వినుచునూ అతివ ఆనందమున హర్షింపుచూ
ఉప్పరిగె మేడలో ఒప్పుగానాసీత గవాక్షలే జూచెనూ
అష్టదిక్కుల జూచియూ అందుశ్రీరాములను పొడగానక
అందూచు పొందూచు చెలియలతో తాను ముచ్చటలను చెప్పుచు
నిర్వహింపాజాలకా కడు శీఘ్రమున లేచివచ్చి
చంద్రకాంతపు శిలల నొరుగుచూ లేచుచూ చదరంగమూలాడుచూ
లేచి తిరుగులాడుచూ కడూ నెలతమునిముమ్మాటికి
శృంగార మగుచూను తోటల లోపలికి తరుణులతో నేగెనూ
చిలుకాలు పలుకాగనూ కోవెలలు కూయ్యగనూ
హంస లందందాడగా చూచి ఆచెలియ అందుండి వినజాలకా
ఇంతిబైలూ జూచి భ్రమయూచు పొక్కుచూ తామర్లు పోవుచుండెనూ
చిలుకాలకాహారమూ యిడకున్న పలుకనేరకయుండునూ
కోవెలల గొంతులూ కుదియించి పట్టితే నాదమ్ములేమానునూ
ఏమిచేసిన మానునా వోచెలీ చెఱుకు వింటీ వాడనీ
యెరిగెకాదానాడు హరుడు శిక్షబెడితె మారుడుమానడాయె
సన్నజాజుల శయ్యపై పవళించి సంపెంగ మానిక్రిందా
పవళించి తనలోన తలపోసి తలపోసి తల్లాడ మందుచును

ఆణిముత్యపు పేరులూ హస్తమున సున్నంపు పేరులాయె
పానుపూ విరులెల్ల కసిగంది యున్నవీ కాకెక్కెనూదేహమూ
యిసుకతిన్నెలమీదనూ ఆయింతి పలుమారు పవళింపుచూ
బైలుజూచీ భ్రమసి ఆసీత పలుమారు తనలోనె తామగ్లుచూ
ఇంతయుగ్రముతోడనూ ఈసూర్యరశ్మెల్ల కాయగానూ
ఇందేల నెజ్జవాల్లమర్చిరే చెలులార ఇంతమత్సరమేటికే
రవిరశ్మి కాదోయమ్మా సీత ఇది నిండుపున్నమ చంద్రుడూ
నిన్నింతవేచేటి మన్మాథునీబట్టి సంకెళ్ల వేయింతమూ
జనకూడు వచ్చి తనాతనయ జానకితో నిట్లానెనూ
చింతింపుచున్నట్టి సీతనుచూచియో చిరునవ్వుతోబలికెనూ
ఇట్లు కాయంగదగునా ఓసీత నిన్నిస్తురామునికీ
లక్షణమ్ములుగలా రక్షించగలయట్టి లక్ష్మన్నమరిదినీకూ
ఆరగించవెసీతా నిన్నారాములూగొనిపోవునూ
ధరణిపతిమీదనూ అలుగంగ నీకేల ధనుసుచూడావత్తురూ
తాంబులమ్ములు కాయవే ధరణిజా దప్పివడయును దీరునూ
ధరణిపతిమీదనూ అలుగంగనీకేమి ధనుసుచూడావత్తురూ
విల్లువిరిచినగానీ ఓసీత నిన్నివ్వరామునికి
జనకుడూ మెచ్చూచునూ....తనమహాదేవితోనిట్లానెనూ
అటుగాక మనసీతకూ మనసులో శుభలక్షణములుగలవూ
అలయూచుసొలయూచు శ్రీరామురాకకు తల్లడమందుచుంది
త్రిపురములు సాధించినా ఈవిల్లుఇందేల స్థాపించిరీ
ఈవిల్లువిరచినా కాని తన్నియ్యనని జనకుడేలయాడెనూ
ఆడజన్మమునబుట్టి యిటువంటి వేదనలకే నోస్తినా
తనభాగమీవేళ పండునోలేదో నాకోరిక కొనసాగునో
ఈభూమి నేబుట్టితీ రాజఋషి జనకూలపుత్రికనై
శ్రీరామదేవరా వరియించకున్నాను హరియింతు తన ప్రాణమూ
సకలలోకలములకెల్ల నీవు కర్తవో గణనాయకా
లెక్కలేనీ టెంకాయలూ నీ కిస్తు హరివిల్లువిరచీననూ
హరుడు పార్వతి దేవికీ మరియు నోగంగా భవానికీ
నవరత్నములతోను పూజల్లుచేయిస్తు హరివిల్లువిరచీననూ

తుమ్మెదరో జెప్పవే నీవందందు తిరుగాడుదూ
హరునివిల్లూవిరచి శ్రీరామచంద్రులను తన్నుపెండ్లాడుమనవే
కలికి చిలుకరొాజెప్పవే కారుణ్య విభునితోనూ
హరునివిల్లూవిరచి ఆరామచంద్రులను తన్నుపెళ్లాడ మనవే
రాజహంసరొా జెప్పవే మీ రాజీవ నాఘనితో
హరుని విల్లూ విరచి ఆ రామచంద్రులతొా తన్ను పెండ్లాడ మనవే
నీలమేఘమ జెప్పవేమీ నీలవర్ణుని తోడనూ
హరుని విల్లూవిరచి ఆ రామచంద్రులతొా తన్నుపెండ్లాడమనవే
మింటచుక్కాలు లారా యానీల వర్ణుణికానారుగా
మింటనైనానేను అంటియుండనైతి అందుండి యేజూతునూ
అష్టదిగ్గజములారా మీరతని కాధారమైయుండుడీ
ఆకాశ మంతరిక్షమూ భూకాంత తోడుగా రామూనికీ
పక్షిజాతుల్లారా మీరు పరమాత్మ జూతూరుగా
మీ వంటి రెక్కల్లు తనకైనలేవాయె యెగిరిపోయీజూతూను
అనిసీత తలపోయగా అంతటా అరుణోదయంబాయెనూ
కుక్కుటములూ కూసె కమలములు వికసించె అర్కుడు ఉదయించెనూ
స్వయంవరములు చాటినా సరగూన శుభలేఖలంపించినా
ఇనతేజు లౌబాలు లిద్దారు వచ్చిరీ సూర్యవంశపురాజులూ
కోటియసురులగెల్చియో కౌశికుని యాగంబునటులగాచీ
అహల్యశాపముబాపి హరువిల్లుజూడంగ వచ్చినారూ యిప్పుడూ
ఉదయకాలము కొలనిలోసంధ్యా నియమములు తీర్చుకొని
అర్కుడూఉదయమ్మ అయెనోలేదో అనీ ఆశ్చర్యపడుచుండిరి
ఆకౌశికులతోడనూ శ్రీరామలక్ష్మణులు పొందికగా
తమ యిష్టనీమములు తీర్చుకొని యాకొలువు కూటానికేవచ్చిరీ
ఆరామలక్ష్మణులకూ పొంగుతూ ఆజనకుడెదురునడచీ
శీఘ్రముగ శ్రీపాదపద్మములు గడిగియో సింహాసనాలిచ్చెనూ
కౌసల్య సుతున కపుడూ జనకూడు గంధమక్షింతలిచ్చి
కట్టువల్వాలిచ్చి కడు గౌరవములతో బహుమానములుచేసెనూ
సంతోషమున జనకుడూ రాములతో భాషింపుచూనుండగా
జగతిరాజూలెల్ల చెక్కిటూచెయిబూని చింతించి యిట్లానిరీ

మేటిరాజులకెల్లనూ యెచ్చోట స్థలమేరుపడజూపకా
చిరుతబాలలకిట్లు సింహాసనాలియ్య సిరియెంతదొడ్డదనిరీ
ఆకారసంపన్నుడే ఓహోహో అజానుబాహుడితడూ
ధిక్కరించేవాడు రాజునలందర్ని చుక్కల్లచంద్రుడేమో
అతని యాకారానికీ రాజూలు అరికాలునే బోలరూ
అని రాజులెందరో తమతమామదిలోను తలపోసియిట్లానిరీ
ఇతనిరూపముకునూ జనకుడు ఇయ్యవచ్చును కన్యనూ
అని రాజులందారు తమతమ మదిలోను తలపోయుచునుండిరీ
కార్యముచేతనయితే ఖండించి పుత్తుధనుసూ
కార్యముగాకున్న కడువేగపోవలెను గాండీవమేదానెను
పరమాత్మపలుకూలకూ జనకూడు పరమానందముననూ
తన యిష్టదైవాల తలచుకుని యావిల్లు తర్లించుకొనివచ్చెనూ
వెయ్యిన్ని యేనూరులూ దామెత్తి దెచ్చినారు
శ్రీరాముదేవార ముందార ఉంచితే చిరినవ్వుతోబలికిరీ
చివుకువిల్లా దీనినీ మీరు యేమాని పొగడేదరూ
పిడికీట అందుకుని ఈవిల్లు విరువంగ యిదియెంతహద్దునాకు
చూచిరావోయి లక్ష్మణా ఆసుదతి జానకిదేవినీ
రూపలావణ్యములు సరిగాను యిప్పుడూ శీఘ్రానచూచిరమ్మీ
భోజన మొప్పాకున్ననూ సౌమిత్రి దినమెల్ల వృథాసుమ్మీ
ఆలి ఒప్పాకున్న జన్మమెల్లావృధా చూసిరా వోలక్ష్మణా
నడుము సన్నముచూడుమీ ఆయింతి నలుపుకొకుండ చూడుమీ
కురులనలుపులు చూడుమీ ఆయింతి చిన్నపాదము చూడుమీ
చిన్నపాదముచూడుమీ ఆయింతి గొప్పకన్నులుచూడుమీ
చూచిరమ్మీ లక్ష్మణా ఆసుందారి రూపమంతా
కడువేగిరముచూచి కదిలిరమ్మనిపలికె కమలనాభులు అప్పుడూ
అనితన్నుపంపగానూ మహాప్రాసాదమని మ్రొక్కుతూ
జనకూని మందిరంబులకేగె సౌమిత్రి జనులందరూమెచ్చగా
రామూని తలపుయెరిగీ జనకూడు ప్రతిహార్లబెట్టంపెనూ
వాకిలీద్వారపాలకులనూ గడచియోరాణివాసముజొచ్చెను
శృంగారవతికన్యకూ చెలియలూ శృంగారమమరజేసీ

బంగారు సింహాసనమ్మీద రంగుగా సీతాంగనా నునిచిరీ
సౌమిత్రిరాక లెరిగి ఆచెలియలా సీతకిట్లానిరీ
నిండుచంద్రునిబోలు రామునీతమ్ముడూ నిను చూడవచ్చినాడూ
ఆసీతవిని పొంగుచూ నవ్వుచూ నవరత్న పీఠమ్మునా
ఒప్పాచునుండగా తప్పక లక్ష్మణుడు లక్షణమ్ములుచూసెనూ
సోమకళలాబోలేటి ఆసీత పాదపద్మములుచూసీ
తగుననుచు సంతోషచిత్తాన పొంగూచు చదురులో కేతెంచెను
చూసివస్తిని దేవరామీ సుదతి జానకిదేవినీ
హరిహరాదులు పొగడగా నలవికాదయ్యా ఆబ్రహ్మకైనగానీ
చూచివస్తివలక్ష్మణా మనసుదతి జానకిదేవినీ
అనుమానములేక యీవిల్లువిరువనా అదినాకునిజముచెప్పు
అన్నరాఘవ చూస్తినీ మీచేడె జానకిదేవినీ
హరిహరాదులు పొగడగా నలవికాదయ్యా ఆబ్రహ్మకయినగాని
అని తమ్ముడూపలుకగా రాములూ కనుసన్నచేయుచూనూ
అంగుష్టమున వీలనందుకొని యావిల్లుచిట్లించె శ్రీరాములూ
పెళ్లుపెళ్లుమనగా యీ మూడు లోకాలవారలెల్లా
చూడచిత్రముగాను శివవిల్లుపట్టుకుని శ్రీరాములే విరచిరీ
దుందుభూల్మ్రోయగా సూరులందారుపొగడాగనూ
నానావిధమూల పుష్పాలవానలు రాముపయిగురిపించిరీ
యెన్నెన్నివిధములాను రాముణ్ణి జనకుడుకొనియాడగా
ఘననేత్రియయినట్టి సీతాంగనసుదెచ్చి శ్రీరాములకునిచ్చెను
ఎల్లుండి లగ్నమనుచూ శ్రీరామ చంద్రులా పెండ్లియనుచు
కడమవారి పెండ్లిండ్లుయిక్కడనె కాగలవు కాంతలతారమ్మానెనూ
శ్రీరామ చంద్రులకునూ మాసీతాంగనను యిస్తును
అతనితమ్ముడు లక్ష్మణాదేవరకును ఊర్మిళను నేనిస్తును
భరతశత్రుఘ్నులలోనూ భరతునికి మాండవి నేనిస్తును
కడసార పూపుత్రిశ్రుతకీర్తినిదెచ్చి శత్రుఘ్నునికియిస్తును
వక్కడ అగ్నమంతుదా. మీసుతులు నలుగురికి కల్యాణమూ
కాంతలూ నలుగ్గుర్రిని కన్యాధారాబోత్తుగైకోని రక్షించుమీ
అనుచునూ శుభలేఖలూ అప్పుడు అయోధ్యపురికంపినా

చదువుకుని తనయుల పరాక్రమమువినీ తలయూచి హర్షించెనూ
దశరథూలు కదిలివెళ్లీ తనాదేవులతొా యిట్లానెనూ
సుతులకల్యాణమని సతులనూ తోడ్కొనీ జనకపట్నము వచ్చెను
దేవతలువచ్చి నారూ దేవదేవూని పెండ్లిని చూడగా
మహామునీశ్వరులంత పొగడుతూవచ్చిరి మహాత్మ పెండ్లికనుచూ
గౌరిపార్వతి వచ్చెనూ కలుకంఠునీ తోడగలసీ
లోక లక్ష్మివచ్చె శ్రీరాము పెండ్లికని లోకమంతవెలుగగా
అరుంధాతి దేవివచ్చె అనసూయ అహల్యాదేవివచ్చె
దేవతాస్త్రీలంత చెలువమ్ముచేయుచూ దేవుణ్ణిచూడవచ్చె
సాటికికడొాక్కటన్నె చిత్తమున చాలంగసుప్పొంగుచూ
విల్లువిరచిన రామువిభుపరాక్రమము జూచి జనులెల్లమెచ్చగాను
సంపెంగతైలమునినూ తరుణులూ దంపతుల శిరసంటిరీ
గంధ పుటకలిదెచ్చి కాంతలందారూను పన్నీటజలకమార్చీ
నెరి కురులు చిక్కుదీసి వకచెలియనేర్పుతో జడలల్లెను
పట్టుచీరలుదెచ్చి యువకచెలియ పణతులకుగట్టించెను
ఆభరణములు సొమ్ములూ అతివలకు అందముగ నలంకరించ్రీ
అతివలను తోడుకొని ఆకాంతలందరూ అతివేగమునవచ్చిరీ
మేటి పుటికెలనుంచియూ సల్లురిని గౌరిపసుకునుంచిరీ
ఆరామచంద్రులా కాళ్లకడిగీతాను కన్యధారాబోసెనూ
కాంతలా నలుగురినీ జనకూడు ధారాబోసీ యిచ్చెను
తెరచీరతీసితే శ్రీరాములాజూచి దేవితానుబొాంగెను
మంగళాసూత్రమ్ములూ రామచంద్రూలు వేడుకతో
నవ్వూచు శ్రీరామచంద్రూలూ తాను సీతమెడనుగట్టెను
ఆణిముత్యపుతలంబ్రాలూ ఆరామచంద్రూలు వేడుకతో
నవ్వూచు శ్రీరామచంద్రూలూతాను సీతశిరసునబోసెను
చిటికెనవ్రేలు పట్టూకొని సీతతోశ్రీరాములూ
వైవాహికపు వేదికకుచనుదెంచి దేవితోగూర్చుండెను
సప్తపాదములపుడూ తొాక్కించి అరుంధతినిచూపించిరీ
మూడోరోజునా పాల్వెన్నాజేసి నాగవల్లిదీర్చిరీ
బంగారు పళ్లెరములో తమరపుడు పాలునెయ్యా బోసియూ

సీతహస్తముముంచీ జనకూడు శ్రీరాముకప్పగించె
బాలహస్తముముంచీ జనకుడూ పణతుల్లకునొప్పగించి
రాజుకప్పగించే జనకుడూ రమణులనుతానప్పుడూ
దశరధులు పొంగుతూనూ జనకునితొ సంతోషముగ బల్కెను
కల్యాణమూనేడు కాంతలను యిపుడు ఘనముగా మాకిస్తిరీ
సంతోషంబాయెనూ మేమిపుడు పురికివేగాబోవలె
కాంతలనునలుగురిని పంపుడీమీరిపుడు అయోధ్యపోవలెను
అనిరాజుఅడుగగానూ జనకూడు కన్నీరుదెచ్చుకొనుచూ
తనసతీతోడనూ తరుణులనుబంపుమని వేడూకతోచెప్పెను
కౌగిటాజేర్చుకోని తమతల్లి కన్నీరుదెచ్చుకొనుచూ
కాంతలూనలుగురికి వడిబియ్యమూబెట్టి కౌసల్యకొప్పగించె
భేరిరవములుమ్రోయగా దశరధులు చేడెలనుదోడుకొనుచూ
కాంతలతొపుత్రులతొ తిరిగికదలీతాను అయోధ్యకూవచ్చెను
పరశురామునిచాపమ్మూగైకొని పట్నానికేతెంచెను
ఇంతిసీతొడలపయి వుంచుకొనితాను కురులునున్నగదువ్వుచు
అలకపంక్తులబట్టియొ కస్తూరి తిలకమపుడుదిద్దెను
నాతీకివిశాలనయనముల సన్నంపుకాటూకలేదీర్చెను
దేపీకిశృంగారమూ తాను నేరూపుతోజేయుచూ
అంతటాశ్రీరాము తనసతితోగూడి సంతోషముననుండెను
అంతటావక్కనాడూ శ్రీరామచంద్రూలువేడూకతో
నవ్వూతు శ్రీరామచంద్రూలు అద్దమ్మునాతి చూడూమానెనూ
చూచిఅద్దములోనా ఆదేవితనరూపు తెలియలేక
ఎంతమాయలుగలావూ శ్రీరామచంద్రుడా పరసతినితేతగునా
నేనుకానాకుండనూ పరసతిని ఇందులోనిలిపినావా
యేక పత్నీవ్రతుడవని మాతండ్రిచ్చె మాయలూ యెరుగడాయె
యెంతమాయలు గలావూ శ్రీరామచంద్రూడ మీకిప్పుడూ
చాలుచాలు రామ మీతోటిస్నేహంబు సరసంబు విరసమాయె
అని సీతపలుకగానూ శ్రీరామచంద్రూలు నవ్వుకొనుచు
ఓసీత ముద్దరాలనిపొగడి తనలోన నవ్వూచు నిట్లనెను
పతిలేనిసతిని జూచీ ఓసీత మదిలోన కోపిస్తివి

పతిజూపితే అలక బాసునా నీకిపుడు పద్మాక్షిరోజెప్పవే
నిలువుటద్దము దెచ్చియూ శ్రీరామసీత చిటికెనబ్బటైనూ
అతివ మనమిద్దారమూ యీ అద్దాము చూడగానూ
పతిలేని సతిజూపించాగలవా జానకి నీవానెను
సీత చిటికెనుబట్టియో శ్రీరామచంద్రూలు నిలువగాను
యిద్దారి రూపులూ ఇద్దారి సౌందర్య మొక్కరీతిగనుండెను
వారుఎవ్వరు రాఘవానాకు వివరముగ తెలుపుమనెను
అనిసీత అడుగగా చిరునవ్వు నవ్వుచూ శ్రీరాము లిట్లానిరీ
శ్రీరాముడూసీతా నీవు అదియెపుడు యెరుగవటవే
సీత ముగ్ధయనీ మదిలోనదెలుసుకుని నవ్వూచుతానిలచెనూ
పతిమాటలకు సీతయూసిగ్గుబడి శిరసువంచుకు నలచెనూ
సిగ్గుబడి నిలచున్న సీతనూచూచియూ శ్రీరాములిటె బల్కిరీ
నీకునాకూభేదమా ఓసీత లజ్జింపనీకు తగదు
నన్నుగూడీ నీవు సంతోషమున రాజ్యమేలు మీపట్నమూన
రాఘవుల కల్యాణమూ యెవరయినపాడినా విన్నగాని
అష్టయిశ్వర్యమిచ్చి యిష్టసంపదలిచ్చు స్వారాజ్య పదవిచ్చును
కన్యలెవ్వరుపాడినా వారికీ కల్యాణమౌనానుచు
శ్రీరాములాసీత పరగనైదో తనములనకు తానేయిచ్చును.

శ్రీ రాముల వారి అలక

ఈరాత్రియో రెండుఝాములామీదా । రామచంద్రుడుమనపై యలిగిపోదలచె ।
బలములుదెచ్చి మనపసిడిగడపలను । గోమేధికంబులు గొంతితాపట్టె ।
అప్పడముపడయమూ అతివతాబట్టె । లడ్డువముమోచుండు లక్షణంబుగనూ ।
కొబ్బరికుడకలె గొంతితాబట్టె । బంగారుచెంబుతో పానకముబట్టె ।
రఘుకులపుంగవుడు రామచంద్రుడు , చెంబుచేతాబట్టి అలగిపోదలచె ।
ఆప్తయినవారలూ వరుసవారలునూ । తప్పట్లుజరచిరి రామచంద్రునకు ।
బంగారుచెంబు చెప్పకకొంచబోతే । దొంగబంటని అచటిచెలులునవ్వుదురు ।
ఋషిపల్లివీధిలో దొంగజొచ్చాడు । యీదొంగనెవ్వరు పట్టెవారసిరీ ।
జనకచక్రావర్తినగరిలోపలనూ । యీదొడ్డదొంగనుబట్టుకొమ్మనిరీ ।
దొంగకాడేచెలియ దొరకొడుకు సుమ్మి । అయోధ్యాపట్టాభిరామచంద్రుడు ।
అయోధ్యాపట్టణము భోరుకొలువగను । రాముడు వేంచేసెనగరిలోపలికి ।
రంగైనరత్నాల మేడలోపలనూ । రామచంద్రుడు వెళ్ళిగూర్చుండెననిరీ ।
కౌసల్యకైకమ్మ సుమిత్రమహాదేవి । రామచంద్రునిజూచి కడుసంభ్రమపడిరీ ।
అంతటదశరథుడు ఆత్మతనయూని । యీఅర్ధరాత్రీనీవు వొంటిరాదగునా ।
దశరథవినవయ్య ధర్మనందనుడా । వొంటినురాలేదు బంట్లతోవస్తిని ।
జనకుని భూదేవికడుసంభ్రమపడుచూ । రామచంద్రునిఅలన తీర్చబోవలెనూ ।
ఆకులకుగుజ్జనలు పోకకట్లాలు । కోకలదిండులే కొమరురుమాళ్ళు ।
గంధపుగిన్నెలే పువ్వులదండలును । సొమ్ములతబుకులే సొంపుమీరగను ।
నాలుగువేళ్ళవుంగరాల్ నవగ్రహబటువు । ఛటులుదెచ్చిరి రామచంద్రునికపుడు ।
సన్నంపుదుప్పట్లు జోడుశాలువలూ । వుత్తరజంధ్యమ్ము దెచ్చిరి రామచంద్రులకు ।
కవివరులుమంచి బిరుదుచెప్పగను । నడుకట్లుదెచ్చిరి రామచంద్రులకూ ।
బిళ్ళలనెవళము బిగువుమొలత్రాడు । మొహిరీలుకాసులు తెచ్చెరామునకు ।
పత్సలపతకములు పతకహారములు । చంద్రహారమ్ములే దెచ్చిరి రామునకు ।
బంగారుమురుగులు గొలుసుల్నును । మరియుచౌకట్లుదెచ్చిరీ రామచంద్రునకు ।
పట్టెంచువోవతలు గట్టిగవారు । జరతారుపాగ బంగారుతురాయి ।
రామునకుదెచ్చి తొడవులన్నియును । తబుకులనుంచిరీ సకలవేడుకలా ।

బాలకుసిగవేసి పసుపొప్పనలదీ । పన్నీరు జలకము బాగుగాదీర్చి ।
పసుపు కుంకుమబెట్టి పారాణిబెట్టి । పసుపుకుంకుమబెట్టిరి వెలదిసీతకును ।
గజ్జెలుకడియాలు కాంతకును అపుడు । మట్టెలుపిల్లెళ్ళు మగువకమర్చిరీ ।
పట్టుచీరయుదెచ్చి కట్టంగనిచ్చె । మోమెత్తిజూచెను ముద్దులాసీతా ।
గజసూత్రవాహనము యేనుగులుదెచ్చి । యేనుగుమీద చౌదోలువేయించి ।
ఢంకానౌబతులు మ్రోయుచుండగా । మంగళమ్ములుబాడిరీ మగువలిద్దరికి ।
ఆరంభపూర్వసి మేనకాదులనూ । భోగాలవారొచ్చి పొందుగానిలచె ।
నారద సనకసనందనకుమారులు । వేదమంత్రములు బాడిరివేడుకలతోను ।
ఆడుచువచ్చిరీ అప్సరసస్త్రీలూ । పాడుచువచ్చిరీ భట్రాజులెల్ల ।
సకలసన్నాయిలు కంచుదివిటీలు । ధవళఛత్రంబులే తాళములుజోళ్లు ।
తప్పెట్లుపిల్లంగోళ్ళు శంఖవాద్యము । ఘోరునమ్రోగెను సకలవాయిద్యములు ।
ఆవనములోచిన్న అతివనుంచుకొని । దశరథు నగరికివెంచేసిరంత ।
అంతటదశరథుడు అతివేడ్కతోను । ననలెల్ల నతివైభవముగ ।
జేయించె తివాసులు । జంబుకానాల్ జతగవేయించె ।
కంబళ్ళుచాపలు సర్దిపరిపించె । జనకుడుదశరథుడు తగురాజులెల్ల ।
తగస్థానములయందు తగికూర్చుండిరీ । ముత్యములమరిన ముకురముల యెదుట ।
రత్నాల దీపములురంజిల్లుచుండె । ముత్యాలగద్దెలపై మురహరినియురచి ।
రత్నాలగద్దెపై సీతమ్మనునిచి । ముత్యాలపతకము అందముగగట్టి ।
రామువద్దనుసీత గూర్చుండబెట్టి ।
గుఱ్ఱముయెక్కి యీకొమ్మవచ్చినదీ । గ్రోతచింతామణి లేచిరావయ్య ।
అందనముయెక్కి ఈయతివవచ్చినదీ । అందమయినాపెండ్లికొడుకా లేచిరావయ్యా ।
మట్టెలుపిళ్ళెళ్ళ మగువవచ్చిందీ । మదన కందర్పుడ లేచిరావయ్యా ।
సూడిదమ్ములపెట్టి సువతివచ్చినదీ । చుక్కల్లచంద్రూడ లేచిరావయ్యా ।
వెళ్ళవుంగరాల వెలదివచ్చిందీ । వేడిచింతామణి లేచిరావయ్యా ।
కంకణంబులుబెట్టి కాంతవచ్చిందీ । కలవారిఅల్లూడ లేచిరావయ్యా ।
అన్నిసొమ్ములుబెట్టి అతివవచ్చిందీ । ఆసీతనాధూడ లేచిరావయ్యా ।
ధర్మసరుకులు రెండు జారిచెంబులనూ । అరణమిస్తేకాని లేచిరాననేనూ ।
అధికసంపన్నుడే మామజనకుండూ । యిచ్చేనుశ్రీరామ లేచిరమ్మనెనూ ।
మంచిగంధపుచెక్క చుక్కల్లసాన । అరణమిస్తేకాని లేచిరాననెనూ ।
అధిక సంపన్నుడే మామజనకుండూ । యిచ్చేను శ్రీరామ లేచిరమ్మనెను ।

భమిడి సున్నపకాయ చిలుకలడకత్తెరా । అరణమిస్తేగాని లేచిరాననెను ।
మదనకందర్పుడే మామజనకుండు । యిచ్చేను శ్రీరామ లేచిరమ్మనెను ।
బంగారుగొలుసుతో పావురముపిట్ట । అరణమిస్తేగాని లేచిరాననెను ।
వేలసంపన్నుడే మామజనకుండు । యిచ్చేను శ్రీరామ లేచిరమ్మనెను ।
వెండికాగులుమంచి భమిడిగోలెములు । అరణమిస్తేగాని లేచిరాననెను ।
లక్షసంపన్నుడే మామజనకుండు । యిచ్చేను శ్రీరామ లేచిరమ్మనెను ।
పల్పలపతకములు జోడధనాలు । అరణమిస్తేగాని లేచిరాననెను ।
కోటిసంపన్నుడే మామ జనకుండు । యిచ్చేను శ్రీరామ లేచిరమ్మనెను ।
పట్టెమంచముపరుపు భటులుదాసీలు । అరణమిస్తేగాని లేచిరాననెను ।
మదనకందర్పుడె మామజనకుండు । యిచ్చేను శ్రీరామ లేచిరమ్మనెను ।
తూర్పుపడమరలన్ పాడావులామంద । అరణమిస్తేగాని లేచిరాననెను ।
సంపదలుగలగిన మామజనకుండు । యిచ్చేను శ్రీరామ లేచిరమ్మనెను ।
వుత్తర దక్షిణముల ధర్మావులమంద । అరణమిస్తేగాని లేచిరాననెను ।
అతిభాగ్యవంతుడే మామజనకుండు । యిచ్చేను శ్రీరామ లేచిరమ్మనెను ।
పంటభూములు మరియు జోడుశాలువలూ । అరణమిస్తేగాని లేచిరాననెను ।
అరణమ్ములిచ్చేను అతివనిస్తేని । ఆసీతపతినీవు లేచిరావయ్యా ।
వెండిత్రాళ్లనుమంచి పసిడిత్రాళ్ళూసు । రామునిమెడవేసి లాగిరప్పుడు ।
ఆణిముత్యాలదే అమరపతకాము । ఆసీతవేసెను రామూనిమెడను ।
రంజిల్లుచును సీతదగ్గిరకువస్తె । సిగ్గున శ్రీరాము దిగ్గనాలేచే ।
గుఱ్ఱములేదనీ యేలలిగినావూ । అందలమునెక్కినీవు లేచిరావయ్యా ।
అందలములేదనీ యేలలిగినావూ । హస్తివాహనమెక్కి లేచిరావయ్యా ।
యేనుగులేదనీ యేలలిగినావూ । మెలనాగభటులతో లేచిరావయ్యా ।
పల్లకీలేదనీ యేలలిగినావూ । పక్షితేజీనెక్కి లేచిరావయ్యా ।
దుప్పటిలేదనీ యేలలిగినావూ । శాలువలు కప్పుకొని లేచిరావయ్యా ।
ఉలవగింజలకుడితి వూరిఉన్నాది । ఉడుకుబోతులకెల్ల వప్పజెప్పించు ।
పత్తిగింజలకుడితి పాచివున్నాది । పాడావులకును బంపించిరావయ్యా ।
చేబియ్యపన్నము చెల్లకున్నాది । వదినెలమరదళ్ల చెల్లించమనుము ।
రమణులెల్లనుయిట్లు రమ్మనుచుబలుకా । రామచంద్రుడుసీత విడిదికిజనిరి ।

సీత అప్పగింతలు

(కిటతకిట, కిటతకిట,)

పున్నమవెన్నెలా చల్లనిరాత్రి । కన్నెపైనముజేయ కదలివచ్చిరి ।
దశరధులుతమరపుడు కడుసంభ్రమపడుచు । జనకులకుజెప్పరే సీతపైనంబు ।
అటుగాకమీమాట మేముకాదనము । ఒకమాటవినవలె ఏకాంతమునను ।
ముగ్ధవలెపెరిగింది తానుకడుపిన్నా । పంపనేటికి యింకచిన్నదందూరు ।
పచ్చంగకట్టిన పందిళ్ళక్రింద । పద్మాయతాక్షిని బట్టిమేల్కొల్పి ।
వైదేహియింక మా అభిలాషవినుమూ । వివరాములెరుగాదు యింకచిన్నది ।
పట్టెమంచముమీద పవళించియున్న । పద్మాయతాక్షిని బట్టితెమ్మనెను ।
జాజిమొగ్గలరేకు గేదంగిరెవికె । జనకులువారింటి కూతురాలేవే ।
మెడనుగంధముబూసి పువ్వులూముడిచి । పట్టుచీరాదెచ్చి కట్టబెట్టెదరు ।
సర్వాంగసుందరి తల్లిదండ్రికిని । ఆనందబాష్పములు నయనములగురిసె ।
ఎలనాగమీరలు వగవంగనేలా । మీకుహర్షమైన మాటజెప్పేను ।
కోడికుయ్యగపెక్కు భేరివెయ్యగను । అప్పుడుతనబావ దశరధులకు ।
ముత్యాలగద్దెను పోర్లిలులోబెట్టి । చీరకట్టాబెట్టి శ్రీగంధమలది ।
వలరాజుబంపినా వలపుచీరెలను । ముదముతోవైదేహికి ముదమొప్పబెట్టె ।
వరుసతోకట్నాలు యిచ్చిపంపించి । బాలునితండ్రియా దశరధరాజా ।
చుట్టాలకిప్పించె సొగసుచీరెలను । బంధువులకిప్పించె పట్టుచీరెలను ।
పురోహితులకునూ పూలమాలికలు । పురుషోత్తమునకిచ్చె పూలజాజులును ।
వేలసంపన్నుడై వెలయునాయన్నా । వెలయయాజ్ఞికులకు వేయికట్నాలు ।
ఘనమైనతొడవులు కట్నాలుయిచ్చి । వేంచేసెజనకుడు వైదేహినంప ।
తొమ్మిదినెలలూమోసి తొలిగర్భమునను । అమ్మరోనినుగన్న భాగ్యమేమమ్మా ।
ఇన్నిఏండ్లుపెంచి యీకన్యనిపుడు । పన్నుగాతప్పులు పట్టంగవద్దు ।
అంతమీరందరూ యాప్తులైరిపుడు । పన్నుగాతప్పలు పట్టంగవద్దు ।
బంగారుగిన్నెలో పాలునెయ్యిపోసి । బాలునీచేతిలో చెయివప్పగించె ।
సూడిగలచేతిలో జానకినిదెచ్చి । కౌసల్యాదేవిని యటుజేరపిలిచి ।
కౌసల్యచేతిలో చెయినొప్పగించి । అవనిజభారమ్మ మీభారమనియె ।

నీకుతమ్ముని పట్టి నిజముసుమ్మీ వదిన । పాలలోముంచెత్తి నీకిస్తినమ్మ ।
మట్టెలపిల్లెళ్ల జానకిని దెచ్చి । కైకమ్మచేతిలో చెయినొప్పగించె ।
చేతులచేపట్ల జానకినిదెచ్చి । శాంతమ్మచేతిలో చెయినొప్పగించె ।
హస్తకంకణాల సీతనుదెచ్చి । సౌమిత్రిచేతిలో చేయొప్పగించె ।
పచ్చలకడియాల జానకినిదెచ్చి । సుమిత్రచేతిలో చేయొప్పగించె ।
నెయికాచనేరదు నెలతసుమివదిన । నేర్పుతోపనులెల్ల నేరుపావమ్మా ।
కుడువనేరదు చిన్నపసిబాలసుమ్మీ । వేడుగానపనిజ తానారగించదు ।
చల్లచేయనేరదు సఖియసుమివదిన । మీబాలలలోను నొక్కబాలగాచూడు ।
బుద్ధులెరుగదు పంకుబుద్ధులేకాని । బుద్ధివచ్చినదాక దిద్దుకోవమ్మా ।
ఎడచంటిబిడ్డ నన్నెడబాయదమ్మ । చేడెరోతననేవ చేయించుకొమ్మా ।
అబలఎరుగదుఏమి అదిబాలసుమ్మీ । మీబాలలలోనొక్క బాలగాచూడు ।
చిన్నబాలనునేను చేయియిచ్చినాను । ఈబాలచేతనీవు సేవచేయించు ।
బొమ్మరిళ్ళనాడు బుద్ధెరుగదబలా । మెల్లగానేర్పుతో పనినేర్పవమ్మా ।
ఆకలెరిగన్నంబు పెట్టినదాక । అడుగనేరదునీవు యడిగిపెట్టుము ।
అన్నానబెంచుమీ అమృతానబెంచు । చిన్నపిల్లను నీచేతికందిస్తి ।
పనినేర్పఎరుగదు పణతిసుమివదిన । పదిలముగపనిచెప్పి చేయించుకొమ్మీ ।
ఆడబోయినచోట అట్టెయుండేను । మెల్లగానేర్పుతో పిలువవేయమ్మా ।
కోడలుమీసొమ్ము కొడుకుమీసొమ్ము । ఆడవారినిగన్న యలసంతెనమ్మా ।
సిరివంటికోడలు హరివంటికొడుకు । మగువరోసౌభాగ్య మహిమయేమమ్మా ।
మాబాలకాదుసుమి మీబాలసుమ్మీ । మాబాలమీబాల గాచూడవలెను ।
కలికికన్నుల భాష్పములు రాలాలనూ । అలివేణిప్రేమతో అప్పుడిట్లనెను ।
తల్లితండ్రాదులు అత్తమామలును । మొల్లబాంధవులును ఆయింతికిపుడు ।
ఎలనాగమీబిడ్డకేమి కొదవమ్మా । అలసిపాన్పుమీద యటుపవ్వళించు ।
కొమ్మచేనుగువంటి కొమాళ్ళగనునూ । ఆడపడుచులగన్న ఆలపునొంపెరుగ ।
మీరేలయామాట ఆనతిచ్చేరు । నాకుపక్కాడపడుచు నగరానకలదు ।
దశరథుకూతురు శాంతగిరికన్యా । కౌసల్యగారాబుపట్టి సుమి వదిన ।
మీసీతమాశాంత సమముగానుండు । సమ్మమాపూబోణి నలినాయతాక్షి ।
చెప్పినపదిమాటలు వినిపించుకొని । కౌగలించుకొని కన్నీరునించె ।
పొన్నపూవడిబెట్టి బొమ్మవడిబెట్టి । నాగ్యవతిదాపెనే భోగపుగడప ।
ముత్యాలవడిబెట్టి కందవడిబెట్టి । పసిడిగిన్నొడిపెట్టి పణతిపంపుదుము ।

ముత్యాలవడిబెట్టి కందవడిబెట్టి । జీలకర్రవడిబెట్టి సీతనంపుదుము ।
అరటిపండ్లొడిబెట్టి అరిసెలొడిబెట్టి । అతివతాదాపైను అతిరచ్చగడప ।
శ్రీవైభోగమున సీతరాముడునూ । అయోధ్యపురికేగు అతివేగమునసూ ।
అపరభూపట్నాన మధ్యాహ్నవేళా । పుణ్యాంగనలువచ్చి భోజనముచేయ ।
యీరాత్రికసపుత్రి యంతగాతలచి । అలివేణిప్రేమతో అల్లునకనియె ।
నీలమేఘశ్యామ నగవంగనేలా । మీకుహర్షమైన మాటజెప్పెదను ।
వెయ్యార్లుబంపేము వెలదిమాయమ్మా । తొలుచూరుపోయిరావె తోయజగంధి ।
ఇప్పుడునీవెంట అన్నినంపేము । దినములెంచకనుండు దేవిమాయమ్మా ।
హాదేవినీవు పుట్టిన నాటికిపుడు । ఎదబాయవలనె నేమి సేయుదును ।
భూమీశ్వరికన్న బుద్ధికలిగుండు । అత్తమామలకెల్ల అడుగుదాటకుమీ ।
తలవెత్తిచూడకుమీ తమనెమగవార్ని । పలుకుమునిమొకమాట బయలుపెట్టకుమీ ।
అంతఃపురమందు పతియున్నమాట । ఎంతైనహితులకు ఎరిగింపకమ్మా ।
పతినిన్నుపిలిచి కోపముచేసినను । పతికెదురుమాటలు పలుకకేబల్లీ ।
పతియెదైవమునమ్మి పణతులకెల్ల । ఆపతిమాటలకు అడుగుదాటకు ।
విభుడుపన్నించెనని విర్రవీగకుమీ । పలుమారుపల్లెత్తి నవ్వబోకమ్మా ।
పలుమారుమామీద ప్రేమలుంచకుమీ । పరమాత్ముతోగూడి చెలగుమోయమ్మా ।
పతికిమునుపుగలేచి పనులెల్లదీర్చి । ఎలమితోయిష్టాన్న మారగించుమా ।
ఇంతిరోగృహకృత్య మిరుగుపొరుగులకూ । ఎంతమాత్రమునీవు తెలిసీయకమ్మా ।
ప్రియుడుభోంచేసిన భుక్తశేషంబు । అయిదవతనమనుచు అపుడారగించు ।
శయ్యచక్కగజేసి శయనింపజేసి । చేతికి తాంబూలమందియ్యవమ్మా ।
చరణములొత్తంగ వలయునామీద । పతివామభాగమున పణతిశయనించూ ।
అనియిట్లుపలికేటి అతివనుచూచి । ఆధరాకాంతుడు ఆమెకిట్లనెను ।
రాక్షసాసంహార రామభూపాలా । ప్రేమలరవైరుల పరమకళ్యాణా ।
ఆరాత్రివై దేహినే పిలుచుకొని । విడిదింటికితాను విభుడువేంచేసె
పూజితమగుచున్న బూజమ్మబంతి । భోజనాలందారు పొందుగాజేసి ।
గుమ్మడిపండంటి కొమరైనపట్టి । కూతురుపైనమ్మి చేసెనాయింతి ।
భారతితొడలపై పట్టినందుంచి । హారమణిజాలితో నొప్పగించెదమూ ।
తలయంటిపెంచేటి దాదులనిత్తూ । అమ్మరోనీకును హరణమిచ్చేము ।
చిన్నచిన్నచీరెలు జరగుచీరలును । సెల్లాలుపావడలు జలతారుచుట్లు ।
అంచులకుమించినట్టి చెంగులలర । మంచివిలాసముల మధురచీరలును ।

కస్తూరిపట్టెలును గంధపుండలును । అలరూన కజ్జాములు కొట్టుపసుపులునూ ।
సెనగపప్పుండ్రిముల్ చలిమిఖ్ఖకలిపి । ఆవెమకభక్ష్యముల్ అవనిజకుదెత్తు ।
పొంద్రైనయాపసిడి బొమ్మలుకొన్ని । పొత్తుకలిగుండుమీ పణతిమాతోను ।
ముదముతోజనకుని ముందరబెట్టి । పల్లకిలోబెట్టి పరువులెత్తించె ।
ముదముతోజనకులకు మ్రొక్కెవై దేహి । అతనిమనసూన తలవంచిపలుకు ।
మరదులుముగ్గురికి మరిచెప్పబోవ । వదినలకు నమస్కారములుజేసె ।
సన్నంపుముత్యాలు జలపోసినటుల । జానకిచెక్కిళ్ళ పడెనుకన్నీళ్ళు ।
కన్నీటనూతుడిచి కౌగిటనుజేర్చి । మిథునంపుసీతా యదలనేటికే ।
రాజాధిరాజ సురరాజశేఖరుడా । రాజాధిరాజనుత రామభద్రుడా ।
ఇచ్చినహారములు ఏమిటికొదువ । అనుకూలప్రతిమలతొ ఆహ్లాదవమ్మా ।
బుద్ధులుచెప్పుచూ వప్పగజెప్పి । అమ్మరోపోనీవు అత్తవాడలకు ।
చిలుకలచిక్కట్లు చిన్నచువ్వెనలు । అమ్మరోపోవె నీవత్తవాడలకు ।
రావెచిలుకలకొలికి రాయంచగమనా । రావెమాకలహంసి రాజీవనేత్రి ।
చెక్కిలినొక్కుచు చక్కనితల్లి । అక్కరకుతగినట్లు అత్తాంగిరావే ।
మీయత్తమామ నినుబంపమంటె । మాకుచనువులేదు మారుమాటాడ ।
మీబావమరుదులు నినుబంపమంటె । మాకుచనువేదమ్మ మారుమాట్లాడ ।
ఓతల్లిరో నిన్నుకన్నలాభంబు । హరియల్లుడాయె మాఅదృష్టముచేతా ।
కలవస్తువులుమంచి వూరగాయలునూ । కాముడుభోంచేసె విడిదిలోపలనూ ।
బూరలూతప్పెట్లు బాకాలుమరియు । కొమరొప్పగాయకులు కొలుచుభటులూనూ ।
సీతరాముడూ మీవంటివారు । జనకునకు అల్లుడని వేయించెభేరి ।
పట్టాభిరాములు నీవంటివారు । పట్నంబుయేలుమని వేయించెభేరి ।
అత్తమామలతోటి హర్షంబుగల్గి । అణకువతో సంచరించుమాయమ్మా ।
వచిసమరదళ్లలో ఓర్పుగలిగుండూ । విమరిశతోతిరుగు వెలదిమాయమ్మా ।
బావమరుదులతోటి భయభక్తిగలిగి । బహునెమ్మదిగతిరుగు బాలమాతల్లీ ।
తోటికోడళ్ళతో కలతలాడకుమీ । కూరిమిగలిగుండు గుణముగలతల్లీ ।
ఇరుగుపొరుగులవారి యిండ్లకునుపోకు । విమరిశకలిగుండు వెలదిమాయమ్మా ।
ఆతివతనపుత్రికి అన్నియునుజెప్పి । అతిజాలిగానుతను అప్పగించేను ।
అనియిట్లుబుద్ధులు అన్నిచెప్పుచును । తల్లికౌగిటజేర్చి కన్నీరునించె ।
అఖిలాండసీతను వదలనేటికిరాజు । దశరథుకొడుకు రామచంద్రునికి ।
ఒదేవిపట్టంపు దేవిగావమ్మా । శ్రీరామువద్దను బుద్ధికలిగుండు ।
శ్రీలక్ష్మివై నీవు శ్రీరాముకొమ్మా । సిరిగలిగివర్ధిల్లు సృష్టిపాలించు ।

సీత అప్పగింతల పాట

దశరధమహరాజు విశదంబుగాను । జనకునకుచెప్పరే సీతపయనంబు ।
అవుగాకమీమాటమేము గాదనము । వినవలెనుఒకమాట ఏకాంతముగను ।
వైదేహిపెరిగింది తొలుచూలువలెను । ఆహారమింతయున ఎరుగదింకాను ।
మాతృగృహమనిమీరు మనసులోదలచీ । మారుమాటాడక మగువపంపండి ।
అన్నమాటలువిని జనకమహరాజు । అమ్మరమ్మనిగుణము లంకించిపిలచె ।
మామిడిపండురావె మాణిక్యమురావె । మత్స్యావతారుల దేవిరావమ్మ ।
గుమ్మడిపండురావె గుణధామరావె । కూర్మావతారుల దేవిరావమ్మ ।
వసుధనూలక్ష్మినీ సమముగాజేయు । వరహావతారుల ధేవిరావమ్మ ।
నవకోటిఋషులు ఆనందమునబొగడ । నరసింహావతారుల దేవిరావమ్మ ।
వరగుణనిధిరావె వరహాలరాణి । వామనావతారుల దేవిరావమ్మ ।
పనసపండురావె బంగారుబొమ్మ । పట్టాభిరాములదేవిరావమ్మ ।
కృష్ణవేణిరావె మరుమాతరావె । కృష్ణావతారుల దేవిరావమ్మ ।
బుద్ది వంతారావె ధర్మాంగిరావె । బుద్ధావతారులదేవిరావమ్మ ।
కలికిచిలుకారావె కమలాయతాక్షి । కలికావతారులదేవిరావమ్మ ।
జనకుడుజానకిని తొడలపైనుంచి । ఆనందబాష్పములు కన్నులనింపె ।
అర్ధముబెట్టియు ఆవులనుగొంటె । దానదత్తము సేయతనవశముగాదు ।
జనకుడుజానకిని కన్యధారపోస్తె । రాముదేఘామందు కాదిక నావశము ।
పట్టుచీరలుమంచి యత్తఃకురవికె । తగుసీతకు దెత్తురితఃకురవికెలను ।
వీణంచుకరకంచు వెల్లబొమ్మంచు । అంచులకుమిన్నంచు ప్రబలుచీరెలును ।
ఇంద్రనీలమనియేటి యీవన్నెపట్టు । చంద్రకాంతులతోను సమమయినపట్టు ।
హంసవర్ణమనియేటి ఆవన్నెపట్టు । మేఘవర్ణముతోను సమమయినపట్టు ।
పచ్చగాగట్టిన పందిళ్లక్రింద । పీటపట్టుపెట్టి పీటలుపరచి ।
అపుడువసిష్టుని కూర్చుండబెట్టి । అంతటవసిష్టున కరుంధతికిని ।
అప్పగింతలవేళ అభరణాలిచ్చిరి । లక్ష్మితోగూడిన నారాయణునకు ।
చేతబన్నసరము సీతచేనిచ్చి । పార్వతితోకూడిన పరమేశ్వరునకు ।
పైడిచెరగుల పట్టుబాగుగానిచ్చి । బంగారుపళ్లెములో పాల్నెయ్యిపోసి ।

బాలహస్తమ్ములు పాలలోముంచి । కాళ్లకడియాల జానకినితెచ్చి ।
దశరథులచేతిలో చెయ్యొప్పగించి । కంకణాలచేత జానకినిదెచ్చి ।
కైకమ్మచేతిలో చెయ్యొప్పగించి । యెడచిన్నపడుచమ్మయెడబాయదమ్మ ।
చేడెరోమీసేవ చేయించుకొండి । ఏడబోయినఆడ అష్టైయుంటేను ।
మెల్లగానేర్పుతో పిలుచుకోరమ్మా । మాపట్టికాదుసుమి మీపట్టిసుమ్మీ ।
ఇదిశాంతఇదిసీత సమముగాజూడు । సూడిదములచేతి జానకినిదెచ్చి ।
సుమిత్రచేతిలో చెయ్యొప్పగించి । వామపువు కడియాలజానకినితెచ్చి ।
శాంతమ్మచేతిలో చెయ్యొప్పగించి । అపుడుజనకరాజు కన్నీరుబెట్టె ।
అపుడుశాంతదేవి యిట్లనుచుపలికె । జనకుడామీబిడ్డకేమి కొదువయ్య ।
అలరుపాన్పుమీద అమరుండగలదు । బంగారుపళ్లెములో పాల్నెయ్యిబోసి ।
బాలహస్తమ్ములను పాలలోముంచి । అప్పుడుజనకుడు ఇట్లనిపలికె ।
అగ్నిసాక్షిగాను పెండ్లాడినావు । అవనిజభారము మీభారమనిరి ।
హస్తకంకణాల జానకినితెచ్చి । ఆరామచేతిలో చెయ్యొప్పగించి ।
అష్టవర్షావతి యీకన్యనెపుడు । యిష్టముగనేలుకో ఇంతినీనీవు ।
చిరమువాత్సల్యత శ్రీరామయనుచు । శ్రీరామచేతిలో చెయ్యొప్పగించి ।
పద్మముఖములకెంపు పలువరుసమెరయ । నవ్వుచునిట్లనె రఘురాముడపుడు ।
జనకుడామీబిడ్డకేమి కొదవయ్య । అలరుపానుపుమీద అమరుండగలదు ।
సీతామహాదేవి తల్లిఅప్పుడును । వియపరాలుకౌసల్యను చెయిపట్టిపిలచి ।
కుర్చిపీటలువేసి కూర్చుండబెట్టి । చేతిలోచెయివేసి తాకౌగలించె ।
కుసుమవరగంధి తాకూతునొప్పగించి । నీకుతమ్మునిపట్టి నిజముసుమివదినె ।
నీకిస్తిపాలలో ముంచెత్తవమ్మ । పాలనేముంచెత్తు నీటముంచెత్తు ।
నెయికావనేరని నెలతసుమివదిన । ఆకలికినోర్వని యబలసుమివదినె ।
ఆకలనియెన్నడు అడగనేరదు । వేళయెరిగిపెట్టుమావెలదిమావదిన ।
కొమ్మకేస్గులవంటి కొపమరులేగాని । ఆడపడుచులగన్నయలపెరుగరమ్మ
అదియేల ఆమాటలానతిచ్చేరు । ఆలాగెమాకొక్క ఆడపడుచుంది ।
దశరథులకూతురు శాంతమహాదేవి । కౌసల్యగారాల పట్టిసుమివదిన ।
తొమ్మిదినెలలుమోసి తొలిగర్భమునను । అమ్మరోనినుగన్నయానందమేమి ।
యెనిమిదేండ్లుబెంచి యీకన్యనిపుడు । యెలనాగనీకిస్తి యేలుకోవమ్మా ।
యెలనాగనీబిడ్డ కేమికొదవమ్మా । అలరుపాన్పుమీద అలరుండగలదు ।
మట్టెలపిల్లేళ్ల మాళవినిదెచ్చి । భరతునీచేతిలో చెయ్యొప్పగించి ।

ఉంగరాలచేతి యూర్మిళనుతెచ్చి । సౌమిత్రిచేతిలోచెయ్యొప్పగించి ।
చేకట్లకడియాల శృతకీర్తిదెచ్చి । శతృఘ్నుచేతిలో చెయ్యొప్పగించి ।
కోడికుయ్యగలేచి చళరథులుఖేరి । వేయించిరిచెప్పరే సీతపయనంబు ।
ఎక్కడమిధిలాపురి యెక్కడయోధ్య । యేబ్రిహ్మగూర్చెనే యెలనాగనీకు ।
అడవులుమృగములు అవికొండగుహలు । అమ్మమ్మనిన్నెవ రాదరించేరు ।
పులులున్నపుట్టలు అడవిమృగములును । అమ్మమ్మనిన్నెట్లు అంపుదునునేను ।
మాసీతరాముగా మీతోనుఆడ । అమ్మలారామీర రేలవచ్చెదరె ।
బొమ్మరిండ్లున్నవి బొమ్మలున్నవి । మాసీతరాముగామీతోనుఆడ ।
బొమ్మరిండ్లుగట్టి బొమ్మలనుబెట్టి । ఆటయెవరాడెదరమ్మ మాయింట ।
బొమ్మలకుసొమ్ములు పోరితెమ్మనుచు । నన్నెవ్వరడుగుదురు నాతల్లిసీత ।
ఇంటగుజ్జెనగూళ్ల అట్టెవండుచును । అట్లెవ్వరొండెదరు అమ్మమాయింట ।
ఆడుచుపాడుచు నట్టెరమ్మని । నన్నెవరుపిలచెదరె నాతల్లిసీత ।
వేకువజామునలేచి వెలదులనుపిలచి । తద్దెవ్వరుండెదరు తల్లిమాయింట ।
ఊగుదమురమ్మని యువిదలనుపిలచి । ఇంకనూగెడి వారలెవరుమాయింట ।
బంతినారుపోసి మాదొడ్డినిండ । చెట్లెవరుపెంచెదరు చేడెరోసీత ।
బొమ్మపడికట్టియు గిన్నెవడిగట్టి । పసుపుబియ్యపుగిన్నె పడతివడిగట్టి ।
పాలపంట్లొడిబోసి ఫలములొడిబోసి । అరటిపండ్లత్తాలు అతివవడిబోసి ।
కందమూలంబులు పోకలాకులును । వెండిగిన్నెతోటి వెలదియొడిగట్టి ।
ముదముతోజనకుని ముద్దుపాతునకు । ముత్యాలుఒడిబోసి ఒడిబియ్యంగట్టి ।
రాముచంద్రుని చెట్టబాగుగాబట్టు । ఇరుగింటికెళ్లకే ఇందీవరాక్షి ।
పొరుగింటికెళ్లకే పంకజాక్షి । అంతఃపురమున అనుకొన్నమాట ।
ఎంతస్నేహితులైన నెరిగించకమ్మ । ఇంట్లోదిగృహకృత్య మిరుగుపొరుగులతో ।
అంటినావారితో నోకటాడకమ్మ । ఆడిన నాడికల పాలగుటువమ్మ ।
పతియుయేకాంతమున ఆడినమాట । పరులకెవ్వరికిని ఎరిగింపకమ్మ ।
విభుడుభుజియించిన పాత్రశేషమ్ము । అమరిన నైదువయపుడారగించు ।
పట్టుచీరలుమంచి యతలపురవికె । లక్కపెట్టెలనిండ కొత్తకోకలును ।
సుగంధపరిమళం సున్నిపెట్టెలను । కస్తూరికరండము గంధపుండలును ।
పొందయిన అమంచి బొమ్మలనుదెచ్చి । పొత్తికలు అపసిడి బొమ్మలకుగట్టి ।
చిలుకపంజరములు చిన్నిదాసీలు । కలికిబలములతో కదలెనూసీత ।

ముత్యాలభాషిక మల్లాడగాను ౹ పడతిరోమాసీత తిరిగిచూడవే ౹
పచ్చలభాషిక మల్లాడగాను ౹ పడతిరో మ్మాసీతతిరిగిచూడవే ౹
నీలాలభాషికం అల్లాడగాను ౹ నెలతరోమాసీత తిరిగిచూడపే ౹
ఆక్షయమయ్యేటి ఆభరణములతో ౹ అంపెసుజవకుండు అయోధ్యపురము ౹
రాముడు వేంచేసె తనరాజధాని ॥

రారా

సీతను అత్తవారింటికి పంపుట

రాముడువేడుకతోనూ ప్రేమమ్మునహర్షించె ।
　　భామలుఅందరుగూడుక కోమలినిపిలువండనిరి ।
జేజేసీతారామ జేజేబహుగుణధామా ।
　　జేజేపట్టాభిరామా జేజేవోపుణ్యనామా ।
రమ్మనిపిలచెను సిగ్గునభయమున యగ్గలపడుచూ ।
　　అమ్మవుగా అక్కవుగా సమ్మతిపడవే కలికీ ।
యికకొన్నాళ్లకునయినా పతిదగ్గరచేరెదవూ ।
　　మోహంపుండేటప్పుడు మేమేజూచెదమనిరీ ।
అనిపరిహాసకమాడుచు భామలు వాకిట నిలుచుండగాను ।
　　పానుపుపై నుండి ముసుగిడి తలుపులుమూయగనూ ।
తనతొడలాపైనుంచుకు ముఖమెత్తినవ్వించె ।
　　ఘుమ్మఘుమ్మని కస్తూరిముదమున తొడసూతాకలదె ।
తలకుపువ్వులుదురిమెను పరిమళమ్ములు తగసలదె ।
　　వెలదికివోసిటమెరిసేటి కప్పురతాంబూలందొసంగె ।
మగువకునోటికీ మధువులు మళ్లాతానందించె ।
　　చక్కనివనితాలెమ్మని యెక్కువమోహంతోనూ ।
తగునేయింతికినిద్రా తగ్గనయొగ్గనలేచె ।
　　కొక్కొరోకోయనికోటి కుక్కుటమ్ములు గుయ్యగనూ ।
చక్కగమెరయుచు దంపతులొక్కంతటమేల్కనిరి ।
　　తల్పులుగిర్రునదాయా తల్పులుగిర్రుసదన్నా ।
ధగధగమెరిసేటి దంతపు తొగరులు బిగిమూయుచునూ ।
　　పసుపంటిన చీరలతో పైచిట్లిన గంధముతో ।
విడివిడికొప్పులతోనూ ముసిముసినగవులతోను ।
　　వచ్చేటిచిన్నెలుజూచీ ముచ్చటపడిచెలులంతా ।
తిరుగభళిరమ్మనిరీ చెలియెంగిలి తింటివిగా ।
　　వింతగ పకపకనవ్వుచు యింతిని చూచిరివారు ।

రాగా

ఆవార్తలువిని జనకభూపతి కూతురుబిలచీ ।
రావేనమగన్న కూతురా రావే చంద్రవదనా ।
రావేరామరమణీయనితా గారాబముతోనూ ।
పిన్నవుగానీ పెద్దవుకావూ ప్రబలబుద్ధికయినా ।
నెలతరోకన్న కూతురవు గనుకనే నొకబుద్ధినెరిగిస్తు ।
వినుమీనాథుని ముంగిట యెన్నడు పకపకనవ్వకుమీ ।
సుందరనాథుని కన్నామువర మేల్కొనుమీ ।
కలలోనెవ్వరినయినా పలుకకునిందించకుమీ ।
పంకజాక్షి సీతా చెలువుడు ప్రాణేశ్వరుడూ ।
పిలువక శాయబోకుమీపనులూ ।
పిలిచిన వేళనే పలుకుచుండు మీకలకతిరోసేపూ ।
అత్తకు మామకు జనులకు భక్తిగ సేవలుజేయుమీ ।
హెచ్చుగ వదినె మరదల్లలో మెచ్చుగ తిరుగకూ ।
ఆశగలిపించినవార్ని ఆశలెరిగి కాపాడు ।
సీసరివారిని హాస్యము శాయకెపుడు మాతల్లి ।
వడిబియ్యము గిన్నెలతోపుత్తడి బొమ్మలనుంచిరీ ।
చెలిగూడాడెడి నెలతలు గుబగుబవచ్చిరిగా ।
మగువరానిన్నెన్నటికి చూడగలమనువారు ।
అనుకంపేయిచ్చకమని పలుకుదురు కాంతాలు ।
వయ్యారిజనకుడు బంగరిపల్లకిలో ।
కూతుర్ని అల్లుణ్ని యెక్కినవేళనే ।
శుభమని పలికిరి అఖిలమయినమునులు ।
అల్లుడవూచెలికాడవు తల్లివి తండ్రివినీవే ।
వెళ్లేటప్పుడు బాలను పల్లగ తోడుక పొమ్మి ।
మగువకు తండ్రిమదవు పేసంగులు పదివేలు ।
కడయెక్కినతేజీలు లక్షలగుఱ్ఱములిచ్చె ।
భామలుభూములు రత్నపుసొమ్ములు భామకపుడు ।
బంగరురథములు పల్లకీలు జనకుడుతానిచ్చె ।
ముచ్చటచ్చటలతో మునులకుఅందరికీని ।
మొక్కుచు అయోధ్యనగరము చక్కగచేరిరివారు ।

పెద్దలకెల్లామ్రొక్కుచు దీవెనలనుగొనుచు ।
దంపతులిద్దరు అంతఃపురమ్మునకు వేగజనిరీ ॥
తల్లులకూమ్రొక్కిరాముడు జనకూడుయిచ్చిన ।
కానుకలెల్లకూర్చి తనవారికిఇచ్చెను ।
భువిలోఈపాటపాడినావిన్నా అష్టయిశ్వర్యములు।
ఆదిదేవుడురఘుపతి యిచ్చునుమనకూ ॥

సీతసమర్త

వీరరసమ్మునశివవిల్లూ ఆరూఢిగఖండించి ।
వేడుకతోవైదేహినిపెండ్లాడె రామచంద్రా ।
అప్పుడుదశరథరాజు తప్పకజనకునిజూచి ।
ఇప్పుడుమీపుత్రికనూ మాయింటికిపంపగవలెను ।
రాముతోరాజ్యముచేయుమని సీతకుముత్యపుతలంబ్రాలు ।
తావికిపడిబియ్యములు ప్రేమతోనిడిరంతటను ।
రాజభూషణమ్ములుబెట్టి నాణెపుతొడుగులుదొడిగి ।
రమణిరో రామునిచిత్తము రాసతువవె మాయమ్మా ।
అత్తమామలసేవా భక్తితోసేయవెతల్లి ।
పతియేకాంతముచెప్పిన పలుకకు ఎవ్వరితోను ।
పతినీపాలిటిదైవము మదియెప్పుడుగాదలచు ।
ఓవదినెరో మాపడుచు వానికెకోడలు సుమ్మా ।
భావించేలుకొమ్మీ బాలల్లోనొకబాలనెను ।
పిలచిభోజనమ్ములకూ పెట్టినగానొల్లదుసుమ్మీ ।
పలదనియెరుగదె ఓయమ్మా ఓవదినెరో మాబాలా ।
ఓరుపుగలనాతల్లి ఒప్పులకుప్పవెనీవు ।
పల్లకొండరా పోయిరావె ననుగన్నతల్లనెను ।
ఆడబడుచునిపంపకున్నా ఆడుకుందురె యీజనులూ ।
పాటిగాదుమాతల్లి పసిడిబొమ్మరావినవె ।
అనుచునుబుద్ధులుచెప్పి అంపదలచెకూతుర్ని ।
వెన్నెలపూబోణీరో ఎన్నడుచూడగగలనె ।
ముమ్మారుమాయిల్లు జూచివెళ్ళుముమాతల్లి ।
కన్నులజలములునింపుతు కనతల్లితాబంపె ।
రాముడుసతితోనప్పుడు రత్నపుపల్లకినెక్కె ।
కురిసెనుపువ్వులవానా మ్రోగెనుసురదుందుభులు ।
ఆడిరిఅచ్చరస్త్రీలు పాడిరిభాగోతులుసూ ।

కదలిరికాల్బలముతో వెనుబడరథములునడువ ।
పూదిరినాగస్వరములు చేసిరిఆశీర్వాదమ్ములూ ।
ఎదురుగపరశురామునివిల్లు ఒకశరమునంధించి ।
చెదరకుండాఎక్కువెట్టి శౌర్యవంతుడెరామచంద్రా ।
అనిపుణ్యలోకానికి పోకుండను ఒకశరమూ ।
నీతిమార్గమునవేసిన నీతిమంతుడెరామచంద్రా ।
సీతనుగూడయోధ్యలో కీర్తి పొగడగసాగె ।
పెరుగుచువై ఖరినొప్పుచు పరిమళించెనెరామచంద్రా ।
కోమలిభుజియించిలేచి తాంబూలమ్ములుచేయునూ ।
జోడుకూడియాడగ నొకచేడియ గనిరామచంద్రా ।
అచ్యుతులసీతసమర్త ఆడియున్నదె రామచంద్రా ।
అత్తయువినికౌసల్యా తత్తరించికడువచ్చి ।
కడువేడ్కనుకౌసల్యా ఘనముగవిప్రులబిలచి ।
తగుగద్దెలుబెట్టించి తాంబూలమిచ్చెనెరామచంద్రా ।
శ్రీరాముపట్టపుదేవి శుభముగసమర్తలాడింది ।
వేళజూచిచెప్పుడి యిదివేడుక శాయగవలె ।
అప్పుడుపంచాంగమ్ములు విప్పిజూచిమునులెల్లా ।
మంచిదిహస్తనక్షత్రము పంచమిసోమవారమ్మూ ।
మంచిదైన నభిజితు మంచిముహూర్తమె రామచంద్రా ।
పరమపతివ్రతయైయుండును పలువురుపుత్రుల గనును ।
పట్టపురాణై రాజ్యము పాలించును రామచంద్రా ।
కడువేడుక కౌసల్యప్రేమతోచెలులను బిలచి ।
పేరంటాండ్రను బిలువమని వేడుకజేయగవలెనూ ।
పసుపునలిచిన సీతకును బంగరు పట్టుచీరగట్టి ।
చేడెకుచంద్రకావి రెవికె దొడిగిరి రామచంద్రా ।
కాటుక కస్తురి తిలకము కాంతకు సూటిగదీర్చి ।
చాయగలా బంగారపు నెలతకు అద్దముజూపి ।
నాల్గుదిక్కుల మాణిక్యపు దీపమ్ములు వెలుగగ ।
పుష్పల బంతులు జుట్టిరి పొలుపుగ జానకి కపుడు ।
పాడుచు దంచిరి చిమ్మిలి పంకజాక్షి జానకి ।

మంచి నవరత్నపురోళ్ళు యెంచగల పసిడిరోళ్ళు ।
సఖియలు పాడుచు చిమ్మిలి దంచిరి వేడ్కతో ।
సువ్వి రామచంద్రసువ్వి సువ్వికీర్తిసాంద్రసువ్వి ।
సువ్వి సీతమ్మ మాకు శుభములిమ్మా ।
సృష్టిలోను సీతమ్మ సమర్తకొట్నాలు దంచ ।
వేడ్కతో పేరంటాండ్రు వేగవచ్చిరీ ॥సువ్వి॥
పసిడి రోకళ్ళుబట్టి పద్మముఖులు సువ్విదంచ ।
కనులపండుగాయె కౌసల్యకప్పుడూ ॥సువ్వి॥
ఘల్లుఘల్లుమనుచు హస్తకంకణమ్ములు కదల ।
కొబ్బరీ బెల్లమూ కోరిదంచిరీ ॥సువ్వి॥
నువ్వులా పప్పుదంచి నూటికీ పంచిబెట్టి ।
ఘనముగా పేరంటాండ్రు కలసిదంచిరీ ॥సువ్వి॥
చిమ్మిలి పళ్ళెరములో సమ్మతముగాదోడ్కొని ।
ఇమ్ముగనుండలు చేయుచు కొమ్మలు తబుకుల నింప్రి ।
కౌసల్యప్పుడువచ్చి కాంతలనందరబిలచి ।
బంగరు తబుకులతోనూ పంచిపెట్టించెనుతానూ ।
పిండి వంటలు పులగమ్ములు పాయసమ్ములు నేతులతో ।
నొప్పుగ పెరుగుల నేతుల వాలలాడిరి రామచంద్రా ।
మూడవదినమున సమర్తావేడుకలన్నీజేసి ।
చేడెకు నాల్గవనాడు జలకమార్చిరి రామచంద్రా ।
శుభగుణములుగల జానకి అతిమానవతి సమర్తలాడింది ।
తగుననెను వైభోగము జగము మెచ్చగ కౌసల్యా ।
సుదతి శుభవారమ్మున శుభయోగపు కరణమునా ।
సుదతికి శుభలగ్నమున శోభనసుముహూర్తమే ।
ఏడు నిలువులాకనకపు మేడలు శృంగారించి ।
వట్టివేళ్ళపానపులు విభవముతోపరపించిరి ।
అచ్చపట్టుదుప్పటీ పానుపుపై పరపించ్రి ।
అచ్చమల్లెలుజాజులు పానవుపై పరపించ్రి ।
అత్తరుపన్నీరుమొదలగు పరిమళాదులనుంపించ్రి ।
పచ్చిపోకలు చాలపండుటాకులనుంచ్రి ।

జా॥

జాజికాయ మొదలగు తాంబూలపు ద్రవ్యములుంచ్రీ ।
భూమిజోగలపట్టాలకు ప్రేమతో లేఖలువ్రాస్రీ ।
అంగవంగకళింగ బంగళదేశాధిపతులు ।
తమసతులతోగూడుకుని తమరంతాయేతెంచ్రీ ।
మరియుపవత్తురుజనులు నగరంతానిండిరి ।
అయోధ్యపట్నపు వారికి పంచిరిపసుపునూనె ।
చెప్పిరి భోజనమ్ములకు చెలియ శోభనమనిరీ ।
ఇందుముఖులు తమరంతా పాడుచుజలకములాడిరి ।
వరుసగవలువలుగట్టుకు మురియుచువచ్చిరీ ।
భోరులుకొలువగ వాయిద్యమ్ములు శ్రీరాముల శిరసంట్రీ ।
నిర్మలవుదకంబులతో దీర్ఘనజలకములార్చిరీ ।
బంగరుపట్టుపీతాంబ్రము కట్టనిచ్చిరివేడుకలా ।
తిరుకస్తూరితిలకము దీర్చిరేరామచంద్రా ।
కౌస్తుభమణిపతకము కర్ణకుండలములువెలుగా ।
పచ్చకిరీటముభుజకీర్తుల నుంచెనూరామచంద్రా ।
దొడ్డమల్లెలజాజైను శ్రీరాములకు లక్ష్మణునికీ ।
పచ్చనిపందిళ్లలోను రత్నపుకంబళ్ళుపరచిరి ।
అచ్చుగవేదవిప్రులతోవచ్చి వసిష్టుగూర్చుండే ।
బంగరుపీటలపై పట్టువలువలుబరపించే ।
రామునియుంచివశిష్టుడు భూమిజతెమ్మని బలికె ।
శశిముఖులందరు సఖింపకుంతలకురులార్చిరి ।
బాగుగాచెంగావిచీర సీతాంగనకునుగట్టీ ।
చంద్రకావిపట్టురెవికె దొడగిరివేడుకతో ।
కాటుకకస్తూరితిలకము నెలతకునూటిగ దీర్చిరీ ।
చాయగలబంగారపు నెలతకుఅద్దముజూపి ।
రవముత్యమ్ములుకమ్మలు రవమించిన కుంచెళ్ళు ।
ధగధగసందెటిదండలు రవకంకణమ్ములుమెరయ ।
అరుదుగభన్నస్సరములు ముత్యపుపేరులుబెట్టీ ।
ముక్కుకుముంగెరబెట్టి ముగుదకుశృంగారించ్రీ ।
అచ్చమల్లెలుదెచ్చి యతివకుకొప్పిడుదురూ ।

కా॥

ఆభరణమ్ములుదెచ్చి అలంకరించిరివేడుకలా ।
తరుణీమణులందరు మాసీతాంగనుదోడితెచ్చి ।
శ్రీరామునిసరస తరుణీమణినినిల్పుచును ।
హోమపుద్రవ్యములన్నీ నీమముతోదెప్పించి ।
రామునిచే వసిష్టుడు హోమంబు వ్రేల్పించె ।
వ్రతమున అధిపతియై రాములు అతివరో హోమమువ్రేల్చె ।
నారికేళములు మంచి కదళీఫలములతోను ।
సతిపతులచేతను యపుడూ ఫలదానములిప్పించ్రి ।
అతివలు అతివ ఆశీర్వదింపుచు హారతులిత్తురు ।
సీతాసమేతాయ శ్రితమనోల్లాస నీతివాక్యాయ ।
అతినిర్మలాయ రాతినాతిగజేసి రక్షించు ।
జగములను దాతవై బ్రోచు దశరథసుతాయ ।
జయమంగళం నిత్య శుభమంగళం ।
దక్షిణతాంబూలమ్ములు వచ్చినభూసురులకు ।
హెచ్చుగచీరలు హారములు వచ్చినస్త్రీలకు నిస్తూరి ।
ఇంతులకూ చెలికత్తెలకు బాలురకు ।
పచ్చని పట్టుచీరలు జనకుడుతానిచ్చె ।
రాముడు తల్లిదండ్రికి భూమిజతల్లిదండ్రికి ।
అరుంధతి వశిష్టమొదలగు పెద్దలకందరికపుడు ।
మ్రొక్కుచు వారిచేతను పెక్కుదీవెన లందుకొనుచు ।
చక్రధరుడు లేచాదిక్కులు వెలుగగజూచె ।
లోకాలోకమ్ములకు యేకముగ విందులుజేసి ।
శ్రీకాంతుల శోభనమిది చెన్నుమీరగ రామచంద్రా ।
రామునికేళి గృహమును మేలిమితో శృంగారించి ।
ప్రేమజానకి పాన్పుకావింతురె రామచంద్రా ।
ఇంద్రనీలపు పట్టుపరుపూ అందముతో పరపించి ।
చంద్రకావితలగడలు యిరుగడలుంచిరే ।
పరుపుపై మెత్తగమంచి సరస సల్లాపముసెయ్య ।
మీకు సంభ్రమముగాజేసి శ్రీరామచంద్రా ।

కర్పూరతరువుల గాలప్పుడు విసరగ ।

    పువ్వుల తల్పము మంచముమీదికి నొప్పుచొలుకంగ ।

పాన్పుపైకూర్చున్నా పరంజ్యోతి బ్రహ్మము ।

    మిక్కిలి పోగులుకాంతా వెక్కిళ్ళు పురసెనె ।

రామునికేళిగృహము మేలిమయిన వస్తువులు ।

    చాలా పెట్టించెను వేడుకతో కౌసల్యా ।

మేలిమైన దానిమ్మఫలములు చూతఫలములను ।

    మిక్కిలి కమలాఫలములు పచ్చిసెనగ కట్టలునూ ।

అచ్చుగతేనెతొనలు చిటిబెల్లపచ్చులె రామచంద్రా ।

    రంగునసీతతోను నాడేటి రంగైన నిమ్మపండ్లు ।

వాసనవెలగపండ్లు సీతకు ప్రేమసె రామచంద్రా ।

    ముత్యపుసున్నము మంచి పచ్చలసున్నపుకాయ ।

రంజిల్లే యపరంజి మేలిమైన పన్నీరు ।

    చాలతెప్పించుచుండెను వేడుకతో కౌసల్య ।

కొడుకుకోడలువచ్చి కౌసల్యకుమ్రొక్కగ ।

    తనకు మనుమలగనమని దీవించెకోడల్ని ।

ఓకాంతామణి సీతో నీ కాంతుడుపలికినను ।

    పరకాంతలకెరిగించకు ఓకాంతామణిసీవు ।

రాజకుమార్తెనుతోడుకు రాజాంగనలందారు ।

    తేజముతోమందిరమ్ములకు రాజీవాక్షులుజనిరి ।

సల్లాపపుగృహములో రఘువల్లభునియుంచి ।

    మెల్లగగలిపివచ్చిరి వేడుకతోరామచంద్రా ।

నెలతవుండుమని నవ్వుతుతలుపులుచేర్చి ।

    నెలతలునవ్వగజానకి వణుకుతున్నదె రామచంద్రా ।

తలుపుదెగ్గరసీత ముసిముసినవ్వులునవ్వి ।

    అతిలజ్జింపుచు సీత అక్కడినిలచెనె ।

అంగుళ్యమ్మన రత్నపువుంగర మపుడుదీసి ।

    అంగనముందరవేసి యుప్పొంగితెమ్మనె రామచంద్రా ।

పతియాజ్ఞనుమీరకనూ అతిభయమునవుంగరము ।

    సతిగొనితెచ్చియిచ్చిన జనువుజేసెనెరామచంద్రా ।

సీతసుదొడలపైనుంచుకు రమ్మని నిమ్మఫలమూలిచ్చి ।

అమ్మరొలాలించి పరబ్రహ్మమైనరామచంద్రా ।

వెలసినపుడోదేహము క్షణమాత్రమ్మునవాడినను ।

అవనిజఎంతన హరిహరియనెనే రామచంద్రా

చాలులెమ్మని చెయిబట్టుకు నిలవణ్ణుడు జానకినీ ।

చాలవయతోనప్పుడు సతినిలాలించెనురామచంద్రా ।

చాలులెమ్మనిచెయిబట్టుకు నిలవణ్ణుడుజానకినీ ।

సొగటాలాడుదుమూ రమ్మనెరామచంద్రా ।

తిత్తికితీపంచాపది చక్కపొగడభారాయనుచు ।

భారభత్రీమగయని తొమ్మిదిపదియనుచును ।

తగువాచెనుపందెములు ఆటఆడనురాముడు–సీతగెలిచే ।

కోటిదర్వ్యము తెమ్మనెసీతరామచంద్రా ।

సకలరాజ్యవైభోగము సతినీవాడనుగానా ।

సకలముసిచేయుసుచును సతిలాలించెనె రామచంద్రా ।

సీతానీవంటిస్త్రీలతో రాత్రిపగలుసాతున్నా ।

ఆకలిదప్పికబాయును అలసటలేతోచవు ।

వేడుకతోసీతసమర్త పాడినవిన్నగాని ।

ఇష్టసంపదలు వైభోగములిచ్చిరక్షించును ।

సీతవసంతము

(కిటతకిట, కిటతకిట, కిటతకిట, కిటతకిట,)

సీతామహాదేవి చెల్లెండ్లతోను । ఘనముగా ఒకబొమ్మరిల్లు గట్టుకొని ।
ఆమెచూనుండగా అర్ధాంగిపిలుచు । శ్రీరామచంద్రులు కొల్వువాలించి ।
రాణివాసపుకొల్వు రాజుగూర్చుండి । పిలిపించేతుంబురుల నారదులనెల్ల ।
రంభాదులపిలిపించె రఘురాముడపుడు । అప్సరాస్త్రీలు రంభాదులే తెంచి ।
ఆపసిడిమేడలో గణగణధ్వనులు । ఆపసిడిమేడలు అతివరామెక్కె ।
ముత్యాలగడపతా తొక్కుచూనిలచె । బంగారుతల్పుతా పట్టుకూచూచె ।
అంగనచూచెనే ఆరాఘవులను । తేటకన్నులరాముడు దేవినిజూచె ।
రంభనాట్యముజూచు రమణితెలివొంది । ఆపసిడిమేడలు అతివతాదిగెను ।
అర్ధాంగిపోగాను ఆరాఘవులూ । యెంతభ్రాంతిపడి యింతివచ్చిందో ।
మముజూచిఆయింతి మగుడుచున్నాది । యిక్కడరఘురాము విభుడతండనెను ।
అక్కడిజానకిని తోడితెమ్మనెను । రంభనాట్యముజూడ రమణిరావమ్మ ।
అంగనారమ్మన్న అర్ధాంగిపలికె । అత్తమరుగుదానా అటువున్నదాన ।
యెన్నడురఘురాము నెదుటనేనిలువ । వోయమ్మ నీవొచ్చినపుడె శ్రీరామ ।
చంద్రులు ఆద్వారమునకు చనుదెంచ్రి । పూర్ణిశమాశవి శృతకేత్తిరాగ ।
కనుసంజ్ఞచేస్తు కాంతలునిలచిరి । అర్ధాంగిరాగాను ఆరాఘవూలు ।
అర్ధాంగిచెయిబట్టి అట్టెతాతీసె । ఆభమిడీస్తంభాల అటుముడివేసె ।
తమముత్యాలహారములు పతకహారములు । జానకికిసిగ్గని తాముడివేసె ।
యింతసేపు భయపడి యుంటివేనీవు । యివ్వన్నిబూటకా లిందీవరాక్షి ।
విల్లువిరవామేము వచ్చినానాడు । విరహతాపమ్ములు మేముయెరుగనివె ।
విల్లువిరువామేము వచ్చినానాడు । నాడుజూచితిమి నీనాటకాలన్ని ।
సిగ్గునాభయమునా నెలతతలవంచె । పద్మాక్షికరములు అటువణకదొణగె ।
నీలవర్ణుడుతాను నెలతజడవిచ్చ । జానకివేసిన ముళ్ళను విప్పుకొనె ।
అర్ధాంగినెత్తుకుని ఆరాఘవూలు । అంతఃపురమ్ములుకు అటువేగవచ్చి ।
బంగారుపాన్పుపై కూర్చుండివేగ । జానకికిసేవలు అటుచేయదొణగె ।
ముత్యాలహారము మురవైరివిసరె । కర్పూరతాంబూలంకాంత పందిచ్చె ।

కనకమేడలోను కరుణాకరులు । ఆరాజ్యలక్ష్మితో అతిభోగమునను ।
జానకితోసరసమ్ము లాడుచూతాము । రామచంద్రుడులు పూలబంతిచేవిసర ।
పువ్వులబంతులకు పణతిమూర్ఛిల్లె । ఘుడియకహారియెదుటపడి మూర్ఛలాయె ।
పడినసతిజూచిహరి అదరిపడిలేచి । ఘుడియకాయెత్తితన తొడలపైనుంచి ।
పగవకుమని తనవక్షమునజేర్చి । బిగువుగౌగిలిబట్టి భీతిమాన్పుచును ।
చెలికత్తెలనుబిలచె రఘురాముడపుడు । శ్రీలక్ష్మితోడుకుని శీఘ్రానవచ్చి ।
ఎపుడునువ్వాడేటి బొమ్మరిళ్ళల్లొ । చెల్లెళ్ళతోనాడు సీతామహాదేవి ।
అక్కడికివచ్చెనె అత్త కౌసల్య । తనకోడలాటలు తాజూచుచుండె ।
అన్నపానాదులు అటుయెరుగకుండా । యిటువలెనె ఆటలుయటుమరిగినావె ।
ఆకోడలినియెత్తుకుని అత్త కౌసల్య । అంతఃపురమ్ములకు అటువేగవచ్చె ।
పయిడిపళ్ళెమ్ములో భక్ష్యభోజ్యములు । ఆరగించాబెట్టె అత్తకౌసల్య
ఆరగించేలేచి హస్తములుతుడిచి । కర్పూరపుతాంబూలంకొంత వేయుచును ।
పరిరాఘవేశ్వరులం దలచుచునుసీత । అంతఃపురంబులో అటువెదకబోయెనె ।
ముత్యాలపందిళ్ళు ముదితావెదకె । రత్నాలచవికలు రమణితావెదకె ।
మానికంబులచవికెలు మగువతావెదకె । పగడాలచవికెలు పణతితావెదకె ।
శ్రీరాములగానక సీతామహాదేవి । ఘనమైనదివ్యమేడలు వెదకుచుండె ।
జపమంటపములోను జగదేకరాము । కనులుమూసుకు జపంచేయుచుండగను ।
పాదమునఅందెలు కదలకుండగను । బంగారుచెంబుతో వసంతములుదెచ్చి ।
చల్లించపద్మాక్షి అటువేగరాగ । కనుదెరచి శ్రీరాము కలయగనిపలికె ।
ఒక్కనిముషామయిన వనితతానిలుమి । పంజరమ్ముచిలక భంగిపారిపోయి ।
అత్తకౌసల్యను అటుకౌగలించె । ఓయమ్మనీగుండెలదురు చున్నావి ।
సీతోటిఆడినా చెలికత్తెలెవరు । నినుబట్టుకొనవస్తె పరిగెత్తివస్తివా ।
జపములుచాలించి జగదేకరాము । కొప్పెర్లవసంతములు జేయుమనిపలికె ।
కుంకుమజవ్వాది పరగకస్తూరి । కొప్పెర్లవసంతములు చేసికొనివచ్చె ।
మున్నూరుచిమ్మగోవుల వసంతములు । పట్టుకునిపరమాత్ముడేతెంచెనప్డు ।
ఓయమ్మమామీద వసంతములుజల్లి । ముచ్చువలెనేవచ్చి దాగియున్నావి ।
అంపుమని శ్రీరాముడటు పలుకగాను । అంపననికౌసల్య యిటుబలుకగాను ।
అక్కడకువచ్చెనే అత్త సూమిత్ర । శ్రీరాములుండేటి చందంబుజూచి ।
ఈవేడుకమనము కనులజూతాము । ఆకోడలనుయెత్తుకొని అంతఃపురములకు ।
అరుగబోగా నిలువునిలువుమనుచూను । నీలవర్ణుడు సీతకడ్డముగవచ్చి ।

భేరీలునభేరీలు పెంపుదీపింప । తమకొల్వుచాలించి దశరధేశ్వర్లు ।
అంతఃపురంబులకు ఆటువేగవచ్చె । తలంవచికోడలను జూచియురాజు ।
యిదియేమిచోద్యమో అనిపలకగాను । కలకలనవ్వెనే కౌసల్యదేవి ।
సతిపతిసరసములను సలుపుచుండంగ । తిలకింపకనేనేల కొలువులోవుంటి ।
ఈవేడుకాకనుల చూడంగనైతి । నాపాపమునగాని నాకెట్లుగలుగు ।
వోయమ్మనీకుసిగ్గు బిడియములులేవే । నీమీదపల్లిన నీలవర్ణుణ్ణి ।
నెలతరోరఘురామ తోడుకునివచ్చి । నీచేతవసంతములు చల్లింతునేను ।
రాజులబిలుపించె ధశరధేశ్వరుడూ । కొప్పెర్లవసంతములు జేయమనిపలికె ।
కుంకుమజవ్వాజి పరగకస్తూరి । కొప్పెర్లవసంతములు చేసుకూవచ్రీ ।
బంగారుబిందెలతొ వసంతములుదెచ్చి । ముత్యాలపందిళ్ళలో దించిరంత ।
బంగారుచెంబు అర్ధాంగిచేతికిచ్చి । ముంపగాపొయ్యగా రఘురాముడుతీసి ।
తాపొయ్యదలచెనే దశరధులుజూడ । దశరధమహారాజు తనయులంజూడ ।
భరతశత్రఘ్నులు తమరూనువస్తూ । ఆపయిడిస్తంభాల తొంగిచూతూరు ।
తమకొల్వుచాలించి దశరధేశ్వరులు । అంతఃపురమ్ములకు ఆటువేగవచ్చె ।
పయిడిపళ్లెరములో భక్షభోజనమ్ము । ఆరగింపబెట్టి అతివకౌసల్య ।
ఆరగించీలేచి హస్తములుకడిగి । కర్పూరతాంబూలంతెత్రుశత్రుఘ్నులు ।
ఈసీతవసంతములు యీజగతిలోను । యెవ్వరువ్రాసిన యెవ్వరూవిన్నా
ధనధాన్యసంపదలు ధనముగలిగుండ్రు । చక్కన్నిముత్తైదవతనము గలిగుండ్రు ।
చల్లన్నికడుపులు గలిగివుందూరు । అమీదఐశ్వర్యములు అందూచునుండ్రు ।

కనకమేడలోను కరుణాకరూలు । ఆరాజ్యలక్ష్మితో అతిభోగమునను ।
జానకితోసరసమ్ము లాడుచూతాము । రామచంద్రులు పూలబంతిచేవిసర ।
పువ్వులబంతులకు పణతిమూర్ఛిల్లె । ఝడీయకహరియెదుటపడి మూర్ఛలాయె ।
పడినసతిజూచిహరి అదరిపడిలేచి । ఝడియకాయెత్తితన తొడలపైనుంచి ।
పగవకుమని తనవక్షమునజేర్చి । బిగువుగౌగిలిబట్టి భీతిమాన్పుచును ।
చెలికత్తెలనుబిలచె రఘురాముడపుడు । శ్రీలక్ష్మితోడుకుని శీఘ్రానవచ్చి ।
ఎపుడునువ్వాడేటి బొమ్మరిళ్ళల్లొ । చెల్లెళ్ళతోనాడు సీతామహాదేవి ।
అక్కడికివచ్చెనె అత్తకౌసల్య । తనకోడలాటలు తాజూచుచుండె ।
అన్నపానాదులు అటుయెరుగకుండా । యిటువలెనె ఆటలుయటుపెరిగినావె ।
ఆకోడలినియెత్తుకుని అత్తకౌసల్య । అంతఃపురమ్ములకు అటువేగవచ్చె ।
పయిడిపళ్ళెమ్ములో భక్ష్యభోజ్యములు । ఆరగించాబెట్టె అత్తకౌసల్య
ఆరగించేలేచి హస్తములుతుడిచి । కర్పూరపుతాంబూలంకాంత జేయుచును ।
మరిరాఘవేశ్వరులఁ దలచుచునుసీత । అంతఃపురంబులో అటువెదకబోఁగె ।
ముత్యాలపందిళ్ళు ముదితావెదకె । రత్నాలుచవికలు రమణితావెదకె ।
మానికంబులచవికెలు మగువతావెదకె । పగడాలచవికెలు పణతితావెదకె ।
శ్రీరాములగానక సీతామహాదేవి । ఘనమైనదివ్యమేడలు వెదకుచుండె ।
జపమంటపములోను జగదేకరాము । కనులుమూసుకు జపంచేయుచుండగను ।
పాదమునఅందెలు కదలకుండగను । బంగారుచెంబుతో వసంతములుదెచ్చి ।
చల్లింపపద్మాక్షి అటువేగరాగ । కనుదెరచి శ్రీరాము కలయగనిపలికె ।
ఒక్కనిముషామయిన వనితతానిలుమి । పంజరమ్మూచిలక భంగిపారిపోయి ।
అత్తకౌసల్యను అటుకౌగలించె । ఓయమ్మనీగుండెలదురు చున్నావి ।
నీకోటిఆడినా చెలికత్తెలెవరు । నినుబట్టుకొనవస్తె పరిగెత్తివస్తివా ।
జపములుచాలించి జగదేకరాము । కొప్పెర్లవసంతములు జేయుమనిపలికె ।
కుంకుమజవ్వాది పరగకస్తూరి । కొప్పెర్లవసంతములు చేసికొనివచ్చె ।
మున్నూరుచిమ్మగోవుల వసంతములు । పట్టుకునిపరమాత్ముదెతెంచెనప్డు ।
ఓయమ్మమామీద వసంతములుజల్లి । ముచ్చువలెనేవచ్చి దాగియున్నాడి ।
అంపుమని శ్రీరాముడటు పలుకగాను । అంపననికౌసల్య యిటుబలుకగాను ।
అక్కడకువచ్చెనే అత్తసూమిత్ర । శ్రీరాములుండేటి చందముజూచి ।
ఈవేడుకమనము కనులజూతాము । ఆకోడలనుయెత్తుతొని అంతఃపురముబవు ।
అరుగబోగా నిలువునిలువుపసుచూను । నీలపట్టుడు సీతకట్టమునవచ్చె ।

భేరీలునభేరీలు పెంపుదీపింప । తమకొల్వుచాలించి దశరధేశ్వర్లు ।
అంతఃపురంబులకు అటువేగవచ్చె । తలంవచికోడలను జూచియురాజు ।
యిదియేమిచోద్యమో అనిపలకగాను । కలకలనవ్వెనే కౌసల్యదేవి ।
సతిపతిసరసములను సలుపుచుండంగ । తిలకింపకనేనేల కొలువులోవుంటి ।
ఈవేడుకాకనుల చూడంగనైతి । నాపాపమునగాని నాకెట్లుగలుగు ।
వోయమ్మనీకుసిగ్గు బిడియములులేవే । నీమీదచల్లిన నీలవర్ణుణ్ణి ।
నెలతరోరఘురామ తోడుకునివచ్చి । నీచేతవసంతములు చల్లింతునేను ।
రాజులబిలుపించె ధశరధేశ్వరులూ । కొప్పెర్లవసంతములు జేయమనిపలికె ।
కుంకుమజవ్వాజి పరగకస్తూరి । కొప్పెర్లవసంతములు చేసుకూవచ్చి ।
బంగారుబిందెలలొ వసంతములుదెచ్చి । ముత్యాలపందిళ్ళలో దించిరంత ।
బంగారుచెంబు అర్ధాంగిచేతికిచ్చి । ముంచగాపొయ్యగా రఘురాముడుతీసి ।
తాపొయ్యదలచెనే దశరధులుజూడ । దశరధమహారాజు తనయులంజూడ ।
భరతశత్రుఘ్నులు తమరూనువస్తూ । ఆపయిడిస్తంభాల తొంగిచూతూరు ।
తమకొల్వుచాలించి దశరధేశ్వరులు । అంతఃపురమ్ములకు అటువేగవచ్చె ।
పయిడిపళ్లెరములో భక్షభోజనమ్ము । అరగించబెట్టి అతివకౌసల్య ।
ఆరగించీలేచి హస్తములుకడిగి । కర్పూరతాంబూలంతెత్రుశతృఘ్నులు ।
ఈసీతవసంతములు యీజగతిలోను । యెవ్వరువ్రాసిన యెవ్వరూవిన్నా
ధనధాన్యసంపదలు ధనముగలిగుండ్రు । చక్కన్నిముత్తైదవతనము గలిగుండ్రు ।
చల్లన్నికడుపులు గలిగివుందూరు । అమీదఐశ్వర్యములు అందూచునుండ్రు ।

సీతమ్మవారి అలక

ఆటకూటమ్ములో అయోధ్యలోను । నట్టింటరాములూ సాధకముచేసె ।
అందుపైనగరడి సాధనముచేసి । అలసొచ్చిచెమ్మటలు అలదమసెగాని ।
ఇకనేమనదాయె ఎగ్గింపదాయె । సీతపతిమాటలను చింతింపదాయె ।
పడతితనమాటలను పాటింపదాయె । చూచిచూచియురాము శూరునికి నపుడు ।
ఎఱ్ఱనితనకనుల హెచ్చుకోపమ్ము । పూనితనచేనున్న పువ్వుల్లబంతి ।
విసరెసీతమ్మపై విసవిసలు పడుచు । కోమలాలుసీతమ్మ కోమరెక్కగాను ।
ముద్దరాలుసీతమ్మ మూర్ఛలువోయె । అపుడురఘురాముండు అందరినిబిలచె ।
చిన్నియ్యపొన్నియ్య కన్నియలారా । గంగజలనుదకములు గుండీలుదేరె ।
తేటనుదకంబును తేరెవేగమున । మూర్ఛలుతెలుపవలె ముందుగాననెను ।
చల్లనిపన్నీరు చానల్లుతేగ । రఘురాముడు చల్లెరమణిమణిమీద ।
మూర్ఛలుతెలిసెను ముద్దరాలుసీత । తనకోపము పట్టలేక తాలేచిపోయి ।
ఒంటిస్తంభముమీది ఒకమేడలోను । పసిడితరిమెనకోళ్ళ పట్టెమంచమున ।
పంద్రెండుమూరలది పట్టుపచ్చడము । సొగసైన జల్తారు సోగలుకలది ।
భామసీతమ్మపుడు పాన్పుపైపరచె । ముప్పదిమూరలది ముతకపచ్చడము ।
ముద్రాలుసీతమ్మ ముసుకమరబెట్టె । అంతటహంసలు ఆడకనుండె ।
పాలుపైనఅక్షులు మూసుకొనియుండె । ఆసీతపెంచిన ఆరామచిలుక ।
సిరిమించుబంగారు చిరిపంజరమ్ము । నుండిబయలకువచ్చియు విదకయిజూచి ।
ఉత్తరాద్వారాన నూగుచునుపోయె । ఆతలుపులేసుండె అటచూడరాక ।
దక్షిణాద్వారాన తాచిలుకపోయె । ఆతలుపువేసుండె అటుచూడరాక ।
పడమటిద్వారాన పటిమతోబోయె । ఆతలుపువేసుండె అటుచూడరాక ।
తూరుపుద్వారాన తూగుచునుపోయె । కొంచెముగ తీసున్నకించగాబోయి ।
పడతిదగరకేగి పాదముల్రాలె । మ్రొక్కుపుచ్చుకొనదు మొగమెత్తదాయె ।
అదియేమిసీతమ్మ యిదియేమివిధము । కౌసల్యకోడలవు ఘనముగలతల్లి ।
భూదేవిబిడ్డ విదబుద్ధినీకు । అనిపలుకుచిలుకతో అనెనుసీతమ్మ ।
వదరకేవోచిలుక వద్దులెమ్మనకు । తలబగలగొట్టేను తన్నిచంపేను ।
పరుగునబోయనే పరగనాచిలుక । పంచఫరుగులమీద పడియుండివేచి ।

శ్రీరాముదగ్గరకు చిటచిటనేగి । పరుగుపరుగునపోయి పాదములవ్రాల ।
ముక్కుపుచ్చుకొనకు మొగమెత్తదాయె । ఇదియేమిరామయ్య ఇట్లుండతగునా ।
కౌసల్యతనయుడవు ఘనముగలతండ్రి । భూదేవియల్లుడవు బుద్ధియిదియగునా ।
అనగానురాముండు అనెచిలుకతోడ । చిలుకరోఓచిలుక మారామచిలుక ।
నేనుచేసినతప్పు నేజెప్పలేను । మీసీతచేసినది వాసిగాజెపుదు ।
ఆటకూటంబులో అయోధ్యలోను । నట్టింటమీసీత నాయకముచేసె ।
అందమైనానగర సాధనముచేసి । అలసొచ్చినేచెమట లార్చమంటేను ।
ఏమేమిఅనదాయె ఎగ్గింపదాయె । నామాటకునుతను నొవ్వలేదాయె ।
పడితినామాటలను పాటించదాయె । నాకుకోపమురాదె న్యాయంబుచెప్పు ।
మనగానెఆచిలుక యొసనుచుబోయి । వేటకై నేగినా బాటనుజూచి ।
లక్ష్మణుడురాగాను చిలకయిట్లనియె । వినవయ్యలక్ష్మణా విశదంబుగాను ।
మీవదినజానకి మించలకనుండె । మీయన్నరాఘవుడు మించలకనుండె ।
వారియలకలుదీర్చ నెవ్వారికితగదు । బుద్ధిశాలివినీవు బుద్ధినూహించి ।
వీలైనతెరగున జాలయోచించి । అలకతీర్పగాదగునన నాతడనియె ।
వారాలుమొగుళ్ళకు వాదమైనాదా । ఇరుగుపొరుగువారు యింతులందరును ।
సీతమ్మఅలకలు తీర్చలేరైరా । నావలనగాదమ్మ నావశముగాదు ।
అనగానెఆచిలుక అట్లుగాదయ్యా । నన్నుబెంచిరిప్రేమ నిన్నడిగినాను ।
దారిచెప్పిననెనె దరిద్రొక్కుదాన । ఆమాటలక్ష్మన్న యటువినియనెను ।
నీవువేగమెపోయి నెరవొప్పగాను । రఘురాముఒంట్లోను లఘువుతప్పింది ।
అనియూరకుండుము ఆపైనసీత । నిన్నుబ్రతిమాలుకొని నిన్నుబంపించు ।
సీతదీసుకునీవు శీఘ్రముగారమ్ము । నేనురామునికడకు బూనుకొనిపోయి ।
రామునలకలుదీర్చి ప్రేమజూపంగ । సిద్ధముచేయుదును శ్రీరామునగ ।
తెక్కలల్లనార్చి రెక్కలుదెలిసి । రివ్వునజనెచిలుక రింగులువార ।
జనితూర్పుద్వారాన గనెనుసీతమ్మ । రఘురామువంట్లోను లఘువుతప్పింది ।
అనగానేసీతమ్మ అతివేగలేచి । ఓరామచిలుకరో శ్రీరామచిలక ।
పలుకవేవివరమ్ము పల్కొరుచిలుక । చిలుకపలుకకయుండె చిత్తరువులాగు ।
ఆపై నిఘాసుత అంగలార్చుచును । చిలుకరోఓచిలుక మారామచిలుక ।
యెర్రలిముక్కునకు వేయిస్తువెండి । పచ్చనిరెక్కలకు పయిడిపొదిగిస్తా ।
నీవుపోయెడిత్రోవ సెనగవేయిస్తా । సెనగదినిచెయిగడుగ చెలమత్రవ్విస్తు ।
నీరుతాగినిలుచుండ నిమ్మతీయిస్తు । పాలుతాగిపరుండ పనసవేయిస్తు ।

అలసికూర్చుండ అరుగువేయిస్తు । నీవుపోయిరాముని కావుమనిపలుకు ।
విల్లువిరిచినసాటి వేడ్కలుజెప్పు । వద్దంటుపోతుంద వల్లభాయనుము ।
కద్దంటిసీతమ్మ కదలదనిచెప్పు । ఆమాటవినిచిల్క అటుపోయివచ్చి ।
రామునకలకలు రాగూడదెపుడు । వచ్చినసులువుగా వదలవునీవు ।
నాతోటివేగమె ప్రీతిగారమ్ము । లక్ష్మణుండచ్చట లావున్నవాడు ।
అనివారుపోయిరి ఆరాముజూడ । పన్నెండుస్తంభాల భద్రగృహమునకు ।
సడలినకురులన్ని చక్కంగదిద్ది । వల్లెవాటూచెరుగు వప్పుగావేసి ।
ఒయ్యావయ్యారినడక వయ్యారినడక । నడుమునుదరిచేరు తడబడుచునపుడు ।
లక్ష్మణుడచ్చట రాములతోడ । మాటలాడుచునుండి పగువరాగానే ।
తొలగబోయినసీత తొట్రిలుచునని యె । నేమూర్ఛపడిమేను నేమెఱుగకుండ ।
ఆరసియన్న యుపచారముల్ చేయ । సిగ్గుపడిపలుకాడ చెల్లకనువచ్చి ।
పడుకుంటిననితప్పు బట్టగానేమి । అనవినిలక్ష్మణు డపుడనియెనవ్వి ।
మాయన్నయుపచార మహిమ నెఱుగవుగా । మాయన్నభూలోక మాత్రికుండనెను
సీతతలవంచుచు సిగ్గుననుండ । శ్రీరామచంద్రులు చెలగుచునవ్వ ।
కిలకిలనవ్వెను చిలుకపుడుజూచి । సతిపతులఅలకలు చాలగానుండ ।
ననుచుకిలకిలనవ్వెను అందంపుచిలుక । ఫక్కుననవ్వెను బాలరామయ్య ।
ఏడుభువనంబులు యేలేటివాని । వెలదినీవులేపితే వెరగేమివచ్చు ।
విశ్వవిశ్వంభరుడు వెలదినిద్రిలున । అనిపల్కసీత తానప్పుడిట్లనియె ।
ఏమమ్మచిలుకమ్మ ఏమనియంటి । రాములిప్పుడుచూడ లావుతప్పించె ।
కల్లపలుకులుపల్కి కారులరచితివి । అనుజుడులక్ష్మణుడా పల్కువినుచు ।
నవ్వులకన్నదీనలినాక్షిచిలుక । దానిగద్దించకు వదినెరోనీవు ।
నీవుపెంచినచిలుక నీపట్టుయుండు । ననగశ్రీరాములు ఘనముగానవ్వె ।
సీతయలుకలుదీరె చెలగిరాఘవులు । దీనివిన్నట్టైన దీర్ఘాయువగును ।

సీతగడియ

శ్రీరామభూసతికి చేడెయైబుట్టి । కూర్మితోజనకుని కూతురై పెరిగి ।
అందమ్ముమెరయగా అత్తమామలకు । పరిచార్యలనుసేయు పరమగురుభక్తి ।
ఖిలువకరాదాయె ప్రియునిదాపునకు । జాజులతలదాల్చి జవ్వాదియలది ।
వేచియుతానుండె వేడుకనువిభుడు । ఎదురెదురుచూచెను వెలదిరాదనుచూ ।
తడవయ్యెరాదని తొందరపడుచూ । సూర్యవంశజుడపుడు సొరిదికోపించి ।
ఘడియగ్రక్కునబెట్టె కాకుత్స్థుడపుడు । సీతరోసిపనులు చేయుటకాద ।
అవనిజమై మరచినీవున్నావ । అనుచుతలపంకించి కడుభ్రమజెంది ।
శయ్యపై పవళించె రామచంద్రులు । వేవేగభూమిజ వేగతావచ్చి ।
అత్తకౌసల్యకు అడుగులువత్తి । మామదశరథులకు మడతలందించె ।
సుమిత్రకైకకు సురటీలువేసి । పరగకౌసల్యకూ పానువూపరచె ।
మజ్జనంబులుచేసి పసుపుల్లుజేసి । బంగారుపూలచీర బాగమరగట్టి ।
దువ్విపాపెటదీసి తింత్రిణీబెట్టి । తింత్రిణిలో ముత్యాలపతకంబుబెట్టి ।
రవ్వలముత్యాల జల్లిదిగవేసి । వెయిజేయకమ్మలూ వెలయంగబెట్టి ।
రెండువేలుజేయు హారములువేసి , మూడువేలుజేయు ముక్కెరాబెట్టి ।
నాలుగువేలుజేయు నానుమెడవేసి । పదివేలుజేయు పతకంబుబెట్టి ।
గంటలావడ్డాణం కాంతతాబెట్టి । నీలాలుదాపిన కీలుకడియములు ।
నీలవర్ణునిదేవి నేవళంబెట్టి । కడనుంచికన్నులకు కాటుకాబెట్టి ।
నిలువుటద్దములోన తనరూపుజూచి । జూచిముచ్చటజెంది మురిపెనవ్వుచును ।
పంచభక్ష్యాన్నములు తానారగించి । శ్రీఘ్రంబుగాలేచి చేతులనుగడిగి ।
జిలుగుబుట్టేదారు పచ్చడంగప్పి । బంగారుకలశముతో నుదకంబుబట్టి ।
ఆకుపోకలును మంచి యత్తర్వపునుగు । జవ్వాదిచలువపన్నీరు గంధంబు ।
పండ్లుఫలహారములు పళ్లెరమునుంచీ । మల్లెలుమొల్లలు విరజాజులూను ।
కొప్పునముడిచియు సంతోషమునను । విభునిదగ్గరకేగి యిందిపరాక్షి ।
విరులనుదెస్తినో వీరావతార । పుడమిలోవీరులకు తలనొగ్గకుండా ।
పరశురాముని భంగపరచితిరిమీరు । నన్నుయేలేస్వామి కాకుత్స్థతనయ ।
తలుపేయకోపమును తాళంగగలనా । నిలుచున్నపాదాలు చేతులనునొచ్చె ।

దంతపుతబుపులు తియ్యపోయినాథా । పొంటొంటిచినుకుకె ఒకచెంగుతడిసె ।
కాముడాతియ్యపోయి కనకంపుగడియ । పటపడచినుకులకు పైకొంగుతడిసె ।
పచ్చలజాబుడా తియ్యపోయుగడియ । నాలుగవయూమాయె నాప్రాణనాథా ।
రత్నహారంబిస్తు తియ్యపోయిగడియ । కరుణించిదీస్తివా కాళ్ళకడనైన ।
మంచిఒకనిద్రైన కరబొందిపోదు । అనగానురాఘుపుంత పుడనియెనిట్లు ।
నిద్రసీకులేకుంటె నాకేమిసీత । గంటవతెదీపమ్ము అదినాకుతోడు ।
నీవునిల్చుంటేను నాకేమిసీత । పువ్వులుబుక్కాయ అదినాకుతోడు ।
నీవునిల్చుంపేను నాకేమిసీత । గంధముకస్తూరి అదినాకుతోడు ।
నీవునిల్చుంపేను నాకేమిసీత । పట్టెమంచంపరుపు అదినాకుతోడు ।
ఈరీతిచెప్పగా సీతకోపించి । అంకించిపోయెనే అత్తవాసముకు ।
అత్తకౌసల్యకు అన్నిదెల్పగను । తల్లికౌసల్యొచ్చె రాముదగ్గరకు ।
దశరథునిపుత్రుడవు జనకులల్లుడవు । భూమిదేవల్లుడవు బుద్ధటరనీకు ।
సీతజేసినవత్పు శ్రీరామనజెప్పు । నాకుయెరిగించరా ననుగన్నతండ్రి ।
అమ్మనీకోడలిని అతిగౌరవమున । నలినాక్షిపెంచితే నన్నుగైకొనునా ।
చిరునవ్వునవ్వుచూ సూర్యవంశజుడు । రాముండుతీసెను రత్నాలగడియ ।
మామాపు దశరథులు ఒక్కరున్నారు । అత్తమీరుపొండి మామామకడకు ।
అనిచెప్పకౌసల్య తనమేడకేగె । సిగ్గుతోశ్రీలక్ష్మి విభునిసన్నిధికి ।
చేరగానేదివ్వె కలకలానవ్వె । ఆకులువాసనా పానుపుమీద ।
పోకలవాసనా పానుపుమీద । పువ్వులవాసనా పానుపుమీద ।
కస్తూరివాసన పానుపుమీద । పుప్పొలవాసన పానుపుమీద ।
బుక్కాలవాసన పానుపుమీద । ఆడవారికోపంబు యెట్టిదోయనుచు ।
మక్కువనుండెను రవివంశజుండు । అగ్గిచెంతనువెన్నెంత తడవగునోడ ।
ఆడవారికోపమ్ము అట్టిదేయనుచు । శ్రీరామకలిసెను శ్రీలక్ష్మియంత ।
కేళివిలాసముల క్రీడించెరాము । వైభోగపదవులతొ సుఖముగానుండె ।
పుడమిలోయీపాట పాడినావిన్నా । ఐశ్వర్యవంతులయి అతివబుండెదరు ॥

సీతాదేవి వామనగుంటలు

వామనగుంటలాడుదామ వనితజానకీ । సామజవరద రావయ్యస్వామిరాఘవా ।
ముత్యాలవామనగుంటల పీటలుంచుకునీ । ముగుదసీతా మనమిద్దర మాడుతామటే ।
వజ్రాలవామనగుంటల పీటలుంచుకునీ । వనితమనమిద్దర మాడుదామటే ।
కెంపులవామనగుంటల పీటలుంచుకునీ । సొంపుతోమనమిద్దరమాడుదామటే ।
రత్నాలవామనగుంటల పీటలుంచుకునీ । రమణిసీతా మనమిద్దరమాడుదామటే ।
పచ్చాలవామనగుంటల పీటలుంచుకునీ । పణతిమనమిద్దర మాడుదామటే ।
నీలాలవామనగుంటల పీటలుంచుకునీ । నీలవేణిమనమిద్దర మాడుదామటే ।
రాముడుకదలెను రత్నాలచవికెకు । రమణీసీతని కూడకా ।
కర్ణాకుండలములు కదలాడుచునుండగా । కాకుత్థ్సతిలకుడాడెను ।
పచ్చలబావిలీలు కదలుచుంతగా । పణితి జానకియాడెను ।
రెండామమ్ముంచాము ఆవులనుచూచి । రాముడే తాదీసెను ।
పసిడిడిబ్బీలన్ని పందెములగెల్చి । పరమాత్ముడే గెల్చెను ।
చిన్నబోనుయేలనీవు చెలియజానకి । విభుడూపంచాలన్ని తానెతీసెనూ ।
అఖిలబ్రహ్మాండములె ఆటపీటలూ । ప్రజలరక్షించుటలు పసిడిడిబ్బీలు ।
సఖియసీతో ఆటనేడుసంబరమాయెనే । ఆటచాలు నికనుచెలియపీటగట్టుమీ ।
పీటకట్టుమసీదొంకి పారిపోయెరా । ఆటకరుపై వేలివ్వలెక్కలున్నవి ।
వోలిగట్టక అడుగుదాటికదలనివ్వను । నిలువునిలువుమనుచు సీతఆజ్ఞచేసెనూ ।
స్వామిపయిపోటీఅయినా పట్టిఆపెనూ । పుడమిలోఎవరయినా ఆటవోడితే ।
కానుపీసమిత్తురుగాని వేలనిత్తురా । నేనుగెలిచినా వోడినానీసొమ్మెగాదటే ।
నీవుగెలిచితేను నాసొమ్మెగాదటే । భరతలక్ష్మణులు వింటెగెలినేతురే ।
నావారంతావింటె నవ్వుకొందురే । చాలుచాలుయికను సకియజాణయందురే ।
అయితేసీతానాచేత నేమివున్నదే । ముప్పైవేలముత్యపుతకం ముగుదపుచ్చుకో ।
పదివేళ్లనున్నా బంగారుబటువులు । పణతీపుచ్చుకో ।
చంద్రకాంతులతోను శోభిల్లుచున్నట్టి । కిరీటమున్నాది పుచ్చుకో ।
మామగారు నాగవల్లినాడిచ్చిన । ముద్రికయున్నాది అదిపుచ్చుకో ।
పడకటింట్లోన పదిలక్షలూజేయు । పానువున్నది పుచ్చుకో ।

అయితెసీతానాచేతిలోనూ । యింక యేమేమి ఉన్నావే ।
కోసలరాజ్యము కోమలియున్నాది । నీవేళ్లుకోగదే ।
గొల్లదాన్ని నేను కానుస్వామీ । పల్లెతిరిగి చల్లలమ్మా ।
అయితే సీతానాచేతిలోనూయింక । యేమేమివున్నవే ।
ఏనుగులుగుర్రాలు హెచ్చుగానున్నవే । నీవేలుకోగదే ।
అరసురాజువునీవు భూమీశుడవుగనుక । యెక్కగానీకుతగునూ ।
పుట్టిపక్కట్లనూ నాకేలజెప్పేవు । ఆటమానుటకును నీపుస్వామిరాఘవా ।
చైత్రశుద్ధనవమినాడు ఓడినందుకూ । చిల్లరనగలన్నిదీసి సీతఓడియిచ్చేనూ ।
అరవై వేలకు మీకుఓలియున్నదీ । అనుకొనుచు సీతతానులోనికేగెనూ ।
కౌసల్యాది అత్తలంతచూచినవ్వేరీ । భూపుత్రిమీలోను యెవరుగెల్చిరీ ।
రమణినీవోడినావా రాముడోడెనా । మీకొడుకుగడుసు గనకడిచ్చిదీసెనూ ।
కానుకలందింపు మీకుతెచ్చియిచ్చునూ । మాళవిశ్రుతకీర్తి మగువలందరు ।
మాబావఓటుగెలుపు విన్నవించుమీ । అనగచిరునవ్వునవ్వి బావగెల్చిరి ।
ఓలిగట్టకపోరి పోయిరనుచుచెప్పగా । భరతశత్రుఘ్నులంత పరిహసించిరి ।
పుడమిలోయీపాటపాడిన పుణ్యకాంతలు । సీతారాములవలె వర్ధిల్లుచుందురూ ॥

సీత దాగుడుమూతలు

కంబుకంఠివేగరావె కాంతరాగదె । చెలియరావె కుందనంపు బొమ్మరాగదె ।
పణతిరావె పట్టంపుదేవిరాగదె । కొమ్మరావె కుందనంపు బొమ్మరాగదె ।
అనుచుశాంతపిలువగాను వినుచువేగమె । జానకికదలివచ్చె ముత్యాలచవికెకు ।
మాళవేది ఊర్మిళేది మగువజానకి । శతకీర్తితోడితేవె చెలియవేగమే ।
వారుముగ్గురువచ్చి వనితచాటునిల్వగా । దాగుడుమూతలాడుదమని తరుణిబల్కెను ।
తల్లిఎవరుమనకు కనులుమూయనెవ్వరు । ఓడిపోతెధనము తెచ్చిఇవ్వనెవ్వరు ।
ఓడిపోతెవదిన మీవద్దనుందుమూ । శాంతానుమరదండ్లు ఆడుచుండగా ।
రామచంద్రుడువచ్చె రత్నాలచవికెకు । ఇక్కడరామచంద్ర నీకుపనులుఏలరా ।
అక్కడనీమరదండ్రు ఆడుచుండగా । వెక్కసముగచూడవస్తి వేడుకాయెను ।
అనుచురామచంద్రు బల్కఅతివలందరు । తమకుసిగ్గుచేత తలలువంచుకొందురు ।
సిగ్గుపడినచేడెముఖము శాంతచూచి । కాంతలనుకనకంపు మేడకంపెను ।
రారరామచంద్ర రత్నాలచవికెకు । రంగుమీరగాను రమణిగూడియాడగ ।
అతివరామునికి కళ్లుమూసితెరువగా । శాంతబట్టెసంభ్రమమున సీతరొప్పుచు ।
ఆటనీవుగెలిచినావు అతివజానకీ । కోటిధనములియ్యమాని కోమలడుగవే ।
ఆటరామచంద్రుడోడె అతివగెలిచెను । కోటిధనము లియ్యమానికోపలడిగెను ।
కోటిధనములడిగి శాటికొంగుబట్టెను । కొమ్మనాకొంగు బట్టసమ్మతవుసటె ।
ఆడనేలతమరుమాతో వోడనేటికి । ఓడినాధనము లడుగకోపమేటికి ।
చెయిబట్టిచేరదీసి శాంతనవ్వుచు । రామనీదుధనము కాదరామసీత ।
పున్నమవెన్నెలెపుడు కాయుచుండగా । చిన్నముద్దు దాగుడుమూతలుమూయుచుండగా ।
సీతదాగుడుమూతలనగ సృష్టిలోపల । భక్తితోడ పద్మాక్షిపాటపాడెను.

పూవరగుప్పీలు

నీలవేణిరావె ముద్దుల కోకిలవాణిరో । రాములుండెనీలాల స్తంభపవికె కోపల ।
అతనితమ్ముడు శేషశాయి భరతశత్రుఘ్నులూ । అతనిచెలికాడు సభాబలరాముడూ ।
బంగారుగడపపాటివచ్చి అంగనగంటిని । కెంపులురెండు రావాలనుచు కోకిలవాణిరో ।
కెంపుటింటిగడియ వాకిలివేసియున్నదీ । వేళిగృహముపాకిట ముందరగడియుటే ।
ఏమిఆటలునీలవేణి ఎరుగజెప్పవే । పూవరగుప్పీలు ఆడిమనము కడుపోదము ।
జానకమ్మకదలగానె రాములుకదలిరీ । రాములుకదలగానె నీలవేణికదలెను ।
వేణికదలగానె కోకిలవాణికదలెను । వాణికదలగానె పల్లవపాణికదలెను ।
నీలాలసావడి నాలుగుదిక్కులు నెలతచూసెను । జాలకర్రల చల్లగాలి తమకువిసరగా ।
పూమకొంపముందునేసు ఉదయవాణిరో । పూదివేణి జానకె అయిదుకెంపులు వేసెను ।
అయిదుకెంపులు పదికెంపులు పణతివేసెను । కడమకెంపులుపణతి జానకిపారపూదెను ।
ఆటవోడిపోతిగదవె అతివజానకీ । అనుచురామచంద్రులు ఆణిముత్యాలు పోసిరి ।
అయిదుకెంపులు పదికెంపులు పణతివేసెను । కడమకెంపులుపణతి జానకిపారపూదెను ।
అతివజానకి ఆణిముత్యాలు వోడదీసెను । ఆటవోడిపోతిగదవె అతివజానకీ ।
అనుచురామచంద్రులు పగడాల రాసులుపోసిరి ।
అయిదుకెంపులు పదికెంపులు పణతివేసెను । కడమకెంపులు పణతిజానకి పారపూదెను ।
అతివజానకి ఆణిముత్యాలు వోడదీసెను । ఆటవోడిపోతిగదవె అతివజానకీ ।
అనుచురామచంద్రులు మాణిక్యాలు రాసిపోసిరీ ।
అయిదుకెంపులు పదికెంపులు పణతివేసెను । కడమకెంపులు పణతిజానకి పారపూదెను ।
అతివజానకి ఆణిముత్యాలు వోడదీసెను । ఆటవోడిపోతిగదవె అతివజానకీ ।
అనుచురామచంద్రులు కెంపులరాసులుపోసిరి ।
అయిదుకెంపులు పదికెంపులు పణతివేసెను । కడమకెంపులు పణతిజానకీ పారపూదెను ।
అతివజానకి ఆణిముత్యాలువోడదీసెను । ఆటవోడిపోతిగదవె అతివజానకీ ।
అనుచురామచంద్రులు వజ్రాలరాసులుపోసిరి ।
అయిదుకెంపులు పదికెంపులు పణతివేసెను । కడమకెంపులు పణతిజానకి పారపూదెను ।
అతివజానకి ఆణిముత్యాలు వోడదీసెను । ఆటవోడిపోతిగదవె అతివజానకీ ।
అనుచురామచంద్రులు పచ్చలరాసులుపోసిరి ।

అయిదుకెంపులు పదికెంపులు పణతివేసెను । కడమకెంపులు పణతిజానకి పారవూదెను ।
అతివజానకి ఆణిముత్యాలు వోడదీసెను । ఆటవోడిపోతిగదవె అతివజానకీ ।
అనుచురామచంద్రులు నీలాలరాసులుపోసిరి ।
అయిదుకెంపులు పదికెంపులు పణతివేసెను । కడమకెంపులు పణతిజానకి పారవూదెను ।
అతివజానకి ఆణిముత్యాలు వోడదీసెను । ఆటవోడిపోతిగదవె అతివజానకీ ।
అనుచురామచంద్రులు ధనమురాసిపోసిరీ । అయిదుకెంపులు పదికెంపులు పణతివేసెను ।
కడమకెంపులు పణతిజానకి పారవూచెను । తరుణిజానకి ధనమురాసులు వోడదీసెనూ ।
ఆటవూడిపొగదవె అతివజానకీ । అనుచురామచంద్రులు సభకు జరిగివచ్చిరీ ।
ఆడవారితోటిరాములు ఆడనేటికి । వోడిధనములడుగుతేను కోపమేటికి ।
మగువనాసొమ్ము నీసొమ్ముగాదటే । అనుచురామచంద్రులు సభకుజరిగివచ్చిరీ ।
తమ్ముడుశేషశాయి రమ్మనిపిలచిరీ । అమ్మనడిగిసంపెంగ తైలముతెమ్మనంపిరీ ।
శేషశాయికదిలెనేమీతల్లినగరికీ । అమ్మమనరాములూ దరగుప్పీలాడిరీ ।
కొమ్మతోనుజానకి రాములువోడిపోయిరి । ఆడవారితోటి రాములుఆడన్యాయమా ।
అనుచుశేషశాయి సంపెంగతైలమిచ్చెను । రంగడికిసై వేద్యముల వేళలాయెను ।
రాముడువాకలికలదు శేషశాయినిపిలవరే । శేషశాయి కదిలెనేమి అన్ననగరికీ ।
నీలవేణిజానకి చేతులతైలమువూసెనూ । నీలాలబావిలీలు నిగనిగలాడనెలతలంటిరీ ।
పూదరగుప్పీలుఆడినసభకుఅనుచుపాడరే । ముక్కుముంగెరతూలితూలముదితయంటెను ।
పూదరగుప్పీలుఆడిలసభకుఅనుచుపాడరే । ధన్నసరములుధగధగమెరయువనాతియంటెను ।
పూదరగుప్పీలు ఆడినసభకుఅనుచుపాడరే । ఘుంటలపట్టాణము ఘులుఘల్లుమనిమేటి
కాంతయంటెను ।
పూదరగుప్పీలు ఆడినసభకు అనుచుపాడరే । వేళ్ళవుంగరాలు వెలుగూతుమెరిసేటి
వెలదియంటెను ।
పూదరగుప్పీలు ఆడినసభకు అనుచుపాడరే । అందెలమువ్వలు అరకాళ్లమెరిసేటి
అతివయంటెను ।
పూదరగుప్పీలు ఆడినసభకు అనుచుపాడరే । చిలతాలబావిలీలు కలకలలాడగసీతఅంటెను ।
పూదరగుప్పీలు ఆడినసభకు అనుచుపాడరే । పూదరగుప్పీలు శోభనముపాడినవిన్ననూ ।
అష్టయిశ్వర్యములు అయిదువతనములురాములిచ్చిరీ । సకలసంపదలు శ్రీరఘుపతిఇచ్చిరీ ।

ఋషుల ఆశ్రమము

అతివకౌసల్యాదు లయోధ్యలోను । భరతుడు నందిగ్రామంబు నందునను ।
రాఘవులజేయు నరణ్యవాసంబు । తలపోయుచుండిరి తగవులెంచుచును ।
అనుజసమేతుడై అతివతోగూడి । శ్రీరాములుండిరి చిత్రకూటమున ।
కందమూలఫలంబు లందుసేవించి । వనచిత్రములనెల్ల వైదేహిగనగ ।
శ్రీరాఘవుడువాని చిత్రములజెప్ప । సీతామహాదేవి చెలగివినుచుండ ।
లక్ష్మణుండెప్పుడురఘుపతినిసీత । గొలుచుచుచింతల గొల్పువుచుండె ।
ఇట్లుండనచ్చటి హితమతులైన । మునులెల్లగుసగుసలను దేలుచుండ్రి ।
ఆపందపురయు నారామవిభుడు । తాపసినొక్కని దగజేరికొనుచు ।
కారణంబడుగగా వారికాతండు । ఖరుడనురావణాసురుని తమ్ముండు ।
పురుషభోజియుగర్వి బుద్ధిహీనుండు । మీరుండబట్టి మమ్మిందులేపండ ।
తరుమగానున్నాడు తగదయ్యమీరు । జానకీదేవి భూజానిలక్ష్మణుని ।
తోనిటనుండంగ మానుడమేలు । యావార్త దెలుపగా యవమతితోడ ।
మౌనివర్యులుజంకి మాటలాడంగ । గుసగుసలను దేలుకొనుచున్నవారు ।
ఈపలుకులువిని రాఘవేశ్వరుడునవ్వి । రాజకులంబున రహిబుట్టినాము ।
రాక్షసహరణంబు రాఘవులదనియె । ఐననుభరతుని యునికిదగ్గరగ ।
నుంటుటహితవు గాకుండుటచేత । చిత్రకూటమునిడచి చేరువనుగలుగు ।
ఋషులఆశ్రమములకు ఋషులజూడంగ । పోయెదమనిచెప్పివుచ్చి రామునిని ।
ఒకచోటకుందేటి వాసమ్మమనకు । హితవుగాదనియెంచి యుద్ధచరితుండు ।
పయనమైతరలెను పడతితోగూడ । లక్ష్మణుడిట్లు నిలాపతితోడ ।
మగువలతోనడక తగవుగాదనగ । వైదేహికినరణ్యవాస చిత్రములు ।
చూపుచునడచుచు సొంపుగానుండు । ననిప్రయాణంబైరి యాగిరినివాసి ।
విల్లంబుబూని రఘువీరుండుముందు । వెనుకనువైదేహి వెడలంగవెన్క ।
సౌమిత్రినడువగా భూమీశుడపుడు । వనచిత్రములను దావైదేహితోడ ।
చెప్పుచుమార్గంబు నొప్పుమీరంగ । తలగన్నతాళ్ళన్ని తొలగద్రోయుచును ।
పయిగలరాళ్ళన్ని పారద్రొక్కుచును । పడ్డరాళ్ళనేరిబాగు చేయుచును ।
సన్నపురాళ్ళను చదునుచేయుచును । లక్ష్మణస్వామి ముందరసాగుచుండి ।

సీతనడవగలేదు చిత్రకూటంబు । అడుగులాయిటతగుల నాకోమలాంగి ।
కురగాళ్ళపయినడచి నోరలుచుజూడు । కరకుఱాళ్ళలోన కమలాయతాక్షి ।
ఎత్తినకాలు తానెత్తంగలేదు । ఎత్తుకుందామయ్య ఇంతినియనగ ।
చేతనుబుచ్చుకో సీతసౌమిత్రి । యనవనజాక్షియపు డిట్టులనియె ।
పరమాత్ముడవునీవు పరమపావనులు । మీరునన్నెత్తుట మిక్కిలితప్పు ।
పరమాత్మనీచేయి పట్టినడచెదను । అనిపడుచులేచుచును నతివతాదిగెను ।
కంటకావృతమైన కఠినంపునేల । అశ్వంబులకుసైన నందనిదారి ।
సమపథంబునదారి సరసముగనుండ । జనకసుత సంతోషజలధిలో మునిగె ।
పద్మాయతాక్షితన పతికియిట్లనియె । మీతోటిపయనాన మించుమోదంబు ।
ఈగిరిపైబాట యిందివరాక్షి । దుష్పథంబదిజూచ తోచదునడువ ।
గిరిదిగిచక్కని తెరువుబట్టితిమి । ఆచెట్లగుంపులు ఆశ్రమములును ।
ఆలేళ్ళదుప్పులు ఆదర్భకోనలు । ఎంతోచక్కగనుండె వింతలుదోచె ।
ననగానులక్ష్మణుడనె ఋషీశ్వరులు । నుండెనుఆశ్రమమండలంబదియె ।
అచ్చటికేగిన యతివరోమనకు । సౌఖ్యంబుచేకూరు చాలగాననెను ।
రఘుపతిచెయివిడిచి రమణికూర్చుండి । యీపెద్దరాయిపై యింపుమీరంగ ।
కూర్చుందమోయన కూర్చుందమనిరి । కూర్చుండిజానకి కులధరులజూచి ।
ఇట్టిరాళ్ళలోను యీశిలలలోను । యిట్లునడవగబంపెనేమీకైకమ్మ ।
తానునడచిన దెలియుగానికష్టములు । హంసతూలికశయ్య నందుబరుండి ।
ఏనాడొపతియన్న కానిమాటలను । బట్టిమనలను నడవి పట్టమనిచెప్పె ।
పిల్లలతల్లికి ప్రేమయిట్లుంట । నేలోకమునలేదు యీలోకమందె ।
చిత్రంబులన్నియు చేకూరెనేడు । మనపాలిటనేయవి జనయించెననగ ।
కైకేమిజేయును కర్మవశములకు । కైకమ్మనిందించ కలుగుపాపంబు ।
పూర్వకర్మనుబట్టి బుద్ధులునడచు । బుద్ధులలీలమై పుణ్యంబునడచు ।
మనపుణ్యమీగతి అనుకొనవలెను । ఒరులనిందించుట నొప్పదనెవిభుడు ।
జానకియాపల్కు చక్కగావినుచు । పతిమాటకెదురాడ పడతికితగునె ।
పతిప్రాణములుగొన్న పాపాత్మకైక । కైకవరమిదేని కైరవాప్తుండు ।
పుత్రశోకముచేత పోగలకనేయుండు । పొగలకున్న మృతిబొందడుగాదె ।
యిటుజూచినను కైకయెంతజేసింది । యనిమూర్ఛములు సీతయాడుటజూచి ।
ధరణీపతితనకంట సతిజూచిపల్కె । మరియికనీమాట మగువమాయెదుట ।
యెప్పుడుపల్కకు యేమనుకొనుదొ । అత్తనుకోడండ్లు ఆడుటలెల్ల ।

గొప్పతప్పులలోన ఘోరమౌతప్పు । అవనిజ కడుముద్దరాలనుచుంద్రు ।
విపరీతకాలంబు వెలసెనాయేమి । సౌమిత్రిశ్రీరామ సఖునితోననియె ।
ఔనవును శ్రీరామ అవును శ్రీరామ । కలిగెనాయిటుమూడు లోకములమీద ।
కోదండ్రనేలేటి గుణవంతులైతె । కొరగానివసులైన కోదండ్రచేత ।
చేయించుకొందురు సీతాపదంతి । రాసలకుపంపుటకు కైకకేతగును ।
ఆమాటవిని విభుడంతటబల్కె । సీతనావిడమెపుడు హితమతినడవి ।
బంపగాకొరునే పల్కెసినోట । పతితోడకానలకు పడతితావచ్చె ।
కైకమూటచాల కానిపనులయ్యె । నిన్నునడవులకు బట్టపన్నెనాకైక ।
ననుబట్టిసిపాస్తి నను విడలేక । సీతయునాగతి చెలువుగావచ్చె ।
కైకనుటూరుట ఘనపాపమౌట । నామాటతలపెట్ట నాదెంబుగాదు ।
అమరసంయుషుల యాశ్రమములున్నవిగా । తామరులున్న యీతటాకంబులను ।
స్నానంబుచేసిరా దశరథసుతులు । వనజలోచనుడా వసుధపాలకుడు ।
అసురసంహారుండు ఆదిదేవుండు । జలకమాడుచునుండ చరచరనేగి ।
లక్ష్మణుడుగొనితెచ్చె రయమునవ్యాఘ్ర । చర్మంబువిబూదియు చక్కగావాని ।
శ్రీరాఘవుడుతాల్చి చెలువొప్పగాను । తిలకంబుదిద్దికొని చెలగెబుషివలెను ।
నీరజలోచన నెలవుగానచట । జలములుగ్రోలంగ నిలువుమనిపలుక ।
జనకసుతతోడరాగను కొలనుదరికి । నందరూనేగి రానందంబుమీర ।
నంతటజానకి పంతంబుమీద । కొలనిలోనికిబోయి కొమరొప్పగాను ।
కొలనందుగల్గు చెంగలవలనుదెచ్చి । నీలవర్ణునిశిరసు నెలతపూజించ ।
సీతమొగముజూచి శ్రీరాఘవులు । చిరునవ్వునవ్వునవ్వుచు చెలగియిట్లనిరి ।
అతిశ్రమలపడిపూవులతివరోదెచ్చి । మాశిరసుపూజించ మగువనీకేల ।
మాతల్లికైకను మాటేమియనక । నిన్నుపూజింతునే నీరజనేత్ర ।
అనుచుతలపైనున్నయట్టి పుష్పములు । సీతపైవేసినా తతప్రీతితోను ।
శలబ్రాలు పోసినవలె నుండెసీత । పయిపడిన పుష్పము వడిరాల్చుకొనుచు ।
వనమునకేగి సత్ఫలములుదెచ్చె । ఖర్జూరఫలములు కదళీఫలంబులును ।
అంజూరఫలములు అమృతపలములు । సారపప్పును మంచిసారమోపండ్లు ।
అరగామగ్గిని అరటిపండ్లూను । కందమూలంబులు ఘనముగాదెచ్చి
వండమనిలక్ష్మణుడు వదినెకునిచ్చె । శుభమైనపాకములు సొగయించివేచి ।
అతిప్రీతిరాఘవులు కతివవడ్డించి । లక్ష్మణునకునుబెట్టి లక్షణముమీర ।
తరువాతనతివేగా తానారగించి । పతియజ్ఞశాలలో పవళించియుండ ।

పతిపాదములనొత్తి పద్మములుజూచి । సరగనీపాదములు శంఖపద్మములు ।
యీలక్షణములు మీకెంతైననొప్పు । అయోధ్యవిడిచి మీరడువులకురాగ ।
ఇడుములుపడమీకు నింతెట్లువ్రాసె । పాదరక్షలుతొడగి పైనడవకంత ।
భరతుడుగొనెమీదు పాదుకోళ్ళనగ । యోచించితివె పరిచూచకముచేయ ।
మాపాదములమహిమ మగువరోవినవె । మాపాదముల సురలకాపదలుసుమ్మ ।
ధరణిభారముతీర్చ దైత్యులకుసుఖము । రౌద్రహర్చపుట్టినవి కడవేలనింక ।
అష్టకోణమంత యలరారగాను । ఏలమనిసృష్టించె యింతిఆబ్రహ్మ ।
అసురులజంపిన నావెనుకమనకు । దివ్యవిమానంబు దివ్యమనుగాదె ।
సౌమిత్రితోనపుడు సరగవాహనము । పైబోయినయోధ్య పట్టణమునందుననను ।
సీతోటిపట్నమ్ము నిత్యముగగట్టి । సింహాసనగద్దెపై సీతనిస్నుంచి ।
సుఖమిస్తునీకు శుభములుగలుగు । మమ్మేలనప్పోవు మహిజాసుజీరో ।
వరలుశ్రేయములిచ్చు ధరణిసీతల్లి । తల్లిపై జల్లుము చల్లనిసీత్క ।
ఆమాటలువినుచు సతివతానసెను । నన్నేలనవ్వేవు నాథయీరీతి ।
యెల్లజీవులకును తల్లిమాధరణి । వివిధమగు వృక్షములకెల్లయుతల్లి ।
పుట్టగాపెరగగా భూమిమాతల్లి । నరులయుదరమందు నవమాసములను ।
నుండిపుట్టినదాది మెండుగాధరణి । సందరపోశించు ననఘమారీతి ।
నన్నుగన్నమ్మ నానాడెంపుతల్లి । నన్నుకాపాడును నయమొప్పగాను ।
కొనినను మీకిచ్చు తోనెనాభారం । మీమీదపడ్డది మీరెనాదిక్కు ।
చెట్టునాపాకింది చెలువైనతీగె । చెట్టువిడియెక్కడికి చేరంగగలదు ।
అండదప్పినవెన్క అదినిల్వగలదా । మీతోడనుండుటే ఖ్యాతినాకౌను ।
అయోధ్యపట్నంబు నందుకంటేను । దేవేరిగానేను దిరువుకంటేను ।
ఏనుగులుగుఱ్ఱములు నేలుకంటేను । హంసతూలికపరుపు లందుకుంటేను ।
లోకేశనీతోటి లోకంబునాకు । నీవుండగానాకు నెఱియన్నిగలును ।
నవ్వటాలకునంటి నవ్వులననేను । అడవిలోదిరుగుట లందంబునాకు ।
ఆమాటలనువిని అపుడురాఘవులు । యెండలకునెంతయో పండబారితివి ।
అడవులమాతోటి యతితిరుగలేవు । పంపెదముఅయోధ్య పట్నంబునకును ।
కౌసల్యనినుచాల గౌరవించంగ । కైకేయియెంతయో గౌరవించంగ ।
భరతుండు సమస్తభారమునుమోయు । జానకిమామాట చనువుతోవినుము ।
వినుమనిరాఘవుడు వివరముగపల్క । సీతకోపము జాలిచెలగుచుచూప ।
వలదునీతోటి సంవాదంబుమాకు । జనకసుతతొలగవే సౌమిత్రివచ్చె ।

అనుజుఁడాలక్ష్మణుఁ డాశ్రమంబులకు । వస్తుసంభారంబు వలనొప్పగూర్ప ।
చెమరుసోలలుమనకు వేడుకలుగొలుపు । మైదురుబియ్యముచాలు సేపుకొనితినగ ।
అనగలక్ష్మణుడు వానిజనితెచ్చియియ్య । రాఘవులుముదమంది రప్పుడాతండు ।
జననాథసంధ్యలు జనుసుతీర్చంగ । ననిచెప్పనందఱు జనిరినీమములు ।
తీర్చంగరాఘవుడు తీర్చెసంధ్యలు । పై దేహిరాఘవుల పాదములనొత్త ।
శ్రీపతిపవళించె చెట్లనీడలను । సీతయునక్కడ చెలగుచునుండ ।
లక్ష్మణుడుశస్త్రంబులనుబట్టి యపుడు । సాహసుడయివారి చాయసరాత్రి ।
కాచెరాక్షసుల జక్కాడెదనంచు । శ్రీరాముదీవెన చెలగిగై కొనుచు ।
మేఘంబులురిమిన మేదురశస్త్ర । బాణంబుసంధించి బాధించనెంచు ।
నక్షత్రగణములు నందందుజార । బాణంబుసంధించి బాధించనెంచు ।
శ్రీరాముడును సీతచెలగినిద్రించ । సర్వభూతంబులు సద్దుగానుండ ।
పటెనంచుశాసించె వరలులక్ష్మణుడు । భ్రాతృభక్తి కినితడు పరమైనవాడు ।
సూర్యుండుదిశదిశలు జొచ్చుకొనిరాగ । రాఘవులుమేల్కొనిరి రాత్రినిబాసి ।
అప్పుడులక్ష్మణుడు అన్నతోననియె । రాత్రిబాధలులేవు రామునియాజ్ఞ ।
భూతములపై చాల పొలుపొప్పెననగ । శ్రీరామచంద్రుండు చెలువొప్పనవ్వి ।
ఉదయకృత్యంబుల నొప్పుగాదీర్చి । ఋషులఆశ్రమమునకు హితవుమీరంగ ।
నడుతామురమ్మని నయమొప్పవారు । సాగిరియానంబు సంతోషమునను ।
సీతామహాదేవి చెలగియిట్లనియె । ధరణిపులిచర్మంబు తనరంగనాకు ।
పంచులభస్మంబు తరగంగనాకు । యియ్యదితెత్తును హితవుగామీకు ।
ధారమైతోచును బరువులెత్తంగ । పుట్టినారామీరు భూములేలంగ ।
పుట్టినారలుగాని బూదిమోయంగ । పుట్టలేదనగనే పూర్ణచంద్రుండు ।
చిరునవ్వునవ్వుచు చెలియకిట్లనియె । శివునివిల్లువిరచిన చేష్టమరచితివా ।
ఋషియాగమునుకాచు హితముమరచితివా । అడవులనుండిన నిడుమమరచితివా ।
పుడమియేలుకంటె బూదిమోయంగ । చులకనయనుమాట నెలతమరగుదువె ।
మగువనీతరమునకు తగనిపలుకులకు । ఆడకేమమ్మ పరియాచకముగాను ।
మాహస్తములుబట్టి మముజేరకొలచి । మాచేయిబట్టకు మమతతోనడత ।
ఋషులఆశ్రమమునకు హితవుమైచేర । గానెయచట సుఖముగానుందమనెను ।
అంతటవారు యుత్సాహంబుమీర । బయలుదేరిరి ప్రొద్దుచాయలుదేర ।
రవిపరువెత్తంగ రమణుడుగూడ । కడువడినడచెను కాంతతోగూడ ।
అడుగడుగునకుసీత నడుగులుగాంచి । లక్ష్మణుడుచాలగ విచారించె ।

వీరిట్లునడువగా వెడలగావెడల । కడవడినడకలు తడబడనడవ ।
ముల్లుద్రొక్కినకొంత రానేలలయందు । ఖురదర్భద్రొక్కిరికొంత భూమిపైనడువ ।
గోతులలోబడి సీతవెక్కయ్యో । శ్రీరాముడప్పుడు సీతచేయిబట్టి ।
చేయూతనొసగుచు సీతపైదీసి । కేలూతతోకొంత చాలునడిపించి ।
ఇదిగోవస్తిమిసీత యింపైనదారి । అదుగోచూడుము బాటల మరియున్నవిగా ।
అల్లదుగోతోపు అదిగోచిరుమాలి । అల్లవిదర్భలు ఆవంకజూడు ।
గోరువంకలబారె బారులుతీరి । గోగణంబులుచాల దాగున్నవవిగో ।
అనుచునీరీతి తటాకంబుదాక । వచ్చినిల్చిరియట దివ్యంపుస్నానంబు ।
చేయగాదాశరథి చెలువొప్పతాను । విశ్రమించెను కొంతవిశ్రమముతీర ।
అసురసంహారునకు ఆదిదేవునకు । అనుజుడుంలక్ష్మణుడు అన్నకునన్ని ।
వస్తువులనుదెచ్చి వసుధపైజరచె । పులితోలుకూర్చుంచ పరెననియెంచి ।
తెల్లనివిబూతి దెచ్చిలక్ష్మణుడు । ఆరాఘవేశ్వరుల హస్తమునునుంచె ।
విష్కశంకుడుబూతి నెన్నుదుటనలది । తిలకంబుదీర్చగా దేవికన్గొనుచు ।
నొసటపాదముమీకు వెనటభూషణంబు । ఆత్మచంద్రుడుమీకు నగుభూషణంబు ।
నీలగిరికొండపై నిలిచితిరిగగనుక । నీలకంఠముమీకు నిజముగానొప్పు ।
శివురూపుమీరూపు చేరికేగనుక । బూతిపెట్టితిరయ్య భూతలనాధ ।
మీరూపుచూడంగ మేలగునంచు । తాపసులువస్తురు తరిజూచియనగ ।
తాపసికన్నెలూ రూపసిమైన । నినుజూడయచ్చట నిలుచున్నవారు ।
నినుజూచుచున్నారు నీరజాంగనలు । వారలకడకేగు వనితరోనీవు ।
వారలురమ్మనగ వారలనుజూడ । హంసవాహనయేగె యతిపలకనకు ।
అతివరూపముజూచి ఆశ్చర్యపడుచు । వారనుకొనిరిట్లు వారిలోవారు ।
తలతిరిగియున్నది తరుణినేత్రములు । శ్రీరాములుజూమీ చెలువనేత్రములు ।
తామరలతగగద తరుణినెమ్మోను । పద్మంబుబోలునీ పడతినెమ్మోము ।
బంగారుచాయలకు బలువన్నెవెట్టి । కెందమ్మిమొగ్గల క్రీడించువెలివి ।
ఓయమ్మశ్రీలక్ష్మి ఒప్పుగానీవు । కానలకేగతి కడగిరానేల ।
కామునిసకియవా కలకంఠసతివా । తామరసంభవుని తరుణివౌతావ ।
షేమకలొప్పేటి విష్ణుదేవుండొ । నకలసుఖములొసంగు శంకరుండేమో ।
శివువిల్లువిరచిన శ్రీరాముడేమె । ఎవ్వరోనీపతి యెరిగించవమ్మా ।
అనగానెనాపతి యౌనురాఘవులు । జగదీశులైవారు చెలగొచ్చినారు ।
వీరులుశూరులు విప్రవరదులును । వారొచ్చియున్నారు వనములజూడ ।

అనగానేవారల నను వొందగాను । దర్శింతిమనివారు తర్కించుకొనుచు ।
చెట్లచాటుననుండి చెలగి శ్రీరాము । ధగధగ వెలిగెడి ధరాతలాధిపుని ।
విష్ణ్వంశసంభవు వేడుకగాంచి । దైవమాతడేయని తలపూనియిట్లు ।
జగదీశు శ్రీరామచంద్రునిదృష్టి । జగములలో చంద్రకిరణాలబోలు ।
మాపుణ్యవశమున మహితునిగంటి । పోవమ్మ సీతమ్మ పొమ్ము వేగమున ।
సొగయక నినుజూచు చున్నాడుపొమ్ము । సిరజాంగన పోవే నీవిభునికడకు ।
తాపసికన్నెల తాపిడవిసీత । భూనాథుకడకును పొంగుచువచ్చె ।
సారసాక్షిని రామచంద్రుడుజూచి । మునికన్యకలతోటి మునికొనిసీవు ।
అడవికొచ్చిరీతి అతివ కైకమ్మ । వరములడిగినరీతి వరలజెప్పితివా ।
కైకమ్మపైగల కాకలుదీర । దొంకుగాచెప్పితివ బొలతులతోనగ ।
వారలకడకు నను బంపంగనేల । పొమ్మనినిన్నింత బొంకించనేల ।
వారలడుగుటలేదు వారికేమివ్వ । గావలెనా మునికన్నెలువారు ।
నిత్యసంతోషాన నిర్మగ్నులగుచు । ఆనందమునసుంద్రు నప్పుడిప్పుడును ।
అతివలునాకేమి యగుదురుచెప్ప । నమ్మరాధరణినే సంటనాయనగ ।
ధరణిసీతల్లియని తలచమామేము । ధరణిపుట్టినతరణి ధరణింటగొప్ప ।
కైకమ్మవంటిది కలదయీభువిని । ఆయమ్మ భాగ్యంబులనురకయున్న ।
వనచారణముమనకు వరలదెప్పటికి । ఋషులాశ్రమంబుల హితవుమీరంగ ।
దర్శింపతగునె యీధరనెప్పుడైన । అనవినిసీతమ్మ వినగనిట్లనియె ।
లోవిమూయముూకుళ్ళలో గలవుగాని । లోకంబుమూయగా రాకుత్సులకును ।
తప్పమరియెవ్వరికి తగునెభూస్థలిని । యెండలయెండించి కృపలేకయిట్లు ।
కొండలలోయలగూడ నడిపించి । చీకాకుపెట్టుట చెల్లదనివారు ।
అనుకొందురా మాటలనగనేనేనట్లు । నెల్లరమాన్పింప జెల్లునానాకు ।
మీకునాకును సౌమిత్రికినిగూడ । కైకమ్మమంచిదని కల్గుతలంపు ।
అనుమాటలను తానువినిలక్ష్మణుండు । మారుపలుకడు అన్నమాట్లాడుదాక ।
శ్రీరాముడలవీరి చేష్టతముజూచి । లోకాధిపతిగాన లోలోననవ్వె ।
కైకవంటిదిలోక లోకాలయందు । లేదులేదనివిభుడు వాదులాడంగ ।
నడచుచుండిరివారు నడవకష్టమున । అడుగులు తడబడనతివయుమరిది ।
మిట్టనేలలయందు మిట్టలెక్కుచును । పల్లంపునేలల పాటుదప్పుచును ।
ఱాతినేలలయందు రాళ్ళనెట్టుచును । బురదనేలలయందు భూమిగప్పుచును ।
ముండ్లనేలలయందు ముళ్ళదోయుచును । చెట్లుకొమ్మలురాయ చెలగిద్రోయుచును ।

శ్రీరామచంద్రుండు సీతతోననియె । అడుగొకనుపించె అల్లదిగోజూడు ।
తామరపువ్వుల తటాకంబుజూడు । స్నానంబుచేయగా వెళ్లారు శ్రమలు ।
దాశరథిశ్రీవిభుడు వాసలోలుండు । అసురసంహారకుడు ఆదిదేవుండు ।
ధరింపగాదెచ్చె వ్యాఘ్రచర్మంబు । పులుముకొనగాదెచ్చె బూదిసంచియును ।
అనుజుండులక్ష్మణుడు అన్నియునుదెచ్చి । అన్నగారిదైన హస్తమునసుంచ ।
నిష్కళంకుడు నిర్మలాంగుండు । కరమునసమరమున కలియంగమేనా ।
శశికళలుదేరెడు చక్కనిసుపుట । తిలకంబుదీర్చెను తీరొప్పగాను ।
జానకినావంక జయసువృక్షముం । జూచియిట్లనిపల్కె సొగసుగుల్కంగ ।
కొమ్మలారమీరు కోసలేంద్రుండు । ఏకష్టములులేక హితవుమీరంగ ।
అరణ్యవాసంబు కరమొప్పునట్లు । తిరిపియయోధ్యకు తరలంగజేయ ।
వేడుదునేనుమిము వృక్షమ్మలారా । ఏపక్షపారమో యుర్విలోమీరు ।
సకలప్రాణులకును వాలగాప్రాణ । దానంబుచేయుచు తగియున్నవారు ।
అయోధ్యపట్టమ్ము నందినవెనుక । ముత్యాలరత్నాల మురువొప్పగాను ।
పూజిస్తుమిమ్ముల పూబండ్లకోడ । తేనెలుపోయుదు తేకువమీకు ।
మిమ్మెవరుకొట్టకుండ మేలుగలుగంగ । నావిభునితోజెప్పి నేవేవిధమైన ।
జేయుస్తుమీకును సిరిగల్గునటుల । భాగీరథునిమీకు ప్రాకిస్తుననుచు ।
పరిపరివిధములు బ్రామాలిమ్రొక్క । చూచిరిరాఘవులు సుదతిసొంపెల్ల ।
పగడంపుచాయల పరిఢవిల్లెడు । చిరునవ్వులునవ్వి చెలగుచుననిరి ।
ఎవ్వరికిమ్రొక్కితివె యింతిరోనీవు । ఏమనిమ్రొక్కితివె యింతిరోనీవు ।
నీచేతమ్రొక్కుల నెనసిరెవ్వారు । కొమ్మలకుమ్రొక్కితివ కొలనుమ్రొక్కితివ ।
కొలనంపుగల హంసగుమికిమ్రొక్కితివ । యనగానుపద్మాక్షి యపుడిటులనియె ।
కొమ్మలకునేమ్రొక్క కొలనునకుమ్రొక్క । కలహంసకుమ్రొక్కగాలేదులేదు ।
వృక్షవర్గమునకు వెలయంగమ్రొక్కి । అడవులకుకష్టంబు లాపదలెల్ల ।
తొలగించమ్రొక్కితి తోయజాక్షుండ । గంగను గౌరి శంకరులనుగూర్చి ।
మ్రొక్కితిహస్తములు ముడిచిముగ్గరికి । యిందుతప్పున్నదని నేనేమియెరుగ ।
తప్పున్నమన్నించి దగుబుద్ధిసెప్ప । యామాటలాలించి యనెనులక్ష్మణుడు ।
వైదేహిలోకంపు వనితయనరాదు । ప్రకృతిబెంచిన బిడ్డ పరమపవిత్ర ।
నవ్వుచురాఘవులు నలినాక్షిజూచి । ప్రకృతిబెంచినబిడ్డ ప్రకృతిచిత్రములు ।
పరగగాంచగగోరి బయలుదేరింది । చక్రవాకినివిడచి చక్రవాకంబు ।
చదలదిరుగదు సుమాచంద్రుదేతేర । ఇరువురుగూడుచు నింపుగానుంద్రు ।

మనమిపుడుయెత్తైన మహిమీదనుంట । చలచల్లగానుండె చపలాక్షిజూడు ।
యీగట్టుదిగునపుడు ఎచ్చుదగ్గలుగ । పద్దములువేయ తలపంగరాదు ।
నీలమేఘముజూడు నెట్లుబ్బియుందొ । ఇకకొంత సేపటికి యింపుగానీరు ।
విడచునుచెల్లకై వేడుకగల్గు । ఒక్కచోటనెండయు నొకచోటవలియు ।
నొకచోటరాళ్ళను నొకచోటయీబి । ఒకచోటసమనేల యొప్పుగానుండు ।
ఎల్లదిక్కులకథలు ఇంపుగాజెపుతు । రాఘవులుపయనమ్ము రమణీకమ్ముడును ।
తోడరానడచిరి తొట్రుపడకుండ । దారిలోనొకచోట దట్టమగువనము ।
కారుచీకటితోచి కానరాదయ్యె । చీకటిచేతులనీక నెట్టుచును ।
కొంతవడిసాగిరి కాంతతోవారు । ఆపైనసూర్యుండు అతిప్రభలతోడ ।
తోచగాసీతకు తోచెచెమ్మటలు । ఇక్కడనిలువంగ నెందులకుసీత ।
సరసనుఋషుల యాశ్రమముండగాను ।నేడుయిక్కడమనము నిల్వగారాదు ।
ఒప్పుగానడచిహుటాహుటివారు । కష్టమనుకోకయీ కష్టంపుదారి ।
కోసినదర్భల కోనలగుపించె । లేడిపిల్లలగుంపు లేగలగుంపు ।
కాకులకోయిలలు కాసంగవచ్చె । ఇదియాశ్రమంబని యిద్ధచరితుండు ।
చెప్పుచుండగదారి చెచ్చెరనడువ । జలఘటంబులు చాలసలిలములునించి ।
మునికన్యకలు మాణవకులునుగూడి । అర్ఘ్యమిచ్చిరివారు అమరంగవారు ।
లక్ష్మణసీతలకు లాపద్యమొప్ప । శ్రీరామమూర్తి వారినేమంబునడిగి ।
ముకవపులుమీకు మేముజలంబులను । యీవలెనుగడ ధర్మమిద్దియంచనగ ।
ఎఱుగుదురఘురామ ఎవ్వరోమీరు । ఎందులకుపుట్టితిరో ఎఱుగుదుము మేము ।
రఘువంశకులతిలక శ్రీరామమీరిపుడు । నరజన్మమెత్తితిరి నారాయణాంశ ।
అసురసంహారంబు నెసకమెసగగను । అనువర్తసముచేయ నవతరించిరి ।
అనుచునునాపాత్ర యడుగునబట్టి । జలపూర్ణకుంభాన జలముప్రోక్షించి ।
పాదపద్మాలుకడిగి పాదజలమును । నెత్తిపైజల్లుకొనిరి నెరమాణవకులు ।
ఈలీలలనుగాంచి యింతిసీతమ్మ । శ్రీరామమహిమంబు చింతించదొడగె ।
ఆరాముచేపట్టి నందుకైతాను । ఆత్మలోహర్షించె యతిమోదంబునను ।
మునికన్నెలువచ్చి మునికోనిసీత । పాదములుగడగిర సాదరంబునను ।
సీతవద్దనిచెప్ప చెలగుచువారు । వినవమ్మవినుతల్లి ఘనుడుమీతండ్రి ।
జనకమహారాజు జన్మంబునకును । భూమిదున్నగనీవు పుట్టితివమ్మ ।
లంకలోకొలనిలో లావుపద్మంబు । నందుద్భవించితి వాదినినీవు ।
నిన్నుగానగలేక సన్నుగావారు । మందసంబునబెట్టి సింధువునవిడువ ।

నీవువచ్చితివమ్మ నేతజనకుండు । పాలించురాజ్యంబు పావనభూమి ।
ధరణిలోనుదయించ ధరణిజవైతి । సృష్టిలోవారంత సీతయందురూ ।
జగములోవారంత జానకందురూ । విల్లువిరచినవాడు విభుడునీకనుచు ।
విశ్వామిత్రునాజ్ఞను విశ్వవిభుండు । పణముబెట్టుచునీకు పతిరాఘవునిగా ।
బడసెనునీపూర్వ భవమునుబట్టి । నీతండ్రిసుగుణుండు నీతండ్రియోగి ।
నీభర్తరాముండు నెఱియైసజ్ఞాని । నీజన్మపావనము నీకికజన్మ ।
లేదనిమాఋషులు వాదించుచుంద్రు । మీరువత్తురటంచు మేకొని మేము ।
కాచియుంటిమిగదా కమలాయతాక్షి । మాపూర్వపుణ్యాన మానోముపంట ।
ఫలముగావచ్చితిరి పణతిరాఘవులు । లక్షణభ్రాతుండు విలక్షణముమీర ।
అవానలందరు యత్రిమునియాశ్ర । మంబుచేరిరి సేమంబుబొందగను ।
అనసూయవారల కాయాశ్రమంపు । మహిమలజెప్పుచు మాటలాడుచును ।
సకలసపర్యలు జానుగాచేసి । సుహితోదేశంబు సొంపుగాజేసి ।
శ్రీరామలక్ష్మణులు సీతమ్మగూడి । ఋషులాశ్రమంబుల హితవుగానుండిరి ।

కోవెల రాయబారము

పుట్టెన్నభూదేవి రాజకొమార్తైనే కోవిలాలయో
బృందావనముల మెలగినమాతండ్రి కోవిలాలయో
జనకచక్రవర్తి రాజకొమార్తైనే కోవిలాలయో
మాసినవివస్త్రాలు మైనంపునాజడలు కోవిలాలయో
కారినవికన్నీళ్లు కట్టినావీజడలు కోవిలాలయో
అత్తరువు పన్నీరు అడవిపాలాయెనే కోవిలాలయో
గంధమ్ముకస్తూరి గంగపాలాయెనే కోవిలాలయో
పువ్వులూ బుక్కాలు భూమిపాలాయ్యెనూ కోవిలాలయో
చిన్నచిన్న పాములూసురటీలు విసరెను కోవిలాలయో
పెద్దపెద్దపాములూ గొగుగూలుపట్టెనూ కోవిలాలయో
ఆపాటిపాములూ అల్లాటివిసరెనూ కోవిలాలయో
గండభేరుండాలు సింహాలు మృగములూ కోవిలాలయో
పెద్దపులులూరెండు కాపాడి తిరిగెనూ కోవిలాలయో
భరతశత్రుఘ్నులూ లక్ష్మన్నమరది కోవిలాలయో
పట్టాభిరాములకు భార్యనని చెప్పు కోవిలాలయో
ముత్యాలుఇచ్చేను వజ్రాలుఇచ్చేను కోవిలాలయో
కోవిలవెళ్లెను ఆపర్ణశాలలకు కోవిలాలయో
రామన్నలక్షన్న రచ్చకూర్చున్నారు కోవిలాలయో
ప్రదక్షిణముచేసి పాదాలకొరిగెను కోవిలాలయో
ఇందాకచూస్తిమి సొంపైనవనముల కోవిలాలయో
పొద్దున్న చూస్తిమి సొన్నవనములలోన కోవిలాలయో
నిన్నెవరు కొట్టారు నిన్నెవరు తిట్టారు కోవిలాలయో
నన్నెవరు కొట్టలేదు నన్నెవరు తిట్టలేదురామలక్ష్మణా
పుట్టేన్నభూదేవి రాజకొమార్తెట రామలక్ష్మణా
బృందావనముల మెలగెనట మాతండ్రి రామలక్ష్మణా
జనకచక్రవర్తి రాజకొమార్తెటా రామలక్ష్మణా

౧-౨-౨

మాసినవివస్త్రాలు మైసంపువీజడలు రామలక్ష్మణా
కారినవికన్నీరు కట్టినవీజడలు రామలక్ష్మణా
అత్తరుపన్నీరు అడవిపాలాయెనట రామలక్ష్మణా
గంధమ్ముకస్తూరి గంగపాలాయెనట రామలక్ష్మణా
పువ్వులూబుక్కాలు భూమిపాలాయెనట రామలక్ష్మణా
చిన్నచిన్నపాములూ సురాటీలువిసరెనో రామలక్ష్మణా
పెద్దపెద్దపాములూ గొడుగూలుబట్టెనో రామలక్ష్మణా
ఆలాటిపాములూ ఆల్లాటివిసరెనో రామలక్ష్మణా
గండభేరుండాలు సింహాలుమృగములు రామలక్ష్మణా
పెద్దపులులూరెండు కాపాడితిరిగెనట రామలక్ష్మణా
ముత్యాలుఇచ్చేసూ వజ్రాలుఇచ్చెనూ రామలక్ష్మణా
విన్నారురాజులిద్దరు సన్యాసులమైతిమి కోవిలాలయో
విరాగులమైతిమి .... కోవిలాలయో
ఆరోగ్యలైతిమీ హరిదాసులైతిమీ కోవిలాలయో
.... ఒక శరంబున కూలవేసెదనె జానకీ
.... ఒనరుగదెస్తునె జానకీ
జువ్విచెట్టుకింద మనమిద్దరమ్మూను జూదమాడినచోటు జానకి
రావిచెట్టుకింద మనమిద్దరమ్మూను రహస్యములాడినచోట జానకి
మామిడిచెట్టుకింద మనమిద్దరమ్మూను మాటలాడినచోట జానకి
యేలాగునైనాను యేలుడుమోయమ్మ యేలసంశయమెవో జానకి

సీతాదేవి ఆనవాళ్లు

సురవైరినగరిలో సుదతుండగానూ । అసురులనుగోపు టభిమానమ్ముగాదూ ।
సర్వేశ్వరాదేవ విన్నపమ్మనెను । సుదతులరూపమ్ము చూసినేనెరగా ।
శ్రీకాంతరూపమ్ము మాకుయెరిగించి । అతివమెచ్చేటట్టు ఆనవాలిమ్మి ।
కన్నులనమితబాష్ప కణములొలుకగనూ । కరుణలిసుతుజూచి కాకుత్స్థుడనియె ।
ఎప్పుడూ శ్రీరామయని దలచుచుండు । మనసీతకౌనయ్యమత్స్యవల్లభుడా ।
మహిమీదమాదేవి గాంచేటితెరవు । వినవయ్యజెప్పేను శ్రీవాయుసుతుడా ।
నిజమునకువిప్పినవి నీలంపుకురులు । జడలుగట్టి కడుపెద్దవిగనుండు ।
తలఅంటుఅడకే ఆడినట్లుండు । నీలంపుతలకుంచ కలిగుండుగాని ।
పచ్చిపసుపలదకే అలదినట్లుండు । బంగారుమగువ వాయకలదెమాకాంత ।
పెట్టకసుకాటుక పెట్టినట్లుండు । దిద్దకతలకమ్ము దిద్దినట్లుండు ।
చేయికశృంగారము చేసినట్లుండు । అలదకపరిమళము లలదినట్లుండు ।
వేయకతాంబూలము వేసినట్లుండు । పగడంపుఒకచాయ కలిగుండుకాంతా ।
తొడుగులుతొడగకే తొడిగినట్లుండు । తొలకరిమెరుపువలె తావెలుగుచుండు ।
మసిపాతగట్టిన మాణిక్యమువలెను । నివురుపైగప్పినా నిప్పులాగునను ।
కసుగందియున్నట్టి కుసుమమువలెను । సీతకాలమునాటి సేతులువలెను ।
మేఘములోనున్న సూర్యునివలెను । మెరుగుజెడియున్నట్టి అద్దమ్మువలెను ।
పరమసతిప్రభావమెల్ల జెడియుండు । రాహుబట్టిన చంద్రమండలమురీతి ।
చింతచే కడు చిన్నబోయుండుదేవి । ఈవయ్యముద్రికా ఇంతిచేతికిని ।
నమ్మకముచెప్పితే నాతిజానవాలు । ఇదిఒకఆనవాలని చెప్పుహనుమా ।
మరిఒక ఆనవాలుకలదు సుమిహనుమ । మరవకజెప్పుమీ మాసీతాతోను ।
కళ్యాణమంటమ్ములలోను సీతా । వామనగుంటాలూ ఆడుచుండగను ।
సుదతిజానకిదేవి జూడదలపొచ్చి । వచ్చినరామునీజూచి యేచెలులు ।
జానకితోడనే చేడెలిట్లనిరి । రామునికన్నులే రమ్యంపుకనులు ।
శృంగారకన్నులే దీపంపుకనులు । మాణిక్యాలకన్నులే జానకిదేవి ।
సిగ్గుపడి శిరసొప్పవంచుకొనియుండే । నినుజూడవచ్చిరే రాజచంద్రూలు ।
నినుజూడవచ్చెనే నీలమేఘుండు । విన్నడగవచ్చినా కమలబాంధవులు ।

నినుజూడవచ్చినా మన్మథుడితడు । అనియిట్లుచెలికత్తె లానతియ్యగను ।
అబలజానకిదేవి తల్లికడకేగి । తమతల్లియుండేటి మందిరముకేగి ।
సిగ్గుపడి శిరసొప్పవంచుకొనియుండే । సీతామహాదేవి శ్రీ భూమిదేవి ।
సిగ్గుపడివచ్చేవు చెప్పవేనాతో । నినుజూడవచ్చేరు రామచంద్రులు ।
నిన్నడగవచ్చేరె కమలబాంధవులు । నినుజూడవచ్చినా మన్మథుండితడే ।
అనియిట్లుతమతల్లి ఆనతియ్యగను । సిగ్గుబడిశిరసొప్ప వంచుకొనియుండే ।
ఇదియొకఆనవాలని చెప్పుహనుమా । మరియొకఆనవాలు కలదునుమీ హనుమా ।
మరువకజెప్పుమా మాసీతతోను । మునిక్రతువుగాచియో మిథిలపురమందూ ।
విలువిరచిఆదేవి బెండ్లాడితయ్యా । చిలుకలువ్రాసినది చిత్రపుమేడా ।
హంసలుకేళీలు ఆడుచుండగను । నాలుగుదిక్కులా నవ్వుచిలుకలు ।
గోమేధికమ్ముగడు జాలంగవొప్పు । సువర్ణమ్మగుచును సొంపొప్పుచుండు ।
బంగారుతరికోళ్ల పట్టిమంచమ్ము । పట్టిమంచమువాల్చి పాన్పమరబెట్టే ।
ఇరుగడలతలగడలు ఇంతులూనుంచూ । నేత్రానపట్టు పచ్చడమొప్ప బరచి । -
విష్ణుకుప్రీతైన విరజాజిపువులూ । ఆమంచిపానుపున అవిచాలబరచె ।
నిశిబోయిపూసినవి నీలాంబరాలు । ఆమంచిపానుపున అవిచాలబరచె ।
తొడిమెలుదీసినవి పారిజాతములూ । అమంచిపానుపున అవిచాలబరచె ।
పసిడిపాపలుదొడిగి పరమాత్మురామూ । పట్టుపింజాపురలు పట్టుకూరాగా ।
వజ్రంపువెక్కెములు వాల్చిపట్టుగను । నగరిలోపలకొచ్చె నారాయణులు ।
పదివేల గవాక్షలనడుమ । కనకగవాక్షలై కడు వెలుగుచుండు ।
గవాక్షములలోనున్న కనకప్రతిమలను । కడుజేసిముత్యాల వీణలుమీట ।
కుచములుకదలగా కోమలాంగులు । సన్నపునడుము నసియాడగాను ।
గాజులుకంకణమ్ములు మెరయగాను । ఆడుచునందరు అప్సరస్త్రీలు ।
నీలవేణివీపునా కొప్పుజారగను । పణతిపాపిటచేరు బొట్టుతూలాడ ।
గాజులు బన్నసరములు మెరయగాను । ఆడుచునుందురు అచ్చరస్త్రీలు ,
అబుదువలుపళ్లెములు చేతబట్టుకొని । పాన్పుపుదగ్గర పాడుచుందురుగ ।
శృంగారపూజితము జూచిఆరాము । ముత్యాలచౌకట్ల చూచితాబలికె ।
ఎన్నడుయీమిథిల పట్నమంతాను । నిత్యమంచిరుగాని యెన్నడెడుగము ।
మామామజనకుల మహిమగలనగరు । ఇదిమహావైభోగ మెంతచోద్యమ్ము ।
అనియిట్లుపలుకుచు అపుడురాఘవులు । పారిజాతపుపాన్పున పవ్వళించె ।
అష్టఐశ్వర్యములజానకీదేవి । పాదాంగుష్టములు అందెలటుమోగియ । >

ధమిడిపస్సైలు మెరయభ్రాంతితోకదలె । గొజ్జంగరేకులా కొప్పుజారగను ।
పడతిపాపటచేప బొట్టుతూలాడ । గాజులుకంకణములు మెరయగాను ।
పద్మాయతాక్షులు పతినితోడితెచ్చి । వజ్రంపుగడపలా నడుమననిలిపి ।
బంగారుతలుపులకు తాళములువేసెరి । కిలకిలనవ్వుచు పణతులపుడు ।
తమమందిరములకు చనుచునేతెంచి । బంగారుతలుపులకు చేరియాసీత ।
సిగ్గుపడిశిరసొప్ప వంచుకొనియుండె । ఏకాంతమునుచోట యిందీవరాక్షి ।
చెల్లుమసిగ్గని ధన్నస్వరములకు । వేలియుంగరముదీసి ఏలావినోదా ।
ఎగరవేసిచూడుమ ఎండతిమయ్య । ముద్రికమేమిదీసి ముందరావేసి ।
పద్మాక్షితెమ్మని పలికెతిమయ్య । అనియిట్లుపలుకగా నపుడురాఘవులు ।
సీతసిరిచిత్తమునవేమనిదోచె । ఈముద్రికనురాజు చేయకుంటిపైన ।
తనకుపాతివ్రత్య లోపమనితోచె । ఈముద్రికనురాజు కిచ్చితిపైన ।
అధికంపుసిగ్గు తనకయ్యెదనన్ను । ముద్దుమాణిక్యాల ముడివిడెకొంగెను ।
ముద్దుకుచములనడుమ ముత్యాలహారములు । ధన్నస్వరములపెట్లు తొంకికాడగాను ।
గాజులుకంకణమ్ములు మెరయగానూ । ముద్దుమాణిక్యాల ముడ్డిడికొంగెను ।
అడుగడుగుననుసిగ్గు పడుకొనుచుసీత । పద్మనాభులపాన్పు దగ్గరకుజేరె ।
యిటుముఖములచేసుకొని యిందీవరాక్షి । మారుముఖముచేసుకొని మశ్శ్రీగంధి ।
చెయిచాచియివ్వగ చెయ్యిబట్టుకుంటి । శ్రీదేవినెత్తి యాతొడలపైనుంచి ।
మహాసుఖముగా నిద్రిస్తిమయ్య । ఇదియొకటిఆనవాలని చెప్పహనుమా ।
మరియొకటిఆనవాలు కలదనుమిహనుమా । మరుపకచెప్పుమా మాసీతతోను ।
ఏడునిలువులకనక మేడలలోపలను । యెప్వరుయెరుగని యేకాంతమందు ।
శ్రీదేవినెత్తియాతొడలపైనుంచి । చక్కనికురులకు జవ్వాదిఅలది ।
మెత్తనికుచములకు మృగనాభియలది । అలకములుతాజుట్టి తిలకంబుదీర్చి ।
అపుడాశృంగారం ధస్తురాలాయె । వెండియ్యరాగులా వేడినీళ్ళతోడి ।
చన్నీళ్లవేన్నీళ్లసమముగాతొలిపి । దానిపైముత్యాలముంతొప్పనుంచి ।
శ్రీరాముఖాసీత మజ్జన్నమాడె । దశదిక్కులాదీప్తి వాటిల్లగాను ।
దశరథకోడల్లు మజ్జన్నమాడె । కనకగుబ్బగొడుగులు కొంతలుబట్టగను ।
కౌసల్యకోడల్లు మజ్జన్నమాడె । శానాయగొడుగులు చేడెలుబట్టగను ।
శాంతమ్మమరదల్లు మజ్జన్నమాడె । లక్షవేలగొడుగులు రమణులుబట్ట ।
లక్ష్మణునివదెనెతా మజ్జన్నమాడె । పసిడిచెంగుల మప్పటితెచ్చి ।
పణతికెతలలొత్తుచురు పద్మముఖులంత । శృంగారమౌచున్న బంగారుచీరె ।

జానకీమహాదేవి జానొప్పగట్టె । బంగారుసువర్ణ శోభితంబయిన ।
పెద్దపూసలపేరు విరజాజిదండ । పతివ్రతకింపయిన పిల్లేళ్లబెట్టె ।
చెవులకింపయిన చెంతసరులుంచె । దండవుత్తాండాలు తరుణితాబెట్టె ।
కంఠాభరణాలు కాంతధరియించె । కస్తూరిబొట్టెట్టె కమలాయతాక్షి ।
ఒయ్యారినడకలా వయ్యారిజారగను । వారమాపులుచూస్తు వచ్చెనుసీత ।
అల్లంతట శ్రీదేవి రాకలుజూచి । గడియగర్రిక్కన బెట్టెకాకుర్చుండూను ।
తలుపుదగ్గరకొచ్చి ధవళాయతాక్షి । శ్రీరామచంద్రుడ తీయవయ్యగడియ ।
శ్రీరామచంద్రుడా శ్రితపారిజాత । ఆదినారాయణుడ తీయవయ్యగడియ ।
ముద్దుమాటలువిని మురహరి శ్రీరాము । ముదితకుతీసెను ముత్యాలగడియ ।
శ్రీదేవిని శ్రీరామ తొడలపయినుంచి । మహాసుఖమున నిద్రించితిమయ్య ।
ఇదియొకఆనవాలని చెప్పుమాహనుమా । మరియొకఆనవాలు కలదుసుమి హనుమా ।
మరువకచెప్పుమా మాసీతతోను ।
సీతయు మేమును పానుపుమీద । శ్రీదేవితో మేము కూడింటిమయ్య ।
హారములు సరములు భన్నస్వరములు । తగమెడహారమ్ము తీసెగదరాము ।
సుగంధపుష్పముల శుభగాలివిసర । శుభకోమలాంగికి కుచమధ్యమందు ।
పంతపుష్పముదీసి పరిమళములలదె । ఇదియొకఆనవాలని చెప్పుమాహనుమా ।
మరియొకఆనవాలు కలదుసుమీహనుమా । మరువకచెప్పుమా మాసీతతోను ।
అద్దమ్ములోపలా అతివతనరూపు । అందులోజూచి కురులంకించిముదువా ।
యీఅద్దములోను యీరూపులేను । యింతపక్కనిదేవి యిదియెవ్వరనుచు ।
ఆహాహా శ్రీరామా అయోధ్యేశ్వరామ । సృష్టికితప్పులుచేసి యిట్టులెరిగితివా ।
ఏకపత్నీవ్రతుడవని యిచ్చెమాతండ్రి । ఏకపత్నీత్వంబు యింపుగాతెలిసె ।
ఇట్టిమాయలసతిని పిలిపించదగునా । అవనిజకడుముగ్ధ అగుటతాదెలసి ।
లోలాక్షియెరుగదని మదిలోననవ్వె । కరస్థలముపట్టుకొని కాంతనిట్లంటి ।
పతిలేనిసతిజూచి అతివకోపిస్తివి । పతిజూచితె అలుక బానునాచెపుమీ ।
నిలువుటద్దమ్ముదెచ్చి మెరుగుతుడిపించి । మెరపువోడి ముందారావిలపే ।
ఇద్దరీరూపులు అందులోజూచి । ఇద్దరీవన్నె సౌందర్యములుజూచి ।
నరనాధవారెవరో యెరిగించుమనెను । సీతభయముబాప అతివరోవినవే ।
సీతయూరాముడూ చేరియున్నారు । ఈయింట నింకెవ్వరుండంగ గలరె ।
అతివవెరచి పాదములకుమ్రొక్కె । ఇదిఒకఆనవాలు కలదుసుమీహనుమా ।
మరియొకఆనవాలు కలదుసుమహనుమా । మరవకచెప్పుమా మాసీతతోను ।

క్రొత్తగాగట్టినా చిత్రకూటమ్మ । రత్నంపుతగుమాన మయినట్టికొలను ।
పచ్చిపసుపులందుకుని పద్మాయతాక్షి । కొళ్లనుదగ్గిరకెళ్లె గోవిందుదేవి ।
తనసీడజూచుకొని భవతాయతాక్షి । మాన్నీళ్ళచూచుకొని మల్లెశ్రీగంధీ ।
ఎప్పుడుతనతోటి కూడాడినట్టి । శ్రీపద్మగంధీతా నిట్లన్నిపలికె ।
ఇదియేమినోద్యమో యినవంశజుండా । మింటచంద్రుడువచ్చి ధరణినున్నాడు ।
తుమ్మెదలువచ్చాడు చూడరమ్మనెనూ । అనియిట్లుపలుకగా శ్రీపద్మగంధీ ।
అప్పుడుదగ్గరకువచ్చి అష్టైశ్వర్యమ్ములా । మిమ్ముమ్మరాబంపింది సీతామహాదేవి ।
ఆవియుకరాకొలికి ఆచిత్రకన్యా । ఆకలికిపయ్యారి ఆముద్దుగుమ్మ ।
మమ్మెలరాబంపె మల్లెశ్రీగంధీ । కొలువుదగ్గరలేచి గోవిందస్వామి ।
గొడుగులుపగడలూ గోరుపెక్కెములు । వజ్రంపుపెక్కెములు వాల్చిపట్టిగాను ।
కొలనుదగ్గరకువచ్చి గోవిందస్వామి । యిదియేమినోద్యమో యిక్ష్వాకుతిలకా ।
మింటచంద్రుడువచ్చి ధరణినున్నాడు । తమ్మెదలవియాడు చూడరమ్మనెను ।
మింటచంద్రుడుగాడు అతియనీమోము । తుమ్మెదలవిగావు సఖియనీకురులూ ।
అనియిట్లుపలుకగా యిందీవరాక్షి । సిగ్గుపడిశిరసొప్పు వంచుకొనియుండె ।
ఇదిఒకఆనవాలని చెప్పుహనుమా । మరియొకఆనవాలుకలదు నుమీహనుమా ।
మరువకజెప్పుమా మాసీతతోను । పాదపద్మములు వత్తుచూసీతా ।
పరమపతివ్రతా సంకేజగంధి । వికసించినాపువుల సురటిచేబట్టి ।
విజయాభవాయని వికసించివిసరా । చిట్టిచిటివజ్రాలు చిలికించినట్లు ।
సీతసిరిమేనెల్ల చెమ్మటలుబోసె । అలసితివిచాలించు అతివరోనీవు ।
మాసేవచాలించు మగువరోనీవు । చీనాంబరిమునుచున్న దుప్పటిచెంగునను ।
సీతసిరిమేనెల్ల చెమటలూడుడిచితిని । ఇదియొకఆనవాలని చెప్పుమాహనుమా ।
మరియొకఆనవాలు కలదునుమీహనుమా । మరువకజెప్పుమా మాసీతతో ।
శృంగారమౌచున్న బంగారుతూగుట । బంగారుతూగుపై హంసలాపాన్పు ।
పవళించుచుండగా పరంజ్యోతిరాము । ఆవలమొగమయి ఆదేవియుండె ।
తొందరగానేను తుమ్మెప్పుతుమ్మ । కోటంతఆయుస్సు గోవిందుకనుచు ।
బ్రహ్మంతఆయస్సు పరంజ్యోతికనెను । చిరంజీవిఅనితీసి భవిడాకుచెవిని ।
ఉంచుకునెఅదిఒక ఆనవాలనుమీ । ఇదిఒకఆనవాలని చెపుమాహనుమా ।
మరియొకఆనవాలుకలదు నుమీహనుమా । మరవకచెపుమా మాసీతతోను ।
కొత్తగాకట్టినా మేడలలోను । శ్రీరాములూ సీతమాట్లాడుచుండె ।
నాకుప్రొద్దూపోదు నళినాయతాక్షి । పోగటాలుయాడుదామని యాత్మదలచె ।

బంగారుపాచికలు పట్టుకొనివచ్చి । తిత్తికితీమంచమిది చక్కభారా ।
అష్టారదష్టోకఅది భారయనుచూ । సరియనుచద్దుగయనుచు పారీవేయుచును ।
మాటమాటకుసీత రామునోడించె । ఇంతయోడింతురా యిందీవరాక్షి ।
కలికిచిలుకలకొలికి కలహంసగమనా । సీతమీదకోపించి చెలగినేనుండి ।
పట్టుశాలూమునుకు పెట్టుకొనెనంతా । తప్పుగలదూ దేవధరణీశ్వరుడా ।
పద్మనాభుల శ్రీపాదములకుమ్రొక్కె । నవ్వుతూలేచెనే నారాయణులూ ।
ఇదిఒకఆనవాలని జెపుమాహనుమా । మరిఒకఆనవాలు కలదునుమీహనుమా ।
మరువకజెపుమా మాసీతతోను ।
అయోధ్యవిడనాడి అరణ్యమునను । అత్రిమునియాశ్రమముల కేగినానాథా ।
నాతుమనఅనుసూయ కాంచినానాథా । ఆదేవికిదేవి యిచ్చినావరము ।
బాయనీశృంగారము మాయనీకుచతా । కందనీభూషణములు కాంతతానిచ్చె ।
వరమియడము ఒకఆనవాలనుమీ । ఇదిఒకఆనవాలని జెప్పుహనుమా ।
మరిఒకఆనవాలు గలదుహనుమా । మరువకచెప్పుమీ మాసీతతోను ।
దండకారణ్యములు దవ్వునేతెంచి । మండలాపతివెడలె మహిమనొకనాడు ।
తనుగూర్చిజానకి తొడపైశిరసు । పీడుకొనినిద్రించె వినలేకవరుడు ।
పక్షిగూళ్యాతన పైబారగాను । ఆక్షణమెమేల్కాంచె అయోధ్యపతియు ।
ముగుదచింతించుటకు మెల్కాంచెపతియు । ఇంతినీవింతేల యులికిపడితివనెను ।
లోకేశ్వరావినుమి కావరఅసుర । కావనుచుఅరుచుతూ కరుణతనరూపు ।
తనరూపుపోగడుతు కావరపుఅసుర । ఉరమునకుఎగిరి యోస్తనపుందుచీరె ।
కరుణించిఒక దర్భకస్త్రమంత్రించి । శిరసుదెమ్మనిపనిచె శ్రీరాఘవులు ।
దేవలోకమ్ములే దివ్యలోకములు । అమరాదిలోకంబులపుడు తాతిరిగె ।
పద్నాల్గులోకములు పక్షితాతిరిగె । పతులులేరు తనుగావసతులులేరనుచు ।
ఎవ్వరూతనుగాయ జాలలేరంచు । శరణంబుకాచి రక్షించేటిబిరుదు ।
శరణురఘుకులతిలక శరణురాజేంద్ర । క్షణమాయజంగమ తేజుడాఅజుడా ।
తృణముగరుచుకువచ్చి రఘుపతికిమ్రొక్కె । పూరిగరచుకువచ్చి పుడమిపతిజూచె ।
పాలించిఒకతృణము వాణ్నిగారించె । ముందుమీదేవిని ముట్టినాతప్పు ।
కాకాసురునికన్ను దండుగాగొనెను । రూఢమైయానవాలిదియని పలికె ।
చెవులోనుజెప్పుమనిరి శ్రీరాఘవులు । ఇదియొకఆనవాలని చెపుమాహనుమా ।
మరిఒకఆనవాలు కలదునుమీహనుమా । మరువకజెపుమా మాసీతతోను ।
అభినరత్నములు తాపించినారు । ఆమంచివన్నెలా మహిమగలది ।

పచ్చనరత్నము తాపించినారు । భాస్కరతేజులు విరచించినారు ।
అనేకరత్నములు స్థాపించినారు । ఆమంచిరత్నముల మహిమగలగుంది ।
తమతల్లిచంద్రులూ ప్రసాదమునుచు । అతిశీఘ్రముగాను పోయిరావయ్య ।
శ్రీరామలక్ష్మణులు యిచ్చినముద్రికా । సీతమ్మయిదిగోను అందుకోవమ్మ ।
మాణిక్యముతనకొంగు మాణిక్యములువిప్పి । మారుజాబులుయిచ్చె మగువసీతమ్మా ॥
శ్రీరామానేగను గొంటిపై దేహిని । బలువై నామూలా పంజరమునకుమ ।
చిక్కి అలసినరాజ హంసపలెనున్న । వై దేహినిగనుగొంటి శ్రీరామనేను ।
నారీమణినన్ను నమ్మకయుండును । మీరానతిచ్చినా మేరాలువినిపిస్తే ।
కూరిమితోవినెను ఆరామలక్ష్మణు । లేతీరువారనెను తానువర్ణిస్తే ।
ధారుణిపై వాలెను ధరణిజతాను ।
సంతతమటువంటి పతిగల్గగానే । సద్గతిజెందునేనెంతొా కర్మురాలా ।
ననుచుమితియేలేని వెతజెందెసీత । కన్నులకద్దిపయ్యాద వెతదీర్చుకొని ।
ప్రతియానవాలిచ్చె మగువసీతమ్మ ॥

సీత చెఱ

నిన్నునేచెఱగొన్న వార్తలువిన్న । సమ్మతిగ జనకులకు సంతోషమనెను ।
ఈవార్తనాతండ్రి జనకుడేవిన్న । తలలుకొట్టించుమని చాటించునన్న ।
అన్నఅన్ననియేవు ఆత్రపడుమాను । నీమీదిమోహమున నినుదెస్తిచెఱలు ।
ఒకరిభామనునీవు ఒనగోరితెస్తే । గొట్టవలెనీగొంతు కోసురాయముడు ।
యముడుయముడనుచు నీవేలవెరపించేవు । యముడుమాలంకలో చెఱలవున్నాడు ।
ఇటువంటిదెబ్బలన్ని విరచి తునకలుచెయ్య । చక్రధరుడొచ్చేను క్షణముతాళన్న ।
ఏవేటమాసినా ఏలచింతించేవు । సీతరోమాలంక యేలిస్తునిన్ను ।
అన్నరోమేలంక యేలమాకేటికి । మక్కువతోమాపదిన మండోదరేలు ।
కలకలమాటాడి కనులెత్తిచూడవే । సకలాభరణమ్ములూ సొమ్ములిచ్చేను ।
నారచీరలుగట్టి వనముసొమ్ములుచేసి । రాములేనాసొమ్ము ఎల్లకాలమ్ము ।
వచ్చినదానవు వనములోనిలిచితివి । చనవునామాలంక చొచ్చిరావేమి ।
వచ్చేనుశ్రీరాము చొచ్చేనులంక । పదితలలునరకంగ అపుడుచూసేము ।
వెరపకానాతోను ఇట్లుమాట్లాడ । దిక్కెవ్వరేనీకు ఈవనములోను ।
దిక్కుమారాములు జగదీశ్వరులువచ్చు । ఘన్నునిమిషముగాను గడుచునోయన్న ।
లక్షకోమాళ్ళు మరి లక్షపైమనములు । నాకంటెనీవిభుడు బలముగలవాడ ।
ఇట్టిసహవాసమ్ము ఎట్లువిడవాసేవు । పగయేలరామునికి తపసంటెచాలు ।
చెఱపోయునదాన్ని చెయిబట్టునావాడు । రాముదెదురుగనిలచి రణమందు యుద్ధమున ।
ఓడించిరాముణ్ణి తెస్తినీకిచెఱలు । దొంగకుక్కావలె చొచ్చితెచ్చితివి ।
అగ్నిమీదనుఈగలు వాలునాయన్న । చీంబోతువెన్నయిన ఏనుగతొ సరియౌన ।
కుక్కలెన్నయినాను కరచునాసింహము । సింహముపిల్లలు కొంగకలుసౌన ।
పట్టిపారదోలి విసరునోయన్న । ఘళ్లనిమిషముగాను గడచూనోయన్న ।
నీరూపుచూచితే నేనిల్వజాలను । పొందకాఓఘుడియ పోనివ్వననెను ।
ఆదినారాయణుడాలోకరక్షకుడా । ఇటువంటి దుర్మార్గునెట్లుమరచితివి ।
పగవానిసాధించి పదితలలుఖండించి । పట్టాభిరామననుతోడ్కుపోరాద ।
తనచెడ్డపట్టున్ననోము ఫలమిట్లుండె । ఇహమైనదయవచ్చి తోడ్కుపోరాద ।

(కిటతకిట, కిటతకిట, కిటతకిట, కిటతకిట,)

ఇకరాముజా కనుల చూసేననే.... - నీచెరలోనుంచి వెళ్లేన....,
నన్నూపెండ్లాడిన రాముడునా .... - జాడాతెలియాకున్నాడూ
ఎన్నాడుకన్నూల ఎడబాసుండాలేదు - నన్నూఎడబాసి పదినెలలుఆయెను ॥ ఇక ॥
కనకంపుఆమాయ మృగమునూ - దానిపట్టితెమ్మంటిని భర్తనూ
ఆవేశమృగముతోస్వామి వెళ్లినవెనుక - ఆవేదనొందితిని అపుడంతాతెలియక ॥ ఇక ॥
నాముద్దుమరది లక్ష్మణానేను - తామసమాడితి సద్గుణా
ఆవేశమృగముతోస్వామి వెళ్లినవెనుక - ఆవేదనొందితిని అపుడంతాతెలియక ॥ ఇక ॥
అరాఘవుడేను బాసితీనిద్ర - హారాముకన్నులరోసితీ
కోరనుదేసినా పురుషునిఎపుడుశ్శ్రం - గారమైనకళ్లచూసినట్టేదాను
కారుణ్యమైనవారెవ్వరూ - శ్రీరాముణ్ణీతెచ్చీచూపరు
ఈరాక్షసుడునన్ను ఇందుతెచ్చినవార్త - వారితో తెల్పేటి వారెవ్వరున్నారు ॥ ఇక ॥
భూమిధరించిన రాములాధర్మ - పూజితునైన శ్రీరాములు
నానోముఫలమూలిదేరు నెన్నటికైన - భానువంశజులు పైనమైనారేమొ ॥ ఇక ॥
అనియిట్లుసీతమ్మ విలపింపగానపుడు - హనుమంతుడేతెంచె అపనములోకి
ఏలమ్మసీతమ్మనేను రాములబంటు - నమ్మనాపేరు హనుమంతుడమ్మ
భద్రాద్రిపురమునేజానకీ - రామ - భద్రూలెనన్నంపెజానకీ
ముద్రికగొనితెస్తిజానకీ - సా - ముద్రాముదాటీతిజానకీ
ఏమోయిహనుమంతవస్తివి - మాట - ఏమిఆనవాళ్లుతెస్తివి
ముద్దుటుంగారాముతెచ్చావా - మా - ముద్దులరఘురాముచేతీదీ
శిరసూమాణిక్యాముతెచ్చావా - మా - శ్రీరామచంద్రూలశిరసుదీ
రాములులెస్సగాఉన్నారా - మరది - లక్ష్మణువద్దనున్నారా
నాచెరవిడిపించనున్నారా - తామ - వచ్చేర అయోధ్యరాములూ
ఆరునెలలూఎడ బాసుంటినే - మా - అయోధ్యరాములచూతూనా
పదినెలలూఎడబాసుంటినే - మా - బంగారుమరదినిచూతూనా
కైకమ్మమమ్మింతచేసెగా - నాడు - కర్మఫలమిట్లుండెగా
దేవేంద్రరథమెక్కగానూ - మమ్మ - దేవతలిట్లులచేసిరీ
ఇట్టిఅడవులలోకిహనుమంతా - మీరు - ఎట్లువస్తిరయ్య హనుమంతా
కారడవిలోపల హనుమంతా - ఒక్క - పర్ణశాలకలదు హనుమంతా
పతినివేడితినయ్య హనుమంతా - విల్లు - బట్టుడకదిలేను హనుమంతా

సృష్టంతఏలేటిస్వామి - ఇంత - చింతింపదగదమ్మ జానకీ
కరవునాళ్లనునీవు ఉంటివీ - నీదు - లీడేరులేవమ్మ
అశోకవృక్షముకిందనూ - నే -నతిసొక్కూచున్నాను రమ్మాను
సీతాయనిపేరపిలుసూనా - మా - శ్రీరామునీ మరలచూతూనా
వైదేహియని పేరపిలుచూనా - మా - వైకుంఠవాసుని చూతునా
ళంగారువీధినిరాగానూ - మా - బంగారుమరదీని చూతునా
కైకమ్మమమ్మింత చేసెగా - మాదు - కారణమిట్లాఉండెగా
మారుజాబులుతిప్పి యిచ్చెను - రావణు - రాముడుయుద్ధమ్మూ చేసెను
రావణునిపదితలలు త్రుంచెను - పుష్ప - వర్షములప్పుడు కురిసెను
పట్టమువారంత చూడగ - వారు - పట్టపేనుగునెక్కి వెళ్లిరి
వసిష్టమహామునులు వచ్చిరీ - అప్పుడు - వైదేహిపట్టము కట్టిరి

సీత ముద్రికలు

౧

(తకిట తకిట తకిట । తకిట తకిట తకిట)
వనమునకనకాంగీ । వైరిబాధలకు కుంగీ ।
మనసునతలపోసీ । హాపతీయనుచుసొలసి ।
శ్రీరామ రామయంచూ । చింతచేపలవరించీ ।
ధరణిజనగతోనూ । తల్లడము పొందగానూ ।
శ్రీమూర్తి రఘురామ చంద్రులా । ముద్రికను చెయిబూనీ ।
(కిటతకకిట, కిటతకకిట, కిటతకకిట, కిటతకకిట)
వేమారుతాత్మజు డబ్ధినీ । కాలవవలె దాటీ ।
భీమరావణు రాజధానిని । చొచ్చి వీధివీధిలో ।
వేమారు శ్రీరాముపత్నినీ । వెతకుచు రాగానె ।
కనుగొనె ఉద్యానవనములో । మారుతినందనుడూ ।

౨

ఒణుకుచు మనసీతా । ఉండగా లోకమాతా ।
అడలచు తలపూచీ । ఆమె శోకంబుచూచీ ।
చివురులు పొలుపొందూ । శింశుపావృక్ష మందూ ।
పవనసుతుడు దాగె । బాష్పముల్ కనులదోగె ।
ఆరామ సీతనెలకొని । పాపిష్ఠి రావణుని ।
పేరెత్తి శోకింపగాకను । గొనిముద్రికను బూని ।
మారుతి పడవేసెదాని । నిచూచి పరమపావని ।
శ్రీరామ నామాంగుళమని । మూర్ఛిలి లేచె జనని ।
పలికె ముద్రిక జూచిజానకి ॥

౩

అరుదుగ మిముజూడ । అద్భుతంబాయె నేడు ।
సుదినముకద నేడు । చూచినానమ్మ నేడు ।
తనపతి పంపినారా । నీవె తావచ్చినావా ।

తెలుపుమతని ప్రేమ । విచిత్ర మేమందునమ్మ ।
పలికెముద్రికజూచి జానకి ॥
జనకునిపంతమీడేరెనె । రామచంద్రుడుతాను ।
దనరుసింహం పలెలేచనె । బాలచంద్ర భూషణుని ।
ధనువెత్తి పెళపెళవిరిచెనె । మీనలగ్నమందు ।
నెనయగ తనపొట్టుకట్టెనె । తన్నొంటి జేసెనె ।
వినవెముద్రిక నాటివింతలు ॥

౪

తనపతి వినయమునా । తండ్రి వాక్యమ్ముపూని ।
తాపసుల మహిమ । దండకారణ్యసీమ ।
అలసి తిరిగెవాలా । ఆడనే పర్ణశాలా ।
ఉచితముగ నొకటివేసి । ఉంటిమేమార్తివాసి ।
వినవేపాచికలాడు చుంటిమి । పర్ణశాలా వాకిటను ।
కనకమృగము కనుగొంటిని । నామనసు గుర్తెరిగి ।
చనెనేరాముడు దానివెంటను । దానవుడనితెలసి ।
దనరుబాణము సంధించెనె । నూటిగావేసెనె ।
వినవెముద్రిక నాటివింతలు ॥

౫

తనపతిశరమేయా । తాకేదద్దరిల్లిమాయా ।
హరిణముధాత్రీజ । హాసుమిత్రాతనూజ
అనిమొరలిడనమ్మా । అద్భుతంబాయెనమ్మ ।
ఆయార్తరవమూనేవింటిని । విన్నంతమూర్ఛిల్లి ।
ఆయానె మైమరచియుంటిని । నాబుద్ధికెమోసము ।
ఆయెనె మదియెంచుకొంటిని । నామరదిలక్ష్మణుని ।
ఛాయాకు అంపుపొమ్మంటిని । పొరాకుచేసెను ।
వినవే ముద్రిక నాటివింతలు ॥
రఘుపతికనుజాతా । లక్ష్మణా యిట్టికూతా ।
వినియటు జనవేమి । వేగ రాడాయెస్వామి ।
తన్నువలచినావో । తన్నుకాంక్షించినావో ।
అనిపలికితినేనూ । ఎంతపాపిష్టినైతి ।

నామాటవిని భ్రమియించెనే । నామరది లక్ష్మణుడు ।
రామానామము స్మరియించెనే । వెంబడిని చనెనె ।
విసవె ముద్రిక నాటివింతలు ॥

౬

రయమున చెలరేగీ । రాక్షసుండిందుడాగి ।
పలపున తన్నుగోరీ । వచ్చెసన్యాసిదారి ।
అడిగెను తన్నుభిక్ష । అక్కటాలేదురక్ష ।
తరిమితిచేజేతా । తప్పునాబ్రహ్మరాతా ।
దనుజదానునవుడిందు వచ్చెనె । జవ్వనురాలవౌంటి ।
నిలుతువాఅని పలుకరించెనె । లోకములోలేని ।
కటపమంత్రములుచ్చరించెనె । నానిజరూపుజూచి ।
బెంబడినన్నాదరించనె । తనరథమూపైతన్నూ ।
బలిమిచేకొని తన్నూపుంచెనె । భయమందూచుచనెనె ।
వినవె ముద్రిక నాటివింతలు ॥

౭

ఉడియకదివిజారీ । ధర్మమార్గంబుమీరి ।
నసుచెలిగొనిపోగా । నాయమా నీకుదాగ ।
విసరవిరులనోమా । కాచిరక్షించురామా ।
అనిపలికితిచాలా । అశ్రుపుల్ కనులరాల ।
నామొరాల పుడాలకించెనె । జటాయువుతాను ।
భీమరూపమున గద్దించెనె । రాముని సతిననుచు ।
తనమీద అభిమానముంచెనె । వానిచేతిధనుసు ।
వేమారుముక్కున తుంచెనె । వానిచేత బడెనె ।
వినవే ముద్రిక నాటివింతలు ॥

౮

కటకటా దయలేకా । కష్టురాలైన కైకా ।
రఘుపతి వనికంపీ । రాజ వంశంబుముంచీ ।
తరుణికిపుడు చెల్లె । దానిసంకల్ప మెల్ల ।
అనిపలికితి చాలా । అశ్రువుల్ కనులరాల ।
దనుజాదానవుడిందు తెచ్చెనె । కావలి పెట్టితన్నూ ।

వనపాదపము కిందావుంచెనె । రాక్షసుల నంపించి ।
దినదినమూ బెదరించెనె । యేమని తాళుదునె ।
విననె ముద్రికనాటి వింతలు ॥

౯

వినయముతనుబూనీ । వేడుకున్నాను గానీ ।
తొడరిబల్కు వేమీ । తొల్లినాకర్మమేమీ ।
చెలువుడు ఇటలేడో । చెంతనే దాగినాడో ।
కదలి తెల్పవమ్మా । కాంక్షలీదేర్ప వమ్మా ।
ఈరీతి సీతశోకింపుచు । రావణబాధలన్నీ ।
తనమదినెంచి శోకింపుచు । ఉన్నది చూచియెల్ల ।
మారుతివిభు శుభామెంచూచు । మారుపలికె సీతకుమెల్ల ।

౧౦

శుభము కలిగెనమ్మా । శోకమింకేలనమ్మా ।
నీపతికి హితుడనమ్మా । బంటునై యుందునమ్మా ।
కపివరులు భజియింపా । కాంతుడు నన్నుపంపా ।
వచ్చితిని నిజముగానా । తల్లి నీకన్నులాన ।
అనినా మారుతిశుభవాక్యము । జానకివిని పలికె ।
వనచరనీమాట నిక్కమ । అయినను ఇనుమంత ।
తీరనామనసు సందేహము । తెలుపతని చిన్నె ।
అనినపొంగుచు కపిసింహము । వైదేహికిట్లనెను ।

౧౧

జనకజసుకుమారి । స్వామిచంద్రూల మీరి ।
తెలిపెదను తనప్రభులా । దేవినేనెంతవాడ ।
నిజమునిఖిలమాతా । నీకటాక్షంబుచేతా ।
అజానుబాహుడురాముడు । పంచాననవిక్రముడు ।
రాజీవాక్షుడు సత్యసంధుడు । నీలాంబుధివర్ణం ।
ఆజన్మపరిశుద్ధు డనఘుడు । అతని తమ్ముడైన ।
తేజోమయుడు హేమవర్ణుడు । వర్ణింపనాతరమా ।
ఆజాను బాహుడు రాముడు ॥

౧౨

దిగులుపడి ఇటుచాలా । దీనురాలైన వేళా ।
నిలువున నినుగంటి । నేడుసౌఖ్యంబు వింటి ।
వెలయునసురుల వల్ల । నేపడేబాధలెల్లా ।
వినుముసుజనగేయ । వీరమాహాంజనేయ ।
పులులలో మెలగుధేను । వటునేరాక్షసులలో ।
తలపోయుచుందురా నావలె । పాలకురాలుకలదా ।
తనపతితో పూసగుచ్చిన రీతిమాయతి వినుయతివలె ।

౧౩

వాడునన్నిందు తెచ్చి । నెలవౌక పదిఆయె ।
నిత్యదుఃఖమ్ములాయె । రామపతిని బాసి ।
తాళలేనింతగాసి । తాళలేనింకదాస ।
శిరోమణి మణికొమ్మా । మారుతీ వేగలెమ్మా ।
హనుమంత నేనున్నచందాము । తప్పకపతితోను ।
నెనరుకలుగ వినిపించుమ । నామరది లక్ష్మణుతో ।
తనధిగామనవి విన్నవించుమ । తన్నుతిట్టినఫలము ।
అనుభవించితినని తెల్పుమ । సుగ్రీవాదులతో ।
మనసురంజిల మాటలాడుమ । గ్రక్కునపోయిరమ్మా ।
పతితోనావెత లెల్ల దెల్పుమి ।

౧౪

ఇహఒకనెలసుమ్మా । ఇచ్చెసుమ్మా ।
అనిపల్కెనుభామా । అర్కవంశాబ్ధిసోమ ।
పతియిటురాకున్నా । ప్రాణసందేహమన్నా ।
అనిపల్కెనుభామా । అర్కవంశాబ్ధిసోమ ।
అనినమారుతిశుభవాక్యము । వైదేహికిట్లనెను ।
"ఓయమ్మానీకేలె క్లేశము । వానరదళములతో ।
నీఆత్మవిభుదెస్తు నిక్కము । పూరికెపోతె ।
పతికినాయెడపుట్టు సందేహము । సంశయమేలేనమ్మా ।
జానకీ నీశిరోరత్నము । ఇమ్మని అదిగొని ।

౧౫

అదిజననికి మ్రొక్కి । ఆమెసన్నిధివీడి ।
తరువుల పడగొట్టి । దానవశ్రేణిగొట్టి ।
లఘువునచాలదాటి । లంకభస్మంబుచేసి ।
పతిపదమునవాలి । పల్కెనాదాసమౌళి ।
కనుగొంటి దేవవై దేహిని । సాత్త్వికశిరోమణిని ।
వనమందు దినములగడపుచు । దేవరచరణముల ।
మనసులోధ్యానముచేయుచు । ఉన్నదిలంకలోన ।
శ్రీరామయేమని తెల్పుదు ।
"ఇహాఒకనెలసుమ్తా । ఇచ్చెసుమ్తా ।
అనిపల్కెను భామా । అర్కవంశాబ్ధిసోమ"
అనియిచ్చె పతికిశిరోమణి । మీచేతికిమ్మని ।
నాచేతికిచ్చెశిరోమణి । స్వామిచేకొమ్మదాని ।
అనుచును పతికిచ్చెశిరోమణి ॥

౧౬

అవనిజపతిజూచి । అంతమూర్ఛిల్లిలేచి ।
పలువరసకడుమెరసీ । పల్కెసౌమిత్రిచూసీ ।
ఏమిచేయుదునికలక్ష్మణా । ఏదిక్కుచూచినను ।
భూమిజనుకానలక్ష్మణా । ననునమ్మినావెంట ।
వామలోచన వచ్చెలక్ష్మణా । రాక్షసుడుగొంపోయె ।

౧౭

గుణవతితోడనాడు । కూడివుండేటినేను ।
తపసిని కానునేడు । రమ్మడా యాదుకొమ్మ ।
ఇపుడు తపసినైతి । నేనధీరుండనైతి ।
గుణవతి ముఖముబాసి । ఓర్వలేనింత గాసి ।
ఎన్నడు సీతనుచూతును । వియోగవేదనల ।
నేనెటు ఈరీతినుందును । లోకకంటకు రావణు ।
ఎన్నడు నేసంహరింతును । భామ ప్రియవచన ।
మెన్నడునాచెవుల విందును । సౌమిత్రిదెల్పుమా ।
ఏమిసేయుదునింక లక్ష్మణా ॥

అనుచుశోకింపుచు రాముడు । సుగ్రీవునిజూచె ।
"జననాధవినుదశకంఠుని । రేపెసంహరించి ।
తోడితెత్తువువై దేహిని । సంశయమేల ।
కూడియుందురువై దేహిని ॥

౧౫

అనవిని ఒకసారి । అంతకోదండధారి ।
"తపనతనయయింకా । తామసంబేలలంకా ।
పురమున విడియింపా । పూనిసైన్యంబునింపా ।
అని శత్రువులచంపా । ఆశ్రియశ్రేణిపెంపా"
చనిరినానరయోధులప్పుడు । జాంబవంతుడునీలుడు ।
పవనసూనుడు సుగ్రీవుడు । సుషేణుడుకూడి ।
చెంతనుచేరి కొలువా । అనుజతో శ్రీరాముడూ ।
ప్రభువటువసియించె । భాస్కరుడస్తమించె ।
రావణాధముడంతా । రామవృత్తాంతమంతా ।
వినిపరుగునలేచి । విస్తరించంగ జూచి ।
పతికి ధనణిజనిచ్చి । ప్రాణముల్ కాచుకొమ్మా ।
అనివిభీషణుడు ఆడిన । మాటలు వినినపుడే ।
దనుజనాయకుడు కోపంబున । తమ్ముని తన్నెనంత ।
వినువీధికెగసి కోపంబున । శరణుశరణు రామ ।
సకలలోకాధి రామా । సదయ నభయమిమ్మా ।
స్వామినన్నాదు కొమ్మా । దశముఖు ననుజుడ ।
దీనుడనై వచ్చినాను । ప్రణతిగైకొమ్మా ।
అనుచు విభీషణుడాడిన । మాటలవిని నపుడె ।
చనివేగవాని వృత్తాంతము । తెలిసితోడి తెమ్మా ।

౧౬

అనిరఘుపతి పల్కా । "అగ్రజుండెంచె దారి ।
దనుజులుఒక మాయ । దారులై వత్తురయ్యా ।
పదరు రిపులనోమ । పాటిగాదయ్య రామ ।
తెలిపితి కొకకొంతా । దేవయాలింపు మంత ।
అనుచు సుగ్రీవుడాడిన । మాటలు వినినపుడె ।

విను శిబితనమీది మాంసము । పక్షికోసము ఇచ్చె ।
తనవంశరాజుల కుచితము । శరణాగతపాలనము ।
మనసిచ్చి నేనిస్తునభయము ॥

౨౦

అనిరఘుపతి పల్క । అదైత్యునిని తెచ్చి ।
పతిపదమున చేర్చి । భానుసూనుండు మెచ్చె ।
'దనుజ వెరువకింకా । తామసంబేల లంకా ।
పతివి ఆయితివి సుమ్మా । పట్టభద్రుండలెమ్మా ।
అనిన రామాజ్ఞను నీలుడు । సేతువుకట్టి రంతా ।
వింతగచూచె శ్రీరాముడు । ముట్టడి వేసిరంతా ।
రావణాదులు । భయమందగా ।
రవిదశముఖుడంతా । రామువృత్తాంతమంతా ।
వినిపరుగునలేచి । ఉగ్రకోపంబుతోను ।
తనసారధినిపిలిచి । యుద్ధసన్నద్ధుడయ్యె ।
కనకపు రథమెక్కి । కదలి శ్రీరాముచూడ ।
సతిసుత హితులతోను । సాధారణశ్రేణితోను ।
రవిదశముఖుద్రుంచె । రాఘవుడుజయించె ।
పుడమిసుతను గూడి । పుష్పకం దెక్కి అయోధ్యా ।
పురమునకేతెంచి । భూమినత్కీర్తినొందె ।
ముదముమీరగసీతా । ముద్రికా దరిశనంబు ।
పరగచదువుకొన్నా । భక్తిమైకొంతవిన్నా ।
రఘుపతికరుణించు । రాజ్యభోగములిచ్చు
ధనముతనయులనిచ్చు । ధాన్యభోగంబులిచ్చు ।

లంకా యాగము

శ్రీరామ రఘుపతి సీత బిలిపించుకొని కోరివేగముసమపగా
తల్లిని పిలుచుకొని తమ్ముణ్ణిబిలుచుకొని తాను యిట్లనిపలికెను
అమ్మ మన బ్రతుకులు అడవిలో తపసుగా ఆరాము విన్నవించే
పదునాలుగుయేండ్లు తమ్ముణ్ణితోగూడి తగ వత్తుమని బలికెనూ
అన్న నిన్నెడబాసి అరక్షణము తాను మీవెంట వత్తుననెను
కుంటివాడో మగడు గ్రుడ్డివాడో భర్త కుష్టుడయిననుగానీ
పతినివిడచి తల్లిసుతుల వెంటవస్తే లోకు లేమందురమ్మా
లోకదూషణనీవు చాలపొందేవుతల్లి తగదుయిట్లని పలికెను
ముందుగా శ్రీరాము వెనుకను లక్ష్మణుడు వనములకును పయనమైరి
తనవెనుక తమ్మణ్ణి తాతిరిగిచూచి యో తమ్ముడా యని పిలిచెను
ఒప్పుగా మీతల్లి సుమిత్రతో బోయి ఒకమారు జెప్పిరమ్మా
అప్పుడు లక్ష్మన్న అతివేగిరమ్ముగనా తల్లినగరికి వచ్చెను
ఒప్పుగా సుమిత్ర వొప్పుతేకులమీద కొలువుదీరుండగాను
మాయన్నమావదినె పదునాలుగుయేండ్లు వనము ప్రవేశమమ్మా
వారివెంటా నేను తల్లి వెళ్ళుతాను దీవెనలు యివ్వవమ్మా
శ్రీరాములు తండ్రిగా సీతమ్మతల్లిగా భావించుకొనుమయ్యా
ప్రొద్దుప్రొద్దునలేచి వదినె పాదమ్ములకు దండములునా బెట్టుమీ
తోటలపండ్లన్ని దొన్నెల బెట్టుకొని మీదుగా దెచ్చియిమ్మా
పదునాలుగేండ్లు తల్లిపోయినమీరు కలయరమ్మనిపలికెను
దీవెనలు అందుకొని అప్పుడు లక్ష్మన్న అతివేగిరము వెడలెను
ముందరా శ్రీరాము వెనుక లక్ష్మణుడు వనములకు పైనమయిరి
తనవెనుక తమ్ముణ్ణి తాతిరిగిచూచి యో తమ్ముడా యని పిలిచెను
ఒప్పుగా నీభార్య ఊర్మిళాతోబోయి వొకమాట చెప్పిరమ్మా
అప్పుడు లక్ష్మన్న అతివేగిరమ్ముగనా యతివనగిరికి వచ్చెను
ఒప్పుగా ఊర్మిళా జాలారిసంటలో జలకమ్ములాడుచువుండు
పతినిజూచి తాను యెదురువచ్చి ముందరా నిలుచుండెను

పెద్దదానవునీవు బుద్ధిశాలివి గనుక యింతిరో వినుమనెను
మాయన్నమావదినె పదునాలుగుయేండ్లు వనప్రవేశమనెను
వారివెంటా నేను కొలువపోతాను వనితరో వినుమానెను
మిమ్ముబాసీనేను యెట్లు తాళుదును మీ వెంట వత్తునసెను
నిలువవుప్రాణాలు నిజముసుమ్మి నామాటనమ్ముము ముమ్మాటికీ
బావనడిచిన మార్గాన నడవరాదందురూ యేలాగువేగింతును
బావమాటధ్వని భూమిపైవినరాదు యేరాగువేగింతునూ
కాంతరో నీవింతశోకింపనేటికే నాదు వెళ్ళక తీరదూ
పచ్చనిపోకలూ పండ్లు తెల్లాకులూ గావించునా సున్నమూ
పట్టుమని ఊర్మిళా దోసిటబోసెను పిడుగిరులేవ్రాసెనూ
అప్పుడులక్ష్మన్న అతివనుజూచితా అన్నవద్దకువెళ్లెనూ
అప్పుడు ఊర్మిళావారు వచ్చినదాక నొకవ్రతము పట్టుండెను
నిద్రాహారముమాని పొన్నున ఆదేవిపవళించి తానుండెను
వీపునా నెమలిపురి కనుపులే మొలచెను నెత్తివెదురుకొమ్మలు
గడ్డాన గేదంగిగూళ్ళను బెట్టుచును చంకవెదురూ జోడెలూ
గుండెలమీదనే గూళ్ళను బెట్టుచును వొడలెల్ల పుట్టబెట్టె
అంతట పూర్మిళ వారువచ్చినదాక నొకమ్రానుయై యుండెను
అప్పుడు లక్ష్మన్న అతివేగిరమ్మునా అన్నదగ్గిరకొచ్చెను
ముందర శ్రీరాము వెనుకను లక్ష్మన్న వనములకు పయనమైరి
తన వెనుక తమ్ముని తాతిరిగిజూచి యోతమ్ముడా యని పిలచెను
ఒప్పుగా మీవదినె జానకిదగ్గర నొకమాట జెప్పిరమ్మా
అన్నరో వోయన్న శ్రీరామచంద్రుడ నామనవి వినుముదేవ
ఆడవాండ్లడవులకు తోడుకబోయేది నీతిగాదని పలికెను
ఆడవారడవులలో కాళ్ళసంకెళ్ళుగా వద్దోయి రాఘవన్నా
ఆపలుకులూ విని రాముడతివేగమున అతివనగరికి వచ్చెను
చిలుకలు కోవిలా వలపులుమీరగా బాయపప్పులు మేపుచూ
ఆచిలుకలాకోవిళ్ళ నటుపారవేసెను తనపతికి నెదురువచ్చె
పెద్దదానవునీవు బుద్ధిశాలివి యింతిరో వినుమానెను
వొనరగా మీయత్తమామలను పోషించి అయోధ్యనుండమానే
మానుపారినతీగె మానుదప్పినవెనుక మటియెట్లు నిల్వగలమా

చమురులేనిదివ్వె యెంతకాలముదాక వెలిగేది యనిపలికెనూ
భరతశత్రుఘ్నులు రాజ్యములేలగా తొత్తువలె వేసివొండి
ఆపలుకులావిని రాముడతివేగముగ వనములకు పయనమాయె
వెనుకనూ లక్ష్మన్న నడుమజానకిదేవి వనములకు పయనమైరి
తనవెనుక తమ్ముని తాతిరిగిచూచెను తమ్ముడా యని పిలిచెను
పులులు యెలుగులు గలవు గండభేరుండాలు పక్షులే గలవురన్నా
ఆకళ్ళగొని ఓను అన్నము లడిగితే యెక్కడ దెత్తురన్నా
పండ్లునూ ఫలములు దండిగా కలిగించు దేవుడూ అన్న మనకూ
పట్టుచీరెలు మీరు కోరితే తమ్ముడా నెక్కడ దెత్తుననెను
పట్టుచీరెలు మనకు యేలనో వోయన్న నారచీరా లుండగా
పట్టెమంచము పరుపు కోరితే తమ్ముడా యెక్కడా దెత్తుననె
పువ్వులాకన్నను పూరిపానుపు గలవు వోయన్న పగవనేల
కటకటాతమ్ముడా కారణమ్మున ఫలముకట్ట యిట్లా నించెను
చెట్లకాయలు తిని దొన్నెనీళ్ళుత్రాగి మనము తపసుల మయితిమీ
మాణిక్యమోయన్న మనిపాతగట్టినా మనరూపు దరుగదన్నా
కొండలకు నరిగినా మండలములవాచు పర్వతమ్ములు దాటిరీ
చీమలుదూరని చిట్టడవి దాటిరీ కాకులయినా పారవూ
కాకులుపారని కారడవి క్రిందను పర్ణ శాలను దీర్చికీ
ఓయికనారాయణమ్మ చిలికి పొదలనడుమ అలికెరి పొదలనడుమా
గుజ్జుమామిళ్లను ఘూసుతల వెలుగులూ గున్న చింతల నీడలు
పచ్చాకుమామిళ్ళ పండుజలవెలుగులూ యేపయిన హెచ్చు వనమూ
పట్టివేళ్ళాతోను వానపూలవారు ముత్యాల ముంజూరులూ
నవరత్నజంబులూ ముత్యమ్ములతోను పర్ణశాలా దీర్చిరి
యెందాక శ్రీరామ వొంటిగా నుండును చెలికత్తెలా దెమ్మనెను
ఆదికాలమునాడు అదినీకుజెప్పనా అయోధ్యయేనా యిది
కారడవిలోన చెలికత్తెలా దెమ్మంటే నెక్కడదెత్తుననెను
చెలికత్తెలమీరు తేలేకపోతేను మాతండ్రి సముద్రు డున్నాడనెను
చిన్ననాడాడినా పగడశాలున్నవని తెప్పించుమని పలికెను
కాకులపిలిపించి కమ్మలూ వ్రాయించి కాకికాలా గట్టెను
యెగసెనే యాకాకి యేడుయోజనాలు చెరువుగట్టున వ్రాలెను

కావుకావుమని కావనీ కూసెనూ కాకిగర్జనచేసెనూ
కాకిగర్జనవిని గడగడవణకుచు సముద్రుండు యెదురువచ్చె
పర్ణ శాలలోను సీతతో రాముడు నిద్రలేకా యుండేను
కాలున గట్టేను కమ్మపత్రికజూడు పగడశాల తేవయా
అప్పుడు సముద్రుడు పగడశాలదెచ్చి కాకి కాలికిగట్టెగా
ఎగసెనే యాకాకి యేడుయోజనాల్ పొడవు పర్ణశాలకు వ్రాలెనూ
పతియును సతియును యిరువురు నొక్కటయి పగడశాలందుకొనిరి
నిలుచున్న చోటికి కూర్చున్న చోటికి నీవుండుమని పలికిరి
పండ్లును ఫలములు దెచ్చుచు లక్ష్మణుడు పదిలాన యిచ్చుచుండు
ఇద్దరిలో నొకరయిన పొమ్మని పాకపండు చేతిలో పెట్టరయిరి
పులుగుపులుగునుజూచి ముఖములా జూచెను తల్లెనే లకుమన్న
ఆకాశవీధులా గాలివానాతనకు పశముగాకాబోయెను
వశపడక లక్ష్మన్న వార్త లేక తాను మ్రానుదగ్గిర జేరెను
చుప్పనాతికొడుకు చక్రభూపాలుడయి ఒకమ్రానుదగ్గిర చేరెను
వానికి చంద్రుడు వానితపసులుమెచ్చి ఆయుధంబులు యిచ్చెను
ఇస్త్రి:వాగోపన్న తెమ్మని లక్ష్మన్న దోసిలయినా బట్టెను
కత్తి పదునుతాను జూచుకుందామని మ్రానంట తెగవేసెను
నెత్తురుసారెకు వరదలంబుపారగా వాలుకాలువగట్టెను
కటకటా యిదియెంత ఖర్మమొచ్చిందని కాకచేసుక అడలెను
మాయన్నవింటేను యేమీబాధవచ్చు నని పర్ణశాలకు వచ్చెను
ఏదారిపోయినా తమ్ముడూ యీకత్తి యేమరబోకు మనెను
తమ్ముడా యీకత్తి యేమరబోకుమి ముందుకాల్వలున్నవి
నేత్తేడుదొంతులూ పెట్టుకొని చుప్పనాతిచంక కోడిపిల్లలూ
కొడుకుదగ్గిరచేరి దెగదుడుచుకొని తాను కొంచపోయెదనుచూడు
వానిదగ్గిరనున్న శిశుబాలురుపోయి వానితల్లితో చెప్పిరి
కారడవిలోపలా నీకొడుకు నెవ్వరో జోగివాడు జంపెను
ఆయేడుదొంతులూ అటాపారవేసెను పండ్లుపటపట గొరికెను
కొడుకు జంపినవాని కొన్నాళ్ళకయినాను కూల్చకపోయెదనా
కాంతకావిచీరె నడుమునగట్టెను చెంగల్వకీలుగంటూ
చిన్నదీ తనసుదుట వీణెకస్తురిరేఖ సొగచక్కగ దీర్చెను

నప్పుడు చుప్పనాతతివేగిరమ్ముగనా గ్రామానుదగ్గిరకొచ్చెను
సత్తారుగా నన్ను సంసారంచేసితే గాపురము చేతుననెను
మాయన్నదగ్గిరవెళ్ళి సెలవడిగిరమ్మని లక్ష్మన్న పలకెనపుడు
అప్పుడు చుప్పనాతతివేగిరమ్ముగనా పర్ణశాలకు వచ్చెను
సత్తారుగానన్ను సంసారము చేసితే కాపురము చేతుననెను
చేతిపగడశాలా విడిచెనే శ్రీరాము తప్పకా తానుజూచె
తగునయా శ్రీరామ లక్షుమన్నకని శ్రీజానకీ పలికెను
తనసతి పలుకువిని అప్పుడూ శ్రీరాము తలయయిన వంచుకొనెను
ఇంటిపూరీదీసి యిటుమప్పుమనుచునూ పీపునా వ్రాలువ్రాసే
అప్పుడు చుప్పనా దతివేగిరమ్ముగనా గ్రామానుదగ్గిరకొచ్చెను
పీపునా మీయన్నవ్రాలయిన వ్రాసెను చదువుకుందువు రావయా
నీవువ్రాలుచూచి యిటుమళ్లమనుచును ముందరానొడిసిపట్టె
ఆరుళ్ళ మంగలికత్తులున్ను తాను పదిలముగ తీసుకొనెనూ
ముక్కుచెవులుగోసి చేతులోబెట్టెను చెప్పుకొమ్మని పలికెనూ
దిక్కుగలచోటులో తరుణిరోసికుంటె అక్కడికి పొమ్మనెనూ
ఆక్షణము సభలోను అక్షయమ్ములలోను రావణుడు గొలువుండగా
అసురులు రావణుడు జూదమ్ములాడగా అంతటనిలుచుండెను
నీసిగ్గుయెవ్వడే పుచ్చుకొన్నవాడు నీముక్కుగోసినాడు
కాంతరోజెప్పవే కడువేగిరమ్ముగనా యుద్ధమునకుబోయెదనూ
అనియిట్లు రావణుడుయడుగగా చుప్పనాతన్నరో వినుమానెను
మండోదరికన్న మతిచక్కనికన్య లోకానలేదురన్నా
ఇందరిస్త్రీలలో వెదకిచూచినగాని అటువంటి కన్యలేదు
ప్రొద్దున్నెపోదురు మాపటికివత్తురు మరిదిక్కుచేసురన్నా
ఏవిధంబునయిన వానిసతినినీవు తెచ్చుకొమ్మని పలికెనూ
వెండయ్య చారలాభమిడయ్యి లేడియయి మారీచుతావచ్చేనూ
నన్నుబంపుముదేవ నేబోయి సీతను దోడిదెత్తును వేగమే
నీవుబోయిముందర ఆడుతూయుండుమా నేపోయిదానిదెత్తు
వెండయ్యకొమ్ములా భమిడయ్య లేడియయి పర్ణశాలన యాడెను
అమ్మృగమునుజూచి పట్టితెమ్మనిపలికి తాను ఫతిక్రమ్మొక్కెనూ
యామృగమును తనకుపట్టి యివ్వకుంటే తనప్రాణములుండవు

వెంటనే రాఘవుండు లక్ష్మణునిబిలచి యిట్లాని పలికెనపుడు
అసుర మృగామది అరచితేనీవు రావద్దని పలికెనపుడూ
విల్లునంబులు దొడిగి ఈటెలు దీసుకొని మృగమువేటకు వెళ్ళెను
గెంటలకు గ్రుంకేను మెట్టలకు యెగసేను కారడవికే తీసెనూ
అప్పుడు శ్రీరాము ఉగ్రకోపమ్మునా అగ్నిబాణమువేసెనూ
హాసీత హాలక్ష్మణా యనుచు బలుకుచు తన ప్రాణములువిడిచెనూ
హాలక్ష్మణాయనుచులేడి యప్పుడు తనప్రాణములు విడిచెనూ
అన్నన్న లక్ష్మణా అడవిలో మాయన్న కతిఘోర మయ్యెనయ్యా
అడవిలో మాయన్న కతిఘోర మయితేను చుక్కలే పిక్కటిల్లా
చుక్కలుపిక్కటిల్లు సూర్యుడు పణకును పగలెల్ల రాతిరవునూ
ఇహములు యింకును జగములు చెడిపోను రాఘవుల కావదేమీ
తమ్ములు కారయ అన్నలు చస్తేను గాపురమ్ములు జేతుడు
పట్టమంతాలాగి భరతుడు బంపించె యరణ్యావాసములకు
రాజ్యమతడు గోరెనను నీవుగోరుటా యిదినీకు న్యాయమవునా
చేను దున్నినవెనుక చేనువెంబడిబీడు చేలోదికాదుటవునే
తాటాకుమంటవలె పలికెను లక్ష్మన్న యేడుగిరులేవ్రాసెను
యెంతపని నీకున్న అమ్మరో నీవయిన యీగిరులు దాటవద్దు
అనిచెప్పి లక్ష్మన్న యేగెనె తనఅన్న వెళ్ళినాజాడపట్టి
అగ్గంబు ముంతకు వుగ్గంబు కట్టుకొని పచ్చబెత్తముపట్టుక
పెదవులు దడవుచు పేదబ్రాహ్మణుడువలె వారభిక్షలు అడిగెను
కటకటయిదియెంత కర్మమొచ్చిందని పండ్లుదోసిటబెట్టెను
పాపిష్టి రావణుండు పదితలలుచూపితే పడిమూర్ఛ తాబోయెను
అదయశూలముదెచ్చి గెడ్డపెల్లగించి రథముపయి బెట్టుకొనెనూ
నక్షత్రమూపాతును నాల్గుయోజనాల్గోడవు సీతనెత్తుకపోయెను
బహుచువాడును నాల్గుయోజనాల్పొడుపు నాతినెత్తుకపోయెను
గగనముదూరముబోవ నప్పుడు జానకిమూర్ఛలయినా దెలిసెను
గోడుగోడుమని ఘోషింపుచునుసీత లంకకేచేరవెళ్లెను
శ్రీరాములాదేవి సీతచేరవెళ్ళెనని సిరిపిన్నవించలేదా
మున్నూటరువది నోములునోచితి విష్ణుక్రాంతానోచితీ
సంధ్యాలవెన్నెలా జ్యోతిగావించుకొని పడిగట్టుచూనోచితీ

ఆడరానిమాట ఆడితినిలక్ష్మణుని యాదోషమే తలిగెనూ
అనిసీతదుఃఖించి రావణునితోకూడ లంకకేచేరవెళ్ళెను
అప్పుడు లక్ష్మణుడు అతివేగిరమ్మునా అన్నవద్దకువచ్చెనూ
ఏమోయిలక్ష్మణా సీతవిడచిపెట్టి యీలాగువచ్చినావు
మాయామృగంబులు మరి యడవిలోపల నొంటిగావిడిచొస్తివి
అపశకునమ్ములు అడవిలోపలనాకు పెక్కులు గానవచ్చె
లక్షబెట్టకతాను తమ్మునితోడను పర్ణశాలకువచ్చిరి
చిలుకశాలాలన్ని చిన్నబోయున్నావి వనితలేదుర లక్ష్మణా
పగడశాలాలన్ని చిన్నబోయున్నావి వనితిలేదుర తమ్ముడా
వణతినొక్కతివిడచి యేలాగువస్తివి పర్వతమ్ముల నడమికీ
పర్ణశాలా విడిచి యేలాగువస్తివి పర్వతమ్ములనడిమికీ
పర్ణశాలావిడిచి వెళ్ళకొవదిలాన యుండుమంటిని లక్ష్మణా
అన్నమీరు మళ్ళిరాకుండగా సీతఅంపగా నేవచ్చితి
ఆడవారిమాట అసురబుద్ధిసుమనే వినవద్దు రాఘవంటే
మృగముపెంటనీవు వేటకుపోగానే నిలువనియ్యదు జానకీ
శ్రీదేవిమాటకు తొలగితొయ్యాలేక శీఘ్రానవిల్లుదెస్తీ
వన్నెచక్కనిలేడి పట్టితెస్తామని వస్తినోయి లక్ష్మణా
అజుడు యెంతటివాడు యెంతవిద్యాపరుడు యింతేసివారలన్న
అజుడువ్రాసినవ్రాలు తప్పదూయందుకు తొలియేమిజేసినానో
గంధపుకస్తూరి కలయమెఱపులచాయ గాంతజానకీదేహమూ
వినవోయిలక్ష్మణా రాజహంసలతీరు కలికికోమలి పలుకులు
యెండవానలజాడ యెన్నడూ యెఱుగాదు యెదేశముకువెళ్ళెనో
యెలమితో బంగారుమేడనుండెడి సీతయేనీడలా నిలిచెనో
అన్నాహారము నిద్రగలుగునో కలుగదో ఆకలి బడియుండునో
ఆసురుసురు మనగాను కల్పవృక్షముక్రింద కామధేనువు జూచెనో
సురులార మునులార సూర్యచంద్రులార సుదతి నెక్కడజూపరూ
తరులార మునులార తాపరకనులార సత్వాంగపక్షులారా
ధరణి యాకాశమా ధర్మదేవతలారా ధరణిజేదారి వెళ్లె
అతివసీతా తనకు అన్నసౌఖ్యములు అరగించాబెట్టెను
బాలపడుచూవలె బాయదుర తొడలపై బాలనెక్కడజూతును

సీతకోసరము మనము చిన్నబోయుంటేను సృష్టంత యేలగలమూ
నట్టైసముద్రాల నడుమ వెదకుదము బ్రహ్మాతలలే దుర్గంతము
అక్కడ జానకీ అడలుతు తానపుడు విలపంవగా దొడగెను
అత్తగారీమాట విని అయోధ్యవెడలితిమి ఆరణ్యమునకొస్తిమి
సారమయిన పిండి తేనెలారాగించి నారచీరలు గడితిమి
కందమూలమ్మురేలే గంగరేగుపండ్లు మాదీఫలములు తింటిమి
పారుటాకులవిడియం పారుటాకుల పసుపు పారుటాకుల పాన్పుపై
ఏమిసేయుదు తల్లి యెఱుపయిన భూదేవి యెన్నడెరుగని యాడుది
కైకసంతోషాన కడలేని యాపదలు కరుణించదొ దైవమూ
మాయవేషంబునా మాయమంత్రంబునా మటుమాయజోగివచ్చె
పంచరాత్రులు పస్తు ప్రాణాలు నిలుపుమని పరమభిక్షలు యడిగెను
ఆకొన్న తపసికీ ఆపాపి రావణునికి ఆరగించా బెటితిని
ఆపాపి రావణుడు పదితలల జూపితే పడిమూర్ఛలే పోయితి
ఆశూలముతోను పెల్లుపెల్లాగించి రథముపయి పెట్టుకొని
కొండలు గోపెట్టె ధరణి తల్లాడించే ఆకాశమంత వణకె
ముక్కోటి దేవతలు చుక్కలుదీప్తులయి సూర్యచంద్రులు వణకిరీ
రఘురాముడంటె నావయినతేయుడువచ్చి రావణుని అడ్డుకొనెనూ
ఓరి రాములదేవి నేల తెస్తీవని రథముగూలాదన్నెనూ
యెగసిపోయెడివాణ్ని యేడుయోజనాల్ పొడవు వయినతేయుడువేసెను
రెక్కలు పట్టుకొని భూమిపయి రావణుడు కూలగా తావేసెను
బొందిలో ప్రాణాలుబోకుంత వుండుమని జానకీదీవించెనూ
శ్రీరామచంద్రులకు వేగమే జెప్పమని జానకీ తాబలికెనూ
తగదప్పులుగొని దాహములు గయికొని తల్లడింపుచు పోయెను
చేడెరోతాలియేమి చేసితినొ ద్రోహాలు జెజింతలులేవుగా
నరమాంసమదియౌను లంకసిరిభూతాలు లంకవెల్పులుకలరుగా
వేగుచుక్కవినుమ వెడలు శృంగారు బంగారుబొమ్మ వినుమా
తీగమెఱుపా వినుము చీకటింటద్దమా వీభీషణునిపుత్రి వినుమా
వంటిభూషణాలు సుగ్రీవు పర్వతానవేసి నేనువచ్చితి
శ్రీరామలక్ష్మణుల కిచ్చునో యివ్వడో ఆకబురు తెలియదాయె
జటాయువునకు ప్రాణాలునిలిపి తావచ్చితిని ఆకబురు తెలియదాయె

అనిసీతచింతించి కన్నీటునింపగా ఆకాంతయిట్లానెను
చందమామచెల్లెలా శ్రీమహాలక్ష్మి మన్మథుని జనని వినుమా
వెన్నెలాప్రొద్దుకూ వేగబంటువచ్చు సీతరో చింతించకూ
అడవులు గడచియు ఆరామలక్ష్మణులు సుగ్రీవువనమువచ్చి
హనుమంతునిజూచి ఆరామలక్ష్మణులు సుగ్రీవుని యేలిరీ
వాలినిగూల్చియూ తారనుగూర్చియూ సుగ్రీవునకు గట్టిరీ
పట్టంబుగట్టుకొని పదిలానయేలెనూ అంగదుల జాంబవులకు
హనుమంతుని బిలిచియో ఆరామచంద్రులు ముద్రికను చేతికిచ్చె
జగములువెదికియూ జానకినిజూచియూ వేగరమ్మనిపలికెను
అంబుధీదాటియూ అసురులనుజూచియూ ఆలంకకేవెళ్లెను
పచ్చనేఆలంక రవిసోమవీధులు రాజవీధులు చూచెనూ
భద్రంపువాకిళ్లు బలువయినమేడలు పంచటరుగులు జూచెను
చిత్తరపువాకిళ్లు చిరుమల్లెశాలలు పిక్కటిల్లి జూచెను
ఒప్పయినఅద్రలేవో మల్లెశాలలు అక్కడిల్లె జూచెను
ఉన్నతావుజూచి మిద్దెటిల్లుజూచి వూరంత జూచివచ్చె
రావణుడుయుండేడి రత్నమేడలుజూచి రాజ్యమంతాజూచెను
నేరేళ్ళమారేళ్ళ విప్పలానీడలా సీత చింతింపుచుండె
వెళ్ళేనే రావణుడు వెంటనేనుంగులు సంద్రాలు పరగణాలు
చప్పట్లుబూరలూ తారలూ శంఖులూ ఘోరుగలుగుచువెళ్లేనూ
యేవేళజూచినా రాముడని చలచేపువాడ గట్టినదూలమూ
మీయక్క చెల్లెండ్రు మాయింటికి కోడండ్రు మండోదరిమొదలుగా
లంకిణికి గొడబడక సీత చింతింపకూ రఘురామ దలపకనేనూ
వొడబడకయుండుమీ వొకనాటికయినాను యేలుమా లంకనీవూ
మావదినె మారుగా మన్నించి పిలిచేము మాలంకయేలవమ్మా
అష్టదిక్పాలకులు కష్టపడలేక ఆతణ్ని తలవనయిరీ
ఆదిమూర్తనుచు అతిగర్వబడబోకు ఆతణ్ని తలపకనేను
ఆడిబలుకులూవిని అతికోపమ్మునా వూరిచేతను బట్టుక
ఆదిమూర్తినేడు అవతారమైనాడు అయోధ్యలో రాముడూ
పాలసముద్రము మీద శేషశయనుడయి పవళించెనే రాముడూ
క్రూరులనుజూచితా శాపములిచ్చితె పెళ్ళునా పగులు శిరసు

పతివ్రతను జూచియు పలుమారుపలికితే జనకసుత తానె యనెను
దపడలుదాటించి ప్రస్లైఅజేసియు వుగ్రమ్ముతో బలికెను
యెల్లుండిప్రొద్దుకూ ఆతిపకూడాకంటెబలి మహాంకాళి కనెను
లంకిణికి జెప్పెను రావణుడుమళ్లెను యేనుగులు గుఱ్ఱాలతో
చూడవచ్చినవారు తెరువు గానాలేక అచ్చోటనే నిలిచిరి
రఘురాము దంపినా హనుమంతుడే వచ్చి సీతమ్మను జూచెను
రాముణ్ని దలచుచూ రాజ్యాల గోరింది రాములా సీత యపుడు
రఘురాము దంపినా ముద్రికలు దెచ్చె సీతమ్మ అంపవమ్మా
అందుకొని ముద్రికా అనుమానముతీరె అన్న నీవెవ్వరనెను
వెనుకటి యెన్నడూ అయోధ్య యెరుగవు యేలాగువస్తివన్నా
ఆనవాలునాకు గురుతుజూపించితివి అన్ననీపేరుయేమి
వాలిసుగ్రీవులకు మేనల్లుడను నేను వల్లభుల బంటునమ్మా
అవాయుసుతుడను హనుమంతు నాపేరు సీతమ్మనమ్మవమ్మా
వాలినిజంపి మాసుగ్రీవుడేలెను వరుసకల జాంబవులను
పదిలక్ష పదికోట్ల పట్టపురాజులూ పట్టభద్రును యేలిరీ
శ్రీరామలక్ష్మణుల క్షేమాన పొడగని శీఘ్రాన వండుతేండి
ఈలంకచెరగొన్న యూరునెలలానుంచి దినమొక్కయేడుయాయె
దినదినాగండాలు చెయ్యాలతోపోరు హనుమన్న జెప్పవయ్యా
రాముణ్నిబాసినే పదరానవస్థలూ పడితి నసురులచేతను
చెప్పరాదోయన్న చెల్లెలాయంటేను చెడ్డమాటలు పుట్టును
వింటివే సీతమ్మ యీచెలయితోచెనే విన్నవేళానుంచియు
రాముడాజ్ఞాలేదు రావణుని దీసుకొని లంకంత గొనిపోదును
ఆకలిచేతను అవస్థలు బడితని అన్నము బెట్టించుమీ
యెన్నగల యీకొమ్మ పండొక్కటయినాను ఆనతియ్యవె జానకీ
పట్టితెచ్చినవాని పండ్లుమనకేటికి పదిలాన వెళ్ళుమన్నా
ఒక్కపండూ నాకు నెలవిచ్చితేగాని వెళ్ళలేనే జానకీ
వొక్కపండుతిని యెంటివెళ్ళాలేవు చల్లగా వెడలుమన్నా
యినుపగుగ్గిళ్ళవి విప్పముష్టిపండు అంటరానిగరలమూ
ఓపలేనునేను వోర్వలేమూ మనము వొక్కపండేకోనుకో
సాష్టాంగదండ నమస్కారములుజేసెనూ వృక్షములపై వుతిరిగే

నిమ్మపండ్లుదబ్బ దానిమ్మపనసలు ఖండఖర్జూర ఫలములే
కొమ్మకొమ్మకు గోటిరాక్షసులుయుండగా గోలుపోయిరి తోటను
కొల్లరావణలంక కోతికొల్లలాడె కొట్టుమనె నాలంకిణి
వనముచుట్టుతిరిగి వనములోపలికొచ్చి నొక్కదెబ్బను తీసెను
ఉరికిరీ రాక్షసులు పురివేగమూతోను కెవ్వునా కేకవేసె
అదికోతికాదయా అలవిగా దెవ్వనికి అహంకార పురుషుడేమో
అవతార పురుషుడో అతడెవ్వడోకాని అలవిగా దెవ్వరికిని
నెలవియ్యి దేవరా లంకిణింజంపెను లంకజొచ్చె నెవ్వడో
సామంతరాజులూ యమదగ్నిమంత్రులూ ధరనున్న యసురులూను
చుట్టుప్రక్కలవారు చూతామురమ్మని చూచిపారిపోయిరీ
పట్టవచ్చినయట్టి అక్షయకుమారుణ్ణి కాలితాకునజంపెనూ
ఆమాట వింటూనే రావణుడు లేసొచ్చి కొల్వులో గోపించెనూ
ఉక్కుగుండారమ్మ ఉరవరానిపిడుగు ఉదరకామంటరమ్మా
జగతుండారమ్మ జాంబవులదుగ్గి విరజాంబవులసేవరమ్మా
ఈడుగల నాయకులు అందరూకూడుకా నింద్రజిత్తువెంటనూ
తప్పటులు బూరలు తారలు పుంఖులూ ఘోరుగొలుపుచు వెళ్ళెనూ
మదపుటేనుగులచేత మట్టిత్తమనుచూను పట్టమూ దరలివచ్చె
బలముచూతామని పట్టుబడు హనుమంతు పట్టపుధరులచేత
యేనూరుజంఝుణి యేకగొలుసులువేసి కట్టిరే కంభమునకు
కొట్టరా దీన్నినే గట్టిగా జెప్పరాకోతి నీవెవ్వడవురా
ఏదేశమునీది యేలాగువచ్చేవు యేడుసముద్రములు దాటి
దాటకను యెంచరా చవిటి కాలువలివిపంగజాపే వస్తినీ
హరిహర బ్రహ్మాదులులంటి యీశ్వరులంట అందనీ వెవ్వడవురా
ఆదినారాయణుని బంటునూ నేనురా హనుమన్ననాపేరురా
ఆదిలక్ష్మీసీత నెలదెచ్చినావు అంత్యకాలమురా నీకూ
చిన్నబుద్ధులుమాని సీతారామునికిచ్చి దేవతల చెరలు విడువూ
నరుడమాత్రానకు సీతనిచ్చితేను నవ్వరా లోకులంతా
వనచరుడు నీవంటి బంటు నాకుంటేను వొక్కడే బంటుచాలు
మారురాజ్యా మనక మావద్ద కొన్నాళ్ళు కొలిచినిలిచేయుండుమా
రాజ్యంబులొసగము రాజ్యమిచ్చెదనీకు నమ్మినాచెంత నుండూ

సృష్టంతా యేలేటి శ్రీరాములాబంటు నిలువనెవరితరమురా
బందుయీాటెలు బలువయిన బల్లెములు బాణాలు ఫిరంగీలను
ఉత్తమయశ్వాలు కొమ్ముటేనుగులునూ వూరికే పారిపోయె
తీర్థమ్ము సాగినట్లు మూకమూకలుగూడి తిరిగి మళ్ళిపోయిరి
మైలాడవాడును మూటలు వేసుకొని మంటచేతా బట్టుక
ఆమంట చూచింది అడలింది యీాకోతి అడుగుతోనే నిలచెను
మైలాడయీాకోతి మంకుతూ వెరచింది మళితెండి యీాచీరలూ
చుట్టిరిచీరలు తోకవాలమునిండ బాకిపోదు నిండను
తోడనవిపడుగులు తోవులుచుట్టిరి తోకమిక్కిలి పెంచెనూ
పట్టుచీరలుమంచి వోణిలుగుడ్డలూ పరకాలజలతారులూ
మేలయినమగవారి శాల్వాలన్నియుదెచ్చి పమురుముంచీ జుట్టిరి
అపరాధదేవరా సరిపోయెచీరలూ యికనొక్కచీరదెస్తె
సీతచీరాయని రావణుడు దలచితే చివుకునా తోకముడిచె
ముట్టించి వడివడి ముందురాలేలెండి మునుపుగొందరి జంపెను
దిట్టిచాటూ దించి ముట్టించినిలచితే దిక్కులను వెలుగాయెను
లంక కాల్చేకొరకు మూల లంకేగట్లు స్తంభాలకడ కొచ్చెను
మ్రానుమీదనుండి సాముద్రిప్పితేను మండిపోయెను పట్నమూ
రావణుడు తనవద్ద రాక్షసుల బిలిపించి యీాలగువు జూడగోరి
పట్టితెచ్చినఫలము లుత్తమ్ములేగాని పట్నమంతా గాల్చెను
చిత్తరువు చదురులేఆమల్లెశాలలే లక్కటిల్లే గాల్చెను
వొప్పయిన అర్రలే వోమంచిమేడలూ పంచటిల్లెగాల్చెను
ఉన్నతావులు గాలె మేడయిండ్లుగాలె ఊరంత గాలిపోయె
సన్నంపు మేడలూ సన్నంపుమిద్దెలు పంచటరుగులు గాలెనూ
రావణుడు యుండేటి రత్నమేడలు కాలె రాజ్యమంతా కాలెనూ
దాసీలు కొందరు చీరలుకట్టుకొని లఘువులోపల కొచ్చిరి
మాకుదిక్కులేదు చూడాలనీవనుచు చేతులెత్తుక మ్రొక్కిరి
అన్నముచేబట్టి అనకనేర్తుమని ఆనతిచ్చెను యిప్పుడూ
వెళ్ళనే హనుమంతు వేడిచల్లారమని నిలచె యంబుధివొడ్డునా
వేడిమొహానికే యెదుట నిలువలేక దారిజేసుకయుండెను
సంతోషమందునా సముద్రుడూ యేతెంచి చల్లార్చిపొమ్మనెను

వెళ్ళేనేహనుమంతు వేగచల్లార్చుకొని నిలిచె జానకిజెంతను
అణిముత్యేముచెంగు మరిరత్నముమ్మార్రు మారుజాబులు జెప్పుమీ
దినదినాగండాలు దయ్యాలతోపోరు హనుమంత జెప్పవయ్యా
రావణుజంపేసి రాజ్యమంతాగెలిచి తన్ను తోడుకపొమ్మను
ఆనవాలందుకొని సంతోషముగనేడు హనుమంతుడేతెంచెను
సంతోషచిత్తుడయి సెరధేదాటివెళ్ళె సుగ్రీవువనముజొచ్చె
అవునయ్యకపిరాజ అదుగోనుసుగ్రీవ వచ్చెనెమేనల్లుడు
మీకుమించినపండ్లు మీయాజ్ఞలేకుండ హనుమంతుడారగించె
గోపముతోసుగ్రీవ గోపించిలేచెను కొట్టెదనని పల్కెను
ఆజ్ఞదప్పినవాని అల్లుడనవచ్చునా అడిగితె నేనివ్వనా
వెళ్ళినకార్యాలు జయమాయెగాబోలు వేగమందునవచ్చెను
రావోయిహనుమన్న రామచంద్రూలకును మనవిని వినుపింతువూ
అడిగిన సేనలను చెప్పకాపోతేను అతిగర్వుడా నందురూ
ఇనుపగంటాగడలు యిత్తడిబిరుదులూ వీధువీధుల యందునూ
కంచుకట్లాగడలు కత్తులంటీపొగలు కొండమ్మీన నుండునూ
మల్లెపూస్తంభాలు మాణిక్యదీపాలు మాపురేపును వెల్గును
ఏవేళకొత్వాలు గస్తుతిరుగుతుంద్రు యేబయిలక్షలమూకతో
లంకజొచ్చితిని రావణుని చూచితిని అక్షయకుమారు జంపితీ
పట్టుబడ్డాచోట భయమెంత లేదాయె ప్రాణములు యెట్లుండెనో
అవునయ్యహనుమంత అవునంతవాడవు అప్పుడా సుగ్రీవుడూ
అధికసంతోషాన కట్టుకర్గమ్మలూ యిప్పించెనె రాముడూ
వారధిగట్టండి సేనలనుపిలవండి పోవలెను లంకకిపుడు
జాంబవంతుసేనలో విశ్వకర్మన్నాడు సెలవివ్వవోదేవరా
ఏనుగులూ గుఱ్ఱాలు వెళ్ళలేకున్నవి సెలవివ్వవో దేవరా
సముద్రునికోపించి పగవాని కూడెనని సంధించెనా బాణమూ
అప్పుడు సముద్రుడు గడగడ వణకుచూ మ్రొక్కిముందర నిలచెను
దిక్కుమాకెవ్వరూ దీనులగావుడి పగవాణ్ని కానుదేవా
అదుగో సుమత్స్యమో వారధినియది కోటికొండల మ్రింగెను
ఆకొండనూవేగ నీలుణ్ని యందుకొని వారధిని గట్టుమనిరీ
హిమవంత పర్వతము యింద్రనీలాచలము విశ్వావస సంజీవిని

ఘనమైన కైలాస గోవర్ధనగిరి మహామ్మేరు పర్వతాలూ
సేతుసేనలగాదు సిరిసేన కొండలు చేరవేసిరి కొండలు
అలస్యమునుచేసి యలసినారయితిరో యలసినారో సేనలూ
అరచేతికొండలు యటుపారవేయగా అటుముఖము యేలసయ్యా
సంగాతులముమనము సరిబోయె హనుమంతు నీకునాకునుభేదమా
పదిలముగవారధి సంధించికట్టుడి పర్వతములు దాటుడి
ఏనుగామడపొడవు యేకముగజాచేను యంత్రసామగ్రిలతోను
వెడల్పువారధిగట్ట ఆవిభీషణుడు యున్నతోయిట్లనెను
సీతబుట్టంగానే లంకచెడుతుందని చిన్ననాడేజెప్పినా
వారిబంటువచ్చి వనమెల్లా పెకలించి వనపాలకుల జంపెను
ముక్కంటివిలువిరచి ఆసీతపెండ్లాడి మునుపుజనకునియింటను
తాటకివధియించి చుప్పనాతిముక్కు చక్కగా మరిచూడవా
చతుర్భుజములు గలవు రెండుఛేతులవాని చేరితీసుకరండిగా
పగవాణ్నినాతావున పలుమారుపిలిచేవు సభవారుచూడగాను
పరమాత్ముడిచ్చినా వరము తనకున్నదని పాదమెత్తుకతన్నెను
తాక్రొవ్విరావణుడు తన్నెనేయోతల్లి తగనిమాటలాడెను
వేగలేచినవిధి వేళగుణమోగాని బ్రహ్మవ్రాసిన వ్రాలయా
కొన్నాళ్ళుకోతలు కొట్టుపడిపొగాను కొడుకునెందుకు తన్నెరా
ఆదివారమునాడు విష్ణుసీతాదేవి అతివచెర విడువమంటే
కొట్టెనోయాతల్లి కోపించనేననుకో పొమ్మనుచు పారదోలె
అనిభక్తితోడనే రామచంద్రులూను నీలంకకధిపతౌను
శరణంటిఅయోధ్య శరణు దశరథరామ సకలజీవుల రక్షకా
మాయన్నరావణుని కపరాధిపై వచ్చి హరినన్ను కావుమనెను
పగవార్తలుబట్ట వంటింటికుందేళ్ళ పట్టివిడినగొర్రెలూ
దగచేతులోజిక్కె పట్టివిడువరాదు గుట్టుదెలియగ వచ్చును
యెందుకుమనమాట వినుడు యారావణుడు తెలుసుకొని రమ్మనెను
ఎందరూజెప్పినా యేలనెరగడుబుద్ధి అంగదుడ తెలుసుకొమ్మి
యెలుగుచర్మముదెచ్చి వేసారగాసాకి యెన్నాళ్ల వుతికినాను
అంతకంతకు నలుపు అధికమవునెగాని యెన్నటికి తెల్లబడదు
శునకతోకనుదెచ్చి వెదురుబద్దనువేసి తిన్నగాగట్టితేను

అంతకంతకు జవుకు యధికమవునేగాని యెన్నటికే తిన్నబడదు
గువ్వపిట్టనుదెచ్చి పంజరములోపెట్టి పాలుపోసిపెంచినా
అదియేల రామరామయని పలుకును గువ్వగువ్వ మనునూ
వేపచెట్టుకుయెంత పాలుబోసినా యెన్నటికిని తియ్యబడదూ
ఎందరూజెప్పిన యేలయెరుగదుబుద్ధి అంగదుడ దెలుసుకొమ్మి
డాముడాముయనుచు ధణధణారణభేరి తనకుతానే మ్రోగును
గుబులుగుబులుమని గుండెల్లాజెదరను దండొచ్చెనేదేవరా
రావణుడు రత్నాల గద్దెమీదనుపడెను లంకంత భీతిల్లెనూ
రాయబారమునేడు రాముడంపినాడు అంగదుడు తానొచ్చెనూ
పారకండిమీరు ఉద్దండనరులార యెదటికెవ్వరుబోకుడీ
ఏమిరావానరుడ వచ్చినపనియేమి నీవు యెవ్వరిబంటువు
నిన్నుతోకనుజుట్టి నీరధినిముంచినా ఆవాలిసుతుడనేను
నీలంకగాల్చినా హనుమన్నమాబావ అంగదుడునాపేరును
ముందువచ్చినవాణ్ణి గుడ్డతోకనుజుట్టి మునుయెడు వీధులాను
త్రిప్పించి శృంగారించి పారదోలినాము తిన్నగా పోరయోరీ
బలులేని బలిమినీదెచ్చుకోర ఓరిరావణ బలిమిచూడ
తలకుంచవిరగాడ మంకించిపలికేవు తగువు పొందినబంటువు
హర్షించి మాతావున అయిదుదినములుంటే ఆపగనుసాధింతుమూ
రావణునిచెక్కిలి అంగదుడునొక్కెను రాణువంతా బెదరెను
మకరకిరీటము నాగబెత్తందెచ్చి రాజుముందర వేసెను
చేరలేవనుకొంటి చల్లాగక్షేమాన శాబాసు వచ్చితన్నా
పాపిష్టిరావణుడు పాపాత్ముడువాడు పణతి పంపడాయెనే
చిన్నబుద్ధులుమాని సీతనంపడాయె యేమిసేయుదు దైవమా
కొడుకునూపగదీర పొట్టక్రొవ్వుదీర కండలు బెరికెదను
పేతునోపగదీర వేడికోపముదీర చూడ నెన్నడుగలుగునో
మాబంటుచేతను మండోదరికొప్పు నూడిపించకమానను
కాకబడిరఘురామ కన్నులెఱ్రచేసితే జగములన్ని పణకును
ఇహములుయింకను జగములుచెడిపోను పక్షితే పారిపోను
చైత్రమాసముప్రొద్దు వెన్నెలుసరిపోయె నేనలందరిబిలువుడీ
ఆదివారమునాడు ఆయత్తపడిరండి నీలంకలోనికనెను

కదలెనే రఘురాము జయమనుచు రణభేరి తనకుతానే మ్రోగెను
గంగనదిదాటిరి గట్టున కుంకిరి గడితలెత్తిరిమూక్కకు
చిత్తరువు చవుకులో రత్నాలశయ్యపై రావణుడు మండోదరి
పతితరావణుదేవి పవ్వలించిలేచి కలగంటినని బలికెను
యేమి కలగంటివే వెలదిరో జెప్పవే యేమి ఫలముగంటివే
పగరాజులాతలలు పగలకలగంటివా పణతిదక్కాగంటివా
రఘురామునిబలము నణతునని గంటివా రమణిదక్కా గంటివా
మాత్రువంశమువారు అణగిరని గంటివా మగువదక్కాగంటివా
అర్కవంశమువారు అణగిరనిగంటివా అతివదక్కా గంటివా
పగరాజులాతలలు పగిలెననికాదయా పణతిదక్కాకాదయా
రఘురాములబలము అణగెననికాదయా రమణిదక్కాకాదయా
మాతృవంశమువారు మణిగెననికాదయా మగువదక్కాకాదయా
శత్రువంశమువారు చెదరిననికాదయా చేడెదక్కాగాదయా
అర్కవంశము అణగిరనికాదయా అతివదక్కాగాదయా
ఈ రణమధ్యంబున యీరణభూమిలో సమరమని కలగంటిని
ఇంటి కెదురుగనున్న ఒంటిస్తంభముమేడ కూలెనని కలగంటిని
యున్నట్టిచేమవుప్వ చేతిలో కడియాలు విరిగెనని కలగంటిని
ముక్కునాయున్నట్టి ముత్యములయానత్తు మణిగెనని కలగంటిని
మెడలోనుయున్నట్టి మంగళాసూత్రములు జారెనని కలగంటిని
నిన్ను జంపివేసి విభీషణునికి పట్టమని కలగంటిని
యెనభైలక్షలాసేన బలముతోను రావణుడు మేడెక్కెను
పులితోనుతోడెలు పూనుకోవచ్చునా రాబందుతో కొంగను
యెలుకపిల్లితో నెదురాడవచ్చునా నరుడునాతో గెలుచునా
యెనభైలక్షలా గొడుగునీడలలోను రావణుడు నిలుచుండెను
వెంటనెవ్వరులేరు వొంటిగా దండునీబలముజూడుమి దేవరా
దిక్కుయెవ్వరులేరు ధీరుడనియుంటివి బలముజూడుమి దేవరా
వొక వేగులవాడు అక్కడాజూచియు యిచ్చోటికేతెంచెనూ
వోరోరి వేగులవాడ శ్రీరామచంద్రులు యెక్కడదిగిరి
శంకలేకా వానరబలముతో సముద్రవుగట్టున దిగిరయ్యా
దిగులంది భయమొందిరయ్యా గుంపులుగుంపులు వచ్చినారయ్యా

సున్నపు యిసుకతో వారధి నరుజు క్షణానవారధి గట్టిరయ్యా
ఊళ్ళు అగ్రహారముజేసిన అగ్రహారముల్బ్రాహ్మణుల కిచ్చిన
అగ్రంపు చెరగొడుగుల నీడను సుగ్రీవ మహరాజు వచ్చెనయ్యా
యేడుకోట్లవానరబలమూ యెనుబదికోట్ల చెంచితబలమూ
ముందర పయనము నడచిన అంగద మహారాజు వచ్చెనయ్యా
పచ్చనిబంటూ జంఘునీ గట్టివచ్చా విల్లుచేతాబట్టి
పట్టుగొడుగుల నీడలవాడు పటాలనీలుడు వచ్చెనయ్యా
భూమికిముందర నరికినవాడు దుబుల్మని సైన్యముతోను
యెనభై కోట్ల వెలుగులరాజు జాంబవంతుడు వచ్చెనయ్యా
లంకమూడుచుట్టులేజుట్టిన లంక వాకిటను లంకిణిజంపిన
లంకచూడ రణరంగము పెరిగిన బింకపడి హనుమాను వచ్చెనయ్యా
పువ్వుపేరే జాజిపువ్వు పురము అయోధ్యపురము
అంబుపేరే రాక్షసవైరే నారిపేరే నాగబాణము
దేవిపేరు సీతాదేవి రాజులే రఘురామడయ్యా

యుద్ధప్రారంభము

అంతటనింతట కొలువయ్యియుండగనెత్తిరి రఘురాములయాటా
కదిలున్న లొటిపిటలు బాణమ్ములును కలిసిగానవచ్చిరి యెవ్వరూ
అలనాటి కింకిణి కాశిదేశపురాజు గుందమానసుండు దేవ
ఇన్నూరుగోటలా మున్నూరుజట్టీలు యీవచ్చువారెవ్వరూ
మకరకన్నులవాడు జంభిణిరాజు సుషేణుండు దేవరా పల్లకీలు
యెర్రగొడుగులా నీడల సుందరమైనట్టి రాజులు వీరెవ్వరు
అరువదియారురాజ్యములు యేలేటినీలుండు తావచ్చెనుదేవరా
పాటిలేవాయెను యీదుకొనివచ్చిరే పట్టజాలరు లంకకూ
ఈవడీనీరంత యేరులయి పారెను యీవచ్చువాడెవ్వడూ
గూడయినచోడాడ గూడమాన్యమ్ములకు వెలుగుటకు రాజు యితడు
పంతగించివచ్చె జాంబవంతుడవైరి బలవైరి యితడూ
ఏవేళజూచినా పూచినారలవలె యొరలుదీసికత్తులు
యేవేళచూచినా దండులోనంతాను రాముడన్నదివాక్యము
తరతరమ్ములనుంచి గ్రాసములిచ్చితే కొలిచేను రాఘవులానూ

సైన్యాలుగొడుగులు టెక్కాలుబిరుదులు యెత్తినారే గొడుగులూ
యెత్తిపెట్టగజూచి కాకబడి రఘురాము గోడులన్నీ లేపెను
చెల్లెనే మనలంక క్షేమాననుండకా చేటుదెచ్చునె లంకకు
వేడిబాణముదీసి యెగనెనే రావణుడు యేరులన్నీ యింకెను
ఆకాశమే పొడవు ఆవనము మండుచూ అగ్నివర్ణుడువచ్చెను
మరపించి రాఘవుడు మేఘబాణము దొడగి అగ్నివర్ణునివేసెను
సకలాచార్యుడు అంగమహిమునివచ్చి ఆమర్మమే జెప్పెనూ
అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా చక్రధరుడు మొదలుగా
రావణుడు తనతావున శక్తిబాణముదొడిగి సేనలాపడవేసెనూ
రఘురాము తనతావున బాణమ్ముదొడగి నారాణువా పడవేసెను
రావణుడు తనతావు శక్తిబాణమేదీసి లక్ష్మణుని పడవేసెను
హస్తములుబట్టినా విల్లునంబులునేల విడచెలక్ష్మణదేవరా
అతనిముఖముజూచి శ్రీరామచంద్రులు మూర్ఛలయినా జెందెను
సుగ్రీవసుషేణు డంగదుడు జాంబవుడు హనుమంతుడు మొదలుగా
సౌమిత్రిసే కావుమనుచు శ్రీరాఘవులు సేనలకొప్పగించి
రావణునిజూచి యతియుగ్రత్వముగ రక్తలోచనుండయి రాముడు
ప్రాణాలు విడిపింతుననుచు శ్రీరాఘవులువిడిచి రావణునిమీదా
కాలాగ్నిసమయమున ఆరాముతీక్ష్ణ బాణములకోర్వలేకా
పారిపోయిలంకజొచ్చె రావణుడు తన బాష్పములు కురియగాను
అపుడు శ్రీరాములు తమ సేనలజూచి బాష్పములు కురియగాను
పడియున్నసౌమిత్రిజూచి కడుశోకము విలపింపగా దొడగెను
పదునాలుగుయేండ్లు నిద్రాహారములేదు పడియుండ డెన్నడూను
వెనుకనుండుటేగాని యెదటికెన్నడురాడు తొడలమీదికి వచ్చితీ
కైకమ్మవరములు దశరథుమమ్మడుగ కార్యము పేరాయెను
అడవులకు పొమ్మని అన్యాయమేజేసె అన్నసీప్రాణములకు
హాలక్ష్మణావీర అనిపిలిచెపలుమారు హా సోదరుడయనుచును
శత్రుసంహారకా సౌమిత్రినందనా ఆధార యని పిలుచుచూ
యింకెన్నిజన్మాల తపసునానీవంటి ఆత్మబంధుడు గలుగునూ
వినవోయిలక్ష్మణా సీతవంటిస్త్రీని వడయంగవచ్చుగాని
యరణ్యావాసములు అవనిజకు తనకూను అహారనిద్రలేక

ఇటువంటిసహోదరుడు తనకెట్లుగలుగునో యెన్నిజన్మములకయినా
జడలుకట్టితపసు చరియించినప్పుడు చాలించిపోయెదవా
జడలొల్లక తపసుచరియించి నీవిపుడు యెందుబోతివి లక్ష్మణా
తనజట్టుబట్టుకొని సమరములోనిన్ను గోలుపోతినితమ్ముడా
భరతుపట్టముగట్టి పారిపోదలచితివి పగవాణ్ణిగానునీకు
ఉప్పుకోసమువచ్చి సుగ్రీవుడానేను కప్పాము గోలుపోతి
ఆలికోసమువచ్చి జాంబవంతుడనేను అనుజుణి గోలుపోతి
ధరణిసుతకయివచ్చి నీలుడానేనిపుడు తమ్మునిగోలుపోతి
ఏలోకానికి పోతివోతమ్ముడా ఆలోకమునకునన్ను
గొంపొమ్ము లక్ష్మణా గూడివచ్చితిమి మనము కూడియుండుట ధర్మము
నినువిడిచి యొకగడియ నిలిచినేనుండలేను నీవెంటవచ్చెదను
నిన్నువిడువాలేక నాతోయడవులకు చనుదెంచినట్టి తండ్రి
అయోధ్యకేనిపుడు నేనొంటిగా బోతేను యాప్రజల కేమందును
గురువులకు యేమందు గూడిచదివిన తోడిచెలికాళ్ళకేమందురా
తల్లియయిన కౌసల్యకేమందు నేనిపుడు కయికమ్మకేమందురా
శుభగుణమ్ములుగల సుమిత్రకుయేమందు యెన్నోజెప్పి పంపెరా
పంచభాషలుగల యెరిగియున్న సుమిత్ర గోపించి ననుదిట్టదా
శత్రుఘ్నుగోపించి నన్నేమిదిట్టునో యేమిసేతును దైవమా
రంగయిన ముత్యాలచేప దిగబడ్డట్టురాలె కన్నులవుదకమూ
మాణిక్యభూషణము మణుకలు తామరాక కెదురుచూచుచు నుండెను
ఇకనాకులంకేల యికనాకుయిల్లేల యికనాకుసీతయేల
ఇకనాకుపగనేల నికనాకురణమేల నికనాకుతల్లియేల
అంగదుడు నీలుడు గంధమాధనుడను రాజుదగ్గిరకొచ్చిరీ
ఆరాములు యతిశోకించుచుండగా అనుషేణుడు బలికెనూ
రాజీవలోచనా రఘుకులోత్తమమీరు యింత శోకింపనేలా
వొచలునుష్ణముగలదు ఉన్నవి కనులలో మెరుగునొప్పుగ నున్నవీ
హస్తములలోపలా నాడిబాగున్నదని అఖిలేశ భయములేదూ
నీరమునుబోల అరకాళ్ళున్నవిగాని రాజేంద్ర భయములేదూ
సంపూర్ణచంద్రునీ బోలేటి లక్ష్మణుని ముఖముతేజము జూడుము
గండమో గాత్రమో లక్ష్మణుని కివ్వనూ ఓషధులు దేనంపుమీ

అపురూపసంజీవి ఉత్తరానా కిద్దు సౌమిత్రికి తేజంపుమీ
ఆలస్యమూలేక నోరామచంద్రుడా యోషధులకు పంపుమీ
ఆపలుకులూవిని బొనసుచు శ్రీరామచంద్రులు అపుడులేచి
అంజనీ తేజమ్ము సేనదగ్గరకొచ్చి నిలచియున్నని పలికెను
అంజనీ సుతరమ్మి వాయునందనవేగ హనుమంత నీవువెళ్ళి
అపురూపసంజీవి ఉత్తరానా గలదు సౌమిత్రికి తెమ్మానెనూ
అట్లెగాక హనుమంతనీవు మాపాలిటి ఆప్తబంధువయ్యా
ఆయుస్సుపొమ్మనుచు దీవించి ఆశీర్వచనముచేసెను
పరమాత్మకుమ్రొక్కి పరగునా జనుదెంచి పర్వతాలెవాసెను
ఆసముద్రమూను ఆవలీలగాదాటి అతివేగమునవెళ్ళేను
హనుమంతు గమనాన అతివేగచిత్తుడయి కడువేగ రావణుడు
కాలనేమినితను అడ్డుగా బంపెను కడువేగసమరమునకు
ధీరముతో సౌమిత్రిని బ్రతికించుకొందునని సుపొంగి హనుమంతుడు
అచ్చట సంజీవి గలుగుచున్నది అచ్చటికి నీవువెళ్ళి
ఆదితరమూనుంచి ఈమడుగులోనను యుండుటకు కరుణిస్తినీ
ఆవాయునందనుడు వారధిదాటుగానటనుండు పర్వతములూ
వృక్షములు విరిగెను పక్షులూ తమలోను పారిచెదరిపోయెను
అందున్న వెండిభమిడీ కొండవేడుతు సంజీవినీ వెదకుచును
సంజీవిగనలేక అతివేగచిత్తుడయి కడువిచారం బొందుచూ
హస్తాలు ముడుచుకొని ఆపర్వతాత్ముని బ్రార్థింప దొణగెనంత
ఓపర్వతపు రాజ పరమకళ్యాణుడవు ఔషధమ్ములుచూపుమా
సంజీవికరణము సంధానకరణము విలసిల్లు కరుణానిధీ
సంజీవిసహితముగ అనినాలుగుకొండలు అడుగగా నూరకుంటే
అడిగినా నెరుగునా యీరాళ్ళు కరుగునా యీలోకమందు నిపుడు
పెద్దపెట్టునజుట్టి బెల్లుపెల్లాగించె సంజీవిపర్వతమ్ము
సకలలోకాలకే అయినరామునిబంటు హనుమంతు నాపేరనూ
మేరు పర్వతమూ యెత్తుకొనివచ్చెను దమసేన దగ్గరికిని
భాను డుదయాద్రికి పయనమవుచున్నాడు విల్లునంబుఖు తెమ్మనెనూ
పెద్దవాడుతాను జాంబవంతుడను ఆతావుననిలువగానె
భానుండు కాడుసుమీ పర్వతపురుషుడు ప్రార్థించు శ్రీరాఘవా

వెయ్యకు శ్రీరామ సంజీవిపర్వతము హనుమంతుడే తెచ్చెను
కోపమ్ముదోడను యెక్కుపెట్టినవిల్లు నేలద్దించెను రాముడు
సంజీవి హితముగ అని నాలుగు ఔషధలు యేరుపరచిరప్పుడు
సంజీవికరణము సంధానకరణము విలసిల్లుకరుణానిధీ
ఔషధమ్ము యనుచు ఆసుషేణుడువచ్చి సౌమిత్రికి బోసెనూ
దీవించిపోయగా లేచెను లక్ష్మణుడు బ్రతికె లక్ష్మణదేవరా
సంపూర్ణచంద్రుని బోలేటి లక్ష్మణుడు బ్రతికె లక్ష్మణదేవరా
తొల్లెక్కడున్నవో ఆపర్వతమ్ములు అక్కడానేసివచెచ్చె
అయోధ్యకేలనో ఆపర్వతమ్ములు అక్కడానేసివచ్చె
అయోధ్యకేలవో నంటివి యోరామ రాజ్యమేలా నంటివి
మనమువచ్చుట రణసమరమపుటేగాని మరియొకటిగాదు యనెను
మేఘములచాటున ఇంద్రజిత్తునిలచి బాణముల గురిపించెను
అన్నాహారమునిద్ర పదునాలుగేండ్లొల్లా నాచారపురుషుగాని
అంత నియమావతి యీలోకములోగాని అతని సాధించలేరూ
అంత నియమావతీ యీలోకంబునలేమ యిందుకెల్లాననెను
అన్నాహారమునిద్ర పదునాలుగేండ్లుగల ఆచారపతినినేను
అలనాడిచ్చిన యమృతపాణులును తేవోయిలక్ష్మణుడా
ననియన్న యనుపగా అట్టైతొడతీసియో యమృతపాణులు జూపెను
రావోయి తమ్ముడా హనుమన్నా లక్ష్మన్న యతని సాధించగలమూ
పేరుదెలిసినదాకా నునుక నింద్రాజిత్తు వెయ్యండి వేయికోరలు
యంజనీ తనయుని భుజమెక్కి లక్ష్మన్న యట్టై వెలుగుపోయెను
ఆకాశము పొడుగు బాణములప్పుడు లక్ష్మణుడు తావేసెను
బాణము చాయకూ మేఘముల చాటున యిందర్జిత్తు నిలిచెను
ఒక్కబాణముదీసి లక్ష్మణు డప్పుడు మేఘముల తాకొట్టెను
అప్పుడు మైమరచి మేఘనాథుండును లక్ష్మణునికి త్రోవిచ్చెను
మేఘమండలములో లక్ష్మణుండే యపుడు త్రోవజేసుకపోయెను
యప్పుడు హనుమంతు లక్ష్మణుని యెత్తుకొని మేఘములలో నిలిచెను
మేఘముల చాటున యింద్రజిత్తు తాను బాణములు తావేసెను
అప్పుడు లక్ష్మన్న యిందర్జిత్తుమీద బాణములు గురుపించెను
మేఘమండలములో మెరుపున్నరీతిగ బాణములు గురిపించెను

నారాయణాస్త్రమ్ము నాభినే సంధించ నింద్రజిత్తుకూలెను
యరుపులు సేయుచు యతికాచుకొమ్మనుచు యతికాయు డటవచ్చెనూ
చెన్నయినబాణములు బిరుదయిన వడమూక రెక్కకోపులయూపెలు
గజకర్ణమ్ములూ గోకర్ణమ్ములూ ఘనమయిన ఘల్లీపెలూ
వెంట నెవ్వపలేక శ్రీజానకిని దెస్తే సమరమునకు వచ్చితిరా
పోకుడీ అయోధ్య పలువురు తలచేరు పోనిస్తునా నిన్నునూ
నాయకులముందర దాచినగొర్రెలు యెక్కడికి పోనిత్తురా
చిగురుకొమ్మలచాయ నాలంకపట్నము చీమనూరానిత్తునా
రాల్పుమీ లక్ష్మన్న రౌద్రంబు బాణములు అతికాయుడు వచ్చెను
ఒక్కబాణముదీసి లక్ష్మణుకు వేసెను అతికాయుడే మడిసెనూ
ఆకటుప వెంటానే అడలుతూరావణుకు కన్నీరు తావచ్చెను
కుంభకర్ణునిమీరు నిద్రలేపుమని యానతిచ్చెను యప్పుడూ
ఏనుగులు గుర్రాలు తెప్పించి తామపుడుయెక్కించి త్రొక్కించగా
తిప్పుద్యుచేతనూ సీసములు గాపెంచి చిలికించి పోసిరపుడు
నిదురసేయగ చిన్ననల్లికరచెనని కుంభకర్ణుడు లేచెనూ
కుంభకర్ణునిజూచి గూడినామూకలు గుండెబెదరుచూ బోయిరీ
యేనుగులు గుర్రాలు వెళ్ళలేకున్నాయి కుంభకర్ణుని ఛాటికి
శ్రీరాములతోను జోడుగాపోరెను కుంభకర్ణుడు యప్పుడు
గురిజూచి రఘురాము కుంభకర్ణునిరొమ్ము గుండెచెదరాగొట్టెను
కుభేరపర్వతమువలె దాను యప్పుడు కుంభకర్ణుడు గూలెను
యిత్తడిగోడలకు నిచ్చెనలు వేసిరీ జొచ్చిలగ్గలనెత్తిరీ
కంచుకోటలమీద కదలిపోయెనుదండు నీలుడు సుగ్రీవుడు
ఛమిడికోటలమీద పట్టాభిషేకమయి రఘురాముడే గెలిచెను
బలువైన ముత్యాలరత్నాలు గద్దెపయి రావణుడు మండోదరి
అందుకొని శిఖపట్టి అంగదుడు యీడ్చెను రావణునిజూపుమనెను
రావోయి యింతేల రాజ్యమంతాపోయె రఘురాముడే గెలిచెను
యమదుర్గిదుర్గాలు నాయకులు దెచ్చిరి స్వామి తానేగెలిచెను
పాసినా అన్నము పదునుకువచ్చునా పాతాళహోమమ్ములో
మండోదరి తాను దుఃఖించగాజూచి రావణుడు లేచివచ్చె
మాణిక్యభూషణా మండోదరీనీవు నామాట కతిచేయకె

బంగారు చిటిపాప బాయలేక నిన్ను వదలి నావెంటరావె
ముదిమివిధవరికమ్ములు రాకుండ మీతండ్రి మునుపువరము నిచ్చెను
పట్టపుదేవివే గుట్టుచెప్పకుండ మాటమంతులకంతను
మేలయినగుండాము నేలనుతీయించి చుట్టుచుట్టును పారిరీ
అసురులూ రావణుడు శూలమ్ము దీసుకొని వేవేలు పైకొచ్చిరీ
గోతులాలా రఘురామునికి మీయను కొడుకులై వేంచేస్త్రిరా
కొమ్మకొమ్మలకె నీగంగ రేగుపళ్ళు కొండకొండలనుండగా
తినగతినగా పండ్లు విషమెక్కి నామీద తిరిగిమళ్ళీ వస్త్రిరి
నాచేతిలోజచ్చి జడిసిపోదురుగాని నమ్మికొని చెడిపోకుడీ
వెండిడామామీలు యేనూరుకోటులూ భమిడి వీరణభేరులూ
కంచుగోడుగులలక్ష కమ్మికొని రాగాను పెనుబూరలు మ్రోయగా
లంకపట్టణములోను జగ్గంపుగొడుగులూ నవరత్న సూర్యపటములూ
వింజామర సురటీలు విసరుచు నప్పుడూను మేలుగొడుగులు పట్టిరి
రణమురణము గలిసి రణరంగవీధిలో రైతులిద్దరు పోరిరీ
వెనుకముందుగాను వెయిలక్ష వెయికోట్లు రావణుని యడ్డుకొనిరి
తప్పించుకోయికా తాళమూ ఆయుధము వె యెత్తును నీకోసమూ
రణగోలుచేయగా క్షణము దప్పకుండు తునకవేసెను రాముడు
కండెరాముని ముఖము హొందుచెమటలుపోసె కరములు వణకదొడగె
శిరసుపోగా శిరసు మొలచుచూయుండెను శ్రీరాముడలసిపోయె
ఏమోయి మీయన్న కెన్నిమాయలు గలవో యెప్పటికి చావలేదు
ఆదేవతలగొట్టి అమృతంపు బానవుడు తెచ్చుకొని నాభియందు
పెట్టుకొనియున్నాడు శ్రీరామచంద్రుడా అమృతము తెగవేయుడు
నారాయణాస్త్రమ్ము సంధించె రఘురాము నాభినే తెగవేసెను
గుడివిరిగి శిఖరమ్ముగూలినచందమున కూలెరావణుడప్పుడూ
బంటుపూలవారు బావిపోగులవారు బంటురాచా కొడుకులూ
పట్టభద్రుని విడిచిపారి పోవస్త్రిమి యెందుపోతివి రావణా
రావణుడు పోయెనని మండోదరితో జెప్ప మగువ తానెవన్నెను
మహారాజసేనంత నినుగొలిచియుండగా యెందుపోతివి రావణా
పదిశిరస్సులు నేడు దిగువవ్రాల్లాడెనని వయిదీసుకే పెడలెను
నేలపడుకుంటేను ఒడలు ఒత్తెనని వయిదీసుకె పెడలెను

వీడెనా సంపదలు నారాజ్యభోగములు వీటికెవ్వరు కర్తలో
దయలేదు మీయన్న దగ్గరకుచేరవూ నీకన్న యెవ్వరయ్యా
రఘురాముతోజెప్పి యన్నను జంపిస్తియదలంగ నీకేటికి
వానరాబలమంత లంకలోకిప్పుడు పోకుండనివ్వజాడు

లక్ష్మణుడు విభీషణునికి పట్టంబుగట్టుట

తండ్రివరములునేడు సంపూర్ణమైపోయె పోదాము యయోధ్యకు
లక్ష్మణా ఈపట్నం విభీషణునకిపుడు ధారపోసి గట్టుడి
ఎంతయిల్లాలయిన నెడబాసితడవాయె సీతమనకేటికనెనూ
అయ్యోధ్యరమనసీత అయోధ్యలోనుంటె రావణునిజంపనేలా
దేవేంద్రదేవతల చెరలవిడిపించను కానకేజన్మించెను
భూమిపయినాబుట్టినా భూకాంతనాథుడను భువిలోపల లేదుగా
జనకునింటాపెరిగి జానకియాడను జగములోపలలేదుగా
యనియన్నతోజెప్పి జానకినిదెమ్మని చారులనుబంపించెను
చారులుయేతెంచి చేరిమ్రొక్కివారు జానకితో నిట్లనిరీ
రావమ్మజానకి రావణుడుజచ్చెను రాములాజ్ఞయాయెను
చింతమానిసీత సంతోషమునలేచి రామువద్దికివచ్చెను
సీతనుజూచియు చింతించిశ్రీరాము సీతవద్దని పలికెనూ
ఆపలుకులువిని అతివదుఃఖింపుచు నగ్నిజొత్తును కానుమీ
మంచిగ్రంధపుమానులు గుగ్గిలపు తరువులు చందనపు తరువాలూను
భగభగామండగా భూదేవికూతురు గంగస్నానముజేసెను
పరమపతివ్రత సీతమంటలో జోరగానే పాలజలధులాయెను
ఈశ్వరుడు బ్రహ్మను దేవేంద్రదేవతలు ముక్కోటి దేవతలు
ఆదిలక్ష్మిసీత భాషలే జేయించితి యనుమానముంచకయ్యా
ఆదిలక్ష్మివల్ల దోషములేదని అందరూ బలికిరపుడు
యపుడు విభీషణు డతివేగిరమ్మున పారివచ్చి యానతిచ్చెనక్కడా
ఆదరించిదేవి నన్నములో చని యారగించి వెళ్ళుడీ
మాతండ్రి వరములు మాతల్లికియ్యకా ఆరగించానానెను
తమనేనలాకెల్లా సెలవియ్యుమీ దేవ ఆరగించి వెళ్ళుము
పరమసంతోషాన ఆరగించుమని సెలవిచ్చెను రాముడూ

పాలుపెరుగునెయ్యి పాయసపు జున్నులు పచ్చని పెసరపప్పు
సూక్ష్మమయినా మంచిరాజా యన్నములా సకలమును వడ్డించిరీ
వెనకసేనంత అరగించిలేచి కరములు కడుగుకొనిరీ
కర్పూరవిడియములు కడుచేత నందుకొని అతిశీఘ్రమున కదలిరీ
రావోయి హనుమంత అతిశీఘ్రముగాను అయోధ్యకు వెళ్ళుమీ
పట్టుమని అంజలి భరతశత్రుఘ్నులకు చెప్పిరమ్మనిపల్కెను
వాయువేగముగాను హనుమంతుడప్పుడు అయోధ్యకు వెళ్లెను
సేతుదాటిరినేడు సీతశ్రీరాములు నంతోషమని జెప్పెను
అపరసంతోషాన బంగారుపచ్చలా పతకమిచ్చెను భరతుడు
కసువుచుడిచెటివారు కస్తూరికల్లావు జల్లెటివారయాను
యంగనలు యింకను శృంగారించుకొని బంగారు పళ్లెములలో
రంగయిన ముత్యాల హారతుల నిచ్చిరీ రామునిసీతకూను
కయికమ్మ పరములు తపతల్లికిచ్చిరి కౌసల్యనుజూచిరీ
సుమిత్రనుజూచియు తమ్ములనుజూచియు సంతోషమునసుండిరే
యతివేగిరంబునా పట్టంబుగట్టిరి ఆరామచంద్రులాకు
పదివేల వత్సరాల్ రాజ్యంబు చేయుమని బ్రహ్మతాదీవించెను
వచ్చినవారికీ వరుసతోడను రాము కట్నంబు లిప్పించెనూ
కావుల బండ్లకూ కరణాలకందరికి నాట్యకాంతలకిచ్చెను
సతులతోగూడాను సౌభాగ్యపదవిని సంతోషమయినేలూతూ
వారిస్థానములకు వారందరేగియు పర్ధిల్లుచుండిరపుడు
యీపాటపాడినా విన్నవారికెల్లా విష్ణులోకము కల్గునూ
సిరిసంపదలనిచ్చు శ్రీరామచంద్రులు వైకుంఠమును నిచ్చును॥

సీత అగ్ని ప్రవేశము

సీతాంగననియేటి పరమపవిత్రకహా । చిత్రించికట్టిరేచిరిపర్ణశాల ।
అమర్చికట్టిరే అడిదంపుశాల । ఆపర్ణశాలకూ పచ్చలాతలుపు ।
తలుపువీయగనుండె బంగారుగద్దె । శృంగారుగద్దెపయి చిటిచాపబరచి ।
సీతయుశ్రీరాము జూదమాడంగ । వెండికొమ్ములుగల ఆభమిడిలేడి ।
ముచ్చటతోఆపర్ణశాలకేతెంచె । సీతజూతామంటే చీరతెరవన్నె ।
పణతినిజూచితే తొలకరిమెరపు । చిరునవ్వునవ్వుచూ శ్రీరామజూచి ।
సీతఅప్పుడుబల్కె శ్రీరాఘవులతో । ఓప్రాణనాథుడా లేడిజూచితివా ।
యీలేడిబట్టితే దశరథులపట్టి । యీలేడిపట్టితే కౌసల్యపట్టి ।
యీలేడిబట్టితే శాంతతమ్ముడవూ । యీలేడిబట్టితే సుమిత్రపుత్రుడవు ।
అనిసీతబల్కగారామచంద్రుండు । లేడిగాదేసీత రావణునిమాయ ।
కల్లలెన్నోగలవు కలియుగమందు । మాయలేన్నోగలవు మనసీమలోను ।
రావణునిమాయయనిరమణితోబల్క । దనుజమాయలుగావుయినకులాధీశ ।
బ్రహ్మెట్లుజేసెనో బంగారులేడి । ఆడుకొందునుయిమ్ము ఓఅవనినాథ ।
తెచ్చియిమ్మనిసీత పతితోనుబల్క । బాణతూణీరములు తాచేతబూని ।
లేడివెంబడినేగె దశరథసుతుడు । పుడకలుకొరుకుచు పూరిమేయుచును ।
ఆకులుకొరుకుచుగెంతులేయుచును । చంగునదాటుచును చౌకళించుచును ।
అడవులన్నితిరిగి అలసటనుజెంది । రాముబాణముచేతరాక్షసుడపుడు ।
హాసీతహాలక్ష్మణాసీతయనుచు । ఆర్తరవముజేసి ధరణిపైదెళ్ళె ।
ఆవార్తవినిసీతదుఃఖంబుబొంది । లక్ష్మణవినవయ్య మీయన్నమాట ।
శ్రీరామవాక్యమేచింతించివినుమా । వేగమేనీవేగి తోడితెమ్మనెను ।
అన్నకేమీభయమువదినరోవినుమా । ఆదిమహావిష్ణు అవుతారమూర్తి ।
అన్నరాఘవులకు ఆపదలుగలవా । యుగములుక్రుంగినా జగములుచెడినా ।
సోమసూర్యులనడక యెప్పుడుతప్పినను । అగ్నికిచేదబట్టినా ఆపదలురావు ।
అతివరోసీపతి వచ్చువేళాయె । పరితాపమొందక పణతిగూర్చుండు ।
అనిలక్ష్మణుడుబల్క వినిసీతతాను । ఆగ్రహంబునపల్కె మరదితోనిట్లు ।
అన్ననుభరతుడు అడవులకుబంపె । అన్నజచ్చిననన్ను హరియింతువీవు ।

సవతిబిడ్డలకిట్టి స్వామిద్రోహమ్ము । చేయంగవలుచుట స్థిరబుద్దెసుమ్మి ।
సీతపల్కినమాట శ్రీలక్ష్మణులకు । కర్ణశూలమ్ములై నాటినట్టుండె
అగ్నిమంటలుబుట్టె నాలక్ష్మణులకు । గిరిగీసి ఆనెట్టి బాసలుచేసి ।
కన్నులజలములు కాలువై పార । వనదేవతలకు సీతవలనొప్పగించి ।
అన్నకడకేగెను ఆలక్ష్మనుండు । సన్యాసివేషమున రావణుడువచ్చి
యతిబిక్షబెట్టుమని సతినితానడిగె । యతిపూజజేయుటకు పడతితాలేచి ।
దోసిలితోబియ్యమ్ము తరుణియందివ్వ । యెవరిసతివేనీవు యొంటిగానుండ ,
శ్రీలక్ష్మివానీవు భూలక్ష్మివోను । వనలక్ష్మివోనీవు వొప్పుగాదెలుపు ।
గిరిదాటిరావమ్మ భిక్షమ్ములివ్వ । రాక్షసునిపల్కులు వినిసీతతాను ।
వినవయ్యసన్యాసి విశదముగనీవు । దశరథసుతుడను ధరణిపాలకుడు ।
సూర్యవంశజులగు రామలక్ష్మణులు । తండ్రియానతిమీద తాపసవృత్తి ।
దండకారణ్యాన మేముచరియించె । వచ్చియీపంచవటి నున్నాముమేము ।
హెచ్చయిన ఒకమృగము పసమునకురాగ । మచ్చికతోదాన్ని తెచ్చిమ్మనంటి ।
యిచ్చెదననిరాము డింపుతోతాను । విల్లునంబులుబూని ఆమృగమువెంట ।
వెళ్ళెనుఆఘోరవిపిన భూములకు । హాసీత హాలక్ష్మణని యార్తరవము ।
వినబడినాగుండె దిగులునుపొంది । మరదినిబంపింతిని అగ్రజునికొరకు ।
అన్నదమ్ములరాక తడువాయెనని । బలుశోకమునుబొందె పద్మాయతాక్షి ।
చింతింపపనియేమి సీతనీకనుచు । వింతరూపముజూపె విశ్వావసుండు ।
కన్నులుమిరుమిట్లు కాంతకుకమ్మి । ధరణిమీదనుబడి తామూర్ఛబోయె ।
సీతనుపెల్లతో రథముపైనుంచి । శీఘ్రసతాబోయె లంకమార్గమున ।
అంతలోజనకజ మూర్ఛతాదెలసి । హడలుచునందరనపుడు ప్రార్థించె ।
వనదేవతలార యోవనజమ్ములార । ఋషులార నదులార వృక్షంబులార ।
దేవాదిదేవతలు దిక్పాలులార । పాపపురావణుడు పట్టిబంధించి ।
పతిలేనిసమయమున గొంపోవుచుండె । ఆమాటలూవినీ పక్షిరాజయిన ।
జటాయువుపచ్చె రథముకడ్డంబు । నిలునిలురావణా నిల్చుండమనుచు ।
బరుపైనయుద్ధంబు పక్షితాజేసె । రాక్షసరాజేడ పక్షిరాజేడ ।
ప్రాణావశిష్టుగాదశకంధరుడు । బలిమిమైకత్తితో పడగొట్టికొట్టి ।
పక్షిరాజుసుకూల్చితావెళ్ళిపోయె । వానరులున్నట్టి ఋష్యమూకాద్రి ।
వనితంతతాజూచినగలన్నివల్చి । కట్టుపుట్టమునను కట్టగాగట్టి
రాఘవులతోజెప్పుమని రమణితావైచె । లంకకుచనుదెంచిరావణుడంత ।

ఉద్యానవనములో వృక్షంబుక్రింద । అసురస్త్రీలుగొల్వ నాదేవినుంచె ।
తమ్మునిజూచియు రాఘవులప్పుడు । సీతను విడచినీవిటులేలవస్తి ।
అబలఆడుదిగదా విడచిరాదగునా । అన్నపాదములపై నౌరిగెలక్ష్మణుడు ।
పాదములపైనున్నతమ్మున్నియెత్తి । పలుకరింపగతను అన్నతోబల్కె ।
హాసీతహాలక్ష్మణానుయార్తరవము । వినుయునుసీతమ్మ తాదిగులుజెంది ।
వింటివాఆమాట మరదిలక్ష్మణ । మాయరాక్షసువల్లరామునకుకీడు ।
పాటిల్లయింకనుసందేహమేలా । వేగవేంచేయుమీ మీఅన్నకడకు ।
అనరానిమాటలు ఆసీతబల్కె । మసలకనేవస్తి పసుధపాలకుడ ।
తమ్మున్నిఅనలేక ధరణిజనుదూరి । మాయలేడిని అచ్చటమరణంబుజేసి ।
బాణతూణీరంబులపొదలుమెడివేసి । యిద్దరుఆపర్ణశాలకేతెంచి ।
సీతనుగానకశ్రీరాఘవులు । కొండగుహలనువెదకె వృక్షములువెదకె ।
అడవులన్నీతిరిగిఅలసిరాముండు । జటాయువుచూచి చేరితానపుడు ।
వార్తలన్నీదెలిసి వసుధేశ్వరుండు । ఉత్తరక్రియజేసె పక్షిరాజునకు ।
ఆదారిగన్గోని ఆరాజసుతులు । ఋష్యమూకముజేరిహాయిగానిల్వ ।
వాయుసుతుడూవచ్చిబానుబ్రణమిల్లె । ఓరాజపుత్రులు మీరెవ్వరయ్యా ।
రామలక్ష్మణులమురాజసుతులము । ఇక్ష్వాకుకులజులము రక్షోహరణులము ।
పణతినిగోల్పోయి పలుకష్టమొంది । వచ్చితిమియీఘోర విపినభూములకు ।
వాయుసుతుసుగ్రీవు లొప్పుగాగాంచి । చెప్పెనుయినకులు నీవృత్తాంతమెల్ల ।
యినసూనుడు రాముడొప్పుగాగలిసె । వాలినిజంపినీకు వసుధపట్నంబు ।
కట్టినిన్నేలింతు కడుసంభ్రమమున । అగ్నిసాక్షిగాను ఆరాముడపుడు ।
బలుప్రమాణంబులు బాసలుజేసి । ఒక్కబాణంబున వాలినిద్రుంచి ।
కిష్కింధనగరంబు సుగ్రీవునికిచ్చె । సీతయిచ్చిననగలు శీఘ్రానదెచ్చి ।
వాయుసుతుడిచ్చెను వనజనాభులకు । చేడెయిచ్చిననగలు శిరసునదాల్చి ।
సోదరులుపటుతర శోకంబునొంద్రి । అంజనీసుతుడగు హనుమంతుబిలచి ।
చంగునవారధి సరగుననుదాటి । భూమిజజాడల చూచిరమ్మనగా ।
శ్రీరాముముద్రిక చేతనందుకొని । యేగెనుహనుమంతు వాయువేగమున ।
ముద్రికఅందించి మ్రొక్కితానిలచె । చెప్పెనుసతితోడ శ్రీరామచరిత ।
మగువశిరోమాణిక్యంబు చేబూని । రాజుకొల్వుకువచ్చి రావణునిగాంచి ।
లంకభస్మముజేసి లంకిణినిగూల్చి । అక్షయకుమారు నతివేగద్రుంచి ।
యేడుగడియలలోన చేరెశ్రీరాము । వందనంబులుజేసి ముందరనునిలచి ।

సీతక్షేమంచెల్పి మాణిక్యమిచ్చె । మాణిక్యము చేబూని యామహారాజు ।
దరిలేనిశోకాబ్ధిలో మునిగితేలి । వానరులబిల్చి వారధిగట్టి ।
లంకముట్టడివేసె రమ్యంబుగాను । అన్నతోకలహించి ఆ విభీషణుడు ।
శరణనిరాగ యాదనుజునిగాచె । అతికాయమహాకాయ యింద్రజిత్తులను ।
యుద్ధములోద్రుంచెనా విబుధేశ్వరుండు । లక్ష్మణుడుమూర్ఛిల్ల సంజీవిదెచ్చి ।
వాయుసుతుడివ్వగా మెచ్చివరమిచ్చె । రావణునివధియించి లంకపట్నంబు ।
అనుజునికెగట్టెనుదనుజారియపుడు । సీతనుదెమ్మనెను శ్రీరాఘవులూ ।
యిప్పటిరూపమున దెత్తుమాదేవా । పూర్వంపు రూపమున మేదెత్తుమ ।
యిప్పటిరూపంబు తెరగువెరగింపు । కారెనుకన్నీరు కట్టినవిజడలు ।
మాసినవస్త్రములు మరిమురికితోన్ల । హృదయమున మొలిచింది ఒకవేదురుమొలక ।
ఆసతిపరపురుషు నెదుటికేరాదు । అనియిట్లు ఆవిభీషణుడు బల్కగను ।
వినిదనుజునితోబల్కె యినకులేశుండు । తొల్లింటిరూపమున సతినిదెమ్మనగ ।
వినికపులందరు జనకజకడకు । వెళ్ళిదండముబెట్టి ఓకోమలాంగి ।
రాములుకోరెను రమణిరమ్మనుచు । శృంగారంజేయవమ్మ శ్రీలక్ష్మినీవు ।
అనెడుదనుజునిపల్కు లాలించిసీత । చెరనున్నకన్యలు వెరవెంతురేమో ।
కొలువులోతనపతీ కోపించునేమొ । అనిదేవిపల్కగా విభీషణుండు ।
భయమేమిలేదమ్మ పద్మాయతాక్షి । నవరత్నసొమ్ములు నాతినీవుంచు ।
అనగమహాదేవి అపుడుహర్షించి । సరమమొదలగు తనసఖులనుబిల్చి ।
జాజిసంపెంగాది తైలముతోడ । కర్పూరపునలుగులు ఘణముగాబెట్టి ।
శ్రీగంధమలదుకొని శిరసొప్పనంటి । వెండిగాబులతోను వేనీళ్లగాచి ।
భమిడికలశముతో పణతులందివ్వ । ముదముతోజనకపుత్రి మజ్జనమాడె ।
పట్టుచీరలుదెచ్చి పణతులందివ్వ । ముదముతో జనకపుత్రి మజ్జనమాడె ।
పట్టుచీరలుదెచ్చి పణతులందివ్వ । ముదముతో జనకపుత్రి మజ్జనమాడె ।
పట్టుచీరలుదెచ్చి పణతులందివ్వ । కట్టెనుఆకాంతకడు వేడ్కతోను ।
కన్నులకాటుక కడువేడ్కబెట్టి । నుదుటతిలకందీర్చె యిందీవరాక్షి ।
అద్దాలరవికయు నతివతాదొడిగె । బండారమేలేటి సేవకులబిల్చి ।
తాళాలుతీయించి నాణెంపుసొమ్ము । తొడుగులు భమిడి పళ్లెరాలనుంచె ।
ఏసొమ్ములిష్టమో యెంచుకోతల్లి । గట్టిమట్టెలును కడియంబులును ।
నీలంపుగాజులు కంకణంబులును । గంటలొడ్డాణంబు యాపలకసరులు ।
నవరత్నసొమ్ములు నాతితానుంచె । కర్పూరవిడెమంత కాంతతాజేసి ।

నిలువుబడ్డముజూచి అతివచింతించె । రారాజుతన్నింక నమ్మడనిపల్కె ।
నాకుఆభరణాలు మేలయిచ్చితిరి । దేవరనమించ వచ్చునోలేదో ।
రత్నాలసొమ్ములు ఎడపింతుమనిరి । ఎడపింపవద్దనె రాక్షసేశ్వరుడు ।
కనకచామరాలు కన్యకలువీవ । దివ్యరథముపైన దేవితానెక్కె ।
వేంచేసెనాసీత రాముసన్నిధికి । రథముదిగి ఆసీత వందనముజేసి ।
పరమాత్మ పాదములపై బడెనుసీత । పాదములపైనున్న పడతినటుదీసి ।
తూర్పుముఖముగ తిరిగె శ్రీరామచంద్రుడు । దేవితూర్పుకుదిరుగ వుత్తరముకేగె ।
వుత్తరపుదిశకేగె యాజనకపుత్రి । ముందరనిలుచున్న సతినిదగజూచి ।
ఆగ్రహంబుకొంచ రఘునందనుడు । క్షేమమాకుశలమా యిందీవరాక్షి ।
ఆపాపరావణుని పట్టములోనీవు । వసియించియుంటివా పైదేహినీవు ।
కోపముసీమనుసు కొల్లాకొట్టగాడు । అభిషేకపట్నాలు అన్నికట్టిస్తు ।
ఆనందరాజ్యాలు అన్నియేలిస్తు । అనుపతిపల్కులు వినిసీతతాను ।
విసవిసలాడుచు వెలదియిట్లనియె । వేడినారాసములు కర్ణములుబొడచె ।
నిప్పుమంటలుబుట్టె నెలతదేహమున । రానిమాటలు యిటులాడదగునా ।
అనుచునుశోకించి తామూర్ఛబోయె । మూర్ఛబోవుటజూచి పురుషోత్తముండు ।
కనకరథమెక్కియు కడువేగబోగ । భూపుత్రియాజాడ పొందుగాదెలసి ।
అతిదుఃఖమునసీత హాతలుచుబల్కె । పోకుపోకురామ పుణ్యశ్రీరామ ।
ముగ్గురన్నదమ్ముల ఆనసుమ్మనెను । అందరిఆనకు విలువకారథము ।
యెగిరిపోతూవుండె నంతరిక్షముకు । పోకుపోకూరామ పోకుశ్రీరామ ।
భూదేవిపుత్రికను జనకకన్యకను । నాయాన అనిపల్కె సీతమహాదేవి ।
పరమపతివ్రత సీతపైఆనపెట్ట । పంకజనాభులరథము కదలాదు ।
గడగడవణకుచూ యిందీవరాక్షి । తావచ్చిశ్రీరాము ముందరనునిలచె ।
ముందరనిలుచున్న మగువనుజూచి । శ్రీరామచంద్రుంతు సీతతోబల్కె ।
అనుజుడతమ్ముడా ఓయిలక్ష్మణుడ । కుక్కముట్టినకుండ కుదరదుమాకు ।
మాతల్లికౌసల్య వద్దకేతెంచి । ఆలాగుకాకుంటె అంబుజేక్షణ ।
యీమూడులోకాల వారెల్లజూడ । జోలైనగట్టుకొని భిక్షంబుయెత్తు ।
అనిపల్కశ్రీరాము పల్కులువిని । వినిచింతబల్కె విశ్వమోహిని ।
ఆరునెలలుచెరలోన నేనుంటిగాని । ఆపాపరావణుని నేజూడలేదు ।
పదినెలలుచెరలోన నేనుంటికాని । జనకుడనుకుంటినీ దనుజవల్లభుని ।
అనరానిమాటలు ఆడంగదగునా । వినరానిమాటలు యిటుబల్కదగునా ।

కోరుముఓదేవి కోర్కెలేవయిన । అవనిజమాహ్లాద కటలూరకుండె ।
తమ్మునిబిల్చియు అన్నరాఘవుడు । లక్ష్మణునితోసత్యంబు చేయమనిపల్కె ।
ఇదియేమిచోద్యంబు యినకులదీశా । మరమలలోసత్యాలు చేయుదురాఘనని ।
ఆడజన్మముబుట్టి అజ్ఞానినైతి । సత్రాలలోనయిన పుట్టలేనయితి ।
యేనుగలవలెనేను మరిపుట్టనయితి । బంటువలెనేనుండె బ్రతుకయినపోదు ।
కపిభల్లూకములసాటి కాకుండనయితి । పక్షులలోనైన జన్మించనైతి ।
తక్కువనోములకు ఆధికఫలంబు । కోరికయితోపతే కొనసాగపెట్లు ।
పూర్వజన్మమునందు చేసినపూజ । భువిలోనస్త్రీనై పుట్టించెచాలు ।
భూలోకమాతకు భూమందుబుట్టి । పొలుపుగా జనకునీ యింటనేపెరిగి ।
ఇంద్రాదులెత్తని ఆయింద్రధనస్సు । క్షణమునసువిరచి నీవు చేపట్టలేదా ।
నాతుజనకుడు మీతోయేమనెను చెప్పుమీ । ఇడుమలుబడమనకు యింతెట్లువచ్చె ।
బ్రహ్మాదిరుద్రులు పరమమునులెల్ల । పంచభూతంబులు ధాసిల్లుచుండ ।
అష్టదిక్పాలురు అమరులుగొల్వ । సత్యానికధికుడవు స్వామివీయువ్వు ।
అనిపల్కు అవనిజ వార్తలువినుచు । అంజనీసుతుడంత సంవేగవచ్చె ।
వాయుపుత్రానీవు వడిగానుబోయి । అగ్నిగావింపుమీ అతిశీఘ్రమునను ।
శ్రీరామపల్కులకు చింతిచితాను । వేగమేచనుదెంచె తారడవులకు ।
అరువై యోజనముల పొడుగైనబెట్టి । సలుబై యోజనముల వెడల్పుపేబెట్టి ।
అగ్నిగుండంవేల్చె నంజనీసుతుడు । చిరితాళవృక్షములు చింతవృక్షములు ।
దానిమ్మలూమంచి డబ్బవృక్షములు । నారికేళాపనస ఖర్జూరతరులు ।
నేరేడుమారేడు ఆమర్రిజువ్వి । వనములన్నిపెరికి తెచ్చెనావరుడు ।
చిరివేళ్ళవృక్షముకు చిచ్చులేబెట్టె । కొల్లలుగనేతులూ కావిళ్ళదెచ్చి ।
ఆయగ్నిగుండాన అమరబోయించె । ధగధగమంటలతో పావకుడువెలుగ ।
వచ్చిరివానరులు వైదేహికడకు । రామచంద్రులసీత లక్ష్మణునివదినె ।
అగ్నిగుండానికే వేంచాయవమ్మ । దశరధులకోడలా శాంతమరదలా ।
ఆగ్నిగుండానికే వేంచాయవమ్మ । కౌసల్యకోడలా కడుబుద్ధిశాలి ।
అగ్నిగుండానికే వేంచేయవమ్మ । సుమిత్రకోడలా సుగుణసంపన్నా ।
అగ్నిగుండానికే వేంచాయవమ్మ । కైకమ్మకోడలా కడుముద్దరాలా ।
అగ్నగుండానికే వేంచాయవమ్మ । జనకునికూతురా బహుశౌర్యశాలి ।
అగ్నిగుండానికే వేంచాయవమ్మ । భూదేవికూతురా భూలోకమాత ।
అగ్నిగుండానికే వేంచాయవమ్మ । అనియిట్లువానరులు భూసుతనుబిల్వ ।

తొలకరిమెరుపువలె తాకదలివచ్చె । సీతరాకడజూచి శ్రీలక్ష్మణుండు ।
గడగడవణకెను మరదిలక్ష్మన్న । లక్ష్మణునివణకులు ఆవదినజూచి ।
చింతించుచుతూబల్కె శ్రీమహాలక్ష్మి । హడలకుమీ లక్ష్మణా జడుపేలనిపుడు ।
మిమ్మన్నమాటలు అనుభవంబయ్యె । చేసినపాపమ్ము వంఛినచద్ది ।
కుడువకపోమయ్య కొంతకాలమునకు । అగ్నిజొచ్చినేను వొడితినైనా ।
నెలమూడువర్షాలు కురువపెన్నటికి । అగ్నిజొచ్చినేను వొడితినైనా ।
శ్రీరాముసతిగాను శ్రీలక్ష్మణుంత । అగ్నిజొచ్చినేను వొడితినైనా ।
జనకునికూతురనేగాను అనెను । అగ్నిజొచ్చినేను వొడితినైనా ।
భూలోకమాతనరు యీపృథివియందు । అనిపల్కుజానకీమాటలూవిని ।
అష్టదిక్పాలకులుహడలదొడగిరి । బ్రహ్మాదిరుద్రులు ఆవిష్ణుమూర్తి ।
అంతరిక్షమందె హడలుచుండిరి । దశరథులుమొదలగు పితృదేవతలు ।
అంతరిక్షమందు హడలుచుండిరి । యింద్రాదిదేవతలు యిమడుసోముండు ।
అంతరిక్షమందు హడలుచుండిరి । ముగ్గురుశక్తులుముందరనిలచి ।
సీతపరిభవమని చింతింపుచుండె । భూమిగడగడవణకె ఆకాశమదరె ।
దశదిక్కులెల్లను చాలకంపించె । గుండమ్ముకెదురుగా సీతయేతెంచి ।
ముమ్మారు ప్రదక్షణంచేసినిలుచుండె । దోసెడుముత్యాలు గుండానబోసి ।
ముందుశ్రీరాములను హృదయమునదలచి । వెయికోట్లజన్మములుయెత్తినగాని ।
గోవిందునాకు పతియుగావలెను । లక్షవేలజన్మములు యెత్తినాగాని ।
లక్ష్మనుండేనాకు మరదిగావలెను । శక్యముకానట్టి జన్మమెత్తినను ।
శతృఘ్నుడేనాకు మరదిగావలెను । అనిపల్కిఅగ్నికి వందనంచేసి ।
కొలనుజొచ్చినట్లు అగ్నిలోజొచ్చె । కణకణలనిప్పులూ కుంకమ్ములాయె ।
పరిచున్ననిప్పులూ పన్నీరుఆయె । దాపిననిప్పులూ చందనంబాయె ।
మండేటినిప్పులూ వడగళ్ళుఅయె । చిలుకలుకోవెలలు హంసలుగుమిగ ।
సీతకుతోడుగా కొలనాడుచుండె । ఒకచక్రవాకములు భేరుండపక్షి ।
సీతకుతోడుగా కొలనాడుచుండె । సింహాసనముమీద సీతకూర్చుండె ।
శ్రీరాముతోసీత భాషింపదొడగె । జయిస్తిశ్రీరామ జయిస్తినగ్ని ।
దశరధులతనయుడా జయిస్తినగ్ని । కౌసల్యతనయుడా జయిస్తినగ్ని ।
కాకుస్థతిలకుడా జయిస్తినగ్ని । సూర్యకులవర్ధనుడ జయిస్తినగ్ని ।
శాంతకుతమ్ముడా జయిస్తినగ్ని । రాఘవులతమ్ముడా జయిస్తినగ్ని ।
లక్ష్మణదేవరా జయిస్తినగ్ని । అనియిట్లుపలికేటి పల్కులువిని ।

అన్నతోలక్ష్మణుడు అడలుచుబల్కె । యిదియేమిచోద్యమో అన్నరాఘవుడా ।
మంటలోమావదినె మాట్లాడుతుంది । అటులనకులక్ష్మన్న అటులనకుమయ్యా ।
ఆడవారికిగలవు అగ్నిమంత్రములు । అలికేరుతుడచేరు ముగ్గుబెట్టేరు ।
మండేటిమంటలకు మారుమసిలేరు । కానేటియెసరయిన కలియదీసేరు ।
అనియట్లుపలికెడు శ్రీరాములకును । అగ్నిహోత్రునికపుడు అహంకారమొచ్చి
ఆకాశమంతటా పెరిగెనేఅగ్ని । అంతలోభూదేవి అతివేగవచ్చి ।
సీతనుయెత్తుకుని తొడలపైనుంచి । కొమ్మలకునింతింత తెగువగునచెపుమ ।
కోమలిమాసీత కొండికగాదా । సీతయు శ్రీరాములోన గూడకుంటె ।
యింకునుజలనిధులు యిదినిజముసుమ్మి । సీతయు శ్రీరాము లొప్పువినకుంటే ।
ధరమీదపంటలు పండవెన్నటికి । ఆదేవిపలుకులకు ఆత్మనుపొంగి ।
దశరథుతావచ్చి తనయునితోబల్కె । పరమపతివ్రతసీత పణతియుసుమ్మీ
పరమాత్మ శ్రీరామ సతిచేకొనుమీ । జానకినీవింక చేకొనకుంటే ।
వుర్వినిలోకములు వుండనేరవుగ । పరలోకములులేవు పరమాత్మమాకు ।
సీతనురావణుడు చెరనుంచుమొదలు । నరకవాసమునందు మేముంటిమయ్య ।
దుష్టరావణునీవు ద్రుంచినదిమొదలు । సురలుమేమందిగా సుఖముగంటిమి ।
ఆదివిష్ణామూర్తి అవతారమెత్తి । బాధగలనరకములోన నుంచదగనా ।
భూలోకమాతను పురుషోత్తముడా । చేకొంటివామాకు క్షేమంబుసుమ్మ ।
దశరథులమాటలకు అశరీరవాణి । సీతపతివ్రతయని సిద్ధముగబల్కె ।
దుందుభులుమ్రోగెనూ తుంబురులుపాడె । రంభఊర్వసులపుడు నాట్యములుజేసె ।
పుష్పవర్షముగురిసె నాపృథ్వియందు । సీతనుభూదేవి శీఘ్రముగయెత్తి ।
శ్రీరాముతొడలపై సీతనేవుంచె । భూదేవితాగ్రుంగె పాతాళమునకు ।
శ్రీదేవితోగూడి శ్రీరాములపుడూ । ఆనందముపొందె ఆదివిష్ణుండు ।
తమ్ములకపులతో తనసేనతోను । ఆయోధ్యపురముకు యేగుచుకడగను ।
ఆశబరిఅగ్నిలో అటుచొరబోవ । కాపుమనిబంపె అంజనీసుతుని ।
శ్రీఘ్రానశబరికి మోక్షంబుయిచ్చె । నందిగ్రామమునకేగి అనుజుణ్ణిజూచి ।
భరతునిక్షేమంబు బాగుగానెరిగి । తమ్ముడుతానును కనకరథమెక్కి ।
భారద్వజునివిందు బాగునారగించి । అయోధ్యపురమునకు అతివేగవచ్చె ।
జయభేరివేయించె శ్రీరాములపుడు । వాయుదేవుడువచ్చి వసుధంతవూడ్చె ।
వరుణదేవుండొచ్చి తానీళ్ళుజల్లె । ముత్యాలముగ్గులూపెట్టేటివారు ।
రత్నాలరంగవల్లమర్చేటివారు । పచ్చలతోరణాలు కట్టేటివారు ।

వశిష్టవామదేవులెదురుగావచ్చి । పట్టపేనుగుపైన శ్రీరామునుంచి ।
పుష్పకారూఢులై పురికివేంచేయ । బంగారుకలశముల గంగతెప్పించి ।
పుణ్యాంగనలెల్ల పొందుగావచ్చి । పాదములుకడిగిరీ పరమాత్మకపుడు ।
పాదతీర్థములంత పైజల్లుకొని । ధన్యులమైతిమని వనితలుబల్కె ।
శ్రీరామలక్ష్మణాభరతశత్రుఘ్న । సీతమహాదేవితో శీఘ్రముగాగూడి ।
పట్టాభిషిక్తులై పొంగుచూనుండె । సుతునికోడలజూచి కౌసల్యాదేవి ।
ఆనందమునపొంగి వోలలాడేను । పుణ్యాంగనలువచ్చి మధుసూదనునికి ।
హారతులుయిచ్చిరీ అతివేడ్కతోను । పణతులుయెవరైన పాడినావ్నినా ।
సిరిసంపదలు యిచ్చు శ్రీరామమూర్తి ॥

సేతు మాహాత్మ్యము

విఘ్నంబుగాకుండ విఘ్నేశ్వరూడ । దండములనేజేతు దయతోడకావు ।
వాక్కునస్తుతిజేతు వరముమాకిమ్ము । అచ్యుతునికథలెల్ల ఆత్మలోదలచి ।
ఇక్ష్వాకుచరితంబు యింపుగాచెపుదు । పాపంబులూబోను పదవియునుగలుగు ।
లంకందురాముడు లంకేశుజంపి । రావణానుజునంత రాజ్యమననిచ్చె ।
సూర్యసోములూను యున్నంతకాలం । ఆచంద్రతారకం ఆలంకయేలు ।
పుడమిఆకాశంబు సాక్షిగాయిస్తి । అసురకులాంతకుండగు అన్నపోలకుమీ ।
మహిమీదమాకథలు మానకెన్నటికి । అనుచునుదీవించి ఆసురేశుబిలచి ।
యేభయములేదని అభయమ్మొలిచ్చె । చరబట్టినాస్త్రీల చరలువిడిపించి ।
అష్టసంపదలిచ్చె ఆమగువలకును । వామకరమూచేత వడికోలబట్టి ।
ప్లవంగకులమూచేత బరిమార్చెపగర । మాయబలియుండయిన మేఘనాధుండు ।
మొయిళ్ళచాటున మరిరణముశాయ । మేఘనాధునిజంపె మైథిలీమరది ।
ఆసురకులంబంత హతముగావించె । రాక్షసకులంబంత హరణంబుజేసి ।
ప్రజ్ఞచేకొనిఅంత పార్థివోత్తముడు । అనుజుచేరగబిలిచి అంబులనుయిచ్చె ।
విల్లందుకొనిమ్రొక్కి విజయుండుతాను । శ్రీలక్ష్మణుడుబల్కె శ్రీరాఘవులతో ।
రాఘవాయిదియేమి రాచకార్యంబొ । విమానమెటువయివు వెళ్ళినాగాని ।
బ్రహ్మత్యరూపంబు బాయుటాలేదు । సుగుణాకరుండయిన సుగ్రీవుబిలచి ।
తమ్ముడాడినమాట దగవినుపించె । సూర్యపుత్రానిన్న యసురేశుజంపి ।
లంకేశుతమ్మునికి లంకగట్టిస్తి । పోయినదనుజుండు మరియేలవచ్చె ।
వాలితమ్ముడుఅంత వసుధీశుతోను । కలడుజాంబవంతుడు కడుపెద్దవాడు ।
భూమికిపూర్వమున బుట్టినావాడు । ఆతనిచేరగబిల్చి ఆనతీయివ్వ ।
యోరామరాజేంద్ర యోకీర్తిసాంద్ర । లోకరక్షకమనవి యాలకించుమీ ।
జగములుమెరుగుదునుయుగములెరుగుదును । సూర్యచంద్రులయొక్కసృష్టియెరుగుదును ।
యిక్ష్వాకయెరుగుదును యినవంశకులము । భరద్వాజులాది బ్రహ్మఋషులాను ।
సాగరంమొదలుగా సరయువూనదులు । మేరువుహిమాద్రి మంధరాగిరుల
జన్మాదులెరుగుదును జనకులల్లుడ । నారాయణామూర్తి నాభికమలమున ।
సృష్టిశుడయినట్టి యాస్రష్టబుట్టె । బ్రహ్మలతొమ్మండ్ర బొమ్మసృజియించె ।

విశ్రావస్సనియేటి విప్రునీసుతుడు । పులస్త్యుడనియేటి పుత్రుడొకడుప్టై ।
పౌలస్త్యపుత్రుండు బహుళపాపిష్టి । దనుజకులామారి తాదర్పకారి ।
యసురకులసంహారి లంకాధికారి । రావణుండనియేడి రాజొకడుబుట్టె ।
భల్లూకరాజుతో పట్టిభద్రుండు । విశ్వావసూకులము వివరంబుదెల్పి ।
అంజలిబుద్ధుడయి జాంబవంతుండు । అసురవంశముకదా హరియెరీగింతు ।
విశ్వావసూపత్ని కై కేశియనగా । పతినిపతీగోరెసుతుని ఇమ్మనుచు ।
కాలమెరుగకనీవు కాంతరాదగునా । అసురసంధ్యావేళ అడిగితివిగనుక ।
అసురులనిద్దరా గనుమనీజెప్పె । కూరూపిఅయినట్టి కుమార్తెగనుమి ।
వరునిపల్కులువినీ వనితశోకించి । నాజీవితేశ్వరా నాప్రాణనాథ ।
తప్పులన్నియుగాచి దరిజేర్చునాథ । అనుచుపాదంబడ్డ అతివనూడీసి ।
కంజాసనుండంత కరుణతోబల్కె । వైష్ణవభక్తుండు విష్ణుసేవకుడు ।
వంశవర్ధనుడయిన వరకుమారుణ్ని । యిమ్మగాగల్గుటకు యిస్తినీవరము ।
అంగనసెలదప్పె నతివకళలొప్పె । వొకటిరెండూమూడు వసరుగాగడిచె ।
నాల్గవమాసాన నాతికుచమూలు । నలుపెక్కినడుమూను నందముగబెరిగె ।
నవమాసములునిండ నాటర్ధరాత్రి । జెష్టమ్మబోలేటి జ్యేష్టపుత్రానీ ।
దశకంతునీగనియె తరుణికయికేశి । జంబుకంబులుగూసె జగములల్లాడె ।
చుక్కలురాలెనూ దిక్కులల్లాడె । సూర్యసోములదీప్తి సంకుచితమాయె ।
కోమలాంగికిబుట్టె కుంభకర్ణుండు । పలలమాహారంబు పడకకూరాజు ।
చేడెనుకన్నాది శూర్పణకయనగ । సురుచిరగుణమణీ శుభశరీరుండు ।
పట్టాభిరామునకు పరమభక్తుండు । వైష్ణవకులజుండు విభీషణుండు ।
గంధర్వులూబాడ అప్సర్సలాడ । సురలెల్లసభమునా సుమవృష్టిగురియ ।
మంగళవాద్యములు మహినిరంజిల్ల । భూమియూకాశములు పుణ్యాత్ముడనగ ।
మూడవపుత్రుండు ముగుదకునుగల్గె । పదితలలరావణుని ప్రభయేమిచెపుదు ।
నవకోటిలింగముల నర్చించునెపుడు । దేవాదిదేవతల పట్టికట్టించు ।
వరుణకుబేరాది వాయువీశాన । అష్టదిక్పాలకుల పట్టిబంధించె ।
శ్రీరామచంద్రులకు సీతనిమ్మనుచు । భ్రాతజెప్పినపల్కు పాటిచేయకను ।
కులక్షయమాయె తనకుమాళ్ళతోను । రావణుండసగాను రాక్షసుడుదేవ ।
యెల్లశాస్త్రంబులు తెలిసినావాడు । యజ్ఞాదిక్రతువులూ వొనరించినాడు ।
నీచేతనుజచ్చె నీశాచరుండు । నీచరణద్వయంబట్టి నిర్మలుండయ్యె ।
బ్రహ్మపుత్రుండగు బ్రాహ్మణునినీవు । బలిమినిచంపినా పాపంబుతగిలె ।

భవునిప్రతిష్టించు యోపార్థివేంద్ర । యాతీర్థములయందు యింపొందగాను ।
స్నానజపములుజేసి సంధ్యలూవార్చి । పెద్దలకుపిండములు పేర్మితోజేయి ।
భల్లాకరాజట్లు బల్కుపల్కులకు । శ్రీరామచంద్రుండు చిరునవ్వునవ్వి ।
వాయుపుత్రునివేగ వడిచేరబిల్చి । వారణాశికిబోయి వక్కలింగంబు ।
గరళకంఠునిదెమ్మ గడియలోపలను । అంజలిబద్ధుడయి అంజనీసుతుడు ।
అనుజ్ఞపుచ్చుకుని అటువేగపనియె । అనుజఅవనిజగూడి అయోధ్యరాజు ।
ముచ్చటతోస్నానాలు ముగ్గురుజేసె । గోదానభూదాన మన్యదానములు ।
కోటానకోట్లిచ్చె కోసలేశ్వరుడు । పిండప్రదానములు ప్రీతితోజేసె ।
అరయధనుష్కోటి ఆజలములందు । అనుష్ఠానవిధియంత అచ్యుతుడుదీర్చె ।
అటుమీదవానర్లు అందరూవచ్చి । ధనుష్కోటిమునుగుతూ ధన్యులామనిరి ।
గోహత్యబ్రహ్మహత్య గురుపత్నిగమన । జారత్వచోరత్వ భ్రూణహత్యాది ।
ఆచారహీనుండు చాడీలకోరు । మునుగవిముక్తియై మోక్షంబులిచ్చు ।
పాపంబులెల్లనూ పరిహారమగును । బ్రహ్మాండనాయకుతో బ్రహ్మదేవుండు ।
సేతుమహత్యంబు చరితంబుజెప్పి । ప్రస్తుతాసేగెను స్వర్గలోకముకు ।
శ్రీకంఠుపూజించ శ్రీరాఘవూలు । గురుదేవమాకింక గంధమాధనము ।
శిలవున్నచోటేది శీఘ్రముగచెప్పు । నావిన్నపంవినుడు నరనాదచంద్ర ।
శుభముహూర్తంబయిన చేరంగవచ్చె । వనచరుడురాలేడు భవునితేలేదు ।
త్రిపురాంతకునియిపుడు తీరుగానిల్ప । ఆపుసరమయ్యెనూ అనుజుడాచూడు ।
ప్లవగుడొచ్చేదారి పరీక్షించిచూడ । పవమానసుతురాక యనుమానమయ్యె ।
పంచాక్షరీమంత్ర పఠనంబుజేసి । అచ్యుతుడుజపియించె నష్టోత్రశతము ।
నాగభూషణుడుమూడు నయనములవాణ్ని । సైకతలింగంబుస్థిరముగాజేసి ।
గంధమాదనమందు గంగాధరూని । మహాత్మునిమంత్రిమునకు మహిమీదనిల్పె ।
పట్టాభిరాముండు ప్రతిష్టజేయా । జనకపుత్రికజేసె నందికేశ్వరుల ।
కమలదళములబోలు కన్నులాసీత । గౌరినిఅర్చించి గిరిసుతనునిల్పె ।
పార్థివుడుపూజించె పారతీశ్వరుల । అంతలోహనుమంతు డతివేగవచ్చి ।
ఛోరునచనుదెంచి ప్రదక్షిణంజేసి । విశ్వేశుదెస్తినీ వీరాధివీరా ।
హనుమంతుదెచ్చినా ఆశిలనుయెత్తి । హస్తమునబట్టుకొని ఆశ్చర్యపడగా ।
ప్రాణలింగముజూచి ప్లవగపుంగవుడు । ఆహాహశ్రీరామ అయోధ్యవాస ।
దానవాంతకనన్ను దరిజేర్చవయ్య । తప్పేమిలేదయ్య ధరణీశవినుమి ।
వారణాశికిబోయి వడిగనేవస్తి । యేడుగడియలలోన యీశ్వరునిదెస్తి ।

నన్ను పృథవేయు టాన్యాయంబుగాదు । అనగనక్కనజేర్చి యంజనీసుతుని ।
పరుషంబులాడకు పార్వతీశ్వరుల । హనుమంతులింగంబు నర్చించిగాని ।
రామలింగనిజాడ నరహంబుగాదు । తీర్థఫలములేదు త్రిలోకములను ।
నీలకంఠేశుశ్రీ నిందించితేను । గోహత్య బ్రహ్మహత్య శిశుహత్యాది ।
పాతకంబులనెల్ల పాత్రుడైయుందు । హనుమంతలింగంబు దర్శించిగాని ।
శ్రీరామలింగముకు దర్శనములేదు । యినవంశతిలకుండు యీరీతిదెల్పె ।
కోటిలింగములనిల్పె కోటీశ్వరుని । రాక్షసకులమంత నాశమ్ముచేసి ।
రమణియేలిన రాజేంద్రశరణు । పరశురాముని ప్రతిష్ఠ భంగపరచిన ।
పరవాసుదేవుడా పాపములశరణు । రామలింగమునిల్పి యారాజసుతుడు ।
అనుజు అవనిజతోడ పుష్పకంబెక్కె । కపిరాజు ఆదిగా కపులకందరికి ।
అంతేసువానియగు రాక్షసులెల్ల । మెవరికీటికేవారు వేంచేయుమనిన ।
అవనిపతిఅయోధ్య అఖిలరాజ్యంబు । పట్నంబుగట్టికా మరిమళ్ళమనిరి ।
శీతారాములూ చిరునవ్వునవ్వి । పుష్పకంబెక్కిమీరేతెంచుమన్న ।
కోటానకోట్లయిన భటమూకగద్దు । కూర్చుండస్థలమేది కాకుస్థవంశ ।
విడువకరమ్మనీ విభునానతివ్వ । అనువైఆయకోట్ల వనచరులుయెక్కె ।
వానవర్గముతోను దనుజేశుడెక్కె । వికవికలాడుచు వాలికులమంత ।
మనపూర్వపుణ్యంబు మనపూజఫలము । మహరాజునూజాడ మహిమీదపండె ।
సాగుతూవచ్చేటి స్వామిపుష్పకము । సాగరుండూజూచి సాగిలిమ్రొక్కె ।
యిదిఅర్ఘ్యమిదిపాద్య మిదికానుకనుచు । అసురకులాంతకూ నడుగులాబడియు ।
రత్నములుముత్యములు హారములుయిచ్చె । కమలాక్షి కరములకుకంకణములిచ్చె ।
పగడంపుసరములూ మైథిలికిచ్చె । రత్నాకరునిబోను రాజుశెలవిచ్చి ।
మహేంద్రిమాదిగా బహుపర్వతములు । నదులునునగరులూ వనసౌధములు ।
గడచికిష్కింధకూ కడుచేరరాగ । సూర్యసుతుండగు సుగ్రీవుడొచ్చి ।
మార్తాండవంశజా మాకానుకాలు । అందుకునిఅటుమీద వేంచేయుమనిన ।
హర్షించిఅంతటా ఆసనంనిల్పె । అవనిజతాబిల్చె అంగదునిఅంత ।
క్షీరవాదధిలోన స్త్రీలమిద్దరము । అమరంగబుట్టితిమి ఆదికాలమున ।
తారనాతోడుసుమి త్వరితముగనేగి । అమ్మనుబిల్వంగ సమ్మతిగబొమ్మి ।
వైదేహిపల్కువిని వానరాసుతుడు । వనితన్నుబంపినా ప్రసాదమనుచు ।
వాలిపుత్రుడుగదలె వాయువేగమున । ముత్యంబులమర్చినా ముంగిళ్ళదాటి ।
వజ్రాలస్తంభాల వాకిళ్ళదాటి । కనకనవరత్నాలగడపలూదాటి ।

తల్లినిగనుగొని తనయుంతుమ్రొక్కి । జానకీవార్తలూ జననికీదెల్పి ।
అవనిజయెవరనీ అడగితీపయిన । వాలినిమర్దించినా వల్లభులదేవి ।
లంకసాధించినా లక్ష్మణునివదినె । రావణాంతకుడయిన రాఘవులపత్ని ।
మిమ్మ్మజూడగగోరి మముబంపెనిట్లు । పుత్రుపల్కులువిని పూర్ణేందువదన ।
తనయునిదీవించి తాగారవించి । చుంచునుముద్దాడి చుబుకంబుదువ్వి ।
ఆలింగనముజేసె అంగదునితార । అడిగిరిసతివరులు అంగదునిజూచి ।
చచ్చినవారెవరు సమరరంగమున । బ్రతికినవారెవరు బంధువులలోను ।
వానరవనితలా కాన్పులందరిని । చూడుమియంగదపొడగాంచినీవు ।
వాలిపుత్రుడుబల్కె వనితలాతోడ । రావణునికీఎదిరి రణమందునిల్చి ।
కయ్యానజచ్చినా కపివకడులేడు । రాముచేజచ్చినా రాక్షసులలెక్క ।
యమధర్మరాజయిన యెన్నంగలేడు । ఓతారవినవమ్మ వకనాటిపొద్దుని ।
నాటికయ్యామంత మామీదసోకె । సౌమిత్రిమొదలయిన సఖులమందరము ।
చచ్చితిమివగఘూము సమరరంగమున । అందిప్రాణములిచ్చె అంజనీసుతుడు ।
సంజీవిదెప్పించి సర్వేశుడిచ్చె । జయలక్ష్మిగోరుచును జగదీశువొచ్చె ।
తప్పకజెప్పితిని తల్లినీతోను । శ్రీపద్మనాభులా చరణంబులాన ।
అంగదునిమాటలూ అంగనలువినియు । కపిరాజుకొడుకుకహ కట్నంబులిచ్చి ।
అడుగులపయిబడిరి ఆనందముగను । తారతనకోడుగులూ త్వరితముగబెట్టి ।
కిష్కింధలోగల కులసతులనెల్ల । పేరుపేరునబిల్చె రారాజుజూడ ।
ఖర్జూరఫలములూ కదళిఫలమూలు । తియ్యమామిడిపండ్లు తీగెద్రాక్షలునూ ।
మొక్కజీడిపప్పు మోహనపుదుంప । మరకతహారములు మాణిక్యసరులు ।
నవరత్నసొమ్ములూ నాతులందరును । కౌసల్యకోడలికి కానుకలుగొంచు ।
కొడుకునుచేయిబట్టి కోటలూదాటి । ముత్యాలుదాపినా ముంగిళ్ళుదాటి ।
రత్నాలుదాపినారచ్చలూదాటి । పుష్పకంగనిమ్రొక్కి పుణ్యవతీలలామ ।
తెచ్చినకానుకలు అచ్యుతునికిచ్చె । పడతీనిజూచియు పంకజాక్షుండు ।
రతిభారతులకన్న రమ్యమయియుప్పె । సూర్యసోములకన్న చోద్యమయియుండె ।
యీరూపుయీరేఖ యేసతీమణులు । పూబోణి నెవరయిన బోల్పంగదరమె ।
గిరిరాజసుతయనీ కొందరందూరు । కంజభవుదేవనీ కొందరందూరు ।
కలకంఠుగౌరనీ కొందరందూరు । యింద్రునిశశియనీ కొందరందూరు ।
చంద్రురోహిణియని కొందరందూరు । అనిఇట్లువనచరీ జనములుబల్క ।
కనకపళ్లెంబులా కానుకలుఅంది । దీవించెతనమంచి దేవవాక్యముల ।

అమృతానబుట్టిన అంగనామణిరో । యేకించలేకుండ కిష్కింధయేలు ।
అనిసీతబల్కగా నంతలోతార । కాకుస్థతిలకునీ కన్నులాజూచి ।
పాతకులశిక్షించ హితులనూబ్రోవ । సురలపరక్షించి అసురశిక్షించ ।
రాజువయిపుడితివీ శ్రీరామచంద్ర । శ్రీపద్మనాభుడా శ్రితపారిజాత ।
శ్రీభూమిసుతనెంచ శ్రీలక్ష్మిసుమ్మి । పంకజనేత్రినీ పరిహరించకుమీ ।
యెడబాపుచేయకుమి యిక్ష్వాకుతిలకా । అనియిట్లుఆదేవి పల్కుచుండగను ।
తారకుకట్నాలు తగనిచ్చిపంపె । తారనువీడ్కొల్పి సర్వేశ్వరుండు ।
పుష్పకంపోగాను పణతికినిజూపె । యింతిరోజూస్తివా మీయేడుతాళ్ల ।
వాలినిజంపినా వనమిదీచూడు । చేడెరోచూస్తివా శబరిఅనుకన్య ।
మధురఫలములుయిచ్చి మామదుపజేరె । జనకజచూస్తివా జటాయునిచట ।
దశరథునిగానెంచి దహనంబుజేస్తి । చిత్రకూటాద్రిపయి చిత్రంబుజూడు ।
అగస్త్యమహామునీ ఆశ్రమంజూడు । దీవించియిచ్చిరీ దివ్యాయుధములు ।
ఆమునిప్రసాదాన అసురలకులమంతా । క్షణమునజంపితిని సందేహమేల ।
అతివరోజూస్తివా అగ్నిహోత్రములు । హోమములప్రేల్చినా ధూమములుచూడు ।
పుష్పకంబచటచట పొందుగానిల్పి । ఋషియాశ్రమంబులూ రూఢిగాజూపి ।
జటలనుధరియించి జపమాలబూని । జపముచేసెటిజన్ని గట్లనూజూడు ।
ఒకకాలుభూమిపై ఒనరంగనిల్పి । పూర్వరేతస్కులై పున్నారుజూడు ।
పులులుమేకలు వొక్కకొలనులోద్రాగి । పిల్లులుయెలుకలు ప్రీతితోగూడి ।
జాతిభేదములేక చరియింపుచుండు । మునులతోగూడియు మునిబాంతరెల్ల ।
తాపసులతోగూడి తరుణులుండుచూ । పేరయిన రుద్రాక్షపేర్లుధరియించి ।
మణులహారంబులూ మగువలూబెట్టి । శిష్యతతితోగూడి సతిపతులువుండ్రూ ।
భామినిగంటివా భరద్వాజాశ్రమం । యిందలివృక్షతతి యెందయినలేదు ।
పూలునూఒకకొమ్మ పిందెలొకకొమ్మ । కాయలుఒకకొమ్మ ఫలములొకకొమ్మ ।
యేకాలమునపండ్లు యెడతెగకయుండు । వృక్షములక్రిందనే వన్నెమీరిన ।
పులితోలుచిత్రాసన దర్భాసనములు । ఋషియునుసహస్పండి రూఢిమనసూతో ।
భూతభీతియునగు వీభూదిసలది । తపముచేయుచునుండు తాపసోత్తముని ।
కోసలేంద్రుడుజూచి కోమలియుదాను । సాష్టాంగవందములు సాగిలీమ్రొక్కి ।
పాదములపయినున్న దంపతులనెత్తి । దీవించెతనమంచి దేవవాక్యముల ।
పితృవాక్యముమీరు గడిపితిరిగనుక । మాతృభక్తికల్గి మహియేలరయ్య ।
యిక్ష్వాకుతిలక మీరీలోకమంత । యేకచక్రంబుగా యేలుమీతండ్రి ।

కులదీపకరులగూ కోమాళ్ళగనుమి । వింటిమికష్టములు కంటిమీమిమ్ము ।
నీపేతజచ్చెనూ నిశాచరుండు । అంజనినుతుడేమొ అక్షయునిజంపె ।
యింద్రజాలకుడగూ యింద్రజిత్తూను । సుమిత్రనుతుడగు సౌమిత్రిజంపే ।
వనవాసకష్టంబు జనకుండెరింగి । పితృలోకముకేగి పిదేత్రువుండు ।
తమ్ముడురాఘుసుమీ తండ్రిలక్ష్మన్న । యెరుగనిదేముంది యోలోకనాథా ।
విందారగించియూ విజయంబుసెయుమీ । పాయనిపల్కులు పార్థివుకడువినియు ।
సూర్యోదయంబుసాను రుచిరంబుగను । వాహనముతోగూడి వసుధపయినడచి ।
సేతుప్రస్థానంబు స్థిరముగాజేసి । ప్లవగరాజూయొక్క పట్నంబుజేరి ।
కపిరాజుసతియుగూ తారమహాదేవి । యిచ్చినకప్పములు యింపొందదీసి ।
యీసేనతోగూడ ఆయోధ్యకరిగి । మాతలువడ్డించ మేమారగించ ।
నిశ్చయించితిమనే నీరజాక్షుండు । భ్రమ్మరమహాఋషికి రాములిట్లనియె ।
పర్వతంబులుయేవి ప్లవంగకులమునకు । వుదకంబులూయేవి వృక్షంబులేవి ।
మధురంబుగానిమా సేనగయికౌనయు । ఆమిషంబూలేక అసురులుండారు ।
విప్రకులదీపకుడ విందుజేయించు । రామచంద్రుడుబల్క ఋషివరుడుమెచ్చి ।
కాంక్షతోప్రార్థించె కామధేనువను । నున్నపుచిరితొడలు నునుపురోమములు ।
గొప్పవికన్నులూ వనరయినచెవులు । చిక్కనిపాలుగల చక్కనీచనులు ।
కురుచనికొమ్ములూ వంకరాతోక । ఆడబిడ్డాయొక్క యధ్రునాకుచును ।
ఋషిపట్టునూతిరిగి ఋషికినీమొక్కి । పనులేమిగలవాకో పంపించుమనగ ।
కోసలేంద్రునిసేన కోరికదీర । సంపూర్ణముగనిమ్ము సకలపాకములు ।
కల్పించెనంతటా కామధేనూవు । పప్పుకూరలుమెండు పాయసాన్నములు ।
కదళీఫలంబులు చూతఫలములును । బూరెలుఘృతమును పొంగళ్ళుగూడ ।
నవరసాన్నంబులు నాథునకుబెట్టి । నాకలోకముకేగె నాగవీరాజు ।
సూర్యతిలకులకు సురకన్యలాచే । వడ్డించిబంపిరి వనితలందరిని ।
రాజనపుఅన్నంబు అరటిఫలములును । బొబ్బట్లుబూరెలూ వలుపుపప్పులును ।
కందానుచామాది కాయగూరలును । గుమ్మడివడియములు బుడమవరుగులును ।
అడివివుశిరీకాయ ఆవమామిడ్లు । కమ్మంగ కాచినాగోవులానెయ్యి ।
మీగడపెరుగులే మంచిమజ్జిగలూ । బంతియువడ్డించ పట్టభద్రుండు ।
హస్తంబుచాపియూ హనుమంతుబిల్చి । ధీరుడవు సుగుణగంభీరుడవునీవు ।
పుత్రుడవుమిత్రుడవు సౌమిత్రికంటె । జలరాశికట్టించి లంకసాధించి ।
రావణున్నిజంపి రామదెస్తివి । నీఋణముయెన్నటికి తీర్చంగలేను ।

కోరినాహొత్తునా పడవరమ్మనగ । యిట్లానతిత్తురా యినకులాధీశ ।
వానరబలగములో నేనెంతవాడ । మీపాదసేవకుడ మీపాలిబంట ।
వనచరులనేలేటి మనుజపతిగలడ । మాపూర్వపుణ్యము మాపూజఫలము ।
నేటికిపండెనూ కన్నులాజూడ । కవళంబుయిచ్చితే కుడిచెదానన్న ।
భరణీశుపంజనా తనయునకిచ్చె । కపియుభల్లూకాది సపరివారముగ ।
కుడిచికూర్చుండిరీ పదురుగానంత । రత్నాలగద్దియా రామునకువేసి ।
కర్పూరతాంబూలాలును బుషిదెచ్చియిచ్చె । మౌనినివీడ్కొల్పి మనుజేశ్వరుండు ।
విమానమూపైని వెంచేసినంత । రావయ్యహనుమంత పోవయ్యవేగా ।
అభిజిత్తురాకుండ అయోధ్యకరిగి । మహాబుషిశాలలో మనమున్నయునికి ।
శత్రుఘ్నులోజెప్పు చింతలేకుండ । కౌసల్యకెరిగించు కార్యమంతాను ।
మరిపక్క కథవినుమి మారుతాత్మజుడ । గంగదాటించేటి జాలారివాడు ।
గుహుడనేభక్తుండు బహుగొప్పవాడు । నారాకలేజూచి సన్నుదలచుచును ।
తారకనామమే తలపోయుచుండు । నావార్తదెరిగించి వేవేగజనుమి ।
పనివడితనుబంప ప్రాసాదమనుచు । వాయుపుత్రుడుగదలె వాయువేగమున ।
గృహములోగుహుడంత గృహలక్ష్మితోను । ఆరునెలలాగడవు బాధించిపోయె ।
రాజీవనేత్రుని రాకలేలేవు । ఘటమునప్రాణంబు లికనిల్పజాల ।
అయోధ్యకన్నాను అనుజులాకన్న । కిష్కింధమేలేటి సుగ్రీవుకన్న ।
జాంబవంతూకన్న విభీషణుకన్న । భక్తుండనానేను పాలించుటకునూ ।
అవనిజపతియగుహ నయోధ్యరాము । అఖిలాండనాయకుం డిదినమురాడు ।
శ్రీపద్మనాభులూ రాకుండిరైన । అగ్నికొత్తునుఅనుచు అహూతులువేల్చె ।
శ్రీగంధపువులా చిచ్చుచేయించె । అజ్యంబుతెప్పించి అహూతియుజేసె ।
పట్నంబులోగల ప్రజవెల్లగూడి । యిదియేమిచోద్యమని యింతులడుగంగ ।
కైకచేబంపువడి కరుణాకరూలు । అడవులకుబోగాను అయోధ్యరాము ।
గుహునికివరమిచ్చు గడుపూనెనుగా । గుహునిగుండంబులు అగ్నిజొచ్చుటలు ।
కపినాయకుండంత కన్నులాజూచి । కలవరంబందుచు గుహునితాబిల్చి ।
కరుణాసముద్రుండు కోసలేంద్రుండు । నేటరేపటవచ్చు నీకొర్కెలిచ్చు ।
జాలారిబాలకా ఝడియంగబోకు । మహిపతివచ్చునూ మనకుసిరులిచ్చు ।
అనుచుఅంజనిసుతుడు అటుమందలించి । సరయుపునదిలోన స్నానంబుజేసి ।
అందంబుగల నందిగ్రామంబుజేరి । భరతుపాదంబులకు భక్తితోమ్రొక్కె ।
మ్రొక్కినహనుమంతు మోదమునజూచి । యెవ్వరుమేపూరు యేలవచ్చితివి ।

అనినరాజుతోఁబల్కె అంజనీసుతుఁడు । రవితనయ సఖుఁడనూరాముసేవకుఁడ ।
అనిచెప్పిరఘురాము డడవికరుగుటయు । రావణాసురులాది రణముగెల్చుటయు ।
భరద్వాజాశ్రమం రాములుండుటయు । అయోధ్యబంపుటా అన్నికుశలములు ।
చెప్పెనుభరతునకు చెవులపండుగగ । హారములుపతకములు రత్నంపుమణులు ।
పవమానసుతునకూ బహుమానమిచ్చె । భరతుఁడుతమ్మునీ రమ్మనీబిల్చి ।
అయోధ్యపట్నముకు అతివేగబోయి । శృంగారమొనరించు బంగారుతండ్రి ।
అనిబల్కెఅనుజుండు అతివేగబోయి । సాకేతపురమపుడు చక్కగాజేరి ।
తల్లులకునుమ్రొక్కి దీవనలుబొంది । కోటలుపేటయూ మేటిసావిళ్లా ।
మేడలుసౌధములు మహాలులుపందిళ్ళు । పట్నంపువీథులు ప్రాకారములునూ ।
కస్తూరికళ్ళాపు ముత్యాలముగ్గ । నీలపుస్తంభములు నేర్పునాపాతి ।
మరకతములూగ్రుచ్చి తోరణాల్గట్టి । రామురావణకథలు రచ్చసావిళ్ళ ।
చిత్రముగవ్రాయించె చిత్రకారులచే । కుంభకర్ణునిబట్టి కూల్చినావిధము ।
రాక్షసుతమ్మునీ రక్షించువిధము । లక్ష్మణుండతికాయు నణగించువిధము ।
యీరీతివ్రాయించె యినకులేశుండు । అక్కడశ్రీరాము డవనిజతోఁగూడి ।
కపులుఋషులను రాక్షసులగూడి । వీరోత్తముడంత వేంచేయుచుండ ।
గుహుఁడనేనని మొక్కకూక వినబడియె । దాసునిమాటలు దాశరథివినియు ।
కౌగలించెనుగుహుని కడుగారవమున । అంతటభరతుండు అక్షియుగమునకూ ।
కనుపించగానేడ్చె ఘనముగానపుడు । అనుజునితాబిల్చి ఆసనంబిచ్చి ।
అయోధ్యపట్నముకు అందరూచనిరి । రాజులమేటియౌ రామచంద్రూని ।
రాకలువీక్షించి రాజ్యప్రజలెల్ల । అశ్వములుగజములు ఆందోళికములు ।
పతకములుహారములు ఫలములాదీగా । కర్పూరహారతులు కానుకలుగొంచు ।
కాకుస్థుఏజాడ కాంతలూవచ్చె । భూతలపతియంత పుష్పకందిగియు ।
తల్లులజూచుటకు ధరణీశ్వరుండు । అతివనుచేబూని అంతిపురికేగి ।
కౌసల్యసుమిత్ర కైకయాదీగా । తల్లులుముగ్గురికి తగుభక్తిమ్రొక్కి ।
తండ్రిమరణములడలచి రాముశోకించి । మహారాజుతనసభా మంటపముకేగె ।
సభవారలందరూ సంతోషులగుచు । రాజమహారాజ రాజదేవేంద్ర ।
రావణసంహార రాజీవనేత్ర । వీరాధివీరుడా విష్ణురూపూడ ।
వెల్లయేనుగనెక్కి వేంచేయుమయ్య ।అనిబల్కమంత్రులకు అవనీశ్వరుండు ।
కనుసంజ్ఞచేసెను కానిమ్మటనుచు । అంతకంతకుదంతి నందమ్ముజేసి ।
మనవిజేసిరివారు మహరాజుతోను । గజగమనయగు సీతగజరాజునెక్కె ।

వెల్లగొడుగుభరతుండు వినయముతోబట్ట । సురటివిసరుచునుండె శుభలక్ష్మణుండు ।
చిట్టితమ్ముడుబట్టె శ్రీకుంచకోల । వినయముతోజానకీ విడియమందియ్య ।
పదములొత్తుచునుండె యాపవనసుతుడు । మాళవనేపాళ మగధపాంచాల ।
అంగవంగకళింగ ఆంధ్రబంగాళా । పారశీకవిదర్భ బర్బరాగౌళ ।
శింధుకాశ్మీరాది చక్రవర్తులును । తెచ్చిరికట్నములు యిచ్చిరచ్యుతుకు ।
కట్నంబులందుకొనె కపిచక్రవర్తి । దివ్యకిరీటంబు దేవేంద్రుడంపె ।
సర్వమంగళగూడి శంకరుండొచ్చె । వాక్కుశాసనుడొచ్చె వాణితోగూడి ।
పరమదేవతలు దిక్పాలకులంత । వకరయునవప్పక సకుటుంబులగుచు ।
వచ్చిరిఋష్యాది పరయోగులెల్ల । అయిరావతమునెక్కి అమరాధిపతియు ।
దశరథమహారాజు తనవెంటరాగ । వీణవాయిద్యంబు వినుపించుచూను ।
శారదుండనజోలు నారదుండొచ్చె । ముప్పదిమూడుకోట్ల దేవతలు ముదముతోవచ్చె ।
వేలసంఖ్యలకపులు వెనకనున్నారు । దరిలేనిజనముముందర నడచువారు ।
పట్టజాలకజనము పట్టణములోన । తోటలాపేటలా తొలగియున్నారు ।
పట్టణపుకాంతలు బహుసంతసమున । పురుషోత్తమునిపయిని పూలుజల్లుచును ।
మల్లెలుమొల్లలు తెల్లచామంతి । మరువములుదవనంబు మొగలిపూవులును ।
మరిమరిజల్లుచు మందగమనాలు । తిరువీధులన్నియు తామియూరేగి ।
చదురుకువచ్చెను సంతోషమునను । మాకులమువారి కభిషేకమ్మురేపు ।
సేయుదురనివిని జలరాశివాడిచె । మావలె శత్రువుల్మాయుమారనుచు ।
నక్షత్రముల్మాసె నభముపయినపుడు । అన్యాయమీరీతి నణగునన్నట్లు ।
అలరుచీకటిజాసె అలరుభాగమున । రాజ్యాభిషేకంబు రామునికిశాయ ।
శుభముహూర్తంబుంచె శుభలీలమునులు । నాల్గువారధులనవసింధు జలము ।
తెప్పించిరంజనీ దేవిసుతుచేత । రాజ్యాభిషేకంబు రామునకుసేయ ।
అభ్యంగనముచేసె నాదంపతులకు । పట్టువస్త్రంబులు కట్టిదంపతుల ।
కుందనపుపీటలా కూర్చుండబెట్టె । బ్రహ్మాదిదేవతలు పరగమునులెల్ల ।
గంగయుదకముదెచ్చి రఘురామునుపయిని । అభిషేకమొనరించె అవనీశ్వరునకు ।
సభవారికందరికి సాష్టాంగంబుబెట్ట । దీవనలువుంచిరీ దేవఋషులెల్ల ।
గోదానభూదాన కన్యదానములు । వస్త్రదానంబులు వరభూషణములు ।
విప్రకోటికినిచ్చె వీరోత్తముండు । సంవత్సరముజేసె సంతర్పణంబు ।
కోసలేంద్రుకుబల్కె కోమలీతోను । రత్నములుహారములు ముత్యసరమూలు ।
రాజీవనేత్రియీ రాణువకుయిమ్ము । చిరునవ్వునవ్వుచూ సీతమహాదేవి ।

వక్షహారమువేసె వాయుసుతుమెడను । విభీషణునిబిల్చి విశ్వేశ్వరుండు ।
నిఘలుగలవాడయ్యె నీయన్నగాపు । దనుజవిరోధిచ్చె తావళంబొకటి ।
వేదాంతసుకుమార విష్ణుస్వరూపా । నిర్గుణపరమాత్మ నిర్మలాకార ।
సకలలోకాధార యసురసంహార । యిట్టిమాటలు యానతివ్వంగదగునా ।
మీయందుభక్తియు మీనామజపము । యినకులోత్తమమాకు యిమ్మనుచుబల్కె ।
యిక్ష్వాకువంశజుడు యిచ్చెనాపరము । కోదుపవారికినెల్ల కోరినట్లెల్ల ।
కానుకలుతానిచ్చె కమలనాభుండు । వానరవీరుండు వృక్షంబునెక్కె ।
పణుసరాతీపయిని పతకంబునుంచి । పరమాత్ముడుండునని బద్దలుగగొట్టె ।
తారకంబేపని తలపోసిమదిని । వాలిమర్దనుచేసవొక్క లఘువునను ।
వనమునకేగినా వనవాసరామ । తాటకాంతనడయిన దశరథారామా ।
పట్నంబుగంబుకొన్న పట్టాభిరామ । దాసునిదరిజేర్చు తారకములేని ।
యీతావళంబేల పతకంబులేల । అనుచుపాదంబడ్డ అంజనీసుతుని ।
కరములవెంటితో గ్రుచ్చియెత్తుకుని । కరుణాసముద్రుండు కపికులోత్తముకు ।
కర్ణములోతారకా మంత్రంబుజెప్పె । రాణువకందరికి రాజుసెలవిచ్చి ।
పుష్పకంబెక్కుటూ పురుషోత్తముండు । కుబేరునికడకు కుదురుగాబంపి ।
అవనిజతోగూడి జనకులల్లాడు । పదకొండువేలేండ్లు పాటిదప్పకను ।
యేకఛత్రంబుగా యేలుచూనుండె । పూబోణులందరూ యీపుణ్యకథను ।
పఠియించివదివినసూ పాడినావిన్నా । పాపములుహరియించు పదవియునుగలుగు ।

ఆవంద్రతారకం అవినినుండెవరు ॥

గుహా భరతుల అగ్నిప్రవేశము

రావయ్యహనుమంత పోవయ్యవేగ । అభిషిత్తుకాకుండ అయోధ్యపురికి ।
మనరాకమనవీటి మహాత్ములకుజెప్పు । కౌసల్యకెరిగించు కార్యమంతాను ।
సుమిత్రకెరిగించు సుగుణమంతాను । వేషమ్ముభరతుడూ రోషమ్మువైనా ।
భావించిహర్షమున భాషించిరమ్మి । రాజ్యకాముడైన రాజ్యమ్ములిచ్చి ।
ఇక్కడనుండాము యీమునులగొలిచి । అనియిట్లురఘురామ పలుకగావినుచు ।
వినిజానకిట్లనెను వినయమ్ముతోను । మరియునుగలదయా మనవీటిలోను ।
అధికభక్తుడుగలడు ఆ గుహారాజు । ఓడలుగట్టుకూ కడలేనిగంగ ।
కడువేడ్కనాగుహుడు కడగడుపుతుండూ । ఏతెంచుతాంబేళ్ళ యెత్తిపట్టివాడా ।
కదలకుండాదెచ్చె కమలనాభులను । అల్లనేరడిపండ్లు తేనరటిపండ్లు ।
మామిడిపండ్లను మధనరసములున్ను । పట్టుకొని ఆగుహుడు చనుదెంచినాడు ।
పదునాలుగేండ్లకు రాకుంటిరైనా । అనలముజొత్తు ననుమానమ్ములేదు ।
అనియిట్లుశపథమ్ము జేసియున్నాడు । అంపుడీహనుమంతు నక్కడికివేగ ।
అనియిట్లుజానకీ పలకగావినుచు । హనుమంతునీబిలచి పొమ్మనుచుబలికె ।
హనుమంతుడప్పుడు అతివేగవచ్చి । ముమ్మారువలగొని ప్రదక్షిణముజేసి ।
సాష్టాంగ దండనమస్కారములుజేసీ । అంబరముపైకెగసె హనుమంతుడపుడు ।
శృంగిబేరిలోను గుహుడుతానపుడు । తనయునికిబుద్ధులు చెప్పంగదొణగె ।
రావయ్యతనయుడా రామచంద్రుడా । శృంగిబేరిపురము శీఘ్రముగనేలు ।
అక్షయుడనీవక్ష భవనములనేలూ । శ్రీరామచంద్రుల పాదములనమ్మి ।
జానకీ కరుణకటాక్షముననేలు । భరతలక్ష్మణశత్రుఘ్నులగొలచి ।
కింకరుడనేలు మాకిరాతరాజ్యంబు । అనియిట్లుతనయునికి బుద్ధులుజెప్పి ।
కాష్టమ్ముపేర్పించె కడుపెద్దపొడవు । శృంగిబేరములోను చిందెములమోతా ।
చిడిపిడిగావేడి చిందెములమోతా । పట్నమ్ములోకంద్రు ప్రభగలుగవెలుగు ।
జానకన్నులవెంట సఖియలందారూ । ఇదియేమిఘోషయో యెరిగించుమనిరి ।
కైకవరములచేత కరుణాకరులు । అడవులకుజనగాను ఆగుహారాజు ।
ప్రతిజ్ఞచేసినాడు పంచిమికిరాముడు । రాకున్నదానగ్ని జొచ్చెదననుచు ।
నేడుపంచమిగనుక నేడురాకున్న । అగ్నిజొచ్చేటట్టి అరవళియనిరి ।

అక్కడనాగుహుడు అగ్నిజొరగాను । ఇక్కడుండామనకు యిదినీతికాదు ।
ఒకరొకరిమొగములు ఒగిజూచుకొనుచూ । చనుగుడుచుబిడ్డలా ధరణిదిగవిడచి ।
అందుకునికురులువిడి నెరచిక్కుపూలా । కట్టుకున్నబట్టలు ఘనముగనువెలుగా ।
సరిగింజపూసల కొలికిముత్యాలు । కుచములనడుమను సరులుతూలాడ ।
పట్టుచీరలుదెచ్చి పయిమెట్లపరచి । ఎదురుగాదెచ్చిరీ యేడందనాలు ।
అందనాలెక్కమూ అగ్నిపురుషునికి । కాల్నడలఆహుతులు కావలెనుమాకు ।
తిరిగిచూచెను గుహుడుతరుణులవంక । ఎవ్వరూరాబంపి రేలవచ్చితిరే ।
నావ్రతముచెరపనువస్తిరామీరు । అప్పుడుఆగుహుని పట్టంపుదేవి ।
సీతిబుద్ధులుచెప్పి తావిన్నవించె । సతులతోగూడి యికఅగ్నిజొరమనెను ।
ఆపలుకులువిని ఆగుహుడుతాను । మారుజెప్పకతాను అగ్నిముఖమాయె ।
అగ్నినీజూచి యాదేవునకుమ్రొక్కి । దోసెడుపుష్పముల నగ్నిలోజొసె ।
అగ్నిజొచ్చేటట్టి ఆరవళిజూచి । అంబరముపైనుండి హనుమంతుడపుడూ ।
అగ్నిజొరకుమిగుహుడ వల్లభుడుబంపె । రాజగిరిపీటిలో రాములున్నారు ।
జానకీదేవాన సౌమిత్రిఆన । రణవిజయులైనట్టి రాఘవులఆన ।
భరతాగ్రజులబంట భరతులఆన । అందరీలోనిన్ను ముందరదలచె ।
క్షేమమునవస్తిమని క్షేమములమీకు । అనిజెప్పిబంపెతను హర్షించవయ్యా ।
భూమిలోనేమేమి పోవుచచ్చినను । చచ్చేమికొరగాను సకలజీవులకు ।
బ్రతికినేకొరగాను బంధువులకెల్లా । పేదలకుభరతుండు రాజ్యాధిపుండు ।
అగ్నిలోభరతుండు పడకుండబొమ్మీ । అవధారుఅవధారు అంజనీసుతుడు ।
ఆవధరించీవేగ నయోధ్యకరిగే । అంగుష్ఠమాత్రుడై యరయంగదొణగె ।
పువ్వులాచప్పరము పూర్వమునట్టి । రంగవల్లులులేని అంగళ్ళుగనెను ।
శృంగారములేని అంగనలగనెను । తోరణమ్ములులేని ద్వారములుదూరె ।
జారుడుచోరుడు చలచిత్తుడగుచు । అవనిగర్జింపుచు పవననందనుడు ।
పురమువారందరినీ చూచుచునుండే । రామునీక్షేమములు రాకలేగోరీ ।
నోములుభక్తితో నోచేటివారు । చేతిమొగ్గిక్కులు మ్రొక్కి యింతులందరు ।
పాటించిపంతములు పైనడుచువారు । వసుమతితనయను వనలములోను ।
దశకంఠుడనువాడు తరుణిచెరగొనెను । ఆవార్తలీలగా వినిరితములోను ।
అచటనుంచెటివారు అంగనలుఅనిరీ । రామునివనవాస వ్రతమునేమెంచి ।
అర్ధమర్ధముదినము మధ్యదశమికినీ । సరిపోయెనిన్నటి చవితికినిలెక్క ।
వీటిలోగలయట్టి వృద్ధులుయనిరి । పంచమికిసరిపోయె పదునాలుగేండ్లు ।

తల్లివృద్ధనివేగ తలచిరావయ్యా । తమ్ములనైనను తలచిరావయ్యా ।
మమ్ముదలచవుగాని మాతలనుదలచి । రాకున్నవగచేము రావయ్యవేగ ।
రాజరాజశ్రీ రమ్మనుచుకుయ్యా । కోవిలలుకూసి నోకకోటానుకోటి ।
వాటినెపమేమైన వనములలోను । ఈములక యీథంగి యిట్లుందగాను ।
మరిములకబుట్టించి మనపీటిలోను । పఱతులుతమతమాపట్లుదిగవిడచి ।
పారుదురుభరతుణ్ణి పరిహరింపగను । పేసారివిసిగేరు వేణ్లవిరచేరు ।
మెట్టికలువిరచేరు మెట్టెలుగలియ । ఈకీడుగడచితే యీకైకతలలు ।
చెణుకుజామనిచాల చాపేటివాడు । వారిధిపండిన పరిముంచినట్లు ।
కైకతాముంచెనే గడియలోగాను । గడియుంగరాకుండ రాసరాపుంద ।
ఏకళ్లగానక ఆకైకతాను । మంథరతోకైక మరిమేడలోను ।
అంగలారుస్తుండె అనాథవలెను । వశిష్టుమొదలైన వరమునులెల్లా ।
మహాఋషులువత్తురే మరికైకతిట్ట । శాంతమ్మపతి ఋష్యశృంగుండుతాను ।
బంధులువత్తురే భరతుణ్ణిగాన । సత్యరూపుడభరత సత్యమ్మనీవే ।
వినవయ్యభరతుడా నిలచిమామాట । వార్తవచ్చేయుండాస్తునేయుందో ।
వట్టివికావుమన యిట్టికార్యములు । సత్యమెప్పుడు ఘువినిసరిగానెయుండు ।
అనియిట్లువశిష్ట డానతియ్యగాను । వినిభరతుడిట్లులనెను వివరమ్ముగాను ।
ఆదిగురువులుమీరు అయోధ్యకల్లా । అతిక్రమించవెరుతుము అయ్యమీయాజ్ఞ ।
మాఅన్నరాఘవులు అడవిలోపలను । మాతల్లివరములు పాలించగాను ।
పంచమికిసరిపోయె పదునాలుగేండ్లు । చేసినప్రతిజ్ఞ చెల్లదోకుంత ।
నిలుచుటలు యిదిమాకు నీతిగాదయ్యా । ఈశ్వరుబ్రహ్మను గురువులుగూడి ।
అగ్నిజొరుభరతుడని ఆజ్ఞనియ్యాడి । అగ్నిజొరుమనిసెలవు రానగుటలుగలవు ।
ఊరాడపలకకా ఉత్తములుఉండిరి । పల్లెరముదెప్పించి పావాలుఉంచి ।
పూజించిపావలకు పుష్పాంజలిచ్చె । సుగంధగంధ దీపమ్ములనిచ్చె ।
ఫలములుగొనిదెచ్చి నైవేద్యమిచ్చి । శిరసునబెట్టుకొని చెయ్యెత్తిమొక్కె ।
దోసెడుపువ్వుల నగ్నిలోబోసె । ముమ్మారువలగొని ప్రదక్షిణముజేసి ।
సాష్టాంగదండ నమస్కారముచేసి । అగ్నిజొచ్చేటట్టి ఆరవళిజూచి ।
కౌసల్యవచ్చెనే కడుమోదుకొనుచు । పావకునికడ్డముగ భరతుణ్ణిజూచి ।
ఇదియేమిభరతుడా యిట్లెలదలచ । ఈఅగ్నిజొరగాను యిదినీకుతగునా ।
అయోధ్యమహారాజు అగ్నివరములకు । హర్షించదావార్త ఆహుతులువేల్చి ।
మీకొరకుపడిఫట్టి మాక్లేశములను । రావయ్యచెప్పేను రామనుజుండ ।

షష్టిగానకరాజు పదివేలయేండ్లు । అపుత్రకుడై యుండె అరువై వేలేండ్లు ।
పురోహితుల పిలిపించిపుత్రకామేష్టి । ఋష్యశృంగులచేత వేల్పించెహోమము ।
పాయసముదెచ్చి యాపరమమునియిచ్చె । పణతులకునిమ్మని పరమమునిజెప్పె ।
వశిష్ఠునిబిలిపించి పరమహర్షమున । ఇంటగలదనమంత ఇలజూరలిచ్చె ।
ఆధారపాత్రలా ఆపాయసమ్ము । పరగగానొక ఋషిపట్టుకొనివచ్చె ।
పణతులజూచిపేరు పంచుమనీఅన్న । కొంతకొంతాపంచి కోమలులకిడిరీ ।
అంతానసుమిత్ర యేతేరగాను । దీవించికౌసల్యాదేవి సుమిత్రకు ।
చెయినిండకడవేసి చెల్లెలకుబెట్టె । సవతిపాలిక్కడికి తప్పకుండాను ।
తపవులకువస్త్రివా చందనగంధి । అర్థమ్ముకడియిందమని పెట్టెకైక ।
కోపించికొంత కడిపొమ్మనుచుబెట్టె । పక్షినసుతుడంద్రు పాయసభేదమంద్రు ।
పాపజాతికైక పదరుచూపెట్టె । పదరుచుబెట్టేటి పణతినీజూచి ।
సమస్తదేశముల వారందరునగిరి । అగడితలనిచ్చేటి అయోధ్యలోనూ ।
ఆగడతాలాడిమేము అనంతమూర్తినీ । జల్లుపనుపాడితిమి సంభ్రమముతోను ।
ఇంటదైవముగొలచి పండినాయట్లు । పుత్రుణ్ణిగంటినే పుణ్యాధిపుణ్ణి ।
రాముడనిపేరుబెట్రి రాజుఋషులెల్ల । కైకయువరమందు కడునొప్పుభరతా ।
జన్మిస్త్రివయ్యనీపు జగమెల్లవెలుగా । మాకంటెభాగ్యములు మహిమారజేసి ।
సుమిత్రతాగనెను సుతులనిద్దరని । ఎన్నడుచూలాయె యెన్నడుగంటీ ।
ఎన్నడుపెంచితినో యెరుగనేభరతా । నళినయతాక్షుడు నాటికేరాడు ।
కడువేగిరముపెరిగె కౌసల్యసుతుడు । పెంచగారాముడు పెరిగెనడవులకు ।
దక్కదేరాముడు దక్కెఋషులకును । అడగదేమీయమ్మ కతిభక్తుడాయె ।
పొమ్మనగరాముడు పోయెనడవులకు । ఏకక్షరక్షరము నెవ్వరేమనిరో ।
ఏకతమ్ముని తమ్ములెవ్వరేమనిరో । సవతులుగలయట్టి భామినులకెల్ల ।
పట్టునలేదంద్రు తగినట్టివారు । సవతాలిసుతచావు సవతివిననైనా ।
సంక్రాతినేడనీ సంతోషమునపొంగు । భయమునదుఃఖించు భాషలువగచు ।
అభ్యంతరమునందు ఆనందమునపొంగు । శోకమానతులకు చోద్యమూభరతా ।
రౌద్రాలుదాల్చుంటి రాతిరీపగలూ । కానకనుంటితాను కడుపెద్దనయ్యా ।
కానపోయెడికొడుకు కంటినేభరతా । వైదేహితోకూడ వసుసుతయునేడు ।
వనములుచరియించ వసుధపైవ్రాసె । కొడుకుతాగంటినే కులదీపకరుని ।
ఏడికొడుకంటేను మరినోరులేదు । ఎన్నిజెప్పుదుభరత ఎన్నింటికన్నీ ।
ఎన్నుదునుమీయమ్మ నేమందునయ్యా । వజ్రాయుదమ్ములు గంటులేకుండా ।

వాక్కాయధర్మములు కూడవెన్నటికీ । కైకమ్మరఘురాము చేసినచేత ।
ఇహములుగ్రుంగినా మరవురాదయ్యా । నీవగ్నిజస్తేను నీతల్లినేడు ।
బ్రతికెడివిధమేమి భరతుడజెపుమా । నీవెట్లుబ్రతికితివని తన్నడిగితేను ।
తనకేమిభరతుడా నీవుండగాను । వృద్ధునుమీభరత తావర్థిల్లనోప ।
అగ్నిలోనుతన్ను పడద్రోయవయ్యా । తనదేహకఠినమ్ము తనకుసోద్యమ్ము ।
కదలకున్నదిభరత పాషాణమయ్యా । రామునిదలచియో లక్ష్మణునిదలచీ ।
తానదలెకౌసల్య తనసుతులదలచి । కొడుకులనుదలచియో కోడలనుదలచీ ।
వాకూర్చికౌసల్య అడలంగదొడగె । ఓహోరాముడనిహా అనిరిసభలో ।
అర్కకులకన్నెన్న అరచేతమడిచె । అగ్రజులజూపెను అగ్నిజొరకయ్యా ।
మీఅన్నతోకూడ మీవదినెనేతూ । మీఅన్నచూపెను మరియగ్నిచొరకు ।
నీవెట్లెరిగితని తన్నడిగితివైన । అడిగినందులకైన యట్లుచెప్పేను ।
ఎరిగినాకార్యమ్ము చెప్పేనువినుమా । కన్నాయిఅదరేను కడుపెద్దఘటము ।
పాలిండ్లస్తన్యములు పాలుచేపెను । నేడునీకొడుకును నీవుచూతువనుచు ।
తనవామనయనమ్ము తన్నారదించు । ఈలక్షణములెపుడు యూరకబోవు ।
వేగిరపడకుభరత వ్రతమోపినట్లు । వాయువుపల్లనే వైదేహిగాంచు ।
కౌసల్యక్లేశములు కపిజూపదలచీ । అంబరముపైనుండి హనుమంతుడపుడూ ।
అమ్మనీకింతేలె అంగలార్పగనూ । నీకొడుకువిచ్చేసె నీఅడుగులాన ।
మైథిలీవిచ్చేసె మరిలోకమాతా । దుష్టులాపైసకల దుష్టులజంపి ।
వానరేశ్వరుడైన వాలినిజంపి । సుగ్రీవునికికపిరాజ్య మవనిపతియిచ్చె ।
సేనలతోగూడి సేతువుబంధించి । లవణసముద్రముదాటి లంకకేతెంచె ।
లంకాధిపతియైన రావణునిజంపి । రావణానుజుని తారాజ్యముననిలిపె ।
కాంతనుదోడుకొని కడుసంభ్రమమునను । భారద్వాజాశ్రమమున నెయ్యములవిందు ।
విందారగించేటి విశ్వమానసుడు । భోరునావచ్చేనే భూమిపాలించా ।
ఏమిరాపావకుడ వీగుచున్నావు । మారుతేశా పెద్దమందేదవింక ।
ఇక్కడక్కడనక నెచ్చోటననక । కుడిచేటికష్టపవు కార్యమెరుగవు ।
భరతుడుచూడగా బంధించినిన్ను । భస్మమ్ముచేసేను బంటువైనిలువు ।
పడపుచుఉరికెనే పావకునిలోనూ । వల్లభుని చూతాగ్నిభస్మమ్ముజేసే ।
ఆడుతూవచ్చెనే ఆసభలోకి । శుభవిషయమూనేడు శోభనంబనుచూ ।
వైదేహిపతివచ్చె వర్తించరయ్యా । వీరుడితమ్ముడా వినవలెభరతుండా ।
భూభారమంతాను భర్తమీయన్నా । పుచ్చెసుమి వదునాల్గువింధ్యైశ్వర్యములు ।

యుద్ధవీరులజంపి అహనములందు । రక్షించివచ్చెనే రఘునందనులు ।
రాక్షసులనెల్లాను రాముడూభరతా । కైకవరమ్మునా కాజేసివచ్చె ।
ముత్యాలురత్నాలు మణిభూషణాలు । కట్నమిప్పించెనే కపివరునికంతా ।
కుంచవీడికిబంపె పంచమహుసలను । అంగపృవీధులు తుడవమనిబంపె ।
ముత్యాలముగ్గులు పెట్టుమనిబంపె । రత్నాలరంగవల్లి రాయమనిబంపె ।
మాణిక్యములదివ్వె లెత్తమనిబంపె । మకరతోరణములు కట్టుమనిబంపె ।
అప్పుడయోధ్యపురి అంగళ్ళలోను । భమిడిళ్లకనువుయా పారంగపూర్ప్రీ ।
కస్తూరిదెప్పించి కలయంగగలిపి । కస్తూరివిలికించె ప్రాంగణముల్లెల్ల ।
కర్పూరపుఖండములు కలయముత్యాలు । ముగ్గులొప్పగబెట్రి ముంగిళ్ళలోను ।
మొగసాలగోడల మదురుగోడలను । చిలుకలొప్పగ జల్లితెళ్ళంగారమునను ।
గోడలమేడలు గోపురమ్ములును । వాడవాడలనీళ్ళ వన్నెచిత్రవులు ।
లక్ష్మికుంభమ్ములు లక్ష్మిప్రతిమలను । లక్ష్మినారాయణుల గంధపర్తిమలను ।
అజగజతురగములు రాజహంసలను । రతిమల్లెతీగెలా రంగవల్లులును ।
బూటకోలాదములు బూరుగుమ్మళ్ళు । నాటకాలంకార నవుబత్తుకములు ।
వలరాజుకొలవులో వన్నెచిత్రములు । పుత్తడిబొమ్మలిటు పుట్టెనోయనగ ।
నిండుకుండలుదెచ్చి నింపినట్లుండె । బొడ్డుమల్లెలపోగులు పోసినటుండె ।
మాఅమ్మకుజెప్పరే మాఅన్నరాక । సుమిత్రకుజెప్పరే సౌమిత్రికాక ।
కాంతలలోనెల్ల కష్టురాలైన । కైకకుజెప్పరే కాకుస్థునిరాక ।
ఆకైకనుతిట్టువారు అయోధ్యలోను । లోచాటరేకమల లోచనునిరాక ।
పీరుపీరనుచును పీరినందనుడు । నందివదనుడివద్ద నాదమ్ముజేసె ।
కర్ణములుముడిబెట్టి కాలార్చటించి । భూదేవితోజెప్పగగనమునకెగసె ।
సమస్తవానరుల సభనడుమనున్న । చంద్రునివంటిస్వామి నేగనెనే ।
శిరసునాచంద్రుడూ ఉన్నవాడన్ని । చంద్రశేఖరుడనీ తానెరుగ్గనెతి ।
శిరసునచంద్రుడూ కంఠమునరేఖా । అవివేకభరతుడని అనినిశ్చయిస్తి ।
భూనాథమూస్తినిభూమిలోపలను । భరతునిబోలినా భక్తుదేలేడు ।
అయోధ్యవారెల్ల అయ్యమీకెదురు । కదలివచ్చిరివారి నేగడచివస్తి ।
స్వస్తిమంత్రములు ఋషివరులుజెప్ప । రాజఋషులు పెడుదుసు రామునికిసేస ।
పెక్కుచేమంతులు పెనిసినదండ । మంత్రపుష్పముబెట్టి మౌనమ్ముతోను ।
తనుగొలిచియున్నట్టి తావిభీషణునికి । హస్తమునబెట్టినాడా రాఘుపూజు ।
నీలవర్ణునిమనను నిఖిలమ్ముతెలసీ । పట్టితీమని పళ్ళగెల చేతబట్రి ।

అచ్చోటివిద్వాంసులు అబ్రహ్మఋషులు । ఆశీర్వాదముజేసి అక్షింతలిడిరి ।
పెక్కుదక్షిణలు కర్పూరవీడెములును । ఒప్పుతోనందరికి కలయనిప్పించే ।
అందరూదీవించి నక్షింతలన్నీ । అనుజునిశిరసునా అవనిపతియుంచె ।
అందరూదీవించి నక్షింతలన్నీ । మైథిలీశిరస్సునా మహాత్ముడుంచె ।
అందరూదీవించి సక్షింతలన్నీ । శిరసుననుంచుకొని చెయ్యెత్తి మొక్కె ।
వీరువారనకుండ వారలలోను । కలజూచిమొక్కిరే కపిసేనలెల్ల ।
బ్రహ్మసత్యవుడుకొని శ్రీరాఘవులు । శివగంగతీరముకు శీఘ్రమునవచ్చి ।
శ్రీగంగవిజయంచేసె శివకాశినుండీ । శ్రీగౌరివిజయంచేసె శివధామినుండీ ।
గోత్రపవిత్రుడు గోత్రములుజెప్పి । జాహ్నవీనందొక్క స్నానమ్ముచేసె ।
పరమపవిత్రుడు పవిత్రములుబట్టి । జాహ్నవీనందొక్క సాన్నముజేసె ।
సీతతోవచ్చినాశివసతికినాడు । భూషణమ్ముతగిన పూజలిమ్మనెను ।
అట్టెకానిమ్మనుచు సీతమహాదేవి । సింహాసనముమీద కూర్చుంతబెట్టి ।
లోహాసనముమీద కాళ్ళుగడిగించే । పచ్చిపోకలు పండుటాకులుదెచ్చి ।
పచ్చకర్పూరముతో తాంబూలమిచ్చె । నీలకంఠునిరాణికి సీతామహాదేవీ ।
చీనిచీనాంబరములు చీరలేయిచ్చే । కలకంఠునిరాణికి కాకుస్థుదేవి ।
కరకంచుపుట్టములు కట్నమిప్పించె । పతినడిగిముత్యాలు పద్మదళనేత్రి ।
పన్నెండుదోసిళ్ళు భాగిరథికిచ్చే । శివగంగవీడుకొని శ్రీరాఘవులు ।
శృంగిభేరములోకి శీఘ్రమ్ముగవచ్చి । చిట్టిచిట్టిజడలనుతానొప్పముడిచి ।
మోసేటిగంటలు మెడనిండజుట్టె । తమకుతమకుతగినట్టి కురవగడ్డాలు ।
పొలుపుగాదిద్దిరి కోరమీసములు । ఎరుకులువేయికోట్ల నడుమతాగుహుడు ।
తప్పకాశ్రీహరిని స్మరణజేయుచును । క్షేమములుకుశలములు అడిగిరచ్యుతులు ।
మీరువచ్చుట మాకుమిగులక్షేమమ్ము । అధికక్షేమముసుమ్మి ఆదియ్యమూర్తి ।
శివగంగతీరమున శీఘ్రముగమిమ్ము । దురితములు బాయగను దర్శిస్తిమయ్య ।
లక్ష్మణానుజులుపలికె లక్షణముగాను । ముప్పంచులేలయ్య మనకెదురుగాను ।
పరులైనముత్యాల పలకసరిగొడుగులు । భూమీశమీబోవుదాపలుయేలా ।
సర్వేశసంగతి దారులుయేల । అతిసంభ్రమ్ముతో అనుసుజులజూతు ।
సంభ్రముగ కనకదండందనాలేలా । పసిడిపల్లకీలు పరమేశయేలా ।
మునుకొనిమనమీద ముద్రకళలేలా । మీక్లేశమెరుగను మేదినీధరుడు ।
మిగులసంతోషాన మిన్నందినాడు । తండ్రిచావెరుగడా ధాత్రీశుతనయ ।
వగలెల్లనుడిగిట్లు వచ్చుచున్నాడు । క్రూరుడుభరతుడు కోపుడుసుమ్మా ।

కైకసుతుడూవీడు కల్లరుడుదేవా । శత్రుడువీడు సహోదరుడుగాడు ।
మిత్రుకులధశరథుల పుత్రుజనుమనెను । తాకెదమనిన రాజుతలయూపకున్న ।
అతిభక్తితోడుత తనఅన్నకేమ్రొక్కె । వీనయమ్ములవుచున్న విల్లందుకూనీ ।
రణఘోషణముచేసె జానకిమరిది । రామానుజుని చాపరవములేవినుచూ ।
సప్తసముద్రమ్ములు సగమింకిపోయె । సప్తసముద్రమ్ములు సంభ్రమములుడిగే ।
దశరథరాముడు తానవ్విబలికె । తగదుసుమిలక్ష్మణుడ తగదుడుగవయ్యా ।
భావించికృపజూడు భరతునిమీద । చింతించిచూడవే చిత్రకూటమున ।
జడలల్లుకొనిపోయి వటవనముక్రింద । మనతోటిఅయోధ్య మటిబాసినాడు ।
నందిగ్రామమునందు నవిసున్నవాడు । నందిగ్రామమునందు మందిరములోను ।
వసియించి అయోధ్యవాకిటికిరాడు । వశిష్టులతోగూడ సంధ్యలువార్చు ।
ప్రాతస్నానముచేయు ప్రతివశిష్టనగ । భుజయించడన్నంబు భూమిశయనించు ।
మూలఫలములుగాని ముట్టడెన్నడును । భరతునిచర్యయిది భావించివినుమా ।
అంతటసుతమ అన్నరాగానుజూచీ । తమ్ముడుతానును సాష్టాంగమొరిగె ।
ఎత్తుకొనిముమ్మారు యెత్తుకొనియెత్తు । బాహులవిడువడే భ్రాతృమోహమున ।
శ్రీరాఘవేశ్వరుల నయనజలములను । కైకాత్మజుని కభిషేకమ్ములాయె ।
అంతటతమవదిన రాకలుచూచి । తమ్ముడుతానును సాష్టాంగమొరిగె ।
మరదులదీవించి మైథిలిపెక్కు । కనకసూత్రముపట్టుకట్నమిప్పించే ।
అప్పుడుభరతుడు యిట్లనిబలికె । తల్లియనిమన్నించ తమ్ముడనుగాయ ।
తప్పినవారిసీ తలగొందుననెను । తిరుమణిధరయించి హస్తములుమోడ్చి ।
చెప్పంగదొరకొనెను శత్రుఘ్నులంత । మీతోటిఅయోధ్య మరిబాసినాడు ।
నందిగ్రామమునందు నవిసున్నవాడు । నందిగ్రామమునందు మందిరములోను ।
వసియించిఅయోధ్య వాకిటికిరాడు । వశిష్ఠులతోగూడ సంధ్యలువార్చు ।
ప్రాతస్నానముచేయు ప్రతివశిష్టనగ । భుజయించడన్నంబు భూముశయనించు ।
మూలఫలములుగాని ముట్టడెన్నడును । మునిలీలచరియించు ముఖ్యభరతుండు ।
భరతునిచర్యయిది భావించివినుమా । నామనవివినుదేవ నన్నవధరించు ।
అడవులుతిరిగియో అంగళ్ళుతిరిగి । రాజమార్గంబులు రచ్చల్లుతిరిగి ।
వెలిపల్లెలోనున్న వ్యవహార్లనెల్ల । వంచించగాతాను వరుసతోతిరిగి ।
భూమెల్లతిరిగియో భూలోకనాథ । భరతునిపంపునా భండారమునబెడుదు ।
తప్పసుమి బొంక సుమితప్పులేకుండ । కాదయ్యదేవమీ కరణాలనడుగు ।
తప్పులేకుండగా త్రైలోకస్వామి । సుంకించిగుడిచితి సుంకరినగుచు ।

తొల్లినేనిలిచిన నందిగ్రామమిదిగో । నందిగ్రామములోకి విచ్చేయుమనెను ।
చిటికాళ్లకేల్మ్రోసె చెలగిబంగారు । చిటితాళములులేసి శ్రీపతికిరుగడల ।
అందందిధారలు కందుకొనిమ్రోయ । నందిగ్రామముకొచ్చె నరలోకస్వామి ।
అవనిజపునమున్ను అడవిలోపలను । కాలములుపుచ్చుటకు క్షణమాయెనుమ్మా ।
ఏకాంతభరతుడు యెట్లుండెనొక్కో । తమ్ముకన్నిగుచ్చెత్తి తాగౌగలించె ।
చిన్నకాళులుమోగిసి చెలగిబంగారు । చిటితాళములువ్రేసి శ్రీపతికిరుగడలా ।
అందందితాళాలు కందుకొనిమోయ । నందిగ్రామమువెడలె నరలోకస్వామి ।
అల్లంతటవశిష్ఠులు రాగానుజూచి । తమ్ముడుతాను సాష్టాంగమొరిగె ।
తమతండ్రియేడనుచు ధరణీశ్వరులు । మహామునులుపైనొరగి మనుజేశుడడలె ।
దశరథులకేమిటికి తండ్రివగచెదవు । త్రిభువనమంతాను తానేలినాడు ।
ఏడుద్వీపాంతరములేలి యారాజు । ఏలియింద్రునిపురికి నేగియున్నాడు ।
ఇట్టికోతులువెలుగులీ రాక్షసులును । ఇట్టిరాణువగొల్వ నిక్ష్వాకుతిలక ।
ఇంతసంతోషమున నిందరుగొలువ । ఇంతమీకుప్రీతి యినకులాధీశా ।
కాంతెట్టువెరువదాయె కారడవిలోన । కడుపుతోసీతకు కన్నెట్లుమణిగె ।
ఎండకన్నెన్నడు ఎరుగదుసీత । పతితోగూడికడు నిడుమలుబడెను ।
శ్రీపద్మగంధినీ శ్రీరామచంద్రా । తమ్ములనురక్షించు త్రైలోక్యస్వామి ।
బంధువులరక్షించు భక్తవత్సలుడా । అంతటాఋష్యశృంగుడు రాగానుజూచి ।
తమ్ముడూతానూను సాష్టాంగమొరిగె । తమతండ్రియేరనుచు ధరణీశ్వరులు ।
మహామునిపైనొరిగి ధరణీశుడడలె । దశరథులకేమిటికి తండ్రివగచెదవు ।
త్రిభువనమంతాను తానేలినాడు । ఏడుద్వీపాంతరము లేలియారాజు ।
ఏలియింద్రునిపురికి నేగియున్నాడు । ఇట్టికోతులుపులులు యీరాక్షసులును ।
ఇట్టియెలుగులుగొలువ నిక్ష్వాకుతిలక । ఇంతసంతోషాన యిందరుగొలువ ।
యింతమీకుప్రీతి యినకులాధీశా । కాంతెట్లువెరువదాయె కారడవిలోను ।
కానలోసీతకు కన్నెట్లుమణగె । ఎండకన్నెన్నడూ యెరుగదుసీత ।
పతితోడగూడికడుయిడుమలబడెను । శ్రీపద్మగంధినీ శ్రీరామచంద్ర ।
తమ్ములనురక్షించుత్రైలోకస్వామి । బంధువులరక్షించు భక్తవత్సలుడా ।
కోదండపండితుని కైనట్టిదాసు । గుహుడుతామ్రొక్కెనే గుహసేనతోను ।
సూర్యపుత్రుడైన సుగ్రీవరాజు । వసుధేశుతోగూడ వందనముజేసె ।
అంగదుడుమ్రొక్కెగా హనుమంతుడాడె । వానరసేనెల్ల వరుసతోమ్రొక్కె ।
వరుసతోమ్రొక్కినా వానరులజూచి । దీవించెమహామునిదీవెనలుపెక్కు ।

ఎందరైనామునులు యేతెంచిరిగాని । ఏడిపించెటిమునిని యెక్కడాజూడ ।
హనుమంతునిపలుకులకు సీతనవ్వుచును । హస్తములకంఠమాల హనుమంతునకిచ్చె ।
పెట్టగాపవనుజుడు ప్రాసాదమనుచు । చప్పట్లుచరచుచూ తానాడదొణగె ।
అయ్యోధ్యమహారాజు అయ్యోధ్యలోను । పురుహూతుబూజించి పుష్పకముదిగెను ।
ఏమెక్కిరాఘవులు యేతెంచిరైనా । ఎమరువెళితివినీవు యేమిభరతుండా ।
భమిడిమేడలలోను కనకస్తంభమునా । బంధించియున్నదీ పట్నపేనూగా ।
భమిడిగొలుసులతోను పట్టుకొనివచ్చి । రంగానుఇడజలము కడునొప్పదుడిచి ।
గంగభాండంబులా కడిగిలళ్ళార్చి । ఆభరంబులతోడ అంభారివేసె ।
బొడ్డునఘంటలు పొలుపమరగట్టి । అరుదునఘంటలు అందముతొగట్టె ।
మూపురమ్మనగంట ముదమమరగాను । వచ్చెభరతునికడకుదెచ్చె మదగజము ।
తెచ్చియొశ్రీరాము ముందరనిలపె । ఆకంచిమోసెనే అవనిపతియెదుట ।
తెచ్చెదటనిలపినా కన్నీరుతెచ్చె । ఉన్నగజమునుజూచి యుర్వీశ్వరులు ।
దశరథులుజచ్చెనని సామజంబులకు । దుఃఖములుపడుచుండె నీమత్తగజము ।
భరతుడుయేతెంచి పట్టుచలవులను । గజముకళ్ళనీళ్ల కడువేగదుడిచె ।
వశిష్ఠుమొదలైన వరమునులెల్ల । గజమునెక్కుమనిరి కరుణాకరులను ।
భారద్వాజులుమొదలైన పరమఋషులెల్ల । గజమునెక్కుమనిరి కరుణాకరులను ।
అష్టదిక్పాలకులు సప్తమహాఋషులు । గజమునెక్కుమనిరి కరుణాకరులను ।
మాతండ్రివరములు మాతల్లికియకా । మరిగానియెక్కను మత్తగజమనెను ।
మొనలుమొనలూగూడి మొత్తముగావారు । గజవిజయులైయుండ్రి గవినివాకిటను ।
అసురులకువనచరుల కారాక్షసులు । గజవిజయులైయుండ్రి గవినివాకిటను ।
నెరబ్రహ్మగడపను నేరసుమిత్రను । పడాళ్ళపిలువమని బంపెవారలను ।
పచ్చబెత్తులవారు పడాళ్ళరాగ । బ్రహ్మసభజల్లునా బాసినిలుచుండే ।
నీలుడుతనసేన జూచియిట్లనెను । ఏమరకమొనల నేరుపడమనెను ।
సుగ్రీవుడుతనసేన జూచియిట్లనెను । ఏమరకమొనల నేరుపడమనెను ।
జాంబవంతుడు తనసేనజూచి యిట్లనెనూ । చుంచులువంచుకొని సొక్కుచురండి ।
విభీషణుడుతన తనసేనజూచి యిట్లనెను । హనుమంతుకృపగలదు అటుమీదమనకు ।
అణగిరమ్మనిపలికె ఆవిభీషణుడు । బ్రహ్మసభవీడుకొని శ్రీరాఘవులు ।
అశ్వశాలకువచ్చి అతిశీఘ్రమునను । కుంజరంబులుకోటి కోటానకోటి ।
ఈనంగాజూచెనే యిక్ష్వాకుగురుడు । అడవులకువిజయము చేసినది మొదలునుండి ।
అశ్వములుచెడకుండ ఆలసినారెవరూ । సౌమిత్రితమ్ముడూ శత్రుఘ్నుడనిరి ।

అన్ననీపనిమేలు యిందరిలోను । తమ్ముణ్ణిగుచ్చెత్తి తాకౌగలించె ।
అంతటఋష్యశృంగు డయోధ్యవెడలి । శాంతకడకేతెంచె సంతోషముగను ।
అక్కడశాంతమ్మ అడలుతూనుండె । ధరణిపతికూతురు తండ్రిబాపులకు ।
కడుశోకమునుదొంది కాంతతానుండె । చెప్పేటివారెవరు స్పష్టముమహిను ।
అనియిట్లుశాంతమ్మ అడలుచుండగను । ఋష్యశృంగుడేతెంచి యిట్లనుచుబలికె ।
హనుమంతుడనువాడు ఆపెద్దకోతి । తాచాటనున్నాడు సప్తలోకములు ।
బ్రహ్మాండమైవచ్చె రావణునిజంపి । చూడవచ్చెదవేమె సుదతిరోనీవు ।
కడువేగకదులుమీ కాంతరోనీవు । శాంతఅంతఃపురములోను యుండరతాను ।
అయోధ్యరాజపురి కప్పైవనుదెంచె । అల్లంతటశాంతమ్మ రాగానుజూచి ।
ముత్యాలచిరితాకు ముదమొప్పకీసె । భక్తితోశాంతని తమరందుకొనిరి ।
హేమపర్ణమ్మునా ప్రేమకళరొప్ప । స్వామిహెచ్చరిక పరాక్రమలీలలను ।
సందడిచేయుచు సర్వేశ్వరులు । సుందరప్రతీహార్లు మూకలై గొలువ ।
అవనిజతోగూడ ఆదిదేవుండూ । అచ్చనవరత్నాల తోరణాలుదూరె ।
మైథిలితోగూడ మన్మథునితండ్రి । మరిమాణిక్యాలతోరణాలుదూరె ।
ఇందుముఖితోగూడ నినకులరాము । వెలలేనివజ్రాల తోరణాలుదూరె ।
ఇంద్రజిత్తునిజంపి ఇంద్రాదిసురులా । బాధమాన్పినసీత మరదిబావెవరు ।
అన్నకంటేవ్రతము అధికముగనిలిపి । పుణ్యమూర్తిభరత దేవుడాదెవరు ।
శత్రుసంహారుడు సౌమిత్రితమ్ముడు । శత్రుఘ్నుదేవుణ్ణి చెలగిబాదెదరు ।
ఇంటింటివాకిట నిమ్మగాయిపుని । మంత్రమూమైథిలీ పతినిబావెదరు ।
పార్వతీశ్వరులకు ప్రియమునై నట్టి । శ్రీరాఘవేశ్వరులకు జనులందరును ।
పువ్వులవసంతములు చాలధూపాలు । చాలకర్పూరహారతుల దీపాలు ।
పచ్చనక్షంతలు పరిమళగంధాలు । గంధముబమొదలైన ఘనపరిమళములు ।
సుదతులుదెచ్చిన కానుకలందుకొనుచు । వేదవినోది శ్రీనారాయణులు ।
చెరుకువేతుల రామచంద్రునికింటింట । చాలకర్పూరహారతులు దీపాలు ।
సీతచిటికెనబట్టి శ్రీరాఘవులు । శ్రీరాఘవులుదిగిరి సీతతోతేప ।
వనరుకై నడవగాపరికైకైకమ్మ । ముత్యాలముగ్గులు పెట్టించెకైకమ్మ ।
రత్నాలరంగవల్లి రాయించెకైకమ్మ । మాణిక్యములదివ్వె లెత్తించెకైకమ్మ ।
మకరతోరణములు కట్టించెకైకమ్మ । తనకెదురువచ్చేటి తనయులమీద ।
భామినులయెదురుసేసలు చల్లించెకైకమ్మ । సేసలుచల్లగా ఆశేషలోక ।
నాధుడుమొగసాల నడుమతానిలచె । కైకనుజూచియో కాంతయుతాను ।

వడిమ్రొక్కెరాముడు పత్నితోగూడ । అడుగులపైనున్న తనయులనెత్తి ।
దీవించెకైకమ్మ దీవెనలుపెక్కు । అతిప్రీతికైకమ్మ అనియెనిట్టులను ।
చిరంజీవులై పదికొండువేలేండ్లు । ఎదురులేనిరాజ్య మేలుకొమ్మనెను ।
అక్షయుడని పక్షిభవనములనేలు । అప్పుడుహనుమంతు డిట్లనిపలికె ।
అడవులకుబొమ్మని అతిభక్తితోను । అంపినమ్మాయెవరు యిందరిలోను ।
నయనసంజ్ఞలజెప్పె లక్ష్మణేశ్వరులు । నావొక్కడు రఘురాముడుండగను ।
పొమ్మనిపంపగా పోయెసుమితల్లి । నేడిందరముగలము నెలతరోవినవే ।
క్రొత్తగలిగినపనులు మరచితివేమొ । పనులానతిచ్చిమము బంపవేతల్లి ।
అనియిట్లుహనుమన్న పలుకగావినుచు । లజ్జించితలవాల్చె కైకమహాదేవి ।
తలవాల్చుకొనియున్న తల్లినిజూచి । బొంకిరేదేవతలు బొంకిరేఋషులు ।
బొంకినీమీదనే పొర్షించిరమ్మ । నీవుజెప్పినయట్లు నేచేయగలను ।
అనియూరడించెనే ఆరాఘవులూ । వసుధేశ్వరులంత సుమిత్రనగరునకు ।
వనరుకైనడవగా పలికెసుమిత్రా । ముత్యాలముగ్గులూ పెట్టుమనిపలికె ।
రత్నాలరంగవల్లి రాయమనిపలికె । మాణిక్యములదివ్వె లెత్తమనిపలికె ।
మకరతోరణములు కట్టమనిపలికె । తనకెదురువచ్చేటి తనయులమీద ।
ఘామినులమెదుట సేసలుజల్లించెసుమిత్రా । సేసలుజల్లగా ఆశేషలోకా ।
నాథుడుమొగసాల నడుమతానిలచే । తల్లినిజూచియో తమ్ముడుతాను ।
వడిమ్రొక్కెరాముడు పత్నితోగూడా । అడుగులాపైనున్న తనయులనెత్తి ।
దీవించెసుమిత్ర దీవెనలుపెక్కు । చిరంజీవులైమీరు పదకొండువేలయేండ్లు ।
ఎదురులేనీరాజ్య మేలుకొమ్మనెను । అక్షయుడనీవక్ష భవనములనేలు ।
వసుధేశ్వరులంత కౌసల్యానగరునకు । వనరుగానడచిరీ శ్రీరాఘవులు ।
ఎదురగావచ్చేటి తనయులనుజూచీ , కన్నులాజలములూ కారుతూనిలచె ।
దశరథులకేమిటికి తల్లివగచెదవు । త్రిభువనామంతాను తానేలినాడు ।
ముమ్మారువలగొని ప్రదక్షణముజేసీ । వడిమ్రొక్కెరాముడు పత్నితోగూడ ।
అడుగులపైనున్న తనయులానెత్తి । దీవించెకౌసల్య దీవెనలుపెక్కు ।
చిరంజీవులైమీరు పదకొండువేలయేండ్లు । ఎదురులేనీరాజ్యమేలు కొమ్మనెను ।
అక్షయుడనీపక్ష భవనములుయేలు । తండ్రిగద్దెజూచి తనప్రజలజూచి ।
తల్లిముఖముజూచి తలవంచుకొనెను , తలవాల్చుకున్నట్టి తనయుణ్ణిజూచీ ।
కన్నులజలములు కారుతుబలికే । రాజాన్నములుగాని మీరుభోంచెయరు ।
వనముపళ్ళో యేమేరునీళ్లో । అనియిట్లుతమతల్లి పలుకగావినుచు ।

రాఘవులుయిట్లనిరి తమతల్లితోను । కూరేమినారేమి షత్తుదాపుటకు ।
నారేమిచీరేమి నడుముగట్టుటకు । అడవాయనేమి అయ్యోధ్యాయెనేమి ।
ఏరాజ్యమాయెనేమి తమకుండుటకును । పూరిపాన్పాయెనేమి పాన్పాయెనేమి ।
పట్టెమంచమాయెనేమి శయనించుటకును । దేవిచెరబోప్రుటకు సుగ్రీవుగాంచుటకు ।
అధికపుణ్యుడైన హనుమంతుగలుగుటకు । పెద్దలుజేసినా సుకృతమ్మువలన ।
వారియోగ్యమ్మున వారిపుణ్యమున । అరణ్యమంతాను గెలిచినేవస్తి ।
అడవులనిడుమలు అన్నినుజెప్పె । తనయులయిడుములు వినితల్లిమూర్ఛిల్లె ।
త్రైలోక్యతమతల్లి మూర్ఛలుదెలిసి । తమ్ములుతానును సతులతోగూడి ।
అయోధ్యరాజ్యమ్ము తమరేలుచుండ్రి । భక్తితోనీపాట పాడినావిన్నా ।
తప్పకనురాఘవులు త్రైలోక్యమిచ్చు ॥

శ్రీరామ పట్టాభిషేకము

వనములువీడుకొనివచ్చి రాఘవుడా । తమ్ముడూతానూను జనకసుతగూడి ।
ముగ్గురుకోడళ్ళకు మూడువేలస్త్రీలూ । పనిశాయతొడగి రావణతులటువెలగి ।
కౌసల్యసుమిత్రా కైకమహాదేవి । పనిశాయబంపినా పణతూలనెల్లా ।
ఊర్మిళనిద్రచెలువ ఉర్వీశతిలకా । పణతిపాన్పుపైని పవళించియుండి ।
పరమపతివ్రితగనుక పవళించెగానీ । పతివచ్చినానిద్ర తెలియదాచెపుమా ।
ధీరుడాలక్ష్మణుడ శీఘ్రముగవెళ్ళి । నీదేవిలేపుకొని నిమిషమునరమ్మి ।
అనియిట్లుపలుకగా ప్రసాదమనుచూ । అట్టెనేయుదునని శ్రీలక్ష్మణుడూ ।
సరగునచను దెంచె తనదేవికడకూ । ముత్యమ్ములమరినా ముంగిళ్లగడచి ।
కనకనవరత్నాల గడపలుదాటి । మరిమాణిక్యాల తోరణాలుమారి ।
క్రొత్తగాగట్టినా కొలువింటిలోనూ । కొలువుపాన్పల్లోప్ప కొమరొప్పగడిచి ।
సేవలుజేసేటి సఖియలందారూ । సౌమిత్రిపొడగాంచి చక్కజనిరంతా ।
నాలుగూదిక్కులూ కలియపరీక్షించి । శయ్యపైగూర్చుండ్రి జగదీశ్వరూలూ ।
కురులుచిక్కుదీసి శిరసుబట్టెత్తి । కౌగిటచేర్చుకొని కన్నీరుదెచ్చే ।
చల్లగానింతికి చామరములువిసరా । మెల్లగానిట్లనెను మేదినీశ్వరుడూ ।
ఈమూడులోకముల వారెల్లవచ్చి । ఇంతినీపెరుగవా ఇందీవరాక్షి ।
పదునాల్గులోకముల వారెల్లవచ్చి । పణతినీపెరుగవా పద్మాయతాక్షి ।
మీబావవచ్చెనూ మరిమేదినుంచి । మీయక్కవచ్చింది మేదినీసుతయో ।
నేనూనువస్తినీ నెలతరోచూడే । కనువిప్పిచూడవే గర్వమేమిటికి ।
తనరాముపలుకులకు కలవిలాడుచూ । తనయెదుటనున్నట్టి పతినిపొడగనెనూ ।
కమ్ముకొనితననిద్ర కన్నులూవిప్పి । పణతిపానుపుదిగెను పద్మాయతాక్షి ।
బంగారుచెంబుతో పన్నీరుదెచ్చి । పాదములుగడగగా పణతితావచ్చే ।
ఇక్కడానాలస్యమిక శాయరామా । కాకుత్స్థపట్నమ్ము గట్టుతున్నారూ ।
మంగళాస్నానములు మగువనీవుజేసి । శ్రీరాముదర్శించ శీఘ్రానరమ్మి ।
సతినిద్రలేపియో సర్వేశ్వరూడూ । సరగునతమఅన్న కడకునేతెంచే ।
అంతటలక్ష్మన్న రాకపొడగాంచి । ఫాలకంఠుడుపలికె కలకలానవుతూ ।
ఇన్నాళ్ళవలెగాదు యినకులోత్తముడా । సౌమిత్రివచ్చేటి సంభ్రమ్ముజూడూ ।

సతిలేపుకొనిరాగ సౌమిత్రిముఖమూ । పొంగుచూనున్నదీ పుండరీకాక్ష ।
పదునాలుగూయేండ్ల బడలికలుదీరా । లక్ష్మన్నముఖార విందములుజూడూ ।
అనియిట్లుహరుడు పరిహాసమునుశాయా । చిరునవ్వునవ్వేరీ శ్రీలక్ష్మణులూ
అత్తలవెనుక తమరందరూనడువా । అందెలమోగ్రిత మిన్నందిమ్రోయ ।
చీరెతెరపాట్లనే చేడెలందారు । సూర్యకులతిలకుణ్ని జూచిమ్రొక్కేరూ ।
నందదెచ్చినకానుక నాతవధరించి । అందమానందమని అంచరుజూడా ।
అందరికిగద్దెలూ అమరబెట్టించి । ఆందరినిగూర్చుండమనెను యూశాంతా ।
అందరూగూర్చుండ్రీ యూశాంతగూడి । అందరమెత్తితమ అక్కనసుజేర్చి ।
ఊర్మిళచెయిబట్టి యుపిదలిట్లనిరి । రాఘవులచనియేటికి రావణునిచావూ ।
కాంతలుజెప్పగా కడుసోద్యమొందే । రాఘవులుచనియేటికి రావణునిచావూ ।
అతివలుజెప్పగా నాశ్చర్యపడెను । వశిష్టునిజూచి వనితయిట్లనెనూ ।
తండ్రిమీరేగురువు తండ్రినుమిమీరూ । ఏగడియలగ్నమ్ము యెరిగించుమనెనూ ।
అభిషత్తులగ్నమే అమ్మరోయనెనూ । ముందువేళగాకుండ త్రైలోక్యపతిని ।
మంత్రమ్ములూమాని మహాఋషులారా । శ్రీరామునిగద్దెపై శీఘ్రముగనిలుపుడీ ।
విఘ్నమ్ముగాకుంత విఘ్నేశ్వరులకూ । తగినన్నియుండ్రాళ్ల తగురానిబోయుడీ ।
మూషకవాహనుని మొదటనేయుంచీ । ఖమిడీపుట్టముదెచ్చి ప్రయత్నముతోకట్టుడీ ।
ఆవశిష్టమునులు అభిషేకములకూ । ఏతెంచిసట్టిలగ్నమ్ము శోధించుడీ ।
మంగళద్రవ్యములు మరిచాలదెచ్చి । విచిత్రముగరత్నవేదికపైనుంచ్రీ ।
సువర్ణపుకుడకలా జాజాలుప్రాలూ । మేలుకుడకల మంచిమృత్తికలతోనూ ।
రావిచిగుళ్ళేమంచి రత్నాలనేతా । మామిడిచిగుళ్ళ మండపమ్ములనూ ।
తోరణాలూగట్టి శుభదుందుభులుమ్రోయా । ధారుణీశ్వరులు వేదార్థములుజదువా ।
హరిపట్లునాడుగా హరినాడుగానూ । హరిపట్లుగట్టేరుయా అర్కకులజులకు ।
వశిష్టువచ్చియో మండపమ్ములకు । గవిసెనలువిప్పి సింహాసనముగనెనూ ।
పదునాలుగూయేండ్లు పైకప్పుతోనూ । ఉండితివినిన్నెక్కు నుర్వీపతిలేకా ।
రావణునిగెలచి శ్రీరాఘవులువచ్చ్రీ । నీమీదగూర్చుండి యూఘామంతనేలా ।
అనియిట్లుపలుకుతూ సింహాసనమునూ । అర్చించిపూజించి నైవేద్యమిచ్చే ।
కుంచలచేతనే ధూళితుడిపించి । పంచఋషసుతయొక్క ప్రయత్నమ్మజేస్రీ ।
శ్రీరామురెక్కేటి సింహాసనమ్మూ । వర్ణించవెయితలల వాసుకేవశమా ।
అయినానుతననేర్పు విధములచేత । వర్ణింతునోకాంత శృంగారమనెనూ ।
సహస్రమణులా మణులజగమెల్లవెలుగా । శేషవమీద ఖమిడికూర్మముమిరిచీ ।

సృష్టీశ్వరులగద్దె చెలగిమ్రోయగనూ । అష్టదిగ్గజములా తేకోడగలఆది ।
సింహములచేత శృంగారములచేతా । సిరివెలుగుతుండు శ్రీరాఘవులగద్దే ।
రవకెంపులాఇంద్రా నీలవజ్రములా । తళుకులచేగద్దె తళతళామెరయా ।
ఇంద్రనీలమ్ములే చంద్రకాంతములూ । కుందనపుబంగారముల జేసినారూ ।
నిండునవరత్నాలు స్థాపించినారూ । రతిమల్లెతీగలే పద్మరాగములూ ।
గోమేధికములచే కాపుకొప్పుగద్దే । పుష్యరాగాన పూజితమైనగద్దే ।
వెలయంగసోపాణి ముత్యాలపోలూ । వెలసిల్లు శ్రీవీర రాఘవులగద్దె ।
బాలరవిపూర్ణ చంద్రుడువచ్చి । రామచంద్రునిగద్దెపై చెరలాడినట్లూ ।
సింహాసనముమీద జెలగిళతకోట్లు । త్రిమూర్తులున్నట్టు స్థిరమైనగద్దె ।
అట్టెసింహాసనము ఆదిదేవునికి । భక్తితోగూర్చుండ బ్రయత్నములుజేసి ।
సింహవిక్రములైన శ్రీరాఘవులూ । సింహాసనంబెక్కె సింహలగ్నమున ।
సింహాసనంబెక్కె చంద్రరాయూలూ । వాలిపెండెముగట్టె మ్రోసెదుందుభులూ ।
జోళ్ళునాగస్వరములు బూరగములూ । తాళగతిమద్దెళ్ళు మేళమైయొప్పా ।
భమిడిపిల్లెనగ్రోళ్ళ పదిదిశలుబట్టా । తప్పెట్లుదారగమ్ముల క్రిందమోయా ।
ధారయిబూరలే టమ్ముటమ్ముగనూ । శంఖములుకనక తప్పెటలొప్పమ్రోయా ।
నీలవర్ణుని వామభాగమునలక్ష్మి । కోలమెరుగొప్పగా గూర్చుండెలక్ష్మి ।
ఉన్నజానకిచూచియు విదలెల్లారు । కసులపండువజూడ గలిగెనేడనిరీ ।
హరుడుపార్వతిదేవి అయత్నబుషుయా । దేవేంద్రుశచీదేవి యరుంధతీదేవీ ।
కామునిరతియునూ కమలజునిసతియూ । అమరకన్యకలు సావిత్రిగాయిత్రీ ।
దేవాంగనలుదేవ దేవునికిదక్షిణా । భాగమునలక్ష్మి కళ్యాణిమనిబాడా ।
అయోధ్యపేరంటాండ్రు అచ్యుతులవామా । భాగమునలక్ష్మి కళ్యాణమనిబాడా ।
వచ్చిరిపేరంటాండ్రు వయసతో । నాల్గుదిక్కులనుండి దేవునిమాటలనిరీ ।
సీతారాములపేరగూర్చి యాపెద్దా । ముత్తైదులూరాము ముందరాపాడ్రీ ।
జనకనందనకు సర్వేశ్వరులకూ । ఇరుగడలనిలచి చిటితాళములుమ్రోయా ।
భాగవతజనలోల రాఘవులరామా । దేవుని దశావతారములుపాడా ।
భక్తిజనులందరూ తొట్రుకొనిదశరథులా । నిష్కళంకుడు రామచంద్రుణ్ణిగన్నా ।
కాంచనాఫలమింత కలిగెనేడనుచూ । శాంతమరుగునుండి కౌసల్యజూడా ।
కౌసల్యవెనుక కైకమ్మసుమిత్రా । దశరథమహారాజు సతులంతజూడా ।
ఆజనకచక్రవర్తి ఆయోగమూర్తి । కులభావకుని రాచకులమెల్లగదలే ।
చనుదెంచిరావేళ సంభ్రానమమృత । ఫలములమర్చి నాభమిడిపందిళ్ళలోకి ।

నిలచిజనకుడు తనానెలతలనుజూచీ । హర్షపలుకులుబలికిన నాత్మజనుజూచీ ।
ఈసీతబెంచినేసీ రాఘవులకూ । ఇచ్చినఫలము నేడది సఫలమాయే ।
నిగమగోచరుడైన నీలవర్ణునికీ । అవనిజనుపత్నిగాంపు దేవిగాగంటీ ।
అనిజనకుడూ బలుక వినివిప్రులెల్లా । జానయ్యసౌభాగ్య మహిమయది యనిరీ ।
కూతుర్నెత్తి తనకౌగిటనుజేర్చి । వాంతలనంపరాకలసి నిలుచుండె ।
ఆభరణభూషితూరాలు మైనట్టీ । భూదేవియేతెంచె శ్రీదేవిజూడా ।
శ్రీదేవిదేవాంగనల జేరియున్నా । భూమిజరాముణ్ణి పులంకించిజూడా ।
ఆటలకందువా పాటలకందువా । కోటానకోట్లుపాటలు జనకకందువా ।
యుద్యములాకంపు వచ్చేటిప్రజలా । కంపుఘనమాయె రఘునందనలమోతా ।
అల్లుపనితామరలు నల్లకలువల్లా । అల్లిబిల్లిగబూసి రెల్లిగొన్నట్టూ ।
క్షీరకన్యకపుట్టు వారాధిలోనూ । కోరికెంతామరలు బూసినాయట్టూ ।
మేఘముణుయువద్దయో మేరైననెమలీ । కడుపులుకొచనిచ్చి కమ్ముకున్నట్టూ ।
ఇంద్రనీలాలుకుప్పోగులుబోసినట్టూ । పచ్చపగడాల రాసులుబోసినట్టూ ।
ప్రాతఃకాలము భానుడుదయించినట్టూ । ఉరగరమ్మున చంద్రపరివేషమువలెనూ ।
కడువొప్పుచుండేటి కాంతినింబోలూ । ఇందరుసతులు పీణేలుగొన్నతెరుపూ ।
తాటంకములలోను తమకళ్ళజూస్రీ । జూచినవారును శుభరాఘవులనూ ।
చేతులుముడుచుకుని దండములుబెట్టి । అక్కానీపొడుగు నేడక్కారకువచ్చే ।
నిక్కముగబాడేటి నెలతలూగొందారూ । తంగేడుబూసియో కవిభూషణములూ ।
శృంగారమైన దేవాంగనలమూకా । కుమారసింహమే రఘురామగన్నా ।
కౌసల్యభాగ్యమేమని జెప్పవచ్చూ । దేవాదిదేవునీ తొడలపైనున్నా ।
దేవిజూచినిట్లనరి దేవకన్యకలూ । పట్నంపుదేవిపై పరమాత్మతొడల ।
వచ్చిగూర్చున్న యుర్విజదేభాగ్యం । ఇతనిపతిగా గోరియీసీతతొల్లి ।
మితిమేరలేనినోములు యేమినోచే । రాముదేపతిగాను కామ్యానగోరీ ।
నీమానదేమి వ్రతమాచరించిందో । నోచినభాగ్యవతి సీతయైబుట్టి ।
కాకుత్థ్సతొడలపై గలసికూర్చుండీ । ఈసీతకోడలు రాముండుకొడుకూ ।
తానోచికన్న కౌసల్యదేభాగ్యం । భూమిజసుతగాను రాముడల్లుడుగా ।
జనకుడుచేసినాతపము లెట్టిదో । అనియిట్లుబలుకుతూ అతివలందరూ ।
చిరికన్నులాకరువు దీరజూసేరూ । అగస్త్యులత్రిముని మునిభారద్వాజులూ ।
క్రమమునవేద మంత్రములు జదువుతునూ । బ్రహ్మవశిష్టాదితారకామయినా ।
బ్రహ్మతంత్రికి పరిమళాగంధమ్ములలదే । పరమేశ్వరులువచ్చి రఘునాయకులనూ ।

ఎదురుగానిలచి పరిహాసముశాయా । మాకాంతవచ్చి మీతొడలపైనున్న ।
మీకాంతిఫలయించె నీలవర్ణుండా । రత్నమండపములోను ముత్యాలుబోసీ ।
కుదురుగాబోసి కనకపుగూననిలిపీ । చక్రధరుడన్ని యవతారములలోనూ ।
చక్కగాతారక బ్రహ్మరూపమునా । సవరసమైన పదివారగారామా ।
ప్రభగట్టెపట్టంపు దేవితోగూడీ । నిండగంగాజలము నిలిపియూగూన ।
కుందనపుభమిడి కుండకముతోనుంచి । ఘడియారమమర్చి తమరుఘడియలెన్నుచునూ ।
కులగురువుసకిట్లనెను సూర్యకులగురువు । అభిజిత్తుగడిస్తి మికనాలస్యమేలా ।
చదవవోయిమంగళాష్ట కములనీవేగా । పాఠకకులగురువు మంగళాష్టకములూ ।
ఆయెడజదువగా నాయత్తులుడిరి । పదియారువన్నె బంగారములచాయా ।
ముదమమరగగట్టిరీ మురవైరిపట్టం । ఆరోగ్యమైనసభ ఆణిముత్యాలూ ।
అమర్చినాయట్లుండు అచ్యుతులపట్టం । జగదీప్యమాన మయినట్టిరత్నాలూ ।
జగత్త్రయమువెలిగేటి జగదీశ్వరులపట్టం । లగ్నముదగ్గరాయే శీఘ్రమునభరతా ।
అగ్రజులనుదుట పట్టముగట్టవలెనూ । పాలానునేతాను స్నపనంబుజేసీ ।
పట్టముభమిడి పళ్ళెరాలనుంచిరి । భరతుడుగొనిదెచ్చి బ్రహ్మసభనదుమా ।
ఎదురుచనుదెంచి చతుర్ముఖుడందుకొనెనూ । వశిష్ఠువచ్చియో రఘునాయకులకూ ।
ఘనమైనభమిడి పట్టపునూళ్లగట్టీ । కమలజుడువశిష్ఠ కమలనాథులనూ ।
అమృతవాక్యముగాను అనుచుదీవించె । చిరంజీవివై పదుకొండువేలయేండ్లూ ।
ఎదురులేనిరాజ్యమేలి మమ్మేల్లా । రక్షించుత్రైలోక్య రక్షాకారామా ।
ఇష్టజుడనీవేలు అష్టభువనములూ । జానకితోగూడ జగదేకరామా ।
కులదీపకరులైన కొమాళ్ళనుగనుమూ । అనియొప్పదీవించి ఆవశిష్టపుడూ ।
సురరాజుపూవులా వానగురిపించే । కొటివేలముత్యాలు అమరినాపట్టం ।
కోసలేంద్రుడుగట్టె సీతతోగూడి । లక్ష్మణాగ్రజుగట్టి లక్ష్మికోగూడి ।
పట్టముగట్టుకొని ప్రభురాఘవులూ । గజవానాలిచ్చిరీ కాకుజూత్స్నలూ ।
పట్టమ్ముగట్టుకొని ప్రభురాఘవులూ । అగ్రహారాలిచ్చిరి ఆరాఘవులూ ।
వైకుంఠమందు భూవరదట్టినురవూ । కొలచిననట్లుండు కోసలేంద్రుండూ ।
ఆసమయమునబ్రహ్మ అతివనుబిలచీ । నివ్వాళిదెమ్మనిరి నీలవర్ణునికి ।
హరినీలకుంతనలు హంసగామనలూ । కడుపెద్దలౌచున్న అంబుజాసనలూ ।
సుందరాపైన దేవాంగనలుయెల్లా । కుందనపుబంగారు పళ్లెరమ్ములనూ ।
మత్స్యపద్మమ్ములు కూర్మపద్మములూ । శంకుపద్మమ్ములూ చక్రములుగొన్ని ।
షోడశదళపద్మములు అవిమంచి । అష్టాదలపద్మములు గజపద్మములుకొన్నీ ।

స్వస్తికమ్ములమంచి బృందావనములూ । మందారవృక్షములు మరిచిలకటిప్పా ।
నందనవనములే బృందములుగడుపు । లింగమండపమ్ములూ శ్రీరంగమధ్యములూ ।
తామరకొలనులే ద్రాక్షపందిళ్లూ । బాగైనాసర్పతో ఛత్రములుగొన్నీ ।
వనితలుగొలిచేటి విష్ణువినిపించీ । వినోదమైన వేణునాదములుగొన్నీ ।
మూర్తిప్రదాయకుడు యైనరఘుపతికీ । ముఖ్యమైనవి పూలగుత్తులవికొన్నీ ।
కడుసన్నమైనట్టి ఆణిముత్యాలూ । పసుపతోగూర్చితన చపుపతనమునను ।
పంచరత్నమ్ములా పంచవన్నెలను । అంచితంబుగగుచ్చి మించికడమంచీ ।
కోరిశ్రీరాములా చారిత్రమెల్లా । నాకీమణుబడాడ నలుదిక్కులలక్ష్మి ।
ఆయాయివిధములను అనురాగములనూ । గౌరికల్యాణాలు కాంతలటుపాడా ।
దేవాంగనలు దేవదేవునికిసదా । జయమంగళం సదా మంగళంబనిరీ ।
సోమకునిజంపి వేదములుద్ధరించినా । మీనావతార జయమంగళంబనిరీ ।
కుదురుగానిలచి కులగిరియెత్తినట్టి । కూర్మావతార జయమంగళంబనిరీ ।
వసుధకొమ్మెత్తి అసురులమర్థించినా । వరహావతార జయమంగళంబనిరీ ।
స్తంభమునవెడలి హిరణ్యకశిపునిజీరినా । నరసింహావతార జయమంగళంబనిరీ ।
వడుగురూపమున బలినివసుధప్రార్థించినా । వామనావతార జయమంగళంబనిరీ ।
రావణునిగెలిచి శ్రీలక్ష్మిచేకోన్నా । రామావతార జయమంగళంబనిరీ ।
నందుగొని త్రిపులాసతులజేకోన్నా । బుద్ధావతార జయమంగళంబనిరీ ।
గోవులమందలుగాచి యానందుడైయున్నా । నందునితనయునకు నివ్వాళులిచ్చే ।
ధరణిభారమునిలపి దశధేశ్వరులకు । కరుణతోకౌసల్య గర్భనిధికే ।
పరమయోగీంద్రులకు బాధలణచినట్టి । పరమాత్మ శ్రీరామచంద్రులకు ।
జయమంగళం శుభమంగళం । వెలమివిశ్వామిత్ర యాగమ్మునకువచ్చి ।
వెలయంగతాటకిని యమ్మునగూల్చి । బరువైనమారీచు బాధలణచినట్టి ।
పరమాత్మ శ్రీరామచంద్రులకూ ॥ జయ ॥ రాతియైబడియున్న రమణిఅహల్యనుచేసె ।
ఖ్యాతిమీరగనుంచి నయమూతోనూ । ఖ్యాతిగాహరివిల్లు చేతబట్టుకద్రుంచి ।
సీతపెండ్లాడినా శ్రీరాముకూ ॥ జయ ॥ పినతల్లిమాటలకు ప్రియముచేకొనివచ్చి ।
తనపత్నియును తానుతనతమ్ముడూ । వనవాసమునకేగివచ్చి వేడుకలోను ।
మునులరక్షించినా మురహరులకూ ॥ జయ ॥ హరిబాణమూవొడగి వాలిసీలుపవేసె ।
తరువాత కిష్కింధతారగూర్చి । పరమసుగ్రీవులకు పట్టాభిషేకమ్ము ।
ధారబోసినారామ దశరథూలకూ । జయమంగళం శుభమంగళం ।
వారాధిబంధించి వడిలంకపైజొచ్చి । ఘోరరాక్షసబలము క్రొవ్వులణచి ।

చేరిరావణుతలలు చెండాడిద్రుంచినా । సీతగై కొన్నట్టి శ్రీరామునకూ ॥ జయ ॥
లలితవిభీషణునికి లంకపట్టముగట్టి । అమరపుష్పకమెక్కి యతివగూడి ।
దివినుండిదేవతలు దీవించిపొగడగా । వెలగివేడిన రామచంద్రులకునూ ॥ జయ ॥
లంకేతుకోటలను నాడులగ్గలంక । కొంకకను రావణునికొట్టివేసీ ।
దివినుండిపసిడి పువ్వులవానగురియగాను । తిరిగివచ్చిన రామచంద్రులకూ ॥ జయ ॥
మంగళము గైకొని మమ్ము రక్షించి । పాలించుము విపదకొంటు వేలేండ్లూ ।
మంగళముపాడినా మగువలకునెల్లా । కట్టువర్గమ్ములూ కట్నమిచ్చేరూ ।
ముత్యాలురత్నాలు ముప్పిరీగొన్నా । ముట్టినురాళించిరా మురవైరికపుడూ ।
సీతకురామునికి సురాళించిసతులూ । అరుగుదిగినిలచిరా యతివలందారూ ।
అచ్యుతార్పణమనుచు అవశిష్టపుడూ । కట్నాలు కనకపళ్లెరాలవుంచే ।
దేవబ్రాహ్మణులకూ అవశిష్టపుడూ । దానములుయిప్పించె అవశిష్టపుడూ ।
దీవించిరాముని దేవమునులెల్లా । వేదోక్తమార్గ సిద్ధిరస్తునుచువారూ ।
చంద్రుడుశాంతపతి దీవించిరంతా । శ్రీలక్ష్మితోడసే సిద్ధిరస్తనుచు ।
ఎఱ్ఱముత్యాలు పందిటిపట్టుచీర । ఇలసుతకువాశిష్ఠ కట్నమిప్పించె ।
వరుసముత్యాల పందిటిపట్టుచీరా । వాల్మీకులుసీతకూ కట్నమిప్పించే ।
అచ్చముత్యాల పందిటిపట్టుచీరా । అగస్త్యులుసీతకూ కట్నమిప్పించే ।
కంచువబొమ్మంచు పట్టుచీరెనూ । చీరెలూపట్టుచీరెలు పసిడిచీరెలూ ।
నిండువన్నెచంగాయి చీరెలూమంచీ । నీలాంబరపుచీరెలవి మంచినీలూ ।
చీరెలుశాలూలు అయోధ్యవారూ । కట్నాలుతేమరచినట్టి రాజులునూ ।
మాడలాభరణాలు మన్నీలుదొరలు । క్రొత్తముత్యమ్ములే కొన్నిరత్నములు ।
లక్ష్మికినిరామునికి కట్నమిప్పించే । లంకలోగలయట్టి మేలైనరత్నాలు ।
కంకణసూడిగములు కైకేసిసుతుడూ । మైథిలికిచదివింప మహిమతోరామా ।
రామచంద్రుడుతనదేవి హస్తమందుంచే । నమ్మించితనరాజ్య మేలించినట్టి ।
బ్రహ్మతంత్రికిమంచి పతకహారములూ । రామదేవునకు సుగ్రీవమహారాజు ।
ప్రేమతోజదివించి పెట్టెకంఠమునా । మేలైనరత్నాల బంగారుదండా ।
నందజనకుడుజనక నందనకుయిచ్చె । ముత్యాలమూచకమ్మురవైరిసతికీ ।
భూదేవిగొనితెచ్చి ముడిచెముందరనూ । చదివింపరాముడూ తనకరముమెరయా ।
తురుముపైముడిచి నవ్వుచునిట్లుపలికే । జనకజామనకిద్దరకు పెండ్లినేడూ ।
ముత్యాలతలబ్రాలు దండముడిచితిమీ । సీతకుజదివినా కట్నమ్ములన్నీ ।
శాంతపతితా పోగులుంచగాదొణగే । రామునికిచదివినా కట్నమ్ములన్నీ ।

లక్ష్మన్నతా రాసులుంచగాబోణగే । నడుమమాణిక్యమూ నమరించిగుచ్చీ ।
సరమొకటిదెచ్చి సుగ్రీవమహారాజూ । మైధిలికీభవివించె మహిమతోరామా ।
చంద్రుడుతనదేవి చేతికందిచ్చే । హస్తములబట్టుకొని పతిముఖముజూచే ।
ఎవ్వరిమూలాన వృద్ధిపొందితివో । వారికిమ్మనిపలికె వనజనాభూలు ।
నాయాత్మబంధుండ జీవరక్షకుడా । మాయన్న హనుమంత రమ్మనుచుబిలిచే ।
తనచేతకంఠమాల హనుమంతుకేసే । హారమ్ముధరియించి హనుమంతుడపుడూ ।
ఇట్లెనుసభలోన మతివొరలువినగా । వనచరులుజాంబవులు వనరరాక్షసులూ ।
కలలోనురఘుపతిని జూసియెరుగుదుమా । మనభాగ్యమున నైకవరమడిగెగానా ।
అడవిమృగములనేల అవనిపతికిగలిగే । కోతులకడుపెద్ద కొనియాడినట్టి ।
ఖ్యాంతిపడగల యుక్తిప్రభుపులాగలరా । అనియిట్లుహనుమంతు పలుకులువినుచూ ।
చిరునవ్వునవ్విరి శ్రీరాఘవులు । సంజీవిపర్వతంబెత్తిన హస్తములా ।
సుమిత్రవచ్చలా కడియాలుబెట్టె । బంగారుఅందెలుబెట్టె కౌసల్యా ।
కట్నాలుఅందుకుని వాయునందనుడూ । చప్పట్లుజరచుచూ తానాడదొడగే ।
ఆయవసరమ్మునా రఘురాముముఖమూ । ఎట్లుండెఅష్టదిక్కులవారుజూడా ।
నిండుపున్నమచంద్రుడున్న విధమునను । ఉండెనేకౌసల్య నందనునిముఖమూ ।
అట్టియవసరమ్మునా వశిష్ఠమహామునియో । సుమంతుబిలచి యోపనులానతిచ్చే ।
అమర్చినపచ్చపగడపు రాశియొకటీ । రంధ్రములులేని ముత్యపురాశియొకటీ ।
నవరత్నమౌచున్న రాసులనుఅప్పు । అందమైనవివిధ ధాన్యరాసులనూ ।
పాలుపెరుగూన వాసితమ్మునెయ్యి । తేనెకడవలదెచ్చి తేటబడనుంచే ।
లవణరాశికుసమానమైన గోధుంబులా । రాశితిలరాశి జలరాసులందుంచే ।
పన్నెండుధాన్యాల రాసులందుంచే । పొందుమెల్లెలయెడల పోగులనుబోస్రీ ।
ఘనమైనవస్త్రాల రాసులందుంచ్రీ । అంబులూవెన్నున్ను ఆయుధములునూ ।
నెమ్మితోబూజించి నిలిపిరచోటా । పరిమళగంధాలు భమిడిగొప్పెరలా ।
రఘుపతికినెదురుగా నిలిపిరచోటా । రఘుపతినివిజయమ్ము చేయించమనిరీ ।
రఘువంశకోద్ధార రాక్షసాంతకుడా । త్రిభువనేశ్వరుడ దేవేంద్రవర్ణితుడా ।
అభయప్రదాయకా అయోధ్యనాధా । విభీషణశరణమైధిలీమనోహరా ।
సుగ్రీవబాంధవా సురలరక్షకుడా । అగ్రపూజ్య శ్రీహరిమూర్తిరామా ।
ఒకబాణంబున తాటకినిగూలనేసి । కోటిసూర్య ప్రకాశంబైనరామా ।
ఖరదూషణాంతకా కౌసల్యతనయా । అహల్యానిర్బంధనా అహల్యాపావనుడా ।
కబంధునిబాహువులు ఖండించిబుచ్చినా । శబరివిందారగించిన చక్రవర్తి ।

ముఖమందుదీర్ఘాలు రణమందుబ్రహ్మ । మనమరుపదితలలు పదిగూల్చినారామా ।
పాపసంహారుడ పార్వతిదేవిగురుడా । రూపసుందరుడ శ్రీకాంతప్రాణేశా ।
జయభక్తజగదీశ జగమేలుస్వామీ । అగణితగుణగణా రామభూపాలా ।
మునిముఖముచేకొనీ మునులరక్షించీ । మునిమఖంబుగైకొన్న మోహనాకారా ।
మునులుమోహించ యాదవకులమందూ । వుదయించీనట్టి దేవకీనందనుడా ।
ఇక్ష్వాకునందనా పక్షివాహనుడా । లక్ష్మణాగ్రజుడలలనాథవేంచేయుడీ ।
కోదండపండితుడ కోసలేంద్రుడా । స్త్రీలచేకొన్నలల నాథవేంచేయుడీ ।
నందవిజయములోను మందలుగాచున్నా । నందకప్రియ రామచంద్రవేంచేయుడీ ।
క్షీరాబ్ధిమీద శేషాహిపాన్పుననూ । పవ్వళించున్న పరంజ్యోతివేంచేయండీ ।
అనియిట్లుతమగురువు లొప్పనుతియింప । రఘుపతి రత్నసింహాసనంబు దిగెనూ ।
మనోహరుడేతెంచెరి నవ్వుతోను । పసుపుముంచినపట్లు ప్రయత్నమునదెచ్చి ।
రఘుపతికనుగంట దీర్ఘనయసమున । కరమొప్పగాగట్టి కరుణాకరులకు ।
మునిదీవించియా శేసల్లూజల్ల । నడచిరియిపగడల సురదుందుభులుమ్రోయ ।
దేవేంద్రునగరిలో దేవదుందుభులూ । వెయివేగములమ్రోసె వెయ్యివిధములనూ ।
మదహస్తిబోల రఘుతిపాదుదెంచి । నవనిధులమీద తనకరములటుజూచే ।
పరిమళాదులమీద ఫలములామీద । తేనెకడవలమీద తేటబడజాచే ।
వస్త్రాలమీద కరములటుజాచే । పూలరాసులమీద పుడుషోత్తమూడూ ।
హస్తములుజాచి హరియుల్లభంబట్టె । రఘువంశరాజులూ అనేకములుతోల్లీ ।
పట్టముగట్టిరాసులు ముట్టిపత్రూ । ఇట్టిలక్షణమైన రాసులెన్నాడు ।
ముట్టిచూడగలేదు ముట్టెమురవైరీ । అట్టియవసరాన వాశిష్ఠమహాముని యో ।
సుమంతులబిచియో పనులానతిచ్చే । తేరాయతముజేసితే బంపెవేగా ।
రఘునాయకులు ఎక్కారమణితోగూడా । శ్రీరాములెక్కేటి తేరుతాదెచ్చే ।
ఇంద్రనీలమ్ములా తోరణములుగట్రీ । ఇక్ష్వాకుతేరుయుత్తర ద్వారమందూ ।
పచ్చపగడాల తోరణములుగట్టేరు । పరమాత్మతేరు పడమరద్వారమందూ ।
అచ్చముత్యాల తోరణములుగట్టిరి । అచ్యుతులతేరు దక్షిణద్వారమంపూ ।
సువర్ణంపుతోరణములు జూసిగట్టేరు । సూర్యకులతేరు తూరుపుద్వారమందూ ।
తేరులోనవరత్న ఖచితమౌచున్నా । గద్దెపీటమర్చిరా కాకుత్థ్సజులహా ।
రఘుపతికి విజయమ్ముచేయించమనిరీ । జేజేరఘురామ జయరామచంద్రా ।
జయజానకీనాథ నగధరుడరామా । సీతాపతితేరు శీఘ్రానయెక్కూ ।
అనియిట్లుతనగురువు లొప్పనుదుతియింపా । రఘుపతిరత్న సింహాసనముదిగెనూ ।

మనోహరుడు యేతెంచెచిరునవ్వుతోటీ । సర్వంబిందోళసి పన్నినారథమూ ।
నారాయణుండెక్కె రమణితోగూడీ । రఘుపతిరథమెక్కె సుదతితోగూడా ।
కాలిపెండెముగట్టి మోగ్రిసెదుందుభులూ । జోళ్ళనాగస్వరములు బూరగములూ ।
తాళగతిపద్దెన్న మేలమైయొప్పే । చిన్నితాళాలుబట్టి చెలగిమ్రోయగనూ ।
ఏవీధివచ్చెనో మెరుగవదెనన్ని । అరుపై పీఘులవారు ఆయత్తమడిరీ ।
హేమవర్ణమ్మునా ప్రేమచేపట్టి । స్వామిహెచ్చరిక పరాక్రిమలీలలనూ ।
సందడిధ్వనులతో సర్వోక్తిహాడూ । ముందరగొనియాడు మూకలటుగొలువా ।
అవనిజకోడనూ ఆదిదేవుండనూ । ఆణిముత్యాల తోరణాలొప్పమారే ।
ఇందుముఖితోడనే ఇనకులరామూ । ఇంద్రనీలాల తోరణాలొప్పమారే ।
మైథిలితోడనే మన్మథునితండ్రి । మరిమాణిక్యాల తోరణాలుమారే ।
ఇంద్రజిత్తునిజంపి ఇంద్రాదిసురలా । బాధమాన్పిన సౌమిత్రిపాడేరూ ।
అన్నకంచెవ్రతము అధికముగనిలిపినా । పుణ్యమూర్తి భరతదేవునిబాడేరూ ।
మిత్రసంహారుడూ సౌమిత్రితమ్ముడూ । శత్రుఘ్నదేవుణ్ణి చెలగిబాడేరూ ।
పువులవసంతాలు చాలధూపాలూ । చాలకర్పూర హారతులదీపాలూ ।
చెరుకుచేతుల రామచంద్రునికింటింటా । కస్తూరిమొదలైన ఘనపరిమళాలూ ।
సుదతులుతెచ్చినా కానుకలందుకొనుచూ । నాదావినోది శ్రీనారాయణూడూ ।
వేదఘోషలుజదువ విప్రులునువెడలా । సనకసనందనులు సన్నుతులుశాయా ।
జనకనందనకు సమర్పించుమనిరీ । తుంబురులునారదులు గానమ్ముశాయా ।
ఆడెనేనారదుడు పాడెతుంబురుడూ । తేరుపైమరిమంచి తేరుపౌడవులనూ ।
ఆరూఢిగాజేరు ఆవనముగాంచే । ఇంద్రుడుకుబేరుడు ఈశ్వరుడుబ్రహ్మో ।
అందరుతమతమా వాహనములుదిగిరీ । సీతాపతీతేరు శీఘ్రానదిగెనూ ।
దిగెనురాముడు అనుజునికరముబట్టి । సీతచిటికనబట్టి శ్రీరాఘవూలూ ।
ఏతెంచెనుదుట పట్టముప్రజ్వరిల్లా । పట్టముగట్టుకొని ప్రభురాఘవూలూ ।
పార్వతీనాథునికి భక్తితోమ్రొక్కే । అడుగులపైనున్న ఆరామునెత్తి ।
ఆలింగనముజేసి అపుడుదీవించే । పట్టముగట్టుకొని ప్రభురాఘవూలూ ।
వశిష్టమహామునికి వందనముజేసే । అడుగులపైనున్న ఆరామునెత్తి ।
ఆలింగనముజేసి అతడుదీవించె । పట్టముగట్టుకొని ప్రభురాఘవూలూ ।
శాంతపతికిమ్రొక్కె తాభక్తితోనూ । అడుగులపైనున్న ఆరామునెత్తి ।
ఆలింగనముజేసి అతడుదీవించె । పట్టమ్ముగట్టుకొని ప్రభురాఘవూలూ ।
పత్నితోగూడ తమతల్లులకుమ్రొక్కె । అడుగులాపైనున్న సతిపతినియెత్తి ।

ఆలింగనముజేసి వారుదీవించ్రీ । పట్టినముగట్టుకొని ప్రభురాఘవూలూ ।
శాంతకుమ్రొక్కెను అతిభక్తితోను । అడుగులపైనున్న ఆరామునెత్తి ।
దీవించెశాంతమ్మ దీవెనలుపెక్కు । ఘూఘారముమోసి పుత్రులనుగనుమీ ।
శంకలేకారాజ్యము చెయ్యినాతండ్రీ ॥

సీత సమరటి

(కిటతకిట,....,....,)

పట్నముగట్టుకొని ప్రభురాఘవులు । తులాపురుషముతూగె దేవేంద్రరాజా ।
పట్నముగట్టుకొని పత్నితోగూడా । దేవేంద్రుండంత కొలువుగూర్చుండే ।
భోరునావత్తురే భోగాలవారూ । అతిశీఘ్రాన వస్తురాటవారెల్లా ।
కేళినేసుదెంద్రు కిన్నెరాంగనలు । రంభ ఊర్వశులనగ రమణులిద్దారూ ।
అంగనలువనువెంటరా రాజకడకూ । తారలుడుపటములు తమ్ముటమ్ములనూ ।
భోరునాదాలుగ దిక్కులుమ్రోగె । పిల్లంగోవుల గతికిరానె గోవులనూ ।
చిటితాళముల మ్రోతా చింతెముల మ్రోత । చింతెముల మ్రోతకే ఇందుముఖియాడే ।
రంభాదగాజాచి రమణియొక్కర్తె । కనకంపుపళ్లెరము కడువేగదెచ్చె ।
భమిడిపళ్లెము దెచ్చి ప్రయత్నమ్ముతోను । నిండజలములుబోసి నిలిపెనభవనుమా ।
ఎలనాగయాపువులు ఇందీవరములు । సరసిజకమలములు జలమందునుంచె ।
జలములబిందువులు చెదరకుండానూ । కనకంపుదిపళ్లెరము కదలకుండానూ ।
భమిడిపళ్లెరమునడుమ పద్మమ్ముమీదా । పంకజాక్షియాడె రఘుపతిజూడగానూ ।
పిల్లంబరమువేసి సయ్యానాయెగనీ । అందంబమెలగుచూనిటుచెంగుజాచె ।
చిత్రవన్నెలపట్టు కొసెలుబోసీ । జవనించినరవికెలే జవనమ్ముమీదా ।
పసిడిసిరిగజ్జెలు పాదమున మ్రోయా । ముదుపుకడియమ్ములు మోవమలరగను ।
కరముననవరత్న కంకణాలమరా । కరముతదిప్పుతూ గజ్జతోడనాడే ।
రంభకంటెమీరి రాజహంసగమనా । కుసుమగంధాదేనూ కుముదమ్ము మాడి ।
వచ్చినతంత్రములు వనితలనుమూడా । పుష్పంగంధాదినా బొద్దుంటివాకా ।
మహిమలకువెరగందె మగువలనుమాడా । మూతవయూమా యెత్తె త్రిలోక్యపతికీ ।
అలసిరిసతులనుచు అభయమ్ములిచ్చె । కాంతలుచనుదెంద్రు ఘనముతోముతను ।
కంకణాలాచేతుల్లు కలయంగమోడ్చి । కనకస్తంభమ్ములను కాంతలుచేయంద్రూ ।
మగువలకునొప్పేటి మణిహారములనూ । రఘుపతివయచేసె రత్నహారములు ।
పద్మాలుగూయేట్ల పళ్యారగించీ । అలసినాదోరాజు ఆయర్కకులుడు ।
చాలించుకొలువింక శత్రుఘ్నవేగ । భోరునాపీనుగొల్పు భోగాలవార్కి ।
శీఘ్రమునవీడుగొలువు మావారలనూ । అప్పైవసరాన కౌసల్యమహాదేవి ।

జలకమ్ములమర్పించె సర్వేశ్వరులకూ । జలకమ్ములాడువారు జనులుబహుజనులు ।
తల్లివద్దకు వత్రుతమరుహర్షమునా । తడిబట్టలువిడిచి యోపొడిబట్టలుగట్టి ।
తల్లివద్దకువత్తురి తమరుహర్షమునా । కమలాక్షిశిరస్సందుకలసి వెలగగనూ ।
చెంద్రశేఖర్లొత్తురి తమరారగించా । కనకంపుగొడుగులు కలిసిపట్టగనూ ।
బ్రహ్మదేవుడువచ్చె తానారగించా । పట్టముశిరస్సునా ప్రజ్వలించగనూ ।
త్రైలోక్యపతివచ్చె తానారగించా । దొరలుమన్నీలు తన్నుబలసికొలువగనూ ।
జనకరాజేతెంచె తానారగించా । బంధువులుతనవెంట బలసికొలువగనూ ।
నందజనకుడువచ్చె తానారగించా । కోటిఋషులుతన్నుకొలుచు కొనిరాగా ।
వశిష్టుడేతెంచె తానారగించా । కోటిమునులుతన్ను కొలుచుకొనిరాగా ।
ఋష్యశృంగుడేతెంచె తానారగించా । కోటికపినాయకులు తన్నుకొలువగనూ ।
సుగ్రీవుడేతెంచె తానారగించా । అష్టదిక్పాలకులు చుట్టుతనుగొలువా ।
దేవేంద్రుడేతెంచె తానారగించా । రామలక్ష్మణులను నమ్మినాబంటూ ।
హనుమంతుడేతెంచె తానారగించా । శ్రీరామలక్ష్మణులకు నిజభక్తుడైనా ।
విభీషణుడేతెంచె తానారగించా । యెలుగులకుపెద్ద వెలుగులవేది ।
జాంబవంతుడేతెంచె తానారగించా । మానమైనట్టి భోజనశాలయందు ।
మేలైనకనకపీఠములపై నుంద్రూ । నవరత్నఖచితమౌ నడుమపీఠమునా ।
రఘుపతితానొప్ప నగుచుగూర్చుండే । ముత్యాలగద్దెపై మురియుచునంతా ।
సౌమిత్రితనఅన్న సరసకూర్చుండే । ఈశ్వరుడుబ్రహ్మాను యిద్దరూవచ్చి ।
స్వామికియిరుగడల గూర్చుండిరంతా । అల్లుడుఋష్యశృంగుడా మునులతోనూ ।
చల్లనిచంద్రకాంతపు వేదిమీదా । రామలక్ష్మణులదక్షిణ భాగమందూ ।
ఆమునులుకూర్చుంద్రు అతిసంభ్రమమునా । అట్టెవసరాన కౌసల్యామహాదేవీ ।
పళ్లెములమర్పించే పరమహర్షమునా । పళ్లెములఉదకములు భావ్యముగజల్లి ।
భమిడిపళ్లెరాలు ఉంచిరంతటనూ । ఇద్దెనలుబెట్టిరే ఆయవసరమునా ।
కానదివ్వేలబెట్టి శ్రేణిపంక్తులనూ । మేలుగంగాజలము పానీయములుంచి ।
వడ్డించిరయోధ్య వల్లభులపంక్తి । ప్రథమమేవడ్డించె పాయసాన్నములూ ।
సిరిసేవపాయసము సిరిపాయసములు । సజ్జపాయసము మంచిచొక్కమైనట్టి ।
పరిమళబియ్యముల పాయసాన్నములు । రాజన్నములూ మంచిరమణీశాకములు ।
వడ్డించిరయోధ్య వల్లభులపంక్తి । చిక్కుడుకాయను సిరిపొట్లకాయ ।
కాకారకాయతో గారవడియమును । అరటికాయమొదలైన అట్టెకూరలనూ ।
అపరవడ్డింతురూ ఆరాజుపంక్తి । పనసకాయమొదలైన పాకంపుకూర్లా ।

భక్తితోవడ్డింతురా రాజుపంక్తి । తాలింపుకూరలు తపసుగాదెచ్చి ।
చాలవడ్డింతురే సర్వేశ్వర్లపంక్తి । కందానుచేమానూ కాయపెందలమూ ।
కలసివడ్డింతురా కాకుత్థ్సపంక్తి । సెనగపప్పూ పంచి సిరిసెనగపప్పూ ।
పయసపప్పులతోను వసరవడ్డింత్రూ । అచ్చంగకాచినా ఆవునేతూలు ।
కర్పూరరసనతో పరిమళింపగను । తగినవారికీతగిన బంధువులకల్లా ।
కీనుకుడకలనేత్లు చాలవడ్డింత్రూ । శ్రీభరతదేవరా శీఘ్రముగవచ్చీ ।
అపోశనములు వడ్డించే ఆరాజులకునూ । అపోశనములు వడ్డించిన అనుజ్ఞ్నిజూచీ ।
ధీరుడాశ్రీరామ విభుడానతిచ్చే । నీవున్నమాయట్లు వచ్చ్నిబగేండ్లూ ।
ఆరగించవు అన్నపానాదులడిగీ । మేమైనభారద్వాజు లాశ్రమమ్మునను ।
కుడిచితిమిగాని కుతికలుతడపవరెను । వివేకభరతినాపంక్తి గూర్చుండీ ।
భుజియింపుమనిరి యూపురుషోత్తమూలూ । తగినవారికి తగినవరసవడ్డించా ।
శత్రుఘ్నుడున్నాడు జననియున్నాది । అనియిట్లుతమఅన్న ఆనతియ్యగనూ ।
కూర్చుండిభరతుడూ కుడువకడియెత్తే । భమిడిపల్లాతోను పాయసముదెచ్చీ ।
అతివకౌసల్యాను ఆసుమిత్రానూ । పరగగాకైకమ్మ అరసివడ్డించా ।
బంధుకోట్లాతోను తమరారగింత్రూ । ఆరగించెటికపుల వనచరులజూచీ ।
ధీరుడాశ్రీరామ విభుడానతిచ్చే । అరటిపండ్లూతేరె అర్కజేసునికీ ।
నలనాధునికిభక్ష్య భోజనములుతేరే । గుహునిపంక్తికితేరె కూరగాయలనూ ।
బహువిధమ్ములజేసి పంపుశతృఘ్నా । సీతంద్రితలచుకొని మిరియంపుహల్లా ।
మాతోడచవిచూడ నీలుడాయనెనూ । వరుణుడుఉద్యాన వనముపెద్దాక్కో ।
మాకువిందనితెచ్చె పనసపండ్లానూ । ఆతొనలురసములా ఎంతైనతిపా ।
తాజాంబవంతునికి తలములగపోయుడీ । అడవులోకాచినా ఆములగపండ్లా ।
అక్కఋష్యశృంగునకి చాలవడ్డించూ । తేనెతొనలిడ్డెనలు దివ్యాన్నములనూ ।
దేవబ్రహ్మణుల పంక్తికితేరవడ్డించు । మండిగలుమరిపెక్కు పిండివంటలనూ ।
మామజనకులపంక్తి మారువడ్డించు । పచ్చకర్పూరపుగురులే పాయసాన్నములూ ।
బ్రహ్మదేవరపంక్తి పరగవడ్డించూ । శ్రీరామదేవర శివునిదిక్కుజూచీ ।
కప్పెరబెట్టామనిరి కరుణాకరులకూ । కప్పెరబెట్టాపూకు తప్పేమిలేదూ ।
వినీవిద్యనిగిడింది విశ్వమంతానూ । సదాశివునికి చట్టిమోచెమ్మూ ।
పరగునాదేబంపు జానకిమరదీ । దశకంఠుమర్దించే తమ్మూబలీరూ ।
దప్పిగొనియున్నారు భరతుడావినుమీ । క్షీరకలశమ్ములే శీఘ్రముగదెచ్చి ।
శిరస్సునపొయ్యవలె శ్రీరాఘవులకూ । వారికివారికికడు సంభ్రమైనా ।

ప్రియములుజెప్పుచూ ఘనులురాఘవులూ । శ్రీరాఘవేశ్వర్లు హనుమంతుజూచి ।
నయనసంజ్ఞలఅతణ్ణి చేరంగబిలచే । శ్రీహస్తమునహానుమ చెయ్యెప్పబట్టి ।
శ్రీరాఘవేశ్వరులు ఆనతిస్తూరు । ధీరుడవునిర్మలా చారుడవునీవూ ।
ధీరుడవుఅతి గంభీరుడవునీవూ । పుత్రిడవుపుణ్య చారిత్రుడవునీవూ ।
మిత్రుడవునీవు సౌమిత్రికన్నానూ । ఈసేతుగట్టుటా ఆలంకగనుటా ।
ఆరావణునిజంపనా సీతదేనూ । ఈతల్లులితిమ్మ్రలీ బంధుజనులూ ।
ఈమంత్రిగణముతో నీరాజ్యమేలా । అక్షయకులనామ మన్నినివీవూ ।
నీకతమ్మ్రనగలిగె నిఖిలగుణశౌర్యా । మెడబలిమితలప కొమ్ముల‌వాడిగాక ।
సీతేశ్వరమాకు యెక్కుడిదిబలిమి । మీరుకలుగగ మాకుసకల కార్యములూ ।
అన్నినిసాధ్యమూ అయ్యెరఘురామా । లేళ్ళఅడవిపులి లేళ్ళనుగాక ।
కోళ్ళనుబెంతురా కోసలేంద్రుడా । మాభాగ్యమునకైక వరమడిగెగానీ ।
అడవిమృగములయేలు అవనిపతిగలడా । కోతూలపనిపెద్ద కొనియాడునట్టి ।
భ్రాంతిబడ్డాయట్టి ప్రభుపులుంగలరా । ఉత్తమవంశజులు క్షత్రియులుమీరు ।
పొత్తుకుడనామాకు ఉత్తముడతగమూ । పూర్ణాధిమీరొక్క కడిపుచ్చుకోగా ।
కుడిచెదననిన హరికుడువకడియెత్తె । కడిచేసిఆవాయు తనయునికినిచ్చి ।
ఉత్సవమ్మునమేను ఉప్పొంగెరాజూ । ఆపళ్లెమెత్తుకొని హనుమపైకెగసె ।
పారణకివకమైతుకు పవనజుడుదాచే । అవిసిచెట్టూమీదకూర్చుండిహనుమా ।
జమ్మిచెట్టూమీద కాళ్ళుజాచుకొనీ । అంతారగించెనేతాను హనుమన్నా ।
క్రిమ్మరమరిభమిడి పళ్ళెముదెచ్చి । పంచపదార్థములు పరగవడ్డింత్రూ ।
అల్లమ్ముమొదలైన అరవైపచ్చళ్లూ । అమరవడ్డింతురిరా అచ్యుతులపంక్తి ।
చల్లరసము మొదలయినరసావళ్ళూ । వడ్డించిరిఆయోధ్య వల్లభులపంక్తి ।
వడియగట్టిన హేమపాలుపెరుగులనూ । వానించినమజ్జిగలు వనితలొడ్డింత్రూ ।
గోష్టములబట్టేరు గరియలఉదకములూ । పణతులందియ్యగా హస్తములుగడిగ్రి ।
ఉష్ణోదకముదెచ్చి సర్వేశ్వరులకూ । శ్రీలక్ష్మిసహితముగ చేతులకుబోస్రి ।
పొలుపైనపూల చప్పరములోపలికి । మలయుచుమలయ మారుతమువీచా ।
జనపతిభోజన సమయమ్ముగడచినావెనుకా । కనకసింహాసనము గద్దెకొలువుండే ।
విభీషణుడూపెక్కు వీడెములుదెచ్చి । శ్రీరాఘవేశ్వర్ల చేతికందించె ।
వీడెమందుకుని వినయమ్ముతోనూ । వరుసతోదయచేసె వాలిమర్దనులూ ।
పడమరఝూము పొద్దున్నరాజుపంక్తి । కుడిచిలేచెంగిళ్ళు కలయువార్తూరూ ।
పార్వతికిసరస్వతికి భావజునిసతికి । కుంభసంభవుసతికి అరుంధతికిమొదలూ ।

ఋషిపత్నులకు దేవకన్యలకునెల్లా । రతిమొదలైన దేవాంగనలకెల్లా ।
చంద్రిరోహిణీ మార్తాండునియుషకూ । యిందుముఖులకు కనకమందిరములోనూ ।
భూదేవిమొదలైన పుణ్యాంగనలకూ । కౌసల్యబెట్టించె కనకపీఠములు ।
శాంతనురత్నపీఠము నందునుంచి । సీతగూర్చుండె ముత్యాలగద్దియనూ ।
మాళవికీఊర్మిళా మగువళతకీర్తి । సీతపంక్తికివత్తురి శాంతతోగూడ ।
తల్లులుచుట్టాలు తగినబంధువులు । సీతకీశాంతకిరుగడల కూర్చుంద్రూ ।
జనకసుతచెల్లెళ్ళు కనకపీఠములా । జనకసుతనుకలసి సంభ్రమునగూర్చుంద్రూ ।
అట్టిపసరాన కౌసల్యామహాదేవి । పళ్లెరాలమర్పించే పరమహర్షమునా ।
పళ్లెరాలఉదకమ్ములు పారంగజల్లి । భమిడిపళ్లెరాలు వుంచిరంతటనూ ।
ఇట్టినిలుబెట్టిరే ఆయవసరమునా । కొనదివ్వెలుబెట్రీ శ్రీణిపంక్తులనూ ।
గంగాజలాలు బంగారుచెంబులను । రంగుగాబెట్టించె అంగనలసరసా ।
ప్రథమమేబెట్టించె పాయసాన్నములా । శిరిసేవపాయసము శిరిపాయసములూ ।
సజ్జపాయసము మంచిచొక్కమయినట్టి । పరిమళబియ్యముల పాయసాన్నములూ ।
రాజాన్నములు మంచిరపణిశాకములు । వడ్డించెకౌసల్య వైదేహిపంక్తి ।
చిక్కుడికాయాను సిరిపొట్లకాయా । కాకారికాయతో గారవడియములూ ।
అరటికాయమొదలైన అట్టెకూరలనూ । అమరవడ్డింతురూ ఆదేవిపంక్తి ।
పనసకాయమొదలైన పాకంపుకూర్లూ । భక్తితోవడ్డింత్రు వైదేహిపంక్తి ।
తాలింపుకూరలు తరుచుగాదెచ్చి । చాలవడ్డింతురా శ్రీదేవిపంక్తి ।
కందానుచేమాను కాయపెండలమూ । కలసివడ్డింతురా కమలాక్షిపంక్తి ।
అప్పడమ్ములు వడియమ్ములూమంచి । ఒప్పైనయొరుగులాతో సూరుబిండీ ।
పాలతిమ్మనమ్ములే బూరగుమ్మళ్ళూ । పాలింబ్లుగదల వడ్డింతురంగనలూ ।
రాజాన్నములుకనక ఖండములతోనూ । తనచేతికందిచ్చే తరుణికౌసల్య ।
సుమిత్రమొదలైన సుదతులతోనూ । వడ్డించెకౌసల్య వైదేహిపంక్తి ।
చిటిచిట్టికన్యలా చెలగివైదేహీ । పంక్తివడ్డింతురా పద్మముఖులెల్లా ।
అప్పమైగాచినా ఆవునేతూలు । కర్పూరరసనతో పరిమళింపగను ।
తగినవారికితగిన బంధువులకెల్లా । కీలుకుడకలనేత్లు చాలవడ్డింత్రూ ।
అనిజెప్పియొకరొకరి యుపచారములనూ । కౌసల్యజెప్పి కళ్లెత్తమనిబలికె ।
అనియిట్లుకౌసల్యా అనతిప్పగనూ । కలిపిపాయసము నేత్లుకుడవకళ్లెత్రి ।
మారురాజాన్నములు మీగడాపెరుగూ । ఊరగాయలుచల్ల యుప్పువడ్డింత్రూ ।
పురములోగలయట్టి భామినులుజూచీ । సంతోషమునవారు యుప్పొంగిరంతా ।

అనుకొనుచునొకరొకరి యుపచారములనూ । సీతతల్లినిజూచి శాంతయిట్లనెనూ ।
ఉత్తరోవినవే మాఅమ్మఉపచారం । శాయనేరదుపలసినా పదార్థములూ ।
అడిగివడ్డించుకొమ్మనెను తాశాంతా । అనిశాంతబలుకగా వినిసీతతల్లి ।
వినయముగకౌసల్య వినగనిట్లనెనూ । దశరథులులేని వెలితియొక్కటేగానీ ।
ఉన్నవెలుతులులేవు యువిదరోమనకూ । శచీదేవీసరస్వతీ రతిదేవినిన్న ।
మతినున్నఅరంధతీ ఋషులభార్యలను । రాముపట్నము నిమిత్యార్థభావమునా ।
చూడగలిగెను సుదతులారమిమ్మనెను । అనిశాంతబలుకగా వినివివేకైనా ।
గిరిజయిట్లనేను మునినాథుభార్యకును । మీకలమ్మన ఋష్యశృంగుడేతెంచే ।
రాముడుదయించె రావణుడుచావగను । దేవకన్యల చెరలుదేవి ఆసీతా ।
తామాన్విఅయోధ్య పురముకేరాగా । సృష్టిసుతతోకూడ చెలరేగినేడూ ।
పట్టముగట్టగా భరతాగ్రజులకూ । ఎన్నెన్నినిమిత్త భావములకేశాంతా ।
కనులారమిముచూడ కలిగెనేడనెను । అనుచునయొకరొకరి యుపచారములనూ ।
మొలకనవ్వులశాంత పలకెఊర్మిళనూ । నిద్రబోయి పధ్నాలుగేళ్ళుఅయోధ్యలో ।
భుజియించకున్నట్టి భూమీశుపత్ని । చాలనుపాయసము మేతైనపిండి ।
వంటలుగలవంట వొంటరాసులను । సంతుష్టిగాకుడిచి సరయునదినీళ్ళు ।
వాంఛతోతాగవే వచ్చెలక్ష్మణుడూ । నిర్విచారము నిద్రలేదుయీరాత్రి ।
సరసమాడావలెను సౌమిత్రితోను । అనిశాంతపలుకగ నవ్వుతువూర్మిళయూ ।
ఊరకున్నంతలో జనకసుతబలికే । సతులరూపెరుగని ఋషీతల్పమందూ ।
ఋష్యశృంగుడు అన్నమీభ్రమంబడెనూ । ముగ్ధరాలవుచున్న ముగ్ధవోవదినే ।
బుద్ధినీవెనుకసుమ్మ పణతూలకెల్లా । మీరుపెద్దలు మీకుప్రతియుత్తరములూ ।
ఇచ్చేటివారు యెంతటివారుగలరూ । వదినెగారట మీరుమరదళ్ళతోనూ ।
నవ్వేటిభాగ్యమెంతటి వారికిగలదూ । మీవంటివదినగార్లూ గలగభమిడి ।
పువులపూజిస్తిమో పురుషోత్తములనూ । శాంతసుమన్నించి సీతవేడుకలా ।
శతకీర్తిచెయిబట్టి అతివతాలేచే । ఆరగించిలేచినా అతివలకునెల్లా ।
కరములకుదకముల కడుగంగబోత్రూ । కరములుగడుగుకొని కాంతలందారూ ।
భవనములోనికిని పణతులేతెంచ్రీ । చిట్టిచాపలురత్న కంబళ్ళపరచీ ।
సుదతులనుగూర్చుండుమనెను తాశాంతా । సురపుష్పములు శాంతసుదతులకునెల్లా ।
కురములాతురిమెనే తోయజాగంధీ । కస్తూరికలువుకుని కాంతయూర్మిళయూ ।
చుక్కబొట్టులనిడును సుదతులకునెల్లా । పరిమళగంధములు భరతులదేవ్వి ।
ఉరమెల్లలలదెనూ యువిదలకెల్లా । ఘనమైనకాంతి చేమెరుగుగిన్నెలలో ।

రక్షసూనణచి నారమణివినీవే । జలనిధికడచియో నదివెంటవచ్చి ।
మిధిలాపురము నందు మేదినీలోను । ఉన్నజనకుడుయజ్ఞ మూకొరకుచాలా ।
శోధించనాగేటసాగె మందసమూ । నిధిగంటినని॰జనకరాజువినివచ్చి ।
మందసముదెప్పించి మరిదీసిజూచె । లక్ష్మికళగలచుట్టి లక్ష్మినినుగాంచి ।
ఉత్సవమ్మునమేను యుప్పొంగిరాజూ । చంద్రునిజూచి జలనిధిపొంగినట్లూ ।
ఆనందభాష్పములు అందందుసరిసే । జనకుడుజన్మాంత్రమున జేసినట్టి ।
తపసునకుమెచ్చి వరమీవచ్చినట్టు । విప్రముఖ్యులైనట్టి బ్రాహ్మణులబిలచి ।
జనకుడిట్లనెను తనసరిదొరలువినగా । ఘోరఘలు పుత్రకామేష్టందుసుతులా ।
పడయుడకంటెతన బలమధికమనెనూ । సర్వలక్షణములను సంపూర్ణరాలూ ।
సర్వేశ్వరీరూపమున యుపకరించె । నీకులపావనీ నీరజనేత్రి ।
లోకములురక్షింప శ్రీకాంతబుట్టె । తనయమాత్రమేగాదు వినుజనకరాజా ।
కులముద్దరించేటి కూతురీదేవి । ఈదేవిపుట్టినా యామహూర్తమునా ।
ఇకనొక్కతనయ ఉద్భవించగాగలదూ । మెచ్చినమనస్సునాబండారముననూ ।
అచ్చుగావడిసి పుత్రికగన్ననాడూ । తప్పకనాకిమ్ము ధారుణీశ్వరుడా ।
దప్పదుమాపలుకులు తత్త్వార్థమనిరీ । ముహూర్తముజెప్పిన జోతిష్కులకునెల్లా ।
కన్నుమడియగట్టు వర్గమ్ములిచ్చే । దేహియనువచనములు పాహియనిపించి ।
ధనధాన్యదానములు లాజేసెరాజు । కోటివేలైనబంగారు పళ్ళేములా ।
సువర్ణములుదెప్పించి శోభితముగానూ । గంధకస్తూరికర్పూర వీడెములనూ ।
పుత్రినిగని పుత్రోత్సవముబెట్టె । జాతకర్మమ్ము నామకర్మమ్ములానూ ।
నాతినీకుజేసినామమ్మునిడిరీ । విదేహరాజుకీ వుదయిస్తివానీ ।
వైదేహివ్యవహార నామమ్మునిడిరీ । సీతళములోనీవు జన్మిస్తివానీ ।
సీతాంగననిపేరు చెలియసేకిడిరీ । జానకిజనక మహారాజింటపెరగగా ।
జానకియనిజన్మ నామమ్మునిడిరీ । శ్రీరామపట్టంపు దేవివీగానా ।
శ్రీలక్ష్మియనిపేరు చెలియసెకెడిరీ । ప్రఖ్యాతినామములు వెలసిల్లగానూ ।
చక్రధరులకు ప్రాణనాయకివినీవే । కలహంసగతినడల మెలనాగనీవూ ।
చెలికత్తెలూనీవు చెలిగియాడగను । తొలకరిమెరపు తళుకునామెరసినట్లూ ।
కొలువులోనున్న జనకుడునిన్నుజూచి । అల్లంతనినుజూచి జనకమహారాజు ।
తల్లిరమ్మనికరములనుచూచి పిలచే । రమ్మిముద్దులగుమ్మ రమ్మమాయమ్మా ।
రావమ్మజానకీ రాజ్యరత్నామా । తొలకరిమెరుపరా తోయజాగంధి ।
కమలదళనేత్రిరా కలహంసగమనా । వెలలేనిసొపాణి ముత్యామారావె ।

ఇందుముఖిరావమ్మ కుందనపుబొమ్మా । కామునిరతికన్నకడు రూపవతివి ।
బాలలబోలు సౌభాగ్యవతిరావే । స్వారమున అలరుకోవెలరావెతల్లి ।
చదువులశారదా విగ్రహమారావే । దారిద్ర్యమునపసికి తరుణినినుగోరీ ।
కొలిచినవారికొంగుల పసిడిరావే । పెదజల్లుకాంతలా విజయజయలక్ష్మి ।
మలయమైదుపరావె వల్లిసిరిగింధీ । ఒప్పులకుప్పరా కర్పూరగంధీ ।
ఒప్పులేనట్టి ముత్తయిదురావమ్మా । చందలగంధిరా సాఘుశృంగారీ ।
వాడనిపారిజాతపు బంతిరావే । షోడశకళలుగల సుందరీరావే ।
పుష్పమాలికదావె పొన్నశిరిగంధీ । సుప్రదీపమరావె సుదతివైదేహీ ।
మురిపెంపునీమోము ముద్దుదీరగనూ । చెలకుపెరిగిన కలలజహ్నావిరాశి ।
వార్నిధిపలెతోణకకుండేటితల్లి । వనదేవతారావె వరలక్ష్మిరావే ।
భూమిపైదేవతా శ్రీలక్ష్మిరావే । కమలదళనేత్రి రాసురకల్పవల్లీ ।
చుట్టాలసురభిరా కుంజరమైనలక్ష్మి । మదగజగమన రామముగన్నతల్లి ।
చవారాలరావె చక్కనివేగుచుక్కా । గజరాజవరదులా కౌగిటనున్నా ।
మకరాదిసేనలా నాతిరావమ్మా । సోమకునిసాధించి శృతులుద్ధరించీ ।
మీనావతారులా మానినీరావే । ధరకుకుదురై కూర్మము బరువెల్లమోసినా ।
కూర్మావతారులా గొంతిరావమ్మా । వడివేగిరముబోయి వసుధకొమ్మెత్తినా ।
వరహావతారులా పంతిరావమ్మా । కలడన్నప్రహ్లాదుడు కంభమునవెడలినా ।
నరసింహావతారులా నాతిరావమ్మా । బలినిమూడడుగులు పాదమునమట్టినా ।
వామనావతారులా వనితరావమ్మా । క్షత్రియులనణచియో రణమందుపరశు ।
రామావతారులా నాతిరావమ్మా । రాక్షసులనణచియో లక్ష్మిచేకొన్నా ।
రామావతారులా రమణిరావమ్మా । గోవర్ధనమువెల్ల గొడుగాబట్టినా ।
కృష్ణావతారులా లక్ష్మిరావమ్మా । పురసతులయిరువుల పుచ్చిపురిగొన్నా ।
బుద్ధావతారులా పొలతిరావమ్మా । కలియందుదుష్టులను కలయపురిగొన్నా ।
కలికావతారులా కలికిరావమ్మా । ప్రథమనామమ్ములా శ్రీదేవిరావె ।
విదియనామమ్ములా శ్రీలక్ష్మిరావే । తదియనామమ్ములా అమృతోద్భవీరావె ।
చతుర్థమునసర్వ సుందరిరావె । పంచమమ్మునవిష్ణు పత్నిరావమ్మా ।
షష్టినామమ్ములా వైష్ణవీరావె । సప్తమమ్మున వరారోహరావమ్మా ।
అష్టమీనామముల హరివల్లభిరావె । నవమినామము శారదమనిపుత్రిరావె ।
దశమినామముల దేవదేవకీరావె । ఏకాదశినామముల శ్రీలక్ష్మిరావె ।
ద్వాదశరిమున త్రిపురసుందరిరావె । దశావతారమ్ముల ద్వాదశనామములా ।

అమరంగకెంపులా అక్షతలుకలపి । అర్ధచంద్రునిబోలి అంగనలనుదుటా ।
ముద్దుళతకీర్తిదెను ముదముతోనపుడూ । సౌమిత్రితల్లి తాసంభ్రమమ్మునను ।
కర్పూరపీడెములను కాంతలకునిచ్చే । తగినవారికితగినట్టు కట్నములూ ।
కౌసల్యదెప్పించి కట్నమిప్పించె । సీతయునుశాంతయును శుభసంభ్రమముల ।
సుఖగోష్ఠిచేయుచూ సుఖమునందుండ్రీ । శోభనముసంపదలు శుభకరములాయే ।
విఘ్నములుగాకుండ విఘ్నేశ్వరుడా । నీకునమస్కారము జేసేముదేవా ।
ప్రస్తుతింపుదుదేవ విస్తారముగనూ । స్తోత్రములుచాలగా జేసేముదేవా ।
మూడిదహరిరామచంద్రునిసతికీ । సురటికానుకదెచ్చే సురరాజుదేవీ ।
నవరత్నములు మొదటనదుమబంధింద్రీ । ప్రభగల్గుముత్యాలు యిరుగడలజేర్చె ।
పగడంపుకానుకే పచ్చలంకించి । జగదీప్యమానముగ కుందమునచెక్కె ।
దేవకుసుమంబులను బాగుగానల్లి । ఆపంచిసురటి సోమునికళబోలు ।
ఇంద్రునిసతి రామచంద్రునిసతికీ । అందముగకానుకా నమరంగదెచ్చె ।
అమరాంగనలుతాము అంజనీచేరా । అమరేంద్రులసతి పలికెఅచ్యుతులసతిని ।
వేదములుచదువగా విప్రవాక్యమునా । ఆదినుదయించినా అవనిజవునీవే ।
ఆదికిన్నరివైన వేదవతికాన్యా । వేదగోచరవీర రాఘవులరాణీ ।
తంత్రిసంకల్పము తగసిద్ధిజేసి , పుండరీకాక్షులను పురుషుగాకోరి ।
ఉగ్రమునరావణుని యుక్కణచవలసి । నెపమణచవలసి చపలాక్షిక్రోధమునా ,
భూమియాకాశంబు కూడిన్నచోటా । నీమముగతపమున్న భామవునీవే ।
ఆరాక్షసుడుకేరి అసురమార్గమున । తాబోకకాలసర్పము చెనణగినట్టూ ।
తపమువిఘ్నముచెయ్య దానవునికులము । నెపమణచవలసి చపలాక్షిక్రోధమునా ।
పంకజంబున బుట్టిలంకకేతెంచి । కొంకకసీతలలు కొందునికననుచూ ।
నీలంకకేతెంచి నీవనమునందు , చరనుండినిను చెరతువదరకికననుచూ ।
పంక్తికంతుడనిన్ను చంపింతుననుచూ । పంతమాడినయట్టి పణతివినీవే ।
ఆరాక్షసుడుపాపి యానిశాచరుడూ । సోకినదేహమ్ముతోనుండననుచూ ।
నేత్రమునఅగ్నిహోత్రములు పుట్టించి ఆతపోదేహమాహుతి జేసివిడిచి ।
పద్మకొలనుకువచ్చి పద్మమ్మునందూ । ఉద్భవించినట్టియువిదవునీవే ।
ఆతామరలుపంక్తి కంఠుండుగోపి । ఇందీవరములు దెచ్చియింతులకునిచ్చే ।
మరివక్కనాడు తామరపువ్వులసజ్జా । ఇరువదిచేతులకు బరువాయెనెత్త ।
ఇంతిపువ్వులసజ్జ అతిభారమైన । చింతింపుచూవచ్చె పంక్తికంఠుండూ ।
బరువాయెయీపువులు పణతిరోవినవే । వివరించివెదకివెలదులు ముదువుకనెనూ ।

పతిపలుకగాథమిడి సజ్జలోపువులూ । వివరించిచూడ ఒకకమలమ్మునందూ ।
లక్ష్మికళగలయట్టి లక్ష్మినినుగాంచి । విస్మయముపడి రాక్షసేశ్వర్ల దేవీ ।
సీతకమలములోబుట్టి శ్రీలక్ష్మితాను । ఏతెంచెమనలంక కేమికారణమో।
లంకకుమనకున్ను రాక్షసేశ్వరుడా । మంచిదాతెలసినా కెరిగించుమనెను ।
మంచిదై తేకననీ పెంచసీపుత్రీ । ఎంతవారికికలదు యీపృధివియందు ।
అనిసతిపలుకగా వినిరాక్షసుడూ । విప్రులాబిలిచి వినయమ్ముతోనూ ।
ఆసనమ్ములుబెట్టె భూసురులకెల్లా । విప్రులకుకర్పూర వీడెమ్ములిచ్చి ।
విప్రులకురాక్షసుడు విన్నపముజేసె । ఆశ్చర్యమిదియొకటి చూస్తిరాయనెను ।
శరణుశంకరునీ యాధరుడివెలపలనూ । ఎన్నగలకొలనులో నున్నతామరలూ ।
ఆపువులు నవలక్షకోటినేగోసి । శ్రీకంఠునిపూజింతు దినదినమ్మనను ।
హరిదినముతప్పకుండ హరునిపూజించీ । ఆప్రసాదముదెచ్చి యింతులకునిత్తూ ।
ఆప్రసాదమునేడు చేతులకుబరువై । ఉండగాజూచియు విదలముకువమంటీ ।
మండోదరాపువులు మరిపెదకిజూచీ । ఇందీవరములోను ఇంతిపొడగాంచె ।
కన్యపుట్టినవేళ కడుమంచిదైతే । సువర్ణవృష్టిమేకు కురిపింతుననెను ।
అనిరాక్షసుడుబలుక వినివిప్రపరులూ । తమలోనెతెలసి తలలూనుయిట్లనిరీ ।
లంకేశమీరడుగ బొంకంగరాదు । లంకకుత్పాతముగ రమణిబుట్టిందీ ।
సీతబుట్టినలంక చెడురాక్షసేశా । కాంతనీలంకలో గడియుండరాదు ।
రావణుడుచెడులంక తావిభీషణుడూ । ఏమికారణముగా నింతిపుట్టిందీ ।
పెరిగేటిఆల్ల మందసమునూదెచ్చి । కండువెలడములు పొందైనవెలిపట్టూ ।
మందసములోపలను మగువకునుపరచీ । దివ్యాంబరముదెచ్చి దేవికినిగట్టి ।
పరిమళగంధములు బాలకూనలమీ । లక్ష్మికళగలయట్టి లక్ష్మిదేవతకూ ।
ముత్యాలతొడుసులూ ముదముతోదొడగి । దేవకుసుమములనే దేవిపూజించీ ।
కుసుమగంధిని మందాసములోననుంచి । ఫలములుకొనితెచ్చి నైవేద్యమిచ్చి ।
చెలికాళ్ళదన్నుమని సాష్టాంగమొరిగి । మందసమ్మునకు కవాటములు బంధించి ।
చంద్రసోదరిని జలనిధిగడువుమనెను । ఇన్నిన్నిచెప్పంపినా యీదేవితాను ।
సంతుష్టిపొందుటకు సామాన్యమనిరీ । విప్రులున్నూ ఇట్లువేడ్కతోజెప్పా ।
రాక్షసుడువెరచి కడుభయార్తుడాయె । కాలమృత్యువుకళ్ళ కనపడినటులు ।
మరణకంపముబుట్టి మరివణకదొడగే । వెరచిరాక్షస చక్రవర్తినిముషమునా ।
తనలోనదెలసి ధైర్యముదెచ్చుకొనెను । మత్తుడుతనపూర్వ వృత్తాంతమంతా ।
మరచియున్నాడు మదాంధగర్వమునా । విప్రులూజెప్పినా విధమెల్లజేసి ।

వసుధసుతనినుగొలచు వారలకునెల్లా । బాసిపోవుపాపములు పొందుపుణ్యములూ ।
పరిమలముతోడనే ప్రభువుదీపింపా । మలయుచుమొలక రామముగన్నతల్లి ।
వేవాంగిరేఖరా నాదాపినోటి । వేదాంతవేద్యులా జెలదిరావమ్మా ।
పుత్తడిబొమ్మరా భూభారమంతా । నెట్టుకొనిపాపబుట్టి నణతిరావె ।
మాకులంబునబుట్టి దేవాలయమునా । తిరముగసిరులనెత్తిన వణతిరావె ।
కౌసల్యానందనులకు కంఠమాలిచ్చి । కాకుత్థ్సగోరినా కమలాక్షిరావే ।
వారిజానాభూలా వక్షస్థలమునూ । బాయకున్నట్టి జీవరత్నమారావే ।
అనియిట్లుతమతండ్రి అంకించిబిలువా । వినిజానకేతెంచె విభవమ్ముతోనూ ।
అభయమునతొడిగినా ఆభరణమ్ములూ । రవళిజేయుచుపెద్ద రాజసమ్మునను ।
రాచిలుకరాజుచేతికి వాలినట్టు । ఓజతోతమతండ్రీ యొద్దనిలుచుండే ।
కూతురునిమెత్తుకూ జనకమహారాజూ । తొడలపైబెట్టుకుని అఘ్రాణించెశిరసూ ।
బ్రహ్మగన్నట్టి పరబ్రహ్మమహగానీ । తల్లినిన్నియ్యనని ఆజనకరాజూ ।
స్వయంవరముచాటించె సప్తద్వీపపతులా । భూపతులరాబంపు పుడమిపాలకుడూ ।
ధనువుశృంగారించి పుడమిపాలకుడూ । ఉంచిజనకుడుపలికె నుర్విపాలకుడూ ।
విల్లుముత్తునకలగ విరచెడిదిచూడుడీ । విభవమ్ముతోనెక్కు పెట్టెడిదిచూడూ ।
వీరరసమునవారి బిదియించిధనువూ । చనగానుదాని ఘోషణిజేయుచుండ్రె ।
అనిజనకుడాడగాచిరుత మహారాజులూ । ధనువుకడకేతెంచి తమరూరకుండ్రు ।
తమబాహుబలిమిగల సప్తద్వీపపతులూ । భూపతులువిల్లెత్త నోపలేరైరి ।
అవనీవళాలుగల అవనీధరూలూ । నివ్వెరగులై వడివెర చూరుకుండ్రు ।
జనకుడువిచారించి చేసినప్రతిజ్ఞా । భంగమ్ములాయే యీరంగమ్ముకొరకూ ।
తనయెకోరినయట్టి వరునునికిపెళ్ళి । చేయకప్రతిజ్ఞచేసినే వెఱ్ఱినైతీ ।
యేమిసేయుదుననుచు ఆజనకరాజు । చిన్నబోయికొలువులో చింతింపుచుండే ।
కాకపక్షములతో కడుముద్దులొలుకా । శ్రీపతిశ్రీరాఘవేశ్వర్లువత్తు ।
తాటకినివధియించి కౌశికునిక్రతువు । కాచుద్ధరించి యాకారడవిలోనూ ।
అహల్యశాపముబాపి ఆక్షణమేశివునీ । విల్లుముత్తునకలగవిరచె నిమిషమున ।
జనకులకుసంతోష చిత్తమొనరించి । జనవల్లభులునిను తోడుకొనిరాగా ।
ఎదిరించిపరశురాముడు పుణ్యలోకా , లోకమునకుచనకుండ బాణమునువేసే ।
అవనిజనినుగూడి అయోధ్యలోను । క్రీడజేయుచురాక్షసారి సుఖముండే ।
దశరథులురాముకభిషేకమ్ముజేయు । అసురబాధలకోడి అమరులందాను ।
విఘ్నముశాయమని విఘ్నేశ్వరునిప్రార్థించే । మందరకైకమరచిన వరముదెలుపా ।

కానలకునేతెంచి దానవులనెల్లా । పూనిజంపించినా మానినివినేవే ।
క్షీరవారిధికన్య భూరమణతనయా । పేరుగలజనకులా పెద్దాడపడుచా ।
చిలకపలుకుల చెలియతిలకమాభూమి । తపనకులవర్ధనుల సతిపుణ్యవతివే ।
క్షీరాబ్ధిశయనులా చెలియమాకెల్లా । అభయదానమిచ్చినా అమ్మపూసివే ।
చెరనుండిమాచెరలు విడిపించినట్టి । కాంతనీఋణమంత తీర్చుకోగలమే ।
మాచెరలువిడిపించి మమ్మురక్షిస్త్రివీ । అలుపుతీరగసురటి అవధరించవెను ।
సురటందుకొని సీతసురరాజుసతికీ । వెలయంగకర్పూర వీచెమిప్పించే ।
తనకిచ్చినాసురటి ధారుణీతనయా । శాంతకువిసరమని శతకీర్తికిచ్చే ।
శాంతకుసీతకు శతకీర్తిసురటి । ప్రీతివిసరగచేతి భూషణాలరయ ।
మాశవీసీతపాదార విందములు । మరివత్తగా ఊర్మిళాకు మణచివ్వా ।
ప్రమధగణములసతులు పార్వతినిగొలువా । తామరాకుమణచి యగవెయివన్నెవిసరా ।
కొలువిచ్చేటీసుతులు కొలిచేటిసతులు । సరసమాడేటిసతులు సౌభాగ్యవతులు ।
సరిసమానపుగానుసతులు తనుగొలువా । వెలిగినట్లుండెమైథిలీ కొలువులోనూ ।
క్షీరకన్యకచుట్టు వారిఫీనతుమా । కోరికెందామరలు తీర్చినట్లుండూ ।
తగుతామరలుకొన్ని వికసించినట్లు । తగినపుష్పాలచే తావిగొన్నట్లు ।
అల్లుకొనితామరలు నల్లకలువలును । అల్లిబిల్లయిపూసి వెల్లిగొన్నట్లు ।
కొలనులలోను కలహంసలున్నట్టు । కనకమేడలలోను కాంతలందారు ।
ఆభరణములకాంతీ అతివలకాంతి । శోభిల్లుభువనేశ్వరములలోకాంతీ ।
పణతులాకాంతి యాభరణములకాంతీ । కనకమేడలలోను కంభములకాంతీ ।
నిలువుటద్దములు తళుతళుకుమన్నట్టు । తరుణులచెక్కుటద్దములదొాకకాంతీ ।
పంచరత్నమ్ములా బంతులున్నట్టు । ఇంతులునవ్వినా దంతములకాంతీ ।
పణతులుకట్టిన పట్టుపుట్టములు । చెరగుసరులముత్యములు దొాకకాంతీ ।
మెరపుతీగెలుభూమి మెరసినట్లుండూ । కొమ్మలుతురిమినా తురిములదికాంతీ ।
మెరుగుతీగెలుభూమి మేలైననెమలీ । కదుపులుపురివిచ్చికమ్ముకొన్నట్లు ।
తుమ్మెదగుంపులు కమ్ముకున్నట్లు । కొమ్మలుతురిమినా కొప్పులాకాంతీ ।
కొమ్మలుతురిమినా కొప్పులలోను । విరులువికసించినా పరిమళముతావీ ।
పరిమళాగంధాలు పణతులమేనా । మరిమలయమారుతము వసియించుతావీ ।
ఎంతైనగాదుసుమ అవనిజాకొలువూ । ఎంతవింతైయొప్పె నంతఃపురమ్మూ ।
కుప్పలుగరాశసా కప్పలనుమ్రింగీ । ఒప్పుచున్నాకాల సర్పమ్ముపలెనూ ।
రాముడనేమంత్ర వేదికిచిక్కిభమిడీ । మేననెడిపెట్టెలో మెలగుచూనుండే ।

కోడలు మేడలో కొలువుండగాను । వేడుకచూతమని చేదెలందారూ ।
పంక్తిరథసతులెల్ల పరమహర్షమునా । సంతోషమునజానకీ కొలువుజూడా ।
సుమిత్రతనకనుల జూచితాబోయీ । కౌసల్యకిట్లనెను సంతోషమునను ।
ముక్కోటిదేవతాంగన లెల్లకొలువా । అక్కచూస్తివే మనాచక్రధరులసతినీ ।
కంటుపమాటలా కనకగిరిగున్నా । కమలజునిసతి మొదలుకామురతి వెనుకా ।
ఇంద్రసతిసహితముగ చంద్రసతిజేరి । ఇంద్రాదిదేవతాంగన లెల్లకొలువా ।
మనగృహంబింత పావనమాయేనేడూ । జానకినిరామచంద్రుడు పెండ్లియాడా ।
శాంతకూతురుగాను సీతకోడలుగా । నోచిననోములన్నియు సఫలమాయే ।
అనియిట్లసుమిత్ర హర్షమునపలుకా । కౌసల్యయిట్లనెను సంతోషమునను ।
చల్లనిచూపులా సౌమిత్రిగన్నా । చెల్లెలనినుబోల గలరెచెల్లెళ్ళు ।
సవతిలేనట్టి యానైదోడుమనకూ । సపతెట్లువారిసెనే సరస్వతిబ్రహ్మ ।
అనికౌసల్యసుమిత్రనీ హర్షమునబలుకా । పరగగానైకమ్మ తలపోయదొడగే ।
దుర్బుద్ధినైతాను దురితసంహారులా । కానలకుబంపిత జ్ఞానమ్ముచేతా ।
ఒట్టిదూరులబడితి యిట్టిలోకములో । రట్టయితి రవిచంద్రులున్నంతకాలమూ ।
అగ్నిసేవించి ప్రఖ్యాతిగావడిసి । షడ్వర్గబుద్ధిచే కులముద్ధరించా ।
ఉత్తమాంగనకొలువు దృష్టించిచూచీ । ముత్యముపులిగడగ మరికిబోయినట్లు ।
పరమపతివ్రతకొలువు పాడినావిన్నా । బాసిపోవుపాపములు పొందుపుణ్యములూ ।
అనితనాకనుల దప్పంతానుతీరా । కైకజానకిబలికె సంతోషమునను ।
కౌసల్యకైక సూమిత్రమహాదేవులు । శతృఘ్నునిపంక్తి నారగించిరీ ।
శోభనముసంపదలు శుభకరములాయే । వెన్నలబైటఒక వేలసంఖ్యలకూ ।
గద్దెలుబెట్టించె కరుణాకరూడా । ఛపన్నదేశాల రాజూలకెల్లా ।
పునుగుగంధమిప్పించె పుడమిపాలకుడు । అయోధ్యగలయట్టి బ్రాహ్మణులకెల్లా ।
భూరిదక్షిణలిచ్చె పుడమిపాలకుడు । సమస్తదేశముల రాజులకునెల్లా ।
గంధంబులొసగిరా కరుణాకరూడా । అన్నన్నలక్ష్మణా ఋష్యశృంగునికీ ।
కొమ్మనగంధమ్ము పూయుసౌమిత్రీ । సాదెద్దుమనబావ ఋష్యశృంగునికీ ।
మూపునమూడుపిడికెళ్ళ ధనముబొయ్యా । ఏమంటిరఘుపతీ యిందీవరాక్షా ।
ఏగుణమునను నేను యెద్దుగానైతీ । ఎరగిన్నియెరుగను యిల్లాలునగ్నీ ।
బొరజేసినయట్టి నరపశువునేగాను । పొంచుండివాలిచే పోనీకతిరీ ।
పొడిచివేసిన గజేంద్రుడనుతాగాను । నెలమూడువర్షములు నేనున్నచోటా ।
కురియపండించేటి వరపతిని నేనూ । అగ్నిహోత్రుననివేడి అత్తగారలకు ।

కానలకునేతెంచి దానవులనెల్లా । పూనిజంపించినా మానినివినీవే ।
క్షీరవారిధికన్య ఘూరమణతనయా । పేరుగలజనకులా పెద్దాడపడుచా ।
చిలకపలుకుల చెలియతిలకమాభూమి । తపనకులవర్ధనుల సతిపుణ్యవతివే ।
క్షీరాబ్ధిశయనులా చెలియమాకెల్లా । అభయదానమిచ్చినా అమ్మపూనీవే ।
చెరనుండిమాచెరలు విడిపించినట్టి । కాంతనెబుణమంత తీర్చుకోగలమే ।
మాచెరలువిడిపించి మమ్మురక్షిస్తివీ । అలుపుతీరంగసురటి అవధరించవెను ।
సురటందుకొని సీతసురరాజుసతికి । వెలయంగకర్పూర వీడెమిప్పించే ।
తనకిచ్చినాసురటి ధారుణీతనయా । శాంతకువిసరమని శతకీర్తికిచ్చే ।
శాంతకుసీతకు శతకీర్తిసురటి । ప్రీతివిసరగచేతి భూషణాలరయ ।
మాళవీసీతపాదార విందములు । మరివత్తగా ఊర్మిళాకు మణచివ్వా ।
ప్రమథగణములసతులు పార్వతినిగొలువా । తామరాకుమణచి యగవెయివన్నెవిసరా ।
కొలువిచ్చేటీసుతులు కొలిచేటిసతులు । సరసమాదేటిసతులు సౌభాగ్యవతులు ।
సరిసమానముగానుసతులు తనుగొలువా । వెలిగినట్లుండెమైథిలీ కొలువులోనూ ।
క్షీరకన్యకచుట్టు వారిఫీనతుమా । కోరికెందామరలు తీర్చినట్లుండూ ।
తగుతామరలుకొన్ని వికసించినట్లు । తగినపుష్పాలచే తావిగొన్నట్లు ।
అల్లుకొనితామరలు నల్లకలువలును । అల్లిబిల్లయిపూసి వెల్లిగొన్నట్లు ।
కొలనులలోను కలహంసలున్నట్టు । కనకమేడలలోను కాంతలందారు ।
ఆభరణములకాంతి అతివలకాంతి । శోభిల్లుభువనేశ్వరములలోకాంతి ।
పణతులాకాంతి యాభరణములకాంతి । కనకమేడలలోను కంభములకాంతి ।
నిలుపుటద్దములు తళతళకుమన్నట్టు । తరుణులచెక్కుటద్దములదొకకాంతి ।
పంచరత్నమ్ములా బంతులున్నట్టు । ఇంతులునవ్వినా దంతములకాంతి ।
పణతులుకట్టిన పట్టుపుట్టములు । చెరగుసరులముత్యములు దొకకాంతి ।
మెరపుతీగెలుభూమి మెరసినట్లుండూ । కొమ్మలుతురిమినా తురిములదికాంతి ।
మెరుగుతీగెలుభూమి మేలైననెమలీ । కదుపులుపురివిచ్చికమ్మకొన్నట్లు ।
తుమ్మెదగుంపులు కమ్ముకున్నట్లు । కొమ్మలుతురిమినా కొప్పులాకాంతి ।
కొమ్మలుతురిమినా కొప్పులలోను । విరులువికసించినా పరిమళముతావి ।
పరిమళాగంధాలు పణతులమేనా । మరిమలయమారుతము వసియించుతావీ ।
ఎంతైనగాదుసుమ అవనిజాకొలువూ । ఎంతవింతైయొప్పె నంతఃపురమ్మూ ।
కుప్పలుగరాశిసా కప్పలనుమ్రింగీ । ఒప్పుచున్నాకాల సర్పమ్మువలెనూ ।
రాముడనేమంత్ర వేదికిచిక్కిభమిడీ । మేననెడిపెట్టెలో మెలగుచూనుండే ।

కోడలుమేడలో కొలువుండగాను । వేడుకచూతమని చేడెలందారూ ।
పంక్తిరథునతులెల్ల పరమహర్షమునా । సంతోషమునజానకీ కొలువుజూడా ।
సుమిత్రతనకనుల జూచితాబోయీ । కౌసల్యకిట్లనెను సంతోషమునను ।
ముక్కోటిదేవతాంగన లెల్లకొలువా । అక్కచూస్తివే మనాచక్రధరులసతినీ ।
కంటుపమాటలా కనకగిరిగున్నా । కమలజునిసతి మొదలుకాముఋతి వెనుకా ।
ఇంద్రసతిసహితముగ చంద్రుసతిజేరీ । ఇంద్రాదిదేవతాంగన లెల్లకొలువా ।
మనగృహంబింత పావనమాయేనేడూ । జానకినిరామచంద్రుడు పెండ్లియాడా ।
శాంతకూతురుగాను సీతకోడలుగా । నోచిననోములన్నియు సఫలమాయే ।
అనియిట్లసుమిత్ర హర్షమునపలుకా । కౌసల్యయిట్లనెను సంతోషమునను ।
చల్లనిమాపులా సౌమిత్రిగన్నా । చెల్లెలనినుబోల గలరెచెల్లెళ్ళు ।
సవతిలేనట్టి యానైదోడుమనకూ । సవతెట్లువాణినెనే సరస్వతిబ్రహ్మ ।
అనికౌసల్యసుమిత్రనీ హర్షమునబలుకా । పరగగానైకమ్మ తలపోయదొడగే ।
దుర్బుద్ధినైతాను దురితసంహారులా । కానలకుబంపిత జ్ఞానమ్మచేతా ।
ఒట్టిమారులబడితి యిట్టిలోకములో । రట్టయితి రవిచంద్రులున్నంతకాలమూ ।
అగ్నిసేవించి ప్రఖ్యాతిగావడిసి । షడ్వర్గబుద్ధిచే కులముద్ధరించా ।
ఉత్తమాంగనకొలువు దృష్టించిచూచీ । ముత్యముపులిగడగ మురికిబోయినట్లు ।
పరమపతివ్రతకొలువు పాడినావిన్నా । బాసిబోవుపాపములు పొందుపుణ్యములూ ।
అనితనాకనుల దప్పంతానుతీరా । కైకజానకిబలికె సంతోషమునను ।
కౌసల్యకైక సూమిత్రమహాదేవులు । శత్రుఘ్నునిపంక్తి నారగించిరీ ।
శోభనముసంపదలు శుభకరములాయే । వెన్నలబైటఒక వేలసంఖ్యలకూ ।
గద్దెలుబెట్టించె కరుణాకరూలూ । ఛపన్నదేశాల రాజూలకెల్లా ।
పునుగుగంధమిప్పించె పుడమిపాలకుడు । అయోధ్యగలయట్టి బ్రాహ్మణులకెల్లా ।
భూరిదక్షిణలిచ్చె పుడమిపాలకుడు । సమస్తదేశముల రాజులకునెల్లా ।
గంధంబులొసగిరా కరుణాకరూలూ । అన్నన్నలక్ష్మణా ఋష్యశృంగునికీ ।
కొమ్మనగంధమ్ము పూయుసౌమిత్రీ । సొద్దెద్దుమనవావ ఋష్యశృంగునికీ ।
మూపునమూడుపిడికెళ్ళ ధనముబొయ్యా । ఏమంటిరఘుపతీ యిందీవరాక్షా ।
ఏగుణమునసునేను యెద్దుగానైతీ । ఎరగిన్నియెరుగను యిల్లాలునగ్నీ ।
చొరజేసినయట్టి నరపశువునేగాను । పొంచుండివాలిచి పోనీకఅచీ ।
పొడిచివేసిన గజేంద్రుడనుతాగాను । నెలమూడువర్షములు నేనున్నచోటా ।
కురియపండించేటి పరపతినినేనూ । అగ్నిహోత్రునివేడి అత్తగారలకు ।

యజ్ఞపాయసమునెయ్యి వండించ పెట్టి । కౌసల్యఅను కామధేనుకుదయించి ।
కంసారినినుబోలగలదె కర్రెద్దూ । కైకమ్మఅను కామధేనుకుదయించి ।
భరతుడనిను బోలగలదె బర్రెద్దూ । సుమిత్రఅను కామధేనుకుదయించి ।
సౌమిత్రినిను బోలగలదే వాదెద్దూ । ఎద్దులకుతమ్ముడవు ముద్దుశత్రుఘ్నా ।
ఎద్దులలోను గంగిరెద్దువైతివుగా । ఆమహామునికి ప్రతియుత్తరములీయగా ।
రాముడనుజులతో సపుతూరకుండ్రీ । రాముడునవ్వగా లక్ష్మితోగూడా ।
లక్ష్మణుడునవ్వెనే లక్షణముగాను । భరతుడునవ్వగా ప్రజలంతనవ్విరీ ।
శాంతతమ్ముడు నవ్వెశతకీర్తివిభుడూ । శోభనముసంపదలు శుభకరములాయే ।
రవిగ్రుంకెరవిహొడచె రాత్రికొలువుండే ॥

లక్ష్మణ దేవర నవ్వు

వెన్నెలబైటకే వేలసంఖ్యలను । గద్దెలుబెట్టింత్రీ కరుణాకరూలు ।
అఖిలాండకోటి బ్రహ్మాండనాయకులు । కోసలేంద్రులంత కొలువుగూర్చుంద్రి ।
విభీషణుడూపెక్కు పీడెములుదెచ్చి । ఆరాఘవేశ్వర్ల హస్తానయుంచే ।
పీడెములుదెచ్చినా విప్రూలకెల్లా । వరుసతోదయచేసి వాలిమర్దనులూ ।
వాలిమర్దనులచే వామభాగమునా । వానర్లసేనంత వసియించికొలువా ।
వస్త్రాంబరమ్ములే వరభూషణములు । విస్తారముగదెచ్చి విభీషణునకిచ్చె ।
తగినఅందానాలు తురగములుపసిడి । ధరణీపతికనబోయె ఏడుకోట్లతోనూ ।
మ్రొక్కిముందరనిలిచి నిజభక్తుడనియె । పనులేమియనుచునో పరదిక్కులానా ।
సింహాసనముగద్దె చేరియిరుగడలా । సింహవిక్రముతైన శ్రీరాముపాద ।
పద్మములువత్తుచూ వరములడుగుచును । దివాకరసుతుడైన సుగ్రీవుడొచ్చికొలువ ।
వున్నంతకొలువులో యురవమైయుండె । బద్ధకమువిజయ భూపాలుతమ్మునకు ।
అధికశ్రీరాఘవులు అనుగుతమ్మునికి । ఘనుడులక్ష్మణ సన్నిధిదేవునకును ।
జననాధవంట్లోను జాడ్యమైతోచె । భావించిపలుకులు బలువులయియుండె ।
మెల్లమెల్లలేచి మేలుకునికునికీ । తనలోనెతలయూచి తలవంచుకొనెను ।
వజ్రవళమూర్తయిన అన్నకొలువులో । ఆలకించీలేచినవ్వె లక్ష్మణుడు ।
కిలకిలనవ్వె లక్ష్మణదేవరపుడు । కలతలుబుట్టెనూ కపులకందరికి ।
కిలకిలనవ్వె లక్ష్మణదేవరపుడు । కిలకిలనవ్వగా ఖిన్నుడాయెరాజు ।
ఇందరిచిత్తమ్ము యీవిధమ్మననూ । నిండినకొలువెల్ల కడుచిన్నబోయే ।
శంకరుడుతనలోను తలచియిట్లనెను । జాలారివీధులా నీలకన్యకను ।
జడలెత్తిశిరసునా ధరియిస్తినన్నీ । తలచిలక్ష్మణనేడు తానెవ్వనన్నీ ।
శంకరుడుకొలువులో తలవంచుకొనెను । జాంబవంతుడుతనలోను తలచియిట్లనెను
ఈశ్వరునిపెండ్లికి ఈజగమంతా । పిలువనంపిరి తన్నుప్రేమతోడుతను ।
గునగుననడువగా కురచజంఘలను । పనిపూనినడువగా పదములోపలను ।
నడుమువిరిగెనుతనకు నాడుమొదలుకొని । తలచిలక్ష్మణనేడు తానెవ్వననుచు ।
జాంబంతుడుకొలువులో తలవంచుకొనెను । శేషుడుతనలోను తలచియిట్లనెను ।
ఎల్లకాలమురాజు పాన్పుగానుండి । పగవానికీవీడు భక్తుడాయెననుచు ।

తలచిలక్ష్మణనేడు తానెవ్వననుచు । శేషుడుకొలువులో తలవంచుకొనెను ।
నీలుడుతనలోను తలచియిట్లనెను । తండ్రిదేవాపూజ తగుననుచుచేసె ।
నీళ్ళలోపలాముంచి నిండంగబట్టి । తేలకుండాబట్టి చెప్పకుండాను ।
తలచిలక్ష్మణనేడు తానెవ్వననుచు । నీలుడుకొలువులో తలవంచుకొనెను ।
అంగదుడుతలోను తలచియిట్లనెను । సాహసమ్ముననతండ్రి చంపినారాజా ।
తలచీవేడుకకూడు పడిచెపీడనచూ । తలచిలక్ష్మణనేడు తానెవ్వననుచు ।
అంగదుడుకొలువులో తలవంచుకొనెను । సుగ్రీవుడుతనలోను తలచియిట్లనెను ।
తనమేనకతనఅన్న ఆవాలిజంపి । చంపితనవదినెను సతిచేసుకొని ।
కానకయున్నాడు కపీంద్రుడనుచు । కిష్కింధరాజ్యమ్ము యేలెపీడనుచు ।
తలచిలక్ష్మణనేడు తానెవ్వననుచు । సుగ్రీవుడుకొలువులో తలవంచుకొనెను ।
విభీషణుడుతనలోను తలచియిట్లనెను । ఆయువులుదెలిపి యుపాయమమరించి ।
అక్షోహిణిబలగములు అందరినిజంపి । లంకకుపట్నపు రాజైతిననుచు ।
తలచిలక్ష్మణనేడు తానెవ్వననుచు । విభీషణుడుకొలువులో తలవంచుకొనెను ।
హనుమంతుడు తనలోనుతలచియిట్లనెనూ । పెద్దవాడినెంతయిన పేరులకుపెద్దా ।
పడుచువానిచేత పట్టుబడితిననుచు । తలచిలక్ష్మణనేడు తానవ్వెననుచు ।
అంజనీసుతుడైన హనుమతలవాల్చె । భరతశత్రుఘ్నులు భయమందిరంతా ।
ధరణెల్లబుచ్చుకొని తమతల్లికైకా । పంపెనుయుగ్రంపు నడవులకనుచు ।
ఇమ్మహివత్తురే ఈమహీపతులు । ఇష్టసంపదలతో నిట్లున్నవారు ।
తలలుగానీతలలు వాల్చిరిద్దరును । ధాత్రిసుతతనలోను తలచియిట్లనెను ।
కారడవిలో దశకంఠునిచేత । పట్టుపడ్డట్టియో సతితోడలమీద ।
పెట్టుకొనియున్నాడు సృష్టీశ్వరడనుచు । అతివయూరు నెలలుబాసియీరాజు ।
ప్రాణములుయెట్లుండెయో కోమలాంగి । ఆడరానిమాటలాడి తివనుచూ ।
ఆడవారీమాట నమ్మరాదనుచు । తలచిలక్ష్మణ నేడుతానవ్వెననుచు ।
ధాత్రిసుతకొలువులో తలవంచుకొనెను । సభవిడిచిచెడియున్న సర్వేశ్వరూలు ।
సతిముఖముజూచియు తాచిన్నబోయె । ఇంతకాలమాయె నీకపులనేలి ।
కలకలబుట్టుటకు కారణంబేమి । కొలువులోనవ్వుటకు కోపించెరాజు ।
తలతెగవేతునని తాఖడ్గమెత్తి । వారుయెత్తుకబోయిరి వనజనాభులను ।
వనితశంఖూలంత తమరడ్డుపడిరి । భూమిశలక్ష్మన్న బాలుండుగాడా ।
ధరణీశతగదయ్య సౌమిత్రినరుక । వీరుడాశూరుడా శౌర్యపరుండా ।
కారణమునవ్వేమి అనుజుడచెపుమా । ధరణీశతమ్ముడని సయ్యాబిలచినను ।

ధరణిజతావణకె చెమ్మటగురిసే । గడగడావణకుచు కమలాయతాక్షి ।
వెరవుతోవత్తెతన విభునిపాదములు । అత్యంతపరమూర్తి అతిదాయకుడవు ।
శ్రితకల్పవృక్షమా సిరిదాయకుడవు । రాజులభోజుడవు రామచంద్రుడవు ।
ధర్మచారిత్రుడవు తర్కమేమిటికి । ఇందిరానాయకా ఇక్ష్వాకులతిలకా ।
నాదొకవిన్నపము నరనాథవినుమి । ముందుమనమడవులకు పోయున్ననాడు ।
ఆపర్ణశాలలో మనముండగాను । పరమాత్మమీసేవ చేయగాజూచి ।
ఉండగానేవచ్చె ఉత్తమ్మునిద్రా । రెండుజాములవేళ్ళ నిద్రయేతెంచె ।
వాలేటిఅంబులను లక్కజంతులను । పొందవచ్చినప్పుడే వాలుటంబులను ।
సతిరూపుజేకొని దిగజడియెద్యా । అతివనీవ్వోరే అంగలార్చేవు ।
భూమీశవుట్టు నిద్రాదేవితాను । అష్టదిగ్గజములను ఆదిఋషులా ।
వైకుంఠనాథులను వసియింతునేను । సప్తసాగరంబులను చపలపడుగులను ।
పారేటినదులను భ్రమయింతునేను । పక్షిజాతులలోను పర్వతంబులను ।
వృక్షాలపైనుండి విహరింతునేమ । నరులుయెవ్వారును నను గెల్వలేరు ।
దీనతపడియుందు నీయాజ్ఞాలేదు । నిలువరానివ్వదే దీనిచేతాజ్ఞ ।
వలగొనిమున్మారు ప్రదక్షిణముజేసి । సాష్టాంగ దండనమస్కారములుజేసీ ।
మాయన్నరఘుపతికి మావదినకూను । ఈపర్ణశాలకే కాసుకాపనెను ।
బొమ్మడిఅయోధ్య వేగపురినగరు । తన్నుబాసితన సతియుండదగదు ।
రాత్రియునుపగలును లేవకుండగును । తనువిడచిపొందు మీధవళాక్షినిద్ర ।
కడువేడ్కఅయోధ్య కనకపట్నాన । కాకుత్స్థతిలకుడూ గట్టిననాడు ।
నేనలుమంత్రులూ కొలువైయుండగను । అపుడుతనుపొందుమని పలికితిననెను ।
తప్పకయొకఘడియ తడబడకుండ । తనునిద్రపొందుతే నవ్వితిననెను ।
అనెడితమ్ముని పల్కు లాలించివినుచూ । అరచేతికన్నీరు అతిసహస్రమాయె ।
జలముఅంజలిపైని కలయనురిపించే । ఈపాపభయము తనకేవిఘంబునను ।
పరిహరించెటి యుపాయంబులేమ । తనలోనెలవిడవ తలచెరాఘవులు ।
ఆఋషులువాశిష్ఠ అప్పుడిట్లనిరి । భూమీశమీకిట్లు బుద్ధిగాదయ్య ।
మీరులక్ష్మన్నకే నిద్రిపటమమర్చి । పాదాలువత్తుమని పలికెరాముని ।
ఆమాటవినియపుడు సంతోషముగను । కనకకుంచలవార్ని కలయబిలపించే ।
అంగళ్ళవీధులూ తుడిచేటివారు । ముత్యాలముగ్గులూ పెట్టేటివారు ।
రత్నాలరంగవల్లి వ్రాసేటివారు । మాణిక్యాలదివ్వెల నెత్తేటీవారు ।
మకరతోరణాలు కట్టేటివారు । కడులెస్సకనక స్తంభంబులామీద ।

మరితెన్నదీపాలు పెట్టేటివారు । నిండుకుండలుదెచ్చి నిలిపేటివారు ।
బొడ్డుమల్లెలు పోగులుబోసేటివారు । ఏడునిలువుల కనకమేడలోపలనుంచీ ।
పాన్పుపై నేతాశ్రివళి పచ్చాడముంచి । అచ్చుచామంతులు అభ్యాంగలూను ।
ఆమంచిపానుపున అవిచాలబరచిరి । ప్రొద్దుపోయి పూసినవిబొడ్డుమల్లెల్లు ।
ఆమంచిపానుపున అవిచాలబరచిరి । పందెళ్ళబూసినవి పారిజాతములు ।
ఆమంచిపానుపున అవిచాలబరచిరి । ఘడియోయిబూసినవి కనకరత్నములు ।
ఆమంచిపానుపున అవిచాలబరచిరి । కావిళ్ళదెచ్చేరు కలపపువ్వూలు ।
ఆమంచిపానుపున అవిచాలబరచిరి । మోపులతోదెచ్చేరు మొగలిపువ్వూలు ।
ఆమంచిపానుపున అవిచాలబరచిరి । ఝామోయిపూసినవి జాజిపువ్వులు ।
ఆమంచిపానుపున అవిచాలబరచిరి । మొగలిపువ్వురేకులా తలగడలుయుంచి ।
మల్లెపువ్వులుజాజులు పానుపునాబరచిరీ । అంగదుడుహనుమంతు సుగ్రీవుడును ।
చెట్టలుబట్టుకొని శీఘ్రనవచ్చిరి । ఆసొంపుజూడగా నలవియేగాదు ।
రెండుకన్నులు బ్రహ్మకావించేగాని । వెయ్యికన్నులజూడ తీరదాపేక్ష ।
అంపుమీయోస్వామి అనుజ్ఞలిచ్చి । ముమ్మారువలగొని ప్రదక్షిణముజేసి ।
సాష్టాంగదండ నమస్కారములుజేసె । పాదములపైనున్న తమ్ముణ్ణియెత్తి ।
అలసితివినాతండ్రి నిద్రబోవయ్య । వద్దనూనిలుచున్న వదినెకుమ్రొక్కి ।
భద్రగజంబుపై యెక్కించిరపుడు । కంచుమద్దెలవారు కమ్ముకొనిరాగా ।
బాగుశ్రీరాముని బంట్లుపొగడగను । రాజద్వారముజొచ్చె రాముతమ్మూడూ ।
అటకలితలగడిగెనే అంభోజనేత్రి । పితాంబరముగట్టె ప్రతిభమీరంగ ।
నాలుగువేలూజేయు నానుమెడవేసె । పదివేలుజేయు పతకములువేసె ।
చేదెకుయింపైన చెవులపువ్వులుబెట్టె । నవరత్నపువత్తులు నాతితానుంచె ।
వయ్యారినడకతో పయ్యదజార । వారచూపులుజూస్తు వచ్చెనాదేవి ।
వయ్యారితనపతి నొయ్యారగాను । పాన్పొద్దనిలుచుండె పద్మాయతాక్షి ।
ఊర్మిళాభావంబు తెలసిలక్ష్మణుడు । ఇంతినీవురాను వేళగాదనెను ।
ఊర్మిళనువీడుగొలిపె శ్రీలక్ష్మణుడు । శేషునిపైనిద్ర సేయుచున్నారు ।
ఓఘడియనిద్రిస్తి ఒకజాముఆమె । ఒకజామునిద్రిస్తి వకరోజుఆయె ।
ఇదియేమితమ్ముడు తడవునిద్రించె । ఆవనిజవల్లభులు నిరువనితపొందిరి ।
జూచిహనుమన్న జూచిరాపోయి । ముద్దియతో ముచ్చటాడుచున్నాడో ।
చేడెతోజెలక్రీడ లాడుచున్నాడో । ఈవలాఓజంఘ ఆవలాజూచి ।
ముద్దియలేదని ముదముతోబలికె । తమ్మునిపాన్పును జూడవలెననియు ।

చేదెలేదనినతనకు అభిలాషపుట్టె । అంతప్రధానుల నంతటనుంచె ।
శత్రుఘ్నునితోడుకొని శీఘ్రానవచ్చె । అంతటశత్రుఘ్ను నంతటనుంచి ।
పాన్పుపైగూర్చిండి శ్రీరాఘవూలు । తమ్మునిపాదములు తొడలపైనుంచి ।
వొయ్యనిపాదములు వత్తుచున్నారు । ఒకమారువత్తితే నూరుకొనియుండే ।
రెండవమాటకీ కలగంటిననెను । మూడవమాటికీ కనువిప్పిజూచి ।
కలగాదునిజమనీ కడుభీతినొంది । కలగాదునిజమని కనువిప్పిజూచి ।
ధరణీశుడగుటదెలిసి ధరణిపైవ్రాలె । మీయడుగులొత్తేటీ ప్రాయమువాణ్ని ।
అహల్యపావనమైన అడుగుమీయడుగు । బలిశిరసునున్నదీ అడుగుమీఅడుగు ।
మీయడుగులొత్తుదురు సమస్తదేవతలు । నాయడుగులొత్త శ్రీజగన్నాథతగదు ॥
పాదములపైనున్న తమ్మునెత్తి । కనకసింహాసనమున కూర్చుండబెట్టి ।
చంద్రుడులేనిరాత్రి యెట్టిదటబోలు । తమ్ముడానీవులేని సభయల్లైబోలు ।
దీపమ్ములేనిల్లు యెట్టిదటబోలు । తమ్ముడానీవులేని సభయల్లైబోలు ।
పతిలేనిసతి యెట్టిదటబోలు । తమ్ముడానీవులేని సభయల్లైబోలు ।
ఉదకమ్ములేని కలశమెట్టిదటబోలు । తమ్ముడానీవులేని సభయల్లైబోలు ।
చిలుకలేని పంజరమెట్టిదటబోలు । తమ్ముడానీవులేని సభయల్లైబోలు ।
తమ్ముడానీవిపుడు సభకుయేతెంచు । తమ్ముడుతానును సభకుయేతెంచ్రి ।
ముత్యాలగద్దెపై తమ్ములనుయుంచి । రత్నసింహాసనమున తాముగూర్చుంద్రి ।
సకలగుణములుగల సంపూర్ణవినుమా । హనుమంతాకీర్తి వంతరమ్మనెను ।
శాంతమేడలకు నీవుయేతెంచి । శాంతమ్మనుదోడుకొని శీఘ్రానరమ్మి ।
ఆపలుకులువిని సంతోషముననూ । అప్పుడూహనుమాన్లు యేతెంచెతాను ।
ఏమోయిహనుమాన్లు యిటువచ్చినావు । నీవువచ్చినపనులు యెరిగించుమనెను ।
అమ్మశ్రీరాములూ మిమ్ములనుయిపుడు । తోడుకురమ్మనీ సెలవిచ్చెరాజు ।
ఆపలుకులువిని శాంతసంతోషమునను । వజ్రాలపల్లకీ యెక్కితావచ్చె ।
అల్లంతటశాంతమ్మ రాకలూజూచి । తమ్ములుతమరును యెదురుచనుదెంచ్రీ ।
ముమ్మారువలగొనీ ప్రదక్షిణములుజేసి । సాష్టాంగ దండనమస్కారములుజేసిరి ॥
తమసరసనుశాంతమ్మ గద్దెబెట్టించి । కొలువైగూర్చుండిరి శ్రీరాఘవూలు ।
వింటివాశాంతమ్మ యిప్పుడూనీవు । వివాహము లయ్యేటినాడు ।
వీరుచిన్నలువారు బాలలేసుమ్మి । ఈవెనుకపదునాల్గు యేండ్లుఅడవులలో ।
తిరిగెవ్వరోమరి గుర్తెరుగరైరి । వీరికినివారికిని తగునోలేదో ।
జూడవలెననితనకు అభిలాషబుట్టె । మనవారినిమనము మనమనుకోరాదు ।

వారిముందరవీరు రాణించరనెనూ । గవాలీమార్గమున చూడు(శ్రీరామ ।
కనుదృష్టిమార్గాన చూడు(శ్రీరామా । భోజనపుశాలలో చూడు(శ్రీరామ ।
శాంతమరుగుననుండి జూడు(శ్రీరామ । సకలగుణములుగలా సంపూర్ణవినుమా ।
హనుమంతాకీర్తి మంతరమ్మనెను । శీఘ్రముఋషిపల్లె నగరికేతెంచూ ।
మూడుకోట్లమునుల ఆరుకోట్లఋషుల । జమదగ్నిదూర్వాస సప్తమహాఋషుల ।
సప్తమహాఋషుల సమస్తదేవతలా । వశిష్ఠమొదలైన ఋష్యశృంగులను ।
వారలదోడుకొని శీఘ్రానరమ్మీ । ఆమాటవినియపుడు సంతోషముగను ।
శీఘ్రానఋషిపల్లె నగరికేతెంచే । వందనమ్ములుచేసి ముందరానిలచి ।
అయ్య(శ్రీరాఘవులు మమ్మంపినారు । మూడుకోట్లమునులను ఆరుకోట్లఋషుల ।
జమదగ్నిదూర్వాస సప్తమహాఋషుల । సప్తమహాఋషులను సమస్తదేవతలా ।
ఋష్యశృంగుల్నిదోడుకొని వేంచేయుమనిరి । అతిశీఘ్రముగాను వేంచేయుమనిరి ।
అతిశీఘ్రముగవచ్చి రామునులంతా । వచ్చినవారికీ వందనముజేసి ।
వారికితగిన సింహాసనాలిచ్చి । కొలువై గూర్చుండ్రి శ్రీరాఘవులు ।
వింటిరావశిష్ఠ యిప్పుడుమీరు । వీరికివివాహమ్ములయ్యేటినాడు ।
వీరుచిన్నలు వారుబాలలేసుమీ । ఈవెనుకపదునాల్గేండ్లు యడవులలో ।
తిరిగెవ్వరోమరి సుద్దెరుగరేరి । వీరికివివాహముహూర్తమెప్పుడో ।
ఆమంచిముహూర్తమ్ము బెట్టుమనిపలికె ।మునులపుడు సంతోషమునగూరుచుండి ।
అప్పుడుపంచాంగములు విప్పిజూచిరి । క్షేత్రమైనామంచి కార్తీకమాసము ।
అందమైనామంచి ఆదివారమున । పంచమీఆమంచి ఆదివారమున ।
ఝామేడుఘడియలా రాతిరివేళా । వీరికితగినట్టి వివాహముహూర్తమ్మా ।
నిర్ణయించిరపుడు మహామునులెల్ల । సభలోనుయున్న మహామునులజూచి ।
మరదళ్ళనుజూడవచ్చు నాయనితానుబలికే । తరుణులకళ్లను తమరుబడకుండ ।
తరుణులనుజూడవచ్చు తప్పేమిలేదు । అంతఃపురములోను లోగిళ్ళలోను ।
రాణివాసమ్మున నేనుకొలువుండ । తరుణిబిల్వగా తమ్ముడాజూడూ ।
సీతముఖమూజూచి రామచంద్రూలూ । చిరినవ్వునవ్వుచు ఇట్లనిరపుడూ ।
అతివరోసీతోడి చెల్లెళ్ళనల్లా । మరదళ్ళనేరీతి జూపెదపనెను ।
రాణివాసస్త్రీలను రాజుజూచుటకు । ఇటువంటికోరికలు నేజూడలేదు ।
అతివరోఅందుకూ అడ్డాడబోకు । అందుకూమాఅక్క హర్షించినదీ ।
పెద్దలుమహామునులు ఒప్పుకున్నారు । ఆమాటవినియపుడు సంతోషముగను ।
రావోయిహనుమన్న వాయునందనుడ । శీఘ్రానకౌసల్య నగరికేతెంచు ।

అత్తలకోడళ్ళ వేంచేయుమనుమి । ఆమాటవినియపుడు సంతోషముగనూ ।
శ్రీఘానకౌసల్యా నగరికేతెంచె । వందనంబులుజేస్తి ముందరానిలచి ।
అమ్మశ్రీరాఘవులు మమ్మంపినారు । వార్తచెప్పేదవినుడు వరుసగామిమ్ము ।
అత్తకోడళ్ళ వేంచేయుమనిరీ । మాటవినిదీసుకుని మొప్పుతోడుతను ।
కౌసల్యకనక దండందనాలెక్కె । ఊర్మిళసుదీసుకొని మొప్పుతోడుతను ।
కైకమ్మపచ్చల పల్లకీలెక్కె । శతకీర్తినిదీసుకొని మొప్పుతోడుతను ।
సుమిత్రసువర్ణంపు పల్లకీలెక్కె । అత్తలుకోడళ్ళు వేంచేయగాను ।
అత్తలకుముగ్గురికి వందనములుజేసె । జనకసుతచెల్లెళ్ళ తాకౌగలించె ।
పతిచూచిపొంగితివా పద్మాయతాక్షి । జనకసుతచెల్లెళ్ళు సంతోషమునను ।
రావోయిహనుమంతు వాయుసంభవుడ । శ్రీఘానజానకి నగరికేతెంచు ।
చేడెలకుశృంగారం చేయమనిచెప్పు । శ్రీఘానజానకి నగరికేతెంచి ।
వందనంబులుజేసి ముందరనిలచి । అమ్మశ్రీరాఘవులు మమ్మంపినారు ।
చేడెలకుశృంగారము జేయుమన్నారు । ఆమాటలువినియపుడు సంతోషముగను ।
అరుంధతీనృసింహ పార్వతీదేవి । పాండుతుశిరసంత్రి వణతులుముగ్గురు ।
పరిమళమ్ములుదెచ్చి నలుగులుబెట్టింత్రి । అప్పుడుగంధాన అటకళ్ళుగాత్రీ ।
వెండెయ్యకాగుల వేణీళ్ళుదోడి । భమిడయ్యపదికాగుల చన్నీళ్ళుదోడి ।
చన్నీళ్ళువేణీళ్ళు సమముగాదొలిపి । కుంకమ్మలమరినాకుదు ళ్ళనిలిపే ।
ముత్యాలముంతలు ముగుదలందియ్యా । ముదమైరిమరదళ్ళ మజ్జనంబాడ్రీ ।
చంద్రకావిముంతలు చేడియలందియ్య । జనకునికూతుళ్ళ మజ్జనంబాడ్రీ ।
శంఖులబ్బగా భేరిజేగంటలుమ్రోయా । దశరథులకోడళ్ళ మజ్జనంబాడ్రి ।
కళ్యాణజేగంట కంచుదిభేరి । కౌసల్యకోడళ్ళ మజ్జనంబాడ్రీ ।
సన్నవలిపముదెచ్చి తళ్ళొప్పతొత్తిరి । కురులుచిక్కులుదీసి మురువెన్నముడిచిరి ।
భాండారమేలేటి బ్రజలబిలిపించి । తాళాంచేతనే పెట్టెలుదీయించి ।
భరిణలుదెప్పించి పైకప్పులుదీస్రీ । గట్టిమట్టెలుబెట్టిరి కడియమ్ములుంచిరి ।
అందెలుచరణా రవిందములబెట్టిరి । చిరిగజ్జెలుపెట్టిరి శృంగారముగను ।
చిటికెనబొద్దులుపెట్రి పిల్లేళ్ళుపెట్రి । అన్నివేళ్ళకును అమరించినారు ।
శుద్ధసువర్ణాన జేయించినట్టి । సూడిగాజులుబెట్రి సుదతులచేత ।
చామపువ్వుకడియములు హస్తకడియములు । చెన్నుమీరగవారి చేతులనుంచ్రీ ।
నవరత్నఖచితమున నరుకొప్పుచున్న । గిరిగిరంబులనుంచెతాను అశాంతా ।
సందెటిదండలుబెట్రి తావేజులుబెట్రి । దండకడియములు బన్నస్వరములేబెట్రి ।

చేదెకుయింపైన చెవులపువులుబెట్టి । నవరత్నపుజుమకాలు నాతులకునుంచ్రి ।
ఖలువైనముత్యాల పాపిటచేరులను । చేరుచుక్కలుంచెనే చెలియజానకి ।
నవరత్నఖచితముతో నడుమచెక్కినవి । బలువైనజడలువేసిరి పణతులకపుడు ।
సన్నజాజులుదెచ్చి బంతులేగట్టి । బంతులుజడపై బదిలముగనుంచ్రి ।
మొగలిరేకుకుట్టి మోహమలరగను । మరదళ్ళనుజూచి యోశాంతామహాదేవి ।
తెమ్మనవేజానకి తొడుగులయనెను । మునుపుగౌతముడుమెచ్చిచ్చినాడనుచు ।
అవిదెచ్చిమాఃడికి హస్తమునునుంచ్రి । అగ్నిహోత్రుడుమెచ్చి యిచ్చినాడనుచు ।
అవిదెచ్చిశతకీర్తి హస్తమునునుంచ్రి । ఇంద్రాకావిరవికెలు ఈడుకావన్నీ ।
చంద్రికావిరవికెలు జానకిపన్ని । బిగుదట్టిరవికెలు తొడగించిరపుడు ।
అమరగవంకీలు అతివలకునుంచిరి । హస్తములకమరిన ఆభరణములుంచిరి ।
బంగారునీరుతో పరిపూర్ణమైన । పట్టుచీరలుదెచ్చి కట్టించిరపుడు ।
అమరినయొడ్డాన మతివలకునుంచిరి । బిళ్ళలమొలత్రాళ్లు బిగువుగానుంచిరి ।
అందమైనామంచి మొహర్లపేర్లుంచిరి । కనుసోగకన్నులకాటుక దీర్చి ।
తీరైనకస్తూరి తిలకములుదిద్ది । గంధంబుకస్తూరి కలపంబుజేసి ।
అప్పుడుచెల్లెళ్ళ కలదెజానకి । పీవనపుచ్చుకొని విసరుచుండగను ।
సంతోషవారధితేలె జానకి । బంగారునీరుతో పరిపూర్ణమైన ।
పట్టుశాలులుదెచ్చిగవిసెనలవేసిరి । రెండుకన్నులబ్రహ్మాగావించెగాని ।
వెయ్యికన్నులజూడ దీరదాపేక్ష । హంసలనడకల అతివొప్పుచుండె ।
భోజనపుశాలకేవేంచేసిరపుడు । నవరత్నఖచితమయి అమరాపీఠమున ।
శాంతమహాదేవి నగుచుగూర్చుండె । మాళవిఊర్మిళ మగువశతకీర్తి ।
శాంతకుయిరుగడల సురటీవిసరగను । ఆసీతమహాదేవి ఆకుమణచిచ్చె ।
అచ్చకర్పూర ఆకుమణచిచ్చె । రావోయిహనుమన్నా వాయునందనుడ ।
శీఘ్రానశ్రీరామ కొలువుకేతెంచు । భోజనపుశాలకే వేంచేయుమనుమీ ।
ఆమాటవినియపుడు సంతోషముగను । అంతటప్రధాన్ల నంతటినుంచి ।
శత్రుఘ్నునిదోడుకొని శీఘ్రానవచ్చె । గవాక్షమార్గాన కను దృష్టియుంచి ।
రెప్పవేయకను కనులువిప్పిమోహమున । అట్టైతొలకరిమెరుపు హంసనడకలది ।
పుత్తడిబొమ్మ లేడివలెజూపు । శాంతకుచందనం బూయుచున్నది ।
ఆదేవియెవ్వరు శత్రుఘ్నుయనెను । సౌమిత్రిభార్య ఊర్మిళయనెను ।
చిగురుటాకులబోలు చిన్నపాదములు । బోలునువజ్రాల బోలుపలువరస ।
అట్టైతొలకరిమెరుపు హంసనడకలది । శాంతమ్మకును సురటివిసురుచున్నది ।

ఆదేవిఎవ్వరో శత్రుఘ్నుయనెను । భరతునిపట్నంపుదేవి సుమియనెనూ ।
చిగురాకుపాదములు సింహమధ్యములు । చగుపింటిచేతులే తగువంటిపాయ ।
కింగిణిపిళ్ళలబోలు కనుబొమలతీరు । కలువరేకులబోలు కన్నులతీరు ।
దానిమ్మగింజలే తరుణిపలువరస । చామంతిరేకులే చెలియచెక్కిళ్ళు ।
చంద్రుడుతనలోన సిగ్గుపడుచుండు । ఆదేవిముఖకాంతి సాటిరాదనెను ।
తుమ్మెదలుతలలోను ఝుంకారముండు । ఆదేవికురులందము సాటిరాదనెను ।
నల్లనిమేనుదీనగు మోముగలది । ఆదేవిఎవ్వరో శత్రుఘ్నుయనెను ।
తనదేవిజెప్పక తానూరకుండె । సిగ్గుపడినిలుచున్న తమ్ముణ్ణిజూచి ।
చిరునవ్వునవ్వెరి శ్రీరాఘవులు । ముందునీవుజేసిన ఫలమేమోగాని ।
యింతచక్కనిదేవి సతిగలుగుటకును । చుక్కలలోజాల చంద్రుడునట్లు ।
కొలువైగూర్చున్న మనఅక్కజూడు । అందరిలోపల సుందరిననుచు ।
అష్టపంకర్లతో మీవదినెనుజూడు । ఆలాగుననరాదు అన్నరాఘవులు ।
ఆదిలక్ష్మిసీత ఆలోకమాత । ఇదిముహూర్తమువేళాయె యేమిమాటల్లు ।
కదలుడుశీఘ్రాన కాకుత్థుయనెను । రావోయిహనుమన్న వాయునందనుడ ।
శీఘ్రానశాంతమ్మ నగరికేతేంచు । ఎంతోశృంగారంబు మెంతయోసొగసు ।
భరతునికిసౌమిత్రికి శత్రుఘ్నునికినీ । అభ్యంగనమ్ములు గావలెనుయనుమీ ।
ఆమాటవినియప్పుడు సంతోషముగను । శీఘ్రానశాంతమ్మ నగరికేతెంచె ।
వందనములుజేసి ముందరనిలచి । అమ్మశ్రీరాఘవులు మమ్మంపినారు ।
భరతునికిసౌమిత్రికి శత్రుఘ్నునికి । అభ్యంగనమ్ములు కావలెననిరి ।
అరుంధతీ నృసింహపార్వతీదేవీ । పాడుచుశిరసంత్రి పణతులుముగ్గురు ।
పరిమెళమ్ములుదెచ్చి నలుగుబెట్టించ్రీ । అచ్చశ్రీగంధాన అటకళ్లగాచిరి ।
కుంకమ్ములమరి కుడుళ్ళనుంచ్రి । ముత్యాలముంతలు ముగుదలందియ్య ।
మురవైరితమ్ములు మజ్జనంబాడ్రీ । లోకంబులెల్ల విలోకించెసొగసు ।
దశదిశదిక్కులు దీప్తిల్లగాను । దశరథులకొమాళ్ళు మజ్జనంబాడ్రి ।
చంద్రకావిగొడులుచేర్చిబట్టగను । జనకులఅల్లుళ్ళు మజ్జనంబాడ్రీ ।
కళ్యాణపేగంట కంచుదిభేరి । కౌసల్యకొమాళ్ళు మజ్జనంబాడ్రి ।
శంఖులుబట్టగభేరి జాగంటలుమోగ్రియ । శాంతమ్మతమ్ములు మజ్జనంబాడిరి ।
పసిడిచిలుకలపసిడి చుప్పట్లుదెచ్చి । భమిడితకోత్తుదురు పరమాత్ములకును ।
బంగారపూతిలుగు పద్మాలపట్టూ । పట్టుపీతాంబ్రములు కట్టనిచ్చిరీ ।
కురులుచిక్కులుదీసి వేలసిగలువేసి । తిరుమణిబెట్టిరి తిరిచూర్ణమిడిరి ।

చుక్కలకుమిక్కిలి గొప్పలుగవెలుగు । ఆణిముత్యమ్ములే యెంచిగుచ్చినవి ।
పచ్చలపతకములు బాగుగావేస్త్రీ । చిన్ననాటిగోరు పులిగోరుతోను ।
నేవళమ్ములుబెట్టె తమ్ములకపుడు । సందటిదండలు బెట్టితావేజుబెట్రి ।
దండగడయములు బన్నస్వరములేబెట్రి । నాలుగుపేలుజేయు నానుమెడవేస్రి ।
పదివేలుజేయు పతకములువేసిరి । ముత్యాలపోగులు ముదముతోనుంచిరి ।
ఆకిరీటముభరతునికె అమరనుఅని । తనశిరస్సుకిరీటము భరతునికిపుంచే ।
గంధమ్ముకస్తూరి కలపనంబుజేసి । అప్పుడుతమ్ములకు అలదెరాఘవులు ।
వీవనబుచ్చుకు విసరుచుండగను । సంతోషవారధి తేలెరాముండు ।
అచ్చకర్పూరాన తాంబూలమిచ్చె । అంతఃపురమ్ములో లోగిళ్ళలోను ।
అలంకరించిరిమూడు మహలులుతమకు । ఏడునిలువుల కనకమేడల్లలోను ।
పానుపుమీదనే పచ్చావళించిరి । పట్టుతలగడయో పూలపెక్కాలు ।
ఆమంచిపాన్పున అవిచాలనుంచె । ప్రొద్దోయిబూసినవి పొన్నపువ్వాలు ।
ఆమంచిపాన్పున అవిచాలబరచి । నిశోయిపూసినవి సిరాంబరాలు ।
ఆమంచిపానుపున అవిచాలపరచి । ఇంకానుపువ్వులు ఏమేమిమైన ।
కావిళ్లదెచ్చేరు కలవపువ్వుల్లు । ఆమంచిపానుపున అవిచాలబరచి ।
జాజికాయజాపత్రిలవంగాలు । మంచిపరిమళాములే బాగుగనుంచిరి ।
నవరత్నఖచితమౌ సరుమపీఠమున । ఫలములుపంచపదార్థములనుంచిరి ।
బంగారుచెంబుతో పానకంబుంచిరి । నిలువుటద్దమ్ములే నిలిపిరచోట ।
మాణిక్యదీపాలు మరివెలుగుచుండ । కర్పూరదీపాలు ఘనముగానుంచిరి ।
పచ్చకర్పూరాన తాంబూలాలుంచ్రి । రావోయిహనుమన్న వాయునందనుడ ।
శీఘ్రానకౌసల్య నగరికేతెంచు । తల్లుల్నిదోడుకొని శీఘ్రానరమ్ము ।
ఆపలుకులువినిసంతోషమునను । ఏతెంచెకౌసల్య నగరిలోపలికి ।
ఏమోయిహనుమాన్లు యిటువచ్చినావు । నీవువచ్చినపనులు యెరిగించుమనెను ।
అయ్యశ్రీరాములు మిమ్ములనుయిపుడు । తోడుకొనిరమ్మని సెలవిచ్చినారు ।
ఆపలుకులువినిసంతోషమునను । ముత్యాలపల్లకి యెక్కెకౌసల్య ।
పచ్చలపల్లకె యెక్కెకైకమ్మా । సుమిత్రసువర్ణంపుపల్లకియెక్కె ।
తనయులమేడలకు తల్లులేతెంచిరి । అల్లంతదూరాన తల్లులనుజూచి ।
వలగొనిముమ్మారు ప్రదక్షిణముజేసె । తప్పకదండ నమస్కారములుజేసి ।
ముత్యాలగద్దెపై తల్లులనుయుంచి । రత్నసింహాసనమున తమరుగూర్చుండ్రి ।
తనయులశృంగారముతల్లులుజూచి । దశరథులనుతలచుకొనికన్నీరుదెచ్చె ।

దశరథులులేని వెలితొక్కటేగాని । ఉన్నవెల్తులులేవు యువిదరోమనకు ।
రావోయిహనుమన్న వాయునందనుడా । శీఘ్రానఅశ్వములసాలకేతెంచు ।
ఉత్తమయినశ్వాల తోడితెమ్మనిరి । గంగజలములుదెచ్చి కడిగితళ్వోత్రి ।
అర్చించిపూజించి నైవేద్యమిచ్చె । ముత్యాలహారము ఖముందరవేసి ।
పగడాలహారములు పలకసరులేస్రీ । ఛెంకిభేరీవారు బిరుదులుదెచ్చి ।
తెచ్చిరిఅయోధ్య వీథులనుంచిరి । నివాళ్ళుదెమ్మనుచు సెలతలకుసాటించిరి ।
హారతులుసతుల దెమ్మనుచుసాటించిరి । నివాళ్ళుదెచ్చిరి సెంతలందరును ।
హారతులుదెచ్చిరతివలందరును । బంగారుపావాలు భరతునకునిచ్చె ।
అంగీకమములు సౌమిత్రికియిచ్చె । బాహుదండలు శత్రుఘ్నునకిచ్చె ।
అట్టియాదశరథులు యెక్కేటిగజము । శ్రీరాముని మోతునని కరముపొంగుచు ।
కుడిజంఘలీడ్చుకొని పొంగుచువచ్చె । అశ్వములనెక్కుమనిరి ఆరాఘవులు ।
ఈమునులుయుండగా మీరుయుండగను । అశ్వములనెక్కేటి ధర్మమాయనెను ।
వివాహమప్పుడూ వేడుకప్పుడు । తప్పులేదనుమిమ్ము సౌమిత్రియనెను ।
అశ్వరత్నాలెక్కి రన్నదమ్ములు । భద్రగజంబునెక్కిరి శ్రీరాఘవులు ।
కంచుమద్దెలవారు కమ్మకొనిరాగా । పాటకులుపాడగా భటులుపొగడగను ।
నైవారములుజేసిరి కవులిరుగడలా । పాడుచుఅప్సరా స్త్రీలుయాడగను ।
రాజద్వారమువెడలిరి రామచంద్రులు । ఒప్పైనసౌధములు యెక్కేటివారు ।
ఉప్పరములమీద నిలచేటివారు । కర్పూరహారతు లిచ్చేటివారు ।
కనుదృష్టితప్పక చూచేటివారు । కరుణాకరులనుజూచి పలికేటివారు ।
వజ్రంపుగొడుగులు వారుపట్టగను । నగరిలోపలకొచ్చె నారాయణులు ।
తనయులకుయెదురు చనుదెంచెకైకేయి । పచ్చకూశ్మాదెచ్చి బడిసివేయించె ।
అనేకశల్లాలు బడిసివేయించె । పచ్చంగవేసినా పందిళ్ళలోను ।
అనుజులతోనిలచి రాఘవులు । శ్రీరాఘవునిజూడ అతివేడ్కతోను ।
దిక్కుదిక్కులవారు గ్రిక్కునవచ్చిరి । ఆంజనేసుతుడయిన హనుమంతుడప్పుడు ।
మునుచేతబెత్తములు బార్లుజేయించె । బారులుజెయ్యగా భరతుండుజూచి ।
శుభకరంబుసజనులు జూడవచ్చితే । యింతనొప్పింతురా ఈప్రజలనెల్ల ।
ఇందులోమనకెవరు అన్యులున్నారు । అనియిట్లుభరతుడు పలుకకాడినుచు ।
చెలగిచెలగీ బార్లుజేయుచున్నారు । పొట్టివారంతాను నిలుచుండిచూడా ।
నీలవర్ణపుస్వామిని సెలతలుజూచిరి । కరుణాకరులను జూచికాంతలిట్లనిరి ।

మెత్తన్నిశయ్యపై మెనొత్తురామా । పూరిశయ్యపైన పవళింపనోపె ।
భక్తవత్సలుడైన పరమపావనుడు । సృష్టికొరకై సీతతోడనుబుట్టి ।
అనుజులతోటి అరణ్యములకరిగే । పాపాత్మురాలైన కైకేయివల్ల ।
అడవులకువెళ్లినా అచ్యుతుండితడు । అమహారాజుకే అవిజయమైనా ।
భరతుడుమహారాజుని జూస్తిరాయనెను । ఉత్తమైనాఅశ్వాల్ని యెక్కివున్నారు ।
అర్కతేజముకంటె మిక్కిలిగవెలుగు । సౌమిత్రితమ్ముడే శతృఘ్నుడనిరి ।
భరతుడుసౌమిత్రి శతృఘ్నుడును । వచ్చిరనిహనుమన్న ముందారజెప్పె ।
ముమ్మారువలగొని ప్రదక్షిణముజేసి । సాష్టాంగదండ నమస్కారములుజేసె ।
పాదములపైనున్న కొమాళ్ళనెత్తి । దీవించితల్లులూ దేవవాక్యమున ।
సతులతోసౌభాగ్య పదవనుభవిస్తు । అభివృద్ధిపొందండి అయోధ్యలోను ।
భరతుడుసౌమిత్రి శతృఘ్నుడును । వచ్చిరనిహనుమన్న ముందారజెప్పె ।
ముమ్మారువలగొని ప్రదక్షిణముజేసి । సాష్టాంగదండ నమస్కారములుజేసి ।
పాదములపైనున్న తమ్ములనుయెత్తి । దీవించెశాంతమ్మ దేవవాక్యమున ।
సతులతోసౌభాగ్య పదవనుభవిస్తు । అభివృద్ధిపొందండి అయోధ్యలోను ।
భరతుడుసౌమిత్రి శతృఘ్నుడును । వచ్చిరనిహనుమన్న ముందరజెప్పే ।
ముమ్మారువలగొని ప్రదక్షిణముజేసే । పాదములపైనున్న మరదులయెత్తి ।
దీవించెజానకి దేవవాక్యమున । సతులతోసౌభాగ్య పదవనుభవిస్తు ।
అభివృద్ధిపొందండి అయోధ్యలోను । భరతునిహస్తంబు తాబట్టుకొని ।
భరతుడానీవెంత బుద్ధిశాలివి । తమ్ములుఅయినాను మీరెసుమీమాకు ।
మరుదులుఅయిన మీరెసుమీమాకు । సహోదర్లులేక తమరిప్పుడూను ।
ఆభ్రాతృకన్యలము అయివుంటిమనిరి । భరతుడుమాళవి యిల్లడఅనెను ।
సౌమిత్రిహస్తంబు తాబట్టుకూని । సౌమిత్రినీవెంత బుద్ధిశాలివి ।
తమ్ములుమైనను మీరెసుమీతమకు । మరుదులుఅయినాను మీరెసుమితమకు ।
సహోదరులులేక తమరిప్పుడును । అభ్రాతృకన్యలము అయివుంటిమనిరి ।
సౌమిత్రీఊర్మిళా ఇల్లడఅనెను । శతృఘ్నుహస్తమ్ము తాబట్టుకుని ।
శతృఘ్నుడనీవెంత బుద్ధిశాలివి । తమ్ములుమైనను మీరుసుమీతమకు ।
మరుదులుఅయినను మీరెసుమితమకు । సహోదరూలేక తమరిప్పుడును ।
అభ్రాతృకన్యలము అయివుంటిమనిరి । ముగ్గురువెనుకను అబలసుమిఅన్న ।
మూడుమాటలమీరు తప్పులెన్నకుమి । ఒకమారుతాంబూల మియ్యవచ్చినను ।
వద్దనిశతకీర్తి వూరికేయున్న । గర్వియనితొచకుమి నీమనసులోను ।

రెంతవమాటికే పలికినగాని । గండ్రినితోచకుమి మీమనసులోను ।
ముగ్ధలుగారటోమీరుజానకీ । మీవెనుకచెల్లెళ్ళు ముగ్ధలేగార ।
కుములుగూడనిముందు కుంకట్లుకురుబా । పతికోసమితవపులకు యేగినవానవు ।
మాయమృగమునుబట్టితెమ్మన్నదానవు । ముగ్ధలుగారపోమీరుజానకి ।
మీవెనుకచెల్లెళ్ళుముగ్ధలేగార । అనియిట్లుశత్రుఘ్ను పలుకగావినుచు ।
తలవంచుకొనిసిగ్గున తానూరకుండె । తలవంచుకనిలుచున్న కోడలనుజూచి ।
కౌసల్యయేతెంచియిట్లనిబలికె । ముగ్గురువెనుకను నుందడేపీడు ।
మూడుమాటలు ఆయతప్పులెరుగాడు । గాంభ్రవుపలుకులు పలుకనేటికి ।
ఆనియిట్లుజానకిని ఆడనేటికి । తల్లన్నభాషలు తనయునికిదెలసీ ।
ముమ్మారువలగొని ప్రదక్షిణముజేసి । సాష్టాంగదండనమస్కారములుజేసె ।
యెందుకూజానకీ వప్పగిస్తావు । చెల్లెళ్ళనిన్నేమి యుపరిస్తారు ।
శత్రుఘ్నుడుశతకీర్తి యిల్లడఅనిరి । ముత్యాలచౌకిలో రత్నాలపాన్పు ।
పణతులుభరతునికి ఆయత్నమనిరి । బంగారుచౌకిలో రత్నాలపాన్పు ।
చేడెలు సౌమిత్రి కాయత్నమనిరి । చిలుకచిత్రపుమేడ చెంగల్వపాన్పు ।
చేడెలు శత్రుఘ్నుని కాయత్నమనిరి । మాళవిఊర్మిళా మగువశతకీర్తి ।
వచ్చిరనిహనుమన్నముందరజెప్పె । ముమ్మారువలగొని ప్రదక్షిణముజేసి ।
సాష్టాంగదండనమస్కారములుజేసి । పాదములపైనున్న కోడళ్ళనెత్తి ।
దీవించిరిఅత్తలు దేవవాక్యమున । పతులతోసౌభాగ్య పదవనుభవిస్తూ ।
అభివృద్ధిపొందండి అయోధ్యలోను । మాళవిఊర్మిళమగువశతకీర్తి ।
వచ్చిరనిహనుమన్న ముందరజెప్పె । ముమ్మారువలగొని ప్రదక్షిణముజేసి ।
సాష్టాంగదండనమస్కారములుజేసె । పాదములపైనున్న మరదళ్లనెత్తి ।
దీవించె శాంతమ్మ దేవవాక్యమున । పతులతోసౌభాగ్యపదవనుభవిస్తూ ।
అభివృద్ధిపొందండి అయోధ్యలోను । మాళవిఊర్మిళా మగువశతకీర్తి ।
వచ్చిరనిహనుమన్న ముందరజెప్పే । ముమ్మారువలగొని ప్రదక్షిణముచేసి ।
సాష్టాంగదండనమస్కారములుచేసె । పాదములపైనున్న చెల్లెళ్లనెత్తి ।
దీవించెజానకిదేవవాక్యమున । పతులతోసౌభాగ్య పదవనుభవిస్తు ।
అభివృద్ధిపొందండి అయోధ్యలోను । మాళవిహస్తంబు తాబట్టుకుని ।
మాళవినీవెంత బుద్ధిశాలివి । భరతునివంటి పతినిగలుగుటకు ।
నీవుచేసినపూర్వ పుణ్యమేతల్లి । అతిపరాక్రమశాలి అమ్మనీవిభుడు ।
మనసులోమరిజాణ వాడుసుమిఅతడు । భరతునిచిత్తాన గురుతెరిగిలిపుగు ।

ఊర్మిళహస్తములు చేతబట్టుకొని । నీకేమిజెప్పుమను నేనుఊర్మిళ ।
నీవుయెరుగవటమ్మ బుద్ధిశాలివి । అతిమాటకారియో అమ్మనీవిభుడు ।
వసుధలోమరిజాణ వాడునుమిఅతడు । సౌమిత్రిచిత్తమును గుర్తెరిగితివగు ।
శతకీర్తినీజూచి యోతానుజానకి । శతకీర్తిహస్తమును చేతబట్టుకుని ।
నీకేమిజెపుదును నేనుశతకీర్తి । నీవుయెరుగవటమ్మ బుద్ధిశాలివి ।
పుయ్యమనక చందనముపుయ్యబోకుమీ । పుయ్యమంటెనీవు పూరుకోకుమి ।
ఒకమాయతాంబూల మియ్యవచ్చినను । వద్దనిశతకీర్తి పూరికేయుండ ।
రెండామాటికే బిలచినగాని । పలుకుమీశతకీర్తి పద్మాయతాక్షి ।
బంగారుపావాలు తొడగరేతల్లి । వెయ్యవేమీపతి వర్వారిలోకి ।
వారివారిపాన్పున గూర్చుండబెట్రి । ఆశీర్వాదముచేసి అక్షంతలిచ్చి ।
శతకీర్తినిబంపక తానూరకుండె । శత్రుఘ్నుదేతెంచి యిట్లనిబలికె ।
అమ్మరోవినవమ్మ అమ్మకౌసల్య । నీముద్దుకోడలిని చెప్పంపవమ్మా ।
చెలికత్తెలాతోను ఆడుచున్నది । ఎత్తుకుపొమ్మని వెలదితాబల్కె ।
చెలికత్తెలాతోఆడేటి శతకీర్తిజూచి । శత్రుఘ్నునిపాన్పున ఆడుదువురమ్మి ।
అనియిట్లుకౌసల్య చయ్యనబిలుచుకొని । శత్రుఘ్నునిశయ్యకు తానుబంపించె ।
శతకీర్తివచ్చేటి తేజమ్ముజూచి । కంచుశ్రీస్తంబాలు కాంతలునుమణగె ।
మాణిక్యపుదిపాలు మరివెలుగవాయె । శత్రుఘ్నునిపానుపున గూర్చుండబెట్రి ।
ఆశీర్వాదముచేసి అక్షంతలిచ్చిరి । మాణిక్యాలఘుడియలు శాంతమ్మబెట్టె ।
రావోయిహనుమన్న వాయునందనుడా । శీఘ్రమునజానకి నగరికేతెంచు ।
శృంగారముగాను వేంచేయుమనుమి । ఆమాటవినియపుడు సంతోషమునను ।
శీఘ్రానజానకీ నగరుకేతెంచె । అమ్మశ్రీరాములు నన్నంపినారు ।
శృంగారముగాను వేంచేయుమనిరి । ఆమాటవిని యపుడుసంతోషమునను ।
ముత్యమ్మునాకురులు మురిపానవిప్పి । పగడంపునాకురులు బాగుగాదువ్వి ।
చెంపకొప్పుబెట్టి చెలియజానకి । ముడిచెనాకొప్పులో మోదమలరగను ।
మొగలిరేకులుజుట్టె మోదమలరగను । భండారమేలేటి ప్రజలబిలిపించి ।
తాళములచేతనే పెట్టెలుదీయించి । భరణాలుదెప్పించి పైకప్పులుదీసి ।
ఘట్టిమెట్టెలుబెట్టి కడియములుబెట్టి । అందెలుచరణారవిందములబెట్టె ।
చిట్టికెనబొద్దులుబెట్టి పిల్లేళ్లుబెట్టి । బొబ్బిలికాయలే వీరమద్దులను ।
అన్నివ్రేళ్ళకును అమరించినారు । సుద్ధసువర్ణాన చేయించినట్టి ।
సూడిగాజులుబెట్టె సుదతితనచేత । చేమపూకడియములు హస్తకడియములు ।

చెన్నుమీరగసీత చేతులనుంచే । నవరత్నఖచితమున సరులొప్పుచున్న ।
గిరగిరంబులునుంచె తానుఆశాంత । ఇంద్రకావిరవికలు ఈడుగావన్ని ।
చంద్రకాంతిపురవికె తొడిగించిరపుడు । సందిటిదండలుబెట్టి తావేజులుబెట్రి ।
దండకడియములు ధన్నస్వరములుంచ్రి । నవరత్నపువంకీలు నాతికినియుంచిరి ।
చేదెకుయింపైన చెవులపువులుబెట్రి । బలుపైనముత్యాల పాపిటచేరులను ।
చేరుచుక్కవుంచె చెలియజానకి । జానకియెంతయు చెలువారుచుండ ।
చేరుచుక్కావంటి మరవచ్చిజూచి । తెమ్మనవేజానకి తొడుగులాయనెను ।
మునుపుగౌతముడుదెచ్చిచ్చినాడన్ని । అవిదెచ్చిజానకికి అలంకరించిరి ।
నాగలోకముననున్న ఫణీంద్రుడపుడు । నవరత్నపుతొడుగులు యిచ్చినాడనుచు ।
అవిదెచ్చిజానకికి అలంకరించ్రి । అగ్నిహోత్రుడు మెచ్చిచ్చినాడనుచు ।
అవిదెచ్చిజానకికి అలంకరించిరి । మూడువేలుజేయునాను మెడవేసి ।
సోగకన్నుల కాటుకలుదీర్చె । కస్తూరితిలకంబు కాంతకుదీర్చి ।
బంగారునీరుతోపరిపూర్ణమైన । పట్టుచీరాదెచ్చి కట్టించిరపుడు ।
ఘంటలవడ్డాణము కాంతకువుంచిరి । ఆందమయిన మొహర్ల పేరులనుంచ్రి ।
గంధమ్ముకస్తూరి కలపంబుజేసి । అప్పుడుజానకికి అలదెశాంతమ్మ ।
పచ్చకర్పూరాన ఆకుమడచిచ్చి । బంగారునీరుతో పరిపూర్ణమైన ।
పట్టుశాలులుదెచ్చి గవిశనలవేసిరి । వయ్యారినడకతో పయ్యదజార ।
వారచూపులుజూస్తువచ్చెనాదేవి । అల్లంతటశ్రీదేవి రాకలుజూచి ।
కలకలనవ్వుతు పలికెరాఘవులు । వేసంగికాలాన పచ్చన్నిపూరి ।
మేసినగోవులకు ఆనందమేను । పరమపతివ్రతలైన స్త్రీలకందరికి ।
పతిరాకజూచితే సంతోషమౌను । పాలునుపంచదార కలసియున్నట్లు ।
శ్రీరాములుసీత కలసిరపుడు । పాలునుబెల్లంబు కలసియున్నట్లు ।
భరతుడుమాశవి కలసిరప్పుడు । జీలకర్రబెల్లంబు కలసియున్నట్లు ।
సౌమిత్రియూర్మిళ గలసిరపుడు । ఒకమారుతాంబూల మియ్యవచ్చినను ।
వద్దనిశతకీర్తి యూరికెయుండె । సంవాదముచెయ్య జాలనీతోటి ।
సరగునశయ్యపై తాద్రోసివేసె । ప్రాణాలుమూర్ఛిల్లి దద్దిల్లిపోయే ।
అందరుజెప్పి అప్పగించినట్లు । అప్పుడేశత్రుఘ్ను డతిభీతినొందె ।
శతకీర్తినెత్తియో తొడలపైనుంచి । కర్పూరరజమంత కర్ణములనూదె ।
అచ్చపన్నీటను కన్నులుగడగే । శత్రుఘ్నుకోపదారని యెవరినోటా ।
ఎవరినోటాపైని వినిజడసితివేమొ । ఎవరికైనా కోపదారినేగాని ।

సీకుశాంతుడసుమ్మీ నిజమునామాట । పాలునుపంచదార గలసియున్నట్లు ।
శత్రుఘ్నుడుశతకీర్తి గలసిరప్పుడు । అతివకలగనిలేచి అతిభీతినొంది ।
శత్రుఘ్నుడు శతకీర్తినేమిజేసెనో । శత్రుఘ్నుడు శతకీర్తినేమిజెయ్యడు ।
అహారమార్పాళ్ళుఅని జెప్పసతికి । సాహంసందేడుపాళ్ళ అనిజెప్పెసతికి ।
డేపిడిముందరసున్న హనుమంతునిబిలచి । వేగానభేరీలు వేయించుమనిరి ।
భేరీమృదంగములు భోరుగొల్పగను । అదరిపడిలేచిరి అన్నదమ్ములును ।
భరతునిపైరెండు పసుపుడాగులు । సౌమిత్రిలలాటమున కుంకుమబొట్టు ।
శత్రుఘ్నునిచెక్కిట కాటుకరేఖా । ఆకుంకుమబొట్టు అమరియున్నది ।
ఋష్యశృంగుడుజూచితే గేలిజెయ్యడ । రావోయిహనుమన్న వాయునందనుడా ।
భరతునికిసౌమిత్రికి శత్రుఘ్నునికి । భోజనంబులువేగ కావలెనుసుమీ ।
శీఘ్రముగశాంతమ్మ నగరుకేతెంచె । వందనంబులుజేసి ముందరనిలచి ।
అమ్మశ్రీరాములు మమ్మంపినారు । భరతునికిసౌమిత్రికి శత్రుఘ్ననికినీ ।
భోజనంబులువేగ కావలెననిరి । ఆమాటలువినియపుడు సంతోషముగను ।
నీలవేణివిప్పుపై కొప్పుతూలాడ । నెలతపాపిటక్రింద బొట్టుతూలాడ ।
గాజులుధవళస్వరములు మ్రోయగను । ఆయత్నములుయాయె వేగరమ్మనుమీ ।
ఆట్టివసరానకౌసల్య మహాదేవి । పళ్లెరములమర్పించె పరమహర్షమున ।
మేలుగంగాజలాల్పానీయముంచిరి । సుందరిపెరిటిదే సోద్యంపుసురటీ ।
వడ్డించెఅయోధ్య వల్లభులపంక్తి । చిక్కుడికాయా చిరిపొట్లకాయా ।
కాకరకాయతో గారవడియములు । అరటికాయమొదలైన అరువదికూరల్లు ।
అట్టెవడ్డించిరా అచ్యుతులపంక్తి । పనసకాయమొదలైన పాకంపుకూరలు ।
చాలవడ్డించిరా సర్వేశ్వర్లపంక్తి । సిరసేవపాయసము చిప్పపాయసాన్నము ।
సజ్జపాయసాన్నము సఖియలొడ్డించిరి । రాజనపుఅన్నములు రమణిశాకములు ।
సాగివడ్డించిరా సర్వేశ్వర్లపంక్తి । సెనగపప్పుమంచి సిరిశెనగపప్పు ।
వలువుపప్పులతోటి అమరవడ్డించిరి । అప్పుడమ్ములుమంచి అతిరసంబులును ।
అమరవడ్డించిరా అచ్యుతులపంక్తి । పచ్చళ్ళుసిరికిలే పణతులేవడ్డించ్రి ।
కీలుకుడకలనేతులు చాలవడ్డించిరి । వారివారికిప్రేమ ప్రియములుజెప్పి ।
బంధుకొట్లాతోను తమరారగింత్రూ । ఆనాడులంకలో ముచ్చటలన్నీ ।
జెప్పుకొనుచువారు భుజియింపుచుండ్రి । ఆనాడురావణుని ముచ్చటలుయన్నీ ।
జెప్పుకొనుచువారు భుజియింపుచుండ్రి । ఆనాడుఅడవిలో దుంపలుయన్నీ ।
ఇవికూరపులనసీ తమరారగింతురు । అప్పుడుహనుమన్నను మరచియుండంగ ।

పులుకుపులుకుమనీ వచ్చెహనుమాన్లు । ఇంటివాడవుగనుక నూరకుంటిమి ।
హొత్తునగూర్చొమ్మిక ఉత్తమపురుష । నీవంటిబంధుండునేవంకలేదు ।
నీవుండగాగదాసతిని దెచ్చుకునీ । అయోధ్యపట్నమ్ము యేలగలిగితిని ।
నీవుండగాగదా తమ్ములపంక్తి । భుజించగలిగితిని హనుమన్న వినుమ ।
హొత్తునగూర్చొమ్మిక ఉత్తమపురుష । హొత్తునగూర్చుండ ఉత్తముదగాను ।
సర్వేశుభోజనము తాగాగజూచి । ముందరాపళ్యెమ్ము యెత్తుకొనిబోయే ।
తాబోయి హనుమన్న అవిసిచెట్టెక్కె । దాకొకటి ఒకముష్టకొమ్మపై నుంచే ।
ఆందుమీదపళ్యెము అందిపడవేసే । వృక్షమునకెదురుగా రామచంద్రులు ।
చెయిజాచిహనుమన్నను రమ్మనిబిలచె । రామచిలుకవలె చేతిపై వాలే ।
చేతిపైహనుమన్నను ధరణిపై దించి । ముత్యాలహారమ్ము మెచ్చిమెడవేసే ।
ఈపాటమెవరైన పాడినవిన్న । పరబ్రహ్మలోకంబుపరమాత్మలిచ్చు ॥

ఊర్మిళాదేవి నిద్ర

(కిటతకిట, కిటతకిట, కిటతకిట....,)

శ్రీరామభూపాలుడూ । పట్టాభిషిక్తుడై కొలువుండగాను ।
భరతశత్రుఘ్నులపుడూ । సౌమిత్రి వరుస సేవలు సేయగా ।
మారుతాత్మజులపుడూ । రాఘవులజేరి పాదములొత్తగా ।
సుగ్రీవుడా కొలువులో । కూర్మితోనమ్రుడై కొలువుండగా ।
తుంబురులు నారదులునూ । యేతెంచినిలచి గానముసేయగా ।
రంభాదులాసభలలో ఇంతిశుభ । రమ్యమున నాట్యమాడా ।
సనకాదిమౌనీంద్రులూ కొలువులో । శాస్త్రములు తర్కించగా ।
సకలదేవతలుగొలువ । ఉపయాన పుష్పవర్షముగురిసెను ।
సభయంత కలయజూచి । యేతెంచె సంతోషమునజానకీ ।
పతిముఖముజూచి నిలచి । వినయమునపట్టి అంజలిగ్రక్కున ।
దేవదేవేంద్ర వినుమా । విన్నపముతెలిపేను చిత్తగింపు ।
ధరణీశు డవతరించ । ఒకచిన్నమనవి కద్దనిపలికెను ।
ముందుమన మడవులకును । పోగానుముద్దు మరదివెంటనూ ।
పయనమైరాగజూచి తనచెలియ । పయనమాయెను ఊర్మిళా ।
వద్దునీవుండుమనుచు సౌమిత్రి । మనలసేవింప వచ్చే ।
నాడుమొదలు శయ్యపైకనుమూసి । నాతి పవళించుచున్నది ।
యికనైక యానతిచ్చితమ్మని । యింపుముఖి కడకంపుడి ।
ప్రాణపత్ని యీలాగుసకూర్మితో । పలుకంగ వినిరాముడు ।
తలపోసిచూడ నెంతేతనమదికి । తగువిచారము బుట్టెను ।
ఆశ్చర్యపడి రాముడుగ్రక్కున । అన్నలక్ష్మణ రప్పుమనె ।
రమ్మిలక్ష్మణ గ్రక్కునయుచితమా । రమణి నెడబాసియుంట ।
తడవాయెయికనైనను ప్రియురాలి । దగ్గరకునీవుబోయి ।
సరస సల్లాపములచే । దుఃఖోపశ్రమలెల్ల మాన్పవయ్యా ।
అన్నమాటలకు రామానుజుడూ । మహాప్రసాదమనుచు ।
అనిపించుకుని గ్రక్కునాసభవిడచి । చనుదెంచె తనగృహముకు ।

వచ్చెలక్ష్మణుడు వలపుసొంపు । వాకిట్లగడచివచ్చి ।
కేళిగృహము జొచ్చియులక్ష్మన్న । కీరవాణినిజూచెను ।
కోమలిపాన్పుపైని వత్తిగిలి । కోకసవరించివేగో ।
తొడుగులు ధరించివేగా । చల్లనీ తప్లి పూరించెమేనా ।
ప్రాణనాయకి పాన్పునకూర్చుండి । ధ్యానించె విరహమ్మునా ।
కొమ్మనీముద్దుమొగము । సేవింప కోరినాదేవయుప్రియ ।
తాంబూలమేదమాయెను । ఓపెనే ననుమోవి చిగురుకొనతా ।
అమృతధారలు కురియగాపలుకవే । ఆత్మపల్లనసేయవే ।
చిటితామరలుబోలెడి । పాదములసేవింపవేస్వర్ణము ।
తస్ను తామరవియున్నఆకొమ్మ । లమకమున వణకవొడగే ।
అయ్యమీరెవ్వరయ్యామీరింత । యాగడంబులకొస్తిరి ।
నంపుగొందులువెతుకుచు । మీరింత తప్పుసేయగవస్తిరి ।
ఎప్పుడునులేనివేళమీరిపుడు । యేకాంతములకొస్తిరా ।
మాతండ్రిజనకరాజు వింటెమిము । ఆజ్ఞసేయకమానడు ।
మాయక్కవారువిన్న మీకెపుడు । ప్రాణములకు హానివచ్చు ।
మాఅక్కమరదివిన్న మిమ్మిపుడు । బ్రతుకనివ్వరుజగతిలో ।
హెచ్చయిన వంశానికి । అపకీర్తి వచ్చెనేనేమిజేతు ।
కీర్తిగలయింటబుట్టి । అపకీర్తి వచ్చెనేనేమిజేతు ।
ఒకడాలిగోరె కాదాఇంద్రునికి । ఒడలెల్ల హీనమాయె ।
పరసతినికోరెగాదా రావణుడు । మూలముతో హతమాయెను ।
ఇట్టిద్రోహములు మీరుమెరిగుండి । యింతద్రోహముకొస్తురా ।
ఆడతోడాబుట్టరా । మావంటి తల్లిలేదామీకును ।
అనుచుఊర్మిలపలుకగా లక్ష్మణుడు । వినినగవియిట్లనియెను ।
శ్రీరాముతమ్ముండనే అతడనగ । సృష్టిలోనొకరుగలరా ।
జనకులబిడ్డనిగాన పేభూమిలో । జనకులనగానెవ్వరు ।
శతపత్రములోబుట్టినా చేడెరో । సీతకుమరదిగాన ।
సీతయనగానెవ్వరూ సృష్టిలో । సృష్టిశనేనుమెరుగా ।
భూమి నూర్మిళవందురే । ఏపేరుబొంకకు జూపట్లను ।
దశరథుల నెడబాసియు । అక్కడణానకే చెరబోయెను ।
రావణునిసంహరించి ఆసీత । దేవితోడుకు వస్తిమి ।

చేకొన్నయిందు వదనాలోకాప । కీర్తితేలోనాదును ।
సీతమరదిని గానజేసేడెరో । దయయుంచి మేలుకొనవే ।
నిన్నుబాసినది మొదలూప్రాణసఖి । నిద్రహారము లెరుగనే ।
నీవులేవకయున్నను ఓసఖి । ప్రాణములు నిలుపలేనే ।
అనుచుకన్నుల జలములుజారంగ । లక్ష్మణుడు తాబలికెను ।
కత్తివరదీసి యప్పుడులక్ష్మణుడు । తావేసు కొందుననెను ।
అనుచు వాదముసేయగా । ఊర్మిళ దద్దిల్లిపడిలేచెను ।
ప్రాణేశుడగుట దెలిసికోమలికి । ప్రాణములు తేజరిల్లె ।
పతిపాదపద్మములకు అప్పుడూ । పంకజాక్షి మ్రొక్కెను ।
పాదముల పయినియున్న । తనపతిని కరమునాలేవనెత్తి ।
గ్రుచ్చికౌగిట చేర్చుకుకాంతకు । కళ్ళజలములు దుడిచెను ।
మాతండ్రిజనకరాజు మిమునమ్మి । మరచి కళ్యాణమిచ్చె ।
మానవంతుల్లు డనుచుతెలియకా । మదినియుప్పొంగు చుండె ।
చిత్తమొకదిక్కునుంచి సమయమున । చిన్నబుత్తురు యింతులా ।
అనుచుఊర్మిళ బలుకగా । లక్ష్మణుడుమనసులో చింతింపుచు ।
దుఃఖవశమున బలుకుతూయుండేటి । సుదతి భావమ్మెదెలసీ ।
చింతింపనికనేటికే ఓబాల । అనియిట్లు లాలింపుచు ।
తరుణి పదునాలుగేండ్లూ । నినువిడచి ధరియిస్తినేప్రాణము ।
ఆహారనిద్రలును యెరుగనే । అతివనీమీదయాన ।
పుణ్యపురుషులస్త్రీలను యెడబాపి । పూర్వజన్మమున మనమూ ।
ఎన్నెన్నియుగములైనా ఇదిమనకు । అనుభవించక తీరదు ।
సతిపతులచింత జూచికౌసల్య । సంపెంగ నూనెదెచ్చి ।
రత్నపీఠములనుంచి కౌసల్య । దంపతుల శిరసంటెను ।
గంధముటకలిదెచ్చియుఓచెలియ । పన్నీటజలకమార్చె ।
పైపైనవలిపట్టుతో లక్ష్మణునికి । మేలుతళ్కొత్తిరపుడు ।
బంగారుపూలపట్టు ఊర్మిలకు । బాగుమీరగ గట్టెను ।
కోటిసూర్యదీప్తితోవెలిగేటి । పైపైనరవికతొడగె ।
ఆభరణములుసొమ్ములు । ఆయాదిలక్ష్మికే యలంకరించి ।
ముత్యాలతిరుచూర్ణము లక్ష్మన్న । ముద్దుముఖమునదీర్చెను ।
వెలలేనిమాణిక్యముపతిగూడి । నిలువుటద్దముజూచెను ।

సిగ్గుపడిశిరసొంచుకుడిర్మిళా । చిరునవ్వుతోనిలచెను ।
భోజనపుశాలలోను । ఆయాజి ముత్యాలపీటమీద ।
రాజశేఖరులప్పుడు । దేవేంద్ర భోగముతో నుతుప్పించెను ।
పరవలామాణిక్యమారమ్మని । మగువవోడుకునచ్చెను ।
మురిపెంపుసిగ్గుచేతా । చిలుకలా కొలికి ముఖముముంచుకు ।
హంసనడకలచేడెలాపాదముల । అందెలుబురవముసేయ ।
వయ్యారమునజాప్రపూనుండెనొక । యొప్పుల పప్పువలెను ।
పలుకుముద్దులపమ్మను । సుమిత్ర కొడుకుపొత్తునయుంచెను ।
బంగారుపళ్ళెరముల పంప । పదార్థమువడ్డించెను ।
వెండిగెన్నెలనేతులు కౌసల్య । వేడుకతొవడ్డించెను ।
ఆవునెయ్యి అతిరసముల । సుమిత్ర కొడుకునకువడ్డించెను ।
కౌసల్యగారాముడపట్టితో । శాంతతానిట్లుబలికె ।
అన్నపమునాలుగేండ్లు అడవిలో । ఆహారనిద్రలును ।
ఉన్నబడలికలుదీరనేడుమన । యూర్మిళతోనారగించు ।
పిండివంటలునేతులు । బొబ్బట్లుదండిగా నారగించు ।
మీగడపెరుగుమీదు । మక్షిగలువాంఛపీరగన్రాగుడి ।
ఆరగించిలేచిరి సంపూర్ణ । మారగించినిలచిరి ।
గంగజలమునహస్తముా । కడిగితాంబూలములువేయుచుండ్రి ।
చేదెవినవేజానకి నీచెలియ । యూర్మిళాబుద్ధులన్ని ।
భమిడిపానుపున సొలసియుండెనొక । పదునాలుగేండ్లు పణతి ।
కుందనపు ప్రతిమకళలు । ఈకళలు యెందుండిదాగున్నవో ।
దృష్టితగులకుండను । నీలాలనివ్వాళ లివ్వరమ్మా ।
అనిశాంతబలుకగాను వినిసీత । వినయముతో యిట్లనియెను ।
పృష్టంత యేలేటియో । శ్రీరామచంద్ర లక్ష్మణదేవరా ।
భరతశత్రుఘ్నులూ అయినట్టి । పట్టాభిషేకులమ్మా ।
ఇంద్రాదిచంద్రూలను వలపించేటి । చంద్రూలు మీతమ్ములు ।
దృష్టితగులకుండను । నీలాలనివ్వాళ లివ్వరమ్మా ।
అనిసీతబలుకగాను । వినిశాంతనవ్వుచూ నిట్లనియెను ।
అక్కచెల్లెండ్రు మీరుమిక్కిలి । సౌందర్య శాలులమ్మా ।
మాతమ్ములు నలుగురిని । వలపించుజాణలకు దృష్టితగులు ।

అనిశాంత బలుకగాను । వినిసీతనవ్వుచు యిట్లనియెను ।
మాయన్న ఋష్యశృంగునీ । వనములోకూడి యెడబాయకున్న ।
ఏమియెరుగని తపసిని । ఓవదిన కేశించి విడిచినావు ।
తామరకమలమందు । పుట్టియో ధరణిపై నిలువలేక ।
ఈశ్వరునికృపవలనూ నీవుమా । యిల్లుజొచ్చినావు ।
కోమరిసీతనీవు కోడలవు । పావనమాయె గృహము ।
అలసివచ్చిన కౌతుకుకు । సుమిత్రి హంసపానుపుబరచెను ।
పట్టుతలగడలు పరచి । పాన్పుపై పన్నీరుచిలకెంచెను ।
వట్టివేళ్ళసురటినీ ఓకీర । వాణి అక్కడనుంచెను ।
గంధకస్తూరిపునుగు జవ్వాది । గిన్నెలతో తెచ్చుంచెను ।
పచ్చిపోకలుయాకులు । ముత్యాల సున్నమక్కడనుంచెను ।
సంపెంగపువులగాలీ విసరగా । తలుపులప్పుడువేసిరి ।
మల్లెపువ్వులగాలియు విసరగా । శయ్యపై కూర్చుండిరి ।
కీలుకొప్పుపురవిడచి । లక్ష్మణుడు నేర్పుతోజడలల్లెను ।
బొడ్డుమల్లెలు జాజులు । జడపైని శృంగారముగజుట్టెను ।
తాంబూలములు వేయుచు । దంపతులుకలసి ముచ్చటలాడుచూ ।
అక్కచెరబోవు విధముయేమని । యడిగెనప్పుడు ఊర్మిళా ।
సింహవిక్రములు మీరయుండగా । సీతెట్లు చెరబోయెను ।
కౌసల్యమొదలైనా సుమిత్ర । కైకశాంత దేవులూ ।
గద్దెపీటలువేసుకు పుడమున । సద్దుసేయక యుందురు ।
రామలక్ష్మణులుమీరు యుండగా । రమణెట్లు చెరబోయెను ।
అనుచుయూర్మిళ బలుకగా । లక్ష్మణుడువిని మగుడియిట్లనియెను ।
కాలవిధి గడుపవశమా । కడకు నాబ్రహ్మకేయైనగాని ।
అయోధ్యవెడలి మేముఅందొక్క । పర్ణశాలల నుంటిమీ ।
కనకంపు మాయమృగము । ఆపర్ణశాల వాకెటకొచ్చెను ।
ఆమృగము తెమ్మనుచుమీయక్క । స్వామికాళ్ళకు మ్రొక్కెను ।
విల్లంబులు చేతబట్టి । శ్రీరామ చంద్రులువేటవెడలి ।
విల్లంబుతొడిగి వేయా । ఆమృగము వింతైనకూతగూనె ।
హాసీతహాలక్ష్మణా యనికూయ । అతివభీతల్లి పలికె ।
తన్నుబొమ్మని పలికినా । యెరుగవూ తల్లివద్దంటినేను ।

కర్ణహీలంబు లయిన । యెన్నయిన మాటలేనన్నావెను ।
గిరిగీసి యానబెట్టి । పోయితిని మాయన్నదగ్గరకును ।
పోయినంతావేగమే రావణుడు । మాయవేశము తేసుకు ।
నారాయణనుచు వచ్చి । నలినాక్షిఎదుటనే నిలుచుండెను ।
హరిభక్తుడనినమ్ముచూ ఆమగువ । అతివేగ భిక్షవెట్టె ।
పదికలలు చూడగానె । ఆచేడెమూర్ఛ పడిపోవగాను ।
గెట్టితోపెల్లగించి యెత్తుకొని । పోయెనే తనలంకకు ।
పసిడిమృగమును బట్టుకు । శ్రీరామ చంద్రులుయేతెంచిరి ।
వనమంత జూచివెదకి । ఆపర్ణశాలెల్ల వెతకిఅలసి ।
కిష్కింధ పర్వతానవెతుకగా । పరమఋషి సుగ్రీవుడు ।
కౌసల్యతనయులనుచు సుగ్రీవుడు । కానుకలు దెచ్చిచ్చెను ।
కానుకలువిప్పిచూడా । అందులోజానకి తొడుగులుండే ।
తమ్ముడారమ్మనుచును నను బిలచి । నాకుజూపెను తొడుగులు ।
ఇన్నితొడుగులుమెరుగను । శ్రీరామ సూర్యోదయమునకొక్క ।
ఇంపముఖి సావమ్మలయుండెటి । అందెలటునమ్మిస్తిని ।
అంజనీసుతునిబిలచి । ఆరాము డుంగరముచేతికిచ్చి ।
ఆనవాలెల్లజెప్పి హనుమంతు । అంపెనేదేవిజాడ ।
వారధిదాటిపోయి । అశోక వనమెల్ల వెతకిచూచి ।
ఉంగరముచేతికిచ్చి । మాణిక్య మందుకొనిమాటలాడి ।
తిరిగివచ్చివేగమే । శ్రీరామ చంద్రులయెదుటనిలిచె ।
రాజభూపాలచంద్ర మీసతిని । యేవిధమ్మనవెత్తును ।
తలవెల్లజడలుగట్టియుండె ఉదరమున । వెసరుమొలచియుండెను ।
తల్లియుండెటివిధముతలచితే । తాళశక్యముగాదయా ।
దుఃఖవశమునజెప్పిన రాఘవులు । వినిమూర్ఛబోయిదెలసి ।
ఆలంకచుట్టువిడిసి రావణుని । అక్షోహిణిబలముగూల్చె ।
శృంగారముజేసియో తెమ్మనెను । సీతనుతనయెదుటకి ।
తెచ్చిశ్రీరాములయెదుటనిలుపగా । అచ్యుతుండిట్లానెను ।
పదినెలలుచెరయున్నది । భామతో భాషించననిపలికెను ।
ఒట్టుసత్యములేటికీ । ఓరామ చిచ్చుగావించుమనెను ।
ఆకాశమంతపొడవుమంటలో । మావదినెమాటలాడె ।

జగములునిండినయట్టుల । జలముల తటాకమైయొప్పెను ।
పరమపతివ్రతగనుకను మావదినె । పట్టైనేరాముచెట్ట ।
సీతశ్రీరాములకును సృష్టిలో । కట్టిరయోధ్యపురము ।
తాబడ్డక్లేశమ్ములు ఊర్మిలతో । తప్పకుండాజెప్పెను ।
అక్కరోవింటిరయె నేడుమన । చక్రధరుబుద్ధులు ।
నీలవర్ణునిజానకి యెడబాసి । ఘోరమాయడవిలోను ।
పాపకర్మునిలంకలో పదినెలలు । భామచెరయున్నదటవే ।
అనుచుఅందరుపలుకుచు । చింతించి సంతోషమునతేలిరీ ।
అయినకార్యమునకు మనమూ । చింతించి కారణములేదుఅనిరీ ।
పట్టాభిషేకులై నారాఘవుల । జూచిపొంగుచుండిరీ ।
ఊర్మిళావిరహమ్ములూఇది । యెవరు పాడినావిన్నగానీ ।
శ్రీవిష్ణుకైవల్యమూసౌమిత్రి । విష్ణులోకమునిచ్చును ॥

సీత శుభ గోష్టి

క్షేమానఅయోధ్య ప్రవేశమైవారు - జయముతో రాజ్యమ్మేలేవాచునూ
ప్రాణవల్లభుడయిన శ్రీరామచంద్రులు - అవనిజశుభగోష్టి ఆడిగేనే సీత
అవనీజశుభగోష్టి ఆడిగేనే

ప్రేమతోడుతనన్నడిగితివీ గనుక - ప్రియమూన వినిపింతునీనేరమూ
పలుమారునేరమ్ము లెంచీతివనితన్ను - పలికీతెనిన్నేమనందునే సీత
పలికీతె నిన్నేమనందూనే

అనిపలికినప్వాచూ శ్రీరాములప్పుడు - శృంగారమౌచున్న శ్రీతొడలపై
సంభ్రమముతోనున్న సతిజూచికాంతనా - కాంక్షతీరాప్రేమ కళ్లజూస్తి
కాంక్షతీరాప్రేమ కళ్లజూస్తి సీత

హరునివిల్లూఒక క్షణములోపలవిరచి - అవనీజనిన్నూ కల్యాణమొందీ
ఆనందములతో అయోధ్యకునూబోయి - అగభోగాలతో నుంటిమే సీత
అగభోగాలతో నుంటీమే

శుభముహూర్తంవేళ పట్టమూకట్టవలె - ననిశుభద్రవ్యాలను సమకూర్చి
అభిషేకపట్నమూ కట్టించగారాజు - ఆత్మలోఆనందమున పొంగెనేరాజు
ఆత్మలోఆనందమున పొంగెనే

కర్మశేషముచేత ఒకనిదంతనుబొంద - అసురూలఉసురూలు బాపుకొరకూ
తనయుడికి పట్టమ్ముకట్టించుమనికైక - తండ్రితో వాదింపుచుండేనే సీత
తండ్రితోవాదింపు చుండేనే

అశ్లైకానిమ్మనుచు అంతసంతోషాన - ఆమహోత్సవమూలు ఆటునిలిపి
భరతూడ యీరాజ్యమంత నీవేయేలు - రాముడాకానలకు వేంచేయుమనె సీత
రాముడాకానలకు వేంచేయమనే

రావోయిలక్ష్మణా కానలకుబోదాము - రమ్మాని అయోధ్యవెడలీతిమే
సీతవుండామనీ నిన్నూడించితిమి - ఉండకమాతోను వచ్చితివే సీత
ఉండాకమాతోను వచ్చితివే

భరతూడు ఆచిత్రికూటానికేతెంచి - భక్తితో మమ్మూప్రార్థించేనే
నాయొక్కపాదుకలు కోరగానవియిచ్చి - అతని వినయంచేసిపంపితిమే సీత
అతని వినయంచేసిపంపితిమే

పంపీనభరతూడు పంతాముతోడుతా - ప్రతిజ్ఞ దప్పకయుండేనే
నాయొక్క పావాలు పూజించుతూతాను - నందిగ్రామంబోయి యుండేనేసీత
నందిగ్రామంబోయి యుండేనే

లక్షణమ్ములుగలమరిది లక్ష్మణుమనల - రక్షించెనేసీత రక్షించెనే
అందమయినట్టియా పర్ణశాలలోన - ఆనందముగపొంగు చుంటిమేసీత
ఆనందముగ పొంగుచుంటిమే

అలనల్లానాడు లేడిదెమ్మనిసీవు - యేలమమ్మా యెడబాసితివే
మాయలేడీఅదీ యేటికీమృగమని - మర్మమెంచక యెరుగవైతీవేసీత
మర్మమెంచక యెరుగవైతీవే

సీతగుణధీరుడూ లక్ష్మణుకీమనసు - కరిగేటట్టు ఏలపతికితివే
క్షణములోపలదాన్ని తెగవేసిరాగాను - చెల్లునాసీకింత శౌర్యముసీత
చెల్లునాసీకింత శౌర్యము

తమ్మూనిసీవాడు వాక్యములుఅన్నీని - తనకుమ్రొక్కి వినిపించేనే
అబలవీపలుకులూ అవిలెక్కయేమిటి - అనినేను వినియూరకుంటినెసీత
అనినేను వినియూరకుంటినే

కైకనల్లానాడు కంటకాలాడగా - వింటినెఅడవుల్ల లోపలనూ
అనరానిమాటలు హడిలియాడితివని - విననేను ఊరకుంటినెసీత
విననేను ఊరకుంటినె

హర్షముతోజటాయు నీవుపోయినదారి - ఆనవాలుమాకు చెప్పించెనే
ఆదనుజదారికి అడ్డేలవస్తివని - తరువునీడలమేము తడవుంటిమేసీత
తరువునీడలమేము తడవుంటిమే

అవనిజ నీభూషణమ్ములు సుగ్రీవు - డానవాలుమాకు దెచ్చిచ్చెనె
శబరిఫలములుదెస్తె ఆరగించీమేము - శాంతానసంతుష్టి బొందితిమేసీత
శాంతానసంతుష్టి బొందితిమే

పంతానరావణుని పదిశిరస్సులుద్రుంచి - సంతోషమునలంక సాధించగా
అంబూధినీదాటి ఆకపిసేనతో - అంతానుఅచ్చోటి కేతెస్తిమే సీత
అంతానుఅచ్చోటి కేతెస్తిమే

అడవిలోకలగిరులు అన్నివెదకితెచ్చి - అచ్చోట వారిధిగావిస్తిమే
వారిధయినాకట్టి రావణుతలద్రుంచి - వనజాక్షినిన్ను చేపట్టితినే సీత
వనజాక్షినిన్ను చేపట్టితినే

ముక్కోటిదేవతలు ముచ్చటానిపొగడగా - దేవాదిదేవతలు పొగడగాను
దేవాదిదేవతలు జయమనుచుపొగడగా - క్షేమాన అయోధ్యకొస్తిమే సీత
క్షేమాన అయోధ్యకొస్తిమే
అయోధ్యలోనేను పూలపాన్పుమీద - అవనిజనితోను పవళించీ
మదిరాక్షిరోనీవు అడిగినదానికి - మరువక యీ కథజెప్పితినే సీత
మరువక యీ కథజెప్పితినే

శ్రీరామ మానస పూజ

రాగద్వేషాములుమాని రామునిగొలువారె । బాగుమీరవై కుంఠపదవిపొందేరు ।
కామక్రోధలోభమోహములు కడకూడిమ్మారె । శ్యామసుందరమైన రాముని
ప్రేమాదలువారె ।

చతుర్మధ్యాషూనజిక్కె చింతాశాయాకెమనసా । పరమాత్ముడైన రామునిదలచ
ముక్తిబొందేరు ।

మనువకుమీయెప్పుడు రామానామామంత్రము । స్థిరముగానీపూజేయ పదవిపొందెదవూ ।
అందమయినహృదయకమల మందునరాముని । సుందరమైననీలమేఘ శ్యామలరామూనీ ।
మీగాళ్ళనీలంపుతామరలు మించూమణులూ । రంగుమీరినదొంతి చక్రాలేరామునిజఘనాలు ।
కమలమేనాభియందు సింహమధ్యాము । నిర్మలమయిన వక్షస్థలము విజయారామునికి ।
గండస్థలముముద్దుచక్కనిగళముశంఖాము । నిండుచంద్రునిబోలుమోముకెంపువదనము ।
బాలాచంద్రునిప్రభలబోలు లలాటపంక్తియు । నీలమూలుబోలు కురులు బాలరామునికి ।
పాదామూలయందునుండు పాతాళలోకాము । పాదాగర్భమునందె రజాతాళము ।
పరమాత్ముని తిన్నెలందుసప్తాతాళము । హరికి జానులయందునుండు నూర్ధ్వలోకము ।
హరిమీజంఘలయందునా సత్యాలోకము । హరిమీహృదయమందు అంత్రావృక్షము ।
దేవదేవామీదివ్యదేహమందూన । భావించిచూచితేను పరబ్రహ్మామూ ।
భరతుడుముత్యాలగొడుగుపట్టి కొలువాగ । సరససౌమిత్రివిల్లుశరములూగాగ ।
ప్రీతితోశత్రుఘ్నుడు సురటీవిసరగ । సీతాదేవి రామునీతొడలపైనీచెలగగ ।
హనుమంతుడురాముని పాదంభక్తివొత్తగ । శౌనకాదిమునులు-రామునిసన్నుతిసేయంగ ।
తుంబురూడు నారదూడు గానముసేయంగ । రంభవూర్వశిమేనకాదులు నాట్యమాడంగ ।
అక్షయమైనదీపారాధన పక్షివాహనునకు । లక్ష్మీదేవివచ్చి అర్ఘ్యవుదకమీయంగ ।
పంచిపాత్రతోను పంచామృతమూలు । బ్రహ్మవచ్చిశ్రీరామునకభిషేకంచెయ్యగా ।
క్షీరదధిమధుఘృతశర్కర అభిషేకంసేయుదురు । గంధకస్తూరికర్పూరపన్నీట జలకం
సేయుదురు ।

దివ్యవస్త్రాలపుడుదెచ్చిరామునితక్తొత్తిరి । నవ్వుమోమున కస్తూరినామంనాతులుయుంచిరి ।
కనకాపీతాంబరంగట్టెకౌసల్యారామునికి । జనకజాకోటిమన్మధతేజోరామునికి ।
బ్రహ్మపంపినవైజయంతివనమాలికపేర్లురామునికి । సమ్మతిగాఆణిముత్యాలసరులురామునికి ।

ప్రాకటముగరత్నకిరీటంపట్టాభిరామునికి । మకరకుండలములకాంతి మణులురామునికి ।
ముద్దులుగుల్కు కర్ణములకుముత్యాలపోగూలు। అద్దంపుచెక్కిళ్ళగలవుఅయోధ్యరాములకు।
సంపెంగమొగ్గతీరు అందపునాసికము । కలువారేకులబోలువానినేత్రపంక్తియు ।
మెంచినశింగినీవిల్లుకనొ్బమలు । నవరత్నహేమసింహాసనంబురామునికి ।
ముత్యాలమేనుచందంమోహనరామునికి । నవరత్నసింహాసనముమీదకూర్చుండిరి ।
దశదిక్కులందు దేవాదుందుభులుమ్రోయు । సీతారాములపైనికురిసెపుష్పవర్షాము ।
పారిజాతమ్ముల రామునిపాదంపూజింత్రు । మల్లెపూవుల నారాయణునఖములుపూజింత్రు ।
పొన్నపూవులమాధవరాముని పూర్వులుపూజింత్రు । గన్నేరుపూలగోవిందరాముని
జంఘులుపూజింత్రు ।
మొగలీపూవుల విష్ణురామునిపిరుదులు పూజింత్రు । రామామానసపూజభువిలో
రమణులుపాడిన ।
కామీతార్థములిచ్చి బ్రోచుకౌసల్యా తనయూడూ ॥

సీతాదేవి వేవిళ్లు

సృష్టంతమేతేటి రామచంద్రూలూ । రాజ్యపాలకుడైన రామచంద్రులు ।
యెదురులేకాభూము లేలుచున్నారు । ఆనందభక్తులయిన అయోధ్యలోను ।
అంతటజనక సుతగర్భమ్మాలాయె । నెలవెళ్లిరెన్నెళ్లు అమరియుండగను ।
వేవిళ్ళఘనమాయె లోపల్కులాయె । తలవాల్చికుడిచెయ్యి తలక్రిందనుంచి ।
పాన్పుమీదపవళించె పద్మాయతాక్షి । అన్నము ముట్టదూఆరామసీత ।
తాంబూలముచెయ్యదు సర్వేశ్వర్ల దేవి । నిత్యతనదాసీల నిల్చిపిలువాదు ।
పాదాలువత్తుమని పణతిపలుకాదు । మధురాల మామిడిపండ్లయినగోరు ।
అతివ అరటిపండ్లయినగోరు । కాంతఖర్జూరము నయినగోరు ।
పణతిపనసా పండ్లయినగోరు । వెలదివెలగా పండ్లయినగోరు ।
నాతినారింజ పండ్లయినగోరు । పాలకొమ్మలమీద పండ్లయినగోరు ।
చింతకొమ్మలమీద చిగురయినగోరు । దోరచింతలుగోరు యాపద్మగంధి ।
ఈరీతికోరికలు కోరుచుండగను । ముగుదకు ముత్యాలపట్టెదేసడలె ।
నాతినడుము వడ్డాణమెసడలె । పణతిచేతి బాజుబందులేసడలె ।
అచ్చనవరత్నాలపేరు లేసడలె । అనేకరత్నాలసొమ్ము లేసడలె ।
పాన్పుమీద పవళించెపద్మాయతాక్షి । రాముడు తనసతిమేడకువచ్చి ।
రెప్పవేయక కనువిప్పిమోహమున । తప్పకజూచెను తరుణితావంక ।
రణభీతిగొనిరమ్మ రామచంద్రూలుయేమి । జనకసుతనీవున్నవిధము ।
కొరడవితిరిగావు కష్టపడ్డావు । ఆనాడుఈరీతి వదిలుండలేదు ।
అడవులన్నీదిరిగి ఆకుభక్షించి । ఆనాడు ఈరీతివదిలుండలేదు ।
బావులనీళ్ళన్ని జేదిపడిత్రావి । ఆనాడు ఈరీతివదిలుండలేదు ।
యెండలోయెండి వానలోనేతడసి । అనాడు ఈరీతివదిలుండలేదు ।
పండుటాకువలె వాలివున్నావు । పారుటాకులవలె పవ్వళించావు ।
నీవిధములక్ష్మన్న కెరిగింపవలెను । గాజులమరించినా గడపలుదాటి ।
ముత్యాలమర్చినా ముంగిళ్లుదాటి । పగడాలమర్చిన పందిళ్లుదాటి ।
పచ్చలమరించినా రచల్లుదాటి । వచ్చెనేరఘురాములక్ష్మన్న కడకూ ।
అల్లంతటొచ్చేటి అన్నపొడజూచి । వలగొనిముమ్మారు ప్రదక్షిణంజేసే ।

సాష్టాంగదండ ప్రణామంబుజేసె । వందనముజేసి కదుముందరానిలవ ।
అన్నవినులక్ష్మణా విన్నపమునాది । అన్నమీవదినెంత బడలివున్నది ।
కారడవిదిరిగింది కష్టపడ్డాది । ఆనాడుయారీతి వదిలుండలేదు ।
అడవులన్నిదిరిగి ఆకుభక్షించి । ఆనాడుఈరీతి వదిలుండలేదు ।
బావుజీళ్ళన్నీ చేదిపడత్రాగి । ఆనాడుయీరీతి వదిలుండలేదు ।
యెండలోనేయెండి వాననేతడిసి । అనాడుయీరీతి వదిలుండలేదు ।
పండుటాకులవలె పాలిపున్నాది । పారుటాకూవలె పవ్వళించింది ।
నాచేతినొక్కటి ముద్దుటుంగరము । ముంజేతదొదగొచ్చు శ్రీలక్ష్మన్నా ।
ఆయింతిగర్భిణి అనివిచారించి । మనసుసంతోషాన మరిపొంగుచుండె ।
పాలుపొంగినట్లు పొంగిలక్ష్మన్నా । నక్షత్రిపర్వతం నడచినట్లుండె ।
చుక్కలాపర్వతం జూచినట్లుండె । అట్లయితేమావదినెను చూచివత్తూను ।
అంబులు ఆయుధాలన్న కడనుంచీ । బిగదీసిలక్ష్మన్న పిడికట్లుకట్టె ।
లకావేలాఅడుగు తాచేతబట్టె । వచ్చెనేలక్ష్మన్న వదినమేడలకు ।
అల్లంతవొచ్చేటి మరిదిపొడజూచి । కాళ్ళసాపీతావె కడుశీఘ్రముగను ।
బంగారుచెంబుతో పన్నీరుదెచ్చి । పాదములుకడగించె నారాముదేవి ।
బంగారుతీగెలా తివాసిబరసి । పచ్చకర్పూరాన తాంబూలంజుట్టి ।
అలసలసివచ్చారు కూర్చుండవయ్యా । సాష్టాంగదండప్రణామంబుచేసె ।
వందనంజేసికడు ముందరానిలచి । అమ్మమేముపోతాము ఆజ్ఞయివ్వండి ।
వేగిరంమీయన్నకడకు పొండయ్య । కడువేగమీయన్న కడకుపొండయ్య ।
గాజులమరించినాగడపలుదాటి । ముత్యాలమర్చినా ముంగిళ్లదాటి ।
పచ్చలమరించిన రచ్చల్లుదాటి । పగడాలమర్చినా పందిళ్లదాటి ।
అల్లంతవచ్చేటి అన్నపొడజూచీ । పొడగనిమ్రొక్కారు ప్రదక్షిణంజేసి ।
సాష్టాంగ దండప్రణామంబుజేసె । వందనంజేసి కడుముందరానిలచె ।
మీకంటెఘనులు యికపుట్టనున్నారు । మీరేలురాజ్యమ్మ్రేలనున్నారు ।
మీరెక్కినసింహాసనం యెక్కనున్నారు । మీరుపట్టు ఆయుధంపట్టనున్నారు ।
ఆయింతిగర్భిణీని తావిచారించి । మనసులోసంతోషం మరిపొంగుచుండె ।
పాలుపొంగినట్లు పొంగురఘురాము । నక్షత్రపర్వతము నడచినట్లుండె ।
చుక్కలాపర్వతం చూచినట్లుండె । ఆలంకలోపలా దండుదిగిరాగ ।
అక్కడారావణ బ్రహ్మకూతురు । అలగితనఅత్తింటి కెళ్ళిపోగాను ।
హస్తములుచేపట్టి యెత్తలేనైతి । నిండుగావున్నది సిలభద్రి ।

ప్రక్కలునిండు పంకాజగంధి । ఆయింతికదిముదురు గర్భిణాయన్న ।
యాయింతికిది లేతగర్భిణాయన్న । వెండిబల్యాలవారు వెయిలక్షవేలు ।
రాగిబల్యాలవారు లక్షవెయివేలు । కంచుబల్యాలవారు కమ్మికున్నారు ।
పాదాలచప్పుడు పణతివినకుండ । పాన్పుమీదకొచ్చిరి పద్మనాభులు ।
కూర్చున్నదాసీలు నిల్చుండిరంతా । ఆడవలె వోడవలెగెల్వవలెగాని ।
ఆటవిడచీమిరు లేవపనిలేదు । చిరునవ్వునవ్విరీ దాసీలుఅంతా ।
ఉత్తరందక్షిణం చూచినాదేవి । తూరుపూపడమరా చూచెనాదేవి ।
ఆడేటిసొగటాలు అటపారవేసి । పాన్పుమీదికొచ్చెనూ పద్మాయతాక్షి ।
గ్రుచ్చికౌగాలించి యెత్తితొడనుంచి । అటుకులు చక్కిలాల్మంచివస్తువులు ।
ఈమాటమాఅమ్మకి చెప్పిపంపితేను । యీక్షణము తెప్పిస్తుయిందీవరాక్షి ।
ఆనాడునీమేడ కొస్తినేదేవి । చాలచిక్కుంటివె చదరాలనీవు ।
ఆనాడు నీవద్దనేపవ్వళిస్తె । చాలచోటాయెనె చదరాలనాకు ।
ఓనాడునీమేడకోస్తినేదేవి । చాలనిండుంటివే చదమలదేవి ।
నీసుతులు నీవూనుపైబవ్వళిస్తే । పాదాలక్రిందనె నేపవళిస్తు ।
రాజాధిరాజులకు విన్నాపమయ్యా । రాజులళ్లల్లకూ విన్నపామయ్య ।
ఈమాటమీరేల ఆజ్ఞజేసేరు । మామీద దయయుంచి మమ్మురక్షించు ।
దండంబుదండంబునీకు రఘురామ । యీపాటపాడినా విన్ననుగాని ।
యిహపరంబులయందు-సుఖము జెందుదూరు । మోక్షమిచ్చునుమీకు రామచంద్రూలు ॥

సీతమ్మ వేవిళ్లు

అడవిలోసీతమ్మ కాయెవేవిళ్ళు
పులిజున్నుమనసని పురుషుతోజెప్పె
పుట్టమీదబోనొగ్గి పులినిబడగొట్టి
మోదుగాకులుదెచ్చి దొన్నెల్లుకుట్టి
దొన్నెలోఆపాలు పితికెరామన్న
పేరుపిడకలుతెచ్చి దాయలువేసి
ఎండలోపులిజున్ను వండెరామన్న
వండినఆజున్ను పళ్ళేనబెట్టి
పుచ్చుకోపులిజున్ను పుచ్చుకోమనెను
అదితినీసీతమ్మ అనియెనీలాగు
మరియొక్కమనసుంది మరితీర్చగలర
నట్టేటినడుమన నడిగడ్డలోను
టేకుమానులజుంటి తేనెమనసాయె
రామన్నతేనెకై రయమునబోయె
తేనెపెరళ్ళదీసి దొన్నెలోబట్టి
పెళ్ళాముసీతకు ప్రేమతోనిచ్చె
ఆరెండుపనులాను అత్తగారువిని
తొలిచూలురామన్న గర్భిణీనాడు
దోరచింతకాయ దొగ్గలికూర
మలిచూలి లక్ష్మన్న గర్భిణీనాడు
పుల్లచల్లమామిడి పండుగోరాము
ఈసీతబూసట్లు మేమెరగమమ్మ
పులిజున్నుమనసౌట బుద్ధెరుగ్గమమ్మ
జుంటితేనెమనసౌట జూడలేదమ్మ
అనిసీతనాడుచు హాస్యాలుచేసె

సీత మేలుకొలుపు

లేవేసీతమ్మా మాయమ్మా ముద్దులగుమ్మ లేవేబంగరుబొమ్మ లేవే
లేచిరాముని లేపవెవేగము లేడికన్నులదానలేవే తెల్లవారవచ్చెనూ
కాకులన్నిలేచి కావుకావుమని కూయుచున్నవి యింకలేవే
కాకాసురునిమీద కోపగించియున్న కలికిచిలకొలకొలికి లేవే
చిలుకలన్నిలేచి చిరునవ్వుమోమున పల్కుతున్నవి యికలేవే
చేతిమీదకెక్కించి జామఫలములుచేత బెట్టుదువుగాని లేవే
అత్తమామ మరదితోటి కోడళ్ళుఅంతా అపుడెలేచినారు లేవే
అదియేమెఓయమ్మ అమపూలేదానీకు అత్తవారిల్లిది లేవే
జనకునింటనీవు యెపుడైనయీలాగు జాగుచేసినావ లేవే
జలతారునీకొంగుజారె తీసుకొవేగ జనకపుత్రికవేగ లేవే
దంతాధావనము చేయుటయిచ్చోట తీర్థముగలదింక లేవే
పలుకవేమేనాతొ బ్రతిమాలుకొన్న బద్ధకించకయింక లేవే
లేచిరామునినీవు లేపుమీవేగము లేవకున్నావింక లేవే
లేడినిచ్చినిన్ను లాలానాసేసేటి లోకరక్షకుడువచ్చె లేవే
కుశలవులు కుర్రలుయిద్దరు యిపుడేలేచిరి లేవే
లేచికురుమద్దాల వెంకటదాసుని బ్రోచియున్నాతల్లి లేవే

కుశలవ కుచ్ఛలకథ

శ్రీగణనాయక నిన్నేదలతూ । శ్రీవినాయకా నిన్నేగొలుతూ । శ్రీరఘుపతి చిత్తమున దలతు । రామనామమే వేనామములు । మునుపకమెప్పుడు మరివోవలతు । అంతయువరఘు లయోధ్యాపురము । యెంతొపదిలమున ఏలుచునుండ్రీ । కౌసల్యాకైక సుమిత్రా । పట్టపు దేవులు పాలింపుచును । పుత్రులులేనిది రాజ్యములేలా । పుత్రులులేకున్న పుట్టుగతిలేమా , మేలారాజ్యము లేమిటికనుచూ । యేలాపై భోగము లేమిటికనుచు । ఏలాభాగ్యము లేమి టికనుచూ । ఒక్కనాడునవమలు ముగ్గురునూ । తలపోసిరి తమచిత్తములోనూ । కలలు గనిరి కడువేడుకతోను । బంగారుమేడలోపలను । కొలువైయున్నరాజుకు । కలలంతా ఆరాజుకుచెప్పిరిగా । సంతానములేదని చింతించిరి । ఆపలుకులువిని దశరథులప్పుడూ । పుత్రకామేష్టిని పూనిరప్పుడూ । సకలమైన రాజులువత్తురుగా । కౌశికఅత్రి వసిష్ఠ మొదలుగా । ఋషులు ఋత్విక్కులు ధాత మొదలుగా । వచ్చున్నా భూపతులేతెంచ్రీ । అయిదు దినములు హోమమువేల్చిరి । యజ్ఞపాయసాన్నములు బెట్టి । ఆరగించిరీ అతివలంతటా । గర్భపుచిన్నెలు కనుపడవోప । తెలుపుకన్నులు వాలుచు మొగములూ , వదనై మెడనూళ్లాడగనూ । నలుపెక్కెను చనుమొనలందరికీ । పెట్టినయిష్టాన్నముల ముట్టరు । సద్దులుమీదనే పొద్దులుపుత్తురు । గోడలమృత్తిక వేడుకలనుచూ । వెలిమిడి మీదనె కోరికలుండే । చిలుకలకూపలుకులు చెప్పరుగా । హంసలకు నడకలదిద్దిరుగా । రాచకేళికి మారుచెప్పరుగా । రుద్రవీణమీటరె కొమ్మలునూ । తాంబూలమ్ముల సహ్యములాయె । తలవాల్చుచునూ పల్లివేళలా । అలయుచుపవళించిరి పాన్పులపై , ఆచందములు చూచిదశరథులు । భాసురముగ సీమంతము చేసిరి । పొందుగచైత్రశుద్ధ నవమందున । ఒనరగపునర్వసు నక్షత్రమున । రామభరత లక్ష్మణశతృఘ్నులు । ఉదయ మైరి బాలురు నలువురును । దశ దినమ్ములు గడచినమీదటా । జాతకనామకరణములు వ్రాసిరీ । గొప్పగవార్లకు తొట్లనుగట్టి । రొప్పగబాల సుయ్యేలనుంచి । పాటలగంధులు పాటలుపాడా । అందరుచనుదెంచిరి శీఘ్రమునా । పసిడిపళ్లెముల హారతులు తెచ్చి , బాలురాకూ హారతులిచ్చిరిగ , నానబోసినా సెనగలుతెచ్చి । వేడుకతో వాయనమ్ములుయిచ్చి । పచ్చిపోకలు పండుటాకులు । పడతులకు విడియములిప్పించ్రీ । తాంబూలాలందుకొని తరుణులందరూ । తరుణులు తమగృహములకేతెంచ్రీ । దినదినమ్మునా పెరిగిరి బాలురూ । వుపనయనమ్ములు చేసిరివారు । తిలకర్మా గోకర్మా యనిదీవించిరి । పసుపుగోచులు

ఎఱ్ఱ

పచ్చనక్షతలు । పొందుగ యజ్ఞోపవీతములు । భవభిక్షాందేహి యనుచు । అడిగిరిబాలుర పెద్దలభిక్ష । పచ్చనక్షతలు పచ్చని మొహరులు । పెట్టిరి పెద్దలు బాలురభిక్ష । దిన దినమ్మును పెరిగిరివాలురు । అస్త్రశస్త్రకుల విద్యలు నేర్చిరి । అప్పుడు విశ్వామిత్రుడు వచ్చెను । తాటకినొక కోలనుబడగ వేసిరి । మారీచ సుబాహులను ద్రుంచిరి । మునులయాగ మప్పుడురక్షించిరి । మునిసతిశిలనహల్యగజేసిరి । శీఘ్రమ్మున శివవిల్లువిరచిరి । మెచ్చి యిచ్చెను యాజనకుడు । సీతనుపెండ్లాడెను శ్రీరామూ । పరశురాముని భంగపరచిరి । ఘనసుతతోడను పుష్పకమెక్కి । అచ్చటయోధ్యాపట్టముకేగే । పట్టముగట్టుదామని అందరూనూ । ప్రియముతోటి జనములు యెన్నిరిగా । కైకవరముచే కానలకేగిరి । ఖరదూషణాదుల కడునడిద్రుంచిరి । చుప్పనాతి ముక్కుప్పుడుచెక్కిరి । మాయమృగము వేటకు చనుదెంచిరి । జానకినెడబాసెను శ్రీరాము । చెట్లలోపల వెతకగాబోయీ । శబరి చేతవిందపుడారగించ్రీ । జటాయువుకు పిండమువేసీ । సుగ్రీవునిచే సొమ్ములందిరీ । హనుమంతుని తనుబంటుగచేసే । వాలినిజంపి తారనుగూర్చి । సుగ్రీవునకును పట్టముగట్టిరి । వారధివేగమ్మున బంధించిరి । రావణకుంభ కర్ణులగూల్చి । ఆవిభీషణునికి పట్టముగట్టిరి । ఆకాశవాణిపలుకగను । సీతచేసినా బాసలందుకొని । ఘనసుతతోడుక పుష్పకమెక్కి । అంతటనయోధ్య పట్టముకేగి । పంకజాక్షితొ పట్టగట్టి । పట్టములోపల పంకజాక్షులూ । సీతను చూతామనిచనుదెంత్రూ । కొందరుసీతకు మ్రొక్కెడివారు । కొందరుకౌగిటజేర్చెడు వారు । అందరిని కౌగిటచేర్చుకొని । ఆడుకొనెను ఆజానకిదేవీ । “అమ్మలారా మీరందరు నన్ను । తలతురనిపుడూ కానలకేగినా” । కాంతరొనీకడగారపుకూతురూ । చిన్నదిగదనే వెళ్లెడునాడు । ముగ్గురుబిడ్డల కన్నాదటవే । అత్తింటనెవున్నదయాకొమ్మా । తోడుకరాగదే చూతుముగాని । రేపయినా తోడుకరమ్మనెను । వెలదిరొనీ పెద్దకొడుకిప్పుడు । ఎడబాసెనట నీలోటౌనా । కొమ్మగానినీకోడలిగుణములూ । వింటినిగదనేవేడుకతోను । యెంతదిట్టరికాంతాకలిగిందే । ఏచేశావాదులుజేసె । నీకోరికతెస్తివేలక్కరానీవూ । అనుభ విస్తివేమక్కువదీరా” । అంతలోనెకౌశల్యేతెంచి । అందరితొ తానిట్లనిపలికె । అత్తకొంగిన కోడండ్లెవ్వరూ । అందరు ఆలాగనితాబలికె । అంతలోనెకైకాచనుదెంచి । అందరితో తానిట్లనిపలికె । రచ్చకెక్కిన రమణులెవ్వరూ । అందరు ఆలాగనితాబలికె । అంతలో సుమిత్రేతెంచె । అందరితో తానిట్లనితలికె । అత్తలకెదిరించనికోడండ్లు । వాదులుచేయక వుండురెతల్లి । అంతలోనెశాంతాచనుదెంచి । అదరితో తానిట్లనిబలికె । కౌసల్యవంటి అత్త గలిగితే । అందరుఆలాగనితాబలికె । వచ్చినవారికి జానకిదేవి । కప్పురంపుతాంబూలము లిచ్చె । కొందరికిముత్యాలచీరెలు । కొందరికి రత్నపురవికెలును । కొందరకు బంగారు చీరెలు । కొందరికి పగడంపురవికెలను । ఆకులుపోకలు అతిహర్షమున । అందరికిప్పించెను.

ఆసీతా । కట్నాలందుకు శాంతలందరు । శాంతవినగజానకినిట్లనిరి । పుత్రులు లేని యొక్కటి వెల్తి । వున్నవెలతులా యుపిదకురేవ్ప । ఆపలుకులువిని శాంతఅప్పుడు , ఆభాగ్యము మాకెక్కడిదనెను । జానకితనీయుల కనునేకొమ్మా । ఏమికొదవ కాగలదే శాంతా । సెలవులందుకొని సఖియలందరూ । తమలో తమరు యిట్లని రవుకు । పదియునునాలుగు వత్సరమ్ములూ । వనములుదిరిగిటు వచ్చినకొమ్మా । మరువగ లేదేమనలనెవ్వరిని । ఆనాడేభాగ్యముపంచెనని । జానకెనికొనియాడుచుమదిలో । నవ్వుచు తమగృహముల కేతెంచ్రీ । అంతటరాముడు అతివకోసము । అంతఃపురములోపలకేగె । తలచుట్టు చిత్తరుబంగారు । జరీషోగులు పాదముమెరయగను । వింగుటుదేరగనిగ్గులు మెరయగా । కెంపులతురాయి అందముమించా । ఆణిముత్యపు చౌకట్లమరగా । దిద్దినకస్తూరి తిలకముజారా పచ్చలబెత్తము చేతబట్టుక । పగడపుహారాలందముమించా । అక్కరోజానకి యెక్కడవున్నదే । పిలువవేజానకిచూచెదననెను । ఏవేళాఅలినిమెడవాయవు । ఏమిరరాఘవ నీవనిపలికే । ఆడవులలోపలజానకిచాలా । పెట్టినమందులుతలకెక్కినవా । అనగవవ్వుచూ రాఘవులప్పుడు । పిలువవెజానకి చూతునుఅనెను । రావేజనకుని ముద్దులకూతురా । రావే భూమిలోపుట్టినకన్యా । రావేదశరథ ముద్దులకోడలా । రావేరాముని చిలకలకొలికి । రావే రాముని రాజ్యరత్నమా । రావేజానకిరమ్మనిపిలువ । అందమైన కాళ్ళందెలుమ్రోయగా । నటు నటవీధుల నాట్యములాడా । బటువుగముత్యాల పావటపేరులా । కడానిగుళ్ళందముమించా । జాళువపసిడి వజ్రాలగుత్తులూ । జాలీరుముత్యాలమేలుపట్టెడ్లా । కులుకుకుచమ్ముల గుత్తుల నడుమను । గుత్తపుముత్యపు పేరులుగదలా , సిగపైపువ్వుల బంతులుజారగా । చక్కగ సందిటిదండలుగదలా । గంధపువాసనలందము మీరగా । తాంబూలమ్ములు వాయలు దేరా । పున్నమచంద్రునిబోలెడు ముఖమునా । దిద్దినకస్తూరితిలకముజారా । గొప్పకన్నులా కాటుకమెరయగా । నొప్పుగముత్యపు నత్తుటుతూలా । తళుకుల తాటంకమ్ములమెరపులు । చెక్కిళ్ళసొంపులుమెఱయగను । పసిడివెన్నెలాచీరగట్టియూ । జిలుగుగుచ్చెలావల్లెవాటమరా । లేతనడుముకూ వడ్డాణమ్ములు । వొయ్యనకీలందియలునుమ్రోయ । అంగుళమ్ములవుంగ రమ్ములతో । సీతవచ్చి శాంతచాటున నిలిచే । వచ్చిన సీతను చూచిరాముడు । చక్కవగ డాలాడుదమనిపలికె । దాచినసొగటా లప్పుడుదీసిరి । మరివేసి ఆటకుజొరగొనిరీ । శాంత రాఘవులొకవైపైరీ । సీతాలక్ష్మణు లొకవైపైరీ । తిత్తికతీపంచమిత్రదికూ్క । పగడభార తొమ్మిదియనుకొనుచూ । భారభిత్రీదుగ యనుకొనుచు । దుగ భితీ్రివంచ భారనుచూ , తప్పుజోడుగాదు దిగజోడురమ్మి । యిదిసారెగాడు ముడమునసారె । ఒకవేటునగట్టిందిర జోడు । జచ్చెలక్ష్మణా వారలందిచ్చెనుమీ । చచ్చెనుమీ లోపటిసారెను । నిర్గతిజేయక నిలువకరమ్మి । శాంతరాఘవుల కిద్దరికిప్పుడు । వేసె పడవేయివిధములనైనా । పడదువేటు

బారారమ్మనుచూ । రాముడోడెజానకితాగెలిచెను । వోడినధనమడిగెను రాముని । రమ్మిలక్ష్మణాముందరి కట్టమూ । తెమ్మనవయ్యా వోడినధనమూ । ఆపలుకులువిని రాఘవుడప్పుడు । అప్పుడుజానకితో నిట్లనిరీ । యెంతదానవేజానకినీవు । యెంతదానవికాకుంటేను । చిన్ననాడు శివవిల్లెత్తుదువా । యెంతదానవే జానకినీవు । యెంతదానివికాకుంటేను । అడవికి మాతోవత్తునందువా । యెంతదానివి కాకుంటేను । మాయలేడిని తెమ్మందువా । యెంతదానివి కాకుంటేను । రావణాలంకలొ చెరలువుందువా । ఆపలుకులువిని జానకప్పుడు । కన్నులజలములు గ్రక్కునదెచ్చె । ఆపలుకులువిని శాంతఅప్పుడు । అప్పుడుతమ్మునితో యిట్లనెను । చిన్నవాడవా రాఘవనీవూ । సీతతోను పంతములేలర । ఆదమన్నదాజానకి నిన్నూ । ఓడమన్నదా జానకినిన్నూ । ఆడవారితో ఆడగనేలా । వోడినధనమడిగితె కోపములా । రమ్మిలక్ష్మణా ముందరికడ్డమూ । తెమ్మనవయ్యా వోడినధనమూ । ఆపలుకులువిని లక్ష్మణుడప్పుడు । అక్కకువదినెకు మ్రొక్కుచునిలచే । సీతయెవ్వరి సొమ్మోయన్న । సీతాలక్ష్మియు మనదేకాదా । రాముడెవ్వడి వాడేసీతా । రాజ్యమంతా మనదేకాదా । అంతట రాముడు అతివేగమున । అంతఃపురముల లోపలకేగె । శాంతతోటి సరసమ్ములాడుతు । రాకయుండె నాజానకిదేవి । తడవాయెను జానకి రాదాయెను । తమ్ముణ్ణి పిలిపించెనురాముడు । అపలుకులువిని లక్ష్మణుడపుడు । కావించెను కడువేడుకతోను । మందగమనలందములునపుడు । వేడుకవింజామరవిసరుచూను । ఆకుల మడుపులు అందిచ్చుచును । పాదములొత్తుచు శ్రీరాములకు । కూడివుండిరా రామునితోను । సందడిఘనమాయెను ఆనగరిలో । చూచివత్తమని జానకిదేవి । జాలకట్టులా వెంటనెచూచుచు । విభ్రాంతినిగొని యిట్లనిపలికె । యేకపత్ని వ్రతుడవు అనుచూ । యిచ్చేగాక మాతండ్రయితే । యేకపత్నీ వ్రతములూఅన్ని । తెలిసెగదాయిక్కడయీలాగు । ఆపలుకులువినిశాంతలుఅపుడు । అంత జానకితో యిట్లనిరి । యెక్కడిదానవె జానకినీవు । యెప్పటికి మేమేవున్నాము । అడవుల లోపల నీవుబాసినా । అంతవేడుకతో మాతోగూడే । విల్లువిరవగా వచ్చినదానవూ । యెక్కడిదానవె జానకినీవు । ఆపలుకులువిని జానకపుడు । కన్నులజలములు గ్రక్కున దెచ్చె । ఆపలుకులవినిశాంతపుడు । తమ్ముని సదురుకెతానేతెంచె । తమ్ముడికాంతల తాను జూచియో । విభ్రాంతికొనియిట్లనిపలికె । సీతతోడిపంతము లేటికిరా । చిన్నవాడవారాఘవా నీవు । అబలకానకడు ముగ్ధవుపెరుగవా । పంతము లేటికిరాఘవనీకు । ఆపలుకులు విని రాఘవులపుడు । అపుడుకాంతతో యిట్లనిపలికెను । అక్కరోజూడవే అస్త్రమ్ములూ । సీతనుపట్టితెచ్చినస్త్రములు । యేమనిజూపెదన స్త్రమ్ములనూ । తెచ్చివుంచెనా శ్రీలక్ష్మణుడు । ఆరగించేనా జానకీదేవి । కూడివుండెనా రామునితోడ । అతివర్షమ్ములు సాగిపోగను । అవనీసుతకటుగర్భము దోచె । వెల్లబారుటలువెలవెలచూపు । ఆసతిముఖకళకందము

దోచె । బింబాధర పూబోణికియింపై । బింబముపాండువర్ణ మెబోలు । అంబుజాక్షియని
యాడితెనడువ । పడియనికట్టినముడియనబోలు । హేమకమలముల యింపులుతుమ్మెద ।
గుంపుగూడిన చందమెబోలు । చెలికత్తెలుకడు బాంధవులెల్ల । వెలయగమనసీత వేడటి
యనిరీ । మరియుతక్కిన బాంధవులెల్ల । అవనిజమనసీత వేకటియనిరీ । కౌసల్యకైక
సుమిత్ర । శాంతయు జానకికడకేతెంచ్రి । ముఖమేటికితెలుపెక్కెనుసీత । వాక్లేటికి
సిక్కిందీలాగు । అన్నమేల ఆరగించవుసీత । యేమేసివున్నా విధమనిరి । ఆవేళకాలమున
గందినఫలములు । అటువంటి కోరికలు యేమిగోరెదవు । అత్తలుఅడిగిన భయమున
జానకి । తలవంచుకొని సిగ్గునబలికే । ఇన్నాళ్ళాకర్లకు భోజనంబాయె । అసహ్యముతె
కోచెడుననెను । నిన్నమొనేటనురుచులతో అన్నము । హితవాయెనుయని జానకిబలికె ।
ఆపలుకులువిని శాంతమ్మపుడు । అప్పుడుఅత్తలకిట్లని పలికె । తగవుగాదు కౌసల్యతోమీకు ।
ఆరగించిపెట్టవే కోడలకు । నిలువలేమ జానకితానపుడు । తరుణులమీదనె చేరున్నదిగ ।
ఎల్లలోకమ్ములవారందరు । గర్భముదాల్చిన తరుణినిజూడా । వత్తురెకౌసల్య యెల్లవారలు ।
చూతురె మన కాంతలనలుగురుని । తల్లికోడుకొని దోయేవరకూ । ఆరగింపబెట్టవలె
వలెను । అనియిటుదానును బుద్ధులుజెప్పగా । అనుదినము కోడలకు తావడ్డించే । అత్తలు
బెట్టిన భయమునసిగ్గునా । రుచులతోడ నన్నముభుజియించె । శుక్లపక్షమందు సోమకళలు
చేరగా । వైదేహిగర్భము వర్ధిల్లెను । అమరసమానులు కుక్షిలోనుండగా । ఆయింతిగర్భ
ముపర్థిల్లె । పట్నములోపల పంకజాక్షులు । సీతకుదెస్తురుదినుసులు చాలా । వాకకాయ
వదీకాయలను । జప్పైనామారేడు కాయలను । చింతకాయపులి చింతకాయలను । మేలి
మైన మామిడికాయలను । గిరికాయూవోరిక్కాయలను । గంగరేగు కాయలు మొదలు
గను । కిసిమిసికాయలు గరిమికాయలు । అందమైనా యుసిరికాయలను । బాగుమీర
పొడికాయలను । మూలమైన మునగకాయలను । అల్లపుముక్కలు జీడిపిందెలు । ఆమున
గకాయలు మొదలుగను । దానిమ్మా గజనిమ్మ కాయలు । అందమయిన బుడమకాయ
లను । ఏసికదుంపలు కెంకాయలును । ఊయబిండిగొని తెత్తురువారు । సింహద్వారమున
పణతులురాగను । రాముడుతానిండు కొలువైయుండె । పాణిద్వారమున నరుగుదుమనిరి ।
అపహాస్యముల కొచ్చును రాముడు । తప్పకపొగడే కాంతలుమీరు । అక్కడచెలికత్తెలు
వేగమెవచ్చి । ఇట్లని పలికెరి వివరముతోను । అమ్మరోపట్టపు కాంతలందరు । చూడగ
వచ్చిరి తమరినిఅనుచు । ఆపలుకులవిని శాంతమ్మవుడు । ఆవలకేగవే జానకినీవు ।
తెచ్చినతగువులు శాంతంముకొని । ప్రియభోజనమ్ములు వారికినుంచే । నిర్మలోదకమ్ములు
చెప్పించెను । పాదంబులు గడుగుడుమీరనెను । పాదంబులు గడిగినమీదటను । జానకి
పిలువుడని తాబలికె । రావే జానకిరమ్మనిబలికె । చెల్లెలాతో జానకిదేవి । తొలకరి మెఱు

పనదానేతెంచె । నవమాసమ్ములు నిండగలేదే । ఎంతఎత్తుగా నున్నదెబాలా । యెక్కువ
మోహమె జానకిమీదను । గర్భముదాల్చి నతరుణినిజూడ । యెంత మోహముఅయి
నాకాని । సరినెలనోతుర సఖియరాయనెను । కోరికలెట్టివో కోరవేసీత । కోరినఫలములు
తెచ్చేమనిరి । ఆపలుకులువిని శాంతమ్మపుడు । అతికోపమ్మున నిట్లనిబలికె । అనేక
కాలానికి అందినఫలములు । నటువంటి కోరికెలు యేలకోరితివే । చెప్పంపితివా జానకినీవు ।
కడుమోహమ్మున తెచ్చెదనేను । అతిమోహమ్మున మీరలుండగా । చెప్పంగకారణమే
మనెను । అందమైన గంధముకస్తురి । అందరికి నెలవందించెనుశాంతా । కొందరికి ముత్యాల
చీరెలూ కొందరికి మేలైనసొమ్ములు । కట్నాలిప్పించెను ఆశాంతా । కట్నాలందుక
కాంతలందరు । శాంతతోను తమరిట్లనిరపుడు । అమ్మరో మేము ఆడాయొకప్పుడు ।
యేమనిపలికితిమి మీతోను । జానకికిబాలుడు కలుగుదురనుచు । పలికితిమమ్మ వివరము
తోను । మామాటలకును తిరుగరాదుగ । పంతము తోడుతపలికితిమనిరి । జానకిబాలుర
కనియేటినాడు । చెప్పదగవె శాంతరో నీవనిరి । ఆలాగే చెప్పంపెదననెను । సెలవులుపుచ్చు
కొని సఖియలందరు । తమతమగృహముల కేతెంచిరీ । అంతలోను రాఘవులు తమరప్పుడు ।
అంతఃపురములలోపలకొచ్చి । అమ్మరోపట్టపు కాంతలందరు । యెందుకు తెచ్చిరి దినుసులు
చాలా । జూడవచ్చిన వారలు గనుకను । కడుమోహమ్మున తెచ్చెదరనెను । వీధివెంటను
తెచ్చినవస్తువుల । సీతకు పెట్టవద్దనె రాముండు । కావలసినమన యిండ్లినుతేవ । కావింతము
కడుశీఘ్రముగాను । ఒల్లనొల్లనని జానకిదేవి । పరికింపుచు కడువేగమెలేచె । అందమైన
నగరితరువుక్రిందికి । ఒంటిగనరిగెను జానకిదేవి । ఒంటిగనరుగుట వుచితమెసీత । వెంట
తోడులేరా యెవరైనాను । మొన్నజనకుడు పంపినచెలికత్తెలు । చేరదుగామాసీతకుఅనెను ।
చెల్లలనెడబాయక యుందురు । పిలువగాదుగా జానకితన్ను । ఈలాగతిరుగుట యుచితమ
సీత । అణగియుండరాదు యికనైన । అనుచుబలుకుచు సీతకుశాంత । అంగరక్షగావింపుచు
నుండే । తల్లినిదండ్రిని దనమదిలోపల । ధరణిజతనమది చూడగదలచే । జానకిభావము
శాంతకుదెలిసి । తరుణివచ్చితల్లులకేతెగించే । కోమలాంగులు కోడలనిజూచుటకు । కనకపు
మేడకు గ్రక్కునవత్తురు । అత్తలునాడ బిడ్డయువచ్చుట । తనుచూచుటకని ధరణిజలేచె ।
తీగెరత్నపు తివాసులమీదను । తరుణిచుట్టు గూర్చుంచిడిరివారు । ముదముతో కౌసల్య
ముంచరందుకొని । ముద్దులకోడలిని కోరికలడిగె । లంకలోనుండేటి రాక్షసకాంతల ।
వనచరకాంతల వనమృగములను । మునిఋషికాంతల మునుపటికాంతల । మైథిలిచూడగ
మక్కువలేమొ అతివినయమ్మున నాదరించగ । కన్నులజలములు గ్రక్కునదెచ్చే ।
సుమిత్రికోడలి చేయిపట్టుకొని । కౌగిలించుకొని కన్నీరుతాదుడిచే । మేముగాకనీకెవ్వ
రిక్కడ । కోరిందేమొ కోమలిచెపుమ । అత్తసవతి తన్నడిగినపిమ్మట । బంధువులను

చూడవలెననెను । అడవులతిరుగుట వనములకేగుట । చెరబోవుటయసురులచచ్చుట । అగ్ని లోజొచ్చుట భూపతితెచ్చుట । మైథిలిగర్భిణి వారెరుగరుగా । కౌసల్యాకైకాసుమిత్ర , శాంతతోను చదువనకేతెంచిరి । గర్భిణిస్త్రీకిని కోరికగూడదె । అక్కడకునుమన మంపగ వలెను । అనుచుబలుకుచు నలుగురతివలు । పయనకు చనుదెంప శ్రీఘ్రమున । తగిన వారుతమ్ములుచెలిరాంద్రతో । రత్నపుగద్దెపై రాఘవులుండిరి । మొలకనవ్వులు మురియుచు ముఖమున । ముద్దులరఘుపతిమాతలగనియె । అక్కాసీతల్లుల తోడ్కొని । ఇప్పటికొచ్చిన కారణమేమి । నెపము లేక మీ రిపటికిరారుగ । వచ్చిన కార్యము దాచక చెప్పుడీ । ఓపిక చేయక వంచనచేయక । శాంతరఘుపతి చేయిబట్టుకొని । తల్లులువినగా దమ్మునికిట్లనె , చక్రవర్తి పెద్దకూతురికప్పుడు । మాసములు నాలుగు గడచినవి । తల్లినిదండ్రిని తనమది లోన । ధరణిజయెప్పుడు తలచుచునుండె । అన్నచిత్తమే ముందరనెరిగి । ఇప్పుడులక్ష్మణు డక్కడకుననియె । నదులునగమ్ములు నగరముదూరము । నాతినిబంపుట న్యాయముగాదు । భూములుపాములు పుట్టలుగుట్టలు । మగువనుబంపుట చెల్లదెమాకు । మారాడక మీరరుగు డనెను । ఆపలుకులువిని సుమిత్రయప్పుడు । అప్పుడుకొడుకుకు నిట్లనిబలికె । నన్నుగన్న తండ్రివి న్యాయంబగున । నీకేటికిజానకిపై మాట । రాముడుండగ భరతుడుండగ । శత్రుఘ్నుడు ప్రధానులుండగను । నీకేటికి జానకిపై మాట । ఆడుతోడునేపుట్టలేదని । ఆడితివని జనులాడుదురయ్యా । శాంతకుగర్భిణులైన మీ ద ట । తల్లడించు మనచిత్తములన్ని । ఆలాగేయని యనుకోరాదా । కాంక్షతోను రాఘవులు నప్పుడు । సుగుణవతిసుమిత్రకుబలికె । వేదుచేతువావెలదిరోవేరని । ఏటికిలక్ష్మణుడనుజుడైరాడా । అతనిసమ్మతినాకనుకూలము । అమ్మానీవిట్లాడగనగున । చెప్పంపితెజనకుడుతావచ్చును , చూతామప్పటి యాపండములు । అనుమానింపుచు నతివలునలుగురు । అంతఃపురములకే చనుదెంచిరి । తల్లులబుద్ధులు మదినుంచుకొని । తమ్ముల జూచెను నతిరహస్యముతో । చక్రవర్తిక్షేమము తెలియదుగ , తనయులులేరని దలతురుమదిని । బి ల్వ నం పి తే ప్రియమొందెదరు । అనిచెప్పగ శాంతాచనుదెంచె । భమిడిపత్రికా పణతితెచ్చెను । ర త్న ము ల రంగవల్లువ్రాసే । ఆణిముత్యములక్షరములచే । సుమంతుడు శుభలేఖలువ్రాసే । హరునివిల్లు విరచియతివను దోడ్కొని । అయోధ్యకు వచ్చేమార్గములో । పరశురామునిభంగపరచిరీ । పదుమూడేడులు పట్టమునుండీ । కైకవరమునసుకరుణచాలక । తండ్రిబంపె దాపసివనములకు । దండక మండలముల వనిదిరిగి । అసురులజంపుచు పదునాలుగేండ్లు । వాలినిచంపి వనచర రాజ్యము । తారనుగూర్చి సుగ్రీవుకుగట్టి । జలనిధికొండల సేతువుగట్టి । రావణకుంభకర్ణుల గూల్చె । రావణుతమ్మునిరాజుగజేసీ । పన్నుగసురకాంతల బాధల నణచి । సీతంజూచిరి మునుపటిలాగు । కందదుకుందదు కాంతతరుగదు । వానరగభూతములొచ్చినజడియదు ।

అగ్నిలోజొచ్చి యచ్చటనేయుండె । అనుజులుమునులు నమరులురుద్రులు । తగునేరాఘ
వతప్పేమనిరి । పావకుడుదెచ్చా బాలికనిచ్చెను । జానకితో నామృగములతోను । కుబేరుని
వరపుష్పకమెక్కి । సౌమిత్రితోసాకేతమువచ్చిరీ । మేముఅడిగిన యేడవదినమున ।
దశరథుడు మృతిబొందెను । తాను రారై తిరి పోరై తిరిచూడను । వార్తకైన నొక్కరి
నంపరుగ । బాంధవగుణ ప్రియబాంధవులంటే । రారామోరాఘునుదైవాను ।
మీసుపుత్రిక గర్భముదాల్చెను । మిమ్ముల నెప్పుడు దలచుచునుండె ।
మాకిందరికిని పరమానందము । మిథిలానాయక వేంచేయుడనెను । అనివ్రాసి
సపత్రికను చేవునికింపుగ । చేరవచ్చిశత్రుఘ్నుడు చదివే । చారులబిలిచిజే
తులకిచ్చె । చక్రవర్తికనిపొమ్మని పల్కె । అంతటమిథిలనుమిథిలేశ్వరుడు । అజుడును
మునులు అమరులు గొలువ । వేదశాస్త్రపురాణమ్ములు చదువగ । వ్యాఖ్యానములు విప్రులు
జెప్పగ । మంత్రివచనములు మంత్రులుజెప్పగ । ఆశ్రితజనులును యిమ్మనియడుగ ।
ఆటలపాటల అప్సర స్త్రీలు । వీణమీటుచువిద్దెలుచూప । గౌతమపుత్రుడుగద్దియనుండి ।
క్రతువులుజేసెటి క్రమములదెలుపను । ఈవిధమున నారదుండేతెంచె । తెల్లనిదేహము
తెల్లనిజడలతో । తెల్లకమండలము చేబట్టుకొని । వీణమీటుచు విష్ణునిబాడుచు । చనుదెంచెను
జనకునిచదురుకును । అర్ఘ్యముగొనుచు యెదురుగవచ్చి । అర్చనలిచ్చుచు అడుగుల
వ్రాలె । దర్భ పీఠమున తాపసినుంచి । తమ్ముడు తానును కొలువైయుండె । యేదివినుండి
యేతెంచితిరి । ఏతీర్థము లాడితిరీవేళ । ఏన్నాళ్ళాయెమిమ్మునుజూచి । యెన్నగపుత్త్రడి
మాయసుండే । కోసలాధీశ్వరుండు కొమారులతోను । కోడలుఅక్కలు సుఖమున్నారా ।
అనియడిగిననా నేర్పరినవ్వుచు । వినుమనినారదముని యిట్లనియెను । హరువిల్లువిఱిచి
యతివను తోడ్కొని । అయోధ్యకువచ్చె మార్గములో । పరశురాముని భంగపరచిరి ।
పదమూడేండ్లును పట్టమునుండిరి । పట్టముకట్టుదమని యందరును । వేడుకతోదినమును
యెన్నుదురా । కైకవరమున కానల కేగిరి । ఖరదూషణాదుల ఖండించిద్రుంచే ।
అన్నతోగూడ అడవికి బోతు । అప్పుడులక్ష్మణుడతివకుబలికె । అన్నయు వదినయు
నడవికిబోదురే । వారినికొలువను బోయెదనేను । తలయెత్తిసుతునితప్పకజూచి । తల్లడింపు
చుతరుణియిట్లనెను । అక్కతోగూడ నడవికిపోతె । మిమ్ముబాసి నేనెట్లోర్వగలను ।
బావలతోవ నడవరాదందురే । తలయెత్తిసతిని తప్పగజూచె । తనువునిలవకా ధరణినివ్రాలె ।
మాళవశతకీర్తి మగువలిద్దరు । భయమున భరతుని కెరిగించిరి । జలముబుబోసి చలువలు
గట్టరే । చందనమలది సురటీవిసరిరే । పచ్చకర్పూరపు పలుకులుదెచ్చి । పూటపూటకు
కన్నులనుంచరె । మాళవశ్రతకీర్తి మగువలిద్దరు । శైత్యోపచారములు చేయుచునుండిరి ।
సతికియిచ్చిన సత్యమ్ముకువెరచి । తపించి దశరథపతియేచచ్చె । తల్లిజేసెనని తనమది

నుంచి । తాపసియాయెను నాభరతుండు । సీతాలక్ష్మణ సేవితుండగుచు । చిత్రకూటమున కొన్నాళ్లుండీ । పంచవటి భాగీరథిప్రాంతమను । పర్ణశాలకడ నుండగనపుడు । రావణుచెల్లెలు రాము మోహించెను । లక్ష్మణుడారక్కసినిశిక్షించె । మాయమృగము మారీచుతోడను । దశకంఠుండుతరుణిని గొనిపోయె । ఆకలినిద్రా దప్పించుటచె । చీకటివెన్నెల చింతేమాని । పక్షులమృగముల భయమేవిడిచె । నెలుకవేణి సీతకుజడలనల్లె । అశోకవనవృక్షమున నుంచిరి । వాలినిజంపి వనచరరాజ్యము । తారనుగూర్చి సుగ్రీవుకుగట్టిరి । జలనిధికొండల సేతువగట్టి । రావణకుంభకర్ణాదులగూల్చె । రావణుతమ్మునిరాజుగజేసె । పన్నగసురకాంతల బాధలబాపి । సీతనుజూచిరి మునుపటిలాగున । కందను కుందను కాంతితరగదు । ఒనరగ ఘాతముతెచ్చిన జడవదు । అగ్నినిజేరగా నక్కడనుంచి । అజుడును మునులును అమరులీర్యత్రులు । తననే రాఘవతప్పేమనిరి । పాపకుడు తెచ్చె బాలికనిచ్చిరి । జానకితోనె మృగములరానే । కుబేరుని వరపుష్పక మెక్కి । సౌమిత్రితో సాకేతమువచ్చిరి । అన్నలుతమ్ములు అతివినయమ్మున । అక్కచెల్లెలునతి వినయమ్మున । కువలయేశనీ కూతుల్లు అల్లురు । అయిదువేల వత్సరముల క్రిందట । అయోధ్యనుండగ నేగంటి , వినిజనకుడు తనవీనులుమూసె । సింహాసనమున దిగ్గనలేచి । తాపసిపూజకు తమ్ముని యుంచి । అభ్యంతర మందిరములజనెను । జానకిపెంచిన చెలులను పిలచి । వాసంతిని పిలుమని తాబనిచె । పడపడనాడెటి వదనముజూచి । ఒనరవసంతయు నిట్లని పలికె । ఎక్కడనుండి యెవ్వరువచ్చిరి । యేమివార్తలు యెవ్వరిమీదా । అయోధ్యలో రాముడు అ ను జు ల తో ను । చెల్లెంద్రతో జా న కి సు ఖ ము న్న దా । యడిగినతన స తి న ద ల క వి ను మ ని । నారదవాక్యములంతా జెప్పె । నటికెన క ద శీ వ రు వో య న గా । యవని వ్రాలెనుయశ్రులుకురియ । దాదులు చెలులచేరి యడలగా । యేరాలేమని యె ప ట గ న వ వ గ । యప్పుడు సుమంతయిట్లనిపలికె । దిక్కులేక దిగవిడచినందుకు । యడవులకంపిరి యననేమిటికి । యెలాభూములు దున్నగ బంపినా । ఎందుకుకనిపిస్తివెమాతల్లి । యేలాయజ్ఞము జేయవలచినా । ఎందుకుపుట్టితె ఊర్మిలనీవు । కనిపంపగ దమపుత్రులు యేగిరి । భూమిజతానేటికి పోనాక్కా । వనసతి కూడుకుతానుండకను । ఒంటిగనుండుట ఉచితంబగున । పతియగ్నిగుండము జొరబంపితే । యేమని నీమదితలచితివమ్మా । తల్లిని తండ్రిని తలచితివమ్మా । దాదులచెలులను తలచితి వమ్మా । చెల్లెలను చూడగవలెననుచు । శోకించితివో జానకినీవు । సిరిగలముఖమున చిలుకపలుకులు । జేరిపిలుతువే జానకినీవు । తల్లికంటెనుదాదిమంచిది । తనకిమ్మంటువె మాశనినీవు । బొమ్మరిండ్లలో బాలత్వులగూడి । ప్రొద్దులబుత్తువె పూర్మిళనీవు । బాలభాష ఊమ్మలు ప్రభలుదేరగా । పారాడుదు వేళ్ళితకీర్తినీవు । ఆలుమగడునీరీతినియడలగా ।

సీతకొఅకుమీకు చింతయేటికి । సీతారాములు శ్రీధరులనుచు । వగవకుమని నారదుడు
చనియెను । వినిజనకుడు నాశ్చర్యమునొందె । యయ్యోధ్యేశ్వరుడు పంపినచారులు ।
యప్పుడు మిధిలాపట్టణము కొచ్చిరి । చక్రవర్తి పరిచారులజూచి । జనకుండెక్కడ
నున్నాడనెను । రాముడుబంపినదూతలువచ్చిరి । చారులు చెప్పిరి జనకుని
తోను । చదురుచావడిలొ కూర్చొనియపుడు । తమ్ముడుచదువగ తగతానుచ్చె ।
యచ్చరత్నమ్ముల మాణిక్యమ్ముల । పట్టుకట్టములు బాగుగనిచ్చె । పాలునునెయ్యి పంచ
దారలు । పరమాన్నములు భక్ష్యభోజ్యములు । భోజనమ్ములు నియమించిరి వారికి ।
కర్పూరము తాంబూలములిచ్చిరి । యభ్యంతరమందిరమ్ముల కేతెంచె । జానకిపెంచిన
చెలులనుబిలిచి । వసంతనుపులువుండనితాబలికె । రాముడంపిన దూతలువచ్చిరి । రమణిరొ
రమ్మనె రాముడుతన్ను । రాజీవాక్షికి గర్భమాయెను । రమ్మనె రమ్మనె రాముడు నన్ను ।
జేతులమోడ్చుక చేరగవచ్చి । చరణంబులపైకొరిగిట్లనెను । మీతోనేనునువస్తేగాని ।
తరుణులనెన్నడు చూడగలుగుదును । నాతోకూడానీవువస్తావే । నవ్వరెలోకులువిన్ననుగాని ।
యంపినల్వురితోడ్కొనివచ్చెద । యంపకున్న జానకినేదెత్తూ । వియ్యంపువారును కన్నడ
సేతురే । విన్నవారునవ్వరచేనిన్ను । ఆపలుకులువిని వసంతయప్పుడు । కన్నులజలములు
కార్చుచుబలికె । పంచరంగులుపాత్రలుగూర్చి । పటములవ్రాసే జానకిజూస్తి । రామచిలుక
నుప్రేమతొపిలుచుచు । మాటలుచెప్పే మాళవి చూస్తి । బొమ్మరింటిలోపొలతులగూర్చి ।
ప్రొద్దులుపుచ్చె ఊర్మిళచూస్తి । చంద్రకాంతములు చాయలుదేరగ । పారాడే శ్రుతకీర్తిని
చూస్తి । మీతోకూడావచ్చెదనేను । నాతోకూడానీవువచ్చితె । రాముడుసీతా కావందురుగా । వల
దునిలువుమనినగరమువెడలే । కాల్బలమ్ములుకమ్ముకరాగ । బహుజనమ్ములుసాగనంపగ ।
యేడునేడు పధ్నాలుగుదినములకు । అయోధ్యాపట్ణముచనుదెంచె । భేరిమోతవిని బెదురు
చునప్పుడు । చారులురఘుపతిపాలికిపోయి । దండువచ్చెనుదశరథతనయా । మమ్ముగావుమని
చెప్పిరిమ్రొక్కి । అనుమంతుడు హనుమాంగదులు । మైందుడుద్వివిదుడుగంధమాధనుడు ।
గజుడునుగవయుడు గవాక్షుండు । రఘువరునిసేనలు తొమ్మిది నిలచే । సామంతులసేనల
పని జూడగను । కలకలవాదించెనుసౌమిత్రి । యచ్చటి రాజు తామసుడాయెనో । ఎత్తి
వచ్చెవారెవరో వినుమీ । చారులుపోయి చెప్పినమీదట । చక్రవర్తిమిము చూడగవచ్చె ।
వారలయుద్ధం బరువైతోచెను । తమ్ముపలుకులకు తానవ్వుచును । దశరథరాజు చని
పోయెనుగా । యెవ్వరునెదుట జనంగవలెనో । పండ్లుతమ్ములు పంచదారలూ । బాంధవులతొ
భరతునంపించూ । విడినవిడెమ్ములుఫలములుచవులూ । సామంతులతో సౌమిత్రిని । పంపు
మంచు నాటలపాటలతొ । సేనలతోశతృఘ్నునిబంపూ । నీవునుతానును సుషేణసుగ్రీవులు ।
చదురుచావిటికెదురుగనిలచేమూ । యనిగురువుతన కానతిచ్చినా । యట్లేచేయుమని

యనుజులనియమించె । తెల్లనిగొడుగుల వింజామరలో । జేరిమ్రొక్కిరా జనకునిపుడు ।
శశివలెపొంగెను జలనిధిజనకుడు । రవిపతిమించాభార్గవిజోలు । రామభరతులహస్తముపట్టు
కొని । మెల్లగజనకుడుయెదురుకువచ్చె । లక్ష్మణశత్రుఘ్నుల జేపట్టుకొని । జనకునిరమ్మడు
యమరుయవచ్చె । వసిష్ఠాదిఋషులకుమ్రొక్కిరి । చిరంజీవిగమ్మని దీవించిరి । వారిక్షేమము
వసిష్ఠుడడుగగా । క్షేమమనుచుశత్రుఘ్నుడుచెప్పె । ప్రత్యుత్థానముత్రియుక్తరమున । రత్న
పుసింహాసనమునగూర్చుండి । రామునిచూచెజనకుడుబలికె । మగువలమాచిమన్నివచ్చెదను ।
మందిరములకు నప్పుడుతన్ను । చిరుచిరునగవుల శ్రీరాఘవులూ । ఋష్యశృంగునితో
నిట్లనిబలికె । బావనీవును మామలతోవ్వాని । అంతఃపురముల కరుగుండవెను । ఆపలు
కులువిని ఋష్యశృంగుడు । యప్పుడుజనకునికిట్లనిబలికె । తండ్రులుమీరుతనయుడనేను ।
రాణివాసకురమ్మనిపిలిచె । సంతోషింపుచు జనకుడుగదిలే । అంతకౌసల్యా యాత్రదాదుల ।
అలంకరించుమనినగరులుయన్ని । పచ్చకర్పూరపుపలుకులుగలిపి । పన్నీరుజల్లగవిరజల్లెను ।
పసిడిపీటలే బహుమణిగత్తెలు । కెంపులతివాసీలు పఱపించె । రమ్మిశాంత మాఘారివీ ।
జనకుల క్షేమని చెప్పగవలెనో । తమ్ములతోను బాంధవులతోను । ఋష్యశృంగుల చెయి
పట్టుకొని । కనకపుగడపలు క్రమముగ దాపే । పగడపుతీగెల పందిరిని నిలచే ।
కౌసల్యాకైకాసుమిత్రలు । వెక్కెడిచిరి జనకుడువినగ । కలిమి లేములు
కావడికుండలు । సుఖదుఃములుజోడె యుండును । చీకటివెన్నెలచింతయేటికని ।
జనకుడుబలికెకొమరితలగని । యంతకౌసల్యా యాత్రదాదులూ । సీతను పిలుమని చెలు
వముతోను । వొప్పుగ సుమిత్రశాంతతోబలికె । అమ్మానీవుపనియవనిజ మొదలుగా ।
కొమ్మలతోడుకరమ్మనిపలికె । పరువునరాగాపాపటచెపరగా । పయ్యెదజరగగ పతక
ములూడగా । యచటనుండెచెలియయొకర్తు । జనకునిరాకలు చెప్పచునుండే । యక్కలారా
మీకునాటలేటికె । నయ్యవచ్చెపిన్నయ్యనుగూడి । జనకసందనాదిగ్గునలేచి । చెలియను
చూచియిట్లనిపలికె । చాలించరెయాటలునీపాటి । సద్దుజేయకావినరేయనెను । మంత్రాలోచన
మంత్రివినీవు । మాళవిమన కష్టమ్ములుచెప్పా । ప్రియభోజనంబుల ప్రధానివినీవు । వూర్మిళ
నీవు కార్యములుదాచకజెప్పా । తండ్రివచ్చెనని మదిపొంగుచును । తల్లులుబాంధవులు
సుఖమున్నారో । చాల కాలమునకుజూడగవచ్చిరి । అంపిదురేమోయవలచూడ । యక్కకు
శ్రుతకీర్తికి యిట్లనిపలికె । అత్తగార్లతోసలిగియుండమో । పతులతోటిపలుకకనుందామూ ।
యయ్యలతో నమ్మలకబోదామూ । యనివినియూర్మిళ యిట్లనిపలికె । చాలు
నీమాటలు చాలించగదె । పిన్నపునీవు ప్రియలముమేమూ । మమ్ముల మెచ్చరే
మనపనులయినా । శాంతవచ్చెనని జానకిలేచే । జనకపుత్రికలతో శాంతయిట్ల
నెను । కొమ్మలార మీకోర్కెసాగెనే । జనకుడువచ్చెనె మిమ్ములచూడా ।

విజా

కౌసల్యా అంతఃపురమునను న్నారే । మాతల్లియడిగెమీతల్లులను । నేడుకన్నులాపండువు గాను । సెలతరారమ్మని చెయిబట్టుకొని । యందమైన కాలందెలుకదలగా । చక్కగ సందెటివండలుగదల । సీతగర్భిణివిన్నెలయ మెరయగ । తాంబూలమ్ములుచాయలుదేర । శాంతచుట్టునిలిచుండిరివారూ । అక్కల చూచుచునడలదెలుపుచు । చేరిమ్రొక్కెనా శ్రుతకీర్తిప్పుడు । అలివేణిసి మదిముదలగనేటికే । అవనిజమాళవిఊర్మిళలేదే । మరచితివా మమ్మనుకన్నతండ్రీ । మదపేణాసనమూపైవచ్చే । అదిజానకి యిదిమాళవి యది యూర్మిళ । శ్రుతకీర్తినిమీరెరుగరుగా । వాలుకన్నుల వరదలుకారగా । వారిజముఖి తామాళవిమ్రొక్కె । మ్రొక్కెనతన సుతయక్కునచేరిచి । ఆశ్వాసింపుచు దీవనలుంచే । తొలకరిమెరుపుతో సోయగమొప్పగా । భామయూర్మిళా తండ్రికిమ్రొక్కె । దమ్మారఘు కులాసోమలక్ష్మణా । కోమలిరమ్మని హస్తముచాచే । తళుకుకన్నులాబెళకుచూపులా , నీరజముఖిసీత తండ్రికిమ్రొక్కె । మ్రొక్కిన తనసుత యక్కునచేరిచి । ఆశ్వాసింపుచు నంకమునుంచే । దీర్ఘాయుష్మ గమ్మనిదీవించే । సూర్యకాంతమణి చంద్రనీలము । జానకి మాళవిమేడలకిచ్చె । చంద్రకాంతమణి సూర్యనీలము । ఊర్మిళశ్రుతకీర్తి మేడలకిచ్చెద । మణిఅక్షరముల మంచిఅద్దము । జనకుడు మెచ్చిశాంతకునిచ్చె । అచ్చరత్నముల అంద లమ్ములు । అల్లుండ్రకులగినరాణువలిచ్చె । యెక్కువతరుచుగ మొహర్లుమణులను । దశ రథపత్నులుపరణులకిచ్చెను । ఆవులుపెయ్యలు అగ్రహారమ్ములు । వసిష్ఠముష్య శృంగుల కిచ్చె । ఘనవస్త్రమ్ములు తరుణిరోసీకు । తరుచుగగలదా దాచకచెప్పు । జెల్లెండ్రూజెలిక త్తెలువాసుల । మాయకులోనై వుంచరజెప్పు । చెల్లెలనునీజనని మాయగా । చేపట్టిరక్షిస్తివ జెప్పు । అడవుల తిరుగను ఆడలునమలను । అటుడుర్వాసెనాఅమ్మరోసీకు । కూతుశ్వా తండ్రి నాగెలించుచు । కోరికంటిమనిగోమునవేడ్చిరి । అప్పుడుశాంతాయిట్లనిపలికె । కౌసల్యా భూదేవికితోడు । సుమిత్రా వసంతికితోడు । మాప్రజలుమరిచెప్పనేటికి । మాటల కెల్లమంత్రేనేను । పతులమారుగాసతులజూచెద । సతులమారుగా పతులజూడరు । కానల కంపినకారణమొకటే । మామామావల్లనుతప్పేమి । అనుగడిమీనుతనావలబిలచి । మీరు పలకగామగువలడింపే । చదువులోకె తాసరగునవచ్చే । కొంతసేపు తొలువుసగూర్చుండి । రామునిజూచి జనకుడుబలికె । అడవులదిరుగుట వనముల కేగుట । చెరలోవుండుట అసరు డుచచ్చుట । అగ్నిలో జొచ్చుట భూపతిజచ్చుట । నారదుడు తెల్పిననాటనుండి । కన్న తల్లికన్నీరుదించరూ । అంపితె నలుగురితోడుకపోదు । అప్పుటుబంధువుల చూడగను । ఆపలుకులువిని శతృఘ్నుడప్పుడు । అపుడుజనకున్నిట్లనిపలికె । తనయులకనిమీతనయ వచ్చును । తనయవెంటవస్తురు యెల్లవారూ । అనవినిజనకుడు అతికోపమునా । తడవే టికియని తమ్మునిచూచె । సమస్తసేనలు చదురువెడలిరి । వద్దనివారించెను వశిష్ఠుడు ।

నిలువునిలుమన నిలువజాలకా । తిరిగిచూడకా ధీరుడుపోయె । పర్ణశాలలుపంచటరుగులా కలిపించి భోజనవిఘులేగడిపే । ఏడునేడు పద్నాలుగేండ్లదినములకు । రామసన్నిధికివెళ్ళిరి వారు । జానకిపంపినచెలియయొకర్తు । కనకపుస్తంభము మరుగుననిలిచీ । జనకునిచందము శత్రుఘ్నుని పలుకులు । చేరిజెప్పెను చెలితానపుడు । కన్నులనిండగ చూడగలేదే । తమకిష్టమ్ములు చెప్పగలేదె । అయ్యలనుచు తొడలెక్కగలేదే । అమ్మలక్ష్మణుండనుగగ లేదే । ఎంతకఠినులే యిక్ష్వాకులు । ఇంటనుండనలేదిరి రాముడును । శ్రుతకీర్తిని తన ముంగిటజేర్చి । మురిపముతోడేవికి మ్రొక్కుమనె । పోదాముఅని బుజ్జగింపుమా । బుజ్జగింపుమా బుద్ధులుజెప్పె । రాచకులమున పుట్టినవారికి । రాకపోకలు యెట్టివిడెపుమ । అయ్యలమాస్త్రిమి అంతేచాలును । అతిపలమ్ముగరి అలసటమాన్పె । సుమిత్రసోదరుండ్రను చూడగవచ్చె । అంపెదరఘుపతిననుమతిజేసెద । తెప్పింతునువాశిష్ఠుంచేత । శృంగారమ్ము లుచేయరెఅనెను । రామునిపట్టపుదేవికిపుడు । సీమంతములుచేయగవలెను । రాము నరసను రమణి యుంచిరి । సీమంతహోమమ్ములు వేల్చిరి । పలుపులువేసుక తరుణు లంపిరి । పేరుజెప్పవె జానకి అనిరి । సీతారాములు శ్రీధరులనుచు । జానకిజెప్పెను చేవెలువినగ । పచ్చిపోకలుపండుటాకులు । పెంకాయలతో వాయనములిచ్చిరి । వనరిగ్నహా మునకు వారసను చెందిరి । అంతఃపురమున తేగెనురాముడు । చిన్నపోయిసీతకరసువంచు మనుండె । నీకోపము మరినేనెరుగుదును । అంపరేవని అలిగితివనెను । అంపెదలక్ష్మణు ననుమతిజేసెద । పంపెదహనుమంతుని తోడిచ్చి । ఆముద్దుగుమ్మకుఅలుకలుదీర్చి । గుచ్చి కౌగిలించెను తనప్రేమ । ముఖము ముఖమున చేర్చుకరాముడు । చక్కనపెక్కిలిముద్దులు కొనెను । ఇందువదనను తొడపైనుంచి । మందగమనతో నిట్లనిపలికె । మందగమనవె వేటకువెళ్ళెద । మధ్యాహ్నవిధికివస్తాననెను । మిమునెడబాసి నిమిషమోర్వను । మీతో కూడా వస్తాననెను । వెంటనునీవు వేటకురాగా । నవ్వరెలోకులు వీథులవారును । నాడు యడవిలో యెవ్వరు లేకుండగా । చెరగొని పోయిరి దానవులైన । నేడయోధ్యలో మనవాడుండగా । ఏమిభయమే జానకినీకూ । ఎడబాయక మనశాంతవుండగా । ఏమికొదవగావచ్చునె నీకూ । ఆపలుకులువిని జానకప్పుడు । కన్నులజలములు గ్రక్కున దెచ్చె । బంగారుదుప్పటిచెంగులతో । సీతకన్నులజలములుదుడిచె । కర్పూరముపిడెములు చుట్టిచ్చెను । పాదమ్ములపైనవాలిగెనుసీత । పాదమ్ములపైనున్నజానకినెత్తి । అతిశీఘ్రమ్మున వదిలెనురాము । పోకుపోకుమనిపలుకుచుతాను । తిరిగిచూచె శ్రీరాములవైపు । చదువుకుచను దెంచెను శ్రీరాముడు । భరతునిపిలిచియిట్లనిపలికె । రాజున శ్రీఘ్రమ్ముసరప్పించూ । అన్న ఆజ్ఞఅయిన మీదటను । కావించెనుకడు శీఘ్రమ్మునను । కూడిరిసేనలు రాజువాలూ । హారియలుగొడుగులు అందలమ్ములూ । చేకత్తులుజవుతాశమ్ములును । సురుచకత్తులు గొప్పయూ

చెలు । బాకులుపందిరి బల్లెమ్ములును । శింగిరేడుబోరి ప్రజలు । తులగాల్రిహి హేరమ్ములు మొదలూ । దివ్యదృష్టిదండను మొదలుగను । అందగించగ కదిలెను రాముడు । నల్ల వారమ్ములు తెల్లవారమ్ములూ । పచ్చదేహమ్ములు బాహులుమీరా । వెండికణతమ్ములు వేసిరివారికి । బంగారపుగొలుసులువేసిరిగా । అంగదహనుమంతా సుగ్రీవులూ । జాంబవంతి విభీషణు మొదలుగా । నీలజపింగళులు మొదలుగను । అందముతోడుత కదిలెనురాముడు । ఆడుదము కొడుదము కడుప మనుచు । ఆటలాడిరా వనములలోను । చుప్పనాతి తప్పక తాచూచె । దుఃఖించెను తనచిత్తములోను । మగవానిగానైతి పగలుసాధించగను । ఆడదానినై యజ్ఞానినైతి । ఏమిసేతునని యేద్వగదొడగె । రాముసీత కెడబాపుదు ననుచు । యతి వేషము దప్పకదాదాల్చె । దండక మండలములు సకలముచాలిచి । కావివస్త్రములు గట్టెనుమేనా । ఎక్కడనుంచోయతి వచ్చినదనుచు । రామునితో జెప్పిరి రాణువవారు । అందములమునిగి తానందముజేసి । ఏదేశము మన యతులదియనెను । అన్నిదేశమ్ములు మావే రామ । నినుచూడగ వచ్చినదాన । విద్యలునావద్దను కలిగి యున్నవి । వేడుకతోడను చూడగవలెను । ఆపలుకులువిని రాఘవులపుడు । ఏమివిద్యలో యెఱింగించుమనెను । రామకీర్తనలు రాజ్యములోని । రామకీర్తనలు నావద్దనుగలవు । వాడిగట్టిచుక్కలుఎగర నేరుతును । ఏరికిచుక్కలువిడువకనేర్తు । పారెడుపిడుగులపట్టగ నేర్తు । పటిసపిడుగులుపిలువగనేర్తు । మంచుగుంచానబోసి కాలువగనేర్తు । మాయలెల్ల రథముగాఖింపగనేర్తు । అరచేయిపాత్రగవాడగనేర్తు । వానత్రాడుగాపేనగనేర్తు । మడుగుపై జెంగునువేసి నిద్రింపగనేర్తు । సముద్రము జెంగునదాటగనేర్తు । జెరువుచేటగ జెరుగగ నేర్తు । చత్రాటపతీకొయ్యగనేర్తు । చత్రాతినినారల వొలువగనేర్తు । బోడితలకు బొంతు మల్లెలుముడువగనేర్తు । మోకాలుపగిలిపరువగనేర్తు । ఇసుకలపొయిబెట్టివండగనేర్తు । పుసిరికాయదొంతిపెట్టగనేర్తు । ఊరికెకాపురము జెయ్యగనేర్తు । ఆపకాయదొంతులు పెట్టగనేర్తు । ఆలిమగలనెడ బాపగనేర్తు । చింతలెక్కి చిగురుకొయ్యగనేర్తు । సీతారాముల నెడబాపగనేర్తు । ఆపలుకులు విని రాణువులపుడు । అంగదునిపిలిచిట్లనిపలికె । మనమైతె నెక్కడజూచెదముసీత । శాంతకడకు తోడుకపొమ్మనెను । ఆపలుకులువినిలక్ష్మణుడపుడు । అన్నరాఘవాయిట్లనిపలికె । యతులుపురమునకెందుకురాఘవా । వద్దనివాదించెనులక్ష్మణుడు । అయినానీయతియాడదిగనుకను । సీతశాంతకడకుతోడుక పొమ్మనెను । అడుగులకూ మడుగులొత్తుచు । ఆయోధ్యాపట్నానికీవచ్చిరి । కౌసల్యాకైకాసుమిత్రలూ । యతికి నెదురుగావచ్చినారు । ఎంతధన్యులమోయెంతపుణ్యులమో । యెంతభాగ్యవంతులమోమేము । మాగృహమంతాపావనమాయెను । మమ్ముధన్యులుగాజేసితిరిమీరు । నిర్మలోదకమ్ములుదెప్పిం చిరీ । పాదములు గడుగుడిమీరనెను । పాదములు గడిగిన మీదటను । సింహాసనమ్మున

కొలువుంచిరిగా । జానకినిపిలువుండనితాఁబలికె । రత్నస్థాపితమైనమేడలోపలా । హంస తూలికా తల్పమునందూ । జెల్లెంద్రతో జానకిదేవి । చక్కపగడాలాడుచునుండెను । యెక్కడనుంచోయతివచ్చినదనుచు । విద్యలుచూతువుగారమ్మనెను । జెల్లెలతో జానకిదేవి । అల్లంతబహారమునా నిలుచుండె । జానకినీజూచి ఆయతియపుడు । ఓమేజానకి యెరుగు దువటవే । యాదిక్కున్నదాతనపేరైనా । నాటికినేడేనిన్నుజూచుట । నాపై మోహ ముకలదానీకును । తానుఎవ్వరో నేనుయెరుగను । శాంతనుపిలువుండని తాఁబలికె , రత్నస్థాపితమైన మేడలోపల । హంసతూలికా తల్పమునందు । పరుపుపైనున్న రాముని అక్కని । వేడుకతోడుతలేపిరివారు । ఎక్కడనుంచో యతివచ్చినదని । విద్యలుచూతవుగారమ్మనెను । కన్నులనిద్రా కడలుకొనంగా । కనకరత్నపు వడ్డాణము మెరయగ , సిగపైపువ్వులబంతులుజారగ । నటనటవీపులనాట్యములాడ । బటువుగ ముత్యాల పాపటపేరులు । కంటాన్నిగులందము మించ । రలుకులుతాటంకమ్ముల మెరు పులూ । చెక్కిళ్లను సొంపులుమెరయగను । గొప్పకన్నులాకాటుక మెరయగా । వొప్పుగ ముత్యపు నత్తుదూర । పున్నమచంద్రుని బోలుమొగమున । దిద్దినకస్తూరితిలకముజార । అందపుశాసనలందముమించగా । తాంబూలమ్ములు చాయలుదేరా । నామకర్మమున రామ చిలుకలూ । రామరామయని నాదముచేయూ । వల్లెవాటుపంగులనుజారగా । వచ్చెశాంత యతివగ్గరకూ । యేదేశము మీయతులదిఆనెను । శాంతనుజూచియు యాయతియప్పుడు । అన్నిదేశమ్ములుమాదేశాంతా । నిన్నుచూడగావచ్చినదాన్ని । విద్యలునావద్దనుకలిగున్నవి , వేడుకతోమీరుచూడవలెను । ఆపలుకులువిని శాంతమ్మప్పుడు । అతికోపమున నిట్లనిపలికె , యతులకువిద్యలు యేమిచేయనె । గారడీవారికి విద్యలుగాని । అయినాతమ్ములు అతిసాహ సులే । నిన్నుజూచితెతెగవేసేరే । నీవంటిదానిని అడవిలోపల । ముక్కుచెవులజెక్కె లక్ష్మ ణుడు । తమ్ములనుచుబెదరించేవేమే । రాముడుబంపగవచ్చినదాన్ని । ఓహోరామునియేమ నవచ్చు । ఆహారమునుయేమనవచ్చు । వీరుడైననిక్ష్వాకుండేలెను । ఆవెనుకనుదిలీపుండేలెను , ఆవెనుకభాగీరథుడేలే । తప్పకదశరథుడు తమరేలిరి । దగిఇందరేలినాకాలమునాడు । ఎరు గముగామేమిటువంటియతులా।రాములేలేటికాలమునాడు।కలిగినారుగయావిధమునయతులు , చేసేదిమర్కటసహవాసము । రాజనీతులేరీతిగవచ్చు । చెట్లుచెదేకాలానికిపిండెలు । జెప్పిన సామెతలేనిజమాయె । పట్టములోపలపంకజాక్షులు । యతినిచూడజనుదెంచిరివారె । వారిని చూచిశాంతమ్మపుడు । అతికోపముననిట్లనిపలికె । అత్తయింటికోడండ్రుకారటె । ఆజ్ఞాశిక్షలు లేవామీకు । పసిబిడ్డలుపాలకునేడవరే । బావలమరదులఆజ్ఞలులేవే । రాచననగరులకడ్డులేవా యెనే । సంతచావిడాయెనుమీకెల్ల । దశరథుడుచనిపోయినవెనుక । సంతచావిడిమీకందరికి , ఆపలుకులువినిసఖియలప్పుడు । తమతమగృహములకే చనుదెంచిరీ । కౌసల్యకైకసుమిత్ర

లప్పుడు । యతనిచూడ జనుదెంచిరివారు । వారిని చూచియాశాంతమ్మప్పుడు । అతికోప
మ్మునననిట్లనిపలికె । దశరథుడుచనిపోయినవెనుక । యతిపూజలుచేతురు చేయదలచి । ఆ
పలుకులువిని తల్లులముగ్గురు । ఆవలికిచనుదెంచిరివారు । ఆపలుకులువిని ఆయతియప్పుడు ।
శాంతతోను యిట్లనిపలికె । అందరినిఅజ్ఞలు పెట్టెదవు । ఇందువదన నీవెక్కడి
దానవు । మందగమన జెప్పవెనాతోను । కూటికిజేరిన బాపనపడుచవు । కూతలేటికే
శాంతరోనీకు । ఆపలుకులు విని శాంత. మ్మప్పుడు । అతికోపమ్మున నిట్లనిపలికె ।
ఎందుకుంచితివె జానకిదీన్ని । అంపరాదుగనిపాపైన । అచ్చరత్నంబులు మణిక్యములు ,
కనకపుచీరెలు కట్నాలిచ్చే । ఏలాచీరలు కట్టెదనటవే । ఏలాసొమ్ములు పెట్టెదనటవే ।
చోరులుజూచిన నపహరింతురు । రాజులుచూచిన తలగొట్టుదురు । రావణపటమువ్రాసి
యిచ్చితే । బ్రతుకుదునే నీలోకములోను , రావణుడెక్కడ పటముయెక్కడే । వ్రాయుట
యెక్కడజెప్పవెయనెను । అత్తలుఆడ బిడ్డలునుండగ । పటమైతే జానకి వ్రాయదుగ ,
పటమువ్రాయకాపట్నముకదలను । అనుచుపలికెను ఆయతితాను । అంతలోను రాఘవులు
తమరప్పుడు । ప్రయాణభేరిమెట్టుగ వేయించె । భేరీరవమునుఘోరునవినుచు । బెదరుచు
శాంత యిట్లనిపలికె । రాముచిత్తమేరీతియున్నదో । వ్రాయవెజానకి పటమనిపలికె ।
అప్పుడుజానకియిట్లనిపలికె । పదినెలలును చెరనుంటినిగాని । పాపకర్మునికన్నుల
చూడ । జనకునిగాభావిస్తినినేను । అంగుష్ఠ మొక్కటియెరుగుదును । అంతమాత్రమె
వ్రాయవేయనెను । అంగుష్ఠముజానకితావ్రాసెను । ఆమీదటయతిఅంతావ్రాసే । కాళ్లువ్రేళ్లు
పిరుదులుపిక్కలు । ఆభాగములన్నియువ్రాసె । నీరూపునలుపుతెలుపె । వన్నెలుపేరులు
పేరలందుకొని । చక్కగదాని వజ్రములు చెక్కించెనుదాన్ని । వైడూర్యము
పొదిగించెనుదాన్ని । వ్రాసెను పటమురమ్యముతో । పరుగున వెళ్లెను పటము
పట్టుకొని । చనుదెంచెను బ్రహ్మసన్నిధికపుడు । అన్నచచ్చి ఆరునెలలాయెను
నాటనుండిఅన్ననుతాగానను । అన్నమారుగాచూచుకొందును । పటమునకాయువుపోయుమని
యెను । పటముకునాయుస్సు బ్రహ్మపోసెను । పరగునవచ్చెనుపటముపట్టుకొని । నీపతము
నీనెత్తినిపొడుచుకో । ఆకాశవీధులబోయెనుఅసుర । పటమొచ్చిముందరనిలుచుండి । రావె
పోదములంకకుననుచు । సీతనుబట్టుక ఆపదబట్టెను । జానకిపట్టుకనీడ్వగదొణగె । శాంత
మంత్రిలభార్యలందరు । గొప్పజ్వాల నప్పుడుగావించిరి । అందులోను పటమప్పుడువేసిరీ ।
యగ్నియంత చల్లార్చునపుడు । పరుగునవచ్చెను పటమక్కడికి । రావేపోదము లంకకు
అనుచు । సీతనునాపదబట్టుకబెట్టె । జానకిపట్టుక నీడ్వగవొడగె । పాడునూతిలోపటమును
వేసిరి । పాషాణమ్ములుపై దోసిరిగ । పాషాణముల్మ పగులదన్నుచు । పరుగునవచ్చెను
పటమక్కడికి । రావెపోదములంకకనుచును । సీతనుబట్టి కాపదబెట్టె । జానకిబట్టుగనీడ్వ

గదొణగె । ఓహోసీతాయనియెటివారు । ఆహాజానకి అనియేటివారు । కన్నులజలములు
తెచ్చేటివారు । కడలేనిశోకముపొందెటివారు । జానకికర్మంబనియెటివారు । పూరకచూచుచు
నుండెటివారు । రాముడాజ్ఞకు జగములు వణకును । రాఘవులపై వానలుపెడుదామూ ।
నేశవులాపై అనలుబెట్టి । హంసతూలికా తల్పముకిందింది । ఇంద్రనీలములు మీదికి
వెలుగగా । చంద్రికాంతమ్ములశయ్యనుంచిరి । అంతలోన రాఘవుడు నప్పుడు ।
వేటనుండిఅయోధ్యకువస్తు । యేమిరలక్ష్మణయేమోకానీ । అపశకునమ్ములుపెక్కులుతోచె ।
నాశకునమ్మ నేడెతోచె । ఉండునా అయోధ్యలోసీతా । ఆపలుకులువిని లక్ష్మణుడప్పుడు ।
అన్నరాఘవా యిదివిను మనెనూ । నాడడవిలోనెవరు లేకుండగా । ఘోరగానిజోమెను
చావణుసనెను । నేడువలమునా అయోధ్యలోపలను । యెడబాయక మనశాంతవుండగా ।
సీతకేమికొదవ శ్రీరామా । ఏమిరలక్ష్మణ యేమోకానీ । అపశకునమ్ములుపెక్కులుతోచె ।
నాశకునమ్ములునేడయితోచే । వుండేనాఅయోధ్యలోసీతా । కాకులుకూసెను గద్దలువ్రాలెను ।
కూర్మనాథుడూపాదునగప్పె । పాలపిట్టఅడ్డముగావారెను । ఆదిశేషుడూ అడ్డంవామె ।
ఏమిరలక్ష్మణాయేమోగానీ । ఆపలుకువినిలక్ష్మణుడపుడు । అన్నరాఘవాయిట్లు వినుమనెను ।
అయినాముందర వెళ్లెదననుచూ । అతిశీఘ్రమ్మున అందలమెక్కె । అపుడులక్ష్మణుడన్నట
మొక్కె । అయోధ్యాపట్నానికిజనెను । అక్కలారా మీచక్కముఖములూ । మిక్కిలి
వాడున్నయిదిఏమే । పున్నమచంద్రునిబోలెటి మోములు । పాడ్యమిచంద్రుని బోలిన
వేమే । అడవిలోపలా తడవాయెనని । తలచితిమి మదిలోచాలా । అంతరాఘవులు
చనుదెంచిరి । జలకములాడిరి ఆరాఘవులూ । తమ్ములు ముగ్గురు నెమ్మది
తోడా । పాలునుపెరుగూ జున్నుచక్కెరలు । ఆరగించి లేచిరి రాఘవులు ।
బొబ్బట్లుతేనెలు వొలువుపప్పులు । కమ్మనినేతులుకజ్జముతోను । మాశవిశాలాక్ష్మిశ మగు
లందరూ । ఆరగించిలేచిరి అంగనలు । ముత్యపుశయ్యల తమ్ములబంపీ । రత్నపుసెజ్జకు
దానేతెంచే । అందమైనకాళ్ళందెలు మెఱయగా । ఒప్పుగవ్రేళ్ళకుమెట్టెలూమెరయ । తీరుగ
కస్తూరితిలకముజారగా । కన్నులసన్నపుకాటుకలమరా । ఒప్పుగరత్నపుగాజులముందర ।
దత్తులచేకట్లందముమించా । ముందరముత్యాల బంతులుజారగా । అంచునుమరి వజ్ర
మ్ములూమెరయ । పగడవన్నె చీరప్పుడుదీసి । రంగుకుచ్చెలాచెంగులుజారా । లేతనడు
మున నొడ్డ్యాణములమరగా । అందుమొహర్లపే రందముమెరయా । జలతారూ వేసినరవి
కెలనూ । రవికెతొడగెసీతా సంభ్రమముతోను । కులుకుకుచమ్ముల సందులనడుమను ।
గుత్తపుముత్యపు పేరులుగదలా । తళుకుందా టంకమ్ములుమెరుపులు । చెక్కిళ్ళపయి
ఛాయలుదేరా । బటువుముత్యపు పాపటచేరులూ । కడానిగుళ్ళనందముమించా । గంధపు
వాసనగుమ్మని మ్రోయగా । తాంబూలమ్ములు ఛాయలుదేరా । వాడుకరమునాచిలుకలు

బలుకగ । గొప్పముత్యపుపేరులుగదల । అంగుళమున పసిడి యుంగరములూ । హస్త
కంకణములు వేడుకలమరా । సీతవచ్చె రామునిసన్నిధికి । వచ్చినసీతనుజూచిరాముడు ।
గుర్తిచ్చికౌగలించెను తనప్రేమా । మొగముమోము నాచేర్చుకరాముడు । చక్కనిజెక్కిలి
ముద్దులుగొనెను । ఇందువదనముతొడ పయినుంచీ । ఇందువదనతో యిట్లనిపలికె । ఇందు
వదననీవాడనుగానా । మందగమననుజూడగరాదా ।మందగమననీవాడనుగానె । కోమలాంగి
ననుచూడగరాదా । కోమలాంగినీ వాడనుగానా । సుందరాంగిననుచూడగరాదా । మత్స్య
గంధినీవాడనుగానా । పద్మగంధిననుచూడగరాదా । నీకుమించిపరకాంతనెరుగనే । కడమ
వారు కౌసల్యలుసుమీ । రవికెముడిచే జారవిప్పెను । గంధముమెల్లన కంఠమునలదె ।
ఆకులుమడుపును అందిచ్చుచును । సగముసగము కోరికనంతిచ్చె । నూతన చేష్టలు చేసే
వేమే । చిన్న దానవా సిగ్గేమిటికె । నాకోరికలికతీరెనుసీతా । నీకోరికెలికజెప్పవెనాతో ।
కోరికలెట్టివో నేరనుఅబలా । కోరెనుమునికన్యలతోనాడా । చూచిచూచితలయూచిరాముడు ।
సుందరాంగితో నిట్లనిపలికె । ఇప్పటిపనిగాదేమోజానకి । అంపెదనులక్ష్మణునీగూర్చి ।
నాతినీవునడవగ లేవిప్పుడూ । బాలునెత్తుకపోదువుగాని । పక్కబెదురుచు పవ్వళించెను ।
రాముడుజానకిసరసమాడగా । పడవోసెనురాముని యాపటమూ । ఆడుదుచుపాడుదురు
నవ్వేదురుకానీ । పడద్రోయుటలివిసరసమౌనటవే । ఒంటిమన్నుదులుపుకొని రాముడు ।
పట్టెమంచమూపైగూర్చుండే । పటమురికి ముందర నిలచుండే । పటముజూచి పరిగర్వము
లాడుచూ । ఎంతొమంది పండింపదొడగె । అహోఆడది సాహసురాలూ । దైవముతనవలను
కలిసుండే । నమ్మరాదుగా యాడవారిని । నమ్మరాదు అగ్నిహోత్రుసైనా । నమ్మరాదు
యీ సేనలవారిని । నమ్మరాదు ఆబ్రహ్మనుఅయినా । నాకనియిచ్చెను జనకుడునిన్నూ ।
మోహమురావణుపై గద్దనెను । ఎంతమోహమురావణుమీదా । ఎక్కడిస్నేహమె రావణు
పైనీ । హనుమంతునిచే నానవాలంపి । అక్కరలేదన వద్దానాడు । రావణునిచంపకనట్టె
వుంతును । సుఖమునసుందువు వాడినిగూడి । దక్కసదానవనినమ్మితిసీతా । యెంతజేస్తివే
జానకినీవు । ఇంతజేతుననిఎరుగనెనేను । పటముర్రాసుకొనిపక్కనుబెట్టుక । రాగానే
అడవులుకోరితివి । ఎంతదానవేజానకినీవు । ఇంతదానవుగాకుంటేను । చిన్ననాడు శివు
విల్లెత్తుదువా । ఇంతదానవుకాకుంటేను । మాయమృగమును తెమ్మనిపంపీ । వేడుకతోరథ
మెక్కగలేద । నిలువనోర్తువా జానకినీవు । తక్కువదానవు తరుణిరొనీవు । చంపింతును
లక్ష్మణుచేనిన్ను । రారాలక్ష్మణ రారాయనెను । చంద్రకాంతమ్ముల శయ్యలమీదను । నిద్రిం
పుచున్నలక్ష్మణుడు లేచె । యెదపైయూర్మిల నప్పుడుదీసి । పరుపుపైనుంచెను
లక్ష్మణుడు । అంతలోననూర్మిళ దిగ్గునలేచి । లక్ష్మణుని పాదపద్మములబడెను ।
సీతకునేరములేదుజూడుడి । సీతనుగావుమశీఘ్రమ్మనను । సీతయేమినేరమ్ములుయేమే ।

కాచుటయేమిటిచెప్పవునాతొ । అలనాడుమీరంపినఅసుర । ఒనరుగరావణపటమట్లువ్రాసె ।
రావేపోదాములంకకుఅనుచు । సీతనుబట్టుకఆపదబెట్టె । రాముడాజ్ఞకుజగములు వణకును ,
రాఘవులపై ఆనవుంతము । కేశవులపై ఆనవుంచితే । హంసతూలికాతల్పమునుండె । చూచిరి
గాబోలు రాఘవులును । చంపదలచిరతిసాహసమునను । సీతనుచంపను అంటేగాని । పాద
ములువిడువనుప్రాణేశ్వరుడ । రామునినిలప బ్రహ్మకువశమ । కారణమేలాగున కాద
లచిందో । అప్పటికది యెట్లయ్యెనొకాని । ఇప్పుడుపాదములు విడువవెయనెను । అస్త్రశాల
కేతెంచి గ్రక్కున । ఆయుధములు పూనుకనిలచుండే । ఆదిదేవసకలాగమపూజిత । వేద
ప్రియ గోవిందముకుంద । నీతిశాస్త్రజ్ఞుడవు నిజమూర్తివినీవు । భాసురముగ సుజ్ఞానులు
మీరు । అవనిజకడుముగ్ధగుటయెరుగవ । రాజీవభూషిత కావుముదేవ । తమ్ముడనీవుయెరు
గవుగాని ।అరయగరావణపటమటుజూడు తల్లినీవుతలచినతలపెక్కడే । యెన్నికపటములు
లువ్రాసినవమ్మ । భరతశత్రుఘ్నులుబాగుగ నప్పుడు । పరవుమీద నిద్రింపుచులేచిరి ।
మాశవిశ్రుతకీర్తినియప్పుడు । పతులపాదపద్మములబడిరి । సీతకునేరములేదుచూడుడీ।సీతను
గావుము శీఘ్రమ్మునను । సీతయేమి నేరమ్ములుయేమే । కాచుటయేమో కాంతజెప్పుమా ।
అప్పుడుమీరంపినఆసురుడు । అరయగరావణుపటమట్లువ్రాసె । నగరముజొచ్చిన పటమిం
దుంచి । ఆకాశవీధులపోయెను । అసురపటమును పరివరివిధములనణచిన । అక్కడనుండ
నేరకపటము । రామునాజ్ఞకుజగములువణకును । రాఘవులపయిఆనపెడుదాము । కేశవులపయి
ఆనబెట్టితె । హంసతూలికాతల్పమునుండే । చూచిరికాబోలును రాఘవులు । చంప
దలచితి రతిసాహసమునను । సీతనుజంపను అంటేగాని । పాదములు విడువను
ప్రాణేశ్వరుడ । రామునినిలపా బ్రహ్మకువశమ । కారణమేమోకాదలచిందీ । అప్పటికది
యెట్లయ్యెనొగాని । ఇప్పుడు పాదమ్ములువిడువవెయనెను । అస్త్రశాలకేతెంచిగ్రక్కున ।
ఆయుధమ్ములు పూనుకనిలుచుండె । ఆదిదేవసకలాగమపూజిత । వేదప్రియగోవింద
ముకుంద । నీవుశాస్త్రజ్ఞుడవు నిజమూర్తివినీవు । భాసురముగ సుజ్ఞానులుమీరు । అవనిజ
గడుముగ్ధగుటయెఱుగవ । రాఘవభూషిత కావుముదేవ । తమ్ములార మీరెఱుగరుగాని
అరయగరావణ పటమటు జూడు । తల్లినీవుతలచినతలపెక్కడే । యెన్నగపటములు
వ్రాసితివమ్మ । అంతలోను కౌసల్యతావచ్చెను । ఔరరాఘవఅని తాబిలచే । సీతకునేరము
లేదు చూడుమి । సీతనుకావుమిశీఘ్రమ్మునను । తల్లిననుచునే యుడిగితిగాని । తలచుంతును
యింకయెవరయినా । ఆవలికే చనుదెంచెనుతాను । యేమిసేతునని యేద్వగదొణగె ।
అంతలోనుసుమిత్ర చనుదెంచెను । ఔరరాఘవ అనితాబిలచె । సీతకునేరము లేదురరామ ,
సీతనుకావుమి శీఘ్రమ్మునను । చిన్నవాడవా రాఘవనీవు । సీతకునేరము కలిగియుండిన ।
నిలుపుదుమీనీవొచ్చినదాకా । ఆపలుకులువిని రాఘవుడపుడు । అతికోపంబున నిట్లనిపలికె ।

అమ్మరోసీకా కోడలిమీదను । యెక్కువమోహము కలిగుంటేను । ఆకొడుకును యీ కోడలినిబెట్టుకొని । యెన్నగరాజ్యము యేలుముతల్లి । దండకమండలములు చేబట్టి । ఉత్తరాభిముఖమయ్యెదనేను । ఆపలుకులువిని సుమిత్రప్పుడు । అతిదుఃఖమ్మునవడలగ దొణగె । ఏమిసేతునని యేడ్వగదొణగె । అంతలోను కైకమ్మ చనుదెంచెను । ఔరరాఘవ అనితాబిలచె । అపుడురాఘవులతికోపమ్మున । సీతల్లినితండ్రని జంపెదనే । నీవెమాతండ్రిని జంపితివి । నీకోడలునను జంపదలచినవీ । సరిపోయెనుయికపాలిక్కడికి । కైకవచనమంతా యెఱుగుదురు । చాలు ఆవలికిచనుదెంచెను కైక । అంతలోసుమిత్ర యేతెంచి । రాఘవ భూషితకావుమువేవా । యెక్కువకొడుకుల గన్నాననుచు । అతిగర్వమె అమ్మరోసీకు । ఆవలికి చనుదెంచవె యనెను । ఏమిసేతునని యేడ్వగదొణగె । అంతలో ననుదెంచెను శాంత । ఔరరాఘవాఅని తాబిలచె । సీతకునేరము లేదుతరామ । చిన్నవాడవ శ్రీరాఘవుల । సీతకునేరముగలిగియుండితే । నిలుపుదునానీవొచ్చినదాక । నీవేఅర్కవంశంబైతె । నీదేక్షత్రియధర్మంబైతె । నాపీఅర్కవంశముగాదా । నాదీక్షత్రియ ధర్మముగాదా । ఆర్కవంశమటె అక్కరోసిది । యెక్కడక్షత్రియ ధర్మమేనీవీ । కూటికి చేరినబాపనపడుచువు । కూతలేటికెఅక్కరోసీకూ । నాడు పెద్దలుతలచితెచ్చిరె । నేడు పంపెదనునెలతరొపదవె । కంచముముంతకట్టుకోబట్ట । ఇచ్చిపంపెదయికపదమనెను । యేమిసేతునని యేడ్వగదొణగె । తిరిగి వచ్చిరీతరుణులునలుగురు । చెలియలు చెలికత్తెలు చనుదెంచిరి । చెప్పిరి జానకి వార్తలుకొన్ని । వినశక్యముగాదేయోకొమ్మా । కనశక్యము గాదేయోకొమ్మా । ఇకనెక్కడజానకి యోకొమ్మ । జానకిమనపాలనులేదని । అండ జయానలు వారుముగ్గురు । పదరేచదురుకుపోదామనిరి । అక్కచావగా అణకువలేటికె । శాంతకడకుబోదామనిరి । కౌసల్యకోడండ్రు కైకకోడండ్రు । ఆసుమిత్రాదేవిఅనుగు కోడండ్రు । చెలికత్తెలతోకలసినడువను । అందెలచప్పుడువిని రాఘవులు । అదియేమో తెలుసుకరమ్మనెను । చదురులోనుతలవంచెనురాముడు । తిరిగిచూచియామాళవియపుడు చెల్లెలాతోనిట్లనిపలికె । సకలమైన రాజులువుండగను । అన్నదమ్ములుకొలువైయుండ । తగదుమనకు చదురుకుబోవుట । ఏవిధంబునబోయెదమనెను । ఈపలుకులుమనజనకుడు విన్నను । అక్కడ తెగువచేసునుగదవె । శాంతతోడుకుపోదామనెను । ఆడరానిమాటలు రాముడాడె । కదలివచ్చెనుఆశాంతైన । అనుచుపలుకుచు కాంతలుముగ్గురు । శాంతనగరికి వారేతెంచే । అల్లంతటవారిరాకలుచూచియో । అతిదుఃఖమునయడలెనుశాంత । ఏమిచేతునని యేడ్వగదొణగె । ఇట్టిదిశాంత యెట్టిదోబుద్ధి । చిన్నదానవాయమ్మరోసీపు । మీరుపెంచిన తమ్ములుకార । యెక్కడబుద్ధులు వచ్చెను చెపుమ । యండజయానలు వారుముగ్గురు । శాంతపాదపద్మంబులబడిరి । నాతోటియేమున్నదెమీకు । చదురులోకిచనుదెంచరెయనెను ।

తరుణులపయిపదు పుట్టికాంత । యతిశీఘ్రమ్మున కదలెను కాంత । విలువంచినడసినచంద మున । కలిసినడచెరికాంతలుతమరు । కౌసల్యకోదండ్రుడు కైకకోదండ్రుడు । ఆసుమిత్రాదేవిఅను గుకోదండ్రుడు । కౌసల్యగూతురుకలిసినడువంగా । కమలభూళియా కమలబాంధవుగప్పె । అది యేమోతెలుసుకోరమ్మనేనూ । కాళ్ళందెమోతగా కాకుర్ష్ణ్నవినుమా । కమలభూళియాకమల బాంధవులగప్పె । చదురులోనుతలవంగా రాముడు । తిరిగిచూచియాశ్రుతకీర్తిప్పుడు । అక్కలతోను బుట్లనిపలికె । ఇదేసమయము చదురుకూపోవగ । పదరేచదురుకు పోదామ నెను । అక్కవావగ అణుకువలేటికె । మీరంతాయిక్కడయుండ । నేనైనాచదురుకుపోమె దనూ । ఆపలుకులువిని అతివలు నలుగురు । చదురులోకె చనువెంచిరి వేగా । అంతలోను మాళవితానప్పుడు । పసిడిస్తంభము మరుగుననిలచె । తమలపాకులావంటిచేతులు । ఊచుకొంటుతానిట్లనిపలికె । మత్స్యకూర్మవరాహ నార సింహా । వామనభార్గవదశరథరామ । సీతకునేరములేదుచూడుడి । సీతంగావుశీఘ్రము గానూ । అనిపలికిమాళవిచనుదెంచె । అంతలోనుయూర్మికతానప్పుడు । పసిడిస్తంభము మరుగుననిలిచె । తమలపాకులవంటిచేతులూ । పూచుకొంటుతానిట్లనిపలికె । మత్స్యకూర్మ వరాహ నారసింహ । వామనభార్గవదశరథరామ । అక్కకునేరములేదుచూడుడి । అక్కని కావుముఅతిశీఘ్రముపోయి । శాంతచాటుగా నడచియువేగమే । శత్రుఘ్నునిసతితానిట్లని పలికె । గొప్పగళముబాలికక్రగక్కునా । కోకిలసర్వముతో నిట్లనిపలికె । చిలకపలుకులు పలికెటిరీతిని । హస్తముఊచుచునిట్లనిపలికె । ఓహోదశరథవంశాధీశా । ఓహోదశరథ రాజకుమారా । తాటకాంతకాధర్మపాలనా । శివచాపబంధనాలోకేశా । అహల్యపావనాఅంబుధి బంధనా । వాలిమర్దనావారధిశయనా । ఒక్కయింటనెపుట్టినవారమూ । ఒక్కయింటనే చొచ్చినవారము । రావణునిపయిమోహములిప్పుడు । అక్కకిమాత్రమెకామచూడుడి । మాకందరికికలిసున్నదిదేవ । యందరినితెగటార్చుడియనెను । సీతజేసిననేరముజెప్పక । చెంద నీయముమిష్టనిపలికె । యభ్యంతర కన్యలమైయుండగను । చెల్లెగదమీకేలాగునను । మరి యెవ్వరికిదిచెల్లదుయనెను । తలయెత్తిచూచిరాఘవులు । మహాబుధులతోనిట్లనిపలికె । జనక చక్రవర్తికూతుళ్ళ మహిమలు । తెలిసెగదామీకందరికనెను । యేమియెరుగనియబలలమ నుచు । యెటులచెప్పెదరౌతమరైతేను । యంచుకుశ్రుతకీర్తిట్లనిపలికె । అడవులలోపలకను రవచ్చితే । మన్ననతోడుతమాట్లాడగనేల । యంగదసాహాయ్యమిచ్చిపంపగనేల । మనుదుని లోపలకంపినవారు । యేమామెననియడుగగరాదా । యంతఃపురకన్యలమయియుండగ । చెల్లెగదామీకీలాగునను । మరియెవ్వరికిచెల్లదుయనెను । తలయెత్తిజూచిరిరాఘవులు । రారా లక్ష్మణరమ్మనిపిలచె । మునికన్నెలతోఆడినవెనుకా । తెగటార్చిభగ్గముగొనితెమ్మా । ఆపలు కులువిని లక్ష్మణుడపుడు । అమ్మరోపదమనిహర్షముతోడు । జూడనివ్వరెవ్వరినయినాను ।

చేరనివ్వరెవ్వరిచెంతలను । మాటాడనివ్వరు మరియెవ్వరితో । జూడనివ్వరాజానకినయిన
ఓహోజానకియనియెటివారు । ఆహాజానకియని యెటివారు । కన్నులజలమునునుంచెటివారు ।
కడలేనిశోకము బొందెటివారు । యెవ్వరుదిక్కుయనియేటివారు । యేమిసేతుమని
యేడ్చెటివారు । జానకికర్మముఅనియేటివారు । జనులపాపమనియనియేటివారు । పుప్పుచ్చింత
పండ్లుపుగ్గినట్లుగా । యువిదముఖములుపూసవిడిచెను । మామిడిపండులు మగ్గినట్లుగా ।
మగువలముఖముల మాసముచెడెను । చేమంతిరేకులు చెదరినట్లుగ । చేడెలముఖముల
తేజముచెడెను । కలువారేకులు కగినట్టులు । కాంతలముఖముల కాంతిచెడెను । పాలసము
ద్రునిపెద్దకూతురు । పట్టముచెడలెను భావ్యముగాను । పతితోటడవులునడిచెటినాడు ।
ఎన్నివిధంబులజేసునోయితడు । దోవలోరాళ్లుతొలగద్రోయుచు । పలుకంపలుపారగవేయు
చును । సన్నపరాళ్లసరిగవత్తుచు । ఎన్నోవిధములచేసెనుయితడు । పతినన్నడవులచంప
బంపితే । కేశవుతోవలుతీసెనుయితడు । ఎంతనిర్దయుడెయీలక్ష్మణుడు । దుఃఖించెనుతన
చిత్తముళోను । నడచినకాళ్లపొక్కులుయెక్కెను । ఊచినచేతులునెత్తురుదిగెను । వేసినవిడి
యము చిట్టముగట్టెను । అప్పుడుమరదితొ యిట్లనిపలికె । మిత్రవినవెసుమిత్రనందన ।
యిచ్చటదూరముయికనేనోప । అనినదులలో సాన్నముచేసి । అప్పుడుతన యిష్టదేవతల
తలచె । ఎన్నిజన్మములు ఎత్తియైనాను । కూరిమిజనకుల గూతురినౌదు । ఏడుజన్మములు
ఎత్తియైనాను । కూరిమిదశరథుల కోడలినౌదు । కోటిజన్మములుయెత్తియైనను । కౌసల్యా
కైకకుకోడలినౌదు । కడలేనిజన్మములుయెత్తియైనాను । సుమిత్రకోడలినయ్యెదనేను । పది
వేలాజన్మములనయినా । భరతశతృఘ్నుల వదినెఅవుదు । లక్షవేల జన్మములనయినా ।
లక్ష్మణునకు వదినెనౌతానపుడు । సహస్రజన్మములమెత్తియైనాను । శాంతకుమరదలినయ్యెద
నేను । గోటివేలజన్మములనైన । గోవిందునిభార్యనుయపుడు । ఆలక్ష్మణుడా ఖడ్గమంకించ ।
ముందరితనపుష్ప మాలికలాయె । చేదప్పితినో వాతప్పితినో । ఘనమునసత్యముడా
తప్పితినో । ఉగ్రముతొఅతివుగ్రుండాయె । రెండవమారు ఖడ్గమంకించ । ధరణి
గర్భములో ధగధగమనెను । మూడవమారు ఖడ్గమువిసర । ముందరభూదే
విట్లనిపలికె । సుమిత్రవినవె సూమిత్రనందనా । అచ్చటజానకి నేరముఏమి ।
ఎల్లలోకములవారెరుగరె సీతను । తెల్లంబగూటాయెరుగదెరాజు । తెల్లంబగుట సీత
వల్లకున్న । కల్లగలిగితెనేతల్లినిగానా । రామదశరథరఘుకులరామ । రామశ్రీ అయ్యోధ్య
రామా । బామనడవులకంప నేమినేరముచేసె । భూమిలో మాసీతరామా । యెన్ని
నోములునోచి । ఎన్నితపములుజేసి నిన్నుపతిగాగోరెనోరామా । ఎన్నడునిన్నును యెడబాసి
నదిగాదు । ఎట్లుతాళునుసీతరామా । పక్షమింతయులేక అభిమానవతిమీద । శతపక్షములు
బలికితివిరామా । చిన్ననాటానుంచిచెలియలి । గుణములుచిత్తాన తెలియవారామా । ఎన్నగా

మావంటివారియందరికెల్ల। వంచనలునడుపుసురామా। ముక్కంటివిలువిరువమునులు। దేవతలు బొగడముగుద। సీతనుయిచ్చితిరామా। మీతండ్రిచెప్పగామీరుఅడవుల। నడవమీవెంటవచ్చెతా రామా। సీతమీతోటట్లు అడవిఫలములుతిని। సుఖమెన్న దెరుగదురామా। ఇచ్చిందిమొదలు కొనియీలాగునేకాని। సుఖముయించుకలేదురామా। రచ్చలురాలురవ్వలనునోచెనో। రమణి యీమాసీతరామ। మత్స్యగంధిసీత మాకుభారములేదు। మాటవానేగానిరామ। వంచ నింతయులేక నభిమానవతిమీద। వంచననేగదజేస్తిరామా। పతులుమెచ్చాయగ్ని దేవతలు కొనియాడ। గుణమునాదెరుగవారామ। సీతవిడనాడుదుర ధరణిలోనా। మేయిక శుష్కించెగదసీతారామ। నీప్రాణేశకునీవేమెగ్గా। జేసినక్రతువంత జెప్పవేనాతో। యని తల్లి యటుగగమదిశోకింపుచు। కన్నులబాష్పము లొలుకుచుబలికె। గోరితినావగుకర్మ వశమ్మున। గోరియడవులపాలైపెరుగ। మునికన్యలతో నాడగోరితి। రూపమ్ముల నేతెంచెనుఅసుర। నరయగ రావణ పటములవ్రాసె। నగరముజొచ్చి పటమందుంచి, ఆకాశవీధులపోయెనుఅసురా। పటములు పరిపరివిధములసణచినా। వేయివిధములవేసెను తన్ను। యనుచుకష్టముతల్లితోచెప్పె। రుద్రాక్షౌతపవుల నీడల। ఊరికెచూచుచునుండెనే లక్ష్మణుడానన్ను చంపకపోతె। లక్ష్మణనీవెంటానేవెళ్ళి। వత్తునునన్నుచంపకపోతె, ఇద్దరిసందున యుద్ధముపెడుదు। యన్నకుఆనవా లేమనిపలికె। వావికివదినెవు వరసకు తల్లివి। మమ్ముగన్నాతల్లివినీవు। మాకునెలవిపుడు యియ్యవెఅమ్మా। ఇలలోమీయన్న శ్రీరాఘవులకు। యేడునెలలగర్భిణియనిచెప్పు। మరచిపోకుమిలక్ష్మణనీవు। మాటలు ముందరపుట్టునుసుమ్మి। ఆపలుకులువిని లక్ష్మణుడపుడు। కన్నులజలములు గ్రక్కున దెచ్చె। హారిఋషివల్ల యతివకుజెప్పి। తనభూమికి ఎప్పటిపందమున। పాలెటికుందేలును గూల్చినట్టెను। రక్తముతనవా ఖడ్గమునింవ। రాయుచురక్తము దొన్నెలోబోసుక, యూరకెచూచుచునుండెనునతడు। యడవులలోపలజానకిదేవి। యతిమఃఖమున నడచుచు నుండె। కోరితితనవిధిపూర్వ వశమునా। కోమలితనలోనడలగజాణగె। మునికుమారులు మోదముతోనపుడు। ఫలములకొచ్చిరి వనములలోకి। శ్రీలక్ష్మినిచూచిరియంతవేగమునా, యతిశీఘ్రమ్మున యిండ్లకుబోయి। అమ్మయెవ్వరో అడవిలోపలా। నతిమఃఖమ్మున నడలు చున్నది। స్త్రీపురుషులు చేకొనివగవంగా। శ్రీలక్ష్మినిచేరగవచ్చిరి। శ్రీలక్ష్మివో భూలక్ష్మివో। మందరగిరినాథునిలక్ష్మివో। రామునిసతివోరామునికాంతవో। ఎవ్వరిసతివో ఎరుగముమేమూ। శ్రీలక్ష్మిచెప్పవేమాతోను। అమ్మలారమీపతిని నమ్మకుడి। ఎన్నగ రాఘవులతన్నిటుసేయ। నెలతాసివుపుట్టినయింటికి నీక్కాడగవస్తివిచింతేల। కోపులువెల్లా సమ్మతిపరచిరి। సమ్మతినాఋషిపల్లెనువుంచె। కొందరుసీతకొప్పుదువ్వుచు। కొందరుసీతతో చక్కపలాడుచు। సమ్మతిగాఋషిపల్లెనువుంచిరి। వదిననడవిలో విడిచిలక్ష్మణుడు। తన

భూమికియెప్పటిచందమునసూ । కట్టికొంగునుముసుకుబెట్టుచు । గ్రక్కున అయోధ్య
పట్నముకొచ్చే । సీతయయితేసుఖమునన్నదిగా । కారణమీలాగునగాదోలు । అగ్ని ఆరెను
అయోధ్యలోపలా । యనుచుబలికె ఆలక్ష్మణుడు । అదుగోలక్ష్మణుడొచ్చెను యనుచు ।
యంతఃపురములోపలచెప్పిరీ । కౌసల్యకైక సుమిత్రలూ । లక్ష్మణునిదగ్గర కేతెంచిరీ ।
యేఖడ్గముతోవేసితివౌరా । యేమనిప్రాణము విడచెరసీతా । చెల్లెల్లకు ఏమనిచెప్పింది ।
శాంతమ్మకుయేమనిచెప్పింది । రాజుతోటియేమనిచెప్పింది । తమకైతేయేమనిఅన్నదిరా ।
ఆపదిమగవాడాగర్భమునా । అన్నలక్ష్మణాచెప్పరనాతో । అంతవృత్తాంతముయెరిగినాను ।
చంపివస్తినియడవులలోను । ఉంచివస్తినివనములలోను । ఆపలుకులువినిరాఘవుడప్పుడు ।
ఔరాతమ్ముడయని తాబిలచె । రారాతమ్ముడదగ్గిరకనెను । నాయుగ్రముకంటే నీకు
నుగ్రమూ । జానకినీతెగటార్చివచ్చితివా । సతిలేనివానికిరాజ్యములేలా । ఆలియున్నవాడవు
నీవేలు । యేమనిప్రాణమువిడిచెరసీతా । తనతోటియేమనియన్నదిరా । కౌసలక్యయేమని
చెప్పిందీ । కడమవారికేమనియన్నదిరా । ఆపదిమగవాడా గర్భమునా । యన్నలక్ష్మణా
చెప్పరనాతో । ఇంతవృత్తాంతముయెరుగనునేను । చంపివస్తినీయడవులలోను । అన్నినదు
లలోకలిపివస్తివా । అక్కడనెయుంచివచ్చితివా । యమునాతీరమునదిలోపలను । కలిపి
వస్తినీయిక్కడికనెను । ఎన్నిదినములుఆమెరనేటికి । చెప్పరలక్ష్మణశీఘ్రముగాను ।
అయినమీదరెండు దినములాయెను । అనుచుబలికెను ఆలక్ష్మణుడు । సీతకుదినములు
యేవిధమ్మున । దినవారమ్ములునేయగవలెనో । పిలువుడిశాంతను యనితాబలికె । ఆపలు
కులువినిశాంతప్పుడు । అతికోపమ్మననిట్లనిపలికె । సీతనుయడవికిజంపబంపుతూ । పిలవ
రుగానీలాగునయనెనూ । పంపినవాడవురాఘవనీవుర । చంపినవాడవులక్ష్మణనీవు ।
జేతులారగా చెయ్యరమీరు । ఆపలుకులువిని రాఘవులప్పుడు । కన్నుల జలములు
గ్రుక్కునదెచ్చె । ఆదరించి । రక్కడివారెల్లా । ఓదార్చిరి రాముని దుఃఖములు ।
ఔరాతమ్ముడయని తాబిలచె । రారాలక్ష్మణ రమ్మనిపిలిచె । రారాతమ్ముడ దగ్గిరకనెను ।
సన్నబియ్యమునసఖియకుప్రేమా । చాలాతెప్పించుమి లక్ష్మన్నా । చాయపప్పులుసఖియకు
ప్రేమా । చాలాతెప్పించుమిలక్ష్మన్నా । కూరకాయలాకాంతకుప్రేమా । చాలగదెప్పించుము
హనుమంతా । చాయపసుపు కుంకుమసఖియకుప్రేమా । చాలగదెప్పించుమిహనుమంతా ।
మంచిగంధమూ మగువకు ప్రేమా । మ్రాకులు దెప్పించుమిశత్రుఘ్న । కుసుమ చీరెలు
సీతకుప్రేమ । చాలగదెప్పించుమిలక్ష్మన్నా । మల్లెపువ్వుదండలు మగువకుప్రేమా ।
గుత్తులుగగట్టించుమి లక్ష్మన్నా । జాజిపువ్వులదండలుసీతకుప్రేమా । చాలగదెప్పించుమి
లక్ష్మన్నా । పట్టుచీరెలాపణతికి ప్రేమా । అవియేతెప్పించుమిశత్రుఘ్నా । చిలుకలరవికెలు
సీతకుప్రేమ । అవియేతెప్పించుమి భరతుండా । పట్టురవికెలాపణతికి ప్రేమా । అవియే

తెప్పించుమి హనుమంత । రత్నపుసరులు రమణికి ప్రేమ । చాలగ దెప్పించుమి లక్ష్మన్నా । యూరియూరి కంసాలుల నిలిపించి । సొంపుమీర బంగారము తూపించి । బాగుమీర పుటములు వేయించి । బంగారపు చేటలు చేయించిరి । ముప్పది పుస్తెలు మున్నూరు చేటలు । సీతకు చేయించిరి శీఘ్రములోను । యీరతమ్ము దయనితాదిలిచే । రారతమ్ము దగ్గరకనెను । మునికాంతలపై సీతకు ప్రేమా । తోడుకరారాలక్ష్మణ యనెను । ఆపలుకులు విని లక్ష్మణుడప్పుడు । ఋషిపల్లెకు చను దెంచెను వేగ । అంతటవచ్చేది మరిదినిజూచి । యెదురుగవచ్చెను జానకిదేవి । యెదురుగవచ్చినా వదినెనుజూచి । తప్పకుండ నమస్కారము జేసె । పాదములాపై మరిదినియెత్తి । దీర్ఘాయువని దీవించెతాను । పుత్ర పౌత్రవంతుడవుగమ్మనుచు । అనిపాలాదీవెనెలదీవించె । తనవామెను నేను వచ్చితినమ్మ । చెలికత్తెలకూ సెలవులియ్యవే । ఆపలుకులు విని జానకప్పుడు । దినవారమ్ములు తనకేయనెను । దినవారమ్ములకావోసేను । పితపరిహాదమని లక్ష్మణుడుపలికె । కామేశ్వరీ ముత్తైదులుగనుక । యిక్కడికొస్తిని అమ్మరోసేను । కామేశ్వరీ ముత్తైదులుగారు । దినవారమ్ములు తనకేయనెనూ । నాధర్మంబున పట్టుచీరలు । కట్టుకురండే కాంతలు మీరు । నాధర్మంబున చిలుకరవికెలు । తొడుక్కరండే వెలదులు మీరు । నాధర్మమునమూసివాయనంబులు । అందుకురండే అతివలు యెల్లా । కాంతలతోడుకు లక్ష్మణుడప్పుడు । యమునకుచనుదెంచెను శీఘ్రమునా । వచ్చినవారినిజూచిరాముడు । తప్పకతలవాల్చెనురాఘవుడు । ఆదరించిరీ అక్కడివారెల్లా । ఓదార్చిరీరాముని దుఃఖములు । సంపెంగతైలముతో టప్పుడు । స్త్రీలకు శిరసంటించెనే రాముండు । పచ్చాకునుకచ్చూరములువేసినా । ఒంటినిండ నలుగులు పెట్టించె । మజ్జనమాడిరి యమునానదిలోను । పట్టుచీరలు పణతులకిచ్చిరి । సరిగరవికలు పణతులకిచ్చిరి । మంచిగంధమామగువలకిచ్చెను । మల్లెపువ్వుదండలు మగువలకిచ్చెను । పాయకుంకుమ సఖియలకిచ్చెను । రత్నపుసరులురమణులకిచ్చె । ముప్పదిపుస్తెమున్నూరుచేటలు । మూసివాయనమ్ముల నిచ్చెనే రాముడు । ఔరాతమ్ముడ అనితాదిలచే । రారాతమ్ముడదగ్గిరకనెను । ధర్మోదకమ్ములకు తరుణులనెల్ల । దోడుకురావలె శీఘ్రముగాను । ఆపలుకులువిని ఋష్యశృంగుడు । అంతఃపురములోపలికేతెంచె । కాంతలనుతోడ్కొని ఋష్యశృంగుడు । యమునకుచనుదెంచెను శీఘ్రమున । అంతలోను శాంతమ్మప్పుడు । అతిదుఃఖమ్మున అడలగదొణగే । యెక్కడనుంటివె జానకీనీవు । ఒంటిగనుంటివ జానకియనెను । ఇల్లురేదటే జానకినీకు । భయము లేదటె జానకియనెను । అతిదుఃఖమ్మున అడలెనుశాంత । ఆదరించిరీ అక్కడివారెల్ల । ఓదార్చిరిశాంతాదుఃఖములు । కౌసల్యకైకసుమిత్రలు । వనరుగఋష్యశృంగుడుకాంతా । భరతశత్రుఘ్నులు బాగునుమీర । యెరిగినలక్ష్మణు డెరుగనిసతియు । మాళవిశ్రుతకీర్తివార

లిడ్దరూ । అంతలోనెరాఘవులు తానప్పుడు । తిలోదకమ్ములు సీతకువిడిచే । నాతినీవు
స్వర్గానికిపొమ్మనే । నయముతోడను మ్రొక్కె రాముడు ।మునులుఋషులుఅందరుకూడుకు ।
చుట్టునునిలచిరీ రాములచుట్టు । అపురాతమ్ముడ అనితాబిలచే । రారాతమ్ముడదగ్గరకనెను ।
యయోధ్యనగరములోపలను । అంతఃపురమేడలలోపల । హంసతూలికా తల్పములన్ని ।
యెంచుకుతమ్ముడతగదనిపలికె । యెత్తికట్టరాతమ్ముడఅనెను । హంసతూలికాతల్పము
క్రిందను । తుంగచాపలుపరిపించుమనెను । రామునితోడుకు మహర్షులందరు । అంతః
పురములోపలవొచ్చిరి । అంతఃపురముల మేడలలోపల । హంసతూలికాతల్పముక్రింద
తుంగచాపలపై రాముడుపవళించి । యప్పుడుపరిపరివిధములశోకింపగ । ఆదరించి
యక్కడివారెల్ల । వోదార్చిరి రామునిదుఃఖములు । యోరాతమ్ముడయనితాబిలచె , రారా
తమ్ముడదగ్గరకనెను । దోసెడేసియరిసెలువండించు । దొప్పలకొలదినెయి బోయించు ।
గొప్పగారెలైతేవండించు । కాయకూరలైతేవండించు । సన్నబియ్యమైతేవండించు ।
చాయపప్పులైతేచేయించు । సన్నబియ్యపు పాయసమువండించు । చేయించులక్ష్మణ
శీఘ్రముగాను । యన్నయానతిమీదనెతమ్ము । చెప్పినట్టుగాచేయించెను వేగా । దోసిడేసి
యరిసెలువండించిరి , దొప్పలకొలది నెయిబోయించిరి । కాయకూరలైతేవండించిరి ।
చాయపప్పులైతేచేయించిరి । అవురా తమ్ముడఅనితాబిలచె । రారాతమ్ముడ దగ్గరకనెను ।
ముత్తైదులకు నక్షంతలిప్పుడు । యేవిధమ్మునా వేయగవలెను । పిలుపుడికాంతను
అనితాబలికె । పంపిసవాడు రాఘవులుండగా । చంపినవాడవు లక్ష్మణనీవు । చేతు
లారగా జెయ్యవేమీరు । ఆపలుకువిని రాఘవులప్పుడు । కన్నులజలములు
గ్రక్కునదెచ్చె । ఆదరించిరి అక్కడివారెల్ల । వోదార్చిరిరాముని దుఃఖములు ।
ముత్తయిదులకు నక్షంతలప్పుడు । అందరికివేసెను శ్రీరాముండు । వినరా లక్ష్మణజానకి
బుద్ధులు । మరపురావుర చిత్తమునకును । పద్మగంధిపసుపాడెటినాడు । బాగుమీరగ
పసుపుఅంటేది । బాలసవ్వెరచదురులోపల । నాటినుండి పసుపాడదురసీతా । ప్రేమ
దీరనూపసుపుపూసెర । ఎన్నజానకి యెదుటనిలువదు । ప్రేమదీరగా నిలిచెరనేడు ,
హంసతూలికాతల్పముకిందనూ । తుంగచాపల శ్రీరాముడుపవళించె । పాదములొత్తెటి
తమ్మునిజూచి , అప్పుడురాముండిట్లనిబలికె । అంగనామణులా దుఃఖముమాన్పి । అతి
శీఘ్రమ్మునరారాఅనెను । అంతలోనులక్ష్మణుతానప్పుడు । అంతఃపురములో పలికేగె ,
తేలుచుకన్నులు వాలుచుముఖములూ । నడపగపెద నూళ్ళల్లాడగను । తమలపాకుల తీగె
కైవడిని । గద్గదస్వరముతొ కాంతయిట్లనెను । నీదేఅక్కనిపంశంబైతె । నీదేక్షత్రియ
ధర్మంబయితె , నీచేతిశాపంబయితే । అన్నకుతప్పనితమ్ముండయితే । అతిబలశౌర్యశాలివి
నీవయితే । అక్కనుజంపిన ఆయుధమ్మునా । నన్నుజంపుమి దశరథతనయా । సీతను

జంపాలేదని పలికే । సీతనుజంపాకుంటె నిప్పుడు । దినవారమ్ములు యెవ్వరికనెను । దినవారమ్ములుకావేనేడు । పీడపరిహారమనిలక్ష్మణుడుపలికె । వాల్మీకునియాశ్రమమునగలదే । వనజాక్షినీతోడనిపలికె । వాల్మీకుని యాశ్రమమునసుంటె । యెన్నాళ్ళకు యికవచ్చ్చననెను । పంచవర్షమ్ముల బాలులనెత్తుక । వస్తుందేమన పట్టపుదేవి । ఋషిపల్లెలోను వున్నదేసీతా । నమ్మకుంటె నేలాగునఅనెను । ఆపలుకులువిని ఊర్మిళదేవికి । ఆనందమాయెనె పూర్మిళమనసు । భరతశతృఘ్నులు బాగుగనప్పుడు । పంకజాక్షులా కడకేతెంచిరి । వస్త్రమ్ములు ముఖమునజేర్చుకొని । అడలిరివారు అడలిరివీరూ । పైటచెంగులూ ముఖమునజేర్చుక । అడలిరివారు అడలిరివీరూ । వారివారిధైర్యమ్ముల చూచుతూ, వనితలదుఃఖము కొంతటుబాసె । అంతలోను శాంతమ్మ యప్పుడూ । అతిదుఃఖమున అడలెనుశాంతా । ఆదరించి రెక్కడివారెల్లా, వోదార్చిరిశాంతాదుఃఖములో । అంతలోను లక్ష్మణుడు తానప్పుడు । అక్కసన్నిధికి తానుచనుదెంచె । నీదేఅన్నని వంశంబయితే, నీదేక్షత్రియధర్మంబైతే । అక్కకుతప్పనితమ్ముడవైతే । అతిశౌర్యశాలివినీవైతె । సీతను జంపినఆయుధమ్మునా । తన్నుజంపుమీ దశరథతనయా । సీతనుజంపితేనిన్నుజంపుదూ, సీతను జంపలేదని పలికె । సీతనుజంకపకుంటె నిప్పుడు । దినవారమ్ములు యెవరికనెను । దినవారమ్ములుకావేనేడు । పీడపరిహారమనిలక్ష్మణుడు పలికె, వాల్మీకుని యాశ్రిమమ్మునగలదే । వనజాక్షితోడనిపలికె । వాల్మీకుని యాశ్రమమ్మునసుంటె । యెన్నాళ్ళకు యికవచ్చ్చననెను । పంచవర్షమ్ముల బాలులనెత్తుక, వస్తుందేమనపట్టపుదేవి । ఋషిపల్లెలలోనున్నదెసీతా । నమ్మకుంటెనేలాగున అనెను, ఆపలుకులువిని శాంతమ్మప్పుడు । ఆనందమాయెను శాంతకుమనసు । చాలవేడుకపొందుతుసుండే । అమ్మకు తెలియవద్దని పలికె । శాంతదినమ్ములు పైబడెనన్ని । జెప్పిరిమెల్లవారు రామునితోను । ఆపలుకులువినిరాఘవులప్పుడు । అక్కసన్నిధికితానను దెంచి । అబలబాలుడయెరుగనివాడను । అక్కరొనేరముకావవెఅనెను । ఆరంగించకారగించనుఅనుచు, అక్కపాదపద్మముల బడెను । అంతలోనువాల్మీకిమహాముని । రాముపరామర్శింపగవచ్చె, ఆపలుకులువిని రాఘవులప్పుడు । చదురుకుచనుదెంచెను శీఘ్రమున । వచ్చినవారినిజూచి రాముడు । తప్పకతలవాల్చెను రాఘవుడు । కన్నులజలములు గ్రిక్కునదెచ్చె । ఇతిహాసంబొక్కటిజెప్పెదనూ । వినుమీరాముడవినుమనిపలికె । తొల్లిఋషిపల్లెలేలెటిరాజు । అతనిభార్యాచెంచలక్ష్మనగ । కమలగంధితాగర్భముదాల్చె । కోరికలేమనిఅడిగెనురాజు । కోరికలెట్టిపోనేరకఅబలా । కోరెనుమునికన్యలతోనాడ । అంతటరాజుకోపముజేసి । చంపబంపెతమ్ముని వెంబడినీ । అన్నవాక్యములు తప్పనితమ్ముడు । వనములోను బాణములంకించె, కాచిరిసుమ్మా ఆమునులంత । సుఖమునసున్నది ఆగృహములలోను । తలయెత్తి

విరా

చూచిరి రాఘవులు । అప్పుడు వాల్మీకునికిట్లనెను । చచ్చినవారు ఎట్లుబ్రతుకుదురు । యెటుజెప్పితిరి యితిహాసమ్ములు । సత్యవంతులకు చావులెక్కడివి । మనసుకు ఆవిమూర్ఛలు గాదోలు । తెలుసుకొనజాలక రాఘవులుండిరి । అంతలోముని కాంతలందరు । ఆరగించిలేచిరివేగమునా । అందరికి విడియమ్ములుయిచ్చిరి । పచ్చి పోకలుపండుటాకులు । తాంబూలాలు ఇచ్చిరివారికి । సెలవులుపుచ్చుక సఖియలందరు । చనుదెంచిరీ గృహములకు శీఘ్రమున । వచ్చినవారిని జానకిచూచి । ఎమరుగవచ్చెను జానకిదేవి । నీధర్మమ్మునపట్టుజీరెలు । కట్టుకవస్త్రమికాంతరోనేడు । నీధర్మమ్మునసరిగ రవికెలు । తొడుక్కువస్త్రమి వెలదిరోచూడు । నీధర్మమ్మునరత్నపుసరులు । తొడుక్కు వస్త్రమిజానకిచూడు । నీధర్మమ్మున మూసివాయనమ్ములు । అందుకువస్త్రమి అతివరో చూడు । అమ్మలార మాగృహములలోపలా । తలతురమరతుర తన్నునిపలికె । యత్తల దుఃఖములడుగగనేలా । చెల్లెలాదుఃఖముచెప్పంగలమా । మరలదుఃఖము మాన్పగలేమూ । దోసెడేసియరిసెలువండెరే । సన్నబియ్యమైతెవండేరే । చాయపప్పులై తేవండేరే । విల్లువిరచి పెండ్లీఆడిననాడు । ఇంతవైభోగముఎరుగమెమేము । పట్టాభిషేకమునాడైనాడు । ఇంత వైభోగము యెరుగమెమేము । ఎంతచక్కగాచేసిరెవారు । ఆపలుకులువిని జానకి నవ్వెను । యంతానవ్విరిహర్షముతోను । ఇక్కడపరలోకపు క్రియలమనంగా । యక్కడ జానకి గర్భ తేజం । నవమాసంబులు నిండగనప్పుడు । నాతికితొమ్మిది నెలలేనిండే । ముఖమువాడికడుపువాడుటజూచి । తడవులేదుఈతరుణికియనిరి । సంపెంగా తైలముతో నప్పుడు । సీతకుశిరసూయంటిరివారు । పచ్చాకూకచ్చూరాలువేసిన । ఒంటిపిండినలుగులు బెట్టించే । పసుపుతోటిపన్నెండూనలుగులూ । సీతకుపెట్టిరివేడుకతోను । వెండిగావులా వేన్నీళ్లుకాచిరి । చన్నీళ్లవేన్నీళ్లుసమముగాతొరిపి । మజ్జనమాడించిరిసీతకును । పట్టువస్త్రముల పణతికిఒత్తిరి । సాంబ్రాణిధూపమువేసిరి । సఖియకుతలకురులార్చిరివారు । చుక్కబొట్టు నొప్పమరగబెట్టిరి । సోగకన్నులకాటుకబెట్టిరీ । పాలజావులకాచిదెచ్చిరీ । బంగారుగిన్నెలో పోయించిరి । పాలజావులారగించిరప్పుడు । వోకలింతలుఘనముగనుంటె । తిరుగుముఖమా యెనుజానకికప్పుడు । తడవులేదుఈతరుణికియనిరీ । అంతలోనజానకితానప్పుడు । కాని దానివలెకడనున్నదీ । మ్రొక్కిరివారుదైవములకు । మ్రొక్కరాదు దైవములకైనా । యనిమునికాంతలుఅందరుగ్రక్కునా । అరణాలుచదివింతామనిరి । వేడిక్షీరములుతాగవే తల్లి । జడియకయుండవే యమ్మరోనీవు । కన్నవాడుజనకుడుండగను । కడుమోహమ్మున రాఘవులుండ । ఇష్టమేమాకు జానకిచూడ । ఎంతజేసిరిరాఘవులయిన । ఘనముగకార్తిక మాసమందున । ఘనమయినాపున్నమదినమునమూ । అందమయినాసప్తమి ఆదివారము నాడూ । ఆరుఘడియలారాత్రీవేళా । కన్యతులారాశిలగ్నమందునా । కలిగెను బాలుడు

వేడుకతోను । లవణాసురునిచంపబోవుచు । చనువెంచెనుభరతుడుఆరాత్రి । గుసగుసపొయ్యేటి కాంతలనెల్లా । జాలకజ్జలావెంటనాజూచె । నిర్ఘాంతాపడియిట్లనిపలికె । ఎంతవాడుగాతమ్ముడు నేడు । యేమనవచ్చునుతమ్ముణ్ణయినా । చంపలేదుగా శ్రీలక్ష్మణుడు।దాచివచ్చెను శ్రీలక్ష్మణుడు । మర్మముబెట్టెనుమాకందరికి । చేతులోనున్నా చేతిపమాలు । సూరకత్తిచందముపోగులను । జాలకజ్జలావెంటవేసి । పొలుపుగదర్పలు బొత్తుపయినుంచిరి । పూబోణులు బొడ్డువొప్పు గకోసిరి । మీదిపుడతి మీతండ్రిప్పుడు । బంగారపుచేటలుజేయించి । అనుచుపుణుకులూ చేటలోబోసి । పట్టుచీరలు పక్కకుపరచి । పవళింపాబెట్టిరిబాలున్ని । బిడ్డామాదిగెద్దమీది । యనుచుబలికిరికాంతలుతమదు । యంతలోపుభరతుడుతానప్పుడు । నదితీరానికి గ్రక్కున నేగె । తానేస్నానంబులుగ్రక్కునజేసే । గోదానంబులు భూదానంబులు । సాగ్రామదాన ములుసమముగజేసే । కన్యాదానంబులు గజదానమ్ములూ । అశ్వదానములు చక్కగజేసే । అన్నదానములు స్వర్ణదానములు । విద్యాదానములుక్షణములోజేసె । పంచదారలుమును లకునిచ్చెను । అయోధ్యకుగ్రక్కునజనుదెంచె । అక్కనగరికేతెంచె గ్రక్కున । అక్కరో మేకొక్కటి జెప్పెదను । యేమికష్టము నిచ్చెదవనెను । సకలాభరణ భూషితురాలినీ । ఇస్త్రీరతమ్ముదమాశవిననెను । యింకానేమియిచ్చెదవనెను । అడవులలోమనజానకిదేవి । వాలుణ్ణిగనిసుఖముగనున్నాది । చంపలేదుగా శ్రీలక్ష్మణుడు । దాచివచ్చెనుమనలక్ష్మణుడు । మర్మముబెట్టెను మనకిందరికి । ఎంతవాడుగాతమ్ముడునేడూ । యేమనవచ్చును తమ్ముణ్ణయినా । ఆపలుకులువినిశాంతయప్పుడు । దిగులుపడిదిగ్గనతాలేచే । చాటుకు లక్ష్మణుడుబిలచియుశాంతా । సకలవిధములజెప్పగదొణగే । ఆపలుకులువినిలక్ష్మణు డప్పుడు । అక్కకు పలికెనునిట్లనితాను । ఆడవారికిమర్మముబండును । మర్మములేదే మాకనిపలికె । కైకకొడుకుగాభరతుడునేడు । జూచివచ్చెరాతమ్ముడయనెను । తానుభరతుడు నొక్కటియనెను । ఆపలుకులువినిశాంతయప్పుడు । ఆనందమునపొంగుతునుండే । యంతలోనుఋషిపల్లెలోపలా । గండదినమ్ములుగడుపుతునుండిరీ । ఉల్లిమల్లెరాబూతుల నప్పుడు । కాపుమాపమ్ములుకావించిరపుడు । యగ్నిదీపమ్ములు ఆరకుండగను । కనిపెట్టిరీకాంతలుయందరును । కానకయున్నకడుమిత్రులారా।బిడ్డామానిగెద్దమీదనిరి। సందు గొందులాసావిత్రులారా. । బిడ్డామాదిగెద్దమీదనిరీ । ఆవలముఖమయియుండెదవేమే । చిన్నదానావా సిగ్గేమిటికె । తల్లీ నీవునాజేష్టయుంతును । తిరిగియుండవె యమ్మరో యనిరీ । పసుపుకుంకుమ మాపట్ణములోపల । పంచిరి మునిపల్లెలవారికినెల్లా । అయోధ్యకు గ్రక్కునజనుదెంచె । కొమ్మలార మీగృహములోపలా । ఏమిటీఅని కౌసల్యపలికె । ఆడపడుచునిపురిటికిదెస్తిమీ । పురుడుబోస్తిమీ పుణ్యాంగనకిపుడు । ఆపలుకులువినికౌసల్యప్పుడు । యతిదుఃఖమ్మున కడంగదొణగె । ఈపాటిమనజానకి

యుంటె । జానకినెలలూవొక్క చేసుమ్మీ । ఆదరించిరక్కడీవారెల్లా । వోదార్చిరికౌసల్యా
దుఃఖములు । చాటుకుశాంతాపిలిచిగ్రక్కునా । సకలవిధములజెప్పగదొణగే । తల్లిలేదుగా
జానకికిప్పుడు । తండ్రిలేదుగజానకికైనా । సమస్తముమీరనిశాంతపలికె । రఘువంశమున
రామునికొమరులు । బాలునికిభయములేదనిరి । సెలవులుపుచ్చుక సఖియలందరు । చనుదెం
చిరిరుషిపల్లెకువేగా । నవరాత్రమ్ములు గడచినవెనుకను । గ్రామదేవతకు జాతరయనిరీ ।
దశరాత్రములుగడచినవెనుకను । పురుడుజేసిరిపుణ్యాంగనకపుడు । బిందెలనీళ్ళుముద్దల
పసుపులూ । తెచ్చిరికాంతలువేడుకతోను । పచ్చగవేసిన పందిళ్ళక్రింద । ముత్యాలపీటలు
ముందుగవేసిరీ । మంత్రసాన్నిబిలిపించిగ్రక్కున । బాలునికిశిరసంటవేయనిరీ । సంపెంగా
తైలముతోనప్పుడు । బాలునిశిరమంటిరివారు । పచ్చాకుపసరూలువేసిన । ఒంటపిండి
నలుగులుబెట్టించె । వెండికాగులవేణ్ణీళ్ళుగాచిరి । పైడికాగులచన్నీళ్ళతోడె । చన్నీళ్లు
వేనీళ్ళుసమముగాజేసిరి । మజ్జనమాడించిరి బాలుణ్ణి । పట్టువస్త్రములపణతులొత్తిరి ।
సాంబ్రాణి దూపములువేసిరీ । బాలుడుజలకము లాడేటప్పుడు । లక్ష్మణ భరతులు
యిద్దరువచ్చిరి । రూపురేఖలు మనరామునిబోయి । మృదువేషములు జానకీబోలు ।
చక్కదనమునకు చంద్రునిబోలు । సన్నపుమాటలు శాంతనుబోలు । నొయ్యారమునకు
దశరథునిబోలు । అందమునకుచందురుబోయి । శౌర్యానికిశత్రుఘ్నునిబోలవచ్చు । రూపు
రేఖలుస్థిరముగజూచిరీ । చుక్కబొట్టువొప్పమరగబెట్టిరి । సోగకన్నులకాటుకబెట్టిరీ ।
పవళించబెట్టిరి బాలునియపుడు । పచ్చగవేసిన పందిటిక్రిందను । ముత్యాలపీటనుముందుగ
వేసిరీ । రావేజానకిరమ్మనిపిలచిరి । నడికట్టుకట్టిసంతోషముగను । కుడిపాదమునకూర్చుండ
బెట్టిరి । ఉల్లివేసికాచిననూనెలను । సీతకుసిరసంటిరివారు । పచ్చాకుకచ్చూరాలువేసిన ।
వొంటిపిండినలుగులుపెట్టించె । చన్నీళ్లువేణ్ణీళ్లసమముగచేసి । మజ్జనమాడించిరిసీతకును ।
పట్టువస్త్రములతరుణులుతళ్లొత్తిరీ । సాంబ్రాణిదూపములువేసిరీ । సఖియకుతలకులార్చి
వారు । కుసుమపువ్వులాచీరిగట్టిరీ । నడికట్టుకట్టిరినాణెముతోను । చిలుకరవికెలుసీతకుదొడి
గిరీ । తలవాళనమ్ములుగట్టిరివారూ । సోగకన్నులకాటుకబెట్టిరీ । ముక్కుకుముంగరము
గుదకునుంచిరి । కొట్టుకాయముకొట్టిదెచ్చిరి । అప్పుడుకాచినఆవులపాలూ । బంగారుగిన్నె
లోపోయించిరి । పణతులుపాదమ్ములుతొడగించిరి । దొడ్డుకోసినాకత్తిచేతికియిచ్చిరి ।
వేపకొమ్మలా వెలదికియిచ్చిరి । తూర్పువైపునా నిలువవేజానకి । మొక్కవె
జానకి భాస్కరుకయినా । మొక్కెను జానకి భాస్కరుకైన । ఏటనేట
చూలింతచాలింకా । దయచేయుమి యోభాస్కరయనెను । అక్కడనున్నాయతివ
లకెల్లా । పసుపు కుంకుమా పణతులు యిచ్చిరీ । ఆకులు పోకలు కాయవుండలూ ।
యిచ్చెనుజానకివేడుకతోను । అంతవచ్చెనుజానికిజూచి । లక్ష్మణభరతులుయెదురుగవచ్చి ।

తప్పకుండనమస్కారముజేసిరి । మోదముతోపై మరదులనెత్తి । దీర్ఘాయువుగా దీవించెను
తానూ । పుత్రపౌత్రసంతులుగమ్మనుచునూ । అనేకదీవెనలూదీవించే । ఇక్కడనున్నా
చందమయంతా । రామునకు జెప్పితివాలక్ష్మణసేవ్వు । రామునకుజెప్పి భరతుణ్ణితీసుక ।
తన్నుజంపగా వస్తివయనెనూ । ఆపలుకులువినిభరతుడు తాను । కన్నులజలములు
గ్రక్కునదెచ్చె । యిక్కడనున్నా చందమయంతా । రామునుజెప్పాలేదనిబలికె । రామును
జెప్పినన్నుతీసుక । చంపగరాలేవందురాయనెనూ । లవణాసురుని చంపబోవుచూ ।
చనుదెంచితినారాత్రివేళా । గుసగుసలాడెడి కాంతాలవెల్లా । జాలకర్రలావెంటనేజూస్తి ।
చేతిలోనున్నా చేతిరుమాలా । సూరకత్తిజండెముపోగులునూ । జాలకర్రలవెంటనేవేస్తి ।
నదీతీరానికి గ్రక్కునచనుదెంచి । నదిస్నానములు గ్రక్కునజేస్తి । గోదానమ్ములు
భూదానమ్ములు । అశ్వదానమ్ములుయన్నీజేస్తి । పంచదారలు మునులకుయిస్తిని ।
అయోధ్యకుగ్రక్కున చనుదెంచితి । అక్కకు మేలొక్కటిజెప్పితీ । నీపలుకులువిని
జానకప్పుడు । ఆనందమాయెను జానకిమనసు । చాలవేడుకా పొందుతునుండే ।
జానకిరాగాచూచియపుడు । తలుపులువేసిరితరుణులయెల్లా । పేరులుజెప్పకా తలుపులు
తియ్యమూ । యనుచుబలికిరికాంతలుతమరూ । అయోధ్యాధిదశరథరాఘవులు । బాలుడువచ్చె
నుతలుపులుదీయరే । అనిపేరు జెప్పగతమరప్పుడు । తలుపులుదీసిరి తరుణులతమరూ ।
ఆవనకాంతలు యందరుగ్రక్కునా । బావికిచనుదెంచిరిశీఘ్రమునా । బావిలోపలాచేదలు
వేసిరి । మూడుచేదలుముందుగతీసిరి । బొత్తిళ్లాబట్టలుతడిపించిరి । అలుకులుముగ్గులు
అక్కడబెట్టిరి । తప్పక మ్రొక్కిరికాంతలంవరూ । లోనికిచనుదెంచిరి యతిశీఘ్రమున ।
చక్కనిబాలుణ్ణి తొట్టెలోనుంచిరి । ఉంచాపణతులు పాడుచునూచిరి । జోజోరఘుకుల
రాముకొమారుడా । జోజోదీపక వరదాయనిరీ । జోజోకౌసల్యకైకమనమడా । జోజోదీప
కవరదాయనిరి । జోజోదామము సొగసుగపాడుతు । పాలలగంధులు పాటలుపాడిరి ।
నూరుగరిసెలానెనగలు దెప్పించిరి । నీళ్లలోపలానానబోయించిరి । కొబ్బెరబెల్లముకలి
పించిరప్పుడు । పాయసమ్ములుతగు విచ్చిరివారికి । ఆశీర్వచనముల నక్షంతలిచ్చిరి । హార
తులిచ్చిరియతివలుయెల్లా । కర్పూరహారతులుయిచ్చిరి । ఆనందమున నుండిరివారూ ।
పురుడువెళ్లె పుణ్యాంగనకపుడు । ముదముతో వాల్మీకుల కెరిగించిరి । ఏదినామమో
యెఱిగించమనిరి । మానకప్పుడి మునిఘనులారా । కుశదనునామము నయముగనిడిరి ।
పండ్లుఫలమ్ములు పంచదారలు । భుజియించిలేచిరిఆవనమునులు । పుణ్యాహవాచనపువుద
కముబట్టుక । లక్ష్మణభరతులుయిద్దరువచ్చిరి । అయోధ్యానగరములోపలను । అభ్యంగన
మ్ములజేసిరివారు । పులగములువండించివాడు । ఇదియేమనెనేశ్రీరాఘవులు । మైలముసో
కునుగృహములోపలా । అనుచుబలికెను అలక్ష్మణుడు । అంతలోనుఋషిపల్లెలోపలా ।

జానకిసుతుడు పెరుగుతు నుండే । పుత్రుని తొట్టెను పువ్వులబంతులు । తెచ్చిగట్టెదనని జానకితాలేచె । కనకపుతొట్టిలో పుత్రునియుంచి । కనిపెట్టండి ఘనమునులార । జానకి కదిలెను చెలికత్తెలతో । పాలుబ్బరించెను జానకికపుడు । అచ్చటిపుత్రుకు ఆకలిగొనెను । యిచ్చటికి తానెందుకు వచ్చితినో । అందందనడవగ నందెలు మ్రోయగ । సుందరి జానకి పుత్రునికడకు । సుదతికి నవరత్నములు మెఱయగ । సుదతి తనపుత్రునిచంకను బెట్టుకొని । జానకికదలెను చెలికత్తెలతో । అచ్చట మునులుజపములు చాలించుక । జానకి పుత్రుడు తొట్టెనులేడు । జేరిజాణలశపించిపోననుచు । భయముతోచెను మునులందరికి । కుశదర్భకు జీవములుపోసిరి । కుశడనిబాలుని నామమునుంచిరి । పవళించ బెట్టిరిబాలుని యపుడు । పారిజాతపు బంతులుబట్టుక । జానకివచ్చెను చెలికత్తెలతో । తోడనుపుత్రుడు తొట్టిన పుత్రుడు । యిదియేమనెనే జానకిదేవి । వెలదియిద్దరు పుత్రులేనేకు । యెన్నగరాజ్యములేలేరమ్మా । నీకుముందుకీఆధరవెతల్లి । అయోధ్యపట్టముసేలెదరు । ఆపలుకులువిని జానకప్పుడు । ఆనందమాయెను జానకిమనసు । చాలవేడుక పొందుతు నుండే । ఒక్కొక్కమాసము నిండగనప్పుడు । ఒత్తిగిలిరి జానకిసుతులు । రెండో మాసము నిండగనప్పుడు । మందగిరిచెదరమరితలలెత్తిరి । మూడోమాసము నిండగ నప్పుడు । కూర్మముపైకూర్చుండనేర్చిరి । నవమాసములునిండగనప్పుడు । నడవనేర్చిరి నానాటనాటికి । ఆటలు మాటలు అనురాగమ్ములు । చూచినజానకి కడుశోకముబొందె । యీముద్దులు యీపలుకులు నవ్వులు । యెవ్వరుజూతురు తనసుతులకును । తాతలు ముత్తవ్వలు పినతండ్రులు । యిందరు గలిగుండీవిధమాయె । యెన్నివిందులో చేసునో రాజు । యేవిధమున లాలించునో శాంత । శాంతను అప్పుడు మదిలోదలచి । వూర్మిళను చిత్తమునదలచే । నత్తలముగ్గురి నప్పుడుదలచి । ఇతరమైన బాంధవులదలచే । తల్లి దండ్రినితలచుకహడలే । మూడోయేటను జానకిసుతులకు । ముందరజుట్లువుంచిరిమునులు । నాలుగోయేడు బాలులకిప్పుడు । అక్షరాభ్యాసముచేతామనిరీ । గర్భాష్టకముబాలులకిప్పుడు । వుపనయనమ్ములు చేతామనిరీ । పంచగోచులును పసుపుగోచులు । బాగుగాయజ్ఞోపవీతములు । శిఖదండమిచ్చిరి క్షేమముజేసిరీ । గోచులుతండములు బాలులకిచ్చిరి । బంగారపుపాత్రలుచేతికిచ్చిరి । బాలులభిక్షనికిపంపిరివారూ । భవతిభిక్షాందేహి యనుచును । అడిగిరిబాలురు మాతృభిక్షతాజానకిబెట్టెను । వుపనయనమ్ముల చేసిరివారూ । ఆచందమ్ముల చూచినజానకి । అతిదుఃఖంబునఅడలగదొణగే । ఈచందమ్ములుఅన్నినేడు । యెవ్వరు జూతురు తనసుతులకును । యెన్నిముద్దులూచేసునోరాజు । యేవిధమున లాలించునోశాంతా । శాంతనుఅప్పుడు మదిలోదలచి । ఊర్మిళనుచిత్తమ్మునదలచే । అత్తలముగ్గురి నప్పుడు తలచి । ఇతరమైన బాంధవులాతలచి । తల్లినితండ్రినితలచుచుఅడలే । అస్త్రశస్త్రనావిద్యలు

అన్ని । ఆరుశాస్త్రములు నాల్గువేదమ్ములు । పరగగపదునెనిమిది పురాణములు । చతు
ర్థమ్ములుపంచకావ్యములు । వనములలో వాల్మీకుడునేర్పె । పత్త్రిపుడకలు చేతబట్టుక ।
ఒనరగ రామాయణమ్ములుచదువుచు । ఒదిగియుండిరీ వనములలోనూ । అడవులకు
కుశలవులేతెంచిరీ । పండ్లుఫలమ్ములను పట్టుకవత్తురు । అమ్మరామమ్మున కన్నదిబొజ్జా ।
ఆకొంటివితినుమని ఫలమిచ్చె । బిడ్డనుజూచిజానకి కడుశోకముబొంచెె । ఆదరించిరి
అక్కడివారెల్లా।నోదార్చిరి జానకిదుఃఖములు । అప్పుడుతల్లిని తప్పకజూచితే । రాజసతీలా
గున్నదిచూడ । అక్కడ నేమోనేరముచేసితె । పంపబంపిరతి సాహసమునను । దేవికి
నేరములేకయుండగ । కావిరిగాబోలు యీమునులు । ఇద్దరుబాలురము పుడితిమిమనము ।
సుఖముగానుంటిమియీగృహముల । చెరతప్పుదఅనిబలుకుచు।కోరకచెప్పెనుఆడవారలు
ఉగ్రముచేసితె మేలనిపలికె । కన్నులనిప్పులుకమ్మకరాగ । ఖడ్గములువేళ్లకుసంధించిరి
తల్లికిమ్రొక్కినతనయులపుడు । ఖడ్గము వ్రేళ్లకుబూనుకొనినిలచుండిరి । ఆమునికాంతలు
అందగ్రక్కున । చుట్టునిలచి రాజానకిచుట్టు । ఎవరేకాంతలు మీరందరును । చనుదెంచితె
మాగృహములకనిరి । యెవరేనిన్నుకన్నారిప్పుడు । యేదేశముమాకెరుగగజెప్పు । అని
సుతులడుగగ సతిశోకించుచు । వెనుకకన్నులబాష్పముపరియా । అక్కడనేడ్వగ
మరచితివేమొ । యిక్కడనేడ్వగవచ్చితివేమొ । ఆవెనుకాఅదిఅయ్యేగాని । హూస్గ్రుచ్చినట్టు
తాజెప్పు । ఆపలుకులువిని జానకప్పుడు । గడగడవణకుచుకాంతయుట్లనెను । మిథిలానగరమే
నాపుట్టినిల్లు । జనకచక్రవర్తేనాతండ్రి । అయోధ్యానగరమే నాఅత్తిల్లు । ఆదశరథుడుతన
మామనిపలికె । అందుకుతాతలేగాని । అయ్యయేదే యింవరికోపలను । అయోధ్యాదశరథ
రాఘవులు । అయ్యనుమీ మిమ్ములగన్నట్టి । పొంపుగలక్ష్మణ భరతశత్రుఘ్నులు । వారు
ముగ్గురుపినతండ్రులునుమీకు । మాశవిపూర్వకృతకీర్తనగ।వారుముగ్గురుపిన్నతల్లులుమీకు ।
అరయగఋష్యశృంగునికాంతా । యిరవుగమేనత్తామీకు । కౌసల్యకైకాసుమిత్రయా ।
అయ్యనిగన్నతల్లులువారు । మరితక్కినదాంఛవృత్తెల్లా । మిథిలాపురమున నున్నారనెను ।
వారేవిధమునబుట్టిరిగాని । యెరిగింపుమిమాతా నవిబలికె । తాటకనొకకోలను పడవేసిరీ ।
మారీచసుబాహులద్రుంచిరీ । మునులయాగముప్పుడురక్షించిరి । మునిసతినిఅహల్యనుజేసిరీ ।
శీఘ్రమ్మునశివవిల్లును విఱిచిరీ । మెచ్చియిచ్చెను మాజనకుడు । సీతనుపెండ్లాడెను
శ్రీరాముడు । పరశురాముని భంగపరచిరి । పకపకనవ్విరి వాలయుతముగా । శివవిల్లువిరచిన
మాతాళిన । సీతరానిన్నిచ్చిన జనకూడు । ఆవెనుకను యేవిధమునఆయె । కౌశికసుతుని
యాగమ్ముకొఱకునై । కలిసివచ్చెనుమీ పితంద్రనెను । వారికిసేకుపగమెంపూకె ।
వనములలోపలవచ్చుచుండనెను । వనమేచంధమిత్రుల వచ్చిందే । కైకబంపగాబోయి
తిమనెను । కైకబంపగారణమేమిటికే । సీలవిడుగతాసారథిగడపె । ఆవదిసారథియెట్లు

గడిపెనే । రథికుండెచ్చోటను వున్నాడు । సతిచేతికి బాణమ్ములయిచ్చి । తరుణి వెనుకనేతానిలుచుండి । ఆడదానిపంతము చెల్లించి । తనయులను అడవులకంపించి । యెంతకీర్తివాడేదశరథుడు । సిగ్గుమాలినవాడే దశరథుడు । లజ్జమాలినవాడేజనకూడు । నీతిమాలినవాడేజనకుడు । జాతిలేనివాడేదశరథుడు । గోత్రహీనుడేఆజనకూడు । కాగా యిద్దరికి సరిపోయెను । యిద్దరినిగూర్చినబ్రహ్మనుకాగా । అతడేవిధమునయేలెనునిన్ను । పోయితి మండేటి మంటలోను । తెచ్చుకోక రాదెంతటివారికై । గారణమీలాగున గాబోలూ । నిన్నురాఘవులను గూర్చెదసుమ్మా । నమ్మకుండు మీఅమ్మరోయనిరి ॥

కుశలవుల తొట్టె

పెదవకు కుశలవుడ రామకుమార । యేడిస్తే మిమ్మెత్తవ్వ రెత్తుకుందూరు ।
మెరుగుబంగారు గొనుచు అయ్య । మీరఘురాము వొచ్చెనేడువకు ।
అంచుపంచెలుకొనుచు అంగీలకొనుచు । అయ్యమీరఘురాము దొచ్చెనేడువకు ।
ఉంగరమ్ములుగొనుచు ఉయ్యాలగొనుచు । ఊర్మిళపినతల్లి వచ్చెనేడువకు ।
సిరిగజ్జలుఋషిపల్లె సోమపీఠులకు । ముత్యాలుగూర్చిన పందిళ్ళలోను ।
నారచీరలతోను ఉయ్యాలవేసి । జానకితనయులను జోలలుపాడె ।
జోజో దశరధరామకుమారా । జోజో శతకోటిభానుప్రకాశా ।
జోజోమనితొట్టె సొంపుమీరగను । జానకితనయులను తలచియిల్లెనెను ।
గుత్తుకాకగుర్తిళ్ళ కోనేటినడుమా । పాపయ్యమగంటి పంటమరుగులను ।
పట్టుటంగీగొనుచు పులిగోరుగొనుచు । భూదేవిఅమ్మమ్మ వచ్చెనేడువకు ।
కాళ్ళగజ్జగొనుచు కంఠమాలగొనుచు । కైకమ్మమీముత్తవ్వ వచ్చెనేడువకు ।
కాళ్ళకడియాలుగొనుచు కంకణాలుగొనుచు । కౌసల్యమీముత్తవ్వ వచ్చెనేడువకు ।
సూడిగమ్ములుగొనుచు చుక్కబొట్టుగొనుచు । సుమిత్రమీముత్తవ్వ వచ్చెనేడువకు ।
దండకడియాలుగొనుచు తావేదులుగొనుచు । దశరథుడుమీతాత వచ్చెనేడువకు ।
శంఖచక్రముమెరయ చౌకట్లుమెరయ । శత్రుఘ్నుడుపినతండ్రి వచ్చెనేడువకు ।
దేవదేవతల దేవుళ్ళనుదలచి । జనకుడుమీతాత వచ్చెనేడువకు ।
బంగారుగిన్నెలో పాలునెయిబోసి । శాంతమ్మమేనత్త వచ్చెనేడువకు ।
చేతిరుమాళ్ళగొనుచు చౌకట్లుగొనుచు । ఋష్యశృంగుడుమీమామ వచ్చెనేడువకు ।
రావిరేకలుగొనుచు రత్నాలుగొనుచు । లక్ష్మన్నపినతండ్రి వచ్చెనేడువకు ।

కుశలవుల యుద్ధము

(మోచేటి పద్మము నోచేటి వేళ) వలె.

రత్నమాణిక్యముల మేడలోపలనూ । యింద్రనీలమ్ముల యింపుతో మెఱయా । ఇంద్రనీలావజ్ర మాణిక్యమూలు । పచ్చలుకెంపులు గోమేధికములూ । చిలుకలు హంసలు. పావురమ్ములు । పుష్యరాగమ్ముల పాన్పుపైనా । చంద్రకాంతపుశయ్య యందునా । పగడపుకోళ్ళ మంచంమీదా । పట్టుపరుపులూ పరిమళమ్ములూ । బాలీసులు తలగడల నుంచిరీ । హేమవింజామర్లు నేర్పుతోవిసరా । భక్తితో లక్ష్మన్న పాదములొత్తా । పవ్వళించిరి శ్రీరాఘవులూ । అతడై ననిద్రించుచుతూవుండే । సతీతనయులూ ముగ్గురువెళ్ళీ । వెళ్ళీ కన్నులముందరనిల్చిచీ । మీధనములకూ మీ ఋణములకూ । కర్తలమయ్యేది పుత్రులమనిరీ । రావణమాయలు మీరెరుగుండి । అపవాదముగా సీతకువేసి । అడవులలో చంపానంపితిరా । మీవాక్యములు తప్పనీతమ్ముడు । అప్పుడు ఖడ్గమును అంకించే । సత్యవాక్యములుగలిగిన సీత । బాలరంపెరుగుతూవున్నమనిరి । తపసుజేసిమీ తల్లులుకంటే । అయోధ్యరాజ్యం బేలిరితమరూ । తపములేక మాతల్లికంటే । అరణ్యమేగృహమాయెనుమాకు । పళ్ళుఫలములు భుజింపుచూను । పెరుగుచున్నాము కానలఅనిరీ । ఆపలుకులువిని శ్రీరాఘవులూ । అదరిపడుతు దిగ్గునతాలేచె । పాదములొత్తెడి తమ్మునిపిలిచీ । స్వప్నమాయేరా తమ్ముడా యనెనూ । ఆపలుకులువిని శ్రీలక్ష్మణుడు । యేమిస్వప్నమో యెరిగించుమనెను । సతీతనయులూ ముగ్గురూవచ్చి । నాదగుకనులా ముందరనిలిచీ । మీధనములకూ మీ ఋణములకూ । కర్తలమనియేటి పుత్రులమనిరీ । రావణమాయలు మీరెరుగుండి । అపవాదులు మాసీతకువేసి । అడవులలో చంపాపంపితిరా । మముజేసినదంతా మిమ్ములను । చేతుము చెయ్యకమానముఅనిరీ । పెరుగుచున్నాముకానలాయనిరీ । ఆపలుకులువిని శ్రీలక్ష్మణుడు । చిరునవ్వునవ్వుచు చిత్తములోన । కలగన్నచోటను గంపనింపుదుర । కలనిజమగునా మన రాఘవులు । నేకన్నకలలూ కల్లలుగావుర । కలనిజమౌరా తమ్ముడాయనెను । అశ్వమేధ యాగం జేసినకాని । యిటుపైని యిహపరములులేవో । అనుమానమ్ములు తీరవుగనుకా । ముందరకార్యం తెలియగరాదు । తల్లీతనయులు తల్లడిల్లుతూ । తిరుగుతువుండిరీ వనముల లోను । అశ్వమేధయాగమ్ము జేసి । ధారపోసెదా తనయులకనెను । అశ్వమెట్టివో యాగమెట్టిదో । అడుగుమనిరీ వశిష్టునిబిలిచీ । ఆపలుకులువిని శ్రీలక్ష్మణుడు । అతివేగమున లేచెనుతానూ । హనుమంతునిపిలిచి వేగముగా । వశిష్ఠుని తోడుకురమ్మనెను । వశిష్ఠాదులూ వామదేవులు । వచ్చికూర్చుండిరీ మహామునులంతా । వచ్చినమునులను జూచి రాముడు ।

వందనమ్ములు వారికిజేసి । అప్పుడు వసిష్టునకిట్లనిరీ । రావణుజంపిన బ్రహ్మహత్యలు , పోక వున్నవి రాములయెదుట । అశ్వమేధయాగం జేసినగాని । యిటుపైనయిహపరములురేవు । అనుమానమ్ములు తీరవుగనుకా । ముందరికార్యంరి తెలియగరాదు । అశ్వముమెట్టిదో యాగ మెట్టిదో ।స్నానంబెట్టిదో తడయకజెప్పుడీ । సతిలేనిస్నానంబప్పుడు । సతిలేనిదానం నొప్పదు అనిరీ । యేకపత్నివ్రతుడగుతాను । మాడువివాహమొందనితాను । యేలాగుసంయోగంబయ్యా । నీజనకపుత్రితో సమమైనట్టి । కనకపుబొమ్మసుగావించుమనిరి । ఘోటకొల్లాగాపతిపసీతతో । సొన్నఘూదానమ్ము చెయ్యగవచ్చు । మంత్రశాస్త్రమ్ములు హోమగుండములు । జపపగ వచ్చును యనిబలికెరంతా । ఆపలుకులువిని శ్రీరాఘవులా । దొరకున్నుదా యని బాబిలిచె । కనకంపుసీతనూ గావించుమనెను । పూరప్పూర కంసాయం బిలిపి । తీరగబంగరు తూనికబట్టి । బాగుమీర పుటములు బెట్టించి । బంగారపు సీతనుజేయించి । ప్రాణప్రతిష్ఠలు చేసిరిదానికి । జానకనుచునామమ్ము పెట్టిరి । బలుకుచుండెనా బంగారుసీత । బంగారు మేడలోపలను । చిత్తరువులు రాయించిరీ , అపుడు రత్నపు మేడలరంగ । పల్లులు రమణులిద్దరు రాసిరి । సూత్రాన సున్నము ధవళించువారు । నేత్రానకై వత్తు లేసేటివారు , తెల్లని ఆకులేసేటివారు । బొండుమల్లెలపోగు చేసేటివారు । నిండుకడవలుతెచ్చి నిలి పేటివారు । కస్తూరికళ్ళాపిచల్లేటివారు । ముత్యాలముగ్గులు పెట్టేటివారు । రత్నాలరంగవల్లి రాసేటివారు । మాణిక్యాలదివ్వెలెత్తేటివారు । మకరతోరణాలు కట్టేటివారు । కౌసల్య మహాదేవి నగరు వాకిటను । కనకపు తోరణాలు కట్టించెరాజు । కైకమహాదేవి నగరు వాకిటనూ । వజ్రాలుతోరణాలు కట్టించెరాజు । సుమిత్రామహదేవి నగరువాకిటను । సువర్ణపుతోరణాలు కట్టించెరాజు । వణతిరో బ్రహ్మపురి తనరు వాకిటనూ । ప్రయత్నాల తోరణాలు కట్టించెరాజు । ఆయజ్ఞశాలలా పందిళ్ళలోను । అందముగ తోరణాలు కట్టిరి రాము । కలకలమనుచు యజ్ఞశాలలు । రవ్వల తోరణాలు కట్టించిరపుడు । పచ్చనాకులు పందిళ్లు వేసిరీ । హెచ్చుగ నవరత్నమ్ములుమెరయా । దిగ్గజమ్ములు తేజమ్ములును । మాణిక్య స్తంభమ్ములు వెలగగను । వజ్రాలవాకిళ్ళలోపలను । గోడలపైగోమేధికములు రాసి । లక్ష్మీకటాక్షము రామునినందరూ । అలంకరించిరి అయోధ్యంతా । అంతలోను శ్రీరాముడప్పుడు । అక్కసన్నిధికితానేతెంచి । అక్కరోవింటివ వొక్కటిమనవి । మనవి జెప్పెద వినుమీ యక్కా । పుట్టిందిమొదలుకు యెన్నడును । యేస్వప్నము లెరుగనె అక్కరో యనెను । సతీతనయు లిద్దరూ వచ్చి । వచ్చి కన్నులముందరనిలిచీ । ఆడిన మాటలన్నియు తెల్పి । అక్కయేమి ఆలోచనలనెను । గర్భిణిస్త్రీయని కనికరించకా । వధియించా వనములకంపిస్తి । తల్లితనయులూ తగుశోకమున । వనములలోతిరుగు చున్నారు । అశ్వమేధములు యమరగాజేసి । ధారబోసెదా తనయులకనెను । అశ్వమేధ

యాగం చేయవలె ననుచు । ఆలోచిస్తినిఅక్కారోనేను । అశ్వమేధయాగం జేసితెగాని । యిటుపైని యిహపరములులేవు । ఆపలుకులావిని శాంత యప్పుడు । విననట్లుగ తానూరుకొనెను । ఆవలకార్యం చాలగ గలదు । యతివేగమునపోవలె నేను । ఆలోచించి అక్కారో నీవు । శెలవియ్యవేసీఘ్రముగాను । తప్పకచెయ్యుమి రాఘవ యిప్పుడు । బిరుదులు చెప్పగవచ్చెదనేను । ఆపలుకులువిని శిరసంటుటకు । పిలువమనిరి శాంతనురాఘవులు । ఆపలుకులువిని శ్రీలక్ష్మణుడు । యక్కసన్నిధికి తానేతెంచి । పసిడిసీతకు శిరసంటుటకు । రమ్మనె రాములు యక్కారోనిన్ను । ఆపలుకులావిని శాంతఅప్పుడు । లక్ష్మణునితో తానిట్లుబలికె । రామలక్ష్మణులుమీరువుండగా । మాకెందుకయీయాగములనెను । అన్నదమ్ముల ఆలోచనలుండగా । మాకెందుకు ఈయజ్ఞములనెను । వదిననుచంపగ పంపేటినాడు । యడిగెన రాముడువొక్కమాటైన । జానకినడవులకును నంపుతు । జెప్పెనే రాముడు తనతోడయిన । జానకియేమనియన్నదియంటె । యేమియెరగననియంటివిగాని । సుఖముగజానకివున్నది అనుచు । జెప్పితివలక్ష్మణ వొక్కనాడైన । ఆరగించగాహడలు తూవుంటె । అక్కారోవద్దని యంటివసీవు । వనములోపల బడితేనేమి । జానకితనయులు సుఖమునవుంటె । అంతె చాలునిక ఆవలకేగూ । ఆ పలుకులు విని శ్రీలక్ష్మణుడు । అన్నదగ్గరకు తానేతెంచి । యెవరిని పిలిచిన వత్తురు గాని । అక్కను పిలిచితె రాదని పలికె । అందరు యెందుకు లక్ష్మణ యిపుడు । మనమే చాలు తమ్ముడ యనెను । ఛమిడీగిన్నెలా తైలముబట్టుకు । యరుంధతి చనుదెంచెను శీఘ్రముగ । అడ్డమొచ్చి శాంత యప్పుడు । యరుంధతితో తానిట్లులుపలికె । సీతకుజలకంబాయిన వెనుకా । రాముని శిరసంటగ చనుదెంచు । సంపెగతయిలం చేరబట్టుకూ । జానకి శిరసంటిరి రాఘవులూ । రామలక్ష్మణులు నలుగులు పెట్టిరి । పన్నీట జలకము లార్చిరియపుడు । చెంగావీచీరగట్టిరి । సంపెగ తయిలం చేతబట్టుకు । యరుంధతిశిరసంటును రాములకు । వుత్తర తట్టున వన్యాశ్రమమున । పుత్రులుసతిమీకున్నారనెను । ముని దీవింపుచు యరుంధతి తాను । వచ్చి కస్తూరి నలుగులూపెట్టె । ముత్యాల ముంతలు ముంచివ్వగను । మజ్జనమాడిరీ శ్రీరాఘవులూ । చలువ చీరెల మేనవత్తిరి । సాంబ్రాణిధూపమ్ములు వేసిరీ । ముఖమున వళిదీర్చుచు రాజాది తీరుగ । తిరుచూర్ణపు రేఖలుపెట్టిరి । శిఖలువేసెను శ్రీలక్ష్మణుడు । శిఖపై పువ్వుల బంతుల చుట్టె । మల్లెమొగ్గలూ సంపెగలూను । యందమయిన ఆభరణములును । అలంకరించిరి శ్రీరాములకు । మంచిగంధము యలదెను లక్ష్మణుడు । మల్లెపువ్వులు ముడిచె లక్ష్మణుడు । పట్టుపీతాంబరము బట్టుకువచ్చి । కట్టిపెట్టెను శ్రీలక్ష్మణుడు । కలముతో ఉదకం బట్టుకు । కనకపు జానికితోకూడాను । యేకాదశి శుభముహూర్తమున । శాలా ప్రవేశమయ్యిరి వారు । కనకపుపీటలు వరుసగవేసి ।

కూర్చుండిరి జానకీ రాఘవులు । ఛోడకొల్వగా పసిడిసీతతో । స్నానదానము లొసర్చిరపుడు ।
కన్యాదానమ్ములు గజదానమ్ములు । సాలగ్రామ దానములుచేసిరీ । యన్నసువర్ణమ్ములు
వరుసగ యిచ్చిరి । కోట్లకొలదిగా గోవులనిచ్చి । యంగదుడు యడపంబట్టుకను । చేరిగుబ్బ
గొడుగూ భరతుడు బట్టా । ధనుర్బాణములు సౌమిత్రి బట్టగా । చామరము శత్రుఘ్నుడు
బట్టా । సూర్యచంద్రులు వింజామరలు । సూర్యపటము సుగ్రీవుడుబట్ట । యేకాంత స్థలమున
విభీషణుడుండ । హనుమంతుడు అడుగులొత్తగను । జాంబవంతుడు చేరికొల్వగా । పరమ
మునీంద్రులు సేవలుచెయ్యా । కొలువై కూర్చుండిరి రాఘవులు । అశ్వముమెట్టిపో ఆప్రాం
తము । యడుగుచునిరి వశిష్ఠుని పిలిచి । నలుపూ చెవులున్న వాలమ్ములూ । తెలుపూ
కాళ్ల దీర్ఘపూరోకా । పదికోట్ల తురంగములతోను । పంచకళ్యాణిని బట్టుకవచ్చి ।
పట్టుకోలేరెంతటివారైన । పదివేలైతే పట్టుకవచ్చిరి । విడుమలు యేవిధమున రాదు
గదరెనో । పిలుచునిరీ శాంతను రాఘవులు । ఆ పలుకులు విని శాంత నవ్వుతూ । ఆనం
దమ్మున పొంగుచువచ్చె । యఖిలేశనందనుడు ఆనందగురుడు । ఆసత్యసంధుడు ఆయత్న
పరుడు । యహల్యా పావన యంబుధిబంధన । వాలిమర్దన వారధిఘనుడు । సేతుబంధన
చలనాయకుడు । రాక్షసాంతకుడురావణవైరీ । శిష్టరక్షకా సీతసమేతుడు । శివధనుబంజన
వీరశేఖరుడు । దశరథతనయుడు జనకుడల్లుడు । పుండరీకాక్షుడు పురుషోత్తముడు । వీరుడు
రఘుపతి విడిచినహయము । వీరులుశూరులు యగుసాహసులు । బట్టికట్టిపోరాడిగెలిచితే ।
యిచ్చెదము మాయయోధ్యపురము । బట్టలేని యెంతటివారైన । మాయశ్వమ్ముకుమ్రొక్కగ
వలెను । మాపురములకు మడిగిచనుదెంచి । యాక్రితువులు యజ్ఞములుపొందచూచి ।
హరియర్చనములుయివ్వగవలెను । మాశరణుగావలెననిరీ । అనియక్షరమున ఉత్తరంబంది ।
నరనాథుడా పత్రిక వ్రాసీ । భమిడిపత్రికకు పసుపుపూసిరీ । యశ్వంలలాట మమరగగట్టి ।
యశ్వముపెంటా యెవర్నంపగవలెను । యడిగిరిశాంతను రాఘవులు, పోవోయి శత్రుఘ్నుడ
నీవుపోయిదేశాంతరములను । రాజులనుహతమార్చియైనను । మన యశ్వమునుతోడుకరమ్ము
ప్రేమతోశత్రుఘ్నుని పిలిచి । చేరదీసి కౌగిటనుచేర్చుకొని । హయము వెంటనే తర్లుమి
యనుచు । ఆలోచించిరి శ్రీరాఘవులు । దావలుబూరలు డమ్మాడమ్మాలను । ధవళశంఖలు
తాళపుజోళ్లు । వెండిరథములు కంచుయీాటెలు । వెండాయుధములు భమిడకత్తులును ।
కురుచయీాటెలు గొప్పకత్తులును । వెండిడాలుకత్తులవారు । రాగస్వరములు చిరితాళములు ।
తీరైనపదిపెక్కుషులను । వేదికవింజామర్లు విసరగా । రథమెక్కెనుతాశత్రుఘ్నుడు ।
వెనకాలవేయివేల రాణువకదల । ముందరమూడుకోట్ల రాణువకదలా । రథములుగజములు
తురంగములను । కాల్బలమ్ములు కమ్మకరాగ । ఆడుదము పాడుదముకడుదామనుచు ।
ఆటలాడిరావనచరులంతా । ముప్పయికోట్లరాణువకదల । ముందరయశ్వం నడచెనుయపుడు ।

తిరగి చూడుము

నదులును సరసులు నానాదేశమ్ములు । తిరిగెనుయశ్వం ద్వీపాంతరములు । సురులు మునులు గంధర్వులును । హరియశ్వమ్ముకు మొ్రొక్కేటివారు । హరియప్పనములు యిచ్చేటివారు । ఆనాటికొస్తమని యనియేటివారూ , వెంటసహాయం వెడలేటివారూ । యనుచు భుజమ్ములు యిచ్చెటివారు । అక్కడవిందులు జేసేటివారు । గంధమక్షతలుకడు మోదముతో । ధూపదీపనైవేద్యములిచ్చి । వాయువేగము యశ్వంబపుడు । వడిగలతురగం పరుగులుపట్టె । అక్కడగందురు యిక్కడచూతురు । యాకాశమార్గమున నదిగోయంద్రు । యశ్వముతిరిగిన తెరువదియనుచు । జూచుచునుండిరి వేడుకలోను । అంతలోనవాల్మీక మహాముని । యతిదూరవుభూములకేతెంచె । వనమునసున్నసీవాలంనుంచి।వరుసతోటివెళ్ళగ చనుదెంచి । యిరువదినాళ్ళు దినములకొచ్చెద । బాలలారా పదిలగమ్మనుచు । ఆకాశ మార్గమున కంటునుయశ్వం । అక్కడక్కడ లఘువులుచేసే । రంకెలువేయుచు తిరిగెను యశ్వం । చూడయశ్వం జేరగాలేకా । మమ్మగావుమని మ్రొక్కేటివారు । అశ్వంవాల్మీకి మహాముని । వనములు చేరగచనుదెంచెను । పూచినబూరుగ వృక్షముక్రింద । నిలచెను యశ్వంనీడనుయపుడు । ఋషులగోదావరితీరమందున । గంగగర్భంబున నిలిచెనుయశ్వం । కదళీవృక్షముల తరవులనీడలా । అక్కడక్కడతిరుగుతువుంటే । యిక్కడ ఈవిధంబుగ నుండగను । ఆపై యక్కడవృత్తాంతంబులు । పరగ పతియుతనమేడలకేగెను । తూరుపు శాలలో ముఖ్యమైయుండే । మన్మధుడున్నచందముబోలు । మహాలక్ష్మిశృంగారముబోలు । యంగదహనుమంతసుగ్రీవులు । జాంబవంత సుషేణు మొదలగు । నలుడు నీలుడు మొదలుగాగను । కొలువై యందరు కూర్చుండిరి । రాఘవులు పోవోయియంగదుడా నీవు । తపస్సున్నద్ధు లున్నట్టి । ఋషిపల్లెకు నీవేతెంచినపుడు । ఋషులను దోడుకురమ్మనిపలికే । వాల్మీకుడుమొదలైన మునులను । యందరిని దోడుకరమ్మనిపంపె । ఆపలుకులవిని యంగదుడపుడు । అంతట ఋషిపల్లెకుజనుదెంచె । యల్లంతట మహామునలనుజూచి , రామునాజ్ఞాయెను అనితాబలికె । ఆపలుకులువిని వాల్మీకుండు । తొందరబొందుచు గొబ్బున లేచె । వాల్మీకులరాకలు జూచుచును । వచ్చిరిగాఈబాలురు తమరూ । వలదువలదు శ్రీరాముల కడకు । వద్దువద్దనిబలికెను తాను । గర్భిణిస్త్రీయని కటకటమనగా । వధియించ వనములకంపెను । నాటిరాముడే కాడానేడు । నమ్మరాదు శ్రీరాములనైన । నమ్మరాదుగా విష్ణుమాయలను । కాయకష్టములు కానలబోను । ఆకులనములుచు అడువులలోను , మిమ్ములగాంచెను మీతల్లియైతే । యిక్కడిప్పుడు వద్దనిపలికె । వలదువలదని యన్ని విధముల । వాదించినవచ్చిరిగ ఈబాలకులు । తనుముందర వాల్మీకులనడవగను । ముద్దు బాలకులు వెనుకనడచె । రామాయణములు చంకనపెట్టి । అయోధ్యకు కుశలవులేతెంచిరి । అత్రికశ్యపా యావసిష్టులు । అగస్త్యులు మొదలగు ఆ మునులంతా । వశిష్టకశ్యపవామ

దేవులు । వాల్మీకి మహామునులందరును । యయోధ్యకు చనుదెంచిరివారు । అల్లంతట మహా మునులను చూచి । నమస్కరించిరి నారాయణులు । పుత్రపౌత్రాభి వృద్ధుల్గమ్మని । ఆశీర్వదించిరి ఆ మునులంతా । వ్యాఘ్రిచర్మంబులు వేగ తెప్పించిరి । వేయించిరిగా వాల్మీకులకు । నవరత్నఖచిత సింహాసనముతెచ్చి । మునిమధ్యంబున రామునుంచె । సింహాసనంబున గూర్చుండె రాము । సేనలంతయును కొలువై యుండిరి । సాటిరాజులకు వరసకుర్చీలు । వనచరులందరు గూర్చుండిరిగా । మహామునులును యోగీంద్రులును । తపశ్శాలులూ వారందరును । తీర్చికూర్చుండిరి వాల్మీకకొల్వా । తమ్ములుమంత్రులు ప్రధానులతోను । తీర్చికూర్చుండిరి రాములకొలువు । ఆసమయంబున వాల్మీకుండు । బాలురకు కనుసౌజ్ఞలుచేసె । అన్నదమ్ములూ ఆలోచించుకొని । అందుకొనిరి తమ రామాయణములు । కుశరాజు రామాయణము చదువ । లవుడుఅర్థప్రసంగము సేయ । ఆపలుకుల్విని శ్రీరాఘవులు । యతి యాశ్చర్యంబున అద్భుతపడుచు । నవరత్నాభరణ అంగుళీయకము । నాశిఖరంబున వుంకుచు రాఘవులు । యింత చక్కనిబాలురుయెక్కడ । మునియాశ్రమందున యెవ్వరుగలరు । విప్రజనబాలకుల్ వీరుకారు । క్షత్రియ బాలురవలె యున్నారు । విప్రబాలకుల్ వీరయితేను । యిట్టిశౌర్యములు ఉండవుయనెను । సూర్యవంశపూ రాజులవలెనే ।జూడగా మావలెనే యున్నారు । రూపురేఖలుమమ్ములబోలు । దేహచ్ఛాయమాజానకిబోలు । బాహుపరాక్రమున భరతునిబోలు । కనుపట్టెచక్కదనమంతా । వాకతీరు జనకుణ్నిబోలె । నాజ్ఞాతీరునడక యంతయు । మాతండ్రిదశరథరాజునిబోలు । కన్నులైన మన కౌసల్యనుబోలు, చూపులయితెమన సుమిత్రనుబోలు । సన్నపుమాజలు శాంతవోలె । చెక్కులుమన శ్రుతకీర్తినిబోలు । ఉగ్రముచాల ఊర్మిళబోలు । మాటలు చాలమాండవిబోలు । దీర్ఘబాహువులు నీలపుకురులు । కలువ రేఖలా కన్నులతీరు । చక్కదనంబుకీ మమ్ములబోలు । చక్కని దేహమూ జానకిబోలు । పుట్టుబుద్ధులు భూమినిబోలు । పాదమ్ముల్ యాజానకిబోలు । యిటుయేడు అటుయేడుతరంబుల । అందర్నిబోలిన వారెవీరు । యింతచక్కని బాలురు యిక్కడ । మునిపల్లెలోపల యెవ రెవ్వరుకలరో । వాల్మీకమహాముని ఆశ్రమందున । యెవ్వరిబాలురో తెలియగరాదు । అయినను మనసున తెలుయుదామనచు । మనసున తలచిరి శ్రీరాఘవులు । యెవ్వరయ్యా వసిష్ఠాదివాల్మీకమునులు । విన్నపంబుల వినమని బలికె । పలికి బొంకనీ వారలుమీరు । ఆడితప్పనివారలుగనుక । అన్యాయంబులు జెప్పనివారు । అబద్ధంబులు ఆడనివారు । సత్యవాక్యపరుల్ మీరనెను । కల్లయుపల్కక వున్నట్లు జెప్పుడు । యింతచక్కని బాలురుయిక్కడ । మీయాశ్రమందున యెవ్వరుగలరు । యెవ్వరిబాలలో మాకెరుగించుడి । యాపలుకులువిని వాల్మీకుండు । గడగడవణకుతు శొబ్బున లేచె । వొడలంతయును వణకసాగె । శరణుశరణు చక్రధరుండ । సకల జీవితా

ధారాశరణు । అఖిలాండకోటి బ్రహ్మాండనాయక । ఆదిమూర్తి మీకు శరణనిబలికె ।
చప్పన్నవిద్యల చెప్పనలవిగాదు । సంగీతసాహిత్యంబులయందున । మేరునుధీరుల్ వీరని
పలికె । మీరెరుగని దేమున్నదిగనుక । మాయాశ్రమంబున కంగిరి రాఘవా । పెంచు
కొంటిమి ప్రేమలతోను । తేజోవంతులు రాజపుత్రులు । జగతికిచంద్రులు వీరని బలికె ।
ఆపలుపులువిని శ్రీరాఘవులు । అతిఆశ్చర్యంబున అద్భుతపడెను । తప్పకజూచెనుబాలుల
వంక । యిక్కడుండమనకిరువుగాదనుచు । గ్రక్కునలేచిరి బాలురుగనుక । పచ్చలుజెక్కిన
పావలుతొడిగి । బంగారుబెత్తము చేతబట్టుకొని । యన్నరోయతివేగంబున రమ్మనుచు ।
యప్పటితమ నిజపల్లెకుజనిరీ । బాలురువెళ్లగశ్రీరాఘవులు । పరిపరివిధముల మనసునదలచె ।
యిటువంటివాలలు మా యయోధ్యపురిలో । యెన్నడు కల్గుదురని తాబలికె । తనకయితె
ప్రాప్తిలేదాయెను । తమ్ములకయిన గలుగరాదా । ముగ్గురుతమ్ములకు ముచ్చటబరగా ।
ముద్దులతనయుల జూచెదననెను । ధరణిజనప్పుడు చంపకవుంచితే । యిటువంటితనయులు
కల్గుదురేమో । యనిశ్రీరాములు పాడలెనపుడు । మెల్లగలక్ష్మణు డిట్లనిపలికె । మించిన
పనులకు మనసులోపల । చింతజెందితే కార్యములవున । విప్రబాలురను జూచిమోహము ।
తగదుసుమీ రాఘవమీకనెను , ఆదరించె శ్రీలక్ష్మణుడపుడు । అంతవారలు వేగముపోయి ।
అల్లంతటసుతల్లినిజూచి । నమస్కరించిరి బాలకులపుడు । దీర్ఘాయువుగమ్మని దీవించెను ।
యింతకుఎక్కడికేగితిరి । తడవాయెను యనిజానకిబలికె । అయోధ్యనగరం బేగితిమేమూ ।
యశ్వమేధంబు జూడగామేమూ । యయోధ్య దశరథ మహీపతితనయుడు । అశ్వమేధ
యాగంబునుజేసె । పిల్వబంపిరి ఈమునులందరిని । తనరుగ వాల్మీకుం డేతెంచె । వారి
వెంట చనుదెంచితిమమ్మా । పోయివచ్చిన వృత్తాంతంబులు । తప్పకతల్లికి వారెరిగించి ।
ముద్దుబాలలు ముందర గూర్చుని । పాలుత్రాగిలేచిరి వారపుడు । ఒకచేతను పత్రంబులు
నేరుచు । ఒకచేతనుఖడ్గంబులందుకొని । వనంబులకు కుశలవులేతెంచి । వనంబులోపల
తిరుగుతూవుండ । పండ్లుఫలంబులను దెచ్చెదమనుచు । నంతట కుశుడు తానేతెంచె ।
మునిబాలురతో ఆటుచులవుడు । యశ్వంబుముందర నిలచెనుయపుడు । యేరాజుదీతురం
గంబు యనుచు । బట్టితెచ్చి కదలించుకుజూచె । పూసినబూరుగ వృక్షముక్రింద । యేరాజు
దో యశ్వంబనుచు । పత్రికవిప్పుకు బాలుడుదిగెను । చెట్టుక్రింద నిలుచుండి శౌర్యము
తోను । పత్రికచదివెను బాలుండపుడు । కౌసల్యవీరలా కన్నతల్లి । అఖిలేశనందనుడు ఆ
నందగురుడు । ఆసత్యసంధుడూ ఆనందగురుడు । లోకలోకంబులను నేలినవాడు । యహల్యా
పాలన యంబుధిబంధన । రాక్షసాంతకా రావణవైరీ । యసుర సంహారుడు అంబుజనా
ధుడు । ఆత్మరక్షకుడు యపనిజవిభుడు । సృష్టిరక్షకుడు సీతాసమేతుడు । శివధను భంజనవీర
శేఖరుడు । దశరథ తనయుడు జనకునియల్లుడు । పుండరీకాక్షుడు పురుషోత్తముడు ।

వీరుడు రఘుపతి విడిచిన హయమూ । వీరులు చూడలు యతి సాహసులు । పట్టికట్టి పోరాడిగెలిచితె । యిచ్చెదము మా అయోధ్యపురము । పట్టతేప యెంతటి వారయిన । బట్టినవారికి భాగ్యముగలదు । అశ్వ వంశంబున వారు బుట్టుదురా । బట్టకపోతే పట్టగలేని । రాజులశ్వమ్మునకు మ్రొక్కగవలెను । మాపురంబులకు మరి చనుదెంచి । మిత్రతువులు యజ్ఞంబులుజూచి । మాకు శరణుజొచ్చగ వలెననిరి । యని ఈక్షణమున ఉత్తరమందున । నరనాథుండా పత్రికచదివే । మరిమరిచదువుచు ఉగ్రుండగుచు । పెద్దపేర్లు యివి కాబోలనెను । వదలంటుచు మిన్నంటుచు కోపంబున । వెరవక యతి పుత్రుడు పలికె । బుట్టెనువింతలు భూలోకమున । యెట్లుగ వినవచ్చె వార్తలను । యెందుకు తెలిపెను ఈ కథలనెను । కౌసల్యకను వీరుల కంటే । మాజానకి కను చోరులగనెా । యర్క వంశము వారిదియైతే । విప్రవంశము మాదే యవునా । ఒకడే సుతుడట కౌసల్యకును । వీర శేఖరులను కన్నట్టితల్లి । యిటువంటివసుధలు జానకియుండి । వీరశేఖరులను గనలేదా । యెంతబుట్టినా నే విడువను । పంతముతోడుత పట్టెద హయమూ । కలిగితె కార్యము నిజమేయనుచు । కన్నులనిప్పులు రాలగానిలిచి । గట్టిగా కౌపీనంబును గట్టి । కదళీవృక్షముకే గుర్రము కట్టె । యెరుగని వాడువలెను లవుండు । యెప్పటివలెనే యాడుతూ యుండె । మునులపిల్లలు మోదముతోను । చూచా యశ్వంబు చేరగాబెదరి । అల్లంతట దూరమునరిలుచుండి । అక్కడక్కడావృక్షంబులెక్కి । బాలుడాయశ్వంబు బట్టితివేలా । విడువరగుఱ్ఱమువేగమె యనిరీ । అందరము మేమున్న తెరవునా । ఉండుము యశ్వం బట్టకవిడువు । అనిపలికిన వారలతో లవుడు । పలికెను శౌర్యమూ ధైర్యము మించా । ఆనాడువాల్మీకి మహాముని । అక్షరవిద్యలు జెప్పెడివాడు । జపములు తపములు మీకమరించె । క్షత్రియాశ్వములు మా కమరించె । క్షత్రియ వంశము బుట్టిమానుదునా । శూర జానకిగర్భమునబుట్టి । మానుదునా శూరత్వంబులనేను । వెఱచి యశ్వంవిడుచుట కిప్పుడు । తపఃశిరోమణి తనయుండగాను । తపః శిరోమణీ తనయులు మీరు । భూమిజనాథుని పుత్రుడనేను । ఎంత బుట్టినాయికనే విడువ । పంతంతోడుత నీహాయమును । వద్దువద్దువలదు రావాదముకు । వచ్చెను సేనల సంఖ్యలెచూడు । యెన్ని విధంబుల జెప్పిన గాని । యెరుగవుబాలుడా యెందుకీహయము । వెఱచి గుఱ్ఱమును విడుచుటకంటె । వెఱవకప్రాణం విడిచితేమేలు । చచ్చితే వారిచే చావగవలెను । వుంటేను అయోధ్య యేలగావలెను । వూరికె హయమును విడువనునేడీ । వచ్చినావారి గెలువనో పెదా । గెలువకపోతే చచ్చెదఖొండి । యనుభవించుమని యనుచరులంతా । బాలుని విడిచి పోజాలక వారు । వూరికెజూచుచు వుండిరియవుడు । మునులు మునులంతా మెల్లగా వచ్చి । చూచాహయమును వేగముఅనిరి । రాక్షసాంతకుండు రాఘుడనగను । అతనితో

ఘోరగ యెవ్వరితరము । వద్దుర హయమును విడువరాయనిరి । వెఱచిహయంబును విడుచుటకంటె । వెఱవక ప్రాణంబు విడుచుటమేలు । ఆదిలక్ష్మి పుత్రులే మేమయితే , యయోధ్యరాజ్యం మేమేలెదము । యవుదుకాదురు సత్యవతితనయులు । ఆదివిష్ణుపుత్రులౌదురు మీరూ । అయోధ్యరాజ్యం మీరేలుదురు । సందేహంబులు లేదనిరపుడు । మహామునులు ఆశీర్వదించి । మఖంబులకు చనుదెంచిరివారు । యెరుగనివాడుగ మరియులవుడు । యెప్పటివలెనె యాడుతూవుంటు । గుఱ్ఱంబుకొరకయి యెవరొచ్చెదరో । యెదురుజూచుచుయుండెను బాలుండు । సముద్రుడువడ్డు విఱిగినరీతి । వచ్చిరి శంఖిణీ సేనలయందీ । యసురతలలూ దొర్లించినట్టుగా । చీమల బారుగా కదలిరీ సేనా । యెవడురా హయమును గట్టినవాడు । యెంతవాడురా హయమునుబట్ట । గుఱ్ఱంబుబట్ట ధైర్యంబుగలదా । రాజ యశ్వమును విడువరయనెను । యెవడురాయశ్వం విడిచేటివాడు । యెంతవాడురా యశ్వం విడువా । చెప్పుకొండి మీ రాజుతోపోయి । యడవులలో మేమున్నదెరుగక । యయోధ్య నేలగ గలడారాజు । యశ్వమేధము యాలిగూడా । సురులుమెచ్చగ చెయ్యగలడని । పెరుగుతున్నదీ కానడరాజు । బొందినివిడువక ప్రాణములుంటె । పోరకయశ్వంబు విడువనునేను । సూర్యచంద్రులు చుక్కలు గుళ్ళినా । సురకోటిదేవతలొచ్చినను । శత్రుకోటి చీకటికమ్మినను । వూరకెయశ్వం విడువనునేను । ఆపలుకులువిని హుంకారంబున । పొడువవచ్చితిరీ వీరులుతమరు । పొడువవచ్చిన వీరులనెల్ల । బాలుడు బాహులు త్రుణముగ ద్రుంచెను । కొందర దేహంబుల ఖండించెను । కొందరివక్షంబులు వ్రుక్కించెను । కొందరి శిరముల కొమరుగత్రుంచెను । కొందరిబాహులు తృణముగ తృంచెను । కొందరి పక్కలు చెక్కలు జేసెను । లేగపెయ్యలలోని పాముపలెను । సుడిగుండంబును తిరుగుతూ వుండే । యిందువదనుడయి బాలుడునిలిచి । యక్షౌహిణీ బలంబుల నణచెనుగా । ఝుంకారంబులచేత చేబట్టునేమో । హుంకారంబునా యిట్లని పలికె । యికనయిన మీ రాజకుమ్రొక్కి । శరణని ప్రాణం కాచుకొండనెను । ఈ వంశంబున రామదూతలు । ప్రాణంబుల కాశింతురయనిరీ । రవివంశమున రాముదెవ్వరు , పేరుగొప్ప చాలాగలిగిందీ । అలినితమ్ముడిచే చంపబంపినా । యతన్నిగొలిచే బంట్లుమీరు । యిటుపోరిడివాడశ్వం నిలిపెను । వనముకు దూతలు చనుదెంచి యప్పుడు । ఫణిహారుల్ శత్రుఘ్నునితోజెప్పి । జరిగినసవృత్తాంతంబుల నన్నిటిని , వినురాజా మునిబాలు డొక్కడు । పట్టెను హయమును యతిఘోరంగ । విడువర బాలుడాహయముయంటే । యక్షౌహిణీ బలంబులనణిచాడు । గ్రిరునణ కయ్యంబుజేసెను । జెప్పతరం కాదు మాకనిరీ । సూర్యవంశా రాజులవలెను । చూడగ మీ వలెనేయున్నాడు । రూపురేఖలు మిమ్మల బోలు । దేహచ్ఛాయ మీ జానకిబోలు । బాహుపరాక్రమముల భరతుని బోలు , మితాభాషల సౌమిత్రినిబోలు । వొప్పుతో నడక జనకునిబోలు । వయ్యారంబులు దశ

రఘుబోలు । శౌర్యంబులకు మిమ్ములబోలు । క్షత్రియధర్మ రామునిబోలు । మమ్ముబోలిన వాడెంతవాడో । వచ్చెను శత్రుఘ్నుడు వాదంబునకు । యెవడుర హయమును బట్టిన వాడు । దొంగవాడుర హయమునుబట్టి । హయమునుబట్టి బలమున్నదా । విడువర హయమును వేగమే యనెను । యెవడుర హయమును విడిచేవాడు । యెంతవాడుర హయమును విడువ । హయమునువిడువ తరమవుతుందా । చెప్పకొ నీయన్నతోపోయి । పండినచేనులో పశువుమేసితే । దూడలు గట్టునని యుంచుటగలదా । జపములు తపములు కాపురయివి । క్షత్రియాస్త్రమ్ములు యివ్విసుమ్మనెను । యన్నతమ్ములు యందరొకటయి । యయోధ్యరాజ్యం యేలుటగాదు । అన్నయాలిని అడవులకంపి । భోగంబులలో యుండుట గాదు । చెయ్యరమాతో కయ్యమునీవు । చెప్పెదవెందుకు పదిభాషలును । యస్త్రవిద్యలు శస్త్రవిద్యలు । గురుమంత్రంబులుకూడా గలవు । మహనీయంబులు మహాతంత్రములు । మాటలాడిమాతో గెలిచెదవా । వొకటంటే వొకమాటాడేవేరా । మాతోవాదక కడతేరదు చూడు । వొకటంటే వొకమాటనియెదవేర । వోరీనీపేరెవరో చెప్పర । రావణమర్దన రాముతమ్ముణ్ని । శత్రులపైరిని శత్రుఘ్నుని । శత్రుఘ్నుడంటేనీ వేనటర । నీచేజచ్చిన శత్రువులెవరు । ఆలిని తమ్ముడిచే బంపబంపినా । యతనికి తమ్ముడవని యనరాదా । చూచితే చిన్నవాడవుగాని । కర్ణకఠోరంబుల పలికేవు । అణువంతయిన గాని లేవూ । ఇంతమాట నీవాడితివోరి । నిన్ను చంపక విడుతునా । సీలకంఠుడు అడ్డంబయిన । పాలాక్ష డునన్ను బట్టుకున్నను । ప్రాణంబులు తియ్యక మాననురా । మాప్రాణములు తియ్యకుం టేను । మండలాధిపతి తమ్ముడుగావు । యాపలుకులువిని శత్రుఘ్నుండు । చిరునవ్వు నవ్వుతు యిట్లనెను । నీశౌర్యంబునకు మెచ్చగవచ్చు । యాడినమాటలు వినగావింత । యెన్నినోములు నోచెనుతల్లి । యెన్నితపంబులు జేసెనోతండ్రి । యెన్నికనీవంటి పుత్రులు కలగగా । యనేకనోములు నోచెనోతల్లి । పుత్రకామేష్టులు జేసెనోతండ్రె । బ్రాహ్మణులకు భోజనములుబెట్టి । కన్నది మమ్మునను । ఎన్నినోములు నోచికంటెను । అందరివలెనే నుందుము మేము । తపంబుచేసి మీతల్లులుకంటె । అయోధ్యారాజ్యంబేలితిరి । పంతంబేలను మాతల్లికంటె । యడవులలోపల ఉంటేమేము । పప్పునెయ్యిపాయసంబుల మీరారగించితిరి పండ్లుఫలములతింటు మేము । అన్నతమ్ములు నీకెందుకుర । అంతజెప్పర బాలుడవై । యన్నదమ్ములు అందరూవుంటే । యందరివలెనే వుందుము మేము । కొందరువనంబుల తిరుగుతువుంటె । కొందరు రాజ్యంయేలుతువుందుము । యేమిటిజాతము బాలుడమీది । పేరునుకులంబును జెప్పరయనెను । పేరునుకులంబులు ప్రేమతో యడిగిరి । వివరించితె మానియ్యమందెదవ । అప్పుడుమాకులగోత్రములు । తప్పక నీకెరిగింతుముపోరా । చిన్న వాడవనినీపయినేను । వెయ్యలేకనే చూచితిమిన్నుమ్మి । నీపయియస్త్రం వెయ్యగానాకు ।

తోచదుచిత్తము కరుగదుజిహ్వ । చదువుమానుయిక చాలును బొమ్మని । పారిపోరాబాలుడ యికనయిన । పారిపోవుటది బంటుతనమ । చేకొనికార్యము చెయ్యగపలెను । చిన్న వాడనని జూడగావద్దు । శౌర్యమువుంటె మానగవలదు । చిన్నలయితేమి పెద్దలయితేమి । వారతీసిన కత్తులమనిబలికె । ఆపలుకులువిని శత్రుఘ్నుండు । అహంకారంబున మండుచులేచె । ఒకటి రెండు మూడు వరుసగా నాలుగు । అయిదింటను చక్రధనువటుదాల్చె । బాణవర్షములు కురిపించిరప్పుడు । నారాయణాస్త్రం నడిమికివేసె । బాలుడిపయిబడ బడిమూర్ఛిల్లె । యిక్కడలవుడు మూర్ఛపోగనే । అక్కడ రణభేరులు తామ్రోగె । చదురుమీద శ్రీరాములుండగా । భీతిల్లెను దద్దరిల్లెనపుడు । యేమిరాలక్ష్మణ యేమోగాని । అపశకునంబులు పెక్కులుతోచు । యెడమకన్ను భుజ మదురు చున్నది । యేమిలోచకయున్నది మనసు । కరకరమంటలు కడుపులోపల । హడలుచున్నది మనస్సనిపలికె । ఆపలుకులువిని శ్రీలక్ష్మణుడు । అన్నకుమ్రొక్కుచు యిట్లనిపలికె । యుద్ధరంగమున మన శత్రుఘ్నుడు । యేవిధమున కనుచున్నాడో । యుద్ధ రంగమున వుండిరిగనుకా । చిత్తం అటువలె తోచెనుమీకు । అయితె అయివుండవచ్చు ననుచు । మరలిరి మనసున శ్రీరాఘవులు । భూదేవి నవముద్దుల మనుమన్ని । పువ్వుల పానుపు పరుపైమొగ్గె । అచ్చమల్లెలు పాన్పువలెను । ఆయువుజీవము అయినిలుచుండె । జానకిపెట్టిన అంగరక్షలు । యీవిధంబున జీవనమాయె । పడ్డబాలుని పాలిటికేగి । చూచెను శత్రుఘ్నుడు చోద్యమునా । కన్నులు బాహు కాంతులుశౌర్యము । ముఖమును మనరఘుపతి బోలుతడు । ఇతడెవ్వడో మనకెరుగగరాదు । రాజశీవులు కలిగున్నవిగా । మనపట్నానికి తోడుకపోయి । మహారాజుకు చూపింతముఅంటె । శాపమిస్తురో యీ మునులందరు । ఆలోచించెను శత్రుఘ్నుండు । కొంతసేపు మనసున చింతించి । బట్టి రథమున బెట్టుకొనెను । అయోధ్యకు తోడుకుచనుదెంచి । పట్నానికి బలివేయుండనెను । బలిపెట్టె బాలుడుకాదయ్య । పట్నముయేలు బాలుండితడు । పట్టపు రాజని పలికేటివారు । మూకలుగూడుచు చూచెడివారు । మునికాంతలతో జానకీదేవి । వామనగుంటలు ఆడుతు వుంటే । మునిసుతులు లవుని విధమంతా । జెప్పగవిని జానకిమూర్ఛిల్లె । కొంతమూర్ఛ అంతటతెలిసి । యెంతోమంది శోకించంగదొడగె । పడ్డబాలుని పాలిటకేగి । గానక వెతుకుతు కడుమూర్ఛిల్లె । కొంతసేపటికి కొమరుగ తెలుసుకు । శోకించి తలపొయ్యగ దొడగెను । నీవలె ప్రేమల్తు నాపైనియిప్పుడు । యికనెవ్వరుగలరు నాతండ్రి । ముఖమున చిరునవ్వు ముద్దులు కులుకంగా । ముఖము చూచావోయి మాతండ్రి । నీముద్దుముఖము జూపాకపోయి నాతండ్రి । ఘనుడగ్ని మహిషిగ నన్ను పెళ్ళాడె । కారడవిలో దిగవిడిచె మీతండ్రి । అష్టకష్టములు మరచి ముఖముజూచి । ఘనతపొందితినోయి మాతండ్రి ।

తురగమును దటాసు విరుదులురాసి । సుమంతతిరిగిరమ్మని బంపెనోయి । వెరువక ఆ
పిఘడి గుఱ్ఱమేల కట్టితివోయీ మాతండ్రి । మనుజులందరు గూడి మునుపునాకొరకై ।
మనవిజెప్పిన వినదాయె నీతండ్రి । మునులు రాక్షసులు వారకిజెడిపేసు । మీరెంతకలరోయీ
మాతండ్రి । జనకుని అల్లుడుఅయిన శత్రుఘ్నుతో । సీతాతనయుడ ననవద్ద ముద్దు
తండ్రి । దానవాంతకు డయిన రాము । తమ్మునితో పోరేల తండ్రి । దశరథ తనయుడు
అయిన శత్రుఘ్నుతో । జానకీతనయుడ ననరాద మాతండ్రి । భానువంశమున శరణాగత
త్రాణ । విసమవహించేను మీతండ్రి । అనాడుకైకమ్మ అడవులకు బంపగ । ఆరావణుడు
చెరబెట్టెమాతండ్రి । ఆరావణునిగొట్టి చెరవిడిపించె మీతండ్రి । జనకునిమాటగా నీయద
వులలోను । మునిగన్నుపోషించెను మాతండ్రి । ఆయజ్ఞతురగము అడిబట్టినావు । ఏల
గట్టితివోయి మాతండ్రి । నేనుయిపుడు నిమహత్యలను । చేయుతలచుకున్నాను నీతండ్రి ।
అయోధ్యవిడనాడి యడవులలోపల । పంపినమ్మని పంపె నీతండ్రి । మీరుగర్భమునా
కలిగియున్నారని । పంపరాదిగి విడిచేసి నాతండ్రి । మీరుగలిగినమీద యీమునులందరు ।
మిమ్ము పెంచీరోయి నాతండ్రి । తండ్రియేడననిన్ను బయపెట్టియడిగిన । తలయెత్తలేనైతి
మాతండ్రి । యెన్నవిలవుజూపు యేలాసమరతును । యేమిచేయుదునోయి మాతండ్రి ।
అక్కటా దయయింత అయిననూరేదా । యేలాగుశివుని గొనిచనెనూ తండ్రీ । నాముద్దు
లయ్య బట్టియశ్వం గట్టివేలా । నిమిషమయినను నన్ను యెడబాయలేవు । యెట్లాబాసితివి
లవకుమారా । అతికష్టములు పొందితిగాని । ఆరునెలలు చెరనుంటినిగాని । రాముని
యెడబాసుంటినిగాని । యిట్టికష్టములు యెన్నడునెరుగా । దడదడ గుండెలు కొట్టుకొను
చునూ । మోదుకొనుచు నాజానకిదేవి । భూమిపైని బొర్లాడుచుసీత । కన్నీరు వర్షం కురి
పించుచును । కలకలకన్నులు మూయుచుచూచుచు । తనయుడారమ్మ తాబిలుచుచును ।
తనయుని పరగున మునికాంతలొచ్చి । బట్టలేరు ఆజానకినెవ్వరూ । పణతుల పాదమ్ముల
ధూలంతా । కప్పెను జానకిపైనిండెను । అతికష్టంబులు బడుతవేసీత । యెన్నిగారములు
జేస్తివేతల్లి । సింహవిక్రమా శూరులు యనుచు । యెన్నడుబలికితివే మాతల్లి । బాలలు
తిరుగాడుతు వుంటె । నవ్వుకొందుమే మాలోమేము । యెంతపుణ్యమె జానకియనుచు ।
జెప్పుకుంటి మెన్నడును మేము । నీవులేక ఒక నిముషంబైనా । ఋషిపల్లెలో మేముండగ
లేము । యీబాలుడు నీబాలుడుగాదే । వున్నవాడె నీతనయుడునుమ్మి । యెన్ని
విధంబుల జెప్పినాగాని । యేడుపు మానవు జానకినీవు । తమపైజేప్పుకు తరుణు
లందరు । జానకిచుట్టు నిలుచుండిరిగా । మీరందరు ముద్దాడుతెన్నడో । తనయుడుతనదరి
కొచ్చుటెన్నడో । అంతదూరమునవే అమ్మాయనుచు । ఆనందమున ఆడుచువచ్చి ।
అర్ధచంద్రునివంటిఫాలము । బాలురతోడి ఎవ్వరినికజూతు । బాలునికన్నా ప్రాణమెక్కువా ।

పట్టుకోకండని మీరనిబలికె । ఎంతధన్యురాలో కౌసల్య । యెంతపుణ్యురాలో సుమిత్ర । యెంతటిఘనురాలో ఆ కైక । సంకటలన్ని పెె నెరుగరువారూ । జన్మజన్మముల కైెనగాని । శతృకోటికయినగాని । స్త్రీలకుయిటువంటి శోకమువద్దు । యకటాదైెవము యెంతజేసెెను । అణగ త్రొక్కెనన్ను పాతాళములకు । నింతకొచ్చుట యెరుగనుతండ్రి । పొంగుతుంటి మిమ్ముల జూచుకుని । యేమినేతు నింకెవ్వరుదిక్కు । యేలాప్రాణము నిలుపుదునయ్యో । ఇలపైెజన్మించినదే మొదలు । సుఖమెన్నడెరుగను మాతండ్రి । అనేక యిడుములు పడితిని గాని । అగ్నిలోపల జొచ్చితిగాని । అరణ్యంబుల యుంటినికాని । ఇంతకష్టము యెరుగను తండ్రి । పగసాధించి బ్రహ్మదేవుడు । బట్టుకుపోయెర బాలుడానిన్ను । పణతులలో పాపాత్మురాలను । పాపపు కడుపున పుట్టితివియేలా । యడవిలో నాగర్భమున పుట్టి । అతికష్టంబులు బడితివి తండ్రి । బంగారుమేడలో వుండెటినీవు । పర్ణెలోపల వుంటివితండ్రి । పట్టుపరుపుల పవళించెడినీవు । పారుటాకుల పవ్వళించితివి । యమృతాన్నములు భోంచేసేనీవు । ఆకులుఫలములు తింటివితండ్రి । అతిమోదమున పెంచితినిగాని । యింతవచ్చుట యెరుగనుతండ్రి । మునులుఋషులు మునికాంతలుగలరు । అయోధ్యరాజుల సుతులంటేను । రాజ్యమేలుదు రనుకొంటినిగాని । యాయుపుజీవము లేదనియెరుగా । యంతట కుశుడుతానే తెంచి । తల్లిశోకము యెందుకోగాని । తమ్ముని జాడ దగ్గఱలేడు । పళ్ళుఫలములు పట్టుకు వస్తె । పరుగుపరుగున ఎదురుగవచ్చు । అమ్మచూడు నేతెచ్చితి ననుచు । ఆనందముతో యమ్మకుయిచ్చు । ఈవేళను రాడేమోయనుచు । బెదురుతు అక్కడికివచ్చెను కుశుడు । దరినున్న మునికాంతలనడుగా । జెప్పిరిశత్రుఘ్నుని విధమంతా । అమ్మానీవు హడలనేటికే । యిక్కడలవుని యిప్పుడెతెస్తు । తల్లినీవు శోకింపగానేల । తమ్ముడులవుని క్షణమునదెత్తు । తెచ్చి నీయెదుటను నిలుపకయున్న । నచ్యుతులకు నేనుపుత్రుడకాను । ఆనాడు హనమంతుదిచ్చినాఆనవాలు । యంగుళీయం నాకీయవమ్మా । శస్త్రాయుధంబులు జానకిదేవి । దీవించి యియ్యవే అమ్మరోయనెను । ఆపలుకులువిని జానకీదేవి । అప్పుడుబాలున కిట్లనిబలికె । వలదువలదు నీవెళ్ళగవలదు । నిన్నంపినేను నిలువగలేను । యెక్కడ బాలుడు యప్పుడే పోయె । యయోధ్యా నీవేమెరుగుదువు । నిన్ను చూచితే నిలవనివ్వరు । చంపకవిడువరు శత్రుఘ్నలంతా । యట్లనబోకుయమ్మరోనీవు । యతివేగమున తోడుకవచ్చెద । తిరిగి యింటికి రానివ్వరుతండ్రి । బలపరాక్రముగల బలవంతులువారు । పసిబాలుడు నీవేమెరుగుదువు । బట్టిద్రుంతురు నిమిషములోను । సాహసులనగా దశరథసుతులు । తమ్ముణ్నిచంపుట చూస్తివిగాదా । దయాశాలులుగా రెవరయినా । నిన్నుజంపక విడువరుతండ్రి । అమ్మాఅడలక యుండవే నీవు । ఇక్కడ కతివేగముగా వచ్చెదనమ్మా । యెన్నివిధముల జెప్పినాగాని । పట్టినపట్టు వదలవు తనయా । శస్త్రాయుధములు జానకిదేవి । దీవించి

యిచ్చెను బాలునికపుడు । తల్లికి మ్రొక్కెను తనయుండపుడు । పాదములపైనున్న బాలునియెత్తి । కౌగలించుకు తానూహదలె । ఆనాడురాములు సవపులకేగుతు । తల్లికి మ్రొక్కిరి తగువినయమున । అడుగులపైనున్న తన తనయునెత్తి । హదలదొడగెను కౌసల్యాసపుడు । మయోధ్యలోపల నందరాదరించె । ఇక్కడనెవ్వరు తనకనిపలికె । బాలునక్కడకంపి యిక్కడ । తనకెవ్వరు ఉన్నారనెను । మునులు మునికాంతలు మృగములెతోడు । హడలకపంపు మమ్మానన్ను । పులులుగలవు గోరాటవ్యయడవిని । పదిలముగ పోరా నాతండ్రి । రథం వెంబడి జాడచూచుకొని । జాడలనడపర తనయుడ యనెను । అక్కడ సాకేతపురి యెట్టిదియనను । అడుగుతు వెళ్ళర తనయుడనీవు । మనసున ధైర్యముజెందినా జానకి । భూమిదేవివో యాకాశంబా । పుత్రుడుసుమ్మి మీకందరికి । జయమునీక నీజానకప్పుడు । దీవించి బాణంబులుయిచ్చె । తల్లియస్త్రోదీవనలు పొందుచు । యక్కడకదలెను బాలుండపుడు । దాటపారుల వారియడుగుతు । రథజాడల వెంబడి నడచుచు । తమ్మునికన్నుల జూతునుయంచు । యదయద పలుకుతు మతిదలచుచును , చనినడచెను దేవతాగృహంబులకు । ఇదిసాకేతపుర మిచ్చట లవుని । యేవిధముననే పొందుదునయ్యో । అంతలోనే నొక యంగనవచ్చి । ఆపురిలోపల చిత్రకాంతలు , అయోధ్యలోపల యాడువారందరు । చుట్టూచేరి కుశుణ్ణి జూచిరి । బాలుడు యితడిదో అతడినిబోలు । తేజముచూచితే రాజువలె యుండె । యెంతచక్కనివాడె కొమ్మా , సీతా సుతుండితడౌనోయమ్మా । జానకీసుతుడు యితడై తేను । ఆలముపోసే బాలుడు యెవరు । యనిపలుకుచు యతివలందరు । మూకలుగూడుతు జూచిరివారు । యేదేశమురా బాలుడనీది । ఎవ్వూరునుంచిక్కడి కొచ్చితివి । యెవరిబాలుడవు యేలవస్తివి । కార్యములేమిటి జెప్పరయనిరి । అయోధ్యదశరథ రాఘవుల । యశ్వమేధము జూడగావస్తి , యశ్వముబట్టిన బాలునిబట్టి । నయోధ్యకు తోడుకవచ్చేరు । బాలుడిజాడలు జూచుటకిపుడు । పరుగునవచ్చితి నేననిపలికె । అల్లదుగో జూడుమి బాలుండు । యభిషేకపు జలములు నిలిపేరు । ఆబాలుడు నీవు యేమౌదువుగా । యిరువురొక్క పోలికనున్నారు , యన్నదమ్ములు యపుడుమేమూ । ఆదరింపవలె మీరందరును । మీతల్లిదండ్రులు యెచట నుండిరి । బాలుడొంటిగ వస్తివియేమి । తమ్ముని జూపించిన తరువాత । మావృత్తాంతంబు జెప్పెదమీకు । యదుగోమంధర బిందెలుముంచెను । వేగంబుగనూ వెళ్ళరతండ్రీ । పరుగునబాలుడు వెళ్ళగజూచి । వలవలకన్నీ రోడ్చిరివారూ । ఆణిముత్యములు రాలిన యట్లు । కనులజలములు గారుతుండగనే । బిందెయెత్తి మోకాటినుంచిన సమయమందు । బిందెత్తెదనని జేరవెళ్ళెనూ । యాదరించవలె యమ్మరోమమ్మ । మేమేంటవికులమందున బుట్టితిమా । మాదశరథ కోడలు పతివ్రతయైనా । కౌసల్య వ్రతములు నిజమైయైన ।

మాజానకికడు పతివ్రతమైన । సంగతి సముద్రమొప్పగదాటి । నాకపి మీటిన యుంగర
మైనా । నన్నుజేరియే తెంచుమయందున । బంధమునున్న బాలుకులేచు । యనిసంగు
ళ్యంబు యందులోవిడిచి । బింవెయెత్తి మంథరకపుడు । గిరులుమీద పడ్డభంగిని ।
మొయ్యలేక తడబడెనప్పుడు । సింహద్వారము కడకేతెంచి । తిట్టుకొనుచు చను దెంచెను
తాను । దుష్టవుజీవము గష్టపుజంతువా । పట్టుమని యుదకం పైబడపోసె । నంగుళ్య
యుదకంబు నతనిపయి సోక । హాయని శ్రీయని నతడేలేచే । అంగుళ్యమందుకొని వేల
ధరించుచు । నాల్గుదిక్కులు జూచెనురాజు । తన్నుచేరినా దానవనాలిని । కరచరణంబులు
గొబ్బునద్రుంచె । చుప్పనాతిని చీరినట్టుగా । చీరినాడు మంథరనప్పుడు । బలిబలి మంథర
బలిమాపురికి । సురులుమంత్రులు ప్రధానులును । జూచుచువుండిరి చోద్యంబుగాను ।
ఆడదానినే చంపితినియనుచు । వంశాచారం తప్పకుండగను । నిలిపితీనముకొండి మీరనెను ।
అన్నదగ్గరకు తానేతెంచే । తలవంచుకు కన్నీరుతెచ్చె । ఆవుకోసంబు లేగబంధము ।
యాతెరవాయెను యన్నరొ బ్రతుకు । అమ్మని కారడవిలో విడిచి । వొంటిగవస్తివ
అన్నరోయనెను । తల్లిని యాకారడవిలో విడిచి । వొంటిగవుంచి రాలేదనుచు । అక్కడ
మునులు ఋషులు వుండిరి । మునికాంతల కప్పగించితిని । ప్రాణవల్లభుడయిన
శ్రీరాఘవుడు , సతికారడవుల చంపబంపెను । పతిఘాసిన దుఃఖములువిడిచి । మనల
జూచుకొని మరిచెను అమ్మ । అన్నా యిప్పుడు అమ్మను వొంటిగవుంచి । యిక్కడ
యుండుట యుచితముగాదు । అమ్మవొంటిగా యడవులలోపల । యెట్లుహడలుతు వున్నదో
యనెను । హయము విప్పుకు నతివేగమునా । మనయమ్మకడకు బోదామని పలికె ।
హయముశాలకూ ఏగుతెంచెను । తొల్లిటి యశ్వం గురుతుగా జూసె । నక్కడ
లేదాయెను ఆయశ్వం । అక్కడక్కడా తిరుగుతుబాలలు । యశ్వంబును వెదుకు
చుండిరి । యన్నర్లో యిక్కడ వున్నదియశ్వం । యతివేగంబున రమ్మనిపిలిచె । తోరణ
స్తంభంపై తరువెక్కె । అశ్వంవిప్పిబాలుడుదిగెను । లేడాయీపూరను లేడారాజు । రాడా
మాతో యుద్ధంబులకు । సాటిలేనివాడా యితడూ । సేవలేకతా రాడాయనిరి । చాలలేకతా
రాడాయితడూ । న్యాయంలేకారాడా యనిరీ । వాదముకైతే మేమున్నారము । రమ్మనుమా
తోయుద్ధముకు । రాజయితే యుద్దానికి రావలెగానీ । మూలనేదాగున్నాడనిరీ । వారూపతిలేని
సతిచందంబుగను । దాగియుండుటకు కారణ మేమీ । మంథరచచ్చినమరివార్తలును ।
జెప్పుమనిరీశత్రుఘ్నునితో । దినవారంబులు చేసుకొమ్మనీ । జెప్పమనిరీ వొప్పుగరాముడికి ।
ఘణఘణఘణఘణఘంటారవములు । కనకంపుగంటలు ఘల్లనిమ్రోయా । యశ్వమున్న
వొకచోటనునిలిపి । అయోధ్యంతా చూచిరివారు । ప్రాసాదంబులు పెక్కుమద్దంబులూ ।
బద్దలుకొట్టిరి బాలులుతమలూ । అందమైనమణీరత్నంబులు కొన్ని । నక్కడక్కడను

పారవైచి । కయికనగవుచేతెంచి గర్రికప్పనా । మేడలపైని ఆడిరివారు । సకలవిధంబుల
సందడిచేయుచు । కేకలువేయుచు ఆడుతువుంచే । పట్నములోపలి ప్రజలందరును ।
అతి యాశ్చర్యంబున చూచుచువుంద్రి । నగరిలోపల స్త్రీలందరును । నిర్ఘాంతపడి నిలు
చుండిరిగా । మునికాంతల బాలురవీరనుచు । మాస్లాడితె శపింతురనుచు । వీరలు
చూడలు బలవంతులంటా । పారిరెజూచుచు ఉండిరివారు । అతివేగంబున పోవలెననుచు ।
యెప్పటి తమ నిజపల్లెకు జనిరి । జానకిసుతులు అనుగోయనుచు । మునికాంతలుజెప్పిరీ
సీతమ్మకును । అమ్మలార తనకంతటిభాగ్యమా । తనయులకొవగతి గలుగునతనయా ।
వొంటిగబాలుడు వచ్చెననుచును । యెదురుగ వచ్చెను యుష్ణముకోడుకు । ఆడిబాలలు
యిద్దరువచ్చిరి । తల్లిజేరి తనయులు మ్రొక్కిరి । యెల్లఋషులు తాండవలు దీవించా ।
వచ్చిరి వనములకు పిచ్చలవిడిగను । మచ్చికకడు హెచ్చరికలనుగను । యెనుపకయ్యము
నకు యే తెంచిరిగా । మునివిద్యుఖంబులెమక్కిరివారు । యెప్పటికడకే వృక్షంబుల గట్టిరి ।
మంథరవచ్చిన మరివార్తలను । జెప్పిరిసేనలు శత్రుఘ్నుడికె । ఆవలుకులువిని హుంకారం
బున । వచ్చెనుశత్రుఘ్నుడు వాదముకు । ఆజాహ్నవీతీరమందునా । యన్నాతమ్ముడు
వొకజట్టయిరీ । పంచశరంబులు బహుశరంభంబులు । దేవదత్తములు ఘుమ్మనిమ్రోయా ।
యనుడులనుండెలు యవిశటురావా । శశిముఖులు యుద్ధంబునకు జనిరి । కోరిక యిప్పుడు
ఘోరయుద్ధము । చింతించకను చేసిరివారు । లవకుమారుని లావణ్యముచే । చేకొనినవృడా
చాపముద్రుంచె । జానకిపుత్రుడు జయవీరుండు । దిక్కులేక దివాకరు ప్రార్థించె । ఉదయ
భాస్కరా సకలగుణాకర । సహస నమస్కారంబుల బలికె । మెచ్చిప్రభాకరు డిచ్చిన
వెనుకా । యచ్చుతుని పుత్రుడు నందరినేసే । కాలాగ్ని మిడతల చందంబునా । లవరాజు
చేతను గూలిరివారు । శత్రుఘ్నుడు లవుని చేతను । త్రుళ్లైను జగములు తల్లడమందె ।
మూకమామిడి చందంబునను । గిరివలెగూలెను శత్రుఘ్నుడు । శౌర్యశాలి శత్రుఘ్నుండు ।
గూలెనని గోవింద గోవిందాయనిరి । ఆప్రాంతంబున ఆడేటిబాలులు । గోవింద గంతులు
వేసిరివారు । అప్పుడు ఫణిహార్లు తమపురికేగి । జూచితెపాయము లేదుగాని । జేసే
కయ్యము జెప్పగలేము । సూర్యవంశా రాజులవలెను । జూడగ మీవలె యున్నారు ।
మమ్ములబోలే వాడింవెవరని । మంతుచులేచెను భరతుండపుడు । పోయెద రణభూమికి
నన్నంపరే । పోయెద యింద్రాదుల తోనైనా । చొచ్చెద యమపురి నెంతదైనను । తెచ్చెద
ననుజుని తురంగములతోను । భరతుడు పంకజమూర్తిసుతులపయి । పదికోట్ల రణభేర్లను
వేయించె । దానినిగాంచి సైన్యమపుడు । గారలుబారలు టమటమ్మలను । ధవళశంకులు
తాళవజోళ్లు । వెండిరథంబు కంచుయీటెలు । వెండాయుధంబులు భమిడికత్తులు । కురుచ
ఈటెలు గొప్పకత్తులు । బాకుల్ బెత్తులు బల్లెంబులును । నాగస్వరంబులు చిరితాళములు ।

తీర్రై సవినది తెక్కించుకుయను । ఈట్లుతుపాకులు వెల్లగొడుగులు । వింజామరలు విసరగ నప్పుడు । రథమెక్కెను భరతుడు వేగంబునా । పదికోట్ల రాణువతో గదలుదురు । వానరంబులు సేనలుగూర్చుకు । వచ్చెను భరతుడు వాదంబునకు । యల్లంతటవచ్చె భరతుని జూచి । యన్నకు తమ్ముడు యిటులనిపలికె । అన్నరో అవచ్చేవారెవ్వరు । యితడెర భరతుండనగాను । యన్ననువదినను యడవులకంపి । యెన్నగ రాజ్యం బేలినవాడు । యితడే భరతుడనగాను । సతిపరమడిగి పతిని జంపించి । సుతుల నడవికంపెనుకయికా । కయికసుతుడితడేరా యనెను । నంది గ్రామములో వున్నచందము । పావాలా తొడుక్కో-కుండాను । పావాలా గుర్తుకొన్నట్టి । ప్రతాపమూర్తి యితడౌనోరి । ఆపలుకులువిని భరతుండప్పుడు । యతిప్రగ్రుడై యిట్లని పలికె । యేమిరా బాలుడా యితిహాసములు । ఎగ్గులేక వాక్యంబులెన్నేవు । యేమేమ వాక్యంబు లెన్నేవో । యద్భుతంబుగ తెలుపర యిందరివో । గర్భిణీ స్త్రీయని కటకటమనకా । వధియించ వనములకంపితిమా । సతి వరమడిగి పతిచంపించి । సుతులనడవికే పంపించామ । మాయన్నను వదినను యడవికి బంపి । ఎన్నికతో రాజ్యంబు నేలితిమా । పావాలు తొడుక్కోకుండా । పావాలు గుత్తా గొన్నామా । తల్లివరమడిగి తండ్రిజంపిన । అదేతగుననుచు రాజ్యమేలితిమా । యెగ్గులైన పనులను యేమిచేసితిమో । దేటపఱచ తెలుపర యిందరిలో । యనవిని కర్ణకఠోరం పలుకులు । విన భరతునికి కతిపేడ్కయిదోచె । పొలుపుగ విప్రుని పోటులకంటె । లేశమగు కప్పలకాటుకథలనూ । సిగ్గులేక వాక్యము లాడితివీ । సిగ్గులేక మేముచేసిన నేరము । యెగ్గులెంచకా తెలియరనీవు । నీవంటి వాడిక్కడిక్కడా । మిక్కిలి గాంభీర్యములతోను । యెక్కువ జంకారములతోను । యెక్కువైన పలుకులు పలికాడు । గూలినాడు యటుజూడమని పలికె । పడ్డచందము జూడుమని బలికె । పడ్డతమ్ముడిని పాలిటికిపోయి । మూర్ఛిల్లెను భరతుండప్పుడు. । కొంతమూర్ఛ కడుఅంతట । తెలిసిశోకించి వాపోవ దొడగె । లాగులనడికట్లు యటువిడిచి । యిందుకూలితివా తమ్ముడ । కార్యక్షత్రియా ధర్మంవిడిచి । యిందుకూలితివా తమ్ముడ । ఓరదీసిన కత్తులుయటువిడిచి । యిందుకూలితివా తమ్ముడా । అన్నా మాకోసము యజ్ఞంజేసెనా । మరపురాదు తమ్ముడాయనెను । మనతల్లికయికమ్మ మన్నింపచేసెను । మరపురాదురా తమ్ముడా యనెను । లవణాసురుని కొట్టినశౌర్యము । యెక్కడికి పోయెర తమ్ముడానీకు । యిటువంటి బాలులచే గూలుటకు । యిట్లురానెనా ఈశ్వరుడనెను । సేనలురాణువ లేకపోయిరా । నీవేకూలితివా తమ్ముడా । అనుజుడనిను వంటిగ బంపినందుకు । అనుభవించక తీరదుఅనెను । అని పరిపరివిధముల శోకింపగా । పకపకనవ్విరి బాలలుతమరు । యుద్ధరంగమున కూలినవారికి । యిటుపడె శోకింతుర యనిరి । యిందులకేమి యుపాయంబనెను । పన్నీరుతరవుల తెప్పించి । పవ

శించబెట్టెను శత్రుఘ్నుని । ఆయుధంబులు చేతబట్టుకు । వచ్చెను భరతుడు వాదంబునకు । అరవయికోట్ల యశ్వంబులను । యిప్పించెద మాఅశ్వమునిడువు । యిప్పించే వాడెవడు రావోరీ । హయము యెవరికి పాలిచ్చునురా । గాబులనీళ్ళకు పట్టించెదవా । కాకున్న మీతల్లిగనర । తల్లులాతలపా నీవెవడవురా । తగదురబాలుడ నీకనిపలికె । కడుపతివ్రతలు మీతల్లులనగ । తలపనెవ్వరీ తరమౌనోరి । సతివరములచేత పతిజచ్చేను । పతిజంపిన పతివ్రత తనయుడవు । భరతుడనగ కడుప్రతాపశాలి । చిన్నలుగొప్పలు లేవగననెను । చిన్నలు చేతులు గొప్పవారికాళ్ళు । పట్టుకోవలసిన వాడవునీవు । డీకొనిబాలుడు దిక్కులుచూచిరి । చనిభరతుడు వారలకిటులనెను । వోరీమీరు వరుసగపిన్నలు । బాలలు తొందర యెందుకురా । హయమువిడిచే మాసాకేతపురంబుకి । యేతెంచండి మాయాగముచూడ । కమ్మనినెయ్యి కందిపప్పులు । యారగింతురు బాలురరండి । ఆపలుకులువిని యాబాలలు । చిరునవ్వునవ్వుతు యిట్లనిరీ । మహారాజశ్రీ భూమండలాధిపతియో । పుండరీకాక్షుండు యజ్ఞంబుచేసె । దధిఘృత మధు సూపంబులతోను । భుజియించగలిగెను మీకనెను । పేరిననెయ్యి పెసరపప్పులు । భుజియించకలిగెను మీకనియెను । దంతపు చందుగులు తాళ్ళపుజోళ్ల । ధరియించగలిగెను మీకనియెను । ధనముపెట్టెలు తగువస్తువులు । సందడితిరుగుతు వుందురుమీరు । మీరన్నా మామనవి వింటెను । మీవాక్యములు చెల్లించితేను । అయోధ్యేలా గలుగుమీకు । అన్ని మీవయి వుండునుయనిరీ । అన్నయాలినీ అడవులకంపి । అతిభోగమున వుండిరిమీరు । జున్నులు వెన్నలు పాయసంబులు । పాలుమీగడలు భక్షింపుచును । అరమరలేని యన్ని సకలములు । యేకహంసకల వారలుమీరు । నొక్కమాట కలవారామీరు । ఆపలుకులవిని భరతుడప్పుడు । యతియుగ్రుడై యిట్లనిపనికె । యింతసేపు తడవాయెకయ్యాము । పట్టరబాలుడ బాణంబనెను । యెక్కుపెట్టి బాణంబులుతొడిగి । చక్రధరుడీ తనయులపై వేసె । తొడిగిన బాణము విడువనుమళ్ళి । దలచుకొండి మీయిష్టదైవంబులను । దైవాలను దలచపనియేమి । దైవాలకు పుత్రులంమేము । సమతుల్యులమై వుండగను । దైవము లడ్డం వస్తురాయోరీ । వోహోహో వనదేవతలార । వొప్పుగనిలువవి బలిమాయెదుట । మట్టియుంటలు బాణంబులాయెను । మరిమరిబాలులు తమరేవేసే । ముందర సేనలు అడ్డంబుతోను । అంతట కుశుడప్పుడువేసే । గుప్పించిన ముందర భరతుడువెయ్యగను । అందరితా లవుడప్పుడు వేసే । గుప్పించిన భరతుడు మూర్ఛిల్లె । మూకమామిడి చందంబునను । మూర్ఛిల్లెను కడుచమటలుబట్టి । బాహుపరాక్రమ భరతుడు గూలెనని , గోవిందా గోవిందా యనిరి । భరతుడు పడగా పకపకనవ్వుతూ । అన్నకుతమ్ముడు యిట్లని పలికె । యిక యిరువురె యున్నారయోధ్యలో । రామలక్ష్మణులు వారలుయనిరి । ఆకట ప్రాకటములను జేయుచును । రఘుకుల శరముల రంజిలగొట్రీ । యిట్టివిధంబున పెక్కు

సేనల । సృక్కణచెను కుశుడతి సంభ్రమున । యున్న సేనయు మూకలుపోయి । విన్న వించిరి రాజుకీతాము । యేమని జెప్పుదుమయ్యా వారు । బాలలంటే బాలలుగారయ్య । పదునాలుగు భువనములలోను । బాలలవంటి శూరులులేరు । యక్షకిన్నర గంధర్వులకైన । సిద్ధసాధ్య కింపురుషులకయినా । యింద్రచంద్ర మహేంద్రులయిన । యిట్టి పరాక్రము చూడగలేము । మాయాబలముతో మంత్రబలముతో । మందులుకలవో తెలియదు మనకు । నరులుకారు వానరులుకారు । సురులుకారు యసురులుగారు । చూచితెచ్చిన్న బాలలుగాని । చేసేకయ్యం చెప్పగలేము । అతిసాహసులు బాలులిరువురు । కయ్యంచేసి భరతుని కూల వేసిరి । వినిమూర్ఛిల్లి శ్రీరాఘవులు । కొంతసేపటికి తెలిసిట్లనెను । శరములశంకర మహిమోగాని । తరచుగదానవ మాయయోగాని । భరతశత్రుఘ్నుల కూల్చినవారు । పరాక్రమ శాలులు వారనిబలికె । సూర్యవంశ రాజులవలెను । జూడగ మీవలెను యున్నారూ । మమ్ములబోలిన వారింకెవరో । వెళ్లరసౌమిత్రి వాదముకి । ఆపలుకులువిని శ్రీలక్ష్మణుండు । వారికిమ్రొక్కి తానిట్లుబలికె । పిచ్చికపిల్లపై బ్రహ్మాస్త్రములా । పసిబాలలతో కయ్యంబేలా । యెరుగనిబాలలు తెలియనిశౌర్యము । యెందుకురాఘవ మనకనిబలికె । పిచ్చికలుపైచంద్రాయుధము । శౌర్యము నోపగ యేలనిమనకు । యాపలుకులువిని శ్రీరాఘవులు । యతివుగ్రంబున యిట్లనిబలికె । తాబోయి సంహరించెదను । యయోధ్యలో యుండర నీవనెను । బాలుల జంపుట బ్రహ్మయజ్ఞమా । వొంటిగ నేనే సంహరింతును । వేలురాణువా యెందుకు యనుచు । వొంటిగాను వెడలెను సౌమిత్రి । యారు కోట్లరాణువజతకూర్చి । తయినాతిగ బంపించెనువారిని । ముందర సౌమిత్రివెనుక సేవకులు । ఋషిపల్లెకు చనుదెంచిరివారు । యల్లంతట సౌమిత్రినిజూచి । యన్నకు తమ్ముడు యిట్లనిబలికె । యన్నరో ఆవచ్చే వారెవరు । యతడేరా సౌమిత్రనగాను । యన్నకు తప్పని తమ్ముడుయితడు । సత్యవాక్యములు దప్పనివాడు । యితడురాసౌమిత్రనగాను । అమ్మనునాడు యడవిలోవిడిచె । మనలనుగాచిన మన్మథుడితడా । శరణు జొత్తమాశ్రీలక్ష్మన్నకు । కయ్యముజేతమ యన్నరోయనెను । శరణు లక్ష్మణచెంతకుజేరి । యశ్వంబునువూరికె విడచెదమా । యటుమీదట కయ్యముజేతముగాని । వూరికెయశ్వము విడువగవలదు । శ్రీలక్ష్మన్నకు చేరిమ్రొక్కెదమా । వుచితముగ వూరుకోవలదు । నాలుగు పదికట్లు యటువిడిచి । వారతీసిన కత్తులటువుంచి । సౌమిత్రినిచేర వచ్చిరివారు । భక్తితో ముమ్మారు ప్రదక్షిణంచేసి । పాదంబులపయి వారిగేవారు । యడుగులపయి యన్నతమ్ముల నెత్తి । దీర్ఘాయువుగమ్మని దీవించి । కూరిమితో గూర్చుండబెట్టుకు । మాడపట్టు యాఘ్రాణింమకొని । మరికన్నుల జలములు తెచ్చి । సౌమిత్రి కన్నుజలముతోడ । సౌమిత్రికి పాటఘములుదడిసె । వరుసతో మమ్ములచూడవచ్చితిరా । వదినెను కొంపోవ స్తిరామీదు ।

యేమిపనులకు యేతెంచితిరో । యెరిగించండి మాకనిపలికె । అపలుకులువిని శ్రీలక్ష్మణుడు
యతిదుఃఖంబున యిట్లనిపలికె । మమ్ముగన్న మాతండ్రులార । వనములలోన దాగి
యున్నార । అయోధ్యరాజ్యం మేమేలగను । అరణ్యంబుల వుంటిరమీరు । ఆభోగములు
మేమనుభవించితె । యతికష్టంబులు బడితిరిమీరు । మమ్ముగన్నా మాతండ్రులార ।
మిమ్ముచూడ మాకుకన్నులులేవా । అయోధ్యరాజ్యం మీరేలగను । మిముజూడకన్నులు
లేవయ్యమాకు । మిమ్ము యడవులా పాలుచేసినా । పాపాత్ముండ నేనేసుమ్మి । యాకులు
యలములు నమలుతుసీతా । యతికష్టమున మిమ్ములపెంచె । పండ్లుఫలంబులు భక్షింపుచును
ఈరీతివున్నారమీరు । వలదువలదు శ్రీరాముతో వాదము । గెలువరేసు సుమ్మి బాలులుమీరు ।
అయిదేళ్ళనాడు యతడయినా । కౌశికు యాగము కాచెను అతడు । నొకబాణముతో
వాలినివేసె । సుగ్రీవునిగాచిన సుగుణుండు । యాతనితో పోరగయెవ్వరితరము । రాక్షసాంత
కుడు రాముడనెను । రణరంగంబున నిలువగలేరు । యెందుకు హయము విడువం
డనెను । వెరచియశ్వం విడుచుటకంటె । వెరవకప్రాణము విడుచుటమేలు । పస్తేహరిచే
చావగవలెను । వుంటేయయోధ్య నేలగవలెను । పోతేహరిచేతిలోనే బోయెదము । స్వర్గ
లోకంబులు మాకుసుగలవు । యుంటే యయోధ్య పుచ్చుకొందుము । పూరికె యశ్వము
విడువము యనిరి । అచ్యుతునకు మేము పుత్రులమైతె । అయోధ్యరాజ్యము మేమేలు
దుము । యనితనయులుబలికిన బలుకులనువిని । లక్ష్మణుడు పీనులమూసె । యీవిదురు
రామమూర్తికి పుత్రులు । ఆసత్యావతి దనయులుమీరు । అవుదురౌదురని శరణటువుంచి ।
దీవించివారికి శరములుయిచ్చె । అయోధ్యరాజ్యం మీరేలుదురు । సందేహములు లేవని
పలికె । అందర్నికూలగ వేసినవెనుక । మమ్ములగూడ వెయ్యండనెను । మిమ్ములగూల
వేసిన వెనుకా । అశ్వంగట్టుకు పోరగనేలా । మిమ్ముగూలవేసిన వెనుకా । రాములతో
రణకయ్యమేలా । అయోధ్యేలా రాజ్యంబేలా । యెందుకు మాకిక యివి యన్నియును ।
సుతులచేతిలో స్వర్గముకలదని । జెప్పినమాటలు శాస్త్రంగలవు । అన్నవింటె మాకవ
కీర్తౌను । పూరిబాణంబున వెయ్యండనెను । అల్లంతట హరిసేనలుచూచి । అదురుతుబెదురు
తుయిట్లని బలికె । శ్రీరాములు సేనలువచ్చారు । హరితోసందేహమ్ములు వన్నుదురు ।
అన్నతో నేరమ్ములు చెప్పుదురు । అవతలి కేగండని తాబలికె । తొడపయివున్నా బాలల్ని
దీవించి । చక్కనిచెక్కిళ్ల ముద్దుల్ బెట్టి । సరగునబాలల నావలికంపి । సేనలకెదురుగ
వచ్చెనుతాను । అంతటసేనలు వేగమేపోయి । యీలాగును నడికట్లు బిగియించి । వరదీసిన
కత్తులుచేబట్టి । యెదురుకయ్యముకు యేతెంచిరిగా । బాలలుబాణంబులు బట్టగను । సంతో
షించెను సౌమిత్రిపుడు । మనసమ్మతమున మనరాజ్యమ్మున । యిటువంటి బాలలచూడ
గలిగె । స్వర్గమునకు మమ్ములబంపి । తద్దయరాజ్యం యేలగగలరు । వీరశేఖరుని తన

యులువీరు । వీరులుశూరులు అతిసాహసులు । పదిలముగానే బలములనడచి । పట్టభద్రుని వంచనచేస్తు । రాముతనయులు రాజ్యమేలగా । వైభోగములు చూడగలేదు । శ్రీరాములకు పట్టముగట్టి । చూడగవలెననె దశరధరాజు । కోరికలు యెంతచెల్లెనో । తమకోరికలు అంతేచెల్లు । బాలురకయ్యముకన్నులజూచి । పరిపరివిధంబుల సంతోషించె । వుత్తరదిశ ప్రాంతమునను । వుత్తరముఖమై దేవరవారు । వుత్తరప్రాంతమ్మున వెయ్యగను । దక్షిణ ముఖమై నిలచెనుతాను । దక్షిణప్రాంతంబున వెయ్యగ । తూరుపుముఖమై నిలిచెనుతాను । తూరుపుప్రాంతమున వెయ్యగను । పడమట ముఖమై నిలిచెనుతాను । బాలురు బాణము లెత్తివెయ్యగా । వూరకచూచుచు తానిలుచుండె । తనచేబాణముపట్టగ లేదు । తనయుల మీదను వెయ్యగలేదు । తగిలేటిపోటుల కోర్వగలేదు । తప్పించుటకు అలసిపోలేదు, అటుయిటుతిరుగుతు సందడిచేయుచు । ఇదిగోబాణము వేసెదననుచు । నరమరప్రాంతమ్ముగ వెయ్యగను । గూలెను సౌమిత్రి లవునిచేత । లక్ష్మణుడుగూలిన గూలెనువిల్లు । గోవిందుని తమ్ముడుగూలెనని । గోవిందా గోవిందాయనిరి । అంగదహనుమంత సుగ్రీవులును । పడతులుకదలగ పవిళించిరిగా । ఆసౌమిత్రిగూలిన వెనుకా । చక్కగతిరిగి సేనలుచూపు । అక్కడహనుమంతుని పొడగాంచి । అన్నకుదమ్ముడిట్లనిపలికె । వనచరములంటె అమ్మకు ప్రేమా । కట్టుకుపోదమ అన్నరో యనెను । అన్నాదమ్ములు యిరువురుచూచి । వీపుల మూపుల పెట్టుకుచనిరి । అల్లంతట తమతల్లినిజూచి । అప్పుడుతనయులు యిట్లనిబలికె । అయోధ్య దశరధ రాఘవులు । అశ్వమేధయాగం చేశారు । యా యశ్వమును బట్టుకు మేము । కడుయిడుములు పెట్టిస్తిమేయమ్మ । భరతశత్రుఘ్నుల సేనలతోను । సౌమిత్రిని గూలవేశామనిరి । ఆ పలుకులువిని జానకిదేవి । మూర్ఛపోయెను అప్పుడుతాను । మూర్ఛ తెలిపిరిబాలలప్పుడు । ముందరనిలిపి యిట్లనిబలికె । బాలలంటెమీరు బాలలుగారు । పిన తల్లికి శోకము దెచ్చారు । బాలులార మిమ్మేమన వచ్చును । వూర్మిళతోటేమని జెప్పు దును । యనేక యిడుమలబడి లక్ష్మణుడు । యడవులలో మమ్ముల రక్షించె । యటువంటి లక్ష్మణునేలవేస్తిరి । అజ్ఞానులుమీవలె యెవ్వరు కలరు । యెంతసుజ్ఞానుడుసౌమిత్రంటె । మీరుగర్భమున కలిగియుండగా । చంపకవిడిచిన చతురుండతడు । మనపయిప్రేమను మరికలవాడు । మనవిజెప్పి దోడుకరారాద । సుతులార మిమ్మేమనందును । సూర్యారాధన జేసెదనేను । పట్టెడు పసుపుబట్టుకొని । గ్రక్కునగంగాస్నానంజేసి । దశరధపుత్రుకె దుర్దో షములు । రాముతనయులకేదుర్దోషము । లేకుండ చల్లగవుంటె । ఆరుపుట్ల ఆవునెయ్యినీ । అఖండజ్యోతైనాపెట్టేను । జపమాచరించెను జానకితాను । యప్పుడు ఫణిహారుపురికేగి । హుంకారంబునయిట్లనిపలికె । ఏమనిజెప్పుదు మయ్యామీకు । జెప్పవలవికాదుమాకనిరి । చలబట్టు రణకయ్యము చేసి । బాలలు సౌమిత్రిని గూలవేసిరి । యా పలుకులువిని

శ్రీరాఘవులు । అతియాశ్చర్యంబున యద్భుతపడెను । సౌమిత్రేమి గూలుటేమి । సౌమిత్రయితే గూలినవెనుక । యుగములు జగములు నొక్కటికావా । సౌమిత్రేమి కూలడమేమి । సౌమిత్రయితే గూలినవెనుక । సూర్యచంద్రులు యెదురుగానడచు । ఏడుసముద్రములు ఏకముగావా । ఎక్కడిమాటలు అనితాపలికె । అంతట ఋష్యశృంగుడువచ్చి । చింతబాపి శ్రీరాములకిటులనె । మనముండగ వారికి మరణములెక్కడ । వరుసగనివి మూర్ఛలు కాబోలు । వొంటిగ సహించగ లేకామిస్సు । రణసహాయం రమ్మన్నారు । అంతటిమాటే నిజమనిపలికె । బోయెదరణభూమికి నన్నంపరే । పోయెద యింద్రాదులకోనయిన । జొచ్చెద యమపురి యెంతదయినాను । తెచ్చెద యసుజుల తురగముతోను । పోవోయి యంగదుడ నీవు । నీవుబోయి స్వర్గలోకమునకు । గరుత్మంతుని యతిశీఘ్రముగ । అలంకరించి దోడి తెమ్మనెను । ఆపలుకులువిని యంగదుడప్పుడు । స్వర్గలోకము తానేతెంచి । హరియాజ్ఞాయెను అని తాపలికె । వడిగారెక్కలు విసరుకొనుచును । వచ్చెనుగరుడుడు వేగముగాను । మూపురంబునకు ముత్యాలుజుట్టిరి । హంసపైన అంబారులుగట్టిరి । పచ్చని రెక్కకు పట్టుగట్టిరి । మెచ్చగచప్పుడు రెక్కలూను । కాళ్ళకు కనకపు గొలుసులువేసిరి । నడుమున నవరత్నములు మెరయ । ముక్కుకు ముత్యంబులు స్థాపించి । మూడుకోట్ల దేవతలే తెంచిరి । అందమయిన హవుదావేయించి । కూర్చుండిరి కిన్నెరులందరును । గరుడఖేచర కిన్నెరవానరులు । కింపురుషాదులు నారదమునులు । రంభపూర్వసులు నాట్యమాడగా । మేనకాదులు మేళములుబాయ । నారదుడు వీణమీటగను । తుంబురులూగానము బాయగను । కిన్నరుల్ పాటలుపాడగను । గంధర్వులూ క్రమము తెలుపగను । కిలకిలకిలకిల చిలుకలుపలుక । హంసలు ధగధగ నడకసేయగా । మయూరంబులూ మాటలాడగా । మరాళంబులు మదుధ్వనిబాయ । యంజలిజేయుట ఆటలాడుచు । ఘల్లుఘల్లుమని నృత్యం చేస్తు । యందరుతిన్నగ సవరించి । యలంకరించిరి ఆవాహనము । అయోధ్యకు తోడుక వచ్చిరి । దేవర యిదిగో తెస్తిమియనిరి । యాపలుకులవిని శ్రీరాఘవులూ । హనుమంతుని పిలిపించి వేగమునా । యంతఃపురమునకు వెళ్ళియపుడు । యచ్యుతులు పైనముయని జెప్పా । యమ్మలకు యెరిగించివేగమే । శాంతతోటి జెప్పుముయని బలికే । యతి వేగంబున హనుమంతుడు । యంతఃపురంబుల లోపలకెళ్ళి । కౌసల్యా పాదములకు మ్రొక్కి । కమలనాభులు పదముల బడెను । ఆపలుకులవిని కౌసల్యప్పుడు । రాముడేమి పైనంబేమి । యజ్ఞవేదికా యగ్నిహోత్రంబులు । విడిచి యెక్కడికి వెళ్లెదమనెను । మునిబాలురతో యుద్ధంబులకు । ముందుగశత్రుఘ్నుని పంపించాను । ఆవెనుకను భరతుని నంపెను । యావెనుక లక్ష్మణుడేగె । చేసినయుద్ధం జెప్పగలేము । భరతశత్రుఘ్నులు పడియున్నారు । లక్ష్మణుండు రామునిరమ్మనెను । యశ్వంలేని యాగమెట్టిదీ । యెందుకు

రాముడు వెళ్ళగవలసె । రణభూములకు రాముడెందుకు । రమ్మనిజెప్పుమి రామునియిటకు ఆపలుకులవిని హనుమంతుండు । మమ్మౌతల్లులు రమ్మనిజెప్ప । పయినున్న సాలువదీసికొని । నడుముకుజుట్టి నారాయణుడు । పచ్చలుజెక్కిన పావాల్ దొడగి । బంగారుబెత్తం చేతబట్టుకు । యచ్యుతు లంతఃపురముకొచ్చి । కౌసల్యకు వైకకు మ్రొక్కిరి । సుమిత్రకు మ్రొక్కిరి సూర్యనేత్రులు । యమ్మలార మమ్మతివేగంబున । సెలవిచ్చి పంపుమనిబలికె । వద్దువద్దు ఆయుద్ధభూమికి । వెళ్ళవద్దు రాఘవయనెను । యట్లాపలుకుట యపజయమమ్మ । సంతోషింపుచు బంపరెతల్లి । యపజయంబులూ గాకయిప్పుడు । జయమయియుండెనా రాఘవానీకు । యిరువురితమ్ముల కయ్యమునకు । కప్పగించితిమి అంతేచాలు । బ్రతికియుంటెను బహునాళ్ళకు । యరయగ సుఖములు పొందగవచ్చు । సౌమిత్రి సేనలతోను శీఘ్రముగాను । రమ్మనిబంపు హాయంవద్దు । అయోధ్యలోయుండుమి నీవుయనెను । యెంతమాట నీవంటివి తల్లి । యేమనవచ్చును యమ్మరోనిన్ను । తానడవిపాలుగా తమ్ముని బంపి । యయోధ్య నాకెందుకనెను । శాంతకు మ్రొక్కిరి శ్రీరాఘవులూ । సెలవియ్యవే అక్కరోవేగ । యడుగులపయినున్న తమ్మునియెత్తి । దీర్ఘాయువుగమ్మని దీవించె । ఆదిలక్ష్మి సీతనయులతోను । బదిలము రారానాతండ్రి । యనుజులు సేనలూ తురగముతోను । అయోధ్యకు రారా నాతండ్రి । సీతతోటి సింహాసనమెక్కి । రాజ్యం బేలుమి రాఘవయనెను । ఆపలుకులువిని శ్రీరాఘవుడు । నిర్ఘాంతంబున తానిలుచుండె । తసలోనెతల వంచుకుతాను । కొంతసేపు చింతించెనురాము । ఆలోచింపుతు. శ్రీరాఘవులూ । అపుడుశాంతకు యిటులనిపలికె । యెక్కడజానకి యెక్కడి తనయులే । యెక్కడమాటలే యక్కరోయనెను । సత్యవాక్యములు తనవేయౌను । తనయులనెత్తుకు వస్తువుయనెను । అసత్యాదీవెనలుపొందెను । అంజలిమ్రొక్కెను సుందరధుడు । శ్రీరాములూ రథముయెక్కగను । జేజేయని జగములు పొగడే । శ్రీరాముల రథమూ నడవగను । జయపత్రికలూ యిచ్చినవారు । జయజయమని దేవతలంత । జయభేరివేయించిరియపుడు । సురదుందుభులూ ఘుమ్మనిమ్రోయా । జేయనుచు వానరులు నడువగను । దడదడమని రీలుమ్రోయగా । వడివడిపువ్వుల వర్షంగురిసె । శుభశకునంబులు చూడగనప్పుడు । బాగాయెనని బలుకుతురామా । శ్రీ రామరాములని బట్టెబూరలు । సీతకుపతియని వేయించెభేరి । ఆరామారాములని బట్టె బూరలు । దశావతారుడని వేయించెభేరి । జనకుని అల్లుడని బట్టెబూరలూ । శత్రుసంహారులని వేయించెభేరి । కౌసల్యతనయులని బట్టెబూరలు । కంససంహారులని వేయించెభేరి । కాకుస్థతిలకులని బట్టెబూరెలు । సుమిత్రతనయులని వేయించెభేరి । సూర్యవంశపురాజులని బట్టెబూరలు । శాంతకు తమ్ములని వేయించెభేరి । సేనరక్షకులని బట్టెబూరలు । లంకసాధకులని వేయించెభేరి । వీరాధివీరు

లని బిష్టైబారలు । లక్ష్మణాగ్రజుడని వేయించెభేరి । అసురసంహారులని బిష్టైబారలు ।
సామంతుల సుమవని వేయించెభేరి । అసురసంహారులని బిష్టైబారలు । భేరీనాదం వారు
కొలవగా । బంట్లుబిరారిబిరివారులుచాయా । 'విచ్చుకత్తులు యీట్లుతుపాకులు । బాకుసో
కుల్ బల్లెములను । తళతళమెరసెటి దండపుకత్తులు । ధగధగమెరసెడి పావపుకోష్టు ।
యింద్రులుచంద్రులు యిలకపులంతా । వగువాహనములు దగ్గరనడువా । ముందరమూడు
కోట్ల రాణువకదలగా । వెనకాల వెయ్యికోట్ల రాణువకదలా । అసురసంహారుడు అంబు
జనాభుడు । కళాపూర్ణమై వెడలెను యపుడు । కన్నులనిండు చూచెడివారు । కన్నులజల
ముల తెచ్చెటివారు । మళ్ళీ అయోధ్య చూతము అనుచు , తిరిగితిరిగి చూచిరిసేనలును ।
వచ్చిరివనముకు వేగముగాను । రథములుగజములు తురగంబులతో । యుద్ధంవేదికా
కన్నులజూచి । చింతించిరి శ్రీరాఘవులపుడు । బడియున్న తమ్ములనుచూచి । మూర్ఛ
అయిరి శ్రీరాఘవుడా । కొంతతడవుకు మూర్ఛ తెలుసుక । గోవిందుడుతా హాతలదొతంగె ।
అంబారిఅటుదిగి వేగమునా । బండమీద కూర్చుండెనురాము । కప్పినశాలువ ముసుగెట్టు
కొని । వోపరియాచుము శోకించెనురాము । అడవులలో పదునాల్గేండ్లు । ఆహారము నిద్ర
లేకుండా । పతికి తనకు సేవచేయుచు । తననతి సెటవాసి నట్టివాడు । యిటువంటి
సహోదరుడుకలడా । అతివకుతాను అంగరక్షగా । అనేక విధములు కాచినవాడు । యిటు
వంటిసహోదరుడుకలడ । పచ్చఫలములు తానారగించక । పట్టుకొచ్చి తమకిచ్చినవాడు ।
యిటువంటి సహోదరుడుకలడా । జానకినెడబాసి నల్లయితేఘాలా । అతిదుఃఖమ్ములు
పొందుతువుంటె । ధయిర్యస్థయిర్యములు చెప్పుతూను । తనతోటిశోడుకూడుండే । యిటు
వంటి సహోదరుడుకలడా । పద్మగంధిని యగ్నిలో తొక్కిస్తే । వలదన్ని యెన్నివిధముల
వాదించె । యింద్రజిత్తుని యిలవయిగూర్చి । రావణశక్తికివోర్చినవాడు । యిటువంటి
సోదరుడుకలడా । భూసుతతోముకు పుష్పకమెక్కి । చనుదెస్తిమి కదువేడుకగాను । తన
వెనుకను ఛత్రంబట్టుకుని । శత్రుఘ్నుడు కూడరాగాను । పట్నము గట్టినిద్రపోయెను ।
యిటువంటి సహోదరుడు కలడా । వలదు బాలలతో వాదముయనుచు । వాదించితివిర
తమ్ముడనీవు । బలవంతముచే పంపినందుకు । వాగాయెనురా తమ్ముడాబ్రతుకు । యిటువంటి
తమ్ములను విడిచి । యెట్లుగ నయోధ్య నేలుదునేను । యెందుకుమాకు రాజ్యంయనెను ।
సౌమిత్రిగూడా కూలినవెనుక । యశ్వంపట్టుకు పోరగనేలా । బాలురతోరణ కయ్యములేలా
లక్ష్మణుడు గూలినవెనుక । యయోధ్యేలా రాజ్యందేలా । యజ్ఞములేలా యాగము
లేలా । యెందుకుమాలిన యివియన్నియును । పోవోయియంగదుడా నీవుపోయి । సాధాం
తంబులను బాలుల హతమార్చయినాను । హయమును దోడుకరమ్మనెను । యాపలుకుల
వినిని యంగదుడప్పుడు । యంతట బుషిపల్లెకు యేతెంచె । యెవడురయశ్వం బట్టినవాడు ।

యెంతవాడుర యశ్వంబట్టి । యశ్వంబట్టక కులదస్తున్నదా । మహరాజశ్వం విడువరయనెను । యెవడురయశ్వం విడిచెటివాడు । యెంతవాడుర హయమునువిడువా । హయమునువిడువా నీకులదస్తున్నదా । జెప్పుకోర నీరాజుతోపోయి । మర్కటచేష్టలు మానరనీవు । మారుబలుకక పోరాయనిరి । మాటాడక నేమళ్ళగాదురా । మాయశ్వంవిడువర యనెను । మీయశ్వంబును విడువమంటివి । మరిమరినీ పేరెవరోజెప్పర । నాపేరే యంగదుడనిపలికె । యంగదుడంటె నీవేనటర । యంగములేని వాడవునీవు । యంగములేని వాడంగదుడంచు । వింటిమిచాలా వివరికమీదా । వినడమేవాని జూడగలేదు । జూడకలిగెనా నేటికిన్ని । హయముబట్టిన పేళయెట్టిదో । యన్నరోపీని జూచితిమనెను । తండ్రినిజంపిన తామసమెరుగక । దాసుడవయికొలుచుచున్నావ । గర్భిణిస్త్రీయని కటకటమనకా । వధియించవనముల కంపించి । యంగదుడానిను అంపకముచేసి । అయోధ్యయేలుతున్నాడ రాజా । బాలుర యింకసరసమునీతో । యింతేచాలూ యావలబోర । నాపలుకులువిని యంగదుడప్పుడు । హరికిమ్రొక్కి విన్నవించెను । తానువొప్పుగవిని తాశ్రీరాఘవులూ । యతి యాశ్చర్యంబున యద్భుతపడెను । పోవోయిసుగ్రీవానీవు । నీవుబోయి సౌధాంతంబులను । బాలలను హతమార్చయినాను । మనయశ్వమును దోడుకరమ్మి । ఆ పలుకులువిని సుగ్రీవుండు । ఋషిపల్లెకు చనుదెంచెతాను । అల్లంతట హరితనయులజూచి । అశ్వంవిడవండని తాబలికె । గాలికితరువులు కదలినట్లుగ । దెల్పవస్తివి నీవెవడవుర । ఇంద్రతనయుడనే సుగ్రీవుడను । పవనతనూభవుడు బంటురనీకు । సుగ్రీవుడంటే నీవేనటర । కిష్కింధపురి రాజవనీవు । అయోధ్యనేలుతున్నాడారాజు । యారాజునకు యీబంట్లకుకాక । చెల్లిందితర్ల కెవ్వరికి చెల్లదు । మీరాజ్యానకు జెల్లెనుగాని । మారాజ్యాలకు మరిచెల్లదుర । గ్గమాలి యేమనివచ్చితివి । లజ్జమాలి ఆవలికిపోర । ఆపలుకులూవిని సుగ్రీవుండు । హరికి మ్రొక్కివిన్నవించెను । మమ్మునుగాక మిమ్ములయెంతో । యెగ్గులైన వాక్యములాడెదరు । యేమేమి వాక్యము లన్నరో । తేటబఱచి తెలుపుమి యిదివరలో । యాలినిజంపి యనుజులగూడి । రాజ్యంబేలుచున్నాడారాజు । కిష్కిందేలుతు వుంటివనీవు । నీరాజుకునీకు చెల్లినది । యితర్లకెవరికి చెల్లదయనిరీ । యాపలుకులువిని శ్రీరాఘవులు । అతి యాశ్చర్యమున అద్భుతపడెను । పోవోయి విభీషణనీవు । పోయి సౌధాంతంబులను । బాలురను హతమార్చయినాను । అశ్వముసు దోడితెమ్మనెను । ఆపలుకులువిని విభీషణుడప్పుడు । హరికి మ్రొక్కుతునిట్లనిబలికె । యేమిపనులుకు యానతిచ్చితిరీ । హరికార్యంబులు జేతునుగాని । జెప్పిననిదినే చేయగాను । బాలలకయి బారుగచనుదెంచ । విప్రబాలలకు వెరచెదవేమి । నాటివారుగనుక వెరచెదవా । సూర్యచంద్రరాజులు యున్నంతకాలము । మరణంబు లేకుండగనీకు । సెలవులేక చలనంబులేదని । దీర్ఘాయువుగ దీవించెదవెళ్ళు ।

విధిలేకా విభీషణుడప్పుడు । ఋషిపల్లెకుచను డెంచెనుతాను । యెవడురయశ్వం పట్టినవాడు ।
యెంతటివాడురా యశ్వంబట్టి । యశ్వంబట్టి నీకులడస్తున్నడా । విడువరయశ్వం వేగమేయ
నెను । యెవడుర అశ్వంవిడచేవాడు । యెంతవాడుర అశ్వంవిడువ కులడస్తున్నడా । జెప్పు
కోర నీదిక్కెక్కడగలదో । ప్రొద్దుకలప్పుడు బోవలెమాకు । యశ్వంవిడుచుట లేదెప్పు
డును । వోరీనీపేరెవరోజెప్పర । నాపేరేవిభీషణుడనెను । విభీషణుడంటె నీవేనటరా ।
తెలుసుర నీశౌర్యములన్ని । లంకగుట్టు రాముకెరిగించి । ఆయువుజెప్పి యన్ననుజంపి ।
లంకరాజ్యమున కధికారయితివి । తెలుసురనీశౌర్యములన్ని । జెప్పగనేల నక్కరలేదు ।
లంకపట్నము యేలినవాడవు । రావణుతమ్ముడనీవేనటరా । రామునిచేత రావణునిజంపి ।
లంకయేలుతు వుంటివనీవు । తమ్మునిచే యాలినిజంపించి । అయోధ్యేలా తున్నదరాజు ।
ఆరాజుకు ఈఐంట్లకు చెల్లింది । యితరులకెవ్వరికి చెల్లదురా । మీరాజ్యాలకు చెల్లనుగాని ,
మారాజ్యాలకుమరిచెల్లదుర । అంతేచాలు యావాలికిపోరా । తిన్నగపోరా తన్నులబడకా ।
అనిబాలలు యాడినమాటలకు । విభీషణుడుంబట్లనిపలికె । యాదిమూర్తిగనుక చెల్లును
గాని । అందరికినటులేచెల్లునా । ఆదివిష్ణు అవతారమూర్తి । యనంత పద్మనాభుడు
యతడు । దశావతారుడు స్వామిభూపాలుడు । దశరథరాజ కుమారుడురాముడు । అతనికి
సాటెవ్వరు ఈలోకమునా । పేరువిన్న బ్రహ్మాండము వణకు । ఆదివిష్ణు యవతారమూర్త
యితే । ఆదిలక్ష్మియెందులకు వుండదనిరీ । వారిజాక్ష వక్షస్థలమందు । నావరలక్ష్మివున్న
దనిపలికె । లక్ష్మినిగనుకా నీవు చూపకుందువా । నీదేబిరుదుగాదనిరపుడు । నాడులంక
పట్నము గట్టుటకైన । రావణుతోడ కయ్యముజేసే । యాయువుజెప్పి అన్ననుజంపి । యతి
క్లేశంబులు బడితివినీవు । నేడయోధ్యపట్టము గట్టించెదను । జూపించుర శ్రీలక్ష్మినియనిరి ।
లక్ష్మినిగనుక నీవుచూపకుంటివా । నీవిభీషణుగాదనిరపుడు । పట్టముగనుక గట్టకుంటె
మాదేబిరుదుగాదనిరపుడు । యేదిరఘూలోకమాతేదిర । యేదిరఘూపుత్రిక సీతేదిరా । మమ్ము
లగన్నట్టిమాయమ్మ యేదిర । తారకికమల మందున తరుణేదిర । గొప్పకన్నుల పద్మ
నేత్రి యేదిర । సిరిముఖములగల సీతయేదిరా । యనగవిని కర్ణకఠోరపలుకులూ । విని
వీనులకు విల్లుయిదోచె । రథముల్ గజములు తురగంబులను । మావటీలమూకలదోడుకొని
పచ్చబెత్తం గిరగిరత్రిప్పి । పారజూచెను బాలలపయిని । రాక్షసమాయలు తెలియవు
మనకు । రణరంగంబున నిలువగవలదు । వొత్తిగిలిపోయేటిబాలలు । తమరు యంతలో
విభీషణుడేతెంచి । హరికిమ్రొక్కి విన్నవించెనుతాను । యాపలుకులనువిని రాఘవుడు ।
అతియాశ్చర్యమునయిట్లనిబలికే । పొలుపగువిప్రులపోటులకంటె । ఘనమగు కప్పలకాచే
మేలూ । విప్రబాలలకు వెరచివస్తివి । విభీషణా నీశౌర్యముయేది । బాలలంటెను బాలలు
కారు । హరబ్రహ్మాదుల మించినవారు । సురలోకములాను సూర్యచంద్రులతో । బాలరూ

వమునుదాల్చిరీవారు । అందర సేనలబంపితిగాని । అందరి తమ్ములబంపితిగాని । యశ్వము తెచ్చినవారెలేరు । యెవరుధైర్యం చెయ్యగలేరు । హనుమంతుని అంపుదమంటె । అనుజులయిన తనకెవరులేరు । హనుమంతుని పిలిచితినయినా । చేకొనికార్యం చేసును గాని । క్షణమాత్రమైనా వుండగలేరు । శరములు శంకర మహిమోగానీ । తరచుగదానవ మాయయోగాని । యెట్టిబాలలో తెలియగరాదు । చెప్పగవింటే శక్యముగాదు । వీరులు శూరులు శౌర్యవంతులు । గెల్వలేకపోతిరీమీరంతా । యికనెందరినంపుదు యిటుమీదా । సుమంత్రుడాబోయి రమ్మనెను । ఆపలుకులవిని సుమంత్రుడు । ఋషిపల్లెకుజనుదెంచెను తాను । అల్లంతట సుమంత్రునిజూచి । యన్నకుతమ్ముడు యిట్లనిబలికే । అన్నరో యా వచ్చేవాడెవరు । యెవరోతెలియగ రాదనిబలికే । ఆలోచించేటి సమయమందున । గ్రక్కునబాలల కడకేతెంచి । విడువువిడువు విడవండి అశ్వము । రామునితో రణకయ్యంబేలా । ఆమేటితోటి సాటెవరు । అజరుద్రాదులు గెల్వగలేరు । భీమపరాక్రమ రాముభార్గవ । రాముని గెలిచిన రణవిజయుండు । అశ్వము విడువమనుచు వచ్చితివి । నీవెవ్వడవుర సుమంతుతా బలికే । శ్రీరాములకు రథసారథిని । సుమంతుడు పేరనిబలికే । రథసారథివయి రామునిగెల్వ । శౌర్యంచూప వస్తివినీవు । రాక్షసాంతకా రామచంద్రుడు । రాయభారము బంపెననిన్ను । ఆపలుకులువిని బాలలు పలికెను । శౌర్యము ధైర్యము చూచెదర । సీతను అడవుల కంపిననాడు । రథమునుదోలిన వాడవునీవు । పాపకర్ముడ యమకింకరుడా । బట్టిద్రుంపక మాననునిన్ను । దగ్గిరనడుమని తరుముకురాగా । అన్నకుతమ్ముడు ఇట్లనిబలికె । నిమ్మశస్తుడు నీతిమంతుడు । దూతనుద్రుంచుట ధర్మముగాదు । అన్నదమ్ములు ఆలోచించుకు రమ్ము సుమంతూడ రమ్మనిపిలిచే । రాయభారము రాముడంపెనా । యేమనెనో యెరిగించరా అనిరి । ఆపలుకులవిని సుమంతూడు । అతివినయంబున యిట్లనిపలికే । కోరిన యశ్వంబులు నిచ్చెదరమ్మ । రత్నంబులు మణులూ యిచ్చెదము । యెన్నికోరినా యిచ్చెదగాని । యాగపుహయముని అడిగితిమిగాని । మున్నూరుగజములు మాకేల । మూడుకోట్ల రాణువు మాకేలా । అశ్వంవిడవక బోరాడినేను । తలలుద్రుంతునని రాముడు జెప్పె । తలలుద్రుంచుట తరమాతనకు । దైత్యులజంపుట తరమేకాని । జెప్ప వెఱచి అశ్వం విడుచుటకిప్పుడు । వనితాశిరోమణి తనయులముగాము । భూమిజవాణికి పుత్రుల మేము । బారదు మాశూరత్వంబనిరీ । తానైతే కయ్యంబునకు రావలెగాని । రాయభారములు పంపడమేమి । గాజులూ తొడిగించుకొన్నట్లుగా । మూలనేల దాగున్నాడనిరీ । గాజులు తొడిగించుకు మూలదాగితిమా । దశరథరాజ కుమారుడుగాడ । తమ్ములజంపుట ధైర్యంగాదు । సేనలజంపుట శౌర్యంగాదు । రాజుతొకయ్యము చేయవలెగానీ । బంట్లతోడి కయ్యం చేయమంటు । బంట్లతోటి కయ్యం మాకేల । జెయ్యమనిరి బాలలూయపుడు ।

కంప్యమునకు రమ్మనుమయ్య । విపుడు యేవిధంబున రాసితివో । ఆవిధంబుననే జెయ్య పలెను । పట్టగట్టి పోరాడిగెలిచితే । యిచ్చెదనంపివి అయోధ్యాపురము । పడలికగలిగి పోరాడితిమి । ఊరిక హయమును విడచుటలేదు । మనపుగెలిచితే వారిదిఅయోధ్య । రమ్మనుమా మాలోకయ్యము । రణభిక్షమే మడిగితిమనుమి । మమ్మాటికి రమ్మనిచెప్పు । యాపలుకులువిని సుమంతుడు । హరికిమ్రొక్కి విన్నవించెనురాను । ఏమనిచెప్పుదునయ్య మీకు । ఆబాలలవంటి బాలులు జగమునలేరు । ఇంద్రులు చంద్రులు మహేంద్రులైన । నిలిచి మాటలాడ లేరనెను । అప్పుడుసుమంతుడ యానంపాడ । అంతటిబాలుకు అప్పుడుప వారు । యేలోకంబున యేదేశంబున । యిటువంటిబాలుర జూడగలేదు । యిటువంటి తనయుల కలుగుటకునే । తల్లితండ్రులా తనయులఫలము । మనతురగంబును విడువ మంటేను । యేమనిరో యెరుగించుమి అనిరీ । యెన్నివిధంబుల జెప్పినగాని । యాగపు అశ్వం విడువముయనిరీ । యెవ్వరినంపిన కార్యములేదు । మిమ్మేకయ్యానికి రమ్మనిరీ । రాజుతోయుద్ధం చేయవలెగాని । బంట్లతోయుద్ధం మాకేలా । జెయ్యమనిరి యాబాలలు । తనుపలుకులవిని శ్రీరాఘవుడు । అనేకవిధముల ఆలోచించె । తమ్ములవిడిచి పోజాలకను । తనలోనే చింతించెనురాముడు । ధరణిపయితమ్ముని తోడపయిప్పంచుకు । అనేకవిధముల హాడలెనురాము । యెన్నడు యెరిగుండలేదు । యెడబాసితివా తమ్ముడానన్ను । అప్పటికైనల్లమ్యోగాని । యిందుకేమి యుపాయమనెను । పన్నీరుబోసిన పట్టుపరుపులు । తలగడలు బాలిదెప్పించి । తొడపైనున్నతమ్ముని యెత్తి । పవళించబెట్టెను సౌమిత్రిని । ఇరుగడల సేనలనేనిలిపి । వీవనలతో విసరగచేసి । పట్టుశాలువ ముసుగుబెట్టి । భరతునికడకు తామే తెంచి । ఆనాడు పదునాల్గేండ్లు । అరణ్యంబుల నేయుంటె । మిమువిడచి నేనిలువలేనని । పావాలా బట్టుకవచ్చితివి । మాకంటెను మరినీమముగాను । అరణ్యావాసము జేసితివయ్య । మానామంబులు స్మరియించితివి । ఇప్పుడుమమ్ము విడిచిపోతివా । యేమిసేతుర తమ్ముడా అనెను । కాకాసురుని కొట్టినశౌర్యము । యెక్కడబోయెరతమ్ముడ నీకు । పన్నీరుపరుపులు దెప్పించి పవళించబెట్టెను । భరతుణ్ణపుడుయిరుగడల సేనలనే నిలిపి । వీవనంతో విసరగ చేసి । పట్టుశాలువ ముసుకమరగబెట్టి । పైబడిశోకించెను శ్రీరాము కొంతసేపు । చింతించిన వెనుకా శత్రుఘ్నునికడకుయేతెంచె । ధరపయినకూలిన తమ్మునిచూచి । కన్నులజలములు గాచ్చుతుబలికె । కఠినమయిన యీరాళ్ళనయిన । కడతేరితిరాతమ్ములుమీరు । పెక్కుపీనుగుల పెంటలలోపల । పవళించనాయెన తమ్ములబ్రతుకు । ఈయాగము నాకెందుకువచ్చెను । యింత వచ్చుట యెరుగకపోతి । శత్రుఘ్నుడంటె జగతిచాలును । అనుకొనిబంపితి తమ్ముడనిన్ను నీముఖముకళ కలిగున్నదిర । ముద్దులతమ్ముడ మాటాడవేమి । అశ్వమేధ యాగంబులు గావు । మిమ్ములయాగము చేసితినేను । మిమ్ముజంపినా పగలుతీర్చుటకు । తన్ప్రాణం

బులు విడిచెదననుచు । అనిపరిపరివిధముల శోకింపుచు । సేనచూచి యిట్లనిపలికె । పోయెద రణభూమికి నన్నంపరేబోరెద । యింద్రాదులు యెవరయిన జొచ్చెద । యమపురి యంతదయినను । తెచ్చెదననుజులతో తురంగములు । పిలువమనిరి గరుడుని అపుడు । వాహనమునకు తా రానని బలికె । రెక్కలుకోతురో ముక్కుగోతురో । కంఠంబునమరిఖం డింతురోయేమో । అతిసాహసులుబాలననగను । యాపలుకులవిని శ్రీరాఘవుడు । అంగదుని పిలిచి యిటులనెను । కార్యంబులు చేకూరవుగనుక । గరుడుడుకూడారాననిపలికె । హరివాహనముకు ఏమికావలెను । గజవాహనము గ్రక్కునతెచ్చి । అలంకారము వేయుండనెను । భద్రగజమును దోడుకవచ్చి । నడుముకుపట్టి వేయించికుంభస్థలమున । కుంకుమబొట్టు పట్టెవర్ధనంబులు పొంకముతోను । బొడ్డునగంటలు పొలుపమరగను । యరుదుగంటలు అందముతోడు । గంగజలములా కడిగితుడిచిరీ । గరుడరెక్కములు తీరుగవేసె । నూపురమునకుముత్యాలగూర్చిరి । పాదంబులకు భమిడిగజ్జలుకట్టిరి । మెడకు చంద్రహారములు వేసిరిగా । పిక్కలును పిడికటలుగట్టిరీ । వక్కవైపు పట్టుపరుపులును । నవరత్నఖచితపు అంబారీ । నడుమధ్యంబున సవరించిరిగా । జరీపట్టుశాల్వాలేవేసిరి । అలంకరించిన ఆవాహనము । అంబారియెక్కిరీ రాఘవులు । రణములుగజములు తుర గంబులను । మావటీలు ముందరనడవగను । సేనలురాణువచేరికొలవగ । వచ్చెనురఘు రాముడు వాదముకు । వచ్చిరివనంబుకు విచ్చలవిడిగను । మచ్చికకడు హెచ్చరిక గాను । యెదురుకయ్యముకు యేతెంచిరిగ । మగుడియుద్ధంబుకు మళ్ళిరివారు । పంచశరం బులు దేవదత్తములు ఘమ్మనిమ్రోయా । అసురుల గుండెలు అవిశేటటుల । శశిముఖు ఙు కయ్యంబుకుజనిరి । కొంచక అప్పుడుఘోరకయ్యము । చింతించక యెదరకాళ్ళపడి లవకుమారు లావణ్యముచేయ । చేకొనిలవుడు చాపముబట్టె । జానకిపుత్రులు జయవీరు లుగ । దిక్కులేకవారు ప్రార్థించె । యుదయభాస్కరా సకలగుణాకర । సహస్రనమస్కా రంబులనితాబలికె । మెచ్చిప్రభాకరుడిచ్చిన వెనుకా । అచ్యుతునిపుత్రులు అందరివేసె । తనయులురఘుపతి చేసెడికయ్యము । చూడగామానరు యింద్రులు చంద్రులు । దివినుండి చూతురు వేడుకలా । సురవరకిన్నర గరుడోరగులు । విమానంబులతో వచ్చిరివారు అల్లంతట శ్రీరామునిచూచి । అన్నకుతమ్ముడు యిటులనిపలికే । అన్నరో యావచ్చేవారె వరని । యాదిమూర్తిరాతమ్ముడఅనెను । తల్లిదండ్రులూదైవస్వరూపులు । తప్పనాడుటా ధర్మంకాదు । అరణ్యంబులో అమ్మనినాడు । జంపిరమ్మనిన వాడేకాడా । అలవిగాని బ్రహ్మాండమువంటి । అగ్నిలో త్రొక్కించలేదా । నేడు చక్రధరునికి మ్రొక్కగవద్దు । హత మార్చిమరి విడువగవలెను । అనియీవిధమున ఆలోచించిరిగా । అక్కడకొచ్చిరి శ్రీరాఘ వులు । పెక్కుపీనుగల పెంటలోపల । చక్కని నందనులను పొడగనెను । చక్కనిపాపల

తప్పకచూచి । దుఃఖించెను తనచిత్తమునందు । జాలుపుగ రాముడు పుత్రమోహాము । అతి
మోహంబున జూచెనుతాను । అయోధ్యరాఘవులను చూచితివా । యితడేరా తమ్ముడ
యనిపలికే । చెట్టుచాటుననుండి వాలిని జంపినవాడు । సేనలచే వారధిగట్టినవాడు ।
యితడేరా శ్రీరాఘవులనగా । యితడేనా శ్రీరాములు అనెను । ఆయువుతెలుసుకు జంపిన
వాడు । ఆలిని అడవులకంపినవాడు । శివునివిల్లు విఱచి పెండ్లాడినాడు । సీతనుచెరలో
యుంచినవాడు । తమ్మునిచే ఆలిని చంపబంపినాడు । ఇతడేరా శ్రీరాఘవులనెను । ఆ
పలుకులువిని శ్రీరాఘవుడు । అతి యాశ్చర్యమున అద్భుతపడెను । పూసినజూరుగ
చందంబునను । యేపాటగపుత్రులగనిపలికే । వోరీచూడమీరు వనరుగపిల్లలు । బాలు
లార యింతపగమెందుకుర । ఈబుద్ధులు ఈముద్దుమాటలు । ఎవ్వరునేర్పిరి యీ
కానలలో । ఈముద్దులు ఈముద్దుమాటలు । ముందర బెట్టిన ఉగ్గుల్మాకు । ఈశౌర్యపు
బ్రతుకులు యెవ్వరునేర్పిరి । యెక్కడనేర్చితి రిప్పునిఅనెను । మమ్ముబోలెటి వారము
మేము । యెన్నగయెవరని అడగనేలా । వన్నెలుభాషలు చక్కదనంబుల్ । ఎక్కడ
వచ్చెరబాలలుమీకు । వన్నెలుభాషలు చక్కదనంబులు । మావంశంబున కలవనిబలికె ।
యేవంశంబుర బాలుడమీది । యేమిటి జాతముజెప్పరయనెను । కులగోత్రంబులు రూఢిగ
నామము । వివరించితె వియ్యమందేవా । కయ్యముజెయ్యగవచ్చినాడవు । ఎందుకుమాకుల
గోత్రంబులునీకు । అయినాజెప్పెద వినుమీరాజా । అర్కవంశము మాదనిపలికె । ఆదిలక్ష్మి
పుత్రులముమేము । అయోధ్యకులజుల మనిపలికే । అస్త్రశస్త్రబహు విద్యల్మీకు ।
యెవ్వరునేర్పిరి ఈ అడవులలో । కులగురుపు వసిష్టుడనగ । యెవ్వరు జెప్పెను కారణ
మేమి । వసిష్టాదులు మీకెరిగించితె । వాల్మీకులూ మాకెరిగించినారు । పువ్వులబంతుల
బోలెటిమేను । వెఱ్ఱితండ్రి వివరించెదవినుమా । అనుకూలపు శతృత్వమెందుకు । మీ
పైయస్త్రం వెయ్యగనాకు । దోచదుచిత్తము కరుగదుజిహ్వా । పన్నుగమీరటు పారిపోతె ।
మిమ్ముతరిమి పట్టక నేనిలుతు । పారిపోపుటకు బలవంతమా । చేకొనికార్యము చెయ్యగ
వలెను । వినునీమాటలు చాలుపొమ్మన । అయిదింటను చక్రధనువునుదాల్చె । యెవ్వడు
అశ్వం బట్టినవాడు । యెంతవాడురా హయమునుబట్ట । హయమునుబట్టి నీకుబలమున్నదా ।
విడువరహయమువేగము అనెను । యెవడుర హయము విప్పేవాడు । యెంతవాడు కావలె
విప్పుటకు । ప్రొద్దుపోయి మేమిచ్చుటనుంటె । అంగలార్చును అడవినిఅమ్మా । పూరికె
యశ్వంవిడుతుమానీకు । విడువము యుద్ధము గాకుండా । శివుడుజెప్పిన విడువముమేము ।
జెప్పుకోర నీయబ్బతోపోయి । జపములుతపములు చేయుటగాదు । క్షత్రియధర్మము యిది
నుమ్మనెను । జాముకొకస్నానం చేయుటకాదు । దర్భాసనములు వేయుటగాను । జారీ
చెంబులు పట్టుటగాదు । పలుమారు భుజించుటకాదు । పప్పునేతులు ఆరగించేటి । బ్రాహ్మణ

బాలలు యేమెపగుదురు । తాపసశిరోమణి తనయులుమీరు । భూమిజనాథుని పుత్రులమేము ।
జపములుతపములు గురుమంత్రంబులు । క్షత్రియధర్మంబులు ఘనమంత్రింబులు । చెట్టుచాటు
నుంచి వాలిని జంపుటగాదు । నేసలతోవారధి గట్టించుటగాదు । ఆయువుతెలుసుకుజంపుట
గాదు । ఆలినిఅడవులకంపుటగాదు । శివునివిల్లువిఱచిపెండ్లాడుటకాదు । సీతనుచెరలోపుంచుట
కాదు । ఆలినగ్నిలో దింపుటకాదు । తమ్ముడిచే జంపించుటకాదు । చెయ్యవలె మాతోజగడ
మునీవు । జెప్పెదవెందుకు పరిభాషలను । ఒకటంటేఒకటాడెదవేర । నోరాడక కడతేరుదు
చూడు । ఓరంటే ఓరనియెదవేమి । నీపేరేమిజెప్పుమిరాజ । మాచరిత్రలు అన్నియు దెలిసి ।
మానామములు తెలియవమీకు । నాపేరు శ్రీరాఘవులనెను । శ్రీరాఘవులంటే నీపేరా ।
రఘుపతియనగ యెవ్వరు అనెను । సహస్రనామంబులు కలవానీకు । రఘుపతిననగా
నేనేననెను । సహస్రనామంబు గలిగిననీకు । చాలును రాజా చాలును । శతనామంబులు
యెందుంచరాజా । చక్కనినామము వొక్కటిగలదు । ఆలిని తమ్ముని చేతచంపినా ।
అతడిపేరు నాపేరనరాద । అయోధ్యరాఘవుల కొలుస్తు । రాజ్యమేలు తుంటివినీవు ।
ఆపలుకులువిని శ్రీరాఘవులు । నతివుగ్రుండై ఇట్లనిబలికే । ఆదివిష్ణు అవతారమూర్తిని ।
అనంత పద్మనాభుడనేను । దశావతార స్వామిభూపాలుడు । దశరథరాజు కుమారుడనెను ।
ఆదివిష్ణునీవైతేను । ఆదిలక్ష్మి వక్షస్థలమునయేది । లక్ష్మిగనుక నీవు చూపించితివ ।
అశ్వంబునూరకే విడిచెదను । ఆపలుకులువిని శ్రీరాఘవులు । తలవంచుక తావూరుకొనెను ।
ఆదివిష్ణునీవైతేను । శేషశాయి స్వరూపులంమేము । శేషశాయి స్వరూపులెట్లయిరో । అఖి
లాండం బ్రహ్మాండంయేలగ । ఆదివిష్ణువు నాపేరాననెను । విష్ణునాభి కమలమందునా ।
యుద్భవించిన వారముగనుకా । శేషశాయి స్వరూపులంమేము । బాలులారావినుడీ
మీరిపుడు । పరిపరిసంభాషణ మీకేలా । అటుకాక మావంశావళి । తండ్రినాడుమా
తాతలనాడు । అశ్వమేధ యాగముజేసి । అశ్వం విడుచుటకలదు యెన్నడును । రాజు
గారు వినుడిప్పుడును । తాతలనాడు ముత్తాలనాడు । ఏమియెరుగని యజ్ఞముచేసితే । పట్టుట
యశ్వం భాగ్యంగలదు । బహువిధమైన మాటలెందుకు । ఒక్కమనవి జెప్పమనిరీ । అటు
కాక మావంశావళిని । తండ్రివినుడు మాతాతలనాడు । యేమియెరుగని యజ్ఞములకు ।
గట్టిన అశ్వం విడుచుటలేదు । ఏమియెరుగని యజ్ఞముయనగా । తెలియలేదురా బాలుడ
యనెను । యెరిగిందెట్లో యెరుగందెట్లో । దేటతెల్లముగ తెలుపరతనకు । తెలియకున్నవా
హరినీకిప్పుడు । తెలినేటట్టుగ చేసెదనేను । తెలిసితేమి తెలియకుంటేమి । తేటపరచితె
బాలురతోను । యెన్నివిధంబుల జెప్పిరిగాని । విననేరని వివేకహీనులుగ । సరిలేని
యజ్ఞంబులుమీరు । దానంబు యేలజేసితిరే । మహామునులంతా హర్షించిరా । కనకపుసీతతో
గావించుమనిరి । మండలాధిపతివి నీవుగనుకా । మహామునులంతా హర్షింతురుగ ।

పాశాస్త్రమునకు బొప్పదునుమ్మీ । చేసినపసులకు చాలునుయనిరి । పరమపతివ్రత సీత
నాదనా । ఫలమేడాలును రాఘవానికు । పదివేలా యజ్ఞంబుఫలమో । గర్భిణిస్త్రీని జంపిన
ఫలమో । శతక్రతువులు చేసినఫలమో । తెప్పుగుడేల శ్రీరాఘవనీకు । క్షత్రియ వంశమున
బుట్టగలేదా । అన్నవస్త్రాదియుధంబులు లేవానీకు । అర్కవంశము గాదానీది । అభిమా
నంబులు లేవానీకా । తమ్మునిచే జంపించడమేమి । సతినేరము గాలపేసితే । పతితా
చంపగవలెనేగాని । పతికడజచ్చుట సతులకుధర్మము । సతులనుజంపుట పతులకుధర్మము।
మరుదులుజంపుట ధర్మంగలదా । మానాభిమానం లేవానీకు । అర్ధరాత్రమున కేశిగృహ
మున । పతితో సంభాషించిన మాట । యనుజుడికి మెరిగింతురు యెవరైనా । అనుగ్ర
హము యేలాఅగింది । అయోధ్యంతా రాజ్యముండగ । అడవిలోనికి పంపించడమేమి ।
తమ్మునిచే జంపించడమేమి । నీవేజంపగ రాదాయనిరి । భూపతిగనుక నీకుజెల్లును ।
మావంటివాళ్ళకు జెల్లదునుమ్మీ । ఆనాడు పదునాలుగేండ్లు । అడవులకు పంపించెనుకైకా ।
యీనాడది అడవుల కంపుటలా । అటువంటి ధర్మంబులుమీవి । పతులను జంపే సతులు
గాకుంటే। సుతులనుజంపే ధర్మంమీది । అనవిని కర్ణకఠోరపు పలుకులు । వినవినులపై
విల్లియిదోచె । యేమిబాలుడ యెందుకీమాటలు । విడవరాహయం వేగాయనెను । హయ
మువిడిచి మాసాకేతపురమునకు । యేతెంచండి మాయాగము జూచి । పోరాడిగెలిచిన
మీదటను । పోదాముమన మయోధ్యపురము । నీకువెఱచి హయమును విడుచుటకు ।
గాజులు తొడగించుకోలేదు । గాజులు దొడిగించుటకు మూలదాగిన । దశరథరాజ
కుమారుడు గావాఅనవిని । కర్ణకఠోరపు బలుకులువిని । రాముడికతిచేష్టై తోచె । బాలులార
గాచుకొమ్మనుచు । కోదండదీక్షాదిగురులు । సప్తవారిధినడుమజొచ్చినా । వృథాపోదుర
నాశరమునేను । ఈబాణంబునవాలినేసితి । వరబలాధికుడు వాలనగాను । యీబాణమ్ము
మనసముద్రునేసితి । నీవనగ మరియెంతటివాడవు । తొడగినబాణం విడువనుమళ్ళీ । ఘన
ముగవేడికొండీ యిష్టదైవాల । తలుచుకొండిరా తల్లిదండ్రులను । తండ్రినైనను మ్రొక్క
టకును । తగినటువంటి తండ్రులుగారు । సతిచావునకైనా వొప్పుకుని । సుతులను యడ
వులకు పంపించె । మాతృదేవతలు లేరామాకు । వోహోహో సురదేవతలార । వొప్పున
నిలువుడి పతిమా యెదుట । ఎక్కుబట్టి బాణంబులు దొడగి । శ్రీరాఘవులు తనకుమారు
లను । చక్రధరుని తనయులపై వేసె । రాకేమాపయి రామబాణమా । జోడుతుమ్మెదలై
మోగుచుయనిరి । అదిచూచి రాముడహంకారమున । నిలువరబాలుడ నిలువరఅనెను ।
నారాయణాస్త్రము తీసిగ్రక్కున । నడిమికిసంధించిరి రాఘవులు । కుశుడు వేసినబ్రహ్మాస్త్ర
మును । రాములహస్తమ్ముదాకె । వేసినప్పుడే వెయవకదుందుభి । భేరీరవములు మ్రోగెను
దివిని । నారాయణాస్త్రము యప్పుడునడిమికి । నాలుగుతునుకలు ఆయేచూచి । రాముడ

హంకారమున । ఆగ్నేయాస్త్రంబును విడిచె । దారుణమైన వారుణాస్త్రమ్ము । దరిగావిడిచెను లవుండప్పుడు । అదిచూచె రాముడహంకారమున । బ్రహ్మాస్త్రమును విడిచెను యప్పుడు, రాకేమీదపు రామబాణము । మూకమూక సంహారమైపొమ్మి । మూకమూకను సంహరించెను । రాముడిర్బాణువ గూలెనుఅపుడు । చేతులోను చెయివేసుకుబాలలు । చలముమీదగ నవ్విరిసురులు । బాలలు నవ్వగ రాముడుజూచి । అహంకారమ్మున యిట్లనిబలికె । బట్టర బాలుడ బాణంతొడిగితి । తలచుకోరనీ దైవములను । తలచిన పనియేమి తత్తుల్యములు । తల్లిసైనను తలచిమ్రొక్కుటకు । తగినటువంటి తల్లులెకారు । అడవులకంపిన అమ్మలు లేదు । పితృదేవతలు లేరుమాకు । మిమ్ముకన్న తలిదండ్రులు యెవరు । నిజముగజెప్పర బాలుడయనెను । మాతలిదండ్రుల మాటలనీతో । జెప్పుటకు శక్యముగావని । యెన్నితపంబుల జేసికుంటిరో । యెన్నగమీవంటి తనయులుకల్గ । తపములజపముల చెయ్యగలేదు, బుత్రికామేష్టులుజెయ్యగలేదు । భూమిలోపల పురుషజన్మము । బుడితిమి వనవాసంబుల కొరకయి । వనవాసంబులు యెందుకుమీకు । రాజ్యమిచ్చెదను రమ్మనిపలికె । తమ్ముల మాదిరి జూచుచుందును । హాయంబిడచి మాఅయోధ్యకురండి । పూరికెరాజ్యంయిస్తువు రాజా । పోరాడిగెలిచితే వచ్చెదమేము । తమ్ములైన తనకెవ్వరురేరు । శూరత్వముగల సుతులనుమిమ్ము । జంపలేకచూచుచుంటినిర । చిన్నతనయులని చూడగవలదు । శూరత్వములు మానగవలదు । అజరుద్రాదులు అడ్డంవచ్చిన । తప్పించుకోలేరనిబలికె । సోదరబాలుడ బాణముశక్తి । చూచుకొమ్మని యస్త్రంబట్టె । ఆకాశంబున మంటలు మండుతు । అతియుగ్రంబునవచ్చెనుశరము । యదిచూచి యదురుతు బెదురుతు । మ్రొక్కిరిబాలలు బాణంబునకు । మేమేరవికులమునబుట్టితిమా । మాదశరధులతి సుకృతులయినా, కౌసల్యవ్రతములు నిజమేఆయిన । మాజానకి కడుపతివ్రతయినా । ఆదిమూర్తిమాతండ్రయిలేను । అతనికిసుతులం మేమయితేను । రాకేమాపైకి రామబాణమా । రక్షించి కృప జూడుమిఅనిరి । తనుజులమీదవేసినపిమ్మట । మళ్లెనుశరముమహిమలకొలది । తనశరము తనకు తిరిగినను । ధరణినొరగిరి శ్రీరాఘవులు । చదుపుమధ్యమున రాముడుగూలెను, గూలెనువిల్లా జగములుగూలె । సేనలుఅంతా చెదరిపోయెను । జగములు అల్లాడతల్లడిల్లెడిచె । మండలాధిపతి మరణముజూచి । సూర్యుడుగ్రుంకెను చుక్కలుపొడిచె । ఆదివిష్ణులేని అయోధ్యా । అంధకారమాయెను అపుడు । అక్కడతల్లులు హడలుతువుండ్రి । అయోధ్యంతా హడలుతుయుండ్రి । కనకభేరీమ్రోయగాను । గోవిందాగోవిందా అనిరి । గోవిందుడుతాకూలెను యనుచు । గోవిందాగోవిందా అనిరీ । గోవింద గంతులు వేయుచువారు । జూచియప్పుడేవిస్మయమందె । కడుపులోచెయిబట్టికదలినట్లుగా । యతిభారంబయిదోచెను మనస్సు । చూతమురమ్మని యిద్దరువచ్చిరి । రాముడిదరికి వచ్చిజూచిరి ॥

యన్నకుతమ్ముడు యిట్లనిబలికె । శౌర్యవంతులు కారువీరు । శాస్త్రవిద్యలు లేవురవీరికి । అర్కవంశము గాదురవీరిది । విప్రవంశము వలె వున్నదిగ । వీరినికనిపెడి అప్పుడుతల్లి । నిద్రబోతు కన్నదిగావలె । పిరికెబంట్లకు బుట్టిరికాబోలు । పట్నపురాజుకు బుట్టగలేరు । వన్నె చిన్నెలుగాబోలు । బాలీసులు లెక్కగబరిపించి । బవళింపజెట్రి రాములను । వన్నె శాలువ ముసుగు గట్టి । యిరుగడల సేనలనిలిపి । వీవెనలతో విసరగజేసి । అన్నరో చూస్తివ రాముతేజము । ఆహాఅని బలికిరివారు । మణికెంపులతో మురుగులజోళ్ళు । రత్నాలహారములు రమ్యముజూడు । మకర కుండలములు మౌక్తికములును । కెంపులు పతకములు సొంపులుజూడు । రత్నకిరీటము రాముని ముఖము । రతీనాధునిమించి వుందనిరీ । వజ్రాలమణికట్లు వన్నెలుమించ । అంగుళ్యములు యన్నరోచూడు । పీతాంబరము శోభిల్లంగ । మండలాధిపతి దురిభీతుండు । యనుచుబలుకుతు యతివేగంబున । రథము దిగివచ్చిరి రాజువనజా । యన్నరోగెలిచితి యయోధ్యనుచు । యానందంబున బలుకుచు నిలచే । సరసపాన్పులపై యన్నదమ్ములు । వారితేజములు చూడగలేము । శౌర్యంబులు ధైర్యంబులుచెదరి । యేవిధమున వున్నారోజూడు । చుట్టుతిరిగిజూచిన వేనంత । యిందర్నిచంపుట యశ్శంకనిరి । యదిజూచి హనుమంతుడప్పుడు । హడలుచు వాదిగుండెను నొకచోట । మళ్ళివచ్చెరా యీకోతనుచు । వనరునమూపున పెట్టుకు చనెను । వానరులంటె యమ్మకుప్రేమ । బట్టుకపోదము యున్నరో యనెను । అమ్మ కంటె నీకెక్కువప్రేమ । యాకోతిజూచితే వదలవుగ । బాలులందరు భయమందెదరు । యెందుకు యీకోతులుమనకు । అమ్మతోటి మనమాడుకొందము । వీర్నిగూడ బట్టుకు పోదాము । జాంబవంతుని చేతబట్టుకు । హనుమంతుని మూపునబెట్టుకొని । అతిసంభ్రమముతో యన్నదమ్ములు । యల్లంతట తమతల్లినిజూచి । అమ్మజూడవే చోద్యపురూపులు । యరసి జూడుమని ముందరబెట్టె । అయోధ్య మహారాజుకె తగిన । యందమైనబంట్లై వీరనెను । యుద్ధరంగమున రాజునివిడిచి । వారిగొండిరె నొకచోటనువీరు । ఆ పలుకులువిని జానకప్పుడు । చిరునవ్వుతో బాలల కిట్లనెను । హనుమంతు డనగను । జగతిచాలినబంట్లై వీరు । బాలలంచు మిముగాచిరిగాని । బలహీనముచేతగాదనెను । ఆపలుకులువినిబాలలునవ్వుతు । యప్పుడు తల్లికియిట్లని పలికె । యణచివేసితిమే హనుమంతుణ్ని । యదిగోజూడవే యమ్మరోయనిరి । రాముడుండగ మారుతిగూలను । యెక్కడి మాటలు యనితా బలికె । దశరథరాముని ధరపైగూల్చి । వేసివస్తిమే వేగంబునను । ఆ పలుకులువిని జానకప్పుడు । మూర్ఛబోయి తెలిసి యిట్లనెను । తనయులుయెదిగి తండ్రిమీదికి । వనరుగ యన్నది నిజమాయె । ఇట్లచేయతగునాయినవంశోత్తము । గట్టిగనెక్కడి ఘాతలుమీరు । యెవ్వరు యెరుగనియీకానలలోన । పొదిగుండక రవ్వసేయుదుర । పాముకూనలకు పాలుబోసితె ।

విషములుతప్పున వినరటమీరు । విత్తొకటయితె చెట్టొకటి మొలచున । సతినిజంపుచున్న తండ్రికి తనయులుగారా । కట్టిగమిమ్ముల కనిపెంచితినా । కారణమీ లాగున శాయుదురా । వెడ వెడ పలుకుచు మది చింతించుచు । చనినడచెను వాల్మీకులకడకు । యేమిశాయతగు బాలలనిప్పుడు । రామునికూల్చిరి రణమునయనెను । యాపలుకులువిని వాల్మీకుండు । నవ్వుచు జానకి కిట్లాని బలికె । జానకివినుమి తనయులుయనగ । జగతికిచాలిన జానలువీరు । తేజోవంతులు రాజపుత్రులు । శూరత్వములు మానవుసుమ్మి । జగధీశ్వరునికి చావులెక్కడ । జగములు నిలుచునా జానకెవినుమా । ఆపలుకులువిని సీతాంగనప్పుడు । ఆదిమూర్తికి నమస్కారముజేసి । పరమ పతివ్రతను తానైయైతే । పతిప్రాణములు సంజీవలెను । వెలసిరి యక్కడ తేజముతోను । కురిసెనుమందార కుసుమములపుడు । లేచిజూచిరి శ్రీరాఘవులు । ఔరాగతియని యాలోచించ । ఘోటక బ్రహ్మచారి మార్గమున । నొంటిగ నిలుచుండెను శ్రీరాముండు । వెలవెలబోతు మతితోచకను । బ్రహ్మశివుని ప్రార్థనచేసిరిగా । కైలాసంబున గౌరీశ్వరులు । సాటిగపాళీ యాడుతువుండె । దుగపగడతొమ్మిది పదియనుచు । దచ్చిబారాదుగ దచ్చియనుచు । ఆడుతువుండెడి సమయమందున । యప్పుడుపార్వతి కిట్లని బలికె । వింటివపార్వతి యిదియొకవింత । వింతజెప్పెదను వినుమనిపలికె । యయోధ్య దశరథరాఘవులు । యశ్వమేధయాగం చేశారు । పంతముతోడుత జానకితనయులు । హయమును గట్టుకుచనిరి । బాలలతో గెలువలేక యిప్పుడు । నన్ను సహాయం రమ్మన్నారు । విష్ణుమూర్తులుమీరు యేకమై । బాలలవధియించా తలచారు । విష్ణు సహాయం మీరయితేను । లక్ష్మికిసహాయం మేమయ్యేము । విఘ్నేశ్వరుడు వీరభద్రుడు । కుమారస్వామి సాయములయ్యేను । సత్యలోకమున సరస్వతి బ్రహ్మ । చదరంగంబులు యాడుతువుంటె । యాటలాడెడి సమయమందునా । అప్పుడు సరస్వతి కిట్లనిబలికె । వింటివసరస్వతి యిదియొకవింత । వింతజెప్పెదను వినుమనిపలికె । అయోధ్యదశరథ రాఘవులు । అశ్వమేధ యాగముచేశారు । పంతముతోడుత సీతసుతులు । హయమునుబట్టి గట్టుకచనిరి । బాలలగెలువలేక యిప్పుడు । మమ్ముసహాయము రమ్మనినారు । విష్ణు మూర్తిమీరు యేకమైబాలల । వధియించ తలచారా । విష్ణుసహాయం మీరైతేను । లక్ష్మికిసహాయం మేమయ్యేము । నారదుతుంబురు శారదులంతా । లక్ష్మితనయులకూసాయమనెను । యమరావతిని అమరనాథుడు । యచ్చరల కొలువయియుండె । శచీదేవి మొదలై చేడెలగూడి । దశావతారి ఆడుతువుండె । ఆటలాడెడి సమయమందున । యతి వేగములేచెను యింద్రుడు । చెయిబట్టరాగా శచియప్పుడు । యీవలకార్యం బేమనియడిగె । వింటివశచీదేవి యిదివకవింత । వింతజెప్పెదను వినుమనిపలికె । అయోధ్యదశరథ రాఘవులు । అశ్వమేధయాగం జేసినారు । పంతముతోడుత జానకితనయులు । బట్టుక

యశ్వం కట్టుకపనిరి । జాలలతో గెల్వాలేక విష్ణువు । మమ్ముసహాయం రమ్మన్నారు ।
విష్ణుమూర్తులు మీరుయేకమై । బాలులవధియించ కలవారా । విష్ణుకు సహాయం
మీరయితేను । లక్ష్మికిసహాయం మేమయ్యేము ' । యటువలెంబలుకుట ధర్మముగాదు ,
యాదిమూర్తికి యెవ్వరులేరు । రమ్ములుగాలిరి వేసలుగాలిరి । శౌరి యొక్కడై
నిలుచున్నాడు । యతియుగ్రంబున సీతాసుతులు । ఆదిమూర్తిని బాధింపుచుండె ।
హరిబ్రహ్మాదులు కదలిరియపుగో । అతి శీఘ్రముగ నమ్ములిలిలికే । బృహస్పతి
మొదలుగ పురజనులంతా । సాంబసాయము వెళ్లెదమనిరి । మూడుకోట్ల మునులు ఆరు
కోట్ల ఋషులు । యామకోట్ల దేవతలంత । విష్ణుసహాయమ్ము వెళ్లెదమనిరి । విఘ్నే
శ్వరుడు వీరభద్రుడు । వైకుంఠపాళి యామతుపుంచె । అక్కడికొచ్చెను పార్వతితాను ।
తనయులజూచి యిట్లనిపలికె । నీవురాక కార్యములు చేహరవు । నాతండ్రి లెమ్మనె
గణపతిని । మూషికవాహనం ముందేయెక్కె । యంచముతో విఘ్నేశ్వరుడును కదిలే ।
బ్రహ్మాండంబున ప్రభలుకట్టుకు । భద్రకాళీదేవితో గూడుకొని । హావీర హాశరథా యనుచు ।
వీరభద్రుడు తానేకదలే । నెమలివాహనం నేర్పుతోయెక్కె । తనసతినితొడపైయుంచుకొని '
కుమారస్వామి వెడలగను । తల్లితండ్రుల సరసను నడువగ । గంటలనందిని గ్రక్కున
తెచ్చి । యెక్కిరి పార్వతీశ్వరులపుడు । ముగ్గరు తనయులు ముందరనడవా । నందివాహా
నా రూఢుండాయె । రాజహంసను రమ్మనిపిలిచి । చవరంబులను తీరుగవేయించి '
యావాహనముబ్రహ్మయెక్కెను । సరస్వతితోకూడకదలెనుయపుడు । అయిరావతముదేవేంద్రు
డెక్కెను । శచీదేవి కూడ కదిలెను యపుడు । వారివారికితగినవాహనము లెక్కుచు ।
వచ్చిరి వనముకు వేగముగాను । యల్లంతట యజరుద్రాదులజూచి । నమస్కరించిరి
నారాయణులు । వ్యాఘ్రచర్మములు వేగం తెచ్చి । వేయించిరి సాంబశివులకును । నవరత్న
ఖచితపు సింహాసనము । వేయించిరి బ్రహ్మదేవులకు । మణిరత్నములా సింహాసనములు ।
వేయించెను దేవేంద్రులకప్పుడు । చవరంబులు తీరుగ వేయించి । సర్వసములుగా
కూర్చుండిరిగా । చదురుమధ్యమున శ్రీ రాములులేచి । బ్రహ్మశివులకు నమస్కరించి ।
జెప్పెనుజరిగినవృత్తాంతములు । చిన్నబోయి నిలిచె శ్రీ రాములు । వచ్చిరివనముల
కుశలవులపుడు । చూచిరివారిని కన్నులనిండ । సభచుట్టు ముమ్మారు ప్రదక్షిణములుచేసి ,
మ్రొక్కినమస్కారములు చేసిరియపుడు । సభవారందరు సంభ్రమముతోను । ఆశీర్వాదములు
చేసిరి యపుడు । యట్లాలక్ష్మైను పార్వతితాను । పాలిచ్చెను తాబాలలకప్పుడు । లక్ష్మిపాలు
తనపాలు తాగితే । మరణంబులు లేవెన్నటి కనుచు । ఆయాసముచేదాహాములనుచు ।
పాలిచ్చెను పార్వతితానపుడు । పాలుతాగేటి సమయమందున । శ్రీరాముడు ఇదేసమయ
మనగను । అదిచూచిపార్వతి కోపమునా । నాలుక జాపెను నలినాక్షపుడు । ధరణి

యాకాశము మూసెనుయపుడు । గూర్చుమేడలు కోటబురుజులు । చుట్టు కొటారములు గావించి నపుడు । మహిషాసురుని చంపిననాటి । మంటలుమండే రీతిగాయుండె । యది చూచి శ్రీ రాముడప్పుడు । బాణంబులను భరపయికురిపించె । యదిచూచి పార్వతి యతి కోపంబున । బాలలదింపి రాముతోపలికే । లక్ష్మికి సహాయం పార్వతి సహాయం । సరస్వతి సహాయం కలుగుచున్నదిగా । వలదువలదు బాలలతో వాదము । వలదని బలికెను పార్వతి దాను । యచ్చట తమ్ములు గూలినారు । ఇందు కేమి యుపాయమనిరి । తమ్ములచంపిన కాంక్షలు దీరక । వూరికెవిడుతునాబాలలనిపుడు । ఆ పలుకులువిని పార్వతప్పుడు । ఆలాగే చూతము కానిమ్ము । బాలులపిలిచి పార్వతితాను । బెదరక భూమిని ప్రార్థించమనెను । అనవినిబాలలుఅతివేగమున । భూదేవిని ప్రార్థనచేసిరపుడు । ఆడవారిఅభిమానం ఆడు వారికందురు । అమ్మను కన్నట్టియమ్మపునీవు । యీ సమయంబున గావకుంటివా । కార్యము చెడును నిందబడును । యారువేల సేనల జతగూర్చి । తయినాతిగ పంపించెచు వారిని । ఘణఘణ మ్రోగేటి కంచురథములు । ఝణఝణ మ్రోగేటి భేరీలును । భేరీ మృదంగాలు ఘోరునా కొలువా । నగార నవుబత్తు మ్రోయగా । సాయము వచ్చెను భూదేవి యప్పుడు । పన్నెండు యక్షోణుల బలములతోనూ । ధరణి సహాయము తానేవెడలె । యదిచూచి శ్రీరాముడప్పుడు । యజ రుద్రాదుల రమ్మని పిలిచె । హరిబ్రహ్మాదులు విల్లులబట్టి । యాది మూర్తిసరసను నిలుచుండ్రి । వజ్రాయుధము చేతబట్టుకొని । వరుసను నిలుచుండెను యింద్రుడు । హరిహరబ్రహ్మలు వొక సమయమునందు । విల్లు బట్టగా చూడగా లేదు । హరిహరబ్రహ్మలువిండ్లుబట్టుట । ముల్లోకములుగడగడవణకే । యదిచూచిపార్వతియపుడు । హరశంకరుల హస్తముబట్టె । అంతలోనె సరస్వతి అప్పుడు । చాటుగబ్రహ్మహస్తము బట్టె । అదిజూచి శచీదేవి వేగమున । సరగునయింద్రుడి హస్తముబట్టి । తగదుతగదు మీరందరుగూడి । బాలులచంపుట ధర్మముగాదు । తనయులనుచు యెరిగించితె రాముడు । తలలుంచకా మానడు యేమో । బాలలను యెఱిగింపక యుంటే । పగచేచంపక మానడు యేమో । యందరుకూడి ఆలోచించి । రాజీచేయుట న్యాయంబనిరి । బాలుల పంతము చెల్లగవలెను । చెల్లకుంటె ప్రాణములువిడుతు । పట్టుపట్టగా పార్వతితాను । పరమేశ్వరు చెయివిడువను అనెను । దేవతాసురుల యుద్ధములోను । యిటువలెవింతలు జూడగ లేదు । హరబ్రహ్మాదులు ఆలోచించి । బెదురుతు రఘుపతి కిట్లనిబలికె । ధరణిసహాయం బాలుల కుంది । శక్తిసహాయం బాలులకుంది । గెలువగలేరు బాలులమీరు । వలదని వాదించిరి వారంతా । ఆపలుకులువిని శ్రీరాఘవులు । అందరితో తానిట్లనిబలికె । అచ్చట తమ్ములు కూలినారు । అనేక రాణువచంపించా । రథములు గజములు తురంగబులు । మావటీల మమ్ములపడవేసె । ఏమిదోచకున్నది వుపాయము । ఆలోచించిరి అందరుకూడి ।

యాసమయంబున సరస్వతితాను । బాలులచే పలికించె నొకటి । ముందర మీభూపతి మ్రొక్కి-
నను । తరువాతను మేమే మ్రొక్కెదము । తమ పాదముకయి మ్రొక్కగనేల । తమ్ము
లంత రాజువవోగాను । అదిసరికాదు రాక్షసివినుమీ । మ్రొక్కుమనుచు పలికిరివారంతా ।
సౌమిత్రి భరత శత్రుఘ్నులు । బ్రతుకుమనుచు పలికెశ్రీరాము । అంతలోను వాల్మీకమహా
ముని । కమండలయుదకం గ్రక్కునదెచ్చె । దండముతో కమండలయుదకము । మంత్రించి
దానిప్రోక్షించెనుగా । జీవౌషధమని సంతోషించి । సంజీవనిసభ లేచిరి అప్పుడు ।
అంగద హనుమంత నీలుడు సుగ్రీవుడు । జాంబవంత సుషేణాదులు లేచే । శౌర్యశాలి
శత్రుఘ్నుడు లేచే । గోవిందా గోవిందాయనిరి । బహుపరాక్రముడు భరతుడు లేచే ।
గోవిందా గోవిందాయనిరి । గోవిందుని తమ్ముడులేచెను । గోవిందా గోవిందాయనిరి ।
అంగదుడు అద్దం బట్టగను । చేరి గుబ్బగొడుగు భరతుడు బట్టె । ధనుర్బాణములు
సౌమిత్రిబట్టగ । చామరము శత్రుఘ్నుడుబట్టె । సూర్యచంద్రులు వింజామరలు
విసరగా । సూర్యపటము సుగ్రీవుంబట్టె । యేకాంత స్థలంబున విభీషణుడుండగ ।
హనుమంతుడు అడుగు లొత్తగను । జాంబవంతుడు జేరికొలువగ । పరమమునీం
ద్రులు సేవలుజెయ్యా । బ్రహ్మరుద్రాదులు యిరువంకలను । యింద్రాదులు యెదురుగ
గూర్చుండి । బహువరాక్కనీ భటులుపొగడగ । కొలువై కూర్చుండిరి రాఘవుడు । తండ్రి
కొలువు తన కన్నులచూచి । అన్నకితమ్ముడు యిట్లనిపలికె । అన్నరోచూడుమి రాముని
మొగము । కళాపూర్ణమై యున్నదినుమ్మీ । లక్ష్మిగూడ వక్షంబునయుండె । జూచుటకు
శక్యము కాదనిరపుడు । కౌసల్యయెన్ని నోములునోచెనో । దశరథులెన్ని తపములుచేసె ।
దశావతారుడు తనయుండౌటకు । పుణ్యంబుజేసిరి బహువిధములు । యిన్నిచిన్నెలుగల
పతినెడబాసి । యెట్లుజీవితము నిలిపెనుసీత । పతినెడబాసి బ్రతుకుటకంటె । సతులకు
ప్రాణం విడుచుటమేలు । యీ సమయంబున స్వామినిజూదని । జన్మములు యెత్తిఫల
మేమి । అశ్వంబట్టి కట్టినందుకు । పరమాత్మునిసభ జూచితిమనిరి । శేషశాయిశ్రీగరుడ
వాహన । సీతాపతి పాదములబట్టి । అని ఈ విధమున స్తోత్రించేయుచు । ఆశ్చర్యంబున
జూచుచునుండె । లక్ష్మణుని చూచిరాఘవులు । జెప్పిరిజరిగిన వృత్తాంతంబును । మ్రొక్కితే
అశ్వంవిడిచేమనిరీ । మనమ్మ్రొక్కుట ధర్మంగాదు । ఆపలుకులువిని శ్రీలక్ష్మణుడు ।
అన్నకుమ్రొక్కుతు యిట్లనిబలికె । చేకొనికార్యంపుట్టిన చోటకు । పితృమాతృవ్యు
వెన్నులను । కులగురువులను మనసులోపల । తలచిమ్రొక్కుట తగునేలఅనెను । ము
మ్మారు వలగొని మ్రొక్కను । మానమ్మకమని కుశలవులనిరీ । వారు మ్రొక్కుటా
ధర్మంగాదు । అడుగుమనిరి సూర్య్య నప్పుడును । అని అందరు బలికిన పలుకులు । నవ్వు
చుకుశలవు లిటులనిబలికే । సూర్యవంశపు రాజేకాదా । వంశాభిమానం యుండకమానదు ।

సూర్యుడుజెప్పుట నమ్మికలేదు । అడుగుమనిరీ చంద్రుణ్నపుడు । రాహుకేతువులు అడ్డు వచ్చిలే । విష్ణుసహాయం చంద్రుడికుంది । చంద్రుడుజెప్పుట నమ్మికలేదు । అమర అసురులు అబ్ధితరువగ । అమృతమంత యింద్రునికిచ్చె । విష్ణుసహాయం యింద్రునికుంది । యింద్రుడు జెప్పుట నమ్మికలేదు । అడుగుమనిరీ వశిష్టాదులను । కులగురువు వశిష్టునిచూడ । వశిష్టు జెప్పుట నమ్మికలేదు । అడుగుమనిరి వాల్మీకులనప్పుడు । అఖిలాండకోటి బ్రహ్మాండములేలగ । విష్ణుపొగడెను వాల్మీకి । వాల్మీకి జెప్పుట లేదు । అడుగుమనిరి ఋష్యశృంగుని । యేడుసముద్రముల నడుమధ్యంబున । తపమాచరించుచు యుండగను । ఋష్యశృంగుణ్ణి దోడుకవచ్చి । మెచ్చిశాంతను యిచ్చినవారు । పక్షంబులు పలుకకమానడు । ఋష్యశృంగుడు జెప్పుట నమ్మికలేదు । అడుగుమనిరీ బ్రహ్మదేవుణ్ణి । విష్ణునాభి కమలమందున । యుద్భవించిన వాడేకాదా । బ్రహ్మజెప్పుటా నమ్మికలేదు । అడుగుమనిరీ సాంబశివునప్పుడు । బ్రహ్మవిష్ణు మహేశ్వరులనగ । త్రిమూర్తులు వారేకార । చేకొనిమిమ్ముల చంపంగవచ్చిరి । శివుడుజెప్పుట నమ్మికలేదు । అడుగుమనిరీ సౌమిత్రినియపుడు । వీరలకుతమ్ముడు యితడేకాడ । యనుమతిగాను నడిచేవాడు । అన్నశెలవుగొని వదినను చంపలేదు । సౌమిత్రిచెప్పుట నమ్మికలేదు । యిందరినడుగ వలసినదేమి । మ్రొక్కకహాయము విడువముమేము । వేడుకగాహాయము బట్టినారము । చంపగవలెకడు మ్రొక్కగవలెను । యెన్నివిధముల జెప్పినగాని । విననేరని వివేకహీనులుగ । ఆపలుకులువిని శ్రీరాఘవులూ । అజరుద్రాదుల కిట్లనిబలికె । యిందరు సేనలు తమ్ములుండగ । యింకమహేంద్రులు మీరుండగను । పోరాడిగెలిచి పోయెదము । బాలులను బ్రతిమాలగనేల । ఆమాటలవిని పార్వతితాను । హుంకారంబున యిటులనిపలికె । బాలులపైని విల్లుబట్టితే । బ్రహ్మాండంబులు నిల్వంగలవా । మ్రొక్కుటమీకు మొవాసులైతే । అశ్వమేధ యాగముమాని । అడవుల వాసంబుల మీరుండి । యయోధ్య బాలుల కివ్వండి । ఆపలుకులువిని శ్రీలక్ష్మణుడు । అన్నకుమ్రొక్కుతు యిటులనిబలికె । తిరిగి మనము కయ్యంబుజేసిన । బాలల గెలువము రూఢిగయిపుడు । పంతగించెను పార్వతి కూడ । సరస్వతిసాయం కలిగియున్నది । లక్ష్మిసాయం గలిగియున్నది । యంతయు బాలలకుంది । మంత్రబలము బాలలకుంది । మనులసహాయం బాలలకుంది । మంత్రబలిమి చాలకలిగినది । శక్తిసహాయము బాలలకుంది । సేనలులేకా వాదముచేసిరి । యెవ్వరి బాలలు మీరనియడిగె । మిమ్ములకన్న తల్లితండ్రులూ । యెన్నితపములు చేసిరో యనెను । యెన్నినోములు నోచెనోతల్లి । యెన్నితపములు చేసెనోతండ్రి । యన్నమీవంటి తనయులు కలుగగా । బహుజన్మంబుల చేసినఫలము । నోములు వ్రతములు నోచగలేదు । తపములు జపములు చెయ్యగలేదు । అరణ్యవాసము హుడలుతు అమ్మా । మమ్ములకనెను

యీకానలలో । మంచితపముచే మహామునులంత । మమ్ముపెంచిరీ యడవులలోను । పూజ్యమయిన పుణ్యకులమునబుట్టి । అడలుతుయున్నది ఆరణ్యములోను । ఆపలుకువిని శ్రీరాఘవులు । అప్పుడుబాలల కిట్లనిబలికె । మీరువచ్చి మాయయోధ్యలోయుంటే । రాజ్యమింత మీకిచ్చెదమనెను । వారిచూపుల వైభవముజూచి । చిరునవ్వు నవ్వుతు లక్ష్మణుండు । పలుమారు పరిభాసలేమిటికి । పరమాత్మునికి దయవచ్చింది । బాలులార మీరు భయపడవలదు । జడియగవలసిన పనిలేదిపుడు । అనేకవిధముల యడుగుతు యుంటె । యాపగా నిలుచుండెదరేమి । విప్రబాలులార తనయులార । వివరముగా మాకెరింగించండి । యాపలుకులువిని బాలకులప్పుడు । వారికిమ్రొక్కుతు యిట్లనిబలికిరి । సర్వముతెలిసిన సర్వజ్ఞులరు .। స్వామిమీకు విన్నవించగనేల । వినుమీ దశరథమహిపతితనయా । మునికులరాజుల నేలెటిరాజా । మావృత్తాంతము మనవిచేయుదుము । నథవారు పంతముగ వినుడి ।

అ వ తా ర ము లు .

మత్స్యావతారుడు మాతండ్రి రామ । మహాలక్ష్మి సీతమ్మ మాతల్లి । కూర్మావతారుడు మాతండ్రి రామ । చక్రవర్తిపుత్రి మాతల్లి । వరహావతారుడు మాతండ్రి రామ । వరలక్ష్మిసీత మాతల్లి । నరసింహావతారుడు మాతండ్రి రామ । శ్రీలక్ష్మిసీత మాతల్లి । వామనావతారుడు మాతండ్రిరామా । జగలక్ష్మి సీతమాతల్లి । భార్గవాకారుడు మాతండ్రి రామా । భాగ్యలక్ష్మి సీతమాతల్లి । యికనేమి శంఖునాదములు చెలగుచున్నదదుగో । భూనభోంతరాళములునిండె । దైవబలము చాలగలిగుంది । జాలినొందెదరు బాలలుజూచి । బట్టరుయెవరు బాణంబులను । బాలలపైని వేయగలేరు । మంత్రిబలముచే బ్రతికితిమిగాని । మన బలంబు కావనిబలికే । బాలలపంతమే చెల్లించండి । బ్రతికించండి మమ్మందరిని । పార్వతితో పంతమువద్దండి । బ్రహ్మాండంబుల నిలుపండనెను । వడివడిలక్ష్మణ వేగమే వచ్చి । వొరిగెను శ్రీహరి పాదములపైన । అదిజూచి భరత శత్రుఘ్నులు । పరమాత్ముని పాదములబడిరి । అడుగుపైయున్న తమ్ములనెత్తి । యాలింగనంబు జేసె శ్రీరాముడు । బాలలచంపగ వలదనిచాల । బ్రతిమాలెను లక్ష్మణుడపుడు । వల్లభునిజూచి మ్రొక్కుట ధర్మంగలదా అనెను । కనివల్లభులు వందనములుచాయ । తగునని పలికిరి వారందరును । పయినున్న శాలుపతీసుకొని । నడుముకుజుట్టిరి నారాయణులు । శరణుశరణుమాతండ్రి దశరథరాజా । పాదంబులకు కులగురువు వశిష్టులకు । శరణుశరణుమా కౌసల్య చరణారవిందము । శరణని చక్రధరుడేపలికె । శరణుశరణని శ్రీరాఘవుపలుకగా । చిత్రంబుపై దోచెను । యాపలుకులవిని బాలలప్పుడు । నయనబాష్పముల సౌమిత్రిజూచె । అదిజూచి

సౌమిత్రినపుడు । నయనపుసంజ్ఞల రమ్మనిపిలిచె । హయమును విడిచి హరిపాదములకు । మ్రొక్కుమనుచు సంజ్ఞలుచేసె । హయముదోడుకు హరిసన్నిధికి । సరగునవచ్చిరి బాలలు తమరు । వొకకాలితో నిలుచుండప్పుడు । చేతులుముడుచుక స్తోత్రముచేసె । శరణుశరణు చక్రధరుడ । సకలజీవి రక్షకశరణు । అఖిలాండకోటి బ్రహ్మాండనాయక । ఆదివిష్ణుమీ పదములకు శరణుశరణు । శరణనిబలుకుతు జేరవచ్చి నిలుచుండినారు । తప్పకచూచి బాలలవంక । పుత్రమోహమున యిటులనిపలికె । యేదేశమువారో మీతల్లిదండ్రులు । రామావతారులుమాతండ్రి । రామ రాజ్యలక్ష్మిసీతామాతల్లి । బుద్ధావతారులు మాతండ్రిరామా భూపుత్రిక సీత మాజనని । కలికావతారులు మాతండ్రిరామ । కమలగంధి సీత మాజనని । వేరుచేసి మీరడుగనేల । వేయివిధముల జెప్పగనేల । మరిసీతా యతి క్లేశంబులుపడుతు । మమ్ముల సీతకనె కానలలోను । మరితాయతికష్టంబులుపడుతు । మనలకసీత మమ్ముల పెంచె । అక్షరవిద్యలు గుణమంత్రములు । వనములో వాల్మీకులుజెప్పె । ఆకులలుములు భక్షింపుతును । అడవులనుంటిమి యమ్మకుతోడై । పులులుసింహములు కారడవులలో । పెంచిరి వాల్మీకుమమ్ములను । అచ్యుత పుత్రులు యాడినమాటలకు । హరబ్రహ్మాదులు ఆశ్చర్య మొంది । జానకితనయులు జేసినకయ్యము । జూచిసురులు చోద్యమందిరిగా । యాపలుకులవిని శ్రీరాములకు । యతిదుఃఖమై తోచెనుమనసు । మమ్మగన్న మాతండ్రు లార । రమ్మనమని హస్తాలుచాపె । హంసలువాలిన చందంబులను । హరితొడలపై వాలిరినారు । కూరిమితొడలపై గూర్చుండబెట్టుకు । మాడబట్టి ఆఘ్రాణించుకొని । మరి మరిదుఃఖించెను శ్రీరాముండు । రామునికళ్ళజలములతోను । బాలలకు అభిషేకములాయె । బాలలకళ్ళ జలములతోను । రాములకు పాదంబుతడిసె । కొంతసేపు చింతించిన వెనుక । కౌగిటజేర్చెను బ్రేమలుదీర । మమ్ముకన్న తండ్రులార । వనములో దాగియున్నార । మమ్మకన్న మాతండ్రులార । మిముజూడకనులు లేవామాకు । మముగన్న మాతండ్రు లార । అడవులపాలుగ జేసితిమిమ్ము । యింతసేపు యెరిగించకమీరు । యెంతకష్టము పొందితి రనెను । పూలశయ్యలా పవళించేటిమేను । పూలపాన్పుపైన పవళించితిర । రాజాన్నంబులు పిండివంటలు । పంచభక్ష్య పరమాన్నంబులు । యతిరసములు ఆరగించెడి మీరు । ఆకులుఫలములు భక్షించితిర । ఆపలుకులువిని సౌమిత్రపుడు । అతివినయంబున యిట్లనిబలికె । పుట్టుభోగికయి పుత్రుడుపయి । బూలపాన్పుపై పవళించగలేదా । యయోధ్యరాజ్యం విడనాడి । అడవిలో సంచరించగలేదా । ఆక్లేసంబులు బడపలసినా । ధారణమీలాగున యుండగను । మదితప్పించుట యజునిశక్యమా । స్వామీమీరు చింతిం పగనేల । యవును లక్ష్మణా యవునుయనుచు । సంతోషించిరి శ్రీరాఘవులు । వనములో మాజానకినుంచి । జెప్పవై తివి తమ్ముడానాతో । ఎందుకుయుద్ధం బంటివిగాని । యెరిగించ

వైతివి లక్ష్మణానాతో । యిదికర్తువుగాదు మనకిపుడు । యెపుడుమంగళ ప్రదమౌగాక । ఏమండివాల్మీకమహాముని । లక్ష్మియున్నదా మీపురమందు । మాతపోఫలమంటిరిఏమీ । నాభాగ్యఫలమనియనుకోరాద । రాజ్యలక్ష్మిన్ని దోడుకరమ్మంటె । వచ్చెనువాల్మీకులు వేగమున । యంతఃపురములోకెళ్ళి । మన్నించినలక్ష్మినిపిలిచి । రావే గోకులరాణివే మన్మధరాణివే । రావేపల్లవపాణిరావే । రావేపువ్వుబోణి రమ్మనెను । శ్రీరాముశిరోమణి మాణిక్యమా । సుందరమణి రమ్మనితాపిలిచె । చనుదెంచెనుజానకి సంభ్రమమున । యందెలుగదల నందముమించ । దశరధరాములు రాముతనయులు । ఏవిధంబున యున్నారనెను । జలజాక్షి నీజపములునిండె । ధవళాక్షి నీతపములుబండె । పద్మగంధి నీపంతము జెల్లెను । పరుగున నీపతికడకేతెంచు । కోమలాంగి నీకోరిక కొనసాగెను । గొబ్బున నీపతి కడకేతెంచు । జానకితపమున జగములుబండెను । జానకి తపమున యుగములునిండె । నలినాక్షి నీకోరికతీరెను । పుత్రులంటే పుత్రులుకారు । పుండరీకాక్షులను నిన్నుకలిపిరె । ఏమనిజెప్పుదును జానకిసీతో । యెంతకయ్యంబుచేసిరేవీరు । మ్రొక్కుతే యశ్వంవిడిచేమనుచు । బట్టుపట్టిరె బాలలుయపుడు । మీరుపిన్నలు వారుపెద్దలు । మ్రొక్కుడధర్మం కాదనిరంతా । బాలలమాటే ధర్మంయనుచు । పట్టుపట్టె పార్వతి కూడ । తల్లిలేని తనయులు కాబట్టి । తల్లిపార్వతి దరిజేర్చెనుగ । శ్రీరామయనుచు పలికితా హడలె । సీతహడలగ సమయంబాదు । యిప్పుడు నిన్ను దోడుకు రమ్మనెరాము । యరుంధతినిపిలిచి వాల్మీకులు । జానకికి శిరసంటుడు యనెను । సంపెంగతైలమున శిరసంటి । పచ్చనిపసుపుతో నలుగుపెట్టి । శ్రీగంధమున యటకళ్ళగాచిరి । సీతకు జలకం బార్చెడువారు । మెత్తనిబట్టతో మేనులొత్తిరి । కనకపీతాంబరము కట్టిరి । కుందనపురవికా దొడిగించిరి । పసుపు కుంకుమా అలంకరించిరి । పరిమళంబుల యలదినారు । సర్వశృంగారం జేసిరియపుడు । పన్నీరుచీరలు పట్టురవికెలు । పద్మగంధి వడినుంచిరివారు । కొందరుసీతకు మ్రొక్కెటివారు । కొందరు కౌగిట చేర్చెటివారు । కొందరుసీతను జూచెటివారు । కనులజలములు తెచ్చెటివారు । పరుగుపరుగున వచ్చెటివారు । యడ్డగించి నిలుచుండెటివారు । పన్నెండేండ్లనుంచైతే యప్పుడెల్లెకన్నెమెక్కువగ । ఆదరంబున యుంటిమిమేము । యింతలోపల సీతపైనము । యెరుగమైతిమె యమ్మరోమనము । యనియీవిధముననతివలందరు । వేగమురమ్మనుచు వాల్మీకి । ముత్యాలముత్యాల తోరణాలేమారి । రత్నాలవాకిళ్లేగడచి । పగడపు గడపలెదాటి । నడిమిపందిటిలోపలికొచ్చె । నెలవనిముని కొంతలకుజెప్ప । శీఘ్రముకదలెనుగాను । జానకిదేవి యంతలోను । యన్నకు తమ్ముడు యిట్లనుకొనిరి । అబలజానకి మనయమ్మ యెరుగదు । తాతవెంట జనుదెంచుటయేమో । చివ్వున శ్రీహరి తొడలపయిదిగియె ।

వాయువేగంబున యతివేగమునా । గ్రక్కున ఋషిపల్లెకేచనుదెంచి । యల్లంతటతమ
తల్లినిచూచి । నాసికములపై హస్తముంచుకు । అతియాశ్చర్యంబున అద్భుతపడుచు ।
యెంతవెర్రిదానవేయమ్మ । యేమన వచ్చును యమ్మరోనిన్ను । మునుపటిరాముడు
గాడాయమ్మ । గర్భిణిస్త్రీపని కరుణలేకను । వధియించ వనములకంపెనా । యలవిగాని
ఖహ్మాండంవంటి । యగ్నిలో త్రొక్కించదయానాడు । తల్లిదండ్రులు ధర్మస్వ
రూపులు । తప్పనాడుట ధర్మంకాదే । నీవుపోయి బతిమాలిన వెనుకా ।
ఘనతయుండదె యమ్మరోనీకు । రాముడు దశరధరాజ కుమారుడైతె । గొల్లవారిబిడ్డవ
మాయమ్మ । రాముడుడొచ్చి బ్రతిమాలినదాక । నేరమున్నదని బలికేదాకా । శరణని
రాముడు పిలిచినదాకా । మాటాడకే మాయమ్మరోనీవు । నాయడపుల దిక్కెవ్వరులేకా ।
గొంపోయిరి దానవులానాడు । దానికిరాముని నేరములేదు । విధివశంబులు యాలాగుండే ।
నేడయోధ్యలో సకలంగలిగుండా । చంపబంపుటకు కారణమేమీ । పంతగించిరాముడు
పోడేమీ । భయమేటికే యమ్మరోనీకు । దిగ్గజములము యిద్దరుకొమాళ్ళవుండగ ।
యేమిటికొదువే జానకినీకు । అయ్యోధ్యరాజ్యముండగను । యేమిటికొదువే యమ్మరొనీకు ।
పద్మగంధి హస్తంబులుబట్టుకు । యంతఃపురము లోపలికొచ్చె । మునికాంతలకు అమ్మ
నప్పగించి । గ్రక్కున వాల్మీకుల కడకేతెంచి । తాతగారు మీరయితేఇప్పుడు । బహు
కాలంబులు గడచినవారు । అబలజానకిమాయమ్మ యేమెరుగదు । సర్వం తెలిసిన సర్వజ్ఞు
లుమీరు । యాడబడుచు యత్తవారింట్లకంపితె । యనుకూల దాంపత్యముజూచి ।
దాటగలిగి యయినసుబోనీ । సతిపతులసఖ్యం బులుచూచి । పంపుమని ధర్మంబులుగలవు ।
యనిబాలురు పలికినమాటలు । నవ్వుచు వాల్మీకుండిట్లనెను । కరియావుల ఘృతముగాని ।
తానారగించడు । రత్నములే సమిధలుగావలెను । రాముడిచ్చటికి రాడనిపలికె । వూరికె
వచ్చున రాముడిచ్చటికి । లక్ష్మినిగావలసిన రాముడువచ్చు । లక్ష్మియశ్వం కొరకైవచ్చు ।
రాకుంటేనూపోనిమ్మనిరి । యిన్నిదినములుండి మమ్ములపెంచి । యిప్పుడు పెంచగలేరా
మీరు । యయ్యోధ్య రాజ్యము గెలిచితిమా । యగ్రహారములను యిత్తుమీకు । వర్షములు
గడిచినపిమ్మట । యమ్మనిదోడుక పోదుముమేము । ఆపలుకులువిని వాల్మీకులకును ।
అతియానంధమైతోచెను మనసు । గోరు మిఠాయిలు మేము తేగలమనిరి ।
కరియావు ఘృతము మేము గావింతు మనిరీ । రాముని దోడుకు రమ్మనుచును ।
అయత్నంబులు చేసిరివారు । ముప్పయికోట్ల దేవతలూ । అరవైకోట్లమునులు । దేవ
దేవేంద్రదేవతాదులను । కడునొప్ప కౌసల్యానందనాదుల । రూఢిగభరతశత్రుఘ్నులను ।
అందరితోడుక రమ్మనిరపుడు । ఆమాటలువిని వాల్మీకుండు । ఆలాగేగావింతమయనెను ।
కూర్చుండేటందుకు కుర్చీలు । విసరేటందుకు వీవనలు । నిమ్మలుపిడిచిన నీరుమజ్జిగలు ।

దాహంబులు బట్టియ్యమనిరీ । యింద్రవిప్ర భాషాదుల్‌పొగడ । యక్షకిన్నర గంధర్వుల్‌ పొగడ । ఋషులువేశ్యలు మొదలగునప్పుడు । అత్రి మహాముని యంబరీషులు । కపిల గార్గేయమార్కండేయ । మహామునినారద సనకసనందనాదులను । వాసికౌసికవాల్మీకులు । ఋష్యశృంగుడు రుక్మాంగదులు । గౌండిన్య శాండిల్య శరభంగులను । గౌతమ మహా మునికి కబురంపిరిగా । దూర్వాసజాబాలి జమదగ్ని । వామదేవులు వచ్చిరిఅప్పుడు । వసిష్టుడు మొదలైన విప్రులంత । భరద్వాజులు జనుదెంచిరిగా । ఋగ్వేదం బులు సామవేదంబులు । అధర్వవేదంబులు మొదలుగాను । యజుర్వేదంబులు తర్కించిరిగా । మంత్రబలూ మహిమలేచదువా । వ్యాకరణము వాల్మీకులుజెప్పా । స్వాధ్యాయము చదువుకొనుచు । ఋష్యశృంగుడు ముందరనడిచె । కట్టుచువిశ్వగోచులు చెన్నుమీరి । చిన్నంగోత్రంబులునీరు కావిదోవతులనుగట్టిరి । దర్భాసనములు చంకను బెట్టిరి । విభూతిరాసిరి వారంత । శాస్త్రంబులవాదములాడుచును । నడుమధ్యంబునలవకుశులు రామాయణములు చంకనుబెట్టుక । రామలక్ష్మణుల చందమునుండ్రి । అల్లంతమహామును లనుజూచి । ఆశ్చర్యముపొందుతు రాఘవుడు । అప్పుడుతమ్ముల కిట్లనిబలికె । ఏమిర లక్ష్మణఏమోగాని । మునులమధ్యబాలలచూచితివా । మునివేషంబులులేవురవీరికి । రాజకళలు కనుపించుతుయుంటె । విభూదిమెడనిండ బూసినా । విప్రవేషములు లేవురవీరికి । యీపలు కులువిని సౌమిత్రప్పుడు । అన్నకితమ్ముడు యిట్లనిబలికె । యాదిమూర్తిమీతనయులయి యుండి । మునివేషములేలాగునవచ్చు । మబ్బునసూర్యుడు మాసియుండునా । చెడునా కళలు యెన్నటి కయినా । మాణిక్యము మసిపాతనుగట్టిన । కాంతి రాఘవవినుమి । యీపలుకుల విని శ్రీరాఘవుడు । తనయులబాధకై దుఃఖించెజానకి । అనవులకంపిననాడు తల్లిచంద్రులు మునులంత । జానకిని తోడుకరమ్మంటే । దండుతల్లి వచ్చిరిమునులంత । దండుగాదు వినమన్న రాఘవా । వాల్మీకుడు రఘుపతి సన్నిధికేగి । వారికిమ్రొక్కి తానిట్లనిపలికె । మకర కుండలధర మణిహారా । మామహలక్ష్మి సీతనేల । మత్స్యావతార గోవిందరామా । కోమలాంగిసీతనేలర । వరహావతారవరదుడ । మావరలక్ష్మిసీతనేలర । సింహావతారుడ నరసింహరాయ । శ్రీలక్ష్మిసీతనేలర । వామనావతారుడ వసుదేవ । మా వరలక్ష్మిసీతనేలర । మాధవావతారుడరఘురామ । మారాజ లక్ష్మిసీతనేలర । బుద్ధావతారుడ పురుషోత్తమరామ । భూపుత్రిసీత నేలర । కలికావతారుడ కమలాక్షరామ । కమలగంధిసీతనేలర । జానకిగనుక భరింపుచుండెను । రాజ్యములన్ని పన్నెండేండ్లు నుంచయితేను । పద్మగంధిమా ఇంటను యుండి । నిద్రాహారములు యెరుగదుతల్లి । యేవేళమిమ్ము తలపోయుచును । అయోధ్య వావందర్శితలచుకు । హడలుకుయున్నది జానకివినుమి । మునిపల్లెకుమీ రేతెంచి । నప్పుడుమమ్ముకృతార్థులనుగాంచి । లక్ష్మితనయులతోడుకమీరు । యయోధ్యకు వేంచేతురు

గాని । ఆపలుకులవిని శ్రీరాఘవుడు । అప్పుడువాల్మీకుల కిట్లనెను । యెరుగనివారు మహా మునులంత । యాగం సంపూర్ణంగాలేదు । అగ్నిహోత్రములు అక్కడయుండగ । ఋషి పల్లెయేలవేంచేతు । పరభూములకుయేతెంచీకూడదు । ఋషిపల్లెకురాజాలననిపలికె । అగ్ని హోత్రుణ్ని క్షేమముగావించగలము । రమ్మనిపిలిచిరిమహామునులంత । యెన్నివిధంబులనయి నగాని । యాగముగాకరాననిపలికె , యాపలుకులవినిబాలకులూ । శ్రీరాములతో యిటుల నిబలికె । యాగము పరిపూర్ణంగాకుండ । యేలాగున వచ్చితివి సతిలేక । నంధపూర్ణము యౌనాయజ్ఞం యేలచేసితివనిరి । పరభూమికేలాగునవచ్చితివి । అగ్నిహోత్రములఅక్కడ విడిచి । ఆపలుకులవిని శ్రీరాఘవుడు।తలవంచుకుతానిటులనిపలికె । యశ్వముకొరకై వచ్చితి నిచటకు । రాకతీరక వచ్చితిననెను । యాగపుహయము యక్కడనుండగ । సంపూర్ణం బేలాగునయౌను । యాపలుకులవిని బాలలప్పుడు । హయమునువిప్పి తోడుకుచనిరి । యశ్వముగనుక గావలసియుండిన । అక్కడకే వచ్చెదరనిపలికె । హరబ్రహ్మాదులు జెప్పినగాని । విడవము అశ్వము విడువముయనిరి । సూర్యునియెదుట చుక్కలుపొడిచిన । సప్తసముద్రములు యేకమైనా । విడువముహయమును విడువముసుమ్మి । చెప్పుకొర నీయబ్బతోపోయి । అనిరిబాలలూ పలికినపలుకులు । పంచదార పలుకులవలెయుండె । వింటివలక్ష్మణ వేడుకలన్ని । వేగమేపోయి తోడుకరమ్మనెను । ఆపలుకులవిని శ్రీలక్ష్మణుడు । అన్నకి తమ్ముడు యిటులనిబలికె । మీకుమనవి మేముజెప్పగలమా । బాలలకు మనవిజెప్పుటకు । కొట్టుయింటికి తాళంవేసి । దానధర్మములు చేయునట్లు । అన్నదానపరుడని చూపించి । యుచితముగా పూడుకొన్నట్టి । సత్యవంతుడని చాటింపించి । అసత్యముండునాయటుల , ఆచంచంబుయైపోచెనుగా । తంత్రంబుగాదనితాబలికె । పోవోయి భరతుడ నీవుపోయి । సాధాంకంబులను బాలలకుమనవి జెప్పియవుడు । యశ్వంబును తోడుకరమ్మనెను । యాపలుకులవిని భరతుడప్పుడు । అన్నకుమ్రొక్కుతు యిట్లనిబలికే । ఋషిపల్లెకుతా విజయంచేసి । లక్ష్మికైన నమస్కారంచేసి । సుఖయజ్ఞోపవీతములుదీసుకు । కావివస్త్రంబులు కట్టకనేను । దండకమండలం జేతబట్టుకొని । ఉత్తరాభిముఖ మయ్యితిగాని । బాలలపై బారుగచనుదెంచ । యామాటవిని శ్రీరాఘవుడు । నవ్వుతు వాల్మీకుల కిటులనెను । యేమండీ వాల్మీకమహాముని । ధనుర్విద్య దిట్టము చేసితిర । మాకుబాలలూ కనబడకుండను । వనభూములనుంచ తలచితిరి । ఆమాటలువిని వాల్మీకెనవ్వుచు । శ్రీరాముల కిటులనెను । దిట్టముగమేము చెయ్యడమేమి । వంశావళినే యున్నదియనెను । ఆటపాత్రియమున దాటకినిజంపిన । ఆదిమూర్తి తనయుల్గార చిరిచిరినవ్వులు రాముశిరసువంచుకొని । యిట్లనిబలికే । యేమండీ వశిష్ఠమహాముని , పూడుకొనుట యుచితంబగునా । కులగురువులుమీరై యుండునపుడు । బాలలను యదలిం

పగలేర । బాలలవలన నేరంబులులేవా । మాదేనేరము యంటిరిమీరు । మహామునులా
మీరందరుయుండి । చక్కనితీరుపుజేసితిరనెను । తలిదండ్రులకునతిక్రమించుట । తగదు
బలుకను మీరెవరైనా । పెంచినా బాలులగనుకా । పెంచినప్రేమలుయుండకమానవు ।
అనినప్పుతు శ్రీరాఘవులా । శత్రుఘ్నునితో యిట్లనిబలికే । పోవోయిశత్రుఘ్నుడ నీవు ।
నీవుపోయి సౌధాంకంబులను । బాలలకుమనవిజెప్పి । హయమును తోడుకరమ్మనెను ।
ఆపలుకులువిని శత్రుఘ్నుండు । అన్నకుతమ్ముడు యిటులనిబలికే । హయముదెచ్చుట
యదియెంతటిది । యతివేగంబున తేగలగాని । బాలలను బ్రతిమాలిన విడువరు । మాలీ
దోడుకురమ్మనెను । బాలలనే బ్రతిమాలగలేను । మిమ్ముప్రార్థించెద వినుమనిబలికే ।
మొన్నడుబుషిపల్లెయెరుగముగనుకా । బుషిపల్లెవెంచేతామనెను । బుషిపల్లెల్లాచిత్రములా ।
కలవనిజెప్పుదురు మహామునులంతా । చూచివత్తము చోద్యంబులను । అనుచుబలికె శత్రు
ఘ్నుండపుడు । ఆపలుకులువిని శ్రీరాఘవులా । నమ్మితేనసౌమిత్రిసమ్మతమని । సౌమిత్రి
టుబలికె । అన్నదమ్ములు యాలోచించుకు । పిలవమనిరి బాలలనప్పుడును । పిరికిబొబ్బ
సుగ్రీవుడు పట్టగా । రమ్మనమని సౌమిత్రిటుబిలిచె । అదిచూచిరప్పుడు తిరిగివచ్చెసుశీఘ్రం
బునను । హరిపాదంబులకు మ్రొక్కండనుచు । కనుసంజ్ఞలుజేసెనులక్ష్మణుడు । జాడతెలిసి
ఆబాలలకప్పుడు । యనేకవిధముల స్తోత్రించేసె । కపికోట్లనుచాలగూర్చుకొని । ఘనముగ
వారధికట్టినరామా । దశదిశలనుమీకీర్తి వెలుగగా । దశకంఠుని చంపినరామ । వరాహ
తారముఎత్తినరామ । దశరథరాజుకుమారుడ రామా । వొకబాణముచే వాలినిజంపి ।
వానరవీరులను నేలినరామ । పితృవాక్య పరిపాలనకొరకు । అతివతోవనములకేగిన రామ ।
మత్స్యావతారంబెత్తి । మహామునుల రక్షించుటకొరకు । సోమకాసురుని సూటికజంపి ।
బ్రహ్మకువేదములిచ్చిన రామ । కూర్మావతారంబును యెత్తి । కొండవీపున మోసినరామ ।
వరహావతారమునుయెత్తి । హిరణ్యాక్షుని చెక్కలుజేసి । భూసురులందరు మెచ్చగనప్పుడు ।
వసుధనిలిపినా పల్లభరామా । వుస్కస్తంభమున యుగ్రావతార । పదునాల్గుభువనంబులా
వణకగను । బాలునిగాచిన పరమాత్ముడవు । పాపాత్ములగోళ్ళసుచీరినరామ । వామనుడవై
వైకుంఠంవెడలి । శతఃక్రతువులు జేసినవాని । బలిని మూడడుగుల భిక్ష । అడిగి పాతా
ళంబునకు త్రొక్కినరామా । పరశురాముడవై ధరపైబుట్టి । తండ్రినిచంపిన తామస
మునకు । కార్తవీర్యుని కరంబులఖండించి । వేయిబాహువుల వేటుకిత్రుంచి । జమదగ్ని
పగలుతీర్చుటకు । జగంబులో రాజులచంపినరామా । దశరథునితపములమెచ్చె కౌసల్య
గర్భమునబుట్టి । శంఖచక్రి చతుర్భుజంబులతోను । శేషశాయితో జన్మించినరామా ।
సృష్టిలో శ్రీకృష్ణుడవైబుట్టి । స్త్రీలతోటిపలు భోగంబులను । సరసములా సౌఖ్యంబుల
తోను । శిశుపాలుర చంపినరామా । గోపులనుగాచు గోపాలుడవై । గోవర్ధనగిరియెత్తిన

రామా । కాళింగమర్ధన కంసనంహార । గజేంద్రమోక్షణ గావుమురామా । నందనందన
నవనీతచోరా । నగదరముకుంధ మాధవరామ । భూమిభారము దీర్చుటకొరకై । బుద్ధావ
తారముయెత్తి । స్త్రీలవ్రతంబులు జెరపినయట్టి । ద్రోహులబట్టి ద్రుంచినరామా । కలియుగం
బునా కలికాకృతిపై । ఘనమగుతురగము పయినియెక్కి । పాంచఖడ్గమూ చేతబట్టుచు ।
ఖలులనుచంపిన కలికివిరామ । వెయ్యిజిహ్వలు వానుకిఅయిన । శేషుడయినను జెప్పలేడు ।
మిముకీర్తింపగమాతరమౌనా । దేవకీదేవుడవు తెలిసితెనుమ్మా।రాఖలుఆకులూచెప్పగవచ్చు ।
చుక్కలులెక్క పెట్టగవచ్చు । సూర్యుని కన్నులచూడగవచ్చు । మిముగొనియాడుటశక్య
మౌనా । మీనామముయెన్నగలేము । అనియీహృదయమున స్తోత్రం । చెయ్యగా ఆశ్చ
ర్యంపొందిరి రాఘవులు । సప్తమహాఋషులుసంతోషించిరి । అష్టదిక్పతులు చోద్యంబంది
రిగా । నాశికములపై హస్తముబుంచుకు । నవబ్రహ్మలు చూచుచుయుంద్రి । ఆనందమా
యెను రామునిమనసు । లక్ష్మణుడు చిరునవ్వులునవ్వే । తండ్రిలుమీరుతనయులం
మేము । తప్పులున్న క్షమించగవలెను । పరిపరివిధముల బుష్పించుచును । పాదములపై
నొంగివారు । యలసితిరని యడుగుల బడినుతించి । యెత్తితొడలనుంచెను । శ్రీరాము
తప్పకుండ దశావతారములు । యెరిగించినవారెవ్వరు మీచే వనములో । వాల్మీకిమహా
మునిజెప్పిన అవతారంబులుమాకు । యతివేగంబున హరియురేదే । అజరుద్రాదుబు
రమ్మనిపిలిచె । మునిపల్లెకు మనమేతెంచి నప్పుడు । సీతనుతోడుకు రావలెఅనెను ।
మూషకవాహనం ముందరయెక్కి । అందముతో విఘ్నేశ్వరుడు కదలె । బ్రహ్మాండమున
ప్రభనుకట్టుకు । భద్రకాళిదేవితోగూడి । వీరభద్రుడు తానేకదలే । గంటలనందిని గ్రక్కున
యెక్కి । కదలిపార్వతీశ్వరులపుడు । హంసవాహనం బ్రహ్మయెక్కెను । ఐరావతము
దేవేంద్రుడుయెక్కెను । భరతుడపుడు పగడపురథమెక్కెనుగా । శత్రుఘ్నుండు ముత్యపు
రథమెక్కి । సుతులతోటిసౌమిత్రుడు వేడుక । సొంపారగ హేమంపురథమెక్కి । అంతట
గరుడుడు వేగమెవచ్చి । హరిపాదములకు నమస్కరించి । యాదిలక్ష్మిని తనయులతో
గూడపొందుచు । రెక్కలపైయుంచుకొని । యయోధ్యకు వెంచేతురుగాని । యెక్కు
మనుచు గరుడుండేతెంచి । కార్యములు చేకూరెనుగనుకా । గరుడుడుగూడావచ్చెను
యనిరి । గరుడవాహనము శ్రీరాములుయెక్కి । కదలికన్నుల పండుపుగాను । జానకిసిరి
దేవైపై బుట్టినది । సురబునుసులు కైవారంసేయా । పరసగబ్రాహ్మణులు స్వస్తిజెప్పగా ।
వాల్మీకులు వెనుకనడుపగను । యెదుట సేనలు చల్లగానూ । యెదుపయెదుట మంగళ
హారతులియ్యా । వాల్మీకముని యాశ్రమములకువచ్చిరి । రాములు వేడుకగాను
నవరత్నఖచిత సింహాసనమూ । నడుమధ్యమున రామునకేసెరి । సింహాసనమున
తాగూర్చుండి । సిరిదొడలపై బాలలనుంచె । వ్యాఘ్రచర్మం వేగముతెచ్చి । వేయించి

సాంభశివులకును । యిద్దరిమద్యను యిచ్చిరిచర్మమున । గూర్చుండెను బ్రహ్మదేవుండు ।
ధర్భాసనములుదళమునవేసి । గూర్చుండెనువసిష్టుడపుడు । వేదములు చదువుచు మహా
మునులంత । వేడుకమీరగగూర్చుండిరిగా । దేవేంద్రాదులు సభచేర్చిరీ । మునికాంతలు
రామునిజూచుటకు । కలసివచ్చిరి కడువేగముగాను । చూడవేనిరాముని సుతులందరు ।
తగుమనసీతకు శ్రీరాములకు । విల్లువిరచిన జానకిని పెండ్లాడెను । వీరుడుసుమ్మీ
రాఘవులంటే । చూడగలిగె యీవేడుకలుమనకు । దేవేంద్రాదులు సభచేర్చిరిగ । యంత
లోనువాల్మీకి మహాముని । యరుంధతినిజూచి ఇటులనిబలికె । యిక యాలస్యముచేయగ
రాదు । రాములకు నభ్యంగనంచెయ్యి । యీపలుకులువిని మునికాంతలందరు ।
ఆయత్నంబులు జేసిరివారూ । ముత్యాలపందిళ్లలోపలా । భమిడిపీటలు అరుంధతిపెట్టి ।
దశరథరాముని దోడుకవచ్చి । దీవించి శిరసంటిరివారూ । పచ్చాకు కచ్చూరాలు వేసిరిగా ।
వొంటికి పిండి నలుగులు బెట్టిరిగా । మున్నూటరవై కాగుళ్లనీళ్లా । నయముగజేసి
యుంచిరివారు । శ్రీగంధంబున ఆటకాళ్ళు కాచిరి । శ్రీరాములకు జలకంబార్చిరీ ।
మెత్తనిపట్టుతో మేనతళ్ళొత్తిరి । కనకపీతాంబ్రము కట్టించిరి । కురులచక్కగా ఆర్చిరి
వారూ । సాంబ్రాణిదీపంబులనువేసిరి । నెరికురులు యార్చిరివారంతా । నేర్పుతో శిగవేసి
రామునికి । దుప్పికొమ్ముమరి మరివారంతా । వజ్రకిరీటం వెన్నెలుమించ । అగరుగందము
పూసిరివారు । కస్తూరితిలకము ఘనముగదిద్దిరి । పసిడి గోలుసులూ పలకల ముడుగులు ।
భుజకీర్తులును మెరయ కట్టుకానుకతో । కట్టిన విలువకానులపేర్లు । ధరియించిరివారు
నవరత్నముల । అంగుళ్యంబులు బిళ్ళమొలత్రాడు । ధరియించె సింహాసనంపై ।
గూర్చొనియుండగా చాటుగాజూచెదను । జానకిదేవి యంతలోను । వాల్మీకిమహాముని
అరుంధతిని । పిలిచిఇట్లనిబలికె । ఇకఆలస్యంచేయగబోకు । జువ్విసమిధలుసూత్రసమిధలు ।
మోదుగసమిధలు మొదలుగ । అశ్వత్థ సమిధలు యాపునేతులు । నల్లనక్షంతలు చేసిరి
వారు । యెట్టనక్షంతలు పచ్చనక్షంతలు । వెండిజారీలలో పుడకంవుంచిరి । భమిడిజారీల
లోనునేతులు । నైవేద్యంబులు యుంచిరివారు । మహామునులు ఋషులువారంత ।
అశ్వత్థా వృక్షమును తరచిరి । అగ్నిహోత్రుని రావించిరపుడు । యవుపాసనము చేయగా
వచ్చె । యవుపాసనములు జేసెడి సమయమునా । అరుంధతినిబిలిచి యిటులనిబలికె ।
యిక ఆలస్యము చేయగబోకు । జానకినిదోడుకురమ్మనెను । ఆమాటలువిని యరుంధతి
అప్పుడు । సీతనురమ్మనెను శీఘ్రముగాను । అదిజూచి బాలలప్పుడు । ఆరుంధతినిబిలిచి
ఇట్లనిబలికె । పసిడిసీతయయోధ్యలోయున్నది । యేలవచ్చునురాఘవయనుమీ । ముందర
యజ్ఞం జానకితోనూ । జేష్ఠిసిసీప మంత్రంబులను । యిప్పుడు యీజానకిరాదు యనుచు ।
జెప్పి యరుంధతిని బొమ్మనిరి । యాపలుకులువిని వాల్మీకుండు । బెదురుతు రాముల

కిటులనిబలికె । సీతకుజలకంబార్చగలేమ । శీఘ్రమున కావించండనెను । పూర్ణేందువద నాగృహమందున్నది । యక్కరలేదని బలికిరిమునులు , యపుపాసనములు యమరగ జేసి । లేచివచ్చిరి శ్రీరాఘవులు । యింతలో వాల్మీకిమహాముని । యరుంధతిని పిలిచి నిటులనిబలికె । యిక యాలస్యముచేయనాకు । ఫలహారములు కావించుమనెనూ । యరుంధతిదేవి యంతటా । నందిధేనువసు ప్రార్థించగా । కల్పవృక్షమా కామధేనువా । గావించు ముందువేగమేయనిరి । పాలుచెక్కెర జున్నుమీగడా । ఫలహారములు బిండి పోకలును । మణుగుపుప్పులు యడకజ్జములు । పూతరేకులు యతిరసములను । బొబ్బట్లు గారెలు మొదలుగాను , పందిళ్ళబంతులు సాగించిరి । తనయులు చుట్టునుబట్టుచురామా । ఫలహారములు చెయ్యగవచ్చె । ఫలహారములు జేసెటి సమయము । నాయరుంధతిని జూచి యిట్లనిబలికె । యికనేల యాలస్యం మసుదురో చేయగబోకు । జానకిని తోడుకురమ్మ నెను । బాలలకు భయమందుచును । నవ్వుతు శ్రీరాముల కిటులనెను । చిన్నదిగనుక సీత యప్పుడు । శ్రీరామా మీపొత్తుకు వచ్చుటకు । తనయుగన్నట్టి తల్లిసీతా । సిగ్గుకాదనిరి దేవియనెను । పొత్తుబెట్టుకోదగు నాగేంద్రశయనా । చిన్నవాడవా రాఘవనీవు । లవుని పొత్తునా పెట్టుకొని । యారగించు శ్రీరామాయనెను । కుశరాజును నీపొత్తున బెట్టుక । యారగించు శ్రీలక్ష్మణుడట్లు । యారగించిలేచి చేతులుకడుక్కొని । చదువులోచనెను శ్రీరామా యంతలోను । వాల్మీకీయనసూయనుపిలచి । స్వర్గలోకము సత్యలోకము , కైలాసగిరి లోకమువారు । మూడులోకములవారు వచ్చేటట్టుగ । విందులు వేగమున చెయ్యండనెను , పూర్వజన్మఫల పుణ్యంచేతా । వేంచేసిరి మనగృహంబులకువారు । సర్వ జనములువచ్చెనువేగ । ముత్యాలపందిళ్ళలోపల । పంచవన్నెలా ముగ్గులుపెట్టిరి । కనకపు పీటలు యరుంధతిపెట్టి , సెంచిమరీ వుదకంబులువుంచిరి । వెండిభమిడి విస్తళ్ళువేసిరి । పాత్రాధికారం పణతులుజేసిరి । పప్పుపూరగాయ వొప్పుగవడ్డించిరి । ప్రథముననే వడ్డించిరి పాయసాన్నంబులు । కందచామ పెండలము వడ్డించినారు । బంతిచిక్కుడుకాయ చిరిపొట్లకాయా । కాకరకాయలు యప్పడాలును । పెక్కు పిండి పంటలును । వెన్నమరగిననెయ్యి లడ్డుమీగడలు యరటికాయలు । మంచి పనువయునకూరలు । పనసయుమొదలైన పాకంబు కూరలు । తాలింపు కూరలును తరుచుగాతెచ్చి । చాలా వడ్డించెను సర్వేశ్వరు బంతి । సగ్గుబియ్యం పాయసము సామపాయసము । సజ్జపాయసాన్నంబులు సఖియవొడ్డించిరి । రాజపుయన్నము రమణిశేఖరులు । సెగపప్పు వడియపెరుగువాసనవల్లా । వలపుపప్పులు నెయ్యిపప్పుగావడ్డించిరి । కమ్మకాచిన కత్రి యావునెయ్యి । కర్పూరపు గిన్నెలతో కాంతవొడ్డించ్రీ । తనయులచుట్టును బట్టుసరాము । కుశరాజునిబొత్తునపెట్టుకొని । ఆరగించిరిరాఘవులు । లవునిపొత్తునపెట్టుకొని । ఆరగించెను

ఆలక్ష్మణుడు । ఆరగించి హస్తములుగడుగుకొని । కర్పూర తాంబూలములువేసి । చిత్రవిచిత్రములు చూచిరాముడు । లక్ష్మీకటాక్షమని మనసునదలచె । యేచిన వచనములు మెల్లనిక్కుల । పూవినవరంగేకు ప్రకారమువికసించె । మన్మథురాణి వసంతమందున । వరలక్ష్మీశృంగారమెటోలు । నీలాలురవికెలు నీటుతోజూచి । వజ్రాలురవికెలు వరుసతో జూచి । కెంపురవికెలు సొంపుతోజూచి । రత్నంపురవికెలు రాయింపరె । యెందులతే జానకి జాడలేకున్న । తలచెనుతనమదిరోపలనప్పుడు । యెక్కడ జానకి యెక్కడి బుద్ధులు । నమ్మరాదుయీమునులందరిని । యీనాడు అడవులలోను । వధియించివచ్చెను లక్ష్మణుడు । జానకిని వధియించినవెనుక । బాలలపెంచిరి కాబోలువీరు । యెన్నడుఋషి పల్లెరుగనుక । ఈవిధమునాతోడితెచ్చేరు । ఆశబెట్టినను మోసబుచ్చిరి । యెంతకానీ జానకి లేదనెను । జానకిబ్రతికున్నట్టియితేను । పలకవ భాషించదనాకేను । యనితలపోయుచు శ్రీరాఘవుడా । బాలలనుపిలిచి యిటులనెను । యేదిరజానకి యెక్కడయున్నది । మిమ్ము కన్నమీయమ్మేదనెను । యేదిర భూలోకమాతయేదిర । యేదిరభూపుత్రిక సీతేదిర । గొప్పకన్నుల పద్మనేత్రేదిర । కమలములోజన్మించిన కాంతేదిర । యీపలుకులవిని బాలకులప్పుడు । మాయమ్మమేమెరుగమనిరి । యిక్కడమిమ్ము యీకానలలో । కనిపెంచిన వారెవ్వరుయనెను । ఆవాల్మీకులా మమ్ములపెంచిరి । అక్షరవిద్యలు జెప్పిరి మాకు । కోటిసూర్యులా కాంతినిమించిన । మలాంగినీ యెరుగరుమీదు । గుండె ఝల్లుమని యేమియుతోచక । యరుంధతినిబిలిచి యిటులనిబలికె । అక్షయముగనీకులంచంపెట్టెదా । జానకిని జూపించుమనెను । యనగ నవ్వుతు యరుంధతప్పుడు । యీలాగే జూపించెదన నెను । పన్నెండేళ్ళనుంచి రాఘవ । పద్మగంధి మిమ్ముయెడబాసి । నిద్రాహారములు నీరు నొల్లాక । నిలచియున్నది మిమ్ముదలచుచు । ప్రాణములతో యున్నదిగద । చనరులోచ నెను శ్రీరాముడంత । వాల్మీకిమహామునియరుంధతినిబిలిచి । యిటులనిపలికె ఏమి రహస్యం । తనకెరిగించుటకు త్వరగరాయనెను । రాజ్యలక్ష్మి యేదనితానడిగె । చూపించు మనెను శ్రీరాఘవులు । యనగ నవ్వుతు బాలులబిలిచి । యికనయినా జూపింతురయనెను । యీపలుకులవిని బాలులప్పుడు । తమచిత్తమె మాకనుమతులనిరి । సంతోషించుతు వాల్మీకుండు । అరుంధతినిబిలిచి యిటులనిబలికె । యికయాలస్యంచేయగబోకు । జానకిశిర సంటితివా యనెను । ముత్యాలపందిళ్ళలోపల । పంచవన్నెల ముగ్గులుపెట్టి । భమిడిపీటను ఆరుంధతీవేసె । గూర్చుండపెట్టెను జానకినైతే । సంపంగితైలమున శిరసంటి । పచ్చ కస్తూరి నలుగులుపెట్టిరి । శ్రీగంధమున అరికాళ్లకాచిరి । సీతకు జలకంబార్చిరి అప్పుడు । పున్నూటరపై కాగులనీళ్ళు । మజ్జనమాడించిరి జానకికి । మెత్తనిబట్టతో మేనితల్లొత్తిరి । కనకపుపట్టుచీర కట్టించిరపుడు । కుందనపు రవికతొడిగించిరి । కుంకుమరేఖదీర్చిరివారు ।

బరిమెళంబులు అలదిరివారు । పాదములకుమ పసుపుల రాసిరి । నవరత్న ఖచితమైన రాగిడిబిళ్ళా । కుందనంజెక్కిన నవరపుకుప్పె । యిరుగడలా సూర్యచంద్రులు । ఖాపిడ బింద్రీలు ధరియించిరి । జేతుల జాకట్లుమెరయగను । చామంతిపువ్వుకడియములు పెట్టిరి । యానాడు మిథిలాపురమందు । ఆడిజాడ పచ్చినమీద నాలసించితిని । జెమటలుతుడుచుచు జనకుడిచ్చిన । ముత్యపుహారము జానకిమెడవేసిరి । యానాడుఅడవులలోపలను । అసురులను జంపివచ్చెడునాడు । దేవలోకమున దేవేంద్రుడు । యిచ్చినసత్రపుపతకం । ఆభరణముల కన్నా అందమైనది । ఆ హారముజానకిమెడవేసిరి । పాతాళమున ఫణీంద్రుడు । బాల ప్రాయమున జానకిని । మాపాలిటికి మహాలక్ష్మియనుచు । మణిరత్నముల హారమునిచ్చె । ఆ హారముజానకి మెడవేసిరి । రావణ కుంభకర్ణులద్రుంచి । జానకిచెరలు విడిపించి । అగ్నిప్రవేశము జేయించిననాడు । సమరాసురులు జూచుచుయుండ । అగ్నిహోత్రుడు మెచ్చియిచ్చెను । ఆణిముత్యములహారంబొకటి । అన్నిటికన్న అందమయినదే । ఆహారము జానకిమెడవేసిరి । సూర్యుడుమెచ్చి యిచ్చినదనుచు । చంద్రహారము జానకిమెడను వేసిరి । యింద్రుడుమెచ్చి యిచ్చినదనుచు । యింద్రనీలహారము వేసిరి । విల్లువిరచిన వరహావతారులు । సీతాకల్యాణ దినమునాడు । సంతోషింపుచు సభవారంతా । మెచ్చి యిచ్చిన పచ్చలపతకము । అన్నిటికైనా అందమైనది । ఆ హారముజానకిమెడవేసిరి । కమలనాభూలా కాళ్ళుకడిగియా । కన్యాదానములు జేసిననాడు । వజ్రములకట్టు జనకుడిచ్చెను । సీతమొలను శృంగారించిరిగ । నవరత్నంబుల వడ్డాణమిచ్చిరి । మొహరీలపేర్లు ధరించిరివారు । పచ్చలభుజపులు పందిళ్ళకుడు । కనకపుగాజులు పందిటదండలు । గుత్తపుజాకెట్లు జారయమ్మలను । కంకణసూడిగంబులు సొంపుగనుంచిరి । అందెలు గొలుసులు కడియంబులు కనకపుగజ్జల కాళ్ళకుయుంచిరి । మట్టెలుపిల్లేళ్ల మొదలుగను । చిటికెనబొద్దులు శీలమట్టెలను । మేలయినపంకీల వడ్డాణము । వరహాలపేర్లుతథ్యంబుగ వేసిరి । తళుక్కుమనియటి కమ్మలు । బంగరు జడవేసిరిజానకికి । మొగలరేకుల మల్లె మొగ్గల । చామంతిదండల శిఖపైచుట్టి । సర్వాభరణా లలంకరించిరి । సర్వశృంగారము చేసిరివారు । అంతలోను భూమిజకడజనుదెంచిరీ । ఆమునికాంతల కిట్లనిబలికె । చిన్నది గనుక సీతయప్పుడు । తనయులకన్నట్టి తల్లిసీత । జడవేయుటకు తగదుజానకికి । కొప్పు అమరక వుంచండి । ఆపలుకులువిని అరుంధతియప్పుడు । భూదేవికి తా నిట్లనిపలికె । పట్టపుదేవి జానకిగనుక । జడవేయుటయది ధర్మంబనెను । పసుపులకూడి కసువేసుకగ । కప్పుపట్టుశాలువ వేసినారు । అంతలోను భూమిజచనుదెంచి । యదిచూచి భూదేవిట్లనెను । యోగవిసెనదిష్టిగవిసె ననుచును । సల్లపట్టుశాలువ వేయించె । అంతలోనువాల్మీకి మహాముని । అరుంధతిని పిలిచి యిట్లనిపలికె । యింతఆలస్యం చేయవద్దు । పైడిమేడలు

బాగుగచేసి । ఫలజాతులను దెప్పించండి । పానుపు వేయించుడు రామునికనెను । ఆపలు
కులువిని యరుంధతియప్పుడు । భమిడిమేడల బాగులుచేయించె । వేడుకొలువులాకనకపు
మేడలోపలకు । పగడంపుతరికోళ్ల పట్టిమంచములు । పట్టెమంచంవాల్చెవరు సమరబరచి ।
యిరుదిశల తలగడలు యింతులువుంచిరి । నేత్రాన పట్టుబస్నిద మెప్పుబఱచి । పరిమళా
దులు పాన్పుపై నిండాపోసిరి । విష్ణుకు ప్రీతైన విరజాజువులు । ఆమంచిపాన్పున అవి
చాలబఱచిరి । స్వామికిప్రీతైన సన్నజాజులు । ఆమంచిపాన్పున అవిచాలబఱచి । యెన్నో
తెచ్చారుపారుజాతాలు । మోపులాది తెచ్చారు మొగలిపువ్వులు । కావిళ్లతెచ్చారు కలువ
పువ్వులు । ప్రొద్దున్నెపూసిన బొండుమల్లెలు । జానకిపెంచినవి జాజిపుష్పములు । మధ్యా
నంపూచినవి మంకెన్నపువ్వులు । సొంపుగ పూసినవి సంపెంగపూలు । అవిపోయి
పూసినవి మందారపుప్పులు । అవిపోయిపూసిన నీలాంబరములు । పందిళ్లబూసినవి పాదు
జాతములు । తొడిమెలుతీయించి అవిచాలబరచి । ఘనముగపూచినవి కనకాంబరాలు ।
వానలకు బూసినవి వాడంబరాలు । వేళకుపూసినవి పేరుమల్లెలు । అచ్చమైనపచ్చచామంతి
పూలు । తెల్లచామంతులు చెంగల్వపువ్వులు । మరువమూకెరుపమా మంచివననము ।
బంగారు పళ్లెముల యింపుతో యుంచిరీ । ముత్యాల తోరణములు గట్టిరి । పావాలుతెచ్చియు
అచ్చోటయుంచిరీ । కనకపుగిన్నెలతోగంధములుంచిరీ । మాణిక్యస్తంభాల దీపాలుంచిరీ ।
నిలువుటద్దములు వన్నెలుమించ । మాణిక్య దీపాలుమతివెలుగుతుండె । హేమకలశముల
జలములుతెచ్చి । యెడమ భాగమున వుంచిరివారు । కూర్చుండెటందుకుకుర్చీలు । కుడిభాగ
మున వుంచిరివారు । దబ్బపండ్లుమంచి దానిమ్మపండ్లు । నిమ్మపండ్లు మంచినేరేడిపండ్లు ।
అరటిపండ్లుమంచి మామిడిపండ్లు । జామపండ్లు మంచిజంబీరపండ్లు । పనసపండ్లు
పంపర పనాశపండ్లు । కమలాఫలములు ద్రాక్షఫలములు । సీతాఫలములు గంగ
రేగులు । ఫలపండ్లుమంచి యారువెలగపండ్లు । చేతసుఖర్జూర ఫలములు । పానుపు
పరసమ వుంచిరివారు । గరిమల్లెదండలు గప్పిరీ పానుపుపయిని । పచ్చిపోకలు
పండుటాకులు । పరిమళాదులు వుంచిరీవారు । అత్తరు అగరు పన్నీరులును ।
మగువసీతారాముల పానుపుగన । యెవరికి కలిగున్నది యనిబలుకుదురు । లక్ష్మి
కటాక్షము రామునిగృహము । చూడగలిగె మనకందరికనిరీ । అదిచూచి బాలలప్పుడు ।
గ్రక్కున జానకికదకేతెంచి । అల్లంతటతమ తల్లినిచూచి । అతియాశ్చర్యంబున అద్భుత
పడిరీ । యిన్నిదినములనుంచి అమ్మనుచూచితే । యింతవింత కనుపించగాలేదు ।
ఆదిమూర్తి నెడబాసియిచ్చట । అంధకారము పఱెవున్నదీనుమ్మా । ఆదివిష్ణు చనుదెంచిన
వెనుక । ఆదిలక్ష్మిముఖ పద్మంచూడు । పదియారు పూర్ణకళలతో । పద్మగంధి నిండున్న
దనిరీ । యిన్నికళలుగల మనజానకిముఖము । అజుదెట్లు వ్రాసెను అపమ్పలతిపగ ।

ఆపలుకులవిని కుశుడప్పుడును । తమ్మునితో తానిట్లనిబలికె । యడవులతిరిగితె అమ్మకులోపము । యజురుద్రాదులు మెచ్చగలేదా । ఆరావణుని జంపుటకొఱకు । ఆవిష్ణువు అవతారంయెత్తి । జగముపొగడగ సురులుమెచ్చగా । జానకిచెలు యుండగవలసె । కాంతిగలిగిన ముఖముగనుకనే । కమలాక్షునికి సతియైబుట్టె సిరిముఖముసగల సీతగనుకనే । చక్రవర్తి గర్భంబునబుట్టె । ఆజగములనేలేటి జనకుడ నగను । జెప్పశక్యంబగునామనకు । రాజ్యములేచెటి రాముడననగను । తలచుటమున తర మౌనయనెను । తల్లినితప్పక జూడగరాదు । ముత్యాల హారంబులు సవరింతును । తల్లి వంకాచేరిన బాలలు । కలకలనవ్వుచు పాలింపుచును । పాలుతాగేటి సమయమందున । తల్లిముఖముజూచియిట్లనిరీ । పరమపతివ్రతను నేనేయనుచు । పాదంబులకు మ్రొక్కుమి యమ్మ । కఠినహృదయమే కమలాక్షుడికి । ఖడ్గంబున ఖండించునేమో । గర్భిణీస్త్రీయని కనికరించకా । వదియించ వనములకంపేడా । యలవిగాని బ్రహ్మాంతముపంటి । యగ్నిలో తొక్కించెను యానాడు । నాటిరాముడు కాడానేడు । పతియనినమ్మకు అమ్మరోసీపు । ఆపలుకవిని జానకప్పుడు । తనయులతో తానిటులనిబలికె । పతిబ్రతి మాలుట ధర్మంగాదు । పతివ్రతగుణములుగావనిబలికె । ఆరాముడిపై యమ్మరోసీకు । యెక్కువ ప్రేమలుకలిగుంటేను । యప్పుడెజెప్పగ రాదాయమ్మ । తాతవెంటబంపింతు మనిన్ను । నిష్ఠూరములు మాకుయేటికె । నీకుజెప్ప మేమెంతటివారము । రాముడిచ్చటికి రాడేమిటికే । యంతపంతము మాకేమిటికే । మముబిడనాడే నట్లయితేను । మాటాడవే రాములతోను । మాపయిచాల దయగలిగుంటే । జెప్పినట్లుగా జెయ్యవెఅమ్మ । రాముడొచ్చి బతిమాలేదాకా । నేనంతవచ్చి బలికేదాకా । శరణనిరాముడు పిలిచేదాకా । మాటాడక యుండవె యమ్మా । సీతారాములకు కనబడకుంట । యుపాయం బున్నది యనిరీ । చిలకలచంద్రిక యప్పుడెతెచ్చి । సీతకు తెలవేయించిరివారు । యెరుగనివానివలెనేయుండు । తండ్రిసన్నిధికి తమరేతెంచిరీ । తల్లికేమోరాశిక బన్నొచ్చిరి । మొలకనవ్వులా ముద్దయితోచె । అంతలోన వాల్మీకిమహాముని । వారిసన్నిధికి తమరేతెంచి । చాలప్రొద్దు మించిపోయినది । స్వామివారి అంతఃపురములను । ఆదిలక్ష్మి పలుకోపములుంచగ । యదుగుమనుచుబల్కె వాల్మీకి । ఆపలుకులవిని యతివేగ మున । సేనలకుసెలవిచ్చెను రాముడు । సేనలకు సెలవులిచ్చినపిమ్మట । తమ్ములకు సెలవిచ్చెను రాము । తనయులచేతులబట్టుకు యప్పుడు । యంతఃపురము లోపలికొచ్చె । యల్లదిగో జూడని తండ్రికిజూపి । తిరిగివచ్చెను శీఘ్రంబునను । బహుజాగ్రతయనితల్లికి జెప్పి । జాలకత్రలా వెంటనిలుచుండ్రి । మటిపాదంబులు ముందరయుంచి । కూష్మాష తారలు గృహమేజొచ్చె । బాసినట్టుగ పరమాత్ముండు । పాన్పుపయినికూర్చుండెనురాము ।

వొకగడియ వొకయుగమాయెను । లేచివేగమున శ్రీరాఘవులు । యేమితోచక అటునిటు జూచుచు । పాన్పుపైని కూర్చుండెనువేగా । యేదిజానకి జాడలులేవు । సీతగాదుయది చిలుకలచంద్రిక । కళ్లుచీకటులు కమ్మెనురాముడికి । తెఱచాటున జానకినేచూచి । పన్నెండేళ్లాయెపడతి నిన్నెడబాసి । పరస్త్రీలనెరుగను పంకజముఖుడను । యదినీవునమ్మకుంటేను వినవేజానకి । నీవుతప్పస్త్రీలెల్లనుతల్లి కౌసల్యాదేవికిసమము । యదినీవునమ్మకుంటేను । నీవు తప్పస్త్రీలెల్లామాతల్లికైకమ్మదేవిసమము । ఆదినీవునమ్మకుంటేను । నీపుతప్పస్త్రీలెల్ల । మాతల్లి సుమిత్రాదేవిసమము । యదినీవునమ్మకుంటేనునీవుతప్పస్త్రీలెల్ల । మాయక్క శాంతమ్మసమము । పద్మగంధినీవేతెంచకుండినా । ప్రాణములునిలువవుగనుక । నేనుపిలిచినపలుకవుమాటాడవు । నేరమునావలన కలదనిపలికె । వెనుకటిమాటలు తలచకేసీతా । విరహముతీర్చవె జానకి యనెను । తనసాటివాడె యింద్రుడు । ఘజముదించడు తనపతియైన । తనసాటివాడె చంద్రుడు । జడలదించడు తనపతినయిన । తనసాటివాడె బ్రహ్మదేవుడు । జోడెడబాసి యుండడుయెపుడు । సాటివారలో చవకచేతువ । శరణుజానకి రమ్మనిపిలిచె । శ్రీలక్ష్మినీ వేతెంచకుంటివ । శిఖయజ్ఞోపవీతములు తీసుకొని । కావివస్త్రములు కట్టుకునేను । యీమాటలువిని జానకిదేవి । తనయులువినగా దానిట్లనెను । పతివ్రతిమాలిన తరువాత యినా । పతులను యోచింపకయుంటేను । పాపములే ప్రాప్తించునుయనెను । ఆమాటలు విని బాలలప్పుడు । తల్లడిల్లి జననికిట్లనిరీ । యికటువయిన మాట్లాడకయుంటె । ఆది లక్ష్మియేతెంచకయుంటె । పాపంబులు ప్రాప్తించునుయనిరీ । ఆపలుకులువిని జానకి దేవి । గ్రక్కునరాముల కడకేతెంచి । గజ్జలపాదం ధరణిమోయగా । అందెలుగపకించి విడువగను । అందెలుగదల హృదయానందం బారగా । తెలుపనగుబాపిట చేయలువాల । కుచమ్ముల సందులనడుమా । నక్షత్రపుహారముల్ మెఱయ । వజ్రాలగుత్తులు యింపుతో మెఱయ । ముత్యాలహారమణికట్లడమిలంగా । జాలరుముత్యాల మేలుట్టికుచ్ఛ । గంధపువాసనలందంమీర । నామకరణమున రామచిలుకలు । రామరామాయని నాథంజేయ । వల్లెవాటు కొంగొప్పు లమరగా । వయ్యారముతో వచ్చెనుసీత । శ్రీలక్ష్మితో మనము సరిరాలేమని । వేసంబులు తలలువంచుకొనే । మహలక్ష్మితోమనము సరిరాలేమని । మాణిక్యంబులు దీప్తితగ్గించె । వయ్యారమ్మకు సరిరాలేమని । మత్తగజములు లజ్జించెనుగా । సీతనడకకు సరిరాలేమని । రాజహంసలు లజ్జించెనుగా । సీతముఖముతో సరిరాలేమని । పూర్ణచంద్రుడు లజ్జించెనుగా । సీతనాసికముతో సరిరాలేమని । తిలపుష్పములు లజ్జించెనుగా । సీతపెదిమలకు సరిరాలేమని । పగడపుతీగెలు లజ్జించెనుగా । సీతకన్నులకు సరిరాలేమని । కలువరేకులు లజ్జించెనుగా । సీతకనుబొమలకు సరిరాలేమని । సింగినివళు లజ్జించెనుగా । సీత పలుకులతో సరిరాలేమని । మల్లెమొగ్గలు లజ్జించెనుగా । సీతదంతములకు సరిరాలేమని ।

దానిమ్మగింజలు లజ్జించెనుగా । సీతలలాటమునకు సరిరాలేమని । బాలచంద్రులు లజ్జించెనుగా । సీతచెక్కిళ్ళకు సరిరాలేమని । జెక్కుటద్దములు లజ్జించెనుగా । సీతకురులతో సరిరాలేమని । గండుతుమ్మెదలు లజ్జించెనుగా । సీతకర్ణములకు సరిరాలేమని । శ్రీకారంబులు లజ్జించెనుగా । సీతనేత్రంబులకు సరిరాలేమని । నేరేడిపళ్లు లజ్జించెనుగా । సీతకడుపుతో సరిరాలేమని । కదళివస్త్రములు లజ్జించెనుగా । సీతవీపుతో సరిరాలేమని । సుడిగుండము లజ్జించెనుగా । సీతతొడలతో సరిరాలేమని । అరటిబోదెలు లజ్జించెనుగా । జనకజచేతులకు సరిరాలేమని । చెరుకుగోలలు లజ్జించెనుగా । జానకిదండలకు సరిరాలేమని । కయమూటలు లజ్జించెనుగా । సీతయఱచేతులకు సరిరాలేమని । చిగురుటాకులు లజ్జించెనుగ । జానకివేళ్ళకు సరిరాలేకను । పెసరకాలు వెనుదీసె । జానకివేళ్ళకు సరిపోలేకను । జీలుగుముక్కలూ వెనుదీసె । జానకిశిరోకంఠంబుతో సరిపోలకను । పొన్నకాయలు వెనుదీసె । జానకికంఠంబు సరిపోలకను । శివునిశంఖంబూ వెనుదీసె । జానకి స్వరముతో సరిపోలక । గండుకోవెలలు వెనుదీసె । జానకిపలువలాకు సరిపోలక । రామచిలుకలూ వెనుదీసె । జానకిపక్కదసంబుకు సరిపోలక । స్త్రీలందరు వెనుదీసిరి । లత్తుగుజాకట్టుజారగను । జనుదెంచెనుజానకి సంభ్రమమునా । అల్లంతటనే జానకిజూచి । కళ్లజీకటిగమ్మె రామునికి । ఎదురుగజనుదెంచెను శ్రీరాములు । పతిపాదపద్మముల పైబడెను । పాదముల పయిబడియున్న । ప్రాణసతినెత్తి బరువుపైతీసెను । శ్రీరాములు యిక్కడుండుటకు । యిరవుగాదనుచు గ్రక్కునబాలలూ ఆపలకెళ్ళిరీ । పయినున్న అంగవస్త్రంబులుదీసి । బంచపుగుల్లాలయి బరుచుకునీ । పంచకావ్యంబులుబఠన చేయుచు । పవ్వళించిరీ బాలలూతమరు । జానకినిరాములను గలిపితిమనుచు । చింతలేకను నిద్రించిరివారు । బిగియకౌగిటను జేర్చెనురాము । ఆకులమడుపులు యందించుచును । నఖమునఖము గోటికియందించె । వెయ్యివేల దీపములువెల్గగా । వెలదితో భోగించెను శ్రీరాము । లక్షవేలదీపములు వెలగగా । లక్ష్మితోభోగించె శ్రీరాము । కోటివేలదీపములు వెల్గగా । గోవిందుడు తనప్రాణసతితోకూడె । లేచివేగంబున వేగంబునను । పాదపదంబులు కడిగెను । శ్రీరాముపాద ప్రక్షాళణంబు । పాన్పుపయిని కూర్చుండెనుతాను । పద్మగంధి హస్తములుబట్టుకు । మితిలేని వేడుకలనుదొందె । వాసుగు తరుసవా గిరిమల్లెలను । చామంతులు సన్నజాజులును । యీవెనలతో బుచ్చుకు । అప్పుడువరలక్ష్మి విసరుచు నిలుచుండె । యలసురిటీవి మనకువద్దనుచు । యందుకొనెను శ్రీరాఘవులప్పుడు । పాదసేవలూ చేయుచుతాను । అయోధ్యందాకుశలమయనెను । అత్తలమగ్గరనడిగెసీత । యితరమైనా బంధువులనడిగె । యరయగ ఋష్యశృంగుని కాంతశాంతనడిగెను । జానకిదేవి నిన్ను మఱచి సుఖమునవున్నారు । చెల్లెలనుయడిగెనుసీత । మిథిలాపట్నంబులో యున్నవారిని ।

తల్లితండ్రిని యడిగెనుసీత । అందరినియడిగిన పిమ్మట యప్పుడు । యజ్ఞంబుచేసితిరి
మీరనెను । రాఘవసోమయాజులా అయితిరి । కనకసీతా సామిదేవాయెను । ముత్యాల
మొగసాలలోపల । జాజీలుమడిచింది తనకయ్యితె । ప్రాప్తి లేదాయెను । యనుచుపలికె
దాబడలెను । యపుడుకన్నుల జలంబులుగ్రమ్మి । గురియగా కౌగిలించుకొని శ్రీరాఘవులు ,
చిలుకల జంద్రికలప్పుడుతీసి । సీతకన్నుల వరషంతుడిచె । ఆదరంబున జానకినందుకు ,
మెల్లనారాఘవుడు యిట్లనిబలికె । యజ్ఞముగాదే జానకి తనకు । యమపురమువలెనున్నది
సీత । యయోధ్యగాదు కోమలినీకు । అహంకారమువలె నున్నదిసుమ్మి । సీతనీవులేని
పట్నము । చీకటికమ్మి యున్నదిసుమ్మి । జానకినీవులేని యయోధ్య । జనహీనంబయి
యున్నదితనకు । చిలుకలేని పంజరము వలెను । చిన్నమనసంతాను । యాగపుయశ్వం
బట్టుకుకట్టి । యెన్నిచిక్కుల బెట్టిరేనన్ను । తనయులనే అశ్వంబును కట్టించి । యెరుగ
నట్లుయడిగెదవా । నీవెన్నితపంబులచేసి కంటివే । యెన్నటికి యిటువంటి పుత్రులుకలుగా ,
యుద్ధరంగంబున బాలలూనన్ను । ఆడినమాటలు యేమనిజెప్పుదు । శూరత్వమైనపలుకులు
పలికితె । పంచదార ములకలవలెయుండె । యెన్నిమాటలుమమ్ము అదలించియడిగిన ,
మొలకచిన్ని ముద్దులుగులికెనే । ముద్దులు గులికేటి తనయులు అయితె । మిమ్మబోలి
యుందురు శ్రీరామా । ఆనాడడవులకు మీరేతేంచె । ప్రాణంబు విడిచెను దశరథులూ
తనయులులేకా తపములుచేసితె । కలిగిన పుత్రులు కనుకనుమీకు । ప్రేమగలతండ్రులు
మీరయితేను । యయోధ్యకు బలికాయమనగలర । గర్భిణీస్త్రీయని కనికరించకా ,
వధియించెనా వనములకంపిరీ । అలవిగాని బ్రహ్మాండమువంటి । యగ్నిలోత్రొక్కించర
ఆనాడు । గాననావిధి పూర్వమైనా । గోరికలడవుల పాలవుచెరుగ । యీవిధమునా
అడవులలోపలను । తనయుల చూచుచు దానిలుచుండె । బాలునిబాణమునబడవేసి ,
అయోధ్యకు బలిసేయమనినారు । ప్రేమగలతండ్రులు మీరనిపలికె , ఆపలుకులవిని
శ్రీరాఘవుడు । తలచుకుజానకి కిట్లనెను । పూర్వజన్మమున చేసినఫలము । యనుభవించక
తీరదుసుమ్మి । యయోధ్య మహారాజుకి తనయుడవయ్యి । యడవులలో సంచ
రించగాలేదా । తలిదండ్రుల రాజ్యమువిడిచి । వొంటిగా వనవాసములేమీ । తనయులను
మేమెరుగకుండినా । తగనిప్రేమలు కలిగెనుమాకు । మనసున కోపముయీర్ష్యముంచుకు ,
కనబడకుండిన జానకితనకు । ఆపలుకులవినిజానకప్పుడు । పాదములపయి వొరిగెనుసీత ।
పాదముల పయినున్న ప్రాణసతినెత్తి । పాన్పుపైకి తీసెనురాము । అప్పుడు జానకి
అతివినయంబున । వొప్పుతోరాజు కిటులనిబలికె । వాల్మీకుడునన్ను తోడుకొనిరాగ ।
వద్దనివాదించి మీసుతులూ । బాలుచేసినదంతజెప్పి । దయయుంచుమనె తనయులమీదా ।
ఆపలుకులువిని శ్రీరాఘవుడు । నవ్వుతుజానకి కిట్లనిబలికె । అక్కడికొచ్చి అయోధ్య

లోపల । చేసినచిత్రము లేమనిజెపుదు । ముంమగాను మమ్మందర్నిజంపిరీ । ఆవెనుక
లగ్గలకెక్కిరిగా । భమిడీమేడలను పాడుచేసి । బురుజులగూలవేసిరీ । వీర రాజులేనిదా
యీరాజ్యంబు । రాజుయుంటె యుద్ధానికిర్నాడా । మూలనేల దాగున్నాడనిరీ । ముందర
యుద్ధానికి రమ్మనిరీ । దాగియుంకుట శౌర్యముగాదు । దాతలేనిదా యీపట్నంబు । ఆడిన
మాటలకు యేమనిజెప్పుదును । అమృతపు గుటకలవలనేయుండె । అత్తరీ దాదిని
చంపిరా । అయ్యొయ్యోయని బలికెనుసీతా । కైకయత్తకుకోపమువచ్చి । యేమి సేతును
యెరుగనిసుతులు । మైవేంత్లప్రాయము మొదలుకొని । యాడినమాటలకు యన్నిజెప్పి ।
అక్కడినుండి యమ్మరోసీవు । యిక్కడికొచ్చిన కారణమేమనిరి । అక్కడయేమి
నేరముజేస్తివో । జెప్పుసంబెఖండితుమనిరి । బాలులుతనను యడిగినవిధము । పూస
గ్రుచ్చినట్లుతాజెప్పి । ఆపలుకులవిని శ్రీరాఘవులు । చిరునవ్వునవ్వి యిటులనెను । నీవు
చేసినతీరుపుగాదా । క్షితిసుతనీవరసుతులకుయనెను । తాను చేసినతీరుగాదు । తండ్రులపోలిక
తనయులకు యనెను । యెవ్వరికీవిధమని యెరిగించకు । రవ్వశాయకే బాలలనీ । రవ్వలు
లేక యుండిర రాఘవా । మూడు లోకములు మ్రోగెనుయుద్ధం । నేపిలిచితె యేతెంతురో
రారో । నీవేబిలవవే జానకియనెను । ఆపలుకులవిని జానకీదేవి । నవ్వుతుబాలుర యిట్లని
పిలిచె । నిర్దయులైనట్టిమీతండ్రికి దయవచ్చె । నాతండ్రులార రారోయి । కరుణాకటాక్షులు
మీతండ్రికిదయవచ్చె । నాతండ్రులార రారోయి । రాజరాజేంద్రులు మీతండ్రికిదయవచ్చె ।
నాతండ్రులారరారోయి । మాతండ్రిజనకచక్రవర్తి రాజారావోయి । మామామదశరథులు
రావోయి । అడవులలో మనముంటిమి అనుచు । ఆదిమూర్తికిదయవచ్చె । వనవాసంబులు
విడిపించుటకు । వనజాక్షుడు తానిటకేతెంచే । సకలభోగములు కలిగెనుమీకు । అతిశీఘ్ర
ముగా రమ్మనిపిలిచే । ఆపలుకులవిని లవుండప్పుడు । యులికిపడుతు దిగ్గునలేచె ।
కనులనెత్తురు నిప్పులురాలగా । లేతెమ్మని అన్నను తాలేపె । అన్నామనయమ్మ పిలుచుతు
యున్నది । అతివేగము రమ్మనిపిలిచె । యాధివిష్ణు చేశాడో అన్నరోలెమ్మని । లవుడా
దంతపుతలుపులు తటుకునతన్నిరి । పగడపు ఘడియలు ఘల్లుమని వీడెను । చను
దెంచిరి బాలలు । వేగమురాజూచి సంతోషించిరివారు । సీతారాములు గూడున్నారు ।
జింతలేమిలేవని పలుకుచురు । అమ్మవేగముగా రమ్మనట్లు । స్వప్నమాయెన
తమ్ముడనీకు । సతీపతులు గూడు కొన్నగృహములో । సరసరములాడెడి
సమయమును । తనయులైన దరిసుండగరాదు । జనుదెంచుటయది దోషము
సుమ్మీ । ఆపలుకులువిని లవుండప్పుడు । అమ్మ పిలుచుట నిజమేయనెను । అమ్మా
మమ్ముల పిలిచితివెందుకు । చేతులుముడుచుకు నిలుచుండిరిగా । అదిచూచి శ్రీరాము
లప్పుడు । నవ్వుతుసీతతో యిటులనిబలికె । ఎంతపుణ్యమే జానకినీది । వినయవిధేయత

కలిగినసుతులు, మాపై క్రోధము మళ్ళగలేదు । మనవిజెప్పవె జానకీయనెను । బాలల నిద్దరిని దోడుకవచ్చి । పాదములపై వేసెనుసీతా । అనుసలపైనున్న తనయులనెత్తి । యెత్తికౌగలించెను శ్రీరాము । తొడమధ్యమున బాలలనుంచుక । చుంచుదువ్వి ముద్దులు పెట్టుకొనే । పళ్లుఫలములు పళ్ళెరాలందుక । అందిచ్చె బాలలకపుడు । అందుకుబాలలు ఆనందమునా । ఆరగించిరి అతివేడుకతోను । యిరుగడల బాలలనుంచుకొని । కర్పూరపు తాంబూలమువేసె । వొకవైపున యీలవకుశరాజు । వొకవైపున యీజానకీదేవి । వీనెనల చేబుచ్చుక విసురుచు । సౌఖ్యంచేసిరి వారికిప్పుడు । బాల్యప్రౌఢ్యమించుకపోయింది । చాలు చాలుయిక మా సేవలుయనెను । కుడిభాగమున కుశలవులను । యెడమభాగమున జానకీ దేవి । పవళించినాపరమాత్ముడు । తలబోసెను తమత్మమలోను । తల్లిలమాటలు వినక జెడితివి । తమ్ములమనవులు విననైతినిగా । శాంతమాటలకు మాయబలికితి । యెందప జెప్పిన విననైతినిగా । బాలలకు యిడుములు పెట్టితిని । భారంబుబాధల పెట్టితిననెను । నిందలేని నేరముకలిపించి । సతినిజంపుమని బంపితినినేను । పరమపతివ్రతే జానకిగనుక । పగసాధించి బలికెసునాతో । కనకసీతతో యజ్ఞంచేసి । కానినిందలు పొందితినేను । బాలుల పైని పగసాధించితి । పాపముల కొడిగట్టితినేను । పార్వతిబలమున బ్రతికిరిగాని । బంతగించినే చంపుదునంటి । బాలల నప్పుడుబట్టిపంపితె । ప్రాణములతో నుండను నేనిపుడు । అనిచింతింపుచు శ్రీరాములు । కన్నులవర్షం గురిపించెను । సీతమేలుకొని చివ్వునలేచి, రాముకన్నులా జలములుతుడిచె । సంతోషింప సమయమురాఘవా । చింతిం చుటకు కారణంబేమి । శాంతపయిని స్వప్నములాయెనా । తలచితిర తల్లులమదిలోను । తల్లుల తలచుట లేదుజానకి । తనయులయిడుమలు తలచుచుంటి । దైవవశములు తప్పవస స్వామి । చింతించుటకిక పనిలేదనెను । యిక్కడుండెననియిడుమలులేవు । యెన్నిభాషల చేసెనువాల్మికులు । పరిపరివిధములఫలభక్ష్యములు । బాలలకిచ్చి పెంచెనుయతడు । అక్షర విద్యలు ఘనమంత్రములు । యనేకవిద్యలు యన్నినేర్పిరీ । జనకునిమారుగ వాల్మీకుడు బాలల్నాతనుపోషించె । అచ్చటనుండుటచేతజానకి । ఇంతప్రవీణతకలిగెనుసుమ్మీ । ఆనంద మాయెను రామునిమనసు । సతి సుతులతో సంతోషమున । పవళించె నాపరమాత్ముండు । నిదురించెను నీలవర్ణుండు । యంతలోను వాల్మీకమహాముని । యతివేగమునాలేచెను । దేవేంద్రిదేవతులు ముప్పయికోట్ల మునులెల్ల । యిరువైకోట్ల సురులు తమరు । పార్వతీ శ్వరులు మేలుకొలిపే । శ్రీ రామచంద్రులచేత పూజలుగొన్న । మధుర సుందరనాథా మేలుకో । జంబునేరేళ్ళా క్రిందను వెలసిన । జంబుకేశ్వర లింగా మేలుకో । మరిచూచిరీ తాబలిలోవెలసిన । మాత్రుభూతేశ్వరుడా మేలుకో । తీరుగాకావేరి తీరమందువున్న । కుంభ మల్లీశ్వరుడా మేలుకో । మరిమరికోరికా లిచ్చుచున్నట్టి । కరివరదరాజస్వామి మేలుకో ।

తీపగా కాళహస్తి తీరమందుయున్న । వాయులింగేశ్వరా మేలుకో । జగములకెల్లను తేజరిల్లు । శ్రీ తేజలింగేశ్వరా మేలుకో । ముప్పయిమూడుకోట్లమునులు । మీదరిశనముగోరి నిరీక్షించి యున్నారు మేలుకో । తీరుగ్గాశిపకాశీ పురమందువెలసిన । కాశీవిశ్వేశ్వరుడా మేలుకో । అరవై యారుకోట్ల అమరేంద్రాదులు । నిలిచియుండిరిస్వామి మేలుకో । తెల్ల వారవచ్చె తొలికోడి గూసింది । తపములకు వేళాయె మేలుకో । తల్లి శ్రీ త్రిపురాంబ జగదాంబ । భ్రమరాంబా మేలుకో । మహిషాసురుబట్టి మర్ధించితివమ్మ । మాణిక్యాంబ తల్లి మేలుకో । రాజ రాజేశ్వరిమణి శ్రీవిశ్వేశ్వరీ । అన్నపూర్ణతల్లి మేలుకో । సోమశేఖరరాణి త్రిపురసుందరవల్లి । భూతనాథునితోడ మేలుకో । బ్రహ్మసరస్వతిమిము ప్రార్థించుచున్నారు । పార్వతీయమ్మా మేలుకో । పార్వతీశ్వరులు వరుగునలేచిరి । సభవారంతలేచిరి సంభ్రము గను । అందరిని చూచి అందరప్పుడు । సీతా రాములను మేలుకొలిపిరి ।

మే లు కొ లు పు.

వైకుంఠవాసుడా వరలక్ష్మీవల్లభుడా । సీతాసమేతుడా మేలుకో । వాల్మీకమునులంత నీ దరిశనముగోరి । నిరీక్షించి యున్నారు మేలుకో । తెల్లఏనుగవచ్చి వాకిటయున్నదీ । నల్లని నాస్వామి మేలుకో । కల్లగాదురజగమెల్లయేలెడు । రఘువల్లభానికనిద్ర మేలుకో । పరమ భక్తులునిన్ను ప్రార్థించుచున్నారు । పన్నగాధిపత్సలా మేలుకో । తూరుపు దిశఅంతా తెలు పెక్కియున్నది । భానుడుదయించెనే మేలుకో । రాజ్యాభిరాముడ రాజీవదళనేత్ర । రఘురామ చంద్రుడ మేలుకో । అత్రివసిష్టాదిమునులు మీకృపగోరి । పాత్రులై యున్నారు మేలుకో । దేవేంద్రాదులు దేవతలందరు । తెలివొందిరో స్వామి మేలుకో । పుత్రు లానతితోను పుండరీకాక్షుడా । పురుహూతమిత్రుడ మెలుకో । పార్వతీశ్వర బ్రహ్మ సరస్వతులు లేచిరి । పాలసముద్రశయన మేలుకో । మేలుకోశ్రీరామ మేలుకోజయరామ । సీతతోగూడుకు సింహాసనమెక్కి । ప్రజలు పార్థించగ మేలుకో । కొక్కొరోకోయని కోళ్ళుకుయ్యగను । కిలకిల కిలకిల చిలుకలుబలుక । కలకల కలకల రాజహంసలు । గోరు వంబులు కొమ్మలమీద । చక్రవాకములు జెముడుకాకులు । పావురములు పక్షులు బలుకను । ఆపిలాడెడి సందడి వినుచు । లవకుశరాజులు లేచిరియపుడు । సీతారాముల మేలుకొలిపిరి । అంతఃపురములకేపోయి అమ్మా । తనయుల చేతుల బట్టుకుతామ । చమరులోకిచనెను శ్రీరాము । ముఖమజ్జనములు గావించిరప్పుడు । స్నానమునకువేంచేతామనిరి । అరవై కోట్ల అమరేంద్రాదులు । ముప్పైకోట్ల మునులందరును । అజరుద్రాదులు తనయులుతమరు । ఆజాహ్నవీ తీరమ్మునకు జనిరి । స్నానాదులను వేగముగావించి । వాల్మీకుగృహముకు జనుదెంచిరి । సేనలతోను తమ్ములతోను । తనయులతో భుజియించెనురాము । ఆరగించి

హస్తములు కడుక్కొని । కర్పూరపుతాంబూలమువేసె । సింహాసనముపై గూర్చుని
చువుడు । వాల్మీకులబిలచినిట్లనిబలికె । యేమండి వాల్మీకమహాముని । దోడుకపోదును
సీతసుతుల । మీకోరికలు జెల్లెనుగనుకా । మాకోరికలు చెల్లించండి । భూమండలములో
మీప్రఖ్యాతి । పొగడతరమా మాకందరికి । బాలలమమ్మా బ్రతికించితిరి । బంపించం
డయోధ్యకుమమ్ము । జానకితనయుల రక్షించుటకు . జగములకు యెరిగించెదస్వామి ,
బాలలమీరు పెంచినకీర్తి । ప్రపంచములు వినగజేతు । తగినయుపకారముజెయ్యగలేము ,
దండంబులు దయయుంచుడనెను । ద్రవ్యాపేక్షలులేవుమీకు । దండబులుసమర్పించెదనేను ,
ఆశీర్వాదంబులు మాకిచ్చి । నారీరత్నమును దోడితెమ్మనెను । ఆపలుకులవిని వాల్మీకుండు ,
యానందముతో స్తోత్రముచేసె । మీరుమ్రొక్కమేమెంతవారము । మీరుమ్రొక్కుట
ధర్మంగాదు । ఆదివిష్ణువు యవతారమూర్తివి । అన్నిలోకములు బ్రోచెడిస్వామి । చచ్చి
ఋట్టుచు జీవరాసులు । జన్మజన్మముల మిమ్ము గానగాలేరు । యెల్లలోకములు యేలిన
స్వామి । నీదరిశనమిడితిమి చాలుమాకు । మీపుణ్యంబున మాగృహములకు । లక్ష్మి
కొరకువేంచేస్తిరిమీరు । బాలులపెంచిన ఫలముగనుకనే । మాధవ మీపాదములుగంటి ।
మత్స్యావతారంబు యెత్తిన । మాధవ మూర్తినీవెగావ । కూర్మావతారముయెత్తిన ,
గోవిందస్వామివి నీవెగావ । వరహావతారమెత్తిన వసుమతి లక్ష్మణనీవెగావ ।
నృసింహావతార మెత్తిన । నారాయణుడవు నీవెగావ । వామనావతార మెత్తిన । వరలక్ష్మి
వల్లభుడనీవె । భార్గవతారమెత్తిన । పరమాత్ముడవు నీవేగావా । శ్రీరామావతారము
యెత్తిన । శ్రీధర కేశవమూర్తివినీవెగావా । శ్రీకృష్ణుడవై గోకులగాచిన । గోపాలుండవు
నీవెగావా । బుద్ధావతారముయెత్తిన భూనాధుడవు నీవేగావా । కలికావతారముయెత్తిన
కమలనాభుడవు నీవేగావా । దశావతారములు । యెత్తిన దశరథరాజు మాగురుడవుగావా ।
అనియివ్విధమున స్తోత్రంచేసి । మన్నించివరలక్ష్మిని పిలిచె । రావేయిందువదన
రావేచంద్రవదన । రావెరావెజానికి రమ్మనిపిలిచె । వాల్మీకులు రఘుపతిని పొడగాంచి ,
పిలిచియిట్లు విచారింపతగునా । చంపుమని మీరు బంపిన పిదప । చంపగలక్ష్మణుడుండ
గను । సకలంబులు చేకూరెను యిప్పుడు । అంతాజెప్పిరి రామునితోను । సీతసుతులను
తోడుకవచ్చి । సమర్పించెను శ్రీరాములకు । భరతశత్రుఘ్నులు బాగుగనప్పుడు । బాలుల
చూచిరి వేడుకగాను । బాలురకు ఆభరణములుంచిరీ । వదినకు నమస్కరించిరివారు ।
యడుగులపయివున్న మరదులనెత్తి । దీవించి యిట్లనితాబలికె । బాలులవంటి అజ్ఞానులు
లేరు । యెరుగనికూనలు యేమనుటకును । యెన్నివిధంబుల జెప్పినవినక । యాగపుహయ
ముగట్టిరిపీరు । నొప్పించిమిమ్ము మాటలాడిన । మనసులగ్రోధంబుంచవద్దు । అనిజానకి
బలికిన పలుకులకప్పుడు । లక్ష్మణుడిటులనిబలికె । వావికివాదినవు వరసకుతల్లివి । బాలు

మేము వక్కాణెసుమ్మి । మానేరములు మదితలచకుమి । మన్నింపుమా యమ్మరో యనుచు । అంతలోను వాల్మీకమహాముని । పయనంబులు వేగమేగమ్మనెను । వసంత ఋతువు వైశాఖమాసము । భానువారము పంచమీనేడు । పదిగడియలపై ప్రొద్దయినది గనుకా । బాలలనుదోడుకు వెళ్ళండనెను । యామాటలువిని బాలలప్పుడు । వాల్మీకులతో యిటులనిబలికె । తల్లిగర్భమున మేముండగను । చంపించగ పంపగలేదా । యిప్పుడు మమ్ముల రమ్మనుటేల । యెప్పటికయిన వస్తుముఅనిరి । యెన్నివిధముల జెప్పినగాని । ఎవ్వరుజెప్పిన వినమనిబలికె । వశిష్టమొదలయిన మహామునులంత । అనేకవిధముల జెప్పిరివారు । శచీదేవి సరస్వతిశార్వాణి । యనేకవిధంబుల జెప్పిరివారు । యేడు సముద్రములు యింకినగాని । యిప్పుడు యయోధ్యకు బోవమనిరి । బాలలధిక ఖిల్లాకపుపట్టు । వినజాలరెందరుజెప్పినను । మునికాంతలుసురకాంతలు । దేవాంగనలునుడుపనీవుజెప్పుయనిరీ । యామాటలువినిజానకీదేవి । బాలలపిలచియిట్లనిబలికె । దానురాముతోజనుదేరకపోతె । తగదందురుమీకెవ్వరుగలరు । దారుణపంతముతండ్రితోమీకేల । తనయులార రమ్మనిచెయిబట్టె । అమ్మామిమ్మలవిడచియుండుట । హరిషింతురఈలోకమువారు । సుతులనువిడిచినశోకంబొందినా । పతితోటిడుమలుసతులకుధర్మం । పగసాధించేటిపతియైనాను । ప్రాణముయెక్కడవిడువవలెను । పతినెడబాసినసతులనుజూచితె । పతివ్రతగాదందురుజనులు । ఆమాటలువినిజానకప్పుడు । రామసన్నిధికిదానేతెంచెను । సీతనుజూచిచోద్యమందుచు । లక్ష్మణబాలలకడకేతెంచె । బాలల హస్తములుబట్టుకొని । పరిపరివిధముల భాషింపదొడగె । అయోధ్య దశరథ మహారాజు । అరవైవేల సంవత్సరములు । తనయులులేకా వనములజేరి । పుత్రకామేష్టులు చేయించెనురాజు । పుట్టితిమినలుగురుతనయులము । యతిగారాబంబున పెంచెనుమమ్ము । రాముడంటెను రాజుకుప్రేమా । మితిలేని వేడుకలనుబొందె । అటువంటి రాముని అరణ్యములకు । బంపిన ప్రాణముబు విడువగలేదా । సతికివరములు యివ్వగలేదా । కయికవరములు కాదనిజెప్పి । కౌసల్యసుతునికి బట్టముగట్టి । రాజ్యపరిపాలన రాముడుచేయగ । కన్నులారమము జూడగరాద । దైవవంశములు తప్పించుటకు । తరముగాదు యెవరికయినాను । మీరయోధ్యకు చనుదెంచకపోతే । మేమేవిధంబున బోగలమనెను । అమ్మమమ్ముల విడువగలేదు । ఆలాగేసుమ్మాలేగండి । ఆమాటలవిని శ్రీరాఘవులు । తమ్ములతో తానిట్లనిపలికె । అందరిని యయోధ్యకుబంపి । అరణ్యంబులో మనముందాము । బాలలను కానలలో విడిచి । పట్నములు మన కెందుకు యనెను । ప్రాణత్యాగము జేసినగాని । బాలలనువిడిచి బోననిబలికె । తమతండ్రిదశరథ మహారాజు । తనయులబాసి ప్రాణముల విడిచె । వంశాచారం కలిగియున్నది । తప్పక ప్రాణములు విడుతును । ఆపలుకులవిని శ్రీలక్ష్మణుడు । బెదురుతు బాలల కడకేతెంచి । చేరదీసితన

తొడలనుంచుకు । చిరునవ్వు నవ్వుతు యిట్లనెను । మిమ్ముల గూల వేసినవెనుక । యెందుకు రాజ్యంబలికితిరీ । పూర్వజన్మ పుణ్యఫలముచేత । బ్రతికితిమి మిమ్ము చూచుటకు । ఆదిమూర్తియౌ తారమువిడిచే । అందరము ప్రాణం విడిచెదము । వినవాడిమములయందరిని । వొంటిగయుండుట కోరికగలదా । అనిలక్ష్మణుడు బలుకగనప్పుడు । మారాడకవెరచి కుశలవులు । మాజీవంబులు నిలిపినవారు । ప్రాణప్రతిష్టలు జేసినవారు । మీమాటకు మారాడవెరతుము । వచ్చెదము అయోధ్యకుననిరీ । తనయులచేతనుబట్టుకుతాను । తమ్ములతో రథమెక్కుండనెను । అజరుద్రాదులు అమరేంద్రాదులు । అందరుసంతోషించిరిచూచి । సురలుగురువులు జెప్పినకంటె । సౌమిత్రిని ఘనతచేశారు । సెలవౌసగు శ్రీరామా యనుచు । వేడుకొనిరి వచ్చినవారంత । తనయులతోను తమరయోధ్యకు । వెళ్ళగదీవెన లివ్వండనెను । మీరందరు వేంచేయుటచేతనే । సీతాసుతులను జూడగగలిగె । తిరుగ నయోధ్యకుతాసరుదెంచి । సకలసుఖములు పొందగగలిగె । అనియివ్విధంబున సమస్క రించి । అందరివీడ్కొలిపెను రాముడు । వృషభవాహనం శంకరులెక్కిరి । హంస వాహనంబెక్కెను బ్రహ్మ । అయిరావతము దేవేంద్రుడెక్కెను । తమనివాసములకు వెడలిరివారు । చీనిచీనాంబ్రాలచీరెల । దెచ్చిజానకికి సారెలుబెట్టిరి । అందుకొనియాజాన కప్పుడు । హంసనడకలతో అతివవేంచేసె । మునికాంతలువారు జానకికౌగిట । చేర్చుక యపుడు । కన్నులజలముల దీర్చిరివారు । కాదనిసంతోషించెటివారు । యప్పుడువచ్చెను జానకెపయనం । మెరుగమైతిమి అమ్మరోమేము । యెన్నినోముల నోచిగంటివే । యెన్నక ఇటువంటి పుత్రులనీవు । మాధవ నీ మనసుత్రిప్పుటకు । మాతరమౌనా జానకియనిరి । యెన్నివిధంబుల బ్రార్థించిననీవు । యేతెంచెనో మారాముడిచటికి । పళ్లుఫలంబులు పసుపు కుంకుమ । జానకివడిలో యుంచిరివారు । జిలుకలచీరెలు చిన్నెలరవికెలు । జానకికిగట్టిరి వారు । చక్కటియద్దంబులు లక్కభరిణెలు । చీరెలురవికెలు సారెలుబెట్టి । వాల్మీకులచే సెలవులందుకొని । వచ్చెనుజానకి వాకిటకప్పుడు । బాలుజ్నెతొడపైయుంచుకొని । భరతుడుపగడపు రథమెక్కెనుగ । కుశరాజును తొడపైయుంచుకొని । శత్రుఘ్నుడు హేమరథమెక్కెను । జానకితోటి రాఘవుడుతేరెక్కెను । లక్ష్మణు తేరునడుపగను । సారథ్యంబులు ఋష్యశృంగులూ । స్వాధ్యాయంబులు చదువుతుకదిలె । వారివారికిదగిన వాహనము । లెక్కుచు కదలిరియయోధ్యకపుడు । యిట్లు భవుడు భాషాదులు బొగడ । కూరిమితో భట్రాజులుపొగడ । యక్షకిన్నర గంధర్వులును । సిద్ధసాధ్యులు విద్యాధరులు । మద్దెలతాళంబులు మ్రోయించగను । మూకలుగూడుచు రాణువకదలా । నారదుండు వీణమీటగను । తుంబురులు గానంచేయగను । రంభపూర్వసులు నాట్యమాడగ । మేన కాదులు మేళంచేయా । బాణాసంచులు భామలువేయగ । నేలబిడుగులు కోలాటంబులు ।

పగటివత్తులు చంద్రిజాతులు । అవాయిజువ్వలు బువ్వత్తులూ । బింకమయినవి లంకాపురులు । గాకరకాయల తారాజువ్వలు । మత్తాబులు టొట్టంబులు మొదలుగను । చిచ్చుబుడ్లు కాల్చిరివారపుడు । నలుపు యెరుపు తెలుపుమొదలుగను । పచ్చమత్తాబులనువేసిరి । వారలుబూరలు టమటంబులను । పంచవాయిద్యంబులు పదిదినంబులు మ్రోయగ । భేరీధ్వనులూ ఘోరున మ్రోయా । నగారపుసౌబత్తులతోను । యయోధ్యకు పయనంబులయిరి । ముందర ముత్యపు గొడుగులవారు । బెత్తులు కటారులు బట్టుకు నడచిరి । అతివయి భవంబునను నెమలి గుంచెడుతో । నేర్పుతో విసరగ నాలుగు వీధులు । అడుగడుగులకు మేళం వేయించుతు । అయోధ్య బట్నానికొచ్చిరి । పురజనులంత కర్పూరహారతులు । బాలలందుకొని ఆందరికిచ్చె । వజ్రపు గొడుగులు వాల్చిబట్టగా । సింహద్వారంబున దిరిగి । యజ్ఞశాలలు వేదికజూడు । హోమంగుండములు వొప్పతో జూడు । పణతితెచ్చిన పంచపాత్రిలు । తామ్రపాత్రిలా పణతిరొజూడు । యూపస్థంభముల యువిదరొచూడు । నావకుడికినమస్కారంచెయ్యి । యిదిక్రతువుగాదుమనకిప్పుడుయిదియె । మంగళ ప్రదహౌ గాకాయనుచు । బలుకుచులక్ష్మణు బిలిచిట్లనెను । బట్టదురాణువ పట్టములోను । వీధులలోవిందులు జేయించువేగ । అని శ్రీరాములు ఆనతియ్యగను । లవుడు గ్రక్కున యేతెంచె । పేకబెత్తంబులు జేయినబుచ్చుకు । బారురేడు తిరుగును యంజనిసుతుండు । అదిచూచి లక్ష్మణుడప్పుడు । వద్దువద్దనుచు వాదించెనుగా । మమ్మజూడ మహోత్సవములు । చూడవచ్చిరి వేడుకచేరా । హింసజేయుట ధర్మముగాదు । హితవుచేబంపుడువారినందరికి । గుప్పెళ్ళతో వరహాలు బట్టుకు । చల్లిరిరాణువ పయినపుడు । ముందుగానుహనుమంతుని బిలిచి । జెప్పు శాంతదేవితోయనిరి । యడుగులుతడబడ అంజలి జేయుచు । అంతఃపురముల లోపలికొచ్చె । సీతాసుతులను వెంటబెట్టుకు । రాజద్వారము కడకొచ్చిరి । యార్చిజెప్పెను హనుమంతుడు । యదివిని శాంత అందరికి యెరిగించెను తాను । యంతలోను ఋష్యశృంగుడు । వచ్చిచెల్లెళ్ళకు యెరిగించెనుతాను । శాంతకడకు గ్రక్కున చనుదెంచి । చిరునవ్వునవ్వుతు యిటులనెను । జానకిసుఖమున యున్నదియంటే । నమ్మనయితివి నీవెన్నన్నా । జూచిసంతోషించిన వెనుకా । యేమయిస్తువు తనకనిబలికె । వెన్నరసలు అప్పడములుచేసి । యారగించబెడుదును మీకనెను । కౌసల్య కయికా సుమిత్రలు । శాంతజానకి చెల్లెలంత । కర్పూర హారతులుబట్టుకు । యెదురుగవచ్చిరి వారపుడు । పచ్చకూళ్ళు యర్రకూళ్ళుబట్టుకు । యేతేంచెను కౌసల్యప్పుడు । యర్రనక్షంతలు పచ్చనక్షంతలు । బట్టుకువచ్చెను సుమిత్రయప్పుడు । వసంతంబుల గుప్పెలుబట్టుక । వచ్చెనుకయికా సంతోషముతోను । యర్రకూళ్ళు యెగర వేయించిరి । పచ్చకూళ్ళు తీసివేయించిరి । వసంతములు దిగతుడిచిరిగా । కుశరాజుని చంకబెట్టుకుని । కౌసల్యానగరుకు

యేతెంచె । లవకుమారుని చంకబెట్టుకు । సుమిత్రనగరుకు జనదెంచె । జానకిదేవిచెట్ట బట్టుకు । శాంతచెల్లెలు వెనుకకురాగాను । యందర్నిజూచిబాలలప్పుడు । తల్లితోటితమరిట్లని పలికిరి । అమ్మా యీస్త్రీ లందరిలోను । యకవులకంపిన యవ్వేదనిరి । నాడుబంపుట నమ్మికలేదు । నేడుబంపితే జూతుముమేము । ధరణిజను లెవరెమైనాను । యంతేనుతల కుంతుముమేము । నాడుసీతకు దిక్కెవ్వరులేరు । నవ్వుతుబంపిరి వనములలోకి । ధరణిజ తన వరసుతులనుజూచి । కన్నీరజేసెను కోపమునా । అదిజూచి శాంతయప్పుడు । తగదు జానకి తనయులువారు । తనయులుజేసిన తప్పుతెరుగరు । తగనేతగదుర కర్మంజూచి , కైకజేసినదేమున్నది । కారణమీలాగున యుంటగను । గరుడకిన్నర కింపురుషోత్తమ , సుందరులు తెయ్యనీకూటా । కోటానకోటిదీపములు వెలుగగా । కుమాళ్ళతో గృహప్రవేశం బయిరి । సీతాలక్ష్మి యిల్లుచేరగానే । ఘంటలదీపము గలగలనవ్వె । అయోధ్యలోపల ఆడవారలు । జానకికూడగను సంభ్రమమునా । వొకరిని వొకరు రమ్మనిపిలుచుచు , కాంతలందరు వేడుకతోను । మృతినొందినసీత మళ్ళివచ్చినది । సీతను చూతము వేగము రారే , అందమయిన ఆభరణములను , పొందుగా శృంగారించుట వారు । వడివడిగా నడవగ ఒగర్చుకొనుచు । పరుగునవచ్చిరి పణతులుతమరు । వచ్చినవారందరినిచూచి , జానకిప్రేమతో జేర్చెనుయపుడు । ఘనమగుతివాసుల బరిపించి । కాంతలను గూర్చొమ్మని బలికె । జానకి తనయులు ఎచటనుండిరో । కనబరచవే మాకందరికిని , యాపలుకులువినిశాంతమ్మప్పుడు । యతిగారాబంబునరమ్మనిపిలిచె । హంసతూళికచందం బునన్ను । యత్తొడలపై కూర్చుండిరివారు । యవునేసీతా తనయులునీకు । తేజవంతులే చక్కని వారు । కళాపూర్ణమై నిండియుండిరా । కాంతులుముఖమున చంద్రునిబోలు , పెరులుసముఖములు నక్షత్రములు । ముక్కులు తిలపుష్పములబోలు । చారడేసికన్నులు కనుబొమ్మలు । పువ్వుశరములబోలునుసుమ్మి । కంఠము శంఖము గళము కోయల , గండుతుమ్మెదలే కురులనగాను । పాదములు పద్మములముందు । మరిపళ్లు పెదవులకె తగును । చక్కనిబాలలవొక్కరీతిగ । యెన్నితపములు జేసినగలిగె । ఆమాటలవిని శాంత యప్పుడు । పదమనిబాలల యావలికంపె । జానకితనయులకీవేళా । చారెడువరహాలు దిగతుడిచి । శాంతనీవు బాలలతో । మాకందరికి యియ్యవేయనిరి । యాపలుకులవిని జానకప్పుడు । అందరితో తానిట్లనిబలికె । అడవుల తిరిగేటి నాతనయులకు । అంగ రక్షలు యెందుకుయనెను । శాంతతమ్ములకు చారడేసివరహాలూ । దిగదుడిచి మీకం దరికిచ్చు । యాపలుకులవిని శాంతనవ్వుతు । యంగరక్ష మాతమ్ములకేనా । యక్కచెల్లెళ్ల జక్కనివారు । చక్రవర్తికుమార్తెలుమీరు । యన్నకు కూతురుఅతిసరసములు । యంగ రక్ష కావించెదమీకు । శాంతజానకి సరసంలాడగా । సంతోషంబున జూచిరివారు । యద

వులకు నిన్నుబంపినదిమొదలు । నిద్రహారములు యెరుగమేతల్లి । తనయులకని నీవున్నా
వనుచు । తరువాతను వింటినోమాయమ్మ । మొగవారయితె జెప్పినగాని । నమ్మలేదెయో
యమ్మరోమేము । నిన్నుకన్నుల జూచేదాక । నిజమనియనుకోలోదేమేము । పుత్రిరత్న
ముల జూచికొంటివా । మరచితివా మమ్ముల నందరిని । ఆ పలుకులువిని జానకప్పుడు ।
అతివినయంబున యిటులనిపలికె । అడవులకు తన్నంపిన విధము । యడవులనుంచి
వచ్చిన విధము । అతికష్టంబుల పొందితిననుచు । యంతాజెప్పెను వారలతోను । శాంత
మ్మయితె మరచెనుగాని । మిమ్ముమరచి నేనుండలేదు । తెల్లవారగా దినదినంబునా ।
తలచుచుయుంటిని మిమ్ముంనేను । వినిపడతులు విచారింపగను । యప్పుడు శాంతట్లని
బలికె । తనయులజూచుకు నేను మరిస్తినిగాని । తానేవిధమున మరువంగలను । యాపలు
కులువిని నవ్వుతుసీతా । తమ్ముల చూచుతుమఅచితివనెను । కనకపుసీతను కన్నులచూచి ।
మతిమరిమిమ్ముల నందరినీ । యజ్ఞశాలలు యెక్కడయుండెనో । యెరుగ జానకి యెన్నడు
మేము । కనకపుసీతను కన్నులతోను । జూచితెసుందరి నేడునేను । శాంతజానకి
భాషించగను । చక్రధరుడు వేగము జనుదెంచె । వచ్చినరాముని కన్నులజూచి । సెల
వియ్యవేజానకియనిరి । పచ్చలురత్నమును పట్టుచీరలుయిచ్చి । పంపవేజానకిచే
నడవులయందుకొని । నవ్వుతు తమగృహములకేచనిరి । జానకిసుతుల సౌందర్యములు ।
చెప్పుకొనుచును చనుదెంచిరివారు । యంతలోను కౌసల్యవేగమే । శాకపాకములు
గొబ్బునజేసె । పాలమీగడజున్ను చక్కెరామృత । ఘననూపములను తాజన్నములు ।
పిండివంటలు యందరికి వడ్డించెను కౌసల్య । జన్నియావుల మంచిఘృతము । అంధముతో
వడ్డించెను సుమిత్రా । యన్నదమ్ములు సేనలుబంతి । యానందముతో కూర్చుండిరివారు ।
యక్కచెల్లెళ్లు శాంతబంతిని । యందముతో గూర్చుండిరివారు । గౌసల్యకయికా సుమిత్రలు
జూడగ । కాన్గులుబాలవుయనిరి । తల్లులుతమతోసంతోషింపగ । యారగించిరిశ్రీరాఘవులు ।
తనయులతోను తమ్ములతోను । యారగంచి హస్తములు కడిగే । కర్పూరపు తాంబూ
లంబులు । యందరికి యిప్పించె । శ్రీరాముతనయులను తొడలపైయుంచుకొని ।
సేనలకు సెలవిచ్చెనురాజు । సేనలకు సెలవిచ్చిన పిమ్మట । తమ్ములకు
సెలవిచ్చేను । రాజాలక్ష్మణ దగ్గరకనుచు । తమ్మునిహస్తము బట్టుకొని ।
చంపిరమ్మని సీతను బంపితినినేను । చంపకను సకలంబులు సమకూడెనుయిపుడు ।
వేడుకసుఖములు పొందితియనెను । ఆనాడు పదునాలుగేండ్లు । ఆహారనిద్రలు లేకుండయడ
వుల । యిడుమల బడితివిమాతో । మేముసుఖంబున యుంటిమిగాన । నీవుండగసతితెచ్చు
కొని । అనేకవైభవములు బొందితినాడు । జానకి నెడబాసినమొదలు । నాసేవలుజేస్తివి
సతినెడబాసి । యికనయినానీవు సతితోగూడి । యిష్టభోగముల వుండుముతండ్రి । ఆపలు

కులువిని శ్రీలక్ష్మణుడు । యన్నకువదినకు మ్రొక్కుతు వెడలె । కేళీగృహమునకు
చనుదెంచెనుయపుడు । వూర్మిళవచ్చె లక్ష్మణసన్నిధికి । వచ్చినసతిని చూచియప్పుడు ।
కౌగలించె కడుప్రేమలుతీరా । తొడలపయినుంచుకు ముద్దుబెట్టుకు । సరసములాడుతు
సంతోషంబున । కలకలనవ్వుతు యిట్లనిపలికె । అక్కనుజూస్తివ యతివరోసీపు ।
తనయులజూస్తివ తరుణిరోయనెను । జూస్తిమిమీకృప చాలగలిగుండగ । కలిసితిమి
మేమందరమనెను । అడలగరాదు మీవెంట నెప్పుడు । చంపనున్నది దిక్కెవ్వరుమాకు ।
దిక్కెవ్వెక్కడగలదని దలిచెదవా । యన్నదమ్ములా మేముండగను । నమ్మరాదు మీ
యన్నదమ్ములు । నవ్వుతునుచంపించె రాఘవులు । యని యూర్మిళబలికిన బలుకులకు
చిరునవ్వునవ్వెను లక్ష్మణుడు । సీతారాములు గూడియుండిరి । భరతుడుయుండెను మాళవి
తోను । శతృఘ్నుడు శృతకీర్తివేడుక । సరసములాడుతు యుండిరివారు । సతులుసుతులు
సంతోషమున । సుతులతోటిసుఖమున యుండిరిగా । పరుసగయిది వాల్మీకిరామాయణము ।
తరపునవ్రాసెను ఈకవితాను । యిదిచదివి వ్రాసినవారలకు । ఆయురారోగ్యభాగ్యములు
గలుగు । పాపములించుక చేరవుసుమ్మి । భక్తితో యీపాటను పాడినవిన్నా । రామ
రాఘవా మీకుమ్రొక్కెదా । వ్రాసిరి యీధర రమ్యముగాను । నేర్చినదంతను జెప్పితిగాని ।
గూర్చి యిచ్చిన వాడవునీవు । కోరికలు కొనసాగించుసుమ్మి । గోవిందాకృప జూడుము
మమ్ము చరణములకు చేరి మ్రొక్కెదా । శంకరనుత రక్షించుమినన్ను । ఘనవైకుంఠా
పురమందునా । కదలక నిలిచిన కమలాక్షుడవు । రమ్యముగా మీనామస్మరణ । రాత్రి
పగలునే కోరుచునుంటి । భక్తుల గూడి బాడగ నాకు । శక్తిలేదు శ్రీరామచంద్ర ।
తల్లితండ్రివై తప్పులునెంచక । నొప్పులుగా భావించుముస్వామి ॥

లంకా స్థారధి

(కిటతకిట,....,.....,....,)

శ్రీహరిదేవతలకొరకునై యిలలోనదశరథుని పుత్రుడగుచు
శ్రీరమణికౌసల్యగర్భాన జన్మించి జనులపాలిటదైవమై
రామలక్ష్మణభరత శత్రుఘ్నులను మంచిరాజీవనేత్రులగుచు
ఆమహామహులు శీఘ్రంబుగా పెరిగిరియవని భారముమాన్పను
వేవేగచదువులు విద్యలన్నియునేర్చి విభవముతో శ్రీరాముడు
సావధానముగాను శౌర్యసంపదలచే భూవిభుడువుండెనంతా
ఆసమయమందునా గాధేయుడేవచ్చె నతనియాగముగావనూ
ఆసార్వభౌములను ఆరామలక్ష్మణులను అంపమనెదశరథునితో
మీరలై తేపునులు వీరలై తేబాలులు నేవత్తుయాగమునకూ
శ్రీరామునంపుమని మీరలనుమాటకు యేమనగజాలనయ్యా
అనినదశరథునితో నావసిష్ఠుడుబల్కె నతడాదివిష్ణుగాదా
పోరాటములుయేల పొమ్మనియంపించు ఆరాముకేమిభయమూ
అనినంతఅంపెను యాసార్వభౌములను అపుడుగాధేయువెంటా
అటతోడుకొనిపోవ అడ్డమైవచ్చెను ఆడదొకతె తాటకి
దీనరక్షకనీవుదీని సంహారించు దేవాదిదేవయిపుడు
ఏరీతినైననుదీని మదమణగింతు యిదిరాచపాటిగాదు
భూలోకమునఋషులు దేవతలకునుమేలు పొలియింపు పుణ్యమౌను
అనినంతరాముడు విల్లుచేనందుకొని ఆయుతాపది నిలిచెనూ
రాజశేఖరుడపుడు రయమొప్పసంధించి రౌద్రుడై వేసెదునియ
తాటకినిత్రోవలో కీటణంగించియు మేటియాగముగావనూ
తాటోటుజేయుమారీచ సుబాహులను దర్పంబులణచివేసెన్
మేటివీరుండగుచు యాగంబుగాచియు మెరసెశ్రీరఘురాముడు
వాటముగనొకరాయి బోటిగాజేసెను వరదుడై యపుడుచాలా
ధాటిగాహరువిల్లువిరచి జనకునిపుత్రి బోటిసీతనుపెండ్లియై
ఆటోపములను ప్రఖ్యాతికీర్తులతోడ నయోధ్యకై రాగనూ

మేటివీరుడు పరశురాముడడ్డంబైన మెల్లనెబలముదీసెన్
పట్నంబుచేరిరి బహువేడుకలతోడ పట్టాభిరాముడపుడు
అట్టైదశరథుడు రఘుపతికిపట్టముగట్టుడనె నంతలోకైకేయి
తంటమాటలువిని మదినిక్రూరముదలచి దశరథునితోననియెను
పట్టంబుభరతునికికట్టి శ్రీరాముని పరగనడవులకను పుమీ
ఎట్లాడితివికైకయిటువంటిమాటలు యేరీతిమనసువచ్చెన్
ఎట్లిచ్చితివివరము నాడెల్లదేవతలుయెరుగ నిపుడేలచింత
అనినంతకైకకు అడ్డమాడగలేక నతిశోకమునదశరథుండు
దుఃఖముననుండజూచి యిదిసమయమని గ్రక్కుననుకైకయపుడూ
విఘ్నంబుచేసి తావెళ్ళిపొమ్మనె రామవిభునిసీతనులక్ష్మణుం
శీఘ్రమునదశరథ కౌసల్యకుమ్రొక్కి వేగమేపోదుమనిరీ
అతిదుఃఖమున వారలంగలార్చుచు పట్నమందున్న జనులెల్లనూ
అందరికితల్లితండ్రైన శ్రీరామునిపదములకు పడిమ్రొక్కిరి
ఎందుకుపొయ్యేరు యిందున్నప్రజలెల్ల వెంటనెవత్తుమయ్యా
అందందువారలను నోదార్చికదలిరి అఖిలజనములుజూడగా
అప్పుడాసమయమున దేవతలుఋషులును ఆశీర్వాదములుసేయా
శ్రీరామచంద్రుడా శ్రితరక్షకుండనుచు సురులుగొనియాడిరపుడూ
అక్షణంబున పట్నమావలికిదాటిరి అతివేగమునపైనపై
అంతసుమంత్రుని యంపించినడిచిరి అతివేగమెతామునూ
గంగదాటిగుహుని కనిమాటలాడియు కదలిరియావలికినీ
మునుపైనకాననంబులుజొచ్చి యటుబోయిచిత్రకూటాద్రిజేరి
శ్రీరాముతొడలపై శ్రీదేవినిదురింప జేరె కాకాసురుండు
అదిదెలసిరఘురాముడపుడు బ్రహ్మాస్త్రంబు వానిమీదికిబనిచెనూ
కలగుదర్పంబునా ఘనపరాక్రమమునా కాపుండె చిత్రాద్రిపై
శ్రీరాముడపుడడవులకు బోయినవార్తవిని దశరథుడు తాళలేక
హారామహారామయని పలవరింపుచు దశరథుడు మృతిబొందెనూ
భరతుతోడ్కొనివేగ పట్నమునకురమ్మని అతివేగమునవచ్చిరి
భరతుండుతావచ్చి తండ్రినిచూచియు వలవలనిదుఃఖించెను
రావమ్మయోతల్లియిది యేమికార్యములు చేసిందియిపుడునీవు
నీవంటితల్లులను భూలోకమునగాన నిజమునాకన్నులానా

అనుచుశతృఘ్నుడు వేగఖడ్గముబూన విడిపించె భరతుడపుడూ
నీగర్భమునబుట్టి నీతిశాస్త్రజ్ఞుల నిందలకులోనైతిమీ
అనుచుతల్లినిదూరి కౌసల్యానోదార్చె బంధుజనములుతామునూ
తండ్రినిదహానించి బంధువులతోగూడ శ్రీరామువద్దకపుడూ
భరతుడునుతావచ్చి తండ్రిబోయినవార్త పలుకంగ దుఃఖించిరీ
కర్మములుదీర్చిమరి భరతునిబొమ్మనె కాకుత్థ్సశ్రీరాముడు
నేనెట్లుపోదునుమిమ్మునెడబాసిదా నిమిషంబు తాళలేను
మీవలెనెనారచీరలు దాల్చినేవత్తుమీ పాదసేవకుడనై
మేముపితురాజ్ఞ మిదిదీర్చివచ్చెదము భరతుడాపాదుకలుగొమ్మీ
అనిభరతునంపించి అచ్చోటుకదలిరి అతివేగమడవులకునూ
అరణ్యములనున్న యాఋషులుదేవతలు ఆయుధమంత్రములనూ
బహువేడుకలనిచ్చి పాలింపుమమ్మనిరి పరమసంయములప్పుడూ
తడవుసేయకను తామచ్చోటనుండియు దండకాటవిజేరి
క్రమముప్పుశృంగారకాంతి పర్ణశాలగావించె కమలపతియు
కందమూలఫలములైకొని లక్ష్మణుడు క్రమముతోదెచ్చియియ్యా
ఒకనాడులక్ష్మణుడు నురుదీప్తి ఖడ్గంబునొడిసి తానందెనపుడూ
వేడుకతోసౌమిత్రి వేణుజొంపంబును వేవేగఖండించెనూ
మునిదైత్యడొక్కరుడు మలితుడౌటకనుగొని మునుకొన్నశోకమననూ
రాగానెఋషులెల్ల రాముకనుగొని చుప్పనాతికొడుకనిచెల్పిరి
అందముగనుండిరీ యాపర్ణశాలలో ఆదిలక్ష్మిరాముడూ
సుతునికాహారంబుగొనితేర యచ్చోట మృతియైనసుతునిజూచి
అతిశోకమునుబొందె యాఋషులదండింప నదిపర్ణశాలయనిరి
ముందుగాసౌమిత్రిచేత శూర్పణఖను ముక్కుచెవిచెక్కించెనూ
అందముగబోయి ఖరదూషణాదులజూచి ముందరనునిలిచిచెప్పెన్
ఎందునుగానవోయన్న నన్నిట్టులహీనంబుచేసినదియూ
ముందరికివంచుకొని కాలుద్రొక్కిపట్టి ముక్కుచెవిచెక్కించెనూ
యిందువచ్చితిని మీరెదిక్కనినమ్మి యింకమీమనసు యనెను
భోనమింతయులేని రాక్షసకులమునను యెవరుశిక్షించినారూ
అన్నపక్షంబుంచ మీరుపైనంబైతె అదిచాలిపుడెచూపెద
అనితచ్చనలుబెంచి లేనిబుద్ధులజెప్పి ఆక్షణంబునదెచ్చెను

సందడిగవచ్చెడి రాక్షసులవీరులను స్వామిమరియట్టెచూచెన్
లక్ష్మణునివెంబడిగ రమణీనిబంపించి రాఘవుడుతానిలచెను
శీఘ్రముగరాముడు ధనువులో బాణములుచేకొని సంధించెను
రాముబాణములేయ కొందరుౘ్రాలిరి రాక్షసులుభూమిపైనీ
పందెమేవినరీతి శ్రీరామచంద్రుడు పగతులనుతెగటార్చెగా
పధ్నాలుగువేల కంచురధములవారు బడిరయ్యా నిముషంబులో
ఖరుడుత్రిశరుడు దూషణాదులెదిరించిరి కరిరాజువరదుపైనా
ఘనశస్త్రబాణముల రాఘవుని నొప్పింపఘనభీకరుండగుచును
కరములను శిరములను యురములనుఖండించె కరిరాజవరదుడపుడూ
గిరులచందంబున ధరణిపైగూలిరి ఖరదూషణా త్రిశరులు
కాలువలు వాగులు కడురక్తములువుబ్బి యేరులైపారగానూ
దేవాదిదేవతలు పుష్పవర్షంబులు దివినుండి గురియించిరీ
యిలగూలినట్టి ఖరదూషణాదులచావు సెలత శూర్పణఖ జూచి
కడుభీతి మదినొంది కళవళింపుచు నాతికదలెను లంకకపుడూ
అన్నరో వోయన్న నాముక్కుచెవులును అంటబెట్టిగోసిరీ
వలచితే ఎందైనయిటువంటి అన్యాయములుగదె నినునమ్మితి
మీవంటివారితో బుట్టిన నాకిట్టి విధివ్రాసెనా బ్రహ్మతలనూ
పోనిమ్ము నాకేదికీర్తి యపకీర్తులు పొందెదునీకుఘనము
కందర్పసమముగా కడురూపముననొక్క పొందైన సతియున్నది
ఆయందచందంబు లెందెందులేదన్న యాసీతసరిబోల్పను
ముందుగానీవుబోయి చూచితె తెలుసును ముచ్చటయ్యేనునీకు
దేవతాస్త్రీలునూ దిక్పతులస్త్రీలునూ దీటుగాదోయన్నరో
మత్తుడై రావణుడు దానిమాటలువిని మారీచనీవుబొమ్మీ
ముందుతానతనిచే వడుబాటుచెప్పగా మూర్ఖుడై చంపవచ్చెగా
వీనిచేబడనేల యతనిచెమరణంబు వేడుకతో పరమబ్బును
అనిచెప్పి మాయామృగంబు గాబోయినిల్వ యాసీతపట్టుమనెనూ
పట్టితెమ్మనిసీత బాధించియడిగెను పట్టాభిరాముడపుడూ
సీతహెచ్చరికయనిజెప్పి విల్లందుకొని తేబోయె మృగమునపుడు
నరనాధచెంద్వని నయమొప్పగొనిపోయి నాల్గుయోజనము దనకా
అంత తరిమి మాయామృగమును బడవేసె హాలక్ష్మణా అనిబడియెను

రామచంద్రుడుబోయె నామృగమువెంబడి లక్ష్మణానీవుబొమ్మి

అప్పుడు లక్ష్మణుడు సీతతో రామునికి అదరుబెదరాడ దనెను

ఏలమ్మ ఓతల్లి వెళ్ళిమాయామృగము యిదెతెచ్చు శ్రీరాముడూ

చెప్పెదను లోకమున బ్రహ్మరుద్రాదులు చాల వెరతురయతనికి

చింతింపపనిలేదు శ్రీరామచంద్రుండు క్షణములో కదలివచ్చూ

అనుచులక్ష్మణుడును విల్లుచే నందుకొని ఆయత్త్రైకి నిలిచెనూ

అటులుండసౌమిత్రి మోముదప్పకజూచి యాసీతబలికెనపుడూ

ఓయన్నలక్ష్మన్న మీయన్నయెలుగించె పోయివేగంబెజూడూ

మాయన్న పలుకులకు సీతమోముజూచి మరికొన్నివచియించెనూ

మాయన్నకెదురుగా బాణంబెచేపట్టి మరివేయు ఘనుడులేడు

ఆయనకు బరువైన కార్యములురాదుగా ఆతెరంగెల్లవినుమూ

చుక్కలురాలినను సూర్యచంద్రాదులు సొరిదిగతి తప్పిచన్న

నిప్పునకు యీగలు మునురునా నాతల్లి నీవూరకుండు మనిమెను

అన్నలనొమ్ములు తమ్ములకొనని ఆశించిపలికెవీవు

ఆతండుబోయె నానోముఫలమిటులుండె యీతరినేనేమిసేతూ

ఇటువంటి కర్మములు వింటిమని కరములుయెత్తి కర్ణములుమూసి

చింతించి మనసందు తల్లిగాభావన చేసుకొని యున్ననన్ను

మర్మమెరుగక యిటుల ఆడినావిధి దైవమాయగా కేమిగాదూ

అన్నబోయిన జాడనేనుబోయెద భూమిఆకాశములు సాక్షిగా

ధరమీదనేను యేడుగిరులు రాసున్నాను తల్లిరోయిదిచూడుమూ

ధర్మముగ యీగిరులు దాటకనెయుండుము తల్లినేపోయివచ్చెదనా

అన్నపోయినత్రోవ తమ్ముండుపోగానె ఆరాముడెదురురాగా

తమ్మునిజెరాముజూచి చింతిపాయాననుచు తల్లడించిప్లనియెనూ

పర్ణశాలాకాడ సీతను గాచుకొని పదిలముగవుండుమంటె

తరుణినొంటిగవిడిచి యిటకురానునీకు తగునటో లక్ష్మణుండా

మానవతిసీతమిమ్ము మాయామృగము వెంటబంపి

కానిమాటలనగవస్తి ఘనుడారాఘవా

అయోధ్యవెడలిరాగ హరికట్టైపాలగరుడ

అయునరఘున మియ్యదాయ నప్పుడులక్ష్మణా

తొల్లిమనము ఎవ్వరికిద్రోహములు చేసినామొ

అల్లబ్రహ్మవ్రాలు దప్పదన్న రాఘవా
కైకమాటతోయలేక కన్నతండ్రియడవికంపె
చెయ్యిదప్పిసీతబాయ ఘనుడులక్ష్మణా
పోకుపోకురాఘవేంద్ర పోకుమృగముననుచు
నీకుచాలచెప్పలేదె నిజమురాఘవా
అట్టెవచ్చెకనక మృగముయిట్టు వచ్చినిలువగాను
పట్టితెచ్చెనంటిపోతి భ్రమసి లక్ష్మణా
రక్కసులుపెక్కుగలరు గ్రక్కునను పోవవలెను
అక్కడిపనులుయేమొ అన్నరాఘవా
ఒరులచేతపట్టుబడి పరువుపారకున్ననేమి
తరుణితెగువశాయదాయె తమ్ముడలక్ష్మణా
భూమిమీదనపకీర్తి బొందనాయెనేడునాకు
విధినిగెల్వరాదు బ్రహ్మకైనలక్ష్మణా
పాటిదప్పెనయ్యనేడు బ్రహ్మదేవుడింతజేసె
సాటివారిలోననెంత చౌకలక్ష్మణా
పంతమునహరుడుతొల్లి ఎంతనిందబొందెనయ్య
అంతకన్నదొడ్డదన్న విధియురాఘవా
వెదికిసీతదోడితేను వెంటనెవ్వరునులేరు
కంటికింతనిదురరాదు ఘనుడలక్ష్మణా
అన్నమనముపర్ణశాల తిన్నగానువెదకిచని
వన్నెమీర సీతగనవలెను రాఘవా
ఆపదయెన్నదెరుగపోయి అన్నజనకపుత్రిసీత
తాపమునుబొందెనేమొ తమ్ముడలక్ష్మణా
కారణమునకానకేగి ఖలులచుసుమతేకయింతి
కానమనుచువెదుకనాయె ఘనుడరాఘవా
తపసివేషమునమనము దండకాటడవిలోను
తపమునీడేరదాయె తమ్ముడలక్ష్మణా
తగవుగాదువగవమనకు దండకావనములోన
నగవుగాదు నామాటనమ్మ రాఘవా
నీదుమాటనిజమాయె నిర్మలుండవినుములలవ

గొనినదుష్టగూలచేతు ఘనుడలక్ష్మణా
దుష్టరాక్షసులనెల్లద్రుంప నవతరించినావు
అష్టవేదబ్రహ్మవోయి అన్నరాఘవా
వన్నెగానుసీతదెత్తు వానిపురముగూల్చివత్తు
యెమ్మెగాను అయోధ్యఏలుడు లక్ష్మణా
అమరవల్లభుండవీవు ఆదివిష్ణుడవోయియన్న
కౌసల్యాసుతుడవినుము ఘనుడరాఘవా
నిన్నువనితవద్దనునిచి వన్నెమృగము దెచ్చెదనుచు
పిన్నతనముతలచి మోసపోతిలక్ష్మణా
ఎగ్గులెంచబోకుసుమ్మీ ఎవ్వరంచువున్నావు
అగ్నివంటిసీతసుమ్మీ అన్నరాఘవా
జనకునింటనుండమనుచు పలికెనంతవినకతరుణి
కానలకునువచ్చిదప్పె ఘనతలక్ష్మణా
డభై రెండు వెల్లువలు చేవబుషుల మిమ్ముగొల్వ
నిబ్బరంపు కలగంటి నిజమురాఘవా
ఘోరదనుజ కుమతులిచటగూడి తిరుగుచుందురన్న
దారితెలిసి వేగబోదము ధన్యలక్ష్మణా
అందముగ వారిమిట్ల అయోధ్యరామచంద్ర
ఇందుముఖి బాయనేమోనిందు రాఘవా
ఈరీతి రాఘవుడు లక్ష్మణుని మృగముచే కొనిరాగనూ
సీతాపహరణంబుసేయ రావణుడపుడు సన్యాసివేషముననూ
రాగానగనుగొని దేవతలువెరగంది దివినుండి పలికిరపుడూ
మారీచరావణుడు మాయవేషముదాల్చి దూరమెంచకవచ్చెనూ
వచ్చెదానెరుగక చాలపాపములకు చొచ్చెప్రాణుండగుచునూ
చిచ్చువంటిసీత-కాలసర్పముదండ గుచ్చిమెడవేసుకొనెను
ఈచోటువిడచి దాబోవునో వచ్చునో రాముడిపుడూ
పక్షివృక్షములెల్ల ఖామకూతోడుండ చొచ్చివీడెట్లంటునూ
అంటెనారావణుడు అపుడెమండుచు నిప్పువంటిది పతివ్రతనుచు
దేవాదిదేవతలు దివినుండియాసీతాదేవిని కొనియాడిరీ
వడిగరావణుడపుడు వసుధకేతెంచి యావనజాక్షి జూచిపలికెఁ

కాంతాశిరోమణి పర్ణశాలలనుండ కడనిల్చి భిక్షమడిగెన్
అతిథులనియెంచి యాయాదిలక్ష్మి ఫలములంది వేయపోగనూ
అమరులందరుబెదర అపుడు శూలము నాటి ఆభూమిపెల్లగించెన్
గడ్డతోనెత్తుకొని గగనంబుకెగసియు ఘనరథముమీదనునిచి
అతిమోదమందుచు రావణుడుగగనమున నతివేగమున పోపగా
అధికశోకముతోడ అంగలార్చుచుసీత హాయనియేడ్చుచొడగెన్
దేవమునులారఓదిక్పాలులార యిటదిక్కుమీరెవ్వరయ్యా
వనదేవతలారననుగావరె పక్షివనపాలకులుమీరునూ
దేవాదిదేవుడాశ్రీరామచంద్రునకు దెలుపుడీమీరనియెనూ
కైకమదిచల్లనాయెకాకుత్థ్సురాడాయె కటకటాఏమిసేతూ
ఘనమైనదుఃఖమున రాక్షసులపాలైతి కాచువారెవ్వరికనూ
ఎపుడొచ్చునోరాము ఏమిసేయెదునేను ఏలంటిసౌమిత్రినీ
ఇపుడెశీఘ్రమువచ్చిననుగావు శ్రీరామ యిక్ష్వాకుకులతిలకుడా
ఈరీతిమొరబెట్ట వినిజటాయువువచ్చి యిక్ష్వాకుదేవికనెనూ
వెరువకుము ఓతల్లి వెరువకుము ఓయమ్మవిడిపింతు వానిజంపి
ఓరోరిరావణా యిటువంటి అన్యాయమోర్వదుర నిన్నుభువియూ
వినరోరిప్రాణములువిడిపింతు నాయెదురవెన్నిమ్మపారిపోకా
వేగమునతన్నెనువాడి రథమంతయుపీడి పొడియైరాలెను
రావణునితన్నెను సారథిని జంపెను రారయుద్ధముకనియెనూ
రయమొప్ప గుర్రాలజంపిమరి దశకంఠరారనెనినుగూల్చెదా
అనియిట్లు జగడంబుయిద్దరునుసేయగా పక్షితోనిలువలేకా
అధికయుద్ధముసేయకపటుడై రావణుడు ఆయములు దెలుపుమనెనూ
తప్పుచెప్పకురోరి తగురెక్కలాయంబు తగునాయమేదినీకూ
తనకాయమంగుష్ఠమనినంత పాదలముదన్నిచీల్చెనుపక్షియూ
తన్నినంతనెపక్షిరెండు రెక్కలువిరుగ తావేసెభూలముననూ
పోలేకరాలేకఎగరలేకనుపక్షి పక్షిపడియుండెభూమిపైనన్
ఇదియెసమయంబని ఎత్తుకొనిపోయెను యినకులాధీశుసతినీ
కడువేగమున బోవగని ఋష్యమూకమున సొమ్ములటబడవేయగా
అపుడుసుగ్రీవుండు ఆశ్చర్యమందుచు ఆసొమ్ములెత్తిదాచెన్
అతివేగలంకకూ ఆసీతగొనిపోయి అశోకవనమందునునిచెన్

రాక్షసస్త్రీలనుపెక్కు కావలిపెట్టిగ్రక్కునను లంకకరిగెా
ఇదియేమిసోద్యమని యింతులుతమలోన చింతతోడనుబల్కిరి
మారీచురావణుడు మాయవేషముదాల్చి వృత్తమోంగన దెచ్చెనూ
సత్యంబుజ్యోతియగు సకలలోకైకమాతనుదెచ్చి తోటనువుంచెనూ
చచ్చేరురాక్షసులుచాల పగతోరాముడొచ్చి రావణుచంపునూ
ఇచ్చోటువిడచిమన మెచ్చోటపోదాము మత్స్యావతారుడొచ్చెా
ఎచ్చోటనైనాను యిటువంటిపాపములు ఎవ్వరైనను సయింతురా
మనకేలసుద్దులు మగువచూతామనుచు బనిచినాపనిసేతమూ
అంతలోరావణుడు అతివనుపిలిపించి యింతితోడుకరమ్మనె
ముదితలుగూడుకొని ముచ్చటలు అడుచుకువచ్చిరీ సీతకడకూ
హస్తములుముకుళించి అపుడుమండోదరి ఆసీతతోబల్కెనూ
మనవిచెప్పినాడు మావెంటరావమ్మ పచ్చని పల్లకెక్కి
రాలేనుపోవమ్మ రమణులార స్వామి రానున్నవాడెయమ్మ
సర్వదారావణుని జంపుదునునేనని శపథంబులాడినాడూ
ఎల్లలోకములెల్లఎరుగంగ తాహరువిల్లు పుల్లగాద్రుంచెనమ్మా
చక్కగాఅయోధ్యస్వామి రఘురాముడు యెక్కువగనన్నేలెసూ
ఇంతిపల్కినవిని చింతించుకొనిస్త్రీలు అంతఃపురమెజేరిరీ
ఆరాత్రినిద్రించి మరునాడురావణుతో ఆమండోదరియుబలికె
ఏమయ్యానాధుడా సీతవార్తలువినుము యింతనిద్రేలనీకూ
చచ్చేంతకలగని మేలుకొంటినిస్వామి సవిస్తరముగవినుమీ
ఉత్తకలయునుగాదు చిత్తానవుంచుమీ ముత్తికలు మనలంకకూ
కొండంతకాలాన బ్రతికిలేదనాడు కొంతైనకలయెరుగనూ
ఏమికలగంటివే మండోదరీ నాకు ఎరుగంగ వినిపింపవే
చేతిగాజులుచిట్లె చెవులపోగులువిరిగె చంద్రాయుధ పెటెత్తెను
అత్తిముత్యముతెగె ఆరువేలకంటె అధికమైతునకలాయెా
ముక్కుముంగెరవిరిగి మూడుతునకలగాను ముంజేతనుండగంటి
కట్టుకొన్నట్టి పట్టుచీరకొంగులు కాలి యట్టుమండగ గంటినీ
ముంగిటను నిలుచున్న గాజుకంభమువిరిగి భూమిపైవ్రాలగంటి
ఏదేడ జూచినా అపశకునములుగాన ఆవుకీడు కలలుగంటి
పదిబారలాతోక పట్టితిరుమణివాడు సీతకుంగరమియ్యగా

అనినంత శబరియు పండ్లుఫలములు యిచ్చి అంపించె నతివేగమె
పంపానదీతీర ప్రాంతమున రాజూచి బలుడైన సుగ్రీవుడూ
గొదగొని సుగ్రీవు రామచంద్రునిజూచి మదిలోన చాలబెదరీ
వాలిపంపున వచ్చియున్నారో వనములో వారెవ్వరనుమంతుడా
బలవంతులోకాని తెలిసినామదిలోన భయమెల్ల దెలుపవయ్యా
వడివడిగ యావాయు పుత్రుడంతనెవచ్చి వారికిని మ్రొక్కినిలచెన్
సర్వరక్షకమీరు యెందుండి వచ్చితిరి స్వామి మీరెవ్వరయ్యా
అతడు శ్రీరాముడు నేను లక్ష్మణుడను అదిగాదు నీవెవ్వరూ
మతిమంతుడైనట్టి సుగ్రీవుబంటును మహరాజ చంద్రవినుమూ
వచ్చితిరి యిద్దరు వనభూములాయందు వచ్చినా పనియేమయా
వస్తిమీ మేమిపుడు సీతబోయినజాడ వనభూములందు వెదుకా
వనజనాధకులజ మీచేతకాదయ్య వనభూములందు వెదుకా
ఈరీతిగామీరు యిద్దరుపోయి పగయేరీతి సాధింతురూ
తరుణిసాధించను మీచేతకాదయా తపసులారా పోరయా
దశరధున కుదయించి తపసులము మాకిపుడు దశములెక్కడ వున్నవి
అన్నతమ్ముని రాజ్యమంతయు తీసుకొని ఆటుతరుమ భయముతోడా
వచ్చియున్నాడయ్య మాల్యవంతంబునా వగచుచు భయముతోడా
పగతీర్చి సుగ్రీవు బంటుగానేలుగొని పట్టిగెలిపించుదేవా
బహునేనగూర్చుకొని వచ్చిమీపదముకడ బంటుగా నుండగలడూ
నమ్మించి చేబట్టి వాలినీవటు జంపి రాజ్యంబు యిప్పించితే
పొమ్మ మీవాడను నమ్మికలు మాకిచ్చి పొమ్మని కృపసేయుమీ
రావోయి హనుమంత రాముని వాక్యములు సత్యమని నమ్మవోయి
పోవోయి వేగమున సుగ్రీవుతోడ్తెమ్ము పోరాటములు మాన్పెదా
పోయెదిదెనని వాయుపుత్రుడు వేగపోయి యచ్చట బలికెను
రావోయి సుగ్రీవ మీపగలు దీర్పగా రాముడొక్కడు వచ్చెనూ
గ్రక్కున రావయ్య మనవగలు దీర్పగా కాంతసొమ్ములు కొంచుక
అతివసొమ్ములు గొంచు హనుమంతు సుగ్రీవుడతి రయంబున వచ్చిరి
సీతాపతెరామ శ్రీరామచంద్ర మీశరణు జొచ్చినవాడనూ
మహాపుత్రియాసీత చెరబోవతన సొమ్ముమహిమీద బడవేసెనూ
అదియెత్తిదాచితిమి యావనిత సొమ్ములు అంగీకరించుమనెనూ

సొమ్ములుజూచెను శ్రీరామచంద్రుడు జుమ్మనుచు మూర్ఛిల్లెనూ
క్రమ్మరంతటదెలిసి సొమ్ములంతట దన కన్నులను వత్తుకొనెనూ
ఇదియుసమయముగాదు యేలశోకింపను యికమీద సౌకార్యమూ
నీపగయుసాధింప నాచేతనౌనోయి నీవుబోయివానిబిలువు
కపటమించుకలేక కదిలెను సుగ్రీవు ఘనుడైన వాలిజంపా
ఓరోరి వాలిరో మూలనెయున్నావు తారతోలోయించవై
కాలమింతెనీకు చాలునీ భోగంబు కదలరా యాడకైనా
కొండలును త్రెళ్ళంగ మండలము భేదిల్ల కోపించి వచ్చెవాలీ
తనముష్టినను బొడిచె దయయింతయునులేక ధరను మూర్ఛిల్లజేసె
అంతలోతెలివొంది అన్నతమ్ములుపోర రక్తసిక్తాంగులగుచు
కీలుబడి సుగ్రీవు వాలికి వోడియు కిచకిచలు ఆడసాగె
తనలావుతనబలిమి తనశూరత్వము విడిచి తాబారదలచెనపుడూ
ఇద్దరినిజూచితె యొక్కరూపున నుండ యిసకుబుసు పూరకుండె
తడబడుచు సుగ్రీవు తనవాల మీడ్చుకొని తారాముకడుకు వచ్చె
నమ్మితిని ఓరామ నన్నిపుడు కాతువని న్యాయముల దప్పినావూ
యెన్నెలమాటలు ఆడితివి యాసీత సొమ్ములెల్లా దీసుకా
హీనవృత్తిపనికిజొచ్చి నిను మ్రొక్కితి ననునీవుగాతువనుచూ
నీచేతనైతేను యాసీతబోవునా నీకేడ బంటుతనమూ
నీరూపువానిరూపేకమై యుండగా పూరకనె యుంటినేను
ఈపుష్పమాలిక గళముననుధరియించి యేగియుద్ధము సేయుమూ
నిన్నునమ్మగలేను యినవంశతిలకుడా నీపైనఘనుడువాలి
వన్నెగానుయేడుతాళ్ళు కౌగిటబట్టి వంచియాకులుగోసునూ
దుందుభి కళేబరము యొక్కయోజనపొడవు దూరముగ బడదన్నెనూ
ఘనపరాక్రముడైన వాలితోయుద్ధంబు గావింపవెరతుదేవా
అంతకన్నానీవు హెచ్చుగాజిమ్మితె అతనికన్నను ఘనుడవూ
అట్టెకానిమ్మని శ్రీరామచంద్రుండు అట్టెవిల్లెక్కుబెట్టి
వన్నెగా యేడుతాళ్ళను గాడిబారగా వడిబాణమునవేసెనూ
ఆయేడు తాళ్ళను గాడియటుగిరి దూసి అలశేషుగని వచ్చెనూ
దుందుభి కళేబరము దశయోజనంబుల దూరంబు పడజిమ్మెనూ
నీమాయతెలియక నిన్ను బోనాడితిని నేరమెంచంగవలదూ

రామావతార నేనీకు తగుబంటునని రాముపదములకెరగెనూ
అపుడుసంతోషమున శ్రీరామచంద్రుడు ఆపుష్పమాలదెచ్చి
సుగ్రీవుమెడవేసి పోయియుద్ధము నేయు స్పక్కడంచెద వాలినీ
అనిపంపగదలెను అధికసంతోషమున అవలీలగూల్తుననుచూ
కుప్పించియెగసియు కొండచేబట్టుకొని కూసెనూ సుగ్రీవుడూ
అతిఘోరమైనట్టి కోపంబుతెచ్చుకొని ఆగ్రహుండై వెడలెనూ
వాలిరాగాజూచి తారయడ్డమువచ్చి పోవలదు మీరతనిపై
నామాట వినునాథ నగుబాటు నేయకా నాప్రాణవల్లభుడవు
నిన్న అంగమనిచే నిక్కముగవింటిని నేనొక్కమాట వినుమూ
దశరధుని పుత్రులు యిరువురడవికివచ్చి దేవిసీ గోల్పడియునూ
ఇనసుతుని చేబట్టి యిలమీద నినుగూల్చి యీపురి యిత్తుననుచూ
అనిచెప్పి బాసలిడి కయ్యమునకొచ్చినాడతనితో పోరాడకూ
కరకుమాటలుయేల కడకుపోవేతార ఖండింతు సుగ్రీవునీ
రణశూరుడని తన్ను యెరుగకుంటివెతార రణభూమి జంపివత్తున్
యుద్ధసన్నిద్ధుడై యుండెడి సుగ్రీవు నొప్పుగాజూచి వాలి
తమ్మునిమోమును తప్పకనె చూచియు తరిమితె పారిపోయీ
ఇపుదేలవచ్చితివి యింపుపెంపెరుగక యెగ్గుసిగ్గును లేకనూ
వచ్చినవానిని మగుడిపోనిచ్చుటలు మర్యాద వినికెలా
యెచ్చిపీడింతేసి చేసినందుకుచాల యిప్పుడే జంపివేతూ
అన్నాను తమ్ముడును కొండలను దీసుకొని అతిఘోరమున పోరిరీ
కొండలటు బడవేసి మెడబట్టుకొనిచాల దండియుద్ధము చేసిరీ
సుగ్రీవు కిందబడ వాలిమీదెక్కుకుని చూచెనా రఘురాముడూ
మానిచాటుననుండి మహాపెల్లగిల్లగా మనుజాధినాధుడపుడూ
విలుగుణధ్వనిచేసి శరము సంధించెను విశ్వంబు బెదరగానూ
వాలిన గురిజేసి వక్షంబుపగులగా వసుధపై బడనేసెనూ
శరముగాడివాలి ధరణిపైగూలెను శరమురాదెలక్ష్మణ
శరణుజొచ్చినవాడు మీపాదములకును శరమురానీడు స్వామీ
గర్వించి మనశరము రానీకబట్టినా ఘనునిజూతము లక్ష్మణా
అటకుపోతేను వాలిచాలాదూరు అటపోకతగదుస్వామీ
దూరితేనేమాయె దుష్టులగువారలను దృంపతగవౌలక్ష్మణా

అన్నయునుతమ్ముడు ఆవాలిదగ్గరికి తిన్నగావచ్చినిలచీ
హెచ్చరికగాబట్టి శరముతియ్యగబోతే యిట్లనుచుబలికెవాలీ
మానాభిమానములు పొగొట్టుకునిమీరు మమ్ముచంపగవస్త్రీరీ
పొంచుండివేసితివి బోయవింతెకాని భూమిపతివానీవును
కోతిమాంసముగోరి పొంచుండిచంపితివి నీతిమార్గమెనీకునూ
ఒకమాటనాతోను చెప్పితె సీతను ఒప్పింతు నిటకుదెచ్చి
వానిచేపట్టినను వంచనగజంపితివి వచ్చెపాపంబునీకు
అన్నదమ్ములుమేము అలిగియుండగనీవు అన్యాయములుసేతురా
తాపసివినీకును తగునయాయీపనులు తగుభరతుదండింపగా
ధర్మములుతప్పితివి దయహీనుడైతివి దశరథరామచంద్రా
ఈరీతి మారుచు యిలమీదగూలెను యింతితోదెలిపిరపుడూ
వాలిగూలినవార్త తారతోచెప్పితే వగపుచేసాగితారా
బాలుడా రావోయి అంగదుడ మీతండ్రి బలిమిగూలిపోయెనూ
తల్లియును తనయుడును తడయకారణమందు తరలివేగమెవచ్చిరీ
మెల్లనెకూర్చుండి మెడికిందచేయిచ్చి మెల్లనే తడవిజూచి
చీకాకుబడియున్న కురులుభూషణములు చక్కగాసవరించియు
ప్రాణేశనినుబాసి యేరీతితాళుదును ప్రాణములు నిలువదికనూ
కట్టడైయుండెనో రాముచేతనుగూల కటకటాయేమిసేతూ
చెంతనున్నట్టి శ్రీరామచంద్రునిజూచి చింతతోబలికెతారా
పన్నుగామిముదోలి రాజ్యంబుగైకొన్న భరతుడాయీవాలియూ
ఈతపము యీజడలు యీనారచీరలు యీవేషములు దాల్చియూ
ఇంతినెత్తుకపోయినట్టి రావణుడట్టెయిట్లు చంపగవాలినీ
వేగమెమొగతనముగలవాడ వయ్యుండి వివరించిచంపవలదా
అన్యాయములుచేసి చంపితివివాలిని అందేమియయ్యెనీకూ
గురుపుత్రుజంపిన దశరథమహరాజు కొడుకుగావానీవునూ
తరతరము బ్రహ్మత్య తగజేయువారికి పరులహత్యలుచోద్యమా
తగపు ధర్మముగల ధర్మపుణ్యుడవయ్యు జగదీశనీవెరుగవా
అనిపలికియాతార అతిదుఃఖమున నుండ యావాలి మూర్ఛదెలసె
సుగ్రీవునీజూచి శుభమొప్పబలికెను సుఖముగానుండు మనుచూ
కపికులుని గళమున కనకమాలికవేసి కడుసంతసిల్లజేసె

అంగదుడు బాలకుడువాని రక్షింపుము అనిబలికె వాలియపుడూ
తాళలేసునేను తప్పించు శరమును తప్పించుమీదపాదమూ
కడు హెచ్చరికతోడ శరము దీసుకస్వామి కడనిలిచి యుండెనపుడు
ఆవాలికంగదుడు అగ్నిసంస్కారము అంత్యక్రియలును దీర్చెనూ
సుగ్రీవునికిపట్ట మమరంగగట్టుమని సోదరుని బనిచెనపుడూ
దయతోడ లక్ష్మణుడు పట్టమమరగగట్టె తారకునుపతిజేసెను
తారాదికామినులు తనుగొలువ సుగ్రీవు తారాము కడకువచ్చెఁ
శరణుశరణు రామశరణయ్య శ్రీరామ శరణయ్య సీతాపతీ
మిమ్ముశరణన్నవారికి చలనములులేదు మీబిరుదులటువంటిపయ్యా
రాజీవనేత్రుడా రాజ్యమంతయునీది రావయ్య పట్నమునకూ
పట్నములకును రానుపనిలేదు సుగ్రీవ పనిని వడిగజూడుమీ
వానకాలమువచ్చెపోరాదు సుగ్రీవ వైరివర్గము మీదికీ
వర్షయోగంబెల్ల గడచివైరులమీద వాలాయముగపోదమూ
వినయముతో సుగ్రీవు డంగదుడు మొదలుగావిని సమ్మతించుకొనిరీ
అన్నయును తమ్ముడును యామాల్యవంతమున యమరికతోనుండిరీ
అంగదుడు సుగ్రీవు హనుమంత మొదలుగా అరిగిరి కిష్కింధకూ
తారాసమేతుడై యేవేళబాయక తానుండె సుగ్రీవుడూ
ఎండకాలమువచ్చె యిందాకరారైరి యిదియేమి ఓలక్ష్మణా
మత్తులై మరచిరో యేమిబొయ్యేమని మందమున నున్నవారో
వనచరులు వారలకు బుద్ధిజాలేదన్న వడిగబోవలెలక్ష్మణా
అనినంత లక్ష్మణుడు వానరులపురికిని అంపించుకొని పోయెనూ
తెల్లమిగ లక్ష్మణుడు హజారముననిలచి ధీరుడై యిట్లనియెనూ
ఓరోరి సుగ్రీవ రాము కార్యము మరచియున్నావు తారగూడీ
సత్యశౌచంబులు చాలదప్పినయట్టి చెనటి మర్కటు లెరుగరు
కావరిచంచి యోరి వానరుడ మమ్మును కని గొల్వరావైతివీ
ఈవేళరాకున్న రాఘవుడు కోపించి యీలక్షణమెనిను ద్రుంచునూ
వాలినేసినశరము వడిదియ్యకున్నది వానరుడనేడు వినరా
వాలాయముగమిమ్ము యిద్దరినిజంపి పోవస్తిరినానేను యిపుడూ
పరువునావిని తారనగరు వెడలివచ్చి పాదముల వ్రాలెనపుడూ
పురుషభిక్షము నాకు పెట్టవలె లక్ష్మణా భూదేవి సాక్షిగానూ

నరనాథచంద్రుడా నామొరాలించియు నన్నురక్షించుదేవా
మరచియున్నాడు గాదయ్యావానరుడు మనుజేశ చంద్రవినుమూ
మళయాళ నేపాళ మధ్యభూపతులకు మరి కమ్మలంపినాడూ
అంగవంగ కళింగ భూముల వానరులు అంపరును యిచెవత్తురూ
పొందైన కాంభోజ కర్ణాట వానరులు భూరిగా యిచెవత్తురూ
రంగుగా కొంకణ ద్రవిడదేశ విదర్భరాజ కపులిచెవత్తురూ
సప్తద్వీపములందు గలిగినా కపులెల్ల సాగివత్తురు వేగమే
అనిపలుకునంతలో సుగ్రీవుతాజేరి యతనిపూజించె నంతా
భంగంబుగాకుండ వాలిసుగ్రీవుల బలమెల్ల వచ్చెనప్పుడూ
అంగదుని బలములు ముందుగా కదలెను ఆరాఘవులజూడనూ
పనువునా సుగ్రీవు లక్ష్మణుని వెంటజని పాదములపై వ్రాలెనూ
కాకుత్స్థకులనాథ కరుణాపయోనిధి కాచిరక్షించుదేవా
నానేరములుగాచి నన్నురక్షింపుమీ నరనాథచంద్రయిపుడూ
చిరునవ్వునవ్వుచు శుభమొప్ప సుగ్రీవు శీఘ్రముగ చెప్పనియెనూ
అంగనామణి వెదుక అంపుమీ సుగ్రీవ అన్నిదిక్కులకనియెనూ
పొంగుచును శతబలియు శరభుండు గవయుండు బోయిరంతట తూర్పునా
ఘనుడైన మైందుండు గంధమాదనుడును గనలియుత్తరానా
దుర్ముఖుడు గోముఖుని జోతిర్ముఖునినేస తోడుకొని పడమటరిగెన్
అంగదుడు జాంబవంతుడు హనుమంతును అరిగిరి దక్షణానా
తూర్పునా ఉదయాద్రి కరిగినా కపులొచ్చి తొయ్యలిని గానమనిరీ
నెరయ నుత్తరమున కరిగిన కపులొచ్చి నెలతుకనుగానమనిరీ
పంతమాడుచువేగ హస్తాద్రికరిగి యాపణతిని గానమనిరీ
మగుడివచ్చిరి కపులు రామచంద్రునికడకు మగువను గానమనుచూ
ఈవానరులుబోయి యరసియందరువచ్చి రిదియేమిసుగ్రీవుడా
అవుగాకశ్రీరామ ఆలోచనలుయేల అంగదుడుదెచ్చువార్తా
అనువుగానెందును సీతపొడగానక హనుమంతుడిటుపరాడూ
అనుచుండయచ్చోట అంగదుడు జాంబవంతుడు ఆహారవెదకియలసీ
అందరిలోపెద్దగా నన్నుమన్ననజేసి అందించెయీముద్రికా
నాతినిగానక యేరీతిపోదును నరనాథుఘోముజూడా
యడబడి అంగదుడును వాయుసుతుడునుగూడి యాబిలములోజొచ్చిరీ

అందున్న సంపాతి యాహారమబ్బెనని యందరిని జూచిపలికె
రారోయికపులార యెవరుమిముబంపిరి రామరామనిపల్కిరు
ఏలాగువస్తిరి యీకోనకోపలికి యెరిగింపుమనుచుపలికె
శ్రీరాముబంట్లము సీతకైవస్తిమి చిక్కితిమి యీకోనలో
కానలేమైతిమి లంకకుత్రోవయు కటకటా యేమందుమూ
అనినంత వినవయ్య మిముగంటిమినేడు అన్నితపములుబండెనూ
ఘనులార లంకకు త్రోవయిదిగోనయ్య కదలిపోవుడుమీరలూ
ఆడనుండివచ్చి యారాముసేనలు యాకోనదాటి బోయీ
హెచ్చైన సముద్రమును జూచియంతట తమరు యేలాగుదాటుదామూ
అంగదుడుబలికెను ఆవలికినేబోదు అందుండి రాలేననే
సంగతిగ జాంబవుడు తాపెద్దనైతి సత్తువయుచాలదనెనూ
ఇంతేసిపనులును మనచాతకాదు హనుమంతునిచాతనౌను
అనుమానమునులేక అంగదుడుతాబోయి హనుమంతుతోబల్కెనూ
ముద్రకర్తవుమాకు కాగానెరాముడు ముద్రికను చేతికిచ్చెగా
పెద్దలకు పెద్దవు పెంపైనవాడవు ప్రియమైన బంటువయ్యా
పొద్దునా నీవులేచి వారధి దాటియు పొలతి చూచిరావయా
ఎంతేసిపెద్దలు యిందరువుండగా యింతభూషించనేలా
పంతములుకాదు మీబంటునుఅని చాలపలికెనూ హనుమంతుడూ
పెళపెళపెళ్లని యార్చి యొకపెద్దకొండటుయెక్కి భీకరముగాబలికెనూ
బలవంతుడైనట్టి రఘురామునిదలచి పంతముతొదాటగాను
హనుమంతుగనుగొని యామకరిఖండించి ఆవలను లంకకెగసెగా
శంకయింతయులేక లంకచొరచుకుబోతె లంఖిణీయడ్డమాయె
పొంకముతోలంకకు కావలైనేనుండ పోనియ్యరానిన్ననూ
అనినంతలంఖిణిని యరచేతనొకపెట్టు వ్రేయగనె మృతిబొందెనూ
లంఖిణిని జంపియాలంకలోనికి పోయి పొంకముగవెదకసాగెగా
కోటకోటకువెదకి కోటలోమేలైన పేటలన్నివెదకెనూ
గుర్రాలశాలలును కుంభునినగరరసి కోమలిని గానడాయె
కావలికూటములు నీరాడురేవులు గలచోటులెల్లవెదకి
తోపులును తోటలును దొడ్డవనములయందు తోయజాక్షినివెదకెను
భూమిజనుగానక బుద్ధిలోహనుమంత దేమనుచు నున్నవాడు

యాడవెదుకుధునని మదిలోనగుందుచు యాడాడనిలుచుండెను
ఆరావణునిచేత బాధలను బడలేక రమణితెగువజేసెనూ
రాగానె జలనిధిలోబడియెనో మరిలేకయేమాయెనోజానకీ
సూర్యచంద్రాదులను చూపుమని దండించి చూర్ణంబుగాసేతునో
ఆసీతచూపుమని అమరుల దండించి అగ్నిదాదగిలింతునో
అష్టదిక్పాలకుల దండించి యడుగుదునొ ఆకాశమెయరతునో
ఏమిసేయుదునేను ఏమందు సుగ్రీవు కేమందు సీతాపతికి
తానందరినిబట్టి దండింతు రావణుని ధరమీదబడగొట్టుదు
నేనెట్లుపోదును గాపున్నజత్తును నేనెట్లువిడిచిపోదూ
అంగనామణినిపుడు వీడెందుదాచెనో యారావణునిజంపెదా
చేరిబ్రహ్మాదులను బాధించగాకనె జానకినిగానలేనూ
మేలైనశృంగార వనములోనొకచోట చింతలోనిలుచుండగా
అనుకూలవాయువులు విసరెను హనుమంతు డమ్మవారినిచూచెను
కంటినీ జానకిని కంటినీ సీతను కంటినీ రాముసతినీ
కంటినామదిలోని చింతలన్నియుదీరె కలుషమణగెను యిప్పుడూ
పన్నుగా జానకిని వున్నమానునుయెక్కి పక్కగాదాగియుండి
మాట్లాడుదామని మదితలచియుండగా మరియునారావణుండు
వింతలైనస్త్రీలు యెంతేసి భూషణము లెంతెంతవారు గొలువా
అంతలో రావణుడు సీతనుమదిదలచి అధికసంభ్రముతోడనూ
సంతోషమునలేచి రత్నభూషణము సవరింపసాగెతాను
తేటమీరగ పదిశిరములయందును దివ్యతేజము మెరయగా
దశశిరస్సులయందు దివ్యకిరీటములు దశకంతు ధరియించెనూ
పొందుగామైనిండ శ్రీగంధమలదియు అద్దంబు జూచుకొనుచు
అందముగచలువలు దెప్పించి తనమొలను అమరంగగట్టితాను
వేడుకతోగంధర్వస్త్రీలు యిరువంకల వింజామరలువీవగా
సొగసైనస్త్రీలునుచేరి దగ్గరనిలిచే సురలుగొడుగులుబట్టగా
రంభవూర్వసిమేనకాదులును మొదలుగా నాడగావేడుకలర
పనిబూనివేడుకతో మండోదరియుతాగ పంతముతొమెరసిచాల
హెచ్చైనసొంపునను వచ్చెనారావణుడు చొచ్చెశృంగారవనము
ఇటుచూడుమోసీత యీవనధిబంధించి ననుగెలిచిపోవలేడు

మనుజేశుమరినాతో సరిగాడువినుమింక మదిలోనతెలుసుకొమ్మీ
అడవులనుతిరుగుచు తపసులవుండెడి అతనిపొందేలనీకు
నీవుపసిబాలవు నామాటవినుమింక నీకేలయీపంతమూ
హంసతూలికమెత్త పరుపులునువుండగా అడవులూనీకేటికీ
అమరవల్లభుడైన గెలువలేడునన్ను అదినీవుయెరిగుండుమీ
తమకమగ్గలమాయె తాళలేను విరహతాపంబులోచిక్కితి
కమలాక్షియీస్త్రీలు నినుగొలువసేతును కన్నులనుచూచితేనూ
పణతిఒకతృణము తాదృంచిచేపట్టుక పలికెనురావణునితో
గణుతింపశిరములు రాముబాణముననె ఖండించివేయునిపుడూ
నాడుచూచెదుకాక రామునీసాహసము నేడుఅడుగగనేటికి
ఆడుకోనేటికి యింతేసిమాటలు అల్లనాటికిచూచెదా
కాలోగ్రుడై మండి ఖడ్గంబుతీసుకొని ఖండించబూనెనపుడూ
మండోదరివచ్చి మన్నింపుమనిబల్కి మర్యాదకాదునీకు
కావలసినాపనులు క్రమమునను అవుగాక కరుణించుమన్నంతను
నేడురేపటిలోన నెలతలోబడకుంటె నిజము చంపించుటనియెన్
నెలవిచ్చితిని వినరె మీమాటవినకుంటె జానకిని చంపుమనెనూ
అనిచెప్పి రావణుడు మదిలోనగుందుచు అపుడు నగరికిచేరెనూ
నాలుగు దిక్కులను యెవరులేకాచూచి నాతివగవగసాగెనూ
తెల్లమిగ యీకైకదేవి మాటలువిని వెళ్ళితిమి వనభూమికి
ఇదిరావణుని మాయలని తెలియలేకనేయేల తెమ్మంటిమృగమూ
చయ్యనను శ్రీరామ విభుడుదేబోయెను సౌమిత్రివద్దనునిచి
కాలుచుట్టుకొన్న కర్మవశమోయని తెలిసెనో రాఘవులకూ
హాలక్ష్మణాయన్న ఆమాట తెలియకనె అంతలో మోసబోతిన్
పలుతెరంగుల మరిది నాతోడ దెలుపగా భావనవిననైతినీ
సన్యాసి వేషమున పాతకుండిటువచ్చి సతులగొని పోవుటెరుగా
నాడు భవతిభిక్షాందేహియని యడిగిన నెలతకపటంబెరుగక
ఫలమూలములుదెచ్చి బిక్షపెట్టితినంత ఆఫలముచేకూరెనాపు
చెల్లబో నగ్నిదేవరసాక్షిగ సతని చెట్టబట్టితి నక్కటా .
మామామ దశరథుని కపమువిరిగిన నాచె మరియదవిపాలైతినీ
ముందొక్క జన్మమున కొరనోమునోచితినో మునిశపము చెరచినానో

ఆరడినోములనేనెన్నినోచితినొ అంగళ్లపాలైతినీ
నామరిదిలక్ష్మణుని నొవ్వనాడిననాడె నలువంకపాలైతినీ
కటకటాయిటువంటి కారణికవె కాననికానంతలేనై తినీ
ఏమనుచు శోకింతు శ్రీరామచంద్ర నీయింతి శరదాయననుడి
అమరులునుఋషులు నాచెయిరేఖచూచి యిదిఅతిభాగ్యవతియందురూ
శ్రీరామచంద్రుని యెడబాసిపోదునని చెప్పరాబ్రహ్మఋషులు
వీనిలోకమునాకు యెవరుసరియనియుంటి విధివశముయిటులాయెను
గిరులారమునులార కిన్నెరేశులార గరుడగంధర్వులారా
నరులార నాసహోదరులార రామలక్ష్మణులకును నెరిగింపుడీ
ధరణియాకాశమాధర్మదేవతులార తద్యమగుపక్షులార
మీరైనపేర్మితో అరణ్యముననున్న శ్రీరాములకు దెలుపరే
తున్నబాసినమొదలు దయలేకదానవుని దండనలుతరముగాయూ
ఈలంకలోపల యీఘోరదనుజులలో యేలాగువేగింతునూ
మదనమైనట్టి నామనసులో మీపాదవనజములు మరువగలనా
అప్పుడూహనుమంతుడన్ని వార్తలువిని అమ్మవారితోబలికెనూ
కొమ్మమీదనుయుండి అమ్మచేతికియియ్యకూడదని దిగ్గిమ్రొక్కియు
రావణుండాడిన మాటలువినినేను రమణిరోపుండనమ్మా
రామునియుత్తరువు లేనందుచేతనే రమణిరోయూరకుంటీ
వానివక్షమురెండు వ్రక్కలుగవ్రేతును వనితరోసెలవులేదు
ప్రాణమునకై వెరచియున్నవాడనుగాను పణతిరోరాముడెరుగున్
అనినంతసీతయు యిదిదానవులమాయలని చాలవెరగందియూ
కలలోనవానరముకన్న కీడందురుగాన యిదియేమిమాయో
బలుదుఃఖములచేత పలువరింపగనేల పతిగూర్చుబంటునేను
విన్నపమువిని శోకములుమాను నీపాణవిభునిదెచ్చెదవేగమె
వెరవకుండుమని విన్నూరడించను వేరొకరులేరుసుమ్మీ
నీతోడబుట్టితిని యినవంశతిలకుని నిటకువే తోడితెస్తి
అవుగాకచెప్పెద అన్నిరహస్యంబులు అమ్మనీవగ పణుగుసీ
ఏవిధంబులనైనదెత్తు రఘునాయకుల యేలచింతింపమీకు
సంగతిగవానరులు సుగ్రీవుచూడగా సర్వేశ్వరుండు యిచ్చినాడూ
అమ్మవుంగరమిదిగొ ఒప్పిస్తిమీబంటు అంగీకరించుకొమ్మి

మంగళగుణవంతుడైన శ్రీరాముని మనసు సంతోషింపనూ
అంగనా సీచేత ఆనవాలున్నది అడిగి రమ్మనిబంపెను
మనుచేకుడిచ్చినా మాణిక్యమిది జూడు మాశిరసులోనున్నది
కపికులోత్తమ నీమరూపుచూచియుగాక నేరత్నమీనూ
అప్పుడు హనుమంతు డాకాశమెముట్టి అతిరూపమెత్తినాడూ
ఆకాశముననున్న నక్షత్రములు వానికన్ని మొలపూసలాయె
అన్నవెరతుననేను యనిచెప్పి సంభ్రమమున నందిచ్చెతారత్నమూ
కొనియాడి హనుమంతు కొమరొప్పదీవించె కోమలిసీతవానూ
అమ్మరోనేవచ్చి తడవాయెనే తల్లి ఆకలికి ఫలములిమ్మా
కొమ్మకొమ్మకు కోటి రాక్షసులు వున్నారు యేమనుచు నెలవిత్తునూ
యాడనైనానీవు కడకుకనుగొనినీవు యెత్తుకొని భుజియించుమూ
ఆనతినివడసియు యశోకవనమెల్ల యందందు పెరికివేసెనే
కావలైయున్నట్టి ఘనదానవులనెల్ల ఖండించె హనుమంతుడూ
నెలవిచ్చెనని చెప్పి చెలగి హనుమంతు చెట్లెల్ల పెరికివేసెనే
బలమైన రాక్షసుల బలమెల్ల అరిగట్టి బట్టిచెండాడసాగెనే
పట్టితెండివాని కొట్టింపవలెనని బలమైన దళముబంపెనే
పట్టభద్రునిబట్టు పదికోట్లరాక్షసుల కొట్టికుప్పలువేసెనూ
నెట్టుకొనిపోరాడ నింద్రజిత్తుచేత పట్టుబడె హనుమంతుడూ
బ్రహ్మాస్త్రమనియేటి బలువైనబాణమున బట్టుపడె హనుమంతుడూ
కొంపోయి రావణుని గుంపులోబెట్టగా తెంపుతోడనె బలికెనూ
ఏడేడు సముద్రములు యేకమైపారగా యేలాగు వస్తివోరీ
నీకేడుసముద్రములలో నాకేడుకాలువలు నిజమనుచువస్తిరోరీ
ఏడుసముద్రములలో మకరినిను మ్రింగక యేలాగురానిచ్చెరా
ఏడుసముద్రములలో మకరులునీవు నావేలు వంచగలేరురా
దక్షిణపుయీలంక దానవులకేగాని తరమటర యితరులకునూ
నిన్నును నీలంక నిముషమాత్రములోన నిర్మూలముగజేతురా
ఎదిరించినాతోను యింతమాటలుబలుక యేరాజుబంటురోరీ
కృతత్రేత ద్వాపర కలియుగములేలెటి గురురాము బంటురోరీ
నీరాజుకొలువులో నీపాటిబంట్లు యేపాటికద్దుచెప్పరా
నావంటిబంట్లును నీవంటితృణములు కోటానుకోటిరోరీ

హరిహరబ్రహ్మాది సకలదేవతలు నాకానతులై కొలుతురోరీ
అలనాడు వాలినిను వాలమునగట్టుకొని అంబుధంబుల ముంచెరోరీ
చంపింతు నోనిన్ను యెదురుమాటాడేవు సనుమైనవాడవటరా
చించుమను సిపొట్ట చీకాకు చేతును శ్రీరాముబంటునేనూ
నాకన్నబౌదవున వున్నావునీవిపుడు నాకన్నఘనుడవటరా
సెకుదిక్కెవ్వరూ నిన్నిపుడుజంపించి కాకులకువేపింతునూ
పట్టింతునూనిన్ను పంకల్లనిప్పుడు పారిపొయ్యేదవాతేవో
రావణుడ నినుజంపి లంకభూతములకు రణపింపచేయింతునూ
పట్టభద్రునిబంటు బంటనుచుపలుమారు పంతంబులేలరోరీ
నిత్యవైకుంఠంబుచేరేటి రాఘవునినే తోడితెత్తురోరీ
బలిమిచెడిలంకలో పడిపోనువస్తివి పంతంబులేలరోరీ
బలమైయీలంక భస్మంబుచేసి నినుపట్టుకునిపోదురోరీ
అంజనీతనయుండ హనుమంతునాపేరు అఖిలలోకముచెరుగురా
చెలరేగినినుజంప శ్రీరామచంద్రుడు సెలవిచ్చిఅంపడాయె
కోతిరూపమువాడ కోటలోతగిలితివి కోపములునీకేలరా
ముచ్చురూపమువాడ ముత్రికలోతగిలితివి ముచ్చటలునీకేలరా
లంకకోటలుగదల లంకాధిపులుబెదర రావణుడుతాబలికెను
ఈవనచరునిటట్టి యీక్షణమెగొట్టుమని యిచ్చెదానవులచేతా
ప్రహస్తుడు విభీషణుడు చంపరాదనుచును బలికిరిరావణునితో
అందరుసుమాతలను అట్లుసేయగరాదు అనిపలుకుచుండిరపుడూ
కోతులకుగురుతులు వాలమనిచెప్పియూ గురుతణపవలెననుచునూ
పట్టణమునగరిలోగల వస్త్రములుదెచ్చి బాగుగాజుట్టిరపుడూ
హనుమంతుతనతోక అధికముగబెంచెను అదిరావణుడుజూచెనూ
వడిగరాక్షసులార వనచరుని వాలముకు వనజాక్షిచీరతెండూ
ఆమాట హనుమంతువిని తోకముణిచెను అగ్నిసంధించుమనెనూ
కొనతోకముట్టించి విడవగానె వానికొలువుకూటముగాల్చెనూ
పొందుగా రావణకుంభకర్ణాదుల పూరిగృహములుగాల్చెనూ
రథతురగశాలలూ హనుమంతుడునుకాల్చె రావణుడుచూడగానూ
మేడమేడలుదాటి మేలైనశృంగార వాడలన్నియుకాల్చెనూ
పాటించిగంధర్వ స్త్రీలవాడలుకాల్చి పారదోలెను చరులనూ

కోలాహలంబుగా ఘోషింపపురజనులు కుంజరాశ్వములు బార
హనుమంతుగనుగొని అసురులు భయమంద యావనధి దాటివచ్చె॥
అంగదాదులు మొదలు హనుమంతుగనుగొని యానందమందిరపుడూ
అందరునుగూడుకొని మధువనములో జొచ్చి యాకలియుదీర్చుకొనికి
చెలరేగి హనుమంతు సీతయానవాలు శ్రీరామునకందిచ్చెసూ
వినవయ్యాటిదేవ మేమువెదకినచోట్లు విన్నవించెదమీకును
కొత్తకూటముగంటి కొల్వుచావడిగంటి గుఱ్ఱములశాలగంటి
దాసవులు వుండేటి మణిమంటపంబులు తగగనుంగొంటినేను
అట్టిష్ఠతరమైన అసురేసపురమందు అగడ్తలను కనుగొంటినీ
హరులచె సురలచె నరులచె యాలంకపురము శంకించరాదు
నీయొక్కశరముచే లంకాపురంబెల్ల నీరై తెనేమొదేవా
అంబుజోదరవినుము అలవియోవనగిరులు అగోచరముమై యున్నది
అట్టియాలంకలో అన్నిదిక్కులావెదకి అగడితెయి నేవెదికితీ
కోటకొమ్మలువెదకి కొత్తళంబులువెదకి గొప్పమేడలనువెదకీ
వొంకముతో శృంగారపూతోటలెల్లను కొంకకనె విహారించితి
ఆకులాకులవెదకి మాకులను శాఖలను చీకటివనమెల్లసూ
మూకలోవొదగాన కధికశోకంబుచే వ్యాకులత బడుచుదేవా
అంగంబుబడలి నేనలసియుండగ నొక్కశృంగారవనమునందూ
బంగారుపీఠెలు చంగావిపలువలు అంగనామణులుదేవా
రంగుమించినయట్టి శృంగారముగ చెలులు సంగీతము బాడగా
వొంగారు వేడుకతో భూవరాధీశ్వరా భూపుత్రి వొడగంటినీ
ఆడరాక్షసస్త్రీలు కోటానకోటులు గూడిచుట్టుకయుండగా
ఆక్షణంబుననేను వృక్షంబుకడను ప్రదక్షణము లొప్పజేసి
మత్స్యావతార యాలక్ష్మిదేవికి దండమక్షణమె గావించితీ
శిరమెత్తిననుజూచి ప్రియముతోననుపేర శీఘ్రముంబెబిలిచెదేవా
నీరాకయెవరంపివచ్చి నాడవు అన్నినిజముగా దెలుపుమనియె॥
అరామబంటును అంజనీ తనయుండనని విన్నవించితిని దేవా
పరమాత్మసౌమిత్రి పరమపురుషులువారు పరిణిపుమె యనియె దేవా
అతనితమ్ముని నేను ఆడినమాటలకు గతులు సిద్ధించెననెదేవా
తనదువేషముజూచి తరణివంశజులతో తగవిన్నవించుమనెదేవా

తనకతనయీలంక కదసి వృక్షంబులను విరిచిధూ్రమము చేస్తిదేవా
అభయరక్షక వినుము అసురవర్గంబెల్ల అవర వనములు బెరికిదేవా
గుభగుభగుభమనుచు ఘోరశబ్దముచేత గుంపులుగ బారగాదేవా
శూలమునబొడిచిరి వాలముననెత్తి యాకాలుపురి కనిచితినిదేవా
అందరంకరువారు యసురేశునందనుడు యింద్రుచే వరమందిదేవా
ఇంద్రునిగెలచితా గర్వమున బొలుపొందు యింద్రజిత్తనువాడుదేవా
వంచించివాడపుడు బ్రహ్మాస్త్రమే తొడిగి వంతమున బకవేసెదేవా
పొందుగాచేకొని పోగనె యాలంకపురము శృంగారంబుదేవా
కలయమాణిక్యాలకాంతి శేషాధిపతి కదిసి తెలియగరాదుదేవా
చిత్రాల చవికెలు రత్నాలమేడలు బిత్తరివెరగందిదేవా
చలువ చప్పరములు కొలువుకూటంబులు వెలయు శృంగారములుదేవా
ఉత్తమ రధాశ్వములు మత్తగజములుపెక్కు మనుజులాహారములుదేవా
తొక్కినవుగిరులెల్ల తుత్తుమురులైపోవు మత్తాలి వీరులెదేవా
చిత్తజానసు పవనుడత్తుకొని దేవతలు నిత్యపంపులుసేయదేవా
కైలాసమందున్న ఘనగిరిగోపురము కలదుదైత్యపురమందుదేవా
ఘనముఖ్యులుకొల్వగా కొల్వుపైకూర్చున్న ఘనుడుముందరనిడిరిదేవా
ఘనవాలమునుజుట్టి గద్దెగాగూర్చుండి ఘనశౌర్యముననుంటిదేవా
వనచరా నీవునాఘనమైన వనమెల్ల విరిచితివియనియెనుదేవా
ముచ్చువలెనీవు మాయినకులేశ్వరుదేవి దెచ్చిన పాపిష్టిదేవా
నావీటికినివచ్చి నాపుత్రులనుజంపి నీవేరాజుబంటువనెదేవా
హరి రాముబంటును అంజనీతనయుడనునని విన్నవించితినిదేవా
ఇటువంటి బంట్లింక యెందరున్నారు నిన్నేలురాజుకనియెదేవా
నావంటిదొరలను నీవంటిచెత్తలు లెక్కలేదనియంటిదేవా
శిరములుపది కోపకరములిరువదిలోను చేకొనియెఖడ్గములుదేవా
శ్రీరామచంద్ర మీసెలవులేదనినేను శరణుగాచితినిమరిదేవా
తనమంత్రులను మరియు తనభటులతాజూచి దండింపుమనిపలికెదేవా
దండించివనచరుని దావానలముచేత మండింపుమనిపలికెదేవా
చేరంగవలువలు చాలంగదెచ్చియుభారముగ జుట్టుమనెదేవా
భారముగబట్టినావాలమున జుట్టిరె చాలకుండగ జూచిదేవా
ఆసీతవలువలును దెమ్మన్నవిని వాలముట్టెనిండించితినిదేవా

సంధించిదావాగ్ని సందడైకడుమించి అందరునుయెడనిలిచిదేవా
అందున్నదుష్టుల యందంబులుడిగియు సందులేచొచ్చిరీదేవా
ఎందుచూచినగాని దుందుమాకారంబు యేమిసేయగవచ్చుదేవా
ఇంద్రలోకముబెదిరె చంద్రుడు గలిదప్పెయింద్రాది సురలెల్లదేవా
కనుచెరచిబుధులెల్ల జ్ఞానంబులుడిగి యాకానగా వెరగందిదేవా
ఎనసిచుక్కలురాలె వినిసీతకళదేరె దనుజులంకయుగూలెదేవా
మిముజూచిమన్నించి జలరాశికడకేగి మెల్లనెచల్లార్చిదేవా
తరిమియసురులదునిమి తరుణిసూడుటకునై దొరమికుతెలిపితినిదేవా
శ్రీయహోబలగిరిపురి నారసింహ మనకోరికలుయీడెరెదేవా
అనినంత రత్నమునుజూచి శ్రీరాముడు అతిశోకమునుబొందెనూ
బాలప్రాయమునాడు బలుతాటకినిద్రుంచి పంతానమీరితినెజానకీ
కాలకౌశికుడైన గురునియజ్ఞమునేను గాపించివస్తినేజానకీ
వాలాయముగవిల్లు యెక్కుబెట్టినేను వనితరోవిరచితిజానకీ
మైతెనజనకుడు మెచ్చినన్ను నిన్నుమెరసి పెండ్లిచేసెనెజానకీ
తారలుబూరుగతమ్మటములు పెద్దబూరుగులు మ్రోయగాజానకీ
సరగునఅచ్చోటు కదలిమనమయోధ్య పురికిరాగానపుడుజానకీ
రమణిరోనేరాగ పరశురాముడనెరాజు యొక్కడుకలడుజానకీ
గమకించియెచటికి బోయెదవనిచాల గద్దించియడిగెనుజానకీ
క్రమముతోడుతవాని గెలిచియాచోటు గదలివస్తినెనేనుజానకీ
మురియుచుదశరథ కౌసల్యకైకకు మునుమొప్పమ్రొక్కితిజానకీ
నీమూపునీరేఖ నీచక్కదనముకు వారలు మెచ్చిరె జానకీ
కరుణయుంచుకలేక కైకనామీదనె కపటంబుబూనెనే జానకీ
తరుణిమాటలు వినిదయలేక దశరథుడు తానిట్లుపంపెనేజానకీ
పుడమి జనులుచూడ సరగున అయోధ్య వెడలికానకువస్తి జానకీ
అమరగమనమొక్క పర్ణశాలగట్టి యచ్చోట నుంటిమె జానకీ
మారీచు మాయలు మనసు తెలియక మరులుగొని పోతినె జానకీ
పొద్దుపోగాపోయి కనకమృగము వెంట బుద్ధిమోసబోతినె జానకీ
దుర్మార్గుడగువాడు పాపపుదనుజుడు దొంగయైవచ్చెనే జానకీ
పర్ణశాలలోన యొంటి నుండగజూచి పట్టుకపోయెనె జానకీ
చుట్టును సముద్రము నట్టనడుమనులంక యెట్లునే వత్తునె జానకీ

దట్టించి వారాశికావలికెప్పుడుదాట లెవ్వరు గలరె జానకీ
గట్టిగా రాక్షసుని పట్టితేచ్చేపాటి ఘనులు దాలేరె జానకీ
పొట్టకొవ్వననిన్ను ముట్టిన రావణుని పొంకమెన్నడుననణతు జానకీ
ఇటుచూడు నాపంత మేరీతినై నాను కుటిలాత్ముదృంతునే జానకీ
వానరాధిపులతో వారధినిబంధించి వాలాయమటువత్తు జానకీ
చుట్టాలు బంధువులు చూడగానినుదెచ్చి సొంపుతోనేలుదునె జానకీ
గట్టిగామనమిపుడు ఘనుమైన అయోధ్య పట్నమెయేలుదుము జానకీ
హరిహరి శ్రీరామ చంద్రుండు వనధిజూడగవచ్చియు మానరే
పంతములు మహిదురితకొల్లెల్ల మహిపాలుజేసుగానీ
జలజాక్ష శ్రీరామసంద్రుంచు వారధిని చయ్యను గట్టుమనుచు
వటపత్రశయనుడా వాలితమ్మునిబిలచి వాటములు చూడుమనెనూ
కట్టవశములుగాదు పగవారితోగూడి ఘనసముద్రుడు వుబ్బెనూ
కట్టుదామెటువలె శ్రీరామచంద్ర మనకార్యములురెండాయెనూ
అంపశరములచేత తెంపుదునులక్ష్మణా అంబుధిని తెలువజేసి
పంపుదును పాతాళ లోకములలోపలికి పంకజనాభుడనెనూ
కుప్పించి యెగసినా యదలించియుతన కుడిపాదమున నునినెచెనూ
లంఘించి వంచించి దాటించితనచేతిలకొరులను చక్కదిద్ది
అంగదుడరమ్మని చెంగళించి బిలిచి అచ్చోటబుద్ధిజెప్పి
నింగికినిపొడవుగా సముద్రుడును తానేల పొంగినాడడిగిరమ్మి
జంగలోపలబోయి చక్కచక్కగారమ్మని జలజాప్తకులుడనియెను
అంగముడు వకపరుగు యిక్కడికి అక్కడికి అతిశీఘ్రముగబోయెను
ఓరోరివరుణుడా నోరేల క్రొవ్వెరా పారేవుగిరులుమ్రోవా
మారుబడిపావురా రాముబాణానికి బారి గొర్రెవైతివీ
వారికడబోయినను వారుమీరును యేరీతి సేయగలరూ
సేరధినీతోటి శత్రువులనందరి పెరార్చి వచ్చినాడూ
నాపాలిదైవమా నాపాలియంగదుడ యేపాపమెరుగనేనూ
అతని శ్రీపాదములు ఆడియడనుగనుగొని అతివేడ్కతోపొంగితీ
అతని కోపముదీర్ప అడ్డమెవ్వరుపతేరు అంగదుడయేమిసేతూ
నీచాటుననుగొనిపోయి యాశ్రీరామునికి విన్నవింపుమయ్యా
అటుగాననేబోయి యారామచంద్రునకు యాకాకచల్లసేతూ

తడబడకతనవెంట తరలిరమ్మనియును తానడచెనంగదుండూ
పటపత్రశయనుడా ఓవనజనాభుడా వాడుమనవాడుదేవా
జలధిలోమత్స్యములు నీరుపాపలుమొదలు చాలజీవులుగలవయా
కటకటాయిటుపలెను స్వామితోనెవ్వరొకండు చెబలికెనాడు
మకరివాహనుడైన యాశరధినాథుండు మరిరామకడకువచ్చెన్
ఎంతెంతలోకములు యెంతేసిప్రళయములు యెంతయని వరుణుడనగా
అంతబోయి ముత్యమంతయై రాఘవులు అంబుమొనలనెనిలచెనూ
వరుణుండుపగ్గాంగిదెచ్చి రాఘవులపాదవనజములుపైనునిచెనూ
కరములుముకుళించి కపులచాటునబోయి గ్రక్కునసుతానిలచియూ
శరణుశరణోరామ శరణయ్యశ్రీరామ శరణయ్యసీతాపతీ
మిమ్మశరణనువారికిని మరణములులేవు మీచిరునటువంటిదీ
వరుణమాటకుమెచ్చి నీలవర్ణుడుబిలచి వలచేతనభయమిచ్చెన్
వలనొప్పనీచోట వారధి కట్టవలె వాటములుచూపుమనగా
యుగయుగంబులవారు పగగెల్వబోగాను తగగట్టిదాటినారూ
చనునయ్య శ్రీరామచంద్రమనకిచ్చోట చాలదినములుబట్టదు
వెల్లిపొద్దునలేచి తెల్లవారకతలికె వెల్వలూమీకునెలవూ
బల్లిదులైనట్టి కపినాయకుల మీరుబంధింపబంపరయ్యా
సేనసేనాకోట్ల పర్వతములుతెమ్మని సెలవిచ్చిపంపెనపుడూ
రఘువీరువాక్యములు బుట్టునంతటిలోనె రంతులుమిన్నందెనూ
పెళపెళనియార్చుచు పెరములుబెట్టుచు పెనుగుంపుతరలిబోయీ
పెడపెడనియుడుములు పురిమినచందాన వేగనగములుపెకల్చి
రోమానిరోమానవెయివేలు రెండువేలున్నవెలయా
రెండుభుజముల రెండు వెయివేలుబెట్టుకొని రెంతుచేతులు నిండగా
సూర్యుడు చంద్రుడు తొలగి త్రోవలుదప్ప సురలుభీతిల్లగానూ
చుక్కలునురాలగా దిక్కులును బెదరగా నింగిపాటునవ్రేసెనూ
తడబడకయాలంకలోనున్న వస్తువులు తొలికాళ్ళమీకునెలవూ
ఘనమైన గట్టెల్ల వాలాన బంధించి హనుమయ్య పెరికితేగా
అతడొచ్చెడి సొంపు వడివేగములుజూచి యారాఘవుండుబలికె
శ్రీరామచంద్రుండు నీలునిపిలిపించియు శీఘ్రమె కట్టుమనియెన్
ఘనమైన నగములను నరచేతనందుకొని కడువేగబంధించెనూ

వాయుసుతుమొదలైన వానరాధిపులెల్ల వాయువేగమునతేగా
రాయధికులైనట్టి రణభేరులేమ్రోయ రాజుతావేంచేసెనూ
లెస్సాయె సుగ్రీవ లెస్సాయె మనపనులు లెస్సలెస్సాయెనేడూ
వాటముగకోటి శతకోటి రాక్షసులను వడిజంపతెరగాయెనూ
నీబడారమ్మని నీలవర్ణుడు బలికె నిడివిమనకింతెచాలూ
వెల్లిపొద్దునలేచి సేనలకు చాటుమని వేయించె రణభేరియూ
మూకమూకకుచాటి యేకముగ పిలిపింపు వేగమెవెడలింపుము
సుముహూర్తమొచ్చెమరి ఆవలికి బోవలె సొంపుతోవెడలుమనెనూ
కోటికపినాయకుల కొల్వులో పిలిపించి కోటిరవితేజుడనియె
మేటికపినాయకులు వొక్కరొక్కరెమీరు దాటరోఆవలికినీ
అనగానె అందరు యంతంతవుప్పొంగి యార్పులు పెడబొబ్బలూ
ఉత్సాహములతోను బొచ్చిలంకాపురిని దెచ్చేము దానవులతో
మాటవిన్నదిమొదలు దళవాయియంగదుడు మరిరాఘవునకు మ్రొక్కి
తావేగమునబోయి తనసేనలనుబిలచి తరలిదండెత్తమనెనూ
ఆర్పులు పెడబొబ్బలగ్గలంబాయెనని యాలంకవారుబెదరి
యేర్పడివొకరొకరు దాటుచున్నారని యాదశాస్యుకుజెప్పిరి
పాలుబడిశతకోటిదురిత వీరులబిలచి పగదండువిరుగబొడువా
ఆదళముమీదెక్కి యీవలకిరాకుండ ఆవలకిదోలుమనెనూ
ఆరిగెలుబల్లేలు ఆటోపములతోను విరుగనీశూరులెల్లా
కనకంపుపట్టయ్య కాశలుజల్లులు కరితురగరథములమరా
నరపతిరాఘవుని నడవనియ్యమని శూరులైనమాకుమెదురా
అడుగెడుదూరమును రాఘవునిబోనీక యచ్చటనెనుంతుమనుచు
ధరనున్నవారిని దాటనియ్యామనుచు దానవులు దాబలుకుచూ
ఆదుకోనిజగడములు నందుకొనికయ్యముల కదలించిచూచినారూ
వదిలితెబొడిచేరు రాళ్ళరప్పలతోడ వనచరులతోబాధలు
చదరవశములుగాను చావనెట్లికనని చయ్యనవిరిగిరాడా
పారిపోయీయసురులందరును గూడుకొనిపలికిరి తబ్బిబ్బుగా
దేవఅసురేశయిక సాధింపరాదయా దేవాదిదేవవినుమూ
ఆదేవుదెగాక మరియతనిగెలువను హరునివశమునుగాదయా
సీతాపతీహరి శ్రీదేవిరమణుండు సృష్టికర్తయుయాతడూ

దేవతలదుఃఖములు మాన్పగావచ్చినాదేవుడె శ్రీరాముడూ
రామలక్ష్మణులను యెదిరింపవలదిక రాజ నాబుద్ధివినుమూ
వారిసీతాదేవి వారికిని వొప్పించి శ్రీరామూశరణు చొరుమూ
లేకున్నమనలను లేకుండచేసును లోకరక్షణ రాముడూ
ఘోరదానవులను యేలేటిరాజువని కొనియాడు జగములందూ
మేటిబలవంతుడా బ్రహ్మకుమనమడా సరిలేదు జగములందూ
నాతోడసరిగానువుండి తమ్ముడనీవు నాకుదెలుపగవస్త్రివా
కోపంబువచ్చినీకొల్వులో కొరగాపు యేపునకు యెపరాడకూ
కడువింతగానిపుడు గద్దించిపలికేవు కానినాపగవాడవూ
కదశి యసురులుగొల్వ ఘనవిభీషణుబిలచి కచలమనెయ్యేదైననూ
కట్టుదును గొట్టుదును చెవెలగట్టుదును కానివాడవునీవుదా
ఎదురాడితెనింక నామనసుతాళదు యిప్పుడూనామాటవినరా
వద్దురాపోయన్న వద్దికతోపోతెను బుద్ధిరామనకెల్లనూ
శ్రీరామచంద్రుని శ్రీదేవినొప్పించి చెలగుచును వుండుమన్నా
వెర్రిబుద్ధులుదలచి శ్రీరామచంద్రుని వెలదేలదెస్త్రివన్నా
అదిగొవచ్చెరాముసేనల రవధూళి ఆకాశమునగప్పెనూ
చేటులేని లంకకిపుడు నీవల్లను చేటులదెస్త్రివన్నా
కోటలేడుచుట్టి కెంధూళిగప్పెను కొలువుచావిడినిండెనూ
మాటిమాటికి యెన్నిజెప్పిన విభీషణ మమ్ముదిగుడున జూచెదూ
పగవానిజోడు చేసుకునీవు వానిపైపక్ష మెన్నడుమానవూ
అన్నరో రావణ మొన్నమనలంకకు అతనిబంటొకడువచ్చి
బలురాక్షసులజంపి యశోకవనమెల్ల భస్మంబుగాజేసెనూ
పచాంచి బిరుదులు పల్కుకొంటును నీకు ప్రతిగద్దె పెట్టుకొనియూ
అదరు బెదరు మాటలాడుకొని మనలంక అపుడె భస్మముజేసెనూ
వాయుసుతుదేగి యాశ్రీరాముసేనల వడితోడితెచ్చెనన్నా
వనచరులచేతను వారధి బంధించిన వర్తమానం బెరుగవా
ఘనమైన కోపమున గద్దించియటులేచి గద్దెపైబడదన్నెనూ
అన్నచేతన్నుబడి అతిదుఃఖమునతాను యారావణుతో బల్కెనూ
ఆరాఘవుల గొలుతు అయములు చెప్పుదు అన్ననామాటవినరా
నీగద్దెకూర్చుండు నిలిచి రాజ్యసేతు నిక్కంబునమ్ముమన్నా

కరములు శిరములు రాముబాణములచే ఖండించి ద్రోయింతునూ
అనియిట్లు నవ్వుచును అందరును జూడగా అతడేగె తల్లికడకూ
పోయెను విభీషణుడు పైనమైతానపుడు పంతములు మెరయగానూ
తల్లిసముఖానకుపోయి దుఃఖముతో దండంబుబెట్టినిలిచె
అన్నసెకు దుఃఖమేల వచ్చినది ఆయుష్మంతుడీవు
సరిగావునీబుద్ధి యోర్పులకు భూదేవి చక్కని విభీషణుండా
ఇకనెట్టి బ్రతుకులమ్మా హీనమాయెను యీదినము కొలువులోనా
వెర్రివానినైతి శ్రీరాముకడకును వేగమేబంపుతల్లీ
కొలువులోనె తన్నినాడు ఘోరాకార కోపుడై రావణుండూ
నీకుగలసగపాలు తీయింతునన్నరో నీవందు పోవవలనూ
ఓయమ్మ అతనితోటి పాలుపంపువల్లనె లేశమైనా
పాలునాకేవద్దు తానుచేపట్టుకొని పదికోటలాగట్టనీ
అడుగడుగుదండాలు బెట్టుచువిభీషణుడు హస్తములుముకుళించియు
అందముగరఘురాము పాదములకడకును అతివేగమెపోయెనూ
అనవునవిభీషణుడు యాకాశమార్గమున యారాముకడకువచ్చెగా
చెన్నుమీరగరెండు చేతులునుముకుళించి శరణుశరణని పలికెనూ
కాకుత్థ్సకులనాథ కరుణాపయోనిధి కాచిరక్షించుదేవా
ననుగావవెస్వామి పగవానితమ్ముడను అన్యాయములుయెరుగనూ
యెందెందుచూచినా యందంచుగలవని యావిభీషణుడు పలుకా
మన్నించివిభీషణుని మహిమీదవెలయగా మాటవానికిగలిగెనూ
వనచరులరాఘవుల వచ్చేటిసేనలను పైనముగచూడదలచీ
కోపించిరావణుడు కోటిరాక్షసులతో కోటమీదికివచ్చెనూ
దళమైనభేరులుమ్రోయగా వనచరుల దశకంఠుడుజూచెనూ
ఏకముగవనచరులు మూకలై కదలగా యెవ్వరనియడగదలచెగా
పదిశిరస్సులనన్ను పట్టిబంధించిన బలిమైనవాలిసుతుడూ
తారాకుమారుండు దళవాయియంగదుడు యేరుపడెతానొక్కడూ
పేరైనసాగరము యాపలికిదాటగా శూరులందరుచూచిరీ
అక్షయంబైనయాకోటికపి బలములు యిచ్చకొచ్చినతావయా
రక్షకుడు శ్రీరాము దొడ్డవాడనియపుడు రణభేరివేయించెనూ
వసంతకాలము నాటికిగొజ్జంగి పూవులవనములూ బూచినటులా

సుగ్రీవునీదండు అగ్గలంబాయెనని సురవైరితాజూడగా
కలహమునకై యపుడు కాలుద్రవ్వేవారు కడలేదు కపిసేనలూ
డగ్గరనువచ్చియా లంకిణిమొగసాల దగ్గర గుడారెత్తిరీ
తెల్లని వర్ణములు నల్లనిచాయలు వల్లఘునిసేనలోనూ
వేవేల వల్వలతో జాంబవంతుడుదాటగా యెవ్వరని యడుగవలచెన్
కల్లగాదవినుము తెల్లముగ జెప్పెదము కలతెరంగెల్ల మీకూ
కదసిసేనలతోడ గంధమానుడిటకు కదియగానెవ్వడనెనూ
పేరుగల అసురపతి మిమ్ముసాధింపను పెనుగొన్న కపులువారూ
ఈరీతిగంధమాదనుడు మీమీదికి యేతెంచుచున్నవాడూ
అప్పులతో నొకరొకరు యీరీతినున్నారు అసురపతి మిమ్ముజంపా
వనములోదిరిగెడి కపివరులు రక్కసుల వచ్చిసాధించుటెట్లా
ఆ సురులు వానరులు యెవరైననాపురము అందిచూడంగగలరే
ఆహాపుతున్న కైలాసమె కదిలించియెత్త నాయధికబలమెపుగలేరా
పేరుగలిగినయట్టి నాభటులు యీకపులపెంపు మూలింతురనియెన్
అసురసంహారుడు దశరధేశ్వరతనయు డసురపతిమిమ్ముగెల్వా
శతకోటికపివీరఘనులు కొల్వగనందు చనుదెంచినాడు చూడూ
విస్తీర్ణమున్నారు యోజనంబుల పొడవు వినుపింపరాదు దేవా
రసికులను పిలిపించి రణభేరివేయించి రాముడుగుడారెత్తెనూ
వద్దనె నదె కోట్లవనచరులు గొల్వగా వచ్చెనాలక్ష్మణుండూ
వారిసుద్దులు దెలిపి వారి బుద్ధులుదెలుప శూరునకు కోపమొదవెన్
విరాధుని బంబుమాలినిజంపి శూర్పణఖవేగమె ముక్కుచెక్కి
కద్దులేదనకుండ ఖరదూషణాదులను పెద్దలకుచేరబంపీ
కడలేనిమూకలు యెక్కడెక్కడజూడ పుడమిదిగ్రమింగునటులా
ఏడుపదులు రెండువేలులాదండు దాయేకముగకారుగప్పెన్
నవకోటిదండు కపినాయకుల పిలిపింప నడివీదులేపుపరుపా
తిరువీధులొకవంక త్రీవముగ నేయుమని దిట్టపరచిరిచారులా
వాగులుపంకలు వక్కటిగదిద్దుకొని శూరులందరు నడువగా
తారలూబూరుగలు తమ్మటంబులమ్రోత తడబడకఘోరుకలగా
అతివేడుకలు గలిగి యేవంకచూచినా యారాముసేనలోనా
నాడువిభీషణుండాడిన మాటలు నేడుకానగవచ్చెనూ

కట్టడిగరావణుడు గోపురముదిగివచ్చి కదసియాకొలువులోనా
వీరులను శూరులను ఘనదానవులబిలచి యారావణుడు బలికెనూ
శూలములు చక్రములు బిడివాలములతో ఘోరదానవులెల్లనూ
చుట్టుకోటమీద ఆయత్తపడుకొని ఘట్టిగా నుండుమనియేన్
వాడవాడలవారినందరిని బిలిపించి వరుసతో నేరుపరచీ
సంధ్యవేళలలేచి వానరుల నావలకి సాగింపుడని బలికెనూ
దక్కుదురొదక్కరో వనచరులు యిప్పుడు దర్వాజతెరవగాను
దొంగదిట్లాబోయి కోరి వారితోరణరంగములు పెరుగుమనెనూ
అంగదుని పిలిపించి యచ్చోట విడమిచ్చి యారమావిభుడు బలికెన్
చెంగళించినీవు పోట్లాటలకుబోవ సెలవునీకిది యనియెనూ
అప్పణులు బుచ్చుకొని నీవక్కరుని బోనిక అవనిలోనణగించిరీ
నెపములేకనె కల్లజేసిన పాతకుల నెట్టుకొని చంపినారు
అసురపతిరావణుడు యామీదకదలెను దశరధాత్మజునిజూడా
వాటముగ వుత్తరపు గోపురముమీదికి మేటివీరులుదానునూ
కోటిగొడుగులనీడ కోలాహలంబుగా కొలువులోకూర్చుండెనూ
వచ్చేటిదినకరుని రాకగానకయున్న అచ్యుతుడువెరగందెనూ
విభీషణునిబిలచి యిదియేమిమాయయని విన్నపము సేయుమనెనూ
రాజాధిరాజ శ్రీరఘువీరవినరయ్య రావణుడుమిమ్మజూడా
కోటిగొడుగులనీడ కొలువులోనున్నాడు మేటిదినకరుడు చూసెన్
తుచ్ఛంబుగాదీని ద్రుంచివేయగవలయు లక్ష్మణావిల్లుతెమ్మీ
ఇచ్చెనొకబాణంబు వలచేతనందుకొని అచ్యుతుడు దునియనేసెన్
కడిదియాయసురపతి కొలువులోపట్టినా ఘనగొడుగులనుద్రుంచెనూ
వింటినాసామంతు విలువిద్యగురుడితడు కట్టులేనివాడయా
వింటిసామంతుడు నీదుపదిశిరములు వెంటనెదునియవ్రేసెన్
అతనిచెజచ్చిన మనకుపుణ్యముగలదు అమరువైకుంఠపురము
నడిచావడికివచ్చి నయముతోగుర్చుండి నాయకులపేరబిలచీ
అతికాయుని బిలచి అప్పుడెవిడమిచ్చి ఆయత్తపడుమనియెనూ
ఆనేకదినములనుండి యాహారములులేక అణగియున్నవి శరములా
శరములకు నాహారములు గలిగెనేటికని సాహసముతొబలికెనూ
అంబులకురక్తములు ఆసగలిగెననుచు ఆనందమునుబొందెనూ

అందముగ రణభేరి తెప్పించివేయించె నతిభీకరముతోడనూ
శంగైన పిరంగి రాయముద్గరతోమరంబులును చక్రములనూ
గజశూలమంకుశంబులు గండ్రగొడ్డలి ఘనబిండి వాలలునూ
అందముగ సర్వాయుధాపూర్ణుడగుచు ఆయత్తపడె నప్పుడూ
రథములే నూరుకోట్ల రథమువెంబడి చాల రౌతులును బిరుదుపడిగెల్
ఆయత్తముగ రాగనతివేగనడిపించె అసహాయశూరుడపుడూ
అతివేగములతోడ మూడు రాత్రులు పగలు అతికాయుసేన వెడలెన్
నడిచేటి యేనుగులును కోటియశ్వములు యతబడక సేనమీవన్
అతికాయు నడవగా పెంధూళి మిక్కిలై ఆకాశమున గప్పెనూ
వీరకపులను జూచి ధీరులై నిలువగా ధీరుడై యంగదుండూ
వోరు మరచి మనము పూరకుండితె మనల నొప్పింతురయ్య నేడూ
బంటుకొాక పరత్వము చేతనె బట్టుకొని బాహులై నిలచిరపుడూ
కదిసిరి కయ్యములు కనకరథములవారు కడుమొత్తి విరుగపొడువా
ఘోరు కొమ్ములు బట్టి పుడమిపై రక్తములు యేరులై పారగానూ
పేరు కలిగిన పెద్ద కపినాయకులజంపి తనపేరు చెప్పనిలిచెన్
వెనకపరుగులతోను వేవేగమే పోయి వినిపించిరారాముకు
కులపాల చంద్రుడా రావణుని సుతుడట కూల్చెసందరి కపులనూ
కనక రథములవారు కడలేరు రాక్షసు ఖడ్గముల ఖండింపగా
భ్రమింగిరీ వనచరులు కోటాన కోటులు భగ్నముగ విరిగిరయ్యా
ఘనమైన సేనలకు పతియైన జాంబవుని కరిరాజవరదుడంపెన్
యాకపులు యార్చుచును యెంతేసివేడుకలయసురులను విరుగపొడువా
తగమెరసి యచ్చోట జాంబవుండనువాడు తెగటార్చుచునురాగనూ
దండిగా జాంబవుని ధాటకోర్వగలేక దానవులు బెగడిరపుడూ
అగచరులతో గూడి యటుజాంబవుడురాగ అతికాయుడప్పుడెచూచెన్
ఘోగబాణములుగాల్చి రణరంగమునవేయ బొందె జాంబవుడు మూర్ఛ
కాలువలు వాగులు కడురక్తములునిండి కడువడిని పారసాగె
రణమగ్గలంబాయెనని కపినాయకులు రామునకు వినుపించిరీ
బలములెల్లను బంపి అతికాయుతనకడకు బట్టితెమ్మని యనియెనూ
రఘువీరు వాక్యములు బలుకునంతటిలోన రంతుచె మిన్నందెనూ
రథము తిరుగవేసి కపినాయకులమీద రాక్షసాధముడు నడచె

మాఱ్కొని రఘురాము మడుగు జొచ్చిందాక తరిమి కపులను జంపగా
రాఘవుల కనుగొని అతికాయుడిట్లనె రణశూరుడవుగావయా
పాలుమాలినకోతి పంజులను గూడుకొని పరభూములకు వస్తివీ
వినికిజెప్పినిన్ను బుద్ధిమోసబుచ్చి విధితోడి తెచ్చెగానీ
కానిభూముల చావ కారణంబుండెనో కరిరాజవరదనీకూ
అనిన లక్ష్మణుడడిగె యిదియేమి రాఘవా ఆవార్తలను వింటివీ
పక్షివాహనుడని పాటింపరాధని మెచ్చితానూర కుండెనే
రక్షించినన్నంపు రాక్షసాకోట్లను రథమును ఖండింతునూ
యిచ్చవచ్చినయట్లు చూచుకొమ్మనుచును యచ్యుతుడుతా బలికెనూ
ధనుపు గవిసినదీసి ధనుగుణధ్వనిజేసి దేవదుందు భూలుమ్రోయా
అనుపెరిగి అంబెరిగి యాక్కదనమెరిగి యతివేగమందు కొనెనూ
అన్నపద్దకివచ్చి హస్తములు ముకుళించి యానతిమ్మని బలికెనూ
మ్రొక్కబోవగ వానిగెలిచిరమ్మనుచు తానొక్కవాక్యము బలికెనూ
గ్రక్కనను అతికాయుగనుగొని లక్ష్మణుడు కయ్యమునకె రమ్మనెనే
ఓరిలక్ష్మణ నాడు శరముల ధాకకు ఓర్వంగలేవుగదరా
పారిపోదువుగాని ప్రజలచాటుకునీవు వ్రాలుదువు యీభూమిలో
అచ్యుతుడు మాయన్న ఆనతిచ్చినమాట లెచ్చరిక నేనెరుగనా
తుచ్ఛమాడకురోరి అతికాయుడానీదు వక్షమె దునియింతునూ
అమ్ములమ్ములమొనలు తుమురులై రాలుచు యిమ్మలేదిద్దరికినీ
ఇమ్మైన బాణములు యేరుపరచుకొని యిరువురునుపోరగానూ
పక్షమెంచక అతికాయువక్షస్థలము తుచ్ఛముగ ద్రుంచదలచెనే
వేసితిని బాణములు వేలాను సంఖ్యలు గాసితోచదువానికీ
చింతించి లక్ష్మణుడు శ్రీరామునీదలచి చిన్నబోయీనిలచెనూ
ఆక్షణమునందె జాంబవుండేతెంచి లక్ష్మణుకు చెప్పిచనెనూ
అపుడు సంతోషమున నగ్నిబాణము దొడిగి యావజ్రకవచమేసెనే
అట్టిసమయంబున అతికాయుడుగ్రుడై ఆలక్ష్మణుని నొచ్చెనూ
కరలాఘవముతోను శరములతొబోరిరి హరికరుల చందముననూ
పరమపురుకొన్నట్టి బ్రహ్మాస్త్రమేతొడిగె బలురాక్షసుని మీదికీ
తనముష్టిపట్టినల తనుపుండనతికాయు తలద్రుంచెనతివేగమె
గిరగిరన దిరుగుచు రక్తములుగ్రక్కుచు ధరణిపైగూలెనపుడూ

ఉరుములును మెరుములును భీకరంబైనట్లు అరుగుటకుతెరువులేకా
మడుగులై రక్తములు మరిమొండెములుదేలపడి రాక్షసులుపారిరపుడూ
అన్నవద్దకువచ్చి యభిమంత్రి తీర్థములు యాకపులకును బంపిరీ
పడియున్నకపులకు ప్రాణములువచ్చెను పరిపరిచందములనూ
ఆర్పులుపెడబొబ్బలగ్గలం బాయెను ఆరాముసేనలోనూ
దేవాదిదేవతలు దివినుండి గొనియాడె దేవదుందుభులుమ్రోసెన్
పారిపోయిన అసురులందరును గూడుకొని పలికిరి తబ్బిబ్బుగా
ఓదేవయసురేశ నీదు సుతుడైనట్టి అతికాయుమృతిబొందెనూ
దశకంఠుశోకించి యింద్రజిత్తునిబిలచి కీశులను చంపుమనెనూ
ఇంద్రునిగెలిచియు దేవతలసాధించి ఇంద్రజిత్తనుపేరయా
అందరినియెడబాసి యసురబలములతోడ అప్పుడె వెడలివచ్చెన్
చంద్రధరుడిచ్చినా సత్వంబుగలదని శంకమొక్కింతలేకా
ఇంద్రజిత్తునువాడు కపులపై దాకెను యినకులచంద్రవినుమూ
కొండతోడను ప్రతికొండదాకినయట్లు పిండిపిండిగజంపగా
దండిగావనచరుల ఢాకోర్వలేక దానవులుబెగడిరపుడూ
తలచెటి రణమందు తనవార్నితనబలము తానుగాచంపుకొనియె
తనయీడు తనజోడు దురితవీరులబాసి తానుమేఖముజొచ్చెనూ
వలనొప్పభోగాస్త్ర వానరులసేనపై వర్షములు గాగురిసెనూ
నాగపాశమువెడలి నరనాథ చంద్రుని బాగుగాబంధించెనూ
చింతించి శ్రీరామచంద్రుడు తనమదిలొ చిన్నబోయినిలిచెనూ
కరములనుముకుళించి జాంబవుండనువాడు గరుడుని దలచమనెనో
మదనకుని కీచకుని మర్దించి రణమందు మడియ దాటించలేదా
చింతింప పనిలేదు శీఘ్రముగరప్పింపు శ్రీరామచంద్రనీవూ
కృపతోడ రఘురామ కోరియంతనెదలచ గొబ్బునా గరుడు డొచ్చే
ఖండించి తుండించి కరమొప్పగాచీల్చి కడువేగమునదన్నెనూ
యంతలోపాతాళ లోకంబుకడకును యవిచొచ్చిపారి పోయెన్
బంటుకొక పర్వతము దెచ్చియు క్రిందనే ప్రతికోరి పెట్టుదామూ
దంట కపులూమీరు వెంటనే బోయి యాకంటకుని సమయింపుడూ
మంటలై మండుచుమరినిప్పులేరాల మహిదిశలు వెరగందెనూ
గండట్టు జంటితేనెతేట యీగలన కపుల ఖండించెనంతా

ఆయములుజెప్పియు అసురబలములనెల్లమాయమైపోవజేయగా
బ్రహ్మనీ నొసటను వ్రాసెనా విభీషణ బడుమనుచునాచేతనూ
వేయవలసినశక్తి యేపణుచుకొనుచును యింద్రజిత్తుడు అప్పుడు
వానిమాయలుదెలిసి విభీషణుడు లక్ష్మణుని వడి మరుగుదీసు కొనియెగా
వడితోడయాశక్తి వచ్చియాలక్ష్మణుని వక్షమునగాడగాను
అంతనె వెరగొని కపినాయకులు జూడ యాలక్ష్మణుడు వ్రాలెనూ
తడబడుచు రఘురాము దిగులుపడి లక్ష్మణుని తొడలమీదికితీసుకా
వలవలని దుఃఖించి శ్రీరామచంద్రుండు పలవరింపగసాగెనూ
కటకటాలక్ష్మణ కారణీకములాయె ఘనమాయె మృగముజూచి
పర్ణశాలకాడ పణతిమాటలువిని వడుచవనులకు బోతినీ
అయోధ్య వెడలియు అరణ్యములరాగ అచట తండ్రియుబాయనూ
తనువెన్నడందని దయగల తమ్ముడా దయతోడ బలుకవేలా
ఎక్కడా నీరూపునీరేఖ లక్షణము యెవ్వరినికనుగొందునూ
చక్కనిసహితుడా లక్ష్మణానీతపను సమసెనాయెదుటనేడూ
యెదురుగానిలిచియు యెదురుమాటాడవు యేమిరానాతమ్ముడా
ఇదియేమి కోపములు యెన్నివార్తలకును యెమనుచుబలుకవిపుడూ
అలయకకు నోర్చియు యడవిలోఫలములు ఆకలెరిగియుదెత్తువూ
అన్నయనిపిలచి ఫలమందిచ్చుటకును ఆధరవుగాననేనూ
సకలాదిశేషుడవు సౌమిత్రి లక్ష్మణ సహితుడా పలుకవేరా
గురుపుత్రునేసిన బాణములులక్ష్మణా గురుతులైదాకెనేడు
సురలుదిక్పాలకులు దిగులుపడి యందరుజూచి యిదివ్రాతయనిరీ
ఆదికాలమునాటి జాంబవుడుతావచ్చి ఆయ్యోయ్యోయేమిరామ
యేనొక్కయోచనయుచేసెదను యిదియిపుడు యేమనుచుయంటివేని
సంజీవిదెచ్చినా సౌమిత్రిబ్రతుకునూ సకలసేనలతోడనూ
అంజనీనందనుడు అవసరపుసహితుడు హనుమంతుచేతనౌనూ
పిన్నవాడకతన ప్రియముతోపిలువయ్య పెంపుగలహనుమంతునీ
అంజనీతనయుడా ఆజానుబాహుడా హనుమయ్యరావోయన్నా
అపసరపుతమ్ముడు నాదులక్ష్మణునకు నపకాలమాయెనేడూ
ఆవునవిని నిబోయి యావాయునందనుడు అతనిపదములకెరగియు
వనచరులతోగూడియెదిగి యుండితినిపుడు వడివేగమునబంపుమీ

వ్రాసినాబ్రహ్మను వానిబట్టిదెచ్చి గాసి బెట్టుదునిచ్చటా
అసురాధిపతిదెత్తు అసురులనుమర్ధింతు ఆనతిమ్మనిబలికెనూ
ఇంతపనులుసేయ యిపుడుమనకేమిటికి యిదియుసమయంబుగాదూ
భానుండుతూర్పున వుదయించకటుమున్నె పరగసంజీవిదెమ్మా
అతిబల పరాక్రమము గలయట్టి మాయావి కచ్చోటబుద్ధిజెప్పి
సంజీవి పర్వతము జతనమున మునతెమ్మని సాగనంపెనురాముడూ
హేమమునులు మీరునుగాబోయి యాశ్రోవగట్టుమనెనూ
ఆశ్రోవలోపను యెవ్వరొచ్చినగాని ఆవలికి బోనీకుడూ
ఆలస్యముడిగియు హనుమయ్యతాకదిలె అఖిలాదిలోకములకూ
ద్రోణగిరి హేమగిరి హిమవంత పర్వతము దొడ్డగిరులెల్ల వెదకెన్
వెదకి కానగలేక హేమమునులనుగని వేడ్కతోనాడ నిలచెన్
నాకుదాహముదోచె తాపసోత్తములార నాదాహమును దీర్చుడీ
వేగకమండలతీర్థమా వానరేంద్రునకు విషముతోగూర్చియియ్యా
నాకుదాహముదీర నోపదోమునులార నడబావులే దీర్పుడీ
మకరియున్నకొలను యెదురుగాజూపిరి మరివాయునందనునకూ
అతివేగమునబోయి నీళ్ళత్రావగజూచి యామకరిదిగ మ్రింగెనూ
అంతమకరి కడుపుచించి హనుమంతుడు అతివేగమున వెడలెనూ
అతివేగ గంధర్వసతి శాపమునుదీరి యాకాశమున నిలిచెనూ
అంజనీ తనయునికి హస్తములు ముకుళించి అనియు చెప్పిచనెనూ
ధరనూరు యిన్నూరు తలచేతులునుగల దానవుడు బెదరించగా
అపుడు శ్రీరాముని యాత్మలోపలదలచి యాయసురు తలలు ద్రుంచెన్
సంజీవి కొండకు సరగునను బోయెను సకలదేవతలుజూడా
భానుకులు తమ్మునికి బహుభారమాయెను భానుకులు బంటనెనూ
బంటుతోగంధర్వకోటి యుద్ధముసేయ బహుబలముచంపిచనియెన్
కపటమనియవిదలచి కాపున్నశేషుడు పవనజునిజారనీడు
కోపించివానరుడు శ్రీరామునిదలచి తనతోకసాగవిడిచెన్
చెలరేగిహనుమంతు చంద్రగిరిబెరకగా శేషుండుమ్రగ్గెనపుడూ
వేగమెకనకగిరి కైలాసగిరి కదలెవెరగంది రాఘవుండూ
పూర్వదిక్కునబుట్టు భానుండుతానేల పుట్టెనుత్తరదిక్కునా
దానవులగూడెనో దేవమొక్కటియని ధనువందె శ్రీరాముడూ

చాపమెత్తకుడయా ఘానుండుగాదది సంజీవివెలుగులనియూ
స్వామిమనహనుమంతు డందరినిగెలచియు సంజీవిదెచ్చెనిపుడూ
తెచ్చెనయ్యాయిదిగో అఖిలతిరువడియైన హనుమంతుడదెదెచ్చెనూ
సంజీవిదెచ్చిచట చక్కగానుంచెను సౌమిత్రిలేచినిలిచె
అఖిలలోకంబులు అపుడుతెల్లనాయె యగచరుల బలములేచె
ద్రోణగిరిపర్వతము తోడనెగొంపోయి తొలుచోటనిలిపివచ్చె
అపుడుసంతోషమున నానందమొందిరి యావాయునందనునిచె
ఆర్పులుపెడబొబ్బ లగ్గలంబాయెను యారాఘవులసేనలో
తొలినిద్రబోతిని యేమియెరుగకనేను తొడలమీదికిచేరితీ
మీకుభారముమోపి యపరాధినైతిని మిహిరకులనాధనేడూ
వెరవకుములక్ష్మణా వెరపెల్లదీర్చెను వేగమెవాయుసుతుడూ
హనుమంతునిదిక్కు అప్పుడెచూచియు అతిహితుడవౌదువనియె
హస్తములుముకుళించి దక్షణపుతట్టుకు హనుమంతుకదలిపోయె
యసురకులునిబిలిచి యడిగెనురఘుపతి యివియన్ని దెలుపుమనుచూ
ఇంద్రుడనుకొన్న దేవేంద్రునిసాధించి యింద్రజిత్తనుపేరయా
సకలదేవతలచే చాలవరములుగొన్న సాహసికుండువాడూ
అటువంటి దానవుని హతమణచ భువిలోన అలవిగాదయ్యామనకూ
అదిగోపధ్నాలుగేండ్లు నిద్రాహారములులేని యతనిచేతను చచ్చునూ
శేషాది చంద్రుండు వేస్తారి తనవునను వేసెనుభూమిపైనా
అంతటి వారలు మనకెవ్వరున్నారు యేగుదము అయోధ్యకూ
పరుగుపాటునబోయి లక్ష్మణుడు శ్రీరాముపాదములపై వ్రాలెనూ
ఔనయ్యరఘుపతీ నాచేతనవునయ్య యీ యింద్రజిత్తు జంపా
ఒనరపధ్నాల్గేండ్లు నిద్రాహారములేక వుంటీపినాతమ్ముడా
కాయపండ్లూదెచ్చి మీకుపదములకిచ్చి కావలిగనుంటినయ్యా
పరుగుపాటుననేను పర్ణశాలకువచ్చి ఫలములా సీతకియ్యా
ఎత్తుకుని మీరిద్దరారగింతురుకాని యిందయని నాకియ్యరూ
తమ్ముడు హనుమంతు సహోదరుడులక్ష్మణుడు తగువారు వీరుగాక
తమ్ములెందరుగాని యున్నానునేమాయె దయలేని వారువారూ
దూషకులనందరిని ఖండించబుట్టినా దొడ్డవాడవునీవయా
అనవక్షణపుతట్టు దానవులు వచ్చిరని హనుమంతుకదలిపోయె

రఘుపతీ వినవయ్య యింద్రజిత్తనువాడు రయమునను కదలివచ్చి
మాయసీతనుదెచ్చి యింతలోపలనిచట మడియించినాడువడిగా
కనినేనువెరగంది కపులనక్కడనిలిపి కడువేగమునవచ్చితీ
అనగా విభీషణుడు అదియసురమాయలని అనియె రఘురాముతోడా
హోమగుండములోని రథమెక్కి వెలువడిన ఒక్కరును గెలువలేరూ
పరమ పురుష విరోధియైన పాపాత్మునిబట్టి ఖండించు మనియె॥
అనినంత లక్ష్మణుడు హనుమంతు గూడుకొని యాగంబు జెరచిరపుడూ
వడిగనింద్రజిత్తు డాకాశముననుండి వర్షముగనేసె శరమూ
సూటికెక్కిన హనుమంతుడు లక్ష్మణుని సూటిగా నెత్తుకొనెనూ
నింగిమ్రోయగ పెరిగి నిజరూపు దాల్చెను నీచుని సంహరింప
బహుమునుల దేవతల భంగపరచినయట్టి పాతకుని గానవచ్చె॥
కులగిరులు పర్వతము నేల మిన్నదిరెను క్రూరుడదలించగానూ
కడువేగ దేవతలు గుంపులుగ గూడుకొని కళవళంబంది రపుడూ
అగ్నిబాణము తొడిగి భగ్నముగ వేసెను హనుమంతుపై దాకనూ
లక్ష్మణుండది యెరిగి జలధి బాణముదొడిగి రయమున చల్లార్చెనూ
అంబులంబుల మొనలు తుమురులై రాలుచు యిమ్ములేదిద్దరికినీ
లక్ష్మణుండింద్రజిత్తురుపురును బోరగా లోకములు భయమందెనూ
ఇమ్మైన బాణములు యేర్పరుచుకొని వారలిరువురును పోరాడగా
కరములును యురములును శరములనుగప్పెను క్రమముతోలక్ష్మణుండు
అయిదు బాణంబులు యాక్షణంబున దొడిగి యాయసురు విలుద్రుంచెనూ
ఖడ్గంబు తీసుకొని కాలుడై మండుచు లక్ష్మణుని నొప్పించెను
అపుడు లక్ష్మణును ధరణి కంపింపగా అసురసుతు ద్రుంపదలచె॥
వరమడుగు కొన్నట్టి బ్రహ్మాస్త్రమే దొడిగె బలురాక్షసుని మీదికి
శరము గిరగిరదిరిగి ధరణిపైబడగానె దానవులు బెగడిరపుడూ
హనుమంతువాహనము లక్ష్మణుడుతాదిగి యారాముకడకువచ్చె॥
ఆలింగనముజేసి యభిమంత్రతీర్థము అపుడెకృపజేసెనూ
పడియున్నకపులకు ప్రాణములువచ్చెను పరిపరిచందములనూ
దేవాదిదేవతలు పుష్పవర్షముగురిసి దివినుండిగొనియాడిరీ
పారిపోయి యసురులందరునుగూడుకొని పలికిరీ తబ్బిబ్బుగా
ఓదేవయసురేశ సాధింపరాదయా ఆదిదేవునిరామునీ

ఇంద్రజిత్త్రతికాయు మొదలైనవారలు యేమిగామడసినారూ
అధికసత్వముతోను కుంభకర్ణునిజేరి అసురులందరులేపుడీ
మ్రోసేదిభేరులు కూసేదిమదకరులు తోసేదిబహుబండ్లయా
బోసిరీకాగేటినూనె కర్ణములందు పోతులనుపైదోలిరీ
గాసిబెట్టితిమనక గ్రక్కునసులేవయ్య కరిరాజువచ్చిదిగెసూ
కదిలికుంభకర్ణ మెల్లనెతాలేచి గజిబిజిలుయాడదనెసూ
దశరధనందనుడు శ్రీరామచంద్రులు దండెత్తివచ్చిదిగెసూ
మాటవినితాలేచి మరిసంధ్యజపములు సూటిగాదీర్చుకొనెనూ
కోటివేలసురులు సేయుభోజనముతాకొని యారగించితేపెన్
వేయిబుట్లఆకులు వేయికోట్లపోకలు వేగమెతానమలెసూ
గసగసనమలుకొని కడదవడనిడుచుకొని దశకంఠుకొలువుకొచ్చెన్
ఆవిభీషణుడు మేమిద్దరముగూడుకొని నాడుపలదనిచెప్పమా
వారలనుయెరుగవా ఓరావణేశ్వరా కార్యములుకతుమించెసూ
వదరేటిదానవులు వారెందుబోయిరి యదిరిపడిరిగనాటికి
మనకులము మనబలము మనుజేశుచేతను మ్రగ్గనేటికి రావణా
కుంభకర్ణుడు రావణుండును యిరువురు కోటమీదికివచ్చిరీ
మాటలాడగచూచి శ్రీరామచంద్రుడు మరియొకడెవ్వడనెనూ
యేపుగామాటాడు ఆరునెలలునిద్ర యెల్లవారెరుగగాసూ
వెళ్ళివస్తేకపువెంటలాడుకపోవు మేటికుంభకర్ణుడూ
అతనియాకృతిచూచి శ్రీరామచంద్రుండు యాశ్చర్యమందెనపుడూ
నిద్రభంగములాయె జయబలములేదని విభీషణుడుతాపలుకగా
జయబలముచాలదని దశకంఠునిజూచి విజయశాలికిజెప్పెనూ
ప్రియముచేసినన్ను పిలిచినది యేటికన యినకులునిజంపమనెనూ
గట్టెనొడ్డాణంబు బిగువుగాచల్లడముపెట్టె నొకచేతగదయూ
పుట్టగానాతోనుపుట్టిన నిదర్రను నీవన్నకావుమనుచూ
దిట్టమాటలుపలికె లంకదాటి రామలక్ష్మణుల రమ్మనుచునూ
మనుజేశవినవయ్య మదకుంభకర్ణుండు మరిలంకవెడలివచ్చెన్
ఇరుదెసలవనసేన లిందరునుబోయినను యేమియునుచెడ్డగాదూ
ఎంతేసిపర్వతము లెన్నివృక్షములతో యెంతగొట్టినకదలడూ
తనబంటుసుగ్రీవు తనకడకు పిలిపించి తాననియె శ్రీరాముడూ

చనివానినిందాక గట్టిగాబట్టుకుని చయ్యనను రమ్మనెనూ
సొంపుగావినిబోయి హనుమంతునీజూచి సుగ్రీవుతాబలికెనూ
గట్టిగాకుంభకర్ణునిబట్టి తెమ్మనుచు బెట్టెబో సెలవుమనకూ
పదివేలకోటులు బలమైనవనచరులు మెదల నియ్యకబట్టిరీ
పట్టినను విదళించి పారిపోనియ్యక మెట్టిచంపెను సేనలా
మేటిసేనలతో గంధమాదనుడును కదలితాకెను వానినీ
బలములుగల కపినాయకులుబోయి మెదలకుండాబట్టిరీ
బెదరినిద్రయుదెలసి కుంభకర్ణుడువార్ని విదళించివేసెనపుడూ
ఘనమైనసేనలతొ గంధమాదనుడును కదలితాకెను వానినీ
బెదరిచూచి గంధమాదనుండని తెలసి నలసి రొమ్మునబూనెనూ
నుగ్గునుగ్గుగబట్టి బంతిగట్టినరీతి తొక్కియావలికిద్రోసెనూ
మ్రగ్గిరీ వనచరులు కోటాను కోటులు భగ్నముగ విరిగిరాగా
అచ్యుతుండిచ్చోట సుగ్రీవునీజూచి అతిశూరుడై బలికెనూ
బంటువై తేనీవు పోట్లాడ రమ్మనుచు పలికె కుంభకర్ణుడూ
అపుడు సుగ్రీవుడు అచలేంద్ర మెత్తుకొనియా కుంభకర్ణునేసెఁ
తనచేతిశూలమున సుగ్రీవునీ గ్రుమ్మి ధరణిమూర్ఛిల్లజేసె
కోపమున హనుమంతు కొండచేకొని వానిగుండె పగులంగవ్రేసెఁ
వానిచేకడునొచ్చి వానరుడుబలుడని వడినిగదచేతవ్రేసెఁ
అర్కనందనులేచి యాకాశమునకెగసి యాకుంభకర్ణుచన్నెఁ
తన్నిపోగాజూచి దానవుడు కోపించి ధరణీధరమున వ్రేసెఁ
అదితగిలి సుగ్రీవుడల్లనను మూర్ఛిల్ల యసురుండు పట్టుకొనియెఁ
చంకనిరికికొనుచు లంకలోనికిపోవ పొంకముతొమూర్ఛదెలిసీ
కదిసినోటను ముక్కు చేతచెవి తెంచుకొని గగనమున కెగసినాడూ
పొయ్యేటి వనచరుని బట్టుకొని గిరగిరని పోనీకద్రిప్పివేసెఁ
ఘనపరాక్రమమున ధరణిపై బడిలేచి గ్రక్కుననుయేతెంచెనూ
ఆముక్కుచెవులును స్వామి ముందరనుంచి హస్తములు ముకుళించెనూ
అపునోయిసుగ్రీవ యధికసాహసుడవని యాలింగనముజేసెనూ
ఆలంకవీధిలో కుంభకర్ణుడుబోయి అద్దంబులో చూచెనూ
ముక్కుచెవులును రెండు చెక్కబడిపోయెనని గ్రక్కునను తిరిగివచ్చెఁ
పంచంబులాయెనని దానవులునవ్వగా వచ్చెవానికిరోషమూ

నిశ్చయించుకవచ్చి రాముసేనలబట్టి అచ్చటచ్చటగ్రమింగెనూ
గ్రమింగినావనచరులు కర్ణమూలములను మీదికివెళలిరపుడూ
అట్టహాసముచేసి పట్టిదిగగ్రమింగెదను యారామలక్ష్మణులనూ
అనిదానవుడురాగ కనివిభీషణుడరిగి యన్నతోడుత బలికెనూ
కనికుంభకర్ణుడు కన్నీరునించుకొని కడజేరిబ్రతుకుమనెనూ
ముల్లోకభీకరుండని యెరుగవానన్ను ముమ్మూర్తులైనయెదురా
ఈవేళ నాకోపమున కెవ్వరెదురైన యేనాహుతిగగొందునూ
అనికుంభకర్ణుండు గదచేతనెత్తుకుని యారామునేయదలచెన్
శ్రీరామచంద్రుండు శరమొకటి సంధించి చేతులనుఖండించెనూ
వడిచేత వృక్షంబు వడిగాను పెకలించి వనజనాభునిగ్రేయగా
పరమపావనుడపుడు మరియొక్కచెయి ద్రుంచె బలమైనబాణములను
కన్నులతో కనులురుమ కడురక్తములుగార కాలుడైమండివచ్చెన్
రెండుబాణములెత్తి తొడలమీదికితొడిగి మొండెములుగాగ్రవేసెన్
ధీరుడైదానవుడు ధరమీదపొరలుచును దిగ్రమింగదలచిరాగా
నరనాధచంద్రుండు నరసింహబాణమున నాలుగెనెత్తుకొనుచు
కాలాంతకంబైనఘన బాణములుదొడిగి ఖండించెవానిశిరమూ
వడిగానుశిరమెగసి వరుణుండుబెదరగా వనధిలోబడెనప్పుడూ
అన్నవద్దకువచ్చి అభిమంత్రతీర్థములు ఆకపులకెల్లనొసగెన్
పడియున్నకపులకు ప్రాణములువచ్చెను పరిపరిచందములనూ
పొందుగాదేవతలు సిద్ధగంధర్వులు పుష్పవర్షముగురిసిరీ
పారిపోయిన యసురులందరునుగూడుకొని పలికిరీతబ్బిబ్బుగా
గుణనిధీవినవయ్య రాముబాణాగ్నిచె కుంభకర్ణుడుగూలెను
రణశూరుడట గూలెననువార్తవినగానె రావణుడుమూర్ఛిల్లెనూ
అంతలోతెలివొంది అతిశీఘ్రమునబోయి అతనిగురువుకు మ్రొక్కెనూ
వినరోరిరావణా రామలక్ష్మణులను యికనీవుగెలువలేవు
పాతాళముననీవు యాగంబుచేసితె పగతులనుతెగటార్తువు
అపుననుచువినిపోయి సీతాపహారుడు యాబిలములోజొచ్చెన్
యాగంబుసేయగా లంకలోపొగలెగయ యదివిభీషణుడుజూచి
రాజాధిరాజ శ్రీరఘువీరవినవయ్య రావణుడుమిమ్ముగెలువా
పాతాళ హోమంబుగావింపుచున్నాడు పదిలముగనుండవలయూ

హోమగుండములోని రథమెక్కి వెడలితె ఒక్కరము గెలువలేమూ
అనినంతరాఘవుడు సుగ్రీవునిబిలచి అతివేగమునబంపుమీ
హనుమంతునితోగూడి అంగదాదులుపోయి యాగంబుచెరచిరపుడూ
విఘ్నంబుచేసేటి వివరమంతయుదెలసి యుగ్రుడై మండి తరిమెన్
అంతఃపురమునకు అతివేగమునబోయి అతిదుఃఖమును బొందుచూ
కటకటాయిటు వంటి కారణీకంబులు గలుగునని యెరుగనైతి
చింతించి రావణుడు పంతంబుమీరగా అంతఃపురంబు వెడలెన్
కోపములురెట్టింప కోరిదానవులతో కొలువులో కూర్చొండెనూ
కనుగొనుచు తనదైన పదిశిరస్సులయందు ఘనకిరీటములు దాల్చెన్
కనకమయమ్మై కోటిరవితేజముననున్న ఘనరథము తెమ్మనియెనూ
ఘనముగా మును బ్రహ్మవరమునను యిచ్చిన ఘనశక్తి ధరియించెనూ
ఖడ్గముద్గర భిండివాల తోమర శూలగదప్రాస చక్రములనూ
అన్నిఆయత పరచి రథముపైకూర్చుండె నధికకోపోగ్రుడగుచూ
ఖడ్గవృశ్చిక సర్పరోమాగ్ని వర్షులతో యాలంకతావెడలెనూ
రణకేళికేతెంచి రామునికి నెదురుగా రథమునడిపించుమనెనూ
హనుమంతు సుగ్రీవ అంగదాదులుబోయి యచలంబులెత్తుకొనిరీ
రాక్షసులు వనచరులు ఘోరయుద్ధముసేయ రక్కసులుబారి రపుడూ
చండియగు వనచరుల డాకకోర్వగలేక దానవులు బెదరిరపుడూ
యాసమయంబున రావణుడుకోపించి యటవిల్లు నెక్కుబెట్టెన్
శరములను సంధించి శరవర్షములుగురిసి చేరెరఘురాముకడకూ
రణభీకరుండైన రామభద్రుడుచూచి రౌద్రుడై కోపించెనూ
వరుణుండుయిచ్చినా వజ్రాంగిజోడపుడు దొడిగి యతివేగముననూ
దివ్యబాణంబులు సంధించెరాఘవుడు దివ్యకోదండమందూ
చుక్కలటురాలగా దిక్కులెల్లనుబెదర సురులు భీతిల్లగానూ
వింటదొడిగిన శరము వివరముతోవేసెను వీరాధివీరుడపుడూ
రాముబాణములేయ రాక్షసులు కొందరు రాలిరీభూమిపైనా
రావణుడుకోపించి రౌద్రుడై తానపుడు రథముచేరగవచ్చెనూ
అమ్ములమ్ములమొనలు కొండ్రైరాలగా యిమ్మలేదిద్దరికినీ
ఇమ్మైన బాణములు యేరుపరచుకొని యిద్దరునుపోరగానూ
భీకరంబై రామ రావణులుపోరగా భీతిల్లిరపుడుసురులూ

దేవేంద్రుడదిచూచి శ్రీరామచంద్రునకు దివ్యరధమంపెనపుడూ
రధముపై కూర్చుండె శ్రీరామచంద్రుండు రావణుడు చూడగానూ
రావణుండెరిగపుడు రాక్షసాస్త్రంబేసె రాఘవునిపై దాకనూ
వైష్ణవాస్త్రంబెత్తి వడిగాను సంధించి వసుధపైగూల్చెనప్పుడూ
అంతలో రావణుడు యగ్నిబాణముదొడిగి భగ్నముగజేసెనప్పడూ
శ్రీరామచంద్రుడు జలధిబాణమెతొడిగి శీఘ్రమెచల్లార్చెనూ
అంతటను రావణుడు అధికవేగంబుతో నాగబాణమువేసెనూ
రాఘవుండదియెరిగి గరుడాస్త్రమె తొడిగి రయమునను ఖడించెనూ
అతియుగ్రకోపమున అంధకారాస్త్రంబు అతివేగమునవేసెనూ
రాగానె కనుగొని రవిబాణమెతొడిగి రాఘవుడు గూలవేసెన్
భుజబలముయుప్పొంగి భూతాస్త్రమేతొడిగి భూమికంపింపవేసెన్
నరనాధచంద్రుండు నరసింహబాణమున నాభూతములను దోలెనూ
రధముసారధితోను రాఘవునిగూల్తునని రౌద్రుడై కోపించెనూ
ఘనముగామరి బహ్మవరముచేకొన్నట్టి ఘనశక్తియెత్తివేసెన్
దశబాణములచేత ధరణిపైగూల్చెను దశరధరాముడపుడూ
శిరములనుకరములను శరముచేద్రుంచెను కరిరాజవరదుడప్పడూ
శరలాఘవముతోను శరములనుఖండించె ఖలుడైనరాక్షసుండూ
కడువేగకోపించి ఘనమైనబాణముల ఖండించెకోదండమూ
దేవేంద్రుడంపినాదివ్య కోదండముధీరుడై తానందెనూ
అయిదుబాణంబులు యాక్షణంబునదొడిగి యాయసురునొప్పించెనూ
ఒక్కబాణముదొడిగి వానివిల్లునుద్రుంచి స్రుక్కణించెనురాముడూ
తరమియొకబాణమున దశకిరీటంబులు ధరణిపైగూలనేసెన్
నిర్వీర్యుడై తాను నిలిచెనురావణుడు నీలవర్ణునిజూచెనూ
ఓరోరిరావణా నీవురాకున్నావు వీరాధివీరుడౌరా
ఏడహోరాత్రులు యెడలిడకబోరితివి యేడబోయినవిడువనూ
దశకంఠుకోపమున ధనువొక్కటందుకొని దశరధునిసూనుడాకెన్
ప్రళయకాలాభీల పావకజ్వాలలగు బాణములుతొడిగెనప్పుడూ
అర్ధచంద్రాస్త్రంబు నతివేగమునదొడిగి నన్నియునుద్రుంచెనప్పడూ
దంతిముఖబాణంబు దాశరధిబడునటుల దానవుడుతొడిగెనపుడూ
గండభేరుండంబు గ్రక్కుననుసంధించి గజములను ఖండించెనూ
అంతయింద్రాస్త్రంబు నతివేగసంధిచి రావణుని తలలుద్రుంచెన్

కోపములురెట్టింప కొత్త శిరసులువచ్చె కొదువ యొక్కింతలేకా
యోగిమతమనియెడి ఓంకార ప్రళయాగ్నిబాగైన బాణమదిగో
రఘువంశతిలకుడు రామచంద్రుండేసె రావణుని తలలుగూలా
కలకలని నవ్వుచూ కడువేగమున మొలిచె ఖలుడైన రాక్షసునికీ
నారాయణాస్త్రంబు సంధించి యతివేగ నయముగా తలలుద్రుంచెన్
దండిగా రావణుని తలలు దునిసిరాల ధరణిపై పొరలసాగెన్
నిండువేడుకతోడ తిరుగ శిరములువచ్చి నిలిచె రాక్షసవీరుడూ
ఘనశరంబులచేత యాశిరంబులుద్రుంచె కాకుత్స్థకులచంద్రుడూ
కొండలవలెనపుడు కొత్త శిరసులువచ్చె కొదువయొక్కింతలేకా
మండలాధిపుడైన రామచంద్రునిమీద మంటలేగురియ వ్రేసెన్
చింతించి శ్రీరామచంద్రుండు తనమదిలో చిన్నబోయి నిలిచెన్
చెంతనున్నట్టి యావిభీషణుని తాబిలచి వింతగాదలచి పలికెన్
రావణుని రణమున వ్రాలిన మొండెములు వచ్చునా ప్రాణములునూ
వేసితిని బాణములు వేలానుసంఖ్యలు గూల్చితినివాని తలలూ
వెర్రివాడై బ్రహ్మవెలయనిచ్చిన వరము వేదాంత నీవెరుగవా
ఉదరనాభియందు వున్నట్టి యమృతంబు యొప్పుగా తెలియుదేవా
తావెరిగి శ్రీరామ దశకంఠు శిరములు తడయకను సమయించుమీ
ఆయములు చెప్పితానటు తొలగ రావణుడు ఆగ్రహుండై మండెనూ
ఏరావిభీషణ ననుజంపిరాజ్యమున కింకపట్టము గట్టుకా
పరభూమిలోనుండు పగవారలకులొంగి పలికితివి ఆయములనూ
ఇదెచూడు నాశక్తినినుజంపిరాఘవుని యాక్షణంబున గూల్తునూ
వేగమున తనశక్తిచేతనె యెత్తుకొని వేసెను విభీషణునిపై
దశబాణములుదొడిగి ధరణిపైగూల్చెను దానవసంహారుడూ
యానాభియందున్న యట్టి యాయమృతంబు యాహుతిగొనగయస్త్రము
అతివేగమునవేయ అమృతపానముజేసి అమరులందరుజూడగా
వేవేశిరసులుగూల వేవేగబాణములు వేవేలుసంధించెనూ
తొడిగి శిరసులు ద్రుంచి తోడనె రావణుని తొంభైతొమ్మిదివూపలూ
కరములు రెంటితో శిరము వక్కటినిలిచె ఖలుడైన రాక్షసునికీ
వరమడుగుకొన్నట్టి బ్రహ్మాస్త్రమే తొడిగెవడి రాక్షసునిమీదికీ
చుక్కలెల్లనురాల దిక్కులన్నియుబెదర సురులుభీతిల్లగానూ
ప్రళయ కాలాంతకంబై యొకింతవచ్చి రావణుని శిరముద్రుంచెన్

మదియగను వడిచని పరువుపాటునచని యామందోదరికిచెప్పిరీ
రాక్షసస్త్రీలతో రణభూమికేతెంచి రావణునిపైబొరలుచూ
ప్రాణేశనినుబాసి యేరీతి తాళుదు ప్రాణములునిలువవనెనూ
వద్దికతోనేను నీవద్దనే నిలుచుండి బుద్ధిగాచెప్పలేవా
వద్దుగాపలికితివి వద్దనుచుతమ్ముని గద్దెపైదన్నలేదా
కటకటాయిటువంటి కారణీకములౌట యెరుగలేనైతినిపుడూ
నీపరాక్రమములు నీదుభుజబలములు నేడెందుబోయెననియెౌ
కట్టడై యుండెనో రాముచేతనుగూల కటకటాయేమినేతూ
గోడుగోడునయేడ్వ ఘోషములుమెండాయె ఘోరరణమెల్లనిండెౌ
రఘురాముడప్పుడు రథముగొబ్బున డిగ్గి విభీషణునిచూచిపలికెౌ
రాక్షసులదుఃఖములు చల్లార్చినీవిపుడు రావణునిదహనించుమూ
దురితకృతాచారు దుష్టుండనాచాచు దహనించవెరతుదేవా
అనిపలికివినయముతొ మదిలోనగుందుచు యతిభక్తితోడనిలిచెౌ
వినవోవిభీషణ నాతోడనెదిరించి వీడుభూమినిపడియెనూ
ధన్యుడాయెనునేడు దహనించుమనిపలికె దానవాంతకుడునపుడు
హస్తములుముకుళించి యన్నవద్దకువచ్చి యపుడు తాదహనించెనూ
కర్మములుదీర్చియు కడుశీఘ్రమునదాను కదలెశ్రీరాముకడకూ
లంకకువిభీషణుని పట్టంబుగట్టుమని లక్ష్మణునితోబలికెను
అపుడుసంతోషమున హనుమంతు సుగ్రీవుడంగద వనచరులతో
గంగాదిజలములు గ్రక్కునారప్పించి గట్టిరీపట్టమమర
అనువుగావిభీషణుడు అధికసొమ్ములుగొంచు యారాముకడకువచ్చెౌ
పట్టాభిషేకుడై చనుదెంచి శ్రీరాముపాదములపైవ్రాలెనూ
జయమాయెవిభీషణ జానకినితెమ్మని స్వామితాబలికెనపుడూ
శీఘ్రమెవిభీషణుడు సీతదోడ్తెచ్చెను శ్రీరామచంద్రునికడకూ
ఆరాఘవుడలిగి యతివిస్మయంబంది నమ్మలేననిపలికెనూ
అతిదుఃఖమునసీత యగ్నిప్రవేశమై యతిభక్తితోడనిలిచెౌ
సురులుదిక్పాలకులుచూచి సోద్యంబంది సీతాసమేతుడగుచూ
అయోధ్యప్రయాణ మతివేగచాటుమని యావిభీషణునికనియెౌ
వెల్లిప్రొద్దునలేచి తెల్లవారకమునుపె వెల్వలకు చాటించిరీ
దివ్యమూర్తియై వెలుగారెడు పుష్పకము దెచ్చెను విభీషణుండు
పుష్పకారూఢుడై పురివెడలి అయోధ్య పురము చేరగవచ్చిరీ

క్షేమములు దెలుపుకొని చెంతభరతుడు గొల్వచేరి రయోధ్యకపుడూ
నగరిలోపలబోవ నంతఃపురస్త్రీలు నందరును నెదురుకొనిరీ
గ్రక్కునను కౌసల్యకైక సుమిత్రలకు కరమొప్పదండ మనిరీ
పరమపుణ్యుడరామ పట్టంబు గట్టుకుని పాలించు రాజ్యమనిరీ
ఆక్షణంబున భరతు డతని పట్టముగట్టె నధికసంతోషముననూ
బ్రహ్మాదిదేవతలు బ్రాహ్మణఋషులందరూ ప్రియము నేతెంచిరీ
క్షీరశుద్ధోదక గంగాది జలములు శీఘ్రముగ రప్పించిరీ
సీతాసమేతుడై శ్రీరామచంద్రుండు సింహాసనమున నుండెనూ
అత్రి వసిష్టాదులాది నాగలమునులు అందరును లగ్నముననూ
అభిషేకమొనరించి రభిమంత్ర దీవెనలనపుడు పట్టముగట్టిరీ
భరతుండు శతృఘ్ను సౌమిత్రి తనుజేరి పరగ చామరములుపీవా
సీతాసమేతుడై సకల పరిజలునుగొలువ సింహాసనమున నొప్పెనూ
సురదుందుభులుమ్రోయ పుష్పవర్షముగురిసె సురలుకొని యాడిరపుడూ
సుగ్రీవుడానీవు కిష్కింధకునుబోయి సుఖమందుమని బంపెనూ
లంకాపురంబునకు రావణానుజుపంపె రమ్మనుచు తాబిలిచియు
రావో విభీషణ లంకాపురద్వీప రాజ్యంబు పాలించుకా
ధర్మములు దప్పకా కర్మములుసేయకా ధరణి యేలుచునుండుమూ
నీదుపదకమలములు యెడబాసి నిముషంబు నేతాళజాలననియె
అనిపలుకవిని రాముడంతరంగమునందు చిరినవ్వునవ్వుకొనుచూ
ఇక్ష్వాకు తపమునకు మెచ్చికమలజుడొసగె హెచ్చైన రంగపతినీ
తరతరంబులపూజ తప్పకనుగైకొన్న తారకబ్రహ్మమితడూ
ఇచ్చెదను కొమ్మనుచు శ్రీరామచంద్రుండు మెచ్చితానొసగెనపుడూ
గైకొని విభీషణుడు కడుభక్తినతని పదకమలముల కెరగగానూ
హెచ్చిలంకాపురి యెల్లకాలమునీవు యేలుచునుపుండుమనెనూ
కదలెను విభీషణుడు ఘనమైనలంకకును కరిరాజవరదుడనుపా
దశరథాత్మజుడపుడు ధర్మములు తప్పకా ధరణిపాలించుచుండె
పరగహనుమంతుడు తాబోయిరాఘవుల పాదములపైవ్రాలెనూ
శ్రీరామచరితంబు చెలగి దలచిన వినిన చేరుసౌభాగ్యములునూ
పొందుగాపుత్రపౌత్రాభి వృద్ధియుగలుగు పుణ్యములు సిద్ధించునూ
అందముగపురిమిట్ట అయోధ్యరాముడు ఆపదలుయెడబాపునూ ॥